# సంపూర్ణ శిష్యత్వపు సువార్తీకరణ
# 48 పాఠముల శిక్షణ

## (The Complete Discipleship Evangelism)

గ్రంథ కర్తలుః
డాన్ డబ్ల్యూ క్రో
ఆండ్రూ హోమక్

Unless otherwise indicated, all Scripture quotations are taken from the *King James Version* of the Bible.

The author emphasised some words in Scripture quotations in bold italic type.

Original Title: ***The Discipleship Evangelism Course***
*(48 Lessons)*
ISBN: 978-1-906241-20-9
© 2004 by Don Krow
Published by Andrew Wommack Ministries – Europe
PO Box 4392, Walsall, WSI 9AR, England

Title in Telugu: సంపూర్ణ శిష్యత్వపు సువార్తీకరణ
ISBN: xxx-x-xxxxxx-xx-x
© 2015 Andrew Wommack Ministries – Europe
PO Box 4392, Walsall WS1 9AR, England
www.awme.net

Also available in other languages from: www.awme.net

Andrew Wommack Ministries India
42-343/1/188, Near Flora Hotel, Maruthi Nagar
A S Rao Nagar, Hyderabad 500 040, INDIA.
And
72-D Nandhini Mahal, First Floor, Velachery Main Road,
Velachery, Chennai, 600 042, INDIA.
www.awmindia.net

Printed in India

All rights reserved under International Copyright Law.
Contents and/or cover may not be reproduced in whole or in part in any form
without the express written consent of Andrew Wommack Ministries – Europe.

# విషయ సూచిక

## భాగము – 1 పాఠములు


| | |
|---|---|
| 1. నిత్యజీవము | 1 |
| 2. కృపచేత రక్షణ | 5 |
| 3. కృపచేతనే నీతి | 10 |
| 4. దేవునితో సంబంధము | 13 |
| 5. దేవుని స్వభావము | 18 |
| 6. పశ్చాత్తాపము | 22 |
| 7. సమర్పణ | 28 |
| 8. నీటి బాప్తిస్మము | 32 |
| 9. క్రీస్తునందు సారూప్యత (భాగము – 1) | 36 |
| 10. క్రీస్తునందు సారూప్యత (భాగము 2) | 41 |
| 11. క్రైస్తవుడు పాపము చేసినప్పుడు ఏమి జరుగును? | 45 |
| 12. దేవుని వాక్యముయొక్క సంపూర్ణత | 49 |
| 13. దేవుడు నేరారోపణతో లేడు | 53 |
| 14. ఆత్మతో నింపబడిన జీవితము యొక్క శక్తి | 57 |
| 15. పరిశుద్ధాత్మను ఎలా పొందుకోవాలి? | 61 |
| 16. భాషలతో మాటలాడుట వలన ప్రయోజనములు | 65 |


## భాగము – 2 పాఠములు


| | |
|---|---|
| 1. అహంభావమే సమస్త వేదనలకు మూలము | 70 |
| 2. దేవుని వాక్యమును ఎలా ధ్యానించాలి? | 74 |
| 3. మనస్సును నూతన పరచుకొనుట | 77 |
| 4. క్రీస్తు సంఘముయొక్క ప్రాముఖ్యత | 81 |
| 5. విడుదల | 87 |
| 6. విశ్వాసియొక్క అధికారము | 91 |
| 7. ప్రాయశ్చిత్తబలిలో స్వస్థత కలదు | 96 |
| 8. స్వస్థతకు ఆటంకములు | 101 |
| 9. ఇతరులను క్షమించుట | 106 |
| 10. వివాహము (భాగము – 1) | 112 |
| 11. వివాహము (భాగము – 2) | 116 |
| 12. దేవునిప్రేమను పోలిన ప్రేమ (భాగము – 1) | 122 |

13. దేవునిప్రేమను పోలిన ప్రేమ (భాగము – 2) 127

14. ఆర్థికములు (భాగము – 1) 132

15. ఆర్థికములు (భాగము – 2) 136

16. ప్రార్థనకు జవాబు రానట్లు అగుపడితే? 139

## భాగము – 3 పాఠములు

1. దైవికమైన ప్రవాహము 144

2. పరిచర్యలో వరములు వినియోగించుట 148

3. అద్భుతములు దేవుని మహిమ పరచును 154

4. దైవికమైన సంబంధములయొక్క శక్తి 159

5. శ్రమ 162

6. రాజు మరియు ఆయన రాజ్యము 166

7. రక్షణార్థమైన విశ్వాసము యొక్క తాత్పర్యము 173

8. దేవుని ధర్మశాస్త్రమును సక్రముగా వినియోగించుట 177

9. ధర్మశాస్త్రము ఆధీనంలో కాదు కృప ఆధీనంలోనే 183

10. పాపము గ్రహణశక్తి ఇకను ఉండదు 188

11.నేను ప్రేమింపబడుచున్నాను, నేను అందమైనదానను 194

12. రక్షణయొక్క ఫలము (భాగము – 1) 200

13. రక్షణయొక్క ఫలము (భాగము – 2) 206

14. శిష్యత్వము కొరకు పిలుపు 211

15. మీ సాక్ష్యమును ఉపయోగించుకొనుట ఎట్లు 217

16. శిష్యత్వముకొరకు అందరి ఫలములను ఉపయోగించుట 224

# భాగము – 1

## పాఠము – 1

# నిత్యజీవము

### ఆండ్రూ వోమక్

బాగుగా తెలిసిన లేఖన భాగాలలో యోహాను 3:16 ఒకటి. ఇది చిన్న వయస్సు నుండి ప్రతి ఒక్కరికి తెలిసినప్పటికిని నిజానికి అది ఇప్పటికి తప్పుగా అర్థం చేసుకోబడుతుందని, తప్పుగా ప్రయోగింపబడుతుందని నేను నమ్ముచున్నాను. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అని యోహాను 3:16 చెప్పుచున్నది.

పారంపర్యముగా ఈ లేఖనము యేసు మన పాపముల నిమిత్తము వచ్చి మరణించాడని, అందువల్ల మనము నశింపమని బోధించుటకు ఉపయోగింపబడుచున్నది. అయితే ఈ వాక్యము చెప్పుచున్నట్లుగా యేసు ప్రభువు భూమిమీదకు వచ్చుట మరియు మనకొరకు మరణించుట తద్వారా మనకు నిత్యజీవము కలుగుట అనేది దేవుని యొక్క యధార్థమైన సంకల్పము. మనకు మరియు నిత్యజీవమునకు మధ్యనున్న పాపము అనే అడ్డు గోడను తొలగించుటకు దేవుడు యేసును పంపెను.

యేసు మన పాపముల నిమిత్తము మరణించాడు గనుక మనమాయన యందు విశ్వాసముంచుట వలన నశించము అనునది నిజమే. కాని సువార్తలో దీనికంటే ఎక్కువ విషయములున్నవి. సువార్త యొక్క నిజమైన వర్తమానమేమనగా మనము నశింపక దేవుడనుగ్రహించు నిత్యజీవమును పొందుకొనుటయే. ఇప్పుడు నన్ను దీనిని గూర్చి వివరించనివ్వండి.

యేసు ప్రభువు తాను సిలువ వేయబడకముందు రాత్రి ప్రార్థన చేస్తూ ఈ విధముగా అన్నాడు "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3).

ఇది నిత్యజీవము, అనగా అద్వితీయ సత్యదేవుని ఎరుగుట మరియు ఆయన పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే అని తెలియజేస్తుంది. నిత్యజీవము అంటే అదే, చాలామంది ఎల్లప్పుడు జీవించియుండడమే నిత్యజీవము అని భావిస్తారు. మంచిది, ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడు జీవిస్తారు. ఒక వ్యక్తి మరణించాడు అంటే అతని ఉనికి అంతమైపోయింది అనుకోవడం భ్రమ అవుతుంది. ఆత్మ మరియు జీవము దేవుని వద్దకు తిరిగి వెళ్ళుతాయి. శరీరము సమాధిలో కుళ్ళి నశిస్తుంది. నిత్యజీవము అంటే ఎల్లప్పుడు జీవించి యుండుట అని చెప్పుట సంపూర్ణ సత్యము కాదు. గనుక నిత్యజీవము ప్రతిఒక్కరికి అనుగ్రహింపబడలేదని ఈ వాక్యము స్పష్టంగా తెలియజేస్తుంది.

కొంతమంది "నిత్యజీవము అంటే శాశ్వతముగా పరలోకములో జీవించుట లేదా అందుకు బిన్నంగా నరకములో జీవించుట" అని చెప్పుతారు. అయితే నిత్యజీవము అంటే యేసు యోహాను 17:3 లో చెప్పినది మాత్రమే. దేవుని మరియు యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము. "ఎరుగుట" (తెలిసికొనుట) అన్న పదం బుద్ధి, జ్ఞానముల కన్న శ్రేష్టమైనది. లేఖనములన్నిటిలో నీవు కలిగియుండబోవు అత్యంత అన్యోన్యమైన సంబంధాన్ని వివరించి చెప్పుటకు ఇది ఉపయోగింపబడింది.

రక్షణయొక్క నిజమైన ఉద్దేశ్యము పరలోకములో ఎంతో గొప్పగా శాశ్వతకాలము జీవించియుండడము కాదు. ప్రభువైన దేవునితో అన్యోన్యమైన వ్యక్తిగత సహవాస సంబంధాన్ని కలిగియుండడమే

రక్షణ యొక్క నిజమైన ఉద్దేశ్యమై యున్నది. అనేకులు తమ పాపములకొరకు తమ పాపక్షమాపణ నిమిత్తమై ఎలుగెత్తి దేవునికి మొర్ర పెడుతున్నారు కాని దేవునితో అన్యోన్య సహవాసమే లక్ష్యంగా ఎప్పుడూ మొర్ర పెట్టరు.

రక్షణ యొక్క నిజమైన ఉద్దేశ్యమును తెలుపకపోవుట వలన సువార్తను పరిపూర్ణంగా ప్రకటించలేకపోవుచున్నాము. రక్షణ కేవలము ఆత్మీయమైన సంగతులతో మాత్రమే ముడిపడి వున్నదని, దానియొక్క మేలులను భవిష్యత్తులో అనగా పరలోకంలో మాత్రమే పొందుకుంటామని చెప్పుట ఎవరికి కూడా సహాయపడదు. వాస్తవానికి భూమిమీద ఉన్న అనేకులు అక్షరాలా నరకములో ఇప్పుడే బ్రతుకుచున్నారు. చాలామంది అణచివేయబ–డ్డవారు, పేదరికంలో, కలతలతో, త్రునీకరణలో, గాయములలో, బాధలలో మరియు వైవాహిక జీవితములో విఫలమైన వారు ఉన్నారు. ప్రజలు కేవలము ఏ రోజుకు ఆ రోజు బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు. వారు నీటిలో పూర్తిగా మునిగి పోకుండా కేవలం తలలు మాత్రం పైకెత్తి ప్రయత్నించే వారుగా ఉన్నారు. రక్షణ కేవలం భవిష్యత్తులో అనగా పరలోకంలో మాత్రమే కలుగబోవు మేలుగా తెలుపుట ద్వారా అనేకులు రక్షణను స్వీకరించలేకపోవుచున్నారు. ఎందుకనగా వారు ఈరోజు బ్రతకడం కోసమే చాలా శ్రమపడుచున్నారు.

సత్యమేమనగా యేసు మనను నరకమనే శాపపు శిక్షనుండి విడిపించి, యెల్లప్పుడు పరలోకమందు నివసించే ఆశీర్వాదమునిచ్చుటకు మాత్రమే రాలేదు కాని ప్రస్తుత దుష్టకాలమునుండి కూడా విడిపించుటకు వచ్చాడు (గలతీ 1:4). తండ్రియైన దేవునితో వ్యక్తిగత అన్యోన్యమైన సహవాస సంబంధమును ఈ రోజు నీకు ఇచ్చుటకు యేసు వచ్చాడు.

తనతో వ్యక్తిగతమైన సన్నిహిత సంబంధమును, తిరిగి కలిగించుటకు యేసు వచ్చాడు. యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు. యేసును నీవు వ్యక్తిగతముగా ఎరిగియుండాలని కోరుచున్నాడు. ఏ ఇతర మూలలనుండి నీవు పొందజాలని సర్వోన్నతమైన జీవితపు శ్రేష్టత్వాన్ని నీకు ఇవ్వాలని యేసు ఆశిస్తున్నాడు.

యేసు యోహాను 10:10లో దీనిని చూపాడు "దొంగ (సాతానును గూర్చి మాట్లాడుతూ) దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు. గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". దేవుడు నీకు నిత్యజీవమివ్వాలని ఆశిస్తున్నాడు. దేవుడు సమృద్ధియైన జీవితాన్ని ఇవ్వాలని ఇష్టపడుచున్నాడు. మరియు అది నీకు ఈ రోజు అవసరమని నేను విశ్వసిస్తున్నాను. నీ కోరిక కూడా అదే. యేసు నీ పాపమును క్షమించుటమాత్రమే కాదు కాని తన–తో నిన్ను సన్నిహితము చేసుకొనుటకు మరణించాడు. నీవు ప్రభువును ఎరుగనట్లయితే ఆ ప్రయోజనము కొరకు నీవు ఆయనను ఎరుగవలసియున్నది. ఇప్పటికే నీవు తిరిగి జన్మించి ఉండినట్లయితే నీ పాపములు క్షమించబ–డియున్నావన్న దానిని నీవు తండ్రితో నిత్యజీవితములో ప్రవేశించుటకు అధిగమించి వెళ్ళవలసిన అవసరమున్నది.

## నిత్యజీవమును గూర్చిన సత్యములు:

ఎ. సువార్త ఉద్దేశ్యము నిత్యజీవము (యోహాను 3:16)

బి. దేవునిని ఎరుగుటయే నిత్యజీవము (యోహాను 17:3)

సి. దేవునితో అన్యోన్య సహవాస సంబంధమును కలిగియుండుట (1 కొరింథి 6:16–17)

డి. ఇప్పుడే నిత్యజీవము లభిస్తుంది (1 యోహాను 5:12)

ఇ. దేవుడు నీతో వ్యక్తిగత సంబంధం కలిగియుండాలని ఇష్టపడుచున్నాడు (ప్రకటన 3:20).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. యోహాను 3:16 చదువుము. యేసును ఈ లోకముకు పంపించుటలో దేవుని ఉద్ధేశ్యమేమి?
జ.

2. బైబిలునందు "ఎరుగుట" అను పద ప్రయోగము ఒక వ్యక్తితో వ్యక్తిగతమైన అన్యోన్య సహవాస సంబంధమును కలిగియుండుట అని అర్ధము. యోహాను 17:3 చదువుము. ఈ వచనము ప్రకారము నిత్యజీవము/శాశ్వత జీవము అనగానేమి?
జ.

3. 1 యోహాను 5:11–12 చదువుము. ఈ వచనము ప్రకారముఉ శాశ్వత లేదా నిత్యజీవము ఎప్పుడు ఆరంభమగును?
జ.

4. యోహాను 10:10 చదువుము, యేసు మనకు ఏలాంటి జీవము నిచ్చుటకు వచ్చెను?
జ.

5. సమృద్ధి జీవముయొక్క గుణములను లేదా లక్షణములను నీ స్వంత మాటలతో వివరింపుము
జ.

6. దేవుడు పాపములకొరకు మరణించుటకొరకును తద్వారా ఆయనను విశ్వసించుమనకు శాశ్వత/నిత్య జీవమిచ్చుటకొరకును యేసును లోకమునకు పంపెనని నీవు విశ్వసించుచున్నావా?
జ.

7.శాశ్వత/నిత్యజీవము అనగా దీర్ఘకాలము (శాశ్వతత్వము) అని మాత్రమే కాదు గుణాత్మకమైన మరియు పరిమాణాత్మకమైన జీవము అని నీకు బోధపడినదా?

జ.

## ప్రశ్నలలో ఉపయోగించబడిన లేఖనములు

యోహాను 3:16 – "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

ఆదికాండము 4:1 – "ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని – యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను".

యోహాను 17:3 – "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము".

1 యోహాను 5:11–12 – "ఆ సాక్ష్యమేమనగా దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే".

యోహాను 10:10 – "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకును వచ్చును గాని మరి దేనికిని రాడు గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను".

**జవాబులుః**

1. యోహాను 3:16 చదువుము. యేసును ఈ లోకముకు పంపించుటలో దేవుని ఉద్ధేశ్యమేమి?
జ.లోకమును రక్షించుటకు, యేసునందు విశ్వాసముంచువారందరికి పాప శిక్షను తొలగించి నిత్యజీవమును అనుగ్రహించుటకు

2. బైబిలునందు "ఎరుగుట" అను పద ప్రయోగము ఒక వ్యక్తితో వ్యక్తిగతమైన అన్యోన్య సహవాస సంబంధమును కలిగియుండుట అని అర్థము. యోహాను 17:3 చదువుము. ఈ వచనము ప్రకారము నిత్యజీవము/శాశ్వత జీవము అనగానేమి?
జ. నిత్యజీవమనగా దేవుని మరియు యేసుక్రీస్తును ఎరుగుటయే (భౌతికమైనది కాదు గాని)

3. 1 యోహాను 5:11–12 చదువుము. ఈ వచనము ప్రకారముఢ శాశ్వత లేదా నిత్యజీవము ఎప్పుడు ఆరంభమగును?
జ. మన జీవితములో కుమారుని (యేసుక్రీస్తును) పొందుకున్నప్పుడు.

4. యోహాను 10:10 చదువుము, యేసు మనకు ఏలాంటి జీవము నిచ్చుటకు వచ్చెను?
జ. సమృద్ధియైన జీవము.

5. సమృద్ధి జీవముయొక్క గుణములను లేదా లక్షణములను నీ స్వంత మాటలతో వివరింపుము
జ. సమృద్ధియైన జీవము యేసు చెప్పినట్లుగా దొంగ చేయుటకు వచ్చిన దానికి భిన్నమైనది.

6. దేవుడు పాపములకొరకు మరణించుటకొరకును తద్వారా ఆయనను విశ్వసించుమనకు శాశ్వత/నిత్య జీవమిచ్చుటకొరకును యేసును లోకమునకు పంపెనని నీవు విశ్వసించుచున్నావా?
జ. అవును

7. శాశ్వత/నిత్యజీవము అనగా దీర్ఘకాలము (శాశ్వతత్వము) అని మాత్రమే కాదు గుణాత్మకమైన మరియు పరిమాణాత్మకమైన జీవము అని నీకు బోధపడినదా?
జ. అవును

# భాగము – 1

## పాఠము – 2
# కృపచేత రక్షణ
### డాన్ క్రో

యేసు అనేక పర్యాయములు ఆత్మీయ సత్యములను వివరించి చెప్పుటకు ఉపమానములను, కథలను ఉపయోగించాడు. లూకా 18:9–4 "తామే నీతిమంతులమని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించుకొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను" అని ప్రారంభమౌతుంది. యేసు ఒకానొక వర్గమునకు చెందిన శ్రోతలపై లక్ష్యముంచాడు. ఎవరైతే తామే నీతిమంతులమని తమను తామే నమ్ముకొని యదాలాపంగా ఇతరులను తృణీకరించి హీనంగా చూస్తున్నారో వారిసే. ఆయన ఈ ఉపమానమును ఎవరైతే తాము చేయు క్రియలను నమ్ముకున్నారో వారితో చెప్పాడు. ఇలాంటి వారిని మనం స్వనీతిపరులని పిలువవచ్చు. ఇతరులను తృణీకరించుచూ, హీనంగా చూస్తున్నారో వారిని గురించి యేసు చెప్పుచున్నదానిని బట్టి వీరు "నీకంటే నేనే నయం" అనుకునేవారు.

10 వ వచనములో యేసు చెప్పెను –ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. మనము మన ఆధునిక బాషలో వారు చర్చికి వెళ్లారని చెప్పవచ్చు. వారిలో ఒకడు పరిసయ్యుడు. పరిసయ్యుడు మత నిష్ఠగలవాడు. ఈ పదం నిజానికి "ఏర్పరచబడినవాడు" అనే అర్థాన్నిస్తుంది. మతనిష్ఠగలవ్యక్తి "నేను ఇతరులందరికన్నా శ్రేష్ఠమైన వాడినని, నేను అందరిలాంటి వాడిని కాను, నా సమీపమునకు రావద్దు, నన్ను అపవిత్ర పరచవద్దు" అని చెప్పేవాడుగా ఉంటాడు. మరోకవ్యక్తిని యేసు సుంకరిగా పేర్కొన్నాడు. ఈ సుంకరులు (పన్నులు వసూలు చేసేవారు) మరియు చాలా చెడ్డవారిగా, పాపులుగా, మోసకారులుగా, వంచనచేసి సంపాదించేవారుగా తెలుస్తుంది. వారికి వారు సాధారణమైన రీతిలో ఏదోఒకవిధంగా పన్నులు వసూలు చేస్తారు. అందులో ఎక్కువ మొత్తాన్ని తమ జేబుల్లో అట్టిపెట్టుకొని వసూలైన మొత్తములో కొంత భాగమును రోమా ప్రభుత్వమునకు చెల్లించెడివారు. కనుక తమతోటి వారిచేత సమానమైన వారుగా కూడా చూడబడేవారు కారు.

ఈ వృత్తాంతము 11 వ వచనంలో కొనసాగించబడుతుంది, పరిసయ్యుడు నిలువబడి –దేవా, నేను చోరులను అన్యాయస్థులను వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. దీనిని మీరు గమనించాలని నేను ఇష్టపడుచున్నాను. అతడు ఎవరికి ప్రార్థన చేయుచున్నాడు? అతడు "దేవా" అని పలుకుతూ సరియైన పదాలను వాడుచున్నప్పటికీనీ అతడు తనలో తానే ప్రార్థన చేసుకొంటున్నాడు. దేవుడు అతని ప్రార్థనయందు లక్ష్యముంచుటలేదు. సరే, ఎందుకు ఆ విధంగా ఉందో తరువాత చూద్దాం. అతడు చేసిన ప్రార్థనను గమనించండి, "దేవా, నేను ఇతరులవలే ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను, ఈ పరిసయ్యుడు, ఈ మతనిష్ఠగల వ్యక్తి, "నేను ఇతరులలాగా ఉండడంలేదు, నేను పాపిని కాను, నేను బలవంతముగా తీసుకొనేవాడిని కాను, అన్యాయస్థుడని కాను, నేను వ్యభిచారిని కాను, నేను ఇప్పుడు ఇక్కడకు ప్రార్థించుటకు వచ్చిన ఈ సుంకరివలె ఉండువాడను కాను" అని చెప్పాడు. చూడండి, ఇతడు తాను ఇతరులకన్నా శ్రేష్ఠుడని భావించడం వల్ల ఇతడు ఇతరులను తృణీకరించి, తక్కువచేసి చులకనగా చూస్తున్నాడు.

12 వ వచనములో ఈ పరిసయ్యుడంటున్నాడు, "వారమునకు రెండుమారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని తనలో తాను ప్రార్థించుచుండెను" అతడన్నాడు– చూశావా, నేనేం చేస్తున్నానో .....? ఉపవాసముండుట అంటే అర్థం మీకు తెలుసా? ఆహారం తీసుకోకుండా ఉండుట అని దాని అసలు అర్థం. అతడు చర్చికి కూడా దానధర్మాన్ని ఇస్తున్నాడు. అతడు "ఏమి దిగుల్లేదు. నేను బాగుగా బ్రదుకుతున్నా! దానధర్మాలు కూడా చేస్తునా! చర్చికి డబ్బు ఇస్తున్నా!" అని చెప్పేవారిలో ఒకడుగా చెప్పుచున్నాడు.

ఇప్పుడు మనం 13 వ వచనంలో సుంకరి వద్దకు వద్దాం. "అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశముపైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు –దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను" ఇతని శారీరక స్థితిని గమనించండి. "దూరముగా నిలువబడ్డాడు. అతడు కనీసము చర్చిదాకా కూడా పూర్తిగా వెళ్లలేదు, అతడు తన జీవితములో తాను చేసిన పనులను బట్టి సిగ్గుపడుచున్నాడు అందుకే దూరముగా నిలువబడ్డాడు, తల పైకెత్తలేకున్నాడు, ఆకాశముపైపు కన్నులెత్తలేక పోయాడు అయితే రొమ్ము కొట్టుకొనుచున్నాడు. బైబిలులోని పాతనిబంధనలో రొమ్ము కొట్టుకొనుటను గూర్చి చర్చిస్తే చాలాసార్లు వారు తమ వస్త్రములను కూడా చింపుకున్నారు. ఇది "దేవా నేను చేసిన వాటిని బట్టి నన్ను క్షమించు" అని చెప్పుటకు ఒక విధానమ ఇది పశ్చాత్తాపానికి, దేవుని చేత తృణీకరింపబడని హృదయ వేధనకు విరిగిన ఆత్మ (మనస్సు) కు సాదృశ్యంగా ఉంది. ఈ సుంకపు గుత్తదారుడు పాపిగా తానున్న విధానంగానే (యధార్థస్థితిలో) ఎలుగెత్తి దేవుని ప్రార్థించాడు. "దేవా, పాపినైన నన్ను కరుణింపుము".

14 వ వచనముః అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన ఇంటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను". సుంకరి నీతిమంతుడుగా తీర్చబడి తన ఇంటికి వెళ్లాడు, దేవుని యెదుట నీతి బయలుపరచబడుతుంది. దేవుని చేత క్షమించబడి యోగ్యుడుగా దేవుని వలన ఎంచబడ్డాడు. అతడు ఎందుకు క్షమించబడ్డాడు? పరిసయ్యుడు కాకుండా ఇతడే దేవునిముందు యోగ్యుడుగా ఎంచబడి తన ఇంటికి ఎందుకు వెళ్లాడు? ఎందుకనగా పరిసయ్యుడు అతిశయపడుచూ "నేను ఇతరులకన్నా శ్రేష్ఠమైన వాడిని! నేను పాపిని కాను! నేను ఇతరులలాగా ఉండడము లేదు అని చెప్పుకున్నాడు. సుంకరి అయితే తాను దేవుని ఎదుట నిలుచున్నానని ఎరిగాడు, ఆయనకు ఇతడేమీ అర్పించలేదు. అతడు పాపి. నీతిమంతులను కాక పాపులను రక్షించుటకు యేసు వచ్చాడని, మరియు మనము పాపము చేసి దేవుని మహిమను పొందలేక పోతున్నామని బైబిలు చెప్పుచున్నది. సుంకరి తననను తాను తగ్గించుకొని క్షమాపణను,మన్నింపును పొందాడు.

మనము కృపచేత రక్షణను గూర్చి చర్చిస్తున్నాము. కృప ఒక అద్భుతమైన పదము. నేను దాని అర్థము తెలుపుచూ అంగీకరింపబడబోవు ఒక నిర్వచనమును మీకు ఇవ్వబోవుచున్నాను. అయితే కృప అంతకన్న అధికమైనది. క్రొత్త నిబంధన వ్రాయబడిన గ్రీకు బాషలో కృప "క్యారీస్" అనే పదంతో చెప్పబడుతుంది. కృపకు అంగీకరింపబడిన నిర్వచనము ఇది. ఎవరైతే అనర్హులై, అయోగ్యులైన వారిగా ఉన్నారో ఆ ప్రజల పట్ల దేవుడు చేసే ఉచితమైన మేలు. ఈ సుంకరి దేవుని నుండి దేనినైనను పొందుకొనుటకు అర్హత కలవాడు కాడు. అయితే అతడు తనను తాను తగ్గించుకొనుట వలన దేవుని నుండి మేలును పొందాడు. గ్రీకు బాషలో "కెరిష్మా" అనే మరొక పదము ఉన్నది. ఇది క్యేరిస్ అనే పదానికి చివర "మా" అనే అక్షరము చేర్చుటవలన ఏర్పడుతుంది. దేవునినుండి లేదా దేవుని కృపయొక్క ఒక ప్రత్యేకమైన ప్రత్యక్ష్యత అని దీని అర్థము. మరియు సుంకరి దేవుని యొదుట యోగ్యునిగా నిలువబడి నీతిమంతుడుగా తీర్చబడుటను దేవుని నుండి ఒక బహుమానముగా పొందాడు.

రోమా 5ః17 చెప్పుచున్నది "..... కృపా బాహుళ్యమును, నీతిదానమును పొందువారు జీవముగలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు." సుంకరివలె నీవు మరియు నేను దేవుని ఎదుట మన ప్రవర్తన ద్వారా యోగ్యులుగా నిలిచి కేవలము యేసు ద్వారా మాత్రమే లభించబోవు నీతిని, నీతిమంతులుగా తీర్చబడుట అను బహుమానమును పొందుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. బైబిలులోని యోహాను 1ః17 లో చెప్పబడుచున్నది, "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను." ఈ కృప కేవలము ఒక విధానమైన వ్యక్తికి మాత్రమే ఇవ్వబడుతుంది. వారు ఎవరనగా తమను తాము తగ్గించుకొని దేవునియెదుట నిలువబడుటకు యోగ్యులము కామని ఎరిగి, దేవుని కరుణ కొరకు మొఱ్ఱపెట్టువారే. వీరే దేవుని కరుణను, క్షమాపణను పొందగలరు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. లూకా 18ః9 చదువుము. ఉపమానమనగా నేమి?
జ.

2. లూకా 19ః9 చదువుము. యేసు ఈ ఉపమానమును ఎవరిని ఉద్దేశించి చెప్పాడు?
జ.

3. లూకా 18:9 (వాక్యపు చివరిభాగము) చదువుము. స్వనీతి గల ప్రజలు ఎల్లప్పుడు ఇతరులపట్ల ఒక విధానమైన పైఖరిని ప్రదర్శిస్తారు. లూకా 18:9 ప్రకారము ఆ పైఖరి ఏది?
ఎ. వారు ఇతరులను ఇష్టపడుతారు.
బి. వారు ఇతరులను తృణీకరిస్తారు లేదా హీనంగా చూస్తారు.
సి. వారు ఇతరులను ప్రేమిస్తారు.

4. లూకా 18:10 చదువుము. ఇద్దరు వ్యక్తులు ప్రార్ధన చేయుటకు పెళ్లారు. ఆధునిక బాషలో ప్రార్ధన చేయుటకు వారు ఎక్కడికి పెళ్లారు?
జ.

5. లూకా 18:10 చదువుము. ఆ వ్యక్తులు ఎవరు?
జ.

6. లూకా 18:11 చదువుము. పరిసయ్యుని ప్రార్ధన ఏమి?
జ.

7. లూకా 18:12 చదువుము. ఉపవాసమనగానేమి?
జ.

8. లూకా 18:12 చదువుము. పదియవవంతు చెల్లించుట అనగానేమి?
జ.
9. లూకా 18:13 చదువుము. సుంకరి ఎక్కడ నిలువబడ్డాడు? ఎందుకు?
జ.

10. లూకా 18:13 చదువుము. సుంకరి తల పైకెత్తలేక ఎందుకు దించుకున్నాడు? మీరు కూడా ఎదుటివారి ముఖము చూడలేని విధానమైన పొరపాటు ఎప్పుడైనా చేసారా?
జ.

11. లూకా 18:13 చదువుము. సుంకరి ప్రార్ధన ఏమి?
జ.

12. లూకా 18:14 చదువుము. వీరిద్దరిలో ఇంటికి పెళ్లునప్పుడు ఎవరు దేవుని ఎదుట నీతిమంతుడుగా తీర్చబడిన–ట్లు ప్రకటింపబడ్డాడు?
జ.

13. లూకా 18:14 చదువుము. పరిసయ్యుడు కాకుండా సుంకరి ఎందుకు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు?
జ.

14. లూకా 18:14 చదువుము. దేవుడు సుంకరిని క్షమించాడా?
జ.

15. రోమా 10:13 చదువుము. ఇప్పటికిప్పుడు నీవు మోకాళ్ళూని, "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అని హృదయపూర్వకముగా ఎలుగెత్తి దేవుని ప్రార్థిస్తే సుంకరిపట్ల చేసిన విధానంగానే నీ పట్ల కూడా దేవుడు చేస్తాడా?
జ.

## ప్రశ్నలలో ఉపయోగింపబడిన లేఖనములు

లూకా 18:9 – తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని ఇతరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను.

లూకా 18:10 – ప్రార్థన చేయుటకై ఇద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి.

లూకా 18:11 – పరిసయ్యుడు నిలువబడి –దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన ఇతర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

లూకా 18:12 వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించుచుండెను.

లూకా 18:13 – అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు–దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను.

లూకా 18:14 – అతనికంటే ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను.

రోమా 10:13 – ఎందుకనగా – ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును.

1యోహాను 1:8–9 – మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

## జవాబులు

1. లూకా 18:9 చదువుము. ఉపమానమనగా నేమి?
జ. బైబిలు ఉపమానమనగా ఆత్మీయ సత్యములను వివరించిచెప్పెడి ఒక చిన్న కథ.

2. లూకా 19:9 చదువుము. యేసు ఈ ఉపమానమును ఎవరిని ఉద్దేశించి చెప్పాడు?
జ. తామే నీతిమంతులమని తమను తామే నమ్ముకొనెడివారు స్వనీతిపరులు.
3. లూకా 18:9 (వాక్యపు చివరిభాగము) చదువుము. స్వనీతి గల ప్రజలు ఎల్లప్పుడు ఇతరులపట్ల ఒక విధానమైన వైఖరిని ప్రదర్శిస్తారు. లూకా 18:9 ప్రకారము ఆ వైఖరి ఏది?
జ.బి. వారు ఇతరులను తృణీకరిస్తారు లేదా హీనంగా చూస్తారు.

4. లూకా 18:10 చదువుము. ఇద్దరు వ్యక్తులు ప్రార్థన చేయుటకు వెళ్లారు. ఆధునిక బాషలో ప్రార్థన చేయుటకు వారు ఎక్కడికి వెళ్లారు?
జ.చర్చికి

5. లూకా 18:10 చదువుము. ఆ వ్యక్తులు ఎవరు?
జ.పరిసయ్యుడు మరియు సుంకరి.

6. లూకా 18:11 చదువుము. పరిసయ్యుని ప్రార్థన ఏమి?
జ.దేవా, నేను చోరులును, అన్యాయస్థులును, వ్యభిచారులునైన ఇతర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

7. లూకా 18:12 చదువుము. ఉపవాసమనగానేమి?
జ.ఆహారము తినకుండా ఉండుట.

8. లూకా 18:12 చదువుము. పదియవవంతు చెల్లించుట అనగానేమి?
జ.ఒకరి సంపాదన అంతటినుండి పదియవ భాగమును అర్పించుట

9. లూకా 18:13 చదువుము. సుంకరి ఎక్కడ నిలువబడ్డాడు? ఎందుకు?
జ.దూరముగా, అతడు చర్చిలోనికి వెళ్లుటకు అర్హత లేనంత ఘోరమైన పాపి కనుక చర్చిలోనికి వెళ్లుటకు సిగ్గుపడుతూ దూరముగా నిలువబడ్డాడు.

10. లూకా 18:13 చదువుము. సుంకరి తల పైకెత్తలేక ఎందుకు దించుకున్నాడు? మీరు కూడా ఎదుటివారి ముఖము చూడలేని విధానమైన పొరపాటు ఎప్పుడైనా చేసారా?
జ. తన పాపస్థితిని బట్టి సిగ్గుపడియుండును.

11. లూకా 18:13 చదువుము. సుంకరి ప్రార్థన ఏమి?
జ.దేవా, పాపినైన నన్ను కరుణించుము

12. లూకా 18:14 చదువుము. వీరిద్దరిలో ఇంటికి వెళ్లినప్పుడు ఎవరు దేవుని ఎదుట నీతిమంతుడుగా తీర్చబడినట్లు ప్రకటింపబడ్డాడు?
జ.సుంకరి

13. లూకా 18:14 చదువుము. పరిసయ్యుడు కాకుండా సుంకరి ఎందుకు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు?
జ.ఎందుకనగా అతడు దేవునియెదుట తనను తాను తగ్గించుకొన్నాడు. పరిసయ్యుడు గర్వంతో నిండుకొనియున్నాడు. అతడు తనకు రక్షకుని అవసరమున్నదని బావించలేదు.

14. లూకా 18:14 చదువుము. దేవుడు సుంకరిని క్షమించాడా?
జ. అవును

15. రోమా 10:13 చదువుము. ఇప్పటికిప్పుడు నీవు మోకాళ్ళూని, "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అని హృదయపూర్వకముగా ఎలుగెత్తి దేవుని ప్రార్థిస్తే సుంకరిపట్ల చేసిన విధంగానే నీ పట్ల కూడా దేవుడు చేస్తాడా?
జ.అవును ఆయన ఆ విధంగానే చేస్తాడు. ఆయన నన్ను క్షమించి సమస్త దుర్నీతినుండి నన్ను పరిశుద్ధపరుస్తాడు (1 యోహాను 1:8–9 చూడుము).

# భాగము – 1

## పాఠము – 3

# కృపచేతనే నీతి

### డాన్ క్రో

ఈ రోజు మనం కృపచేతనే నీతి అనే అంశాన్ని గురించి పరిశీలించి చూడబోవుచున్నాము. రోమా 3ః21–23 వచనాలు చెప్పుచున్నదేమనగా "ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది; దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు."

ఈ లేఖనము చెప్పుదానిని గమనించండి "ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది". నేను ఒకప్పుడు ఒక మనిషిని అడిగాను, పరలోకమునకు వెళ్లుటకొరకు నీవు ఏమి చేయవలసియుండునని నీవనుకొనుచున్నావు? అందుకతడు సమాధానమిస్తూ పది ఆజ్ఞలు పాటించుట, భార్యపట్ల నమ్మకముగా ఉండుట, నీతి గలిగి బదుకుట తో కలిపి ఇంకా ఎన్నో విషయాలను చెప్పాడు. నేనన్నాను, దేవుని సన్నిధిలో లేదా దేవుని రాజ్యములో నీవు ఉండుటకు, పరలోకమునకు వెళ్ళు క్రమములో నీవు ఏమిచేయాలో నీకు తెలుసా? దేవుని నీతితో సమానమైన నీతిని నీవు కలిగియుండాలి. క్షమించడానికి దేవుని నీతితో సమానస్థాయిలో గల నీతిని కలిగియున్నవారు ఎవరూ లేరు. అలాంటి నీతి కలిగిన మనిషి కేవలము ఒకే ఒకరున్నారు. ఆయనే యేసుక్రీస్తు అని అన్నాడు. నేనన్నాను, "నీవు సాధించావు! ఖచ్చితమైన సత్యం అదే! మనలో ఏ ఒక్కరము కూడా మనంతట మనము బాహ్య ఆచారాలతోగాని, ఆంతర్యములో గాని ధర్మశాస్త్రనియమముల ప్రకారము నిక్కచ్చిగా ప్రవర్తించిన వారము కాము. అయితే మనము దేవుని సమానస్థాయిలో నీతి గలిగి అంగీకరింపబడుటకు మనకు ఒక నీతిమంతుని అవసరమున్నది."

21–22 వచనాలలో ఏదైతే చెప్పబడుతుందో ఖచ్చితంగా అదే విషయాన్ని నేను చెప్పాను "ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది. అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది". "దేవుడు అనుగ్రహించు నీతి" యేసుక్రీస్తునందలి విశ్వాసమూలముగా నీకును, నాకును మరియు ఆయనయందు విశ్వాసముంచువారందరికి కలుగు నీతియై యున్నది. నీతిలో రెండు రకాలున్నాయి. మానవునియొక్క నీతి, దేవునియొక్క నీతి. ఒక మనుష్యునియొక్క నీతి అతని ఉత్తమ ప్రవర్తన మరియు అతడు చేయు మంచిపనులు. కాని అది దేవుని యెదుట అంగీకరింపబడేలా చేయజాలదు. నీకు దేవుని సమానస్థాయిలో గల నీతి కావాలి, అంతేకాదు ఆయన నీకు దానిని అనుగ్రహింపజూచుచున్నాడు. ధర్మశాస్త్రముతో కూడియుండని దేవుని నీతి అది.

గ్రీకు బాషలో దేవుడు తన స్వంత నీతిని మనకు ధర్మశాస్త్రము ద్వారా కాక తన కుమారుడైన యేసునందు విశ్వాసముంచుట ద్వారానే అనుగ్రహించుచున్నాడని ఈ వాక్య భాగము తెలుపుచున్నది. దేవుని యెదుట అంగీకరింపబడుటకు ధర్మశాస్త్రసంబంధమైన నీతి, చేయుట (ఆచరించుట), అర్హత పొందుట, సాధించుట అనే క్రమములో యున్నది. నేడు ప్రపంచములోని మతములన్నీకూడా నీవు ఆచరించాలి (చేయాలి), అర్హత పొందాలి, సాధించాలి అప్పుడే దేవుని యెదుట అంగీకరింపబడుతావని బావిస్తున్నాయి. "సువార్త" అనే పదానికి "శుభ సందేశము" అనే అర్థమున్నది మరియు సువార్తయొక్క శుభసందేశమేమనగా యేసు క్రీస్తునందు విశ్వాసముంచు వారందరిని దేవుడు స్వీకరించి, వారికి తన స్వంత నీతిని అనుగ్రహించుచున్నాడనునదియే. యేసు క్రీస్తు మన పాపముల నిమిత్తము ఆ కల్వరి సిలువలో చనిపోయి, మనకు ధర్మశాస్త్రము యొక్క నీతితో సమానమైన నీతిని

అనుగ్రహించాడు. ఇది యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట వలన ఆచరించుట, అర్హత పొందుట, సాధించుట వంటి నియమాలు ఏవి లేకుండా ధర్మశాస్త్రమునకు వేరుగా కలుగుచున్న దేవుని నీతియైయున్నది.

22వ వచనాన్ని గమనించండి, యేసుక్రీస్తునందలి విశ్వాసమూలముగా నమ్మువారందరికి కలుగు నీతియైయున్నది. దేవుడు ఎందుకు తన నీతిని ప్రతి ఒక్కరికి అనుగ్రహించుచున్నాడు? ఏ భేదమును లేదు (హెచ్చుతగ్గులు లేవు) అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. మీరు పాపము చేసినవారు. నేను పాపము చేసినవాడను. మనమందరము కూడా దేవుని పరిపూర్ణతను మరియు ఆయన ఉన్నతమైన స్థాయిని చేరుకోలేని స్థితిలో ఉన్నాము. మనము స్వీకరించబడి దేవునితో సరైన సంబంధములో ఉండలేకపోవుటకు మన పాపములే కారణము. అయితే ధర్మశాస్త్ర క్రియల మూలముగా గాక యేసు క్రీస్తునందు విశ్వాసముంచుట వలన మనము పాప క్షమాపణ పొందుకొని, దేవుని నీతి గలవారమై, ఆయనతో సంబంధము కలిగి యుండాలని దేవుడు దీనిని అనుగ్రహించెను. దేవుని నీతి నీ క్రియలవలన, నీ ప్రయత్నాలవలన, నీవు అర్హత పొందుటవలన, నీ ప్రయాస మరియు కృషి వలన సంపాదించుకోగలిగినది కాదు. అది యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట మరియు ఆయనపై ఆధారపడుట వలన మాత్రమే కలుగునది.

అబ్రహాము ఏ విధంగా రక్షింపబడ్డాడు? బైబిలు చెప్పుచున్నదేమనగా అతడు దేవుని నమ్మెను. దేవుడు అతనికిచ్చిన వాగ్దానమును విశ్వసించాడు. అప్పుడు అది అతనికి నీతిగా ఎంచబడింది. విశ్వసించుట ద్వారా దేవుని యెదుట నీతిమంతునిగా తీర్చబడుట అనునది కేవలం అబ్రహాము విషయములో మాత్రమే కాదు గాని రోమా 3:21–22 వచనాలలో ఏ మనుష్యుడైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట వలన నీతిమంతుడుగా ఎంచబడుతాడని చదువుతాము. మనపాపములకొరకు యేసుక్రీస్తు సిలువమీద తన రక్తమును కార్చి చెల్లించిన విమోచన క్రయధనము వలన ఆయనయందు విశ్వాసముంచు ఎవరికైనా ఉచితముగా నీతి ఆరోపించబడుతుందని బైబిలు చెప్పుచున్నది.

రోమా 5:17లో చెప్పబడింది, "మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకనిద్వారానే యేలుదురు." (నీతిదానము అనే పదమును నొక్కి చెప్పుచున్నాను) దేవుడు ఆయన ఎదుట యోగ్యుడుగా నిలుచుట అను బహుమానమును, నీతి అను బహుమానమును ఇవ్వగోరుచున్నాడు. బహుమానము వెలగలది అయినప్పటికీ దానిని పొందువారు వెల చెల్లించనవసరము లేదు. మీరు నాకు ఏదైనా ఒక బహుమానము నిచ్చి దాని మూల్యమును చెల్లించమని నన్ను అడిగినట్లయితే అది బహుమానముగా ఉండదు కాని కొంత వెలకు అమ్మినట్లుగా ఉండును. దేవుడు నీకును నాకును నీతి అను బహుమానమును అందుబాటులో ఉంచాడు. మరియు ఈ బహుమానము యేసుక్రీస్తునందు విశ్వాసముంచుటద్వారా కలుగు నిజమైన మరియు దేవుని యెదుట యోగ్యులుగా నిలువబెట్టు నీతి బహుమానమై యున్నది.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. తీతు 3:5 చదువుము. మనద్వారా ఉత్పన్నమయ్యే నీతియే మనకు అవసరమగు నీతియా?
జ.

2. 2 కొరింథి 5:21 చదువుము. మనకు ఏ విధమైన నీతి అవసరమైయున్నది?
జ.

3. రోమా 3:22 చదువుము. మనము నీతిని ఏ విధముగా పొందగలము?
జ.

4. ఫిలిప్పి 3:9 చదువుము. ధర్మశాస్త్రసంబంధమైన నీతి అనగానేమి?
జ.

5. గలతీ 2:21 చదువుము. ఏ విధముగా మనము దేవుని కృపను నిరర్థకము చేయుచున్నాము?
జ.

6. రోమా 5:17 చదువుము. దేవుని నీతి దేనిగా పొందుకోబడుతుంది?
జ

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

తీతు 3:5 – మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

2 కొరింథి 5:21 – ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

రోమా 3:22 – అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది.

ఫిలిప్పి 3:9 – క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసమువలనైన నీతి అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు అగపడునిమిత్తమును.

గలతీ 2:21 – నేను దేవుని కృపను నిరర్థకము చేయను, నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీస్తు చని–పోయినది నిష్ ప్రయోజనమే.

రోమా 5:17 – మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకనిద్వారానే యేలుదురు.

### జవాబులు

1. తీతు 3:5 చదువుము. మనద్వారా ఉత్పన్నమయ్యే నీతియే మనకు అవసరమగు నీతియా?
జ. కాదు

2. 2 కొరింథి 5:21 చదువుము. మనకు ఏ విధమైన నీతి అవసరమైయున్నది?
జ.యేసుక్రీస్తు ద్వారా కలుగు దేవుని నీతి.

3. రోమా 3:22 చదువుము. మనము నీతిని ఏ విధముగా పొందగలము?
జ.యేసుక్రీస్తునందలి విశ్వాసమూలముగా.

4. ఫిలిప్పి 3:9 చదువుము. ధర్మశాస్త్రసంబంధమైన నీతి అనగానేమి?
జ.నాకు సంబంధించిన నీతి – నా క్రియలమూలముగా కలుగు నీతి.

5. గలతీ 2:21 చదువుము. ఏ విధముగా మనము దేవుని కృపను నిరర్థకము చేయుచున్నాము?
జ.మన రక్షణ కొరకైన యేసుక్రీస్తు మరణమునందు విశ్వాసముంచకుండా మన మంచి క్రియలమూలముగా కలుగు నీతిని అధారము చేసుకొని రక్షింపబడాలని ప్రయత్నము చేయుటద్వారా మనము దేవుని కృపను నిరర్థకము చేయుదుము.

6. రోమా 5:17 చదువుము. దేవుని నీతి దేనిగా పొందుకోబడుతుంది?
జ.ఒక బహుమానముగా.

# భాగము – 1

## పాఠము – 4

# దేవునితో సంబంధము

ఆండ్రూ వోమక్

ఒక సంబంధము కలిగియుండుటలో అత్యంత ముఖ్యమైన విషయమేమనగా మీరు ఎవరితో సంబంధం కలిగియుండబోతున్నారో ఆ వ్యక్తిని గూర్చి సరియైన అవగాహన కలిగియుండుట, అది దేవుని విషయములో కూడా వర్తిస్తుంది. దేవునితో మంచి సంబంధమును కలిగియుండుటకొరకు మీరు దేవునియొక్క నిజమైన స్వభావమును మరియు గుణమును గూర్చి తెలుసుకోవలసిన అవసరమున్నది. ఆయన గుణమును మరియు స్వభావమును అపార్థము చేసుకోవడం వలన అనేకులు దేవినితో సరియైన సంబంధమును కలిగియుండలేకపోవుచున్నారు. ఆదాము హవ్వలు ఏదేను వనములో సర్పముద్వారా శోధింపబడినప్పుడు ఖచ్చితంగా ఇదే జరిగింది. వారు శోధనలోనికి ప్రవేశించారు. చివరికి దేవునికి అవిధేయులైయ్యారు మరియు సర్వ మానవ జాతిని పాపములో ముంచివేసారు. దేవుని స్వభావమును గురించిన వారి అవగాహన లోపమే నిజానికి శోధనలో ఒక భాగమైనది.

ఆదికాండము 3:1–5 వచనాలలోనున్న కథ భాగము మనందరికి సుపరిచితమే. "దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో –ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను. అందుకు స్త్రీ ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును; అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలములను గూర్చి, దేవుడు–మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను. అందుకు సర్పము–మీరు చావనే చావరు; ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా......"

ఇక్కడ నిజానికి దేవుడు మంచివాడు కాడు అనే ఒక యుక్తి గల వాంగ్మూలాన్ని సాతాను చేసాడు, ఆయన ఆదాము హవ్వలనుండి ఏదో విషయాన్ని దాచుచున్నట్లు ప్రయత్నించాడు. వారు సంపూర్ణ శక్తిస్థాయికి ఎదగడము ఆయనకు ఇష్టములేదు. వారు తనవంటివారుగా ఉండడానికి ఆయన ఇష్టపడలేదు. ఆ కారణము చేతనే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినవద్దంటూ ఆజ్ఞాపించాడని చెప్పి వారిని ఆటంకపరచాడు, దెబ్బతీసాడు. మరోలా చెప్పాలంటే దేవుడు వారికి మంచి చేయడానికి ఇష్టపడని వాడుగా పేర్కొని దేవుని స్వభావమును, గుణమును అపకారబుద్ధిగలవాడుగా చాలా వ్యతిరేకంగా చెప్పాడు. నేడు ఖచ్చితంగా ఇలాగే ప్రజలకు జరుగుతుంది. సాతాను చెప్పుతాడు "మీరు ఆయన వాక్యమును విభేదించే అనేక విషయాలను ప్రయోగపూర్వకముగా ఎరుగకుండా ఆయనను వెంబడిస్తే మీరు ఎన్నటికినీ నిజమైన సంతోషమును పొందరు.... జీవితం భరించరానిదిగా, నిర్జీవంగా ఉంటుంది." బాధాకరమైన వాస్తవమేమిటంటే ప్రజలు మాదక ద్రవ్యాలు, మద్యపానము, కామ చేష్టలు, తిరుగుబాటుతనము (అవిధేయత), విచ్చలవిడితనము, ఉద్యోగాలలో విజయాలు, ఇలా ఇంకా ఎన్నో విభిన్నమైన ప్రయోగాలు చేసి తీరా వారు వాటివల్ల నిజమైన సంతృప్తి కలుగదని తెలుసుకొనేసరికి అప్పటికే వారు తమ జీవితాలను, కుటుంబాలను, ఆరోగ్యమును నాశనము చేసుకొన్నవారవుతారు.

సత్యమేదనగా దేవుడు మంచివాడు మరియు మనపట్ల ఆయన చిత్తము మంచిదైయున్నది. అయితే సాతాను ఏదేను వనములో ఆదాము హవ్వలకు వ్యతిరేకంగా ఏ విధమైన శోధనలను ఉపయోగించాడో అలాంటివాటినే నేడు మనమీద ప్రయోగిస్తున్నాడు. ప్రాథమికంగా దేవుడు మంచివాడు కాడని అర్థమిచ్చేలా చెప్పుతాడు. ఎవరైతే బైబిలు పట్ల అల్పవిశ్వాసము కలిగియుంటారో వారు ఆలాంటి అభిప్రాయానికి రావచ్చు ఎందుకనగా ఆయన ప్రజలపట్ల కఠినంగా, క్రూరంగా వ్యవహరించిన దృష్టాంతములు వాక్యములో ఉన్నాయి. సంఖ్యాకాండము 15:32–36 లో ఒక మనుష్యుడు సబ్బాతు దినమని గ్రహింపక సబ్బాతు దినమున కట్టెలు ఏరుకొనుటకు వెళ్ళి రాళ్లచేత

కొట్టబడి చంపబడ్డాడు. లేఖనాలను యదాలాపంగా చదివే చాలామంది ప్రజలకు స్పష్టత ఉండకపోయినప్పటికీ ఇది కఠినమైనదిగా తోచవచ్చు కాని ఇలాంటి కఠినమైన శిక్షణ వెనుక ఒక ఉద్దేశ్యమున్నది. రోమా 7:13 లో పౌలు చెప్పుచున్నట్లు మనము చేసిన పాపము అత్యధికమైన పాపముగా అగపడునట్లు చేయుటకొరకు ధర్మశాస్త్రము ఇవ్వబడిందని శ్రద్ధగా మనం పాతనిబంధనను అధ్యయనం చేస్తే స్పష్టమౌతుంది. ఆ ఉద్దేశ్యమేమనగా ప్రజలు తమ పాపములు ఘోరమైనవని, అవి దేవుని యెదుట తమమీద మోపబడుతున్నాయని వారు తెలిసికొనలేకపోయారు. వారు తమతో తాము పోల్చుకుంటూ, ఇతరులు చేసిన క్రియలతో తమ క్రియలను పోల్చుకుంటూ పొరపాటు చేసారు.

పాపము చేసినవారు ఎవరో ఒకరు మరణముచేత దండింపబడకపోతే పాపము చెడ్డవిషయము కాదని భావించుకొని తమ జీవితమును పూర్తిగా చెడుపుకుంటారు. వారు మంచి చెడ్డలను గూర్చిన పూర్తి గ్రహింపును కోల్పోయారు గనుక దేవుడు మానవాళి అంతటిని తిరిగి క్రమములోనికి అనగా సరియైన జీవన విధానములోనికి తీసుకొని వచ్చేందుకు ధర్మశాస్త్రమును నియమించాడు. తద్వారా మానవుడు అపవాదిని మరియు వాని శోధనలను తృణీకరించి, తప్పుడు మార్గములో వెళ్ళక సరైన దిశలోనికి రావలెనని దేవుడు దీనిని చేసాడు.

"ఇవన్నీ నీవు ఆచరించితేనే తప్ప నిన్ను అంగీకరించను లేదా ప్రేమించను" అని చెప్పే ఉద్దేశ్యముతో దేవుడు ధర్మశాస్త్రమును, ఆజ్ఞలను ఇవ్వలేదు. అది ఆయన సహజగుణము కాదు. ఆయన మనము తప్పుఒప్పులను గూర్చి సునిశితమైన పరిజ్ఞానాన్ని కలిగియుండాలని గాక మనకు ఒక రక్షకుడు అవసరమైయున్నాడని తెలుపుటకొరకే ఇచ్చాడు. అసలు సమస్య ఏమిటనగా తాము దేవునిచేత ప్రేమించబడుటకుముందే పరిపూర్ణత కలిగియుండాలని, ప్రజలు భావించడమే. ఇది చాలామందిని తాము చేసిన క్రియలకు అనుగుణంగానే దేవుడు తమను ప్రేమిస్తాడనే దృక్పదానికి నడిపిస్తుంది. ప్రతి విషయాన్ని ఖచ్చితంగా సరిగా చేయడానికి ప్రయత్నిస్తేనేతప్ప దేవునిచేత అంగీకరింపబ–డమని వారు బావిస్తున్నారు. ఇది బైబిలు సందేశము కానేకాదు.

దేవుని హృదయం మానవజాతి చేసిన పాపాలను ఎత్తిచూపకుండా.... వాటిని వారిమీద మోపకుండా.... తీర్పు తీర్చకుండా.... వారితో తాను సమాధానపడాలనుకుంటుంది. ఇదే మానవులందరిపట్ల మరియు నేడు నీ పట్ల బైబిలులో దేవునికి గల హృదయం. ఆయన యధార్థహృదయాన్ని నీవు అర్థం చేసుకోవలసి ఉంది. "దేవుడు ప్రేమాస్వరూపి" (1యోహాను 4:8). ఆయన నీ పాపమును మరియు ఆయన నుండి నిన్ను వేరుపరచే దేనిసైనా సరే తీసివేయాలని ఆశిస్తున్నాడు. ఆయన యేసు ద్వారా దానిని ఇప్పటికే నెరవేర్చాడు. మరియు ఆయన నీతో సంబంధము కలిగియుండగోరుచున్నాడు. అయితే అది నీ క్రియలమూలమైనది కాకుండా యేసు నీ పాపములను భరించాడని నీవు విశ్వసించి అంగీకరించుటద్వారా కలిగియుండాలి. నీ జీవితములోని వైఫల్యాలతో నిమిత్తములేకుండా నీవు దేవునితో సంబంధాన్ని కలిగియుండవచ్చు. ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమే ఆయన నిన్నడుగుచున్నాడు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. ఆదికాండము 3:1 చదువుము. సాతాను హవ్వను అడిగిన ప్రశ్న ఏది?
జ.

2. ఆదికాండము 2:17 మరియు ఆదికాండము 3:3 చదువుము. దేవుడు నిజముగా ఆదాముతో చెప్పిన దానితో హవ్వ చేర్చిచెప్పిన పదము లేక పదములు ఏవి?
జ.

3. ఆదికాండము 3:6 చదువుము. ఒకప్పుడు సాతాను హవ్వ హృదయములో దేవుని వాక్కు పట్ల సందేహాన్ని ఏర్పరచగలిగింది. ఈ వచనములో ఆమె ఏమి చేసింది?
జ.

4. ఆదికాండము 3:9–10 చదువుము. ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత దేవుడు వారితో సంబంధమును కలిగి ఇంకనూ వారితో సంభాషణలు కొనసాగించాడా?
జ.

5. ఆదికాండము 3:22, 24 చదువుము. దేవుడు ఆదాము హవ్వలను ఏదేను వనములో నుండి ఎందుకు బయటకు పంపివేసాడు?
జ.

6. శిక్ష వలన కాకుండా కృపచేత దేవుడు చేసిన కార్యముగా నీవు దీనిని పరిగణించుచున్నావా?
జ.

7. రోమా 5:17 చదువుము. దేవునియొక్క సమృద్ధిగల కృపాదానమును మనలో ఎవరు పొందగలరు?
ఎ. కొనువారు
బి. సంపాదించువారు
సి. పొందుకొనేవారు

8. రోమా 6:23 చదువుము. పాపము చేసినట్లయితే మనము దేనికి పాత్రులమైయున్నాము?
జ.

9. దేవుడు తన కృపచేత మనము పొందవలసిన దానికి బదులుగా ఏమి అనుగ్రహించాడు?
జ.

10. రోమా 10:3 చదువుము. దేవునియెదుట మనలను మనమే నీతిమంతులుగా నిలుపుకొనుటకు ప్రయత్నించుటవలన మనము ఏమి చేయుటలో విఫలమౌతాము?
జ.

11. 1 యోహాను 1:9 మరియు రోమా 4:3 చదువుము. మనము కేవలము విశ్వాసముంచినట్లయితే మనపాపములు మరియు దోషములన్నిటికి ప్రతిగా ఏమి చేస్తానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు?
జ.

12. దేవుని గుణమును గురించి దీనిని బట్టి నీకు తెలిసినదేమి?
జ.

## ప్రశ్నలలో ఉపయోగింపబడిన లేఖనాలు

ఆదికాండము 3:1 – "దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో –ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను.

ఆదికాండము 2:17 – అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు; నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను.

ఆదికాండము 3:3 – అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలములను గూర్చి, దేవుడు–మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను.

ఆదికాండము 3:6 – స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడా తినెను;

ఆదికాండము 3:9–10, (9) దేవుడైన యెహోవా ఆదామును పిలిచి–నీవు ఎక్కడ ఉన్నావనెను, అందుకతడు–నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.

ఆదికాండము 3:22–24 –(22) అప్పుడు దేవుడైన యెహోవా–ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మన–లో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవవృక్షఫలమును కూడ తీసుకొని తిని నిరంతరము జీవించునేమో అని (23) దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలోనుండి అతని పంపివేసెను. (24) అపుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెనుకు తూర్పుదిక్కున కెరూబులను, జీవవృక్షమునకు పోవుమార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.

రోమా 5:17 – మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.

రోమా 6:23 – ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.

రోమా 10:3 – ఏలయనగా వారు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబ–డలేదు.

1 యోహాను 1:9 – మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

రోమా 4:3 – అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను.

## జవాబులు

1. ఆదికాండము 3:1 చదువుము. సాతాను హవ్వను అడిగిన ప్రశ్నఏది?
జ.ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలమునైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా?

2. ఆదికాండము 2:17 మరియు ఆదికాండము 3:3 చదువుము. దేవుడు నిజముగా ఆదాముతో చెప్పిన దానితో హవ్వ చేర్చిచెప్పిన పదము లేక పదములు ఏవి?
జ. వాటిని ముట్టకూడదనియు.

3. ఆదికాండము 3:6 చదువుము. ఒకప్పుడు సాతాను హవ్వ హృదయములో దేవుని వాక్కు పట్ల సందేహాన్ని ఏర్పరచగలిగింది. ఈ వచనములో ఆమె ఏమి చేసింది?
జ. ఆ వృక్షఫలములలో కొన్ని తీసుకొని తినెను.

4. ఆదికాండము 3:9–10 చదువుము. ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత దేవుడు వారితో సంబంధమును కలిగి ఇంకనూ వారితో సంభాషణలు కొనసాగించాడా?
జ.అవును.

5. ఆదికాండము 3:22, 24 చదువుము. దేవుడు ఆదాము హవ్వలను ఏదేను వనములో నుండి ఎందుకు బయటకు పంపివేసాడు?
జ.వారు జీవవృక్షఫలమును తీసుకొని తిని నిత్యము పాపస్థితిలో జీవించకుండుటకు.

6. శిక్ష వలన కాకుండా కృపచేత దేవుడు చేసిన కార్యముగా నీవు దీనిని పరిగణించుచున్నావా?
జ.అవును.

7. రోమా 5:17 చదువుము. దేవునియొక్క సమృద్ధిగల కృపాదానమును మనలో ఎవరు పొందగలరు?
జ.సి. పొందుకొనువారు.

8. రోమా 6:23 చదువుము. పాపము చేసినట్లయితే మనము దేనికి పాత్రులమైయున్నాము?
జ.మరణము.

9. దేవుడు తన కృపచేత మనము పొందవలసిన దానికి బదులుగా ఏమి అనుగ్రహించాడు?
జ.యేసులో నిత్యజీవము.

10. రోమా 10:3 చదువుము. దేవునియెదుట మనలను మనమే నీతిమంతులుగా నిలుపుకొనుటకు ప్రయత్నించుటవలన మనము ఏమి చేయుటలో విఫలమౌతాము?
జ.యేసే మన నీతి అని అప్పగించుకొనుటలో విఫలమగుదుము.

11. 1 యోహాను 1:9 మరియు రోమా 4:3 చదువుము. మనము కేవలము విశ్వాసముంచినట్లయితే మనపాపములు మరియు దోషములన్నిటికి ప్రతిగా ఏమి చేస్తానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు?
జ. వాటిని తొలగించును, క్షమించును మరియు మరచిపోవును.

12. దేవుని గుణమును గురించి దీనిని బట్టి నీకు తెలిసినదేమి?
జ. ఆయన కృపామయుడు ప్రేమాస్వరూపి అని.

# భాగము – 1

## పాఠము – 5

# దేవుని స్వభావము

ఆండ్రూ వోమక్

దేవునితో సవ్యమైన సంబంధాన్ని కలిగియుండుటకు మనం ఆయన స్వభావాన్ని మరియు ఆయన సహజ గుణాలను తెలిసికోవాలి. మన పాపమును బట్టి దేవుడు మనపై కోపంగా ఉన్నాడా లేక మన క్రియలను బట్టి కాక తన కనికరమును బట్టి మనకు జీవమును మరియు ఆశీర్వాదమును అనుగ్రహించు కరుణగల దేవుడై ఉన్నాడా? దేవుడు మార్పు చెందలేనివాడని మరియు భిన్నమైనవాటిని ఎన్నడు చేయనివాడని లేఖనములు రెండు దృక్పథాలను కలిగిస్తాయి. దేవుడు మానవుల పాపములను వారికి విరోధముగా ఎత్తి పట్టాడు అనే అర్థాన్నిచ్చే కాలమొకటి బైబిలునందు ఉండినది.

దీనిని పిల్లలను పెంచడంతో పోల్చి చెప్పవచ్చు. వారు చాలా చిన్నవారుగా ఉన్నప్పుడు వారు ఎందుకు సరిగా ప్రవర్తించాలో లేక వారు స్వార్థంగా ఉండకుండా వారి సహోదర, సహోదరీల దగ్గరనుండి ఆటబొమ్మలను తీసుకోకుండా ఉండాలని వారికి కారణాలు తెల్పుతూ చెప్పడం సాధ్యం కాదు. కాని వారికి కొన్ని నియమాలు చెప్పాలి, వాటిని ఉల్లంగించినప్పుడు వారిని సరిచేయుటకు క్రమశిక్షణలో ఉంచాలి. వారు స్వార్ధపరులుగా ఉండుట వల్ల సాతానుకు స్థానమిస్తున్నారని కాని లేదా వారికి దేవునిగురించి మరియు దయ్యమును గురించిన అవగాహన లేకపోయినప్పటికీ బలవంతంగా ఆ నియమాలకు లోపరచబడుతారు. వారికి విషయాలపట్ల అవగాహన లేకపోవచ్చు అయితే వారు తిరిగి అలాంటి పనులు చేస్తే శిక్షించబడుతారనే విషయాన్ని అర్థం చేసుకునేవారిగా చేయవలసి వుంటుంది

సరిగ్గా ఇలాంటి భావంతోనే పాతనిబంధనలో దేవుడు చేసాడు. పూర్వపు ప్రజలు తిరిగి జన్మించలేదు, వారు మనలాగా నూతననిబంధన క్రింద మనము కలిగియున్న ఆత్మ ప్రత్యక్షతను కలిగియుండలేదు. అందువలన వారికి పాపములనుండి తీర్పు తీర్చుటకు శిక్షతోను, కొన్ని పర్యాయములు మరణదండనతోను కూడిన ధర్మశాస్త్రమును వారికి ప్రేరణాత్మకంగా అనుగ్రహించాడు. ఎందుకనగా సాతాను ప్రజలను పాపముద్వారా నాశనం చేయుచుండెను, అందుకు పాపమును అదుపులో పెట్టవలసి వచ్చింది, వారు కూడా బలవంతము చేయబడ్డారు. దీనివలన మన పాపములవలన దేవుడు మనలను నిజముగా ప్రేమించుటలేదు అనే వ్యతిరేక భావము కలిగినప్పటికీ దేవుని వాక్యము ఆ విధంగా బోధించుటలేదు. రోమా 5:13 "ఏలయగా ధర్మశాస్త్రమువచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపించబడదు". పై వాక్యములో చెప్పబడినట్లు "ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చు వరకు", అనగా యూదులకు దేవునిచేత అనుగ్రహించబడిన పది ఆజ్ఞలు మరియు ఇతర ఆచారయుతమైన ఆజ్ఞలు ఇవ్వబడిన మోషే దినము వరకు అని అర్థము. ఆ సమయము వరకు పాపము ప్రపంచములో ఉండినది కాని మోపబడలేదు. "మోపుట" అను పదము జమా, ఖాతా, లెక్కకు సంబంధించినది. ఉదాహరణకు మీరు దుకాణమునకు పెళ్లి కొన్ని పర్యాయములు నా ఖాతాలో పేయమని చెప్పుచుండవచ్చు. అది ఎప్పుడైతే మీ ఖాతాలో పేయబడుతుందో అప్పుడు అది మీ ఖాతాలో నమోదు చేయబడి మీ చేత చెల్లించబడుతుంది. మరియు ఆ కొనుగోలు మీ మీద మోపబడుతుంది. పాపము వారికి ఈ విధంగా మోపబడలేదు. అంటే పాపము వారి ఖాతాలో నమోదు చేయబడలేదని అర్థము.

పది ఆజ్ఞలు అనుగ్రహింపబడే సమయము వరకు పాపము మానవులకు వ్యతిరేకంగా ఎత్తిపట్టబడలేదని ఈ వాక్యము తెలియజేస్తుంది. అదొక ఆశ్చర్యకరమైన వాంగ్మూలము. ఆదికాండము 3 మరియు 4 అధ్యాయాలను గమనించండి. ఆదాము హవ్వలు దేవునికి వ్యతిరేకంగా పాపము చేసినప్పుడు దేవుడు పరిశుద్ధుడుగా ఉండి మానవుడు పాపిగా మారడం వల్ల ఆయన మానవాళిపట్ల ఏమి చేయజాలక పోయాడనే భావన చాలామంది

కలిగియున్నారు. ఒక పరిశుద్ధుడైన దేవుడు అపవిత్రుడైన మానవునికి ఏమి చేయజాలక పోవడం వలనే తన సన్నిధినుండి, ఏదెను వనమునుండి వెళ్లగొట్టాడని వారు భావిస్తారు. మరియు మంచిపనులు చేయుట ద్వారా నిన్ను నీవు శుద్ధీకరించుకొననంతవరకు నీవు తిరిగి దేవునితో ఎలాంటి సంబంధాన్ని కలిగియుండలేవని కూడా వారు భావిస్తారు. అది యేసుక్రీస్తు తీసుకువచ్చిన సందేశానికి భిన్నమైనది. రోమా 5:8 చెప్పుచున్నది "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను." అందుచేతనే క్రొత్తనిబంధన మీ క్రియచేత మీరు శుద్ధీకరింపబడిన తరువాత గాక మీరు పాపముతోనే జీవించుచున్నప్పటికిని దేవుడు మీ పట్ల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడని బోధించుచున్నది. మిమ్మును యథాతథంగా దేవుడు ప్రేమిస్తున్నాడని అర్థం చేసుకోవడమే మీ జీవితాలను మార్చివేసే ఒక గొప్ప సువార్త సత్యమైయున్నది. మీరు ఆయన ప్రేమను పొందగలిగినట్లయితే ఆయన మిమ్మును ఎంతో అధికంగా ప్రేమిస్తాడు,మీరున్న స్థితిలోనే మీరు ఉండాలని అనుకోరు. మీరు మార్పునొందుతారు. అయితే మీ మార్పు దేవుని ప్రేమను పొందుటకొరకు కాకుండా దేవుని ప్రేమచేత ఉత్పన్నమైనదిగా ఉంటుంది.

ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత కూడా దేవుడు వారితో మాట్లాడుతూ ఇంకను మానవునితో సహవాసము కలిగియున్నట్లుగా మీరు ఆదికాండము 4 వ అధ్యాయములో గమనించవచ్చు. కయీను మరియు హేబెలుతో వారు బలులు అర్పించుటకు వచ్చినప్పుడు వారితో ఆయన బయటకు వినబడు స్వరముతో మాట్లాడాడు. ఆయన స్వరము వారిని భయపెట్టే విధముగా కాకుండా, వారు ఆ స్వరమునకు అలవాటుపడిన వారని వారి ప్రతిస్పందనను బట్టి మనము గమనించవచ్చు. కయీను తన తమ్ముడైన హేబెలును చంపి భూమిమీద తొలి హంతకుడైనప్పుడు వినబడగలిగే ఆయన స్వరము పరలోకమునుండి వచ్చింది. "నీ తమ్ముడైన హేబెలు ఎక్కడ ఉన్నాడని అడుగగా" కయీను దేవునితో అబద్ధమాడినాడు. తప్పుచేసాననే భావం లేకున్నట్లుగా అది తోస్తుంది. భయపడకుండుట వారికి అనుగ్రహింపబడినట్లుగా ఉండుట ఒక వ్యక్తి దేవుని స్వరమును వినుచూ ఉంటేనే అది సాధ్యమౌతుంది. దీనినంతటిని బట్టి సర్వసాధారణంగా నమ్ముతున్నట్లుగా దేవుడు తన సహవాసాన్ని విడువకుండా మానవాళితో ఇప్పటికి కూడా కలిగియున్నాడని తెలియవస్తుంది. ఆయన మనుష్యుని పాపములను అతనిమీద మోపుటలేదు. అది వారి తప్పుకాదని వారి పాపములను క్షమించాడని అర్థమగుచున్నదా? లేదు. ఆ కారణము చేతనే చివరకు దేవుడు ధర్మశాస్త్రమును ఇచ్చాడు. మానవుడు తనకు ఒక రక్షకుని అవసరమున్నదని తెలుసుకొని తనను తాను తగ్గించుకొని పాపక్షమాపణను ఒక బహుమానముగా పొందుకోవాలన్న విషయాన్ని దేవుడు మానవునికి చూపవలసి వచ్చింది. విచారకరమేమనగా మతము దీనిని మరుగుపరచి, ధర్మశాస్త్రములో ఉన్న సమస్తమును పాటించుటకు నీవు శ్రమించి దేవుని క్షమాపణను, అంగీకారాన్ని సంపాదించుకో అంటూ అజమాయిషి చేస్తూ బోధిస్తుంది. కాని పాత నిబంధనలో దేవుడు ధర్మ శాస్త్రమును ఇచ్చుటకు గల ఉద్దేశ్యము అది కాదు. నీ పాపముల నుండి నిన్ను నీవు నీ క్రియల ద్వారా ఎప్పటికిని రక్షించుకోలేవని, దేవుని స్థాయిలో ఉన్న పరిశుద్ధతను చేరుకోలేవని నీవు తెలుసుకొనుటకు మరియు నీ పాపక్షమాపణ కొరకు దేవుని కనికరము నీకు అవసరమైయున్నదని నీకు తెలియజేయుటకు ధర్మ శాస్త్రము ఇవ్వబడింది. నిజానికి దేవుడు ఎల్లప్పుడు ప్రేమించువాడైయున్నాడు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. రోమా 5:13 చదువుము. "ఆరోపించుట" అను పదమునకు అర్థమేమి?
జ.

2. రోమా 7:7 చదువుము. ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమి?
జ.

3. గలతీయులకు 3:24 చదువుము. ఈ వాక్యానుసారముగా ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమి?
జ.

4. యోహాను 8:1–11 చదువుము. వ్యభిచారములో పట్టబడిన స్త్రీ పట్ల యేసు ఏ విధముగా వ్యవహరించాడు?
జ.

5. యేసు మాటలు మరియు క్రియలు దేవుని నిజస్వభావమును ప్రతిఫలింపజేసినవా? యోహాను 3:34 చూడుము.
జ.

6. 1 యోహాను 4:8 చదువుము. ఈ వచనము ప్రకారము దేవుని నిజమైన స్వభావమేమిటి?
జ.

7. రోమా 5:6 చదువుము. దేవునిప్రేమ మనపట్ల ఎప్పుడు, మనము ఏమై ఉన్నప్పుడు వెల్లడి పరచబడింది?
జ.

8. రోమా 5:8 చదువుము. మనము ఏమై ఉన్నప్పుడు దేవుడు మనలను ప్రేమించాడు?
జ.

9. రోమా 5:10 చదువుము. మనము ఏమై ఉన్నప్పుడు దేవుడు ప్రేమించాడు?
జ

10. నీ పాపములకొరకు యేసు విమోచన క్రయధనముగా బలిగా అర్పించబడ్డాడని విశ్వసించి, నీ పాపములను క్షమించి నీ రక్షకునిగా ప్రభువుగా ఉండమని నీవు యేసుక్రీస్తును వేడుకొన్నట్లయితే దేవుడు నీ పట్ల ఆయన సహజ స్వభావమైన కరుణ, కృపలను చూపగలడా?

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

రోమా 5:13 – ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు.

రోమా 7:7 – కాబట్టి ఏమందుము? ధర్మశాస్త్రము పాపమాయెనా? అట్లనరాదు. ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును. ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పనియెడల దురాశయన ఎట్టిదో నాకు తెలియకపోవును.

గలతీ 3:24 – కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను.

యోహాను 8:1–11 – (1) యేసు ఒలీవలకొండకు వెళ్లెను. (2) తెల్లవారగానే యేసు తిరిగి దేవాలయములోనికి రాగా ప్రజలందరు ఆయన యొద్దకు వచ్చిరి గనుక ఆయన కూర్చుండి వారికి బోధించుచుండెను. (3) శాస్త్రులును పరిసయ్యులును, వ్యభిచారమందు పట్టబడిన యొక స్త్రీని తోడుకొనివచ్చి ఆమెను మధ్య నిలువబెట్టి (4) –బోధకుడా యీ స్త్రీ వ్యభిచారము చేయుచుండగా పట్టబడెను; (5) అట్టివారిని రాళ్ళ రువ్వి చంపవలెనని ధర్మశాస్త్రములో మోషే మనకాజ్ఞాపించెను గదా; అయినను నీవేమి చెప్పుచున్నావని ఆయన నడిగిరి. (6) ఆయనమీద నేరము మోపవలెనని ఆయనను శోధించుచు ఈలాగున అడిగిరి. అయితే యేసు వంగి, నేలమీద వ్రేలితో ఏమో వ్రాయుచుండెను. (7) వారాయనను పట్టువదలక అడుగుచుండగా ఆయన తలయెత్తి చూచి–మీలో పాపములేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి (8) మరల వంగి నేలమీద వ్రాయుచుండెను. (9) వారామాట విని, పెద్దవారు మొదలుకొని చిన్నవారివరకు ఒకని వెంట ఒకడు బయటకు వెళ్లిరి; యేసు ఒక్కడే మిగిలెను; ఆ స్త్రీ మధ్యను నిలువబడియుండెను. (10) యేసు తలయెత్తి చూచి–అమ్మా, వారెక్కడ ఉన్నారు? ఎవరును నీకు శిక్ష విధింపలేదా? అని అడిగినప్పుడు (11) ఆమె–లేదు ప్రభువా అనెను. అందుకు యేసు–నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.

యోహాను 3:34 – ఆయన సాక్ష్యము అంగీకరించినవాడు దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు. ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండా ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును.

1 యోహాను 4:8 – దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు.

రోమా 5:6 – ఏలయనగా మనమింక బలహీనులమైయుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చని–పోయెను.

రోమా 5:8 – అయితే దేవుడు మనయెడల తన ప్రేమను పెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.

రోమా 5:10 – ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవుని–తో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము.

### జవాబులు

1. రోమా 5:13 చదువుము. "ఆరోపించుట" అను పదమునకు అర్థమేమి?
జ.ఒకరి ఖాతాలో జమచేయబడి చెల్లించబడుట

2. రోమా 7:7 చదువుము. ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమి?
జ. పాపమును తెలియబరచుట.

3. గలతీయులకు 3:24 చదువుము. ఈ వాక్యానుసారముగా ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమి?
జ.మానవులకు యేసుక్రీస్తును రక్షకుని అవసరతను చూపించుట.

4. యోహాను 8:1–11 చదువుము. వ్యభిచారములో పట్టబడిన స్త్రీ పట్ల యేసు ఏ విధముగా వ్యవహరించాడు?
జ.కృప మరియు కరుణతో.

5. యేసు మాటలు మరియు క్రియలు దేవుని నిజస్వభావమును ప్రతిఫలింపజేసినవా? యోహాను 3:34 చూడుము.
జ.అవును.

6. 1 యోహాను 4:8 చదువుము. ఈ వచనము ప్రకారము దేవుని నిజమైన స్వభావమేమిటి?
జ.ప్రేమ.

7. రోమా 5:6 చదువుము. దేవునిప్రేమ మనపట్ల ఎప్పుడు, మనము ఏమై ఉన్నప్పుడు పెల్లడి పరచబడింది?
జ.బలహీనులమై యున్నప్పుడు, అనగా భక్తిహీనులమై నిస్సహాయులుగా ఉన్నప్పుడు.

8. రోమా 5:8 చదువుము. మనము ఏమై ఉన్నప్పుడు దేవుడు మనలను ప్రేమించాడు?
జ. పాపులముగా ఉండినప్పుడు.

9. రోమా 5:10 చదువుము. మనము ఏమై ఉన్నప్పుడు దేవుడు ప్రేమించాడు?
జ. శత్రువులుగా ఉండినప్పుడు.

10. నీ పాపములకొరకు యేసు విమోచన క్రయదనముగా బలిగా అర్పించబడ్డాడని విశ్వసించి, నీ పాపములను క్షమించి నీ రక్షకునిగా ప్రభువుగా ఉండమని నీవు యేసుక్రీస్తును వేడుకొన్నట్లయితే దేవుడు నీ పట్ల ఆయన సహజ స్వభావమైన కరుణ, కృపలను చూపగలడా?
జ.అవును.

# భాగము – 1

## పాఠము – 6

# పశ్చాత్తాపము

### డాన్ క్రో

కొందరు పశ్చాత్తాపము అనే మాటను తప్పుగా అర్థం చేసుకొంటారు. పశ్చాత్తాపమనగా పరిపూర్ణులుగా ఉండుట కాదు గాని దిశలో మార్పు లేదా గమనంలో మార్పు అని అర్థం. మనము తప్పిపోయిన కుమారుని ఉపమానమును గురించి చర్చించ బోవుచున్నాము. ఈ ఉపమానములో యేసు ఒక వ్యక్తి పశ్చాత్తాపమొందుటను గూర్చి చక్కగా వివరించాడు. లూకా 15:11–12లో యేసు చెప్పెను "మరియు ఆయన ఇట్లనెను–ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. వారిలో చిన్నవాడు–తండ్రీ, ఆస్తిలో నాకువచ్చు భాగమిమ్మని తన తండ్రినడుగగా, అతడు వారికి తన ఆస్తిని పంచిపెట్టెను."

చిన్నకుమారుడు తన తండ్రి మరణమునకు ముందే తనకు రావలసిన వారసత్వ సంపదను పంచిపెట్టమని కోరాడు. ఇది అసాధారణమైనది. అయినా అతని తండ్రి అతని కోరికను మన్నించి వారసత్వంగా వచ్చే భాగమునిచ్చాడు. 13 వ వచనములో – "కొన్ని దినములైన తరువాత ఆ చిన్న కుమారుడు సమస్తమును కూర్చుకొని దూరదేశమునకు ప్రయాణమైపోయి, అచ్చట తన ఆస్తిని దుర్వ్యాపారమువలన పాడుచేసెను" చిన్న కుమారుడు తన ఆస్తిగా వచ్చిన భాగములోని సంపదనంతటిని కూర్చుకొని, దూరదేశమునకు పెళ్ళి అల్లరితో కూడిన జీవితము గడిపి వ్యర్థము చేసాడు. కొన్ని తర్జుమాలలో "పేశ్యాగమనము చేయుచు విందులు వినోదములు చేయుచు" అని కూర్చబడియున్నది.

14–15 వచనములు చదువుము. "అదంతయు ఖర్చు చేసిన తరువాత ఆ దేశమందు గొప్పకరువు రాగా (ఆ దేశము పేదరికములో మ్రగ్గి ప్రజలు ఆకలితో అలమటించారు) వాడు ఇబ్బంది పడసాగి, పెళ్లి ఆ దేశస్థులలో ఒకని చెంత చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వాని పంపెను." అతడు ఆ దేశస్థులలో ఒకనివద్ద పనిలో కుదిరి పందులను మేపుటకు పంపబడ్డాడు. 16 వచనములో "వాడు పందులు తిను పొట్టుతో తన కడుపు నింపుకొన ఆశపడెను గాని యెవడును వాని కేమియు ఇయ్యలేదు." అతడు పస్తులుంటూ విపరీతమైన ఆకలితో అలమటించి "నాకు కనీసము పందులకు పేయు ఆహారమైనా ఇవ్వండి" అని పేడుకున్నాడు కాని ఎవడును వానికి ఏమియు ఇవ్వలేదు". అతడు తనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్థినంతటిని దుర్వ్యయము చేసాడు. 17 వ వచనమును కూడా గమనిస్తే – "అయితే బుద్ధి వచ్చినప్పుడు వాడు–నా తండ్రియొద్ద ఎంతోమంది కూలివాండ్రకు అన్నము సమృద్ధిగా ఉన్నది, సేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను" ఒక తర్జుమాలో "తనస్థితిని తాను తెలుసుకొనినప్పుడు" అని కూర్చబడియున్నది. ఇంకో విధానంగా చెప్పితే తన తండ్రి సేవకులు తినుటకు తగినంత ఆహారమును కలిగియుండగా, వాడు ఆకలితో చచ్చిపోవుచున్నాడు.

అతడొక నిర్ణయము చేసుకొన్నాడు. అతడు పశ్చాత్తాపపడ్డాడు. పశ్చాత్తాపమనగా మనస్సు మారుట, ఒక వ్యక్తి తనకు తాను తన హృదయాంతరంగాన్ని పరిశీలించుకొని తాను కొత్త దిశలో హృదయ పరివర్తనము నొందుట అని అర్థము. 18–19 వచనాలలో అతడు చెప్పెను, "సేను లేచి నా తండ్రియొద్దకు పెళ్లి –తండ్రి, సేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను; నన్ను నీ కూలివారిలో ఒకనిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని, లేచి తండ్రియొద్దకు వచ్చెను". "నన్ను కేవలం ఒక కూలివానిగా చేసికో తండ్రీ, సేను నీకు విరోధముగా పాపము చేసాను, ఆస్తినంతటిని దుర్వ్యయం చేసాను, దేవునికి విరోధముగా పాపము చేసాను. కేవలం ఒక కూలివానిగా నన్ను చేసుకో" ....పెంటసే అతడు లేచి తన తండ్రియొద్దకు పెళ్లాడు. పశ్చాత్తాపము అంటే కేవలము అభిప్రాయాలలో మార్పు, ఆలోచనా సరళిలో, మనసులో మార్పు మాత్రమే గాక అంతకు మించిన హృదయపరివర్తన, అది ఒక వ్యక్తి వారేమి విశ్వసించుచున్నారో దానినంతటిని పరిశీలించేలా పరిభ్రమింపజేసి ఒక క్రొత్త మార్గములో క్రియాత్మకంగా

నడిపింపజేస్తుంది. మనమందరము మన తండ్రియైన దేవునినుండి, పరలోకమునుండి, ఇంటినుండి తొలగిపోయిన వారమై యున్నాము. బైబిల్లోన్ని యెషయా 53:6 చెప్పబడిన దేమనగా –"మనమందరము గొఱ్ఱెలవలే త్రోవతప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను" అయితే దేవుడు తన కరుణచేత మన పాపములను తీసివేసి వాటిని యేసుమీద మోపెను.

ఈ వృత్తాంతము 20–24 వచనాలలో కొనసాగించబడింది. "వాడు లేచి, తన తండ్రి యొద్దకు వచ్చెను" ఒకరోజు రాత్రి ఈ కథను అంతకుముందు ఎప్పుడూ వినని ఒకవ్యక్తికి చెప్పుచుండగా కుమారుడు తిరిగి వచ్చాడనే విషయాన్ని అతడు వినిన వెంటనే బహుశా అతని తండ్రి "కుమారుడా, నీవు చేసినది చూసావా, నీవు నా జీవితములో నేను కూడబెట్టిన ఆస్తినంతటిని వృధా చేసావు. నీవు నా కూలిలలో ఒకనిగా ఉండు" అని చెప్పివుండవచ్చునని అన్నాడు. బాహ్యసంబంధమైన అనేకులైన తండ్రులు బహుశా ఇలాంటి కోపంతో కూడిన భావన–తోనే ఉండవచ్చు. కాని ఈ తండ్రి భావాలను గమనించుదాం! "వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వాని చూచి కనికరపడి, (తిరిగివచ్చిన తన కుమారుని పట్ల కలిగిన ప్రేమతో) పరుగెత్తి వాని మెడమీద పడి ముద్దు పెట్టుకొనెను. అప్పుడు ఆ కుమారుడు అతనితో –తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను. అయితే తండ్రి తన దాసులను చూచి –ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొడిగించుడి; క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి, మనము తిని సంతోషపడుదము; ఈ నా కుమారుడు చనిపోయి మరలా బ్రదికెను, తప్పిపోయి దొరకెనని చెప్పెను; అంతట వారు సంతోషపడసాగిరి. వారు విందు చేసుకోసాగారు.

ఒకరోజు ఒక వ్యక్తి నాతో ఇలా అన్నాడు "యేసు నాతో చెప్పుచున్నది గమనించుచున్నాను, నేను కేవలం పరలోకపు తండ్రిపైపు ఆయన కరుణ కొరకు తిరిగి, తండ్రీ! నేను నీకు విరోధముగా పాపము చేసాను. నేను నీ కుమారుడనిపించుకొనుటకు యోగ్యుడను కాను, నన్ను అంగీకరించుము". అందుకు నేను మన పరలోకపు తండ్రి మనపట్ల కనికరము కలిగి, ఆయన నిన్ను కూలివానిగా చేర్చుకోడు కాని నిన్ను తన కుమారత్వమును పొందుటకు తిరిగి పూర్వపుస్థితికి తెస్తాడు. దేవుడు నీ కొరకు ఎదురు చూస్తున్నాడు, ఆయన వైపు నీవు మరలినావా? లేనియెడల నేడు నీవు దేవునివైపు, నీ తండ్రివైపు, నీ యింటివైపు, పరలోకమువైపు మరలవలసియున్నది.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. పశ్చాత్తాపమును నిర్వచించుము
జ.

2. లూకా 13:1–5 చదువుము. మనము నశింపకుండుటకు చేయవలసినదేమి?
జ.

3. 2 పేతురు 3:9 చదువుము. ప్రజలందరిపట్ల దేవుడు కలిగియున్న ఆశ ఏమిటి?
జ.

4. లూకా 16:19–31 వరకు చదువుము, లూకా 16:28 లో మృతులలోకములోనుండి ఒకడు తిరిగివచ్చి తన సహోదరులకు బోధించాలని ధనవంతుడు ఎందుకు కోరుచున్నాడు?
జ.

5. లూకా 16:30 చదువుము. వేదనాభరితమైన (నరకము) స్థలమునకు వెళ్లకుండుటకు సహోదరులు ఏమి చేయాలి?
జ.

6. అపోస్తలుల 26:18 చదువుము. ప్రత్యేకంగా చెప్పకపోయినప్పటికీ ఈ వచనము పశ్చాత్తాపమును గురించి చెప్పుచున్నది. పశ్చాత్తాపము నొందని వారికి సంభవించునదేమి?
జ.

7. అపోస్తలుల కార్యములు 26:20 చదువుము. ఈ వచనము చివరి భాగములో అన్యులు చేయవలసిన మూడు విషయములను గురించి వ్రాయబడింది. ఆ మూడు విషయాలు ఏవి?

8. మత్తయి 7:21–23 వరకు చదువుము. దేవుని చిత్తమునకు బదులుగా ఈ మనుష్యులు ఏమి చేయుచున్నారని యేసు చెప్పెను?
జ.

9. దీనిని బట్టి దేవుని పెదవులతో ఆరాధించుట కన్నా నిజమైన పశ్చాత్తాపము నొందుట యొక్క ప్రాధాన్యతను గూర్చి నీకేమి తోచుచున్నది?
జ.

10. యెషయా 55:7 చదువుము. దుష్టులు చేయవలసినది ఏమి?
జ.

11. భక్తిహీనులు చేయవలసిన రెండు విషయములు ఏవి?
జ.

12. పైన పేర్కొన్న పనులను చేసిన వ్యక్తి పట్ల దేవుడు ఏమి చేస్తాడు?
జ.

13. లూకా 15:7 చదువుము. పశ్చాత్తాపము నొందిన పాపి విషయములో పరలోకము యొక్క ప్రతిస్పందన ఏమిటి?
జ.

14. అపో 3:19 చదువుము. నీవు పశ్చాత్తాపము నొంది మార్చబడితే నీ పాపమునకు ఏమి సంభవించును?
జ.

## ప్రశ్నలతో ఉపయోగించబడిన లేఖనాలు

లూకా 13:1–5 – (1) పిలాతు గలిలయులైన కొందరి రక్తము వారి బలులలో కలిపియుండెను. ఆ కాలమున అక్కడనున్న కొందరు ఆ సంగతి యేసుతో చెప్పగా (2) ఆయన వారితో ఇట్లనెను – ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందున వారు గలిలయులందరికంటే పాపులని మీరు తలంచుచున్నారా? (3) కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు. (4) మరియు సిలోయములోని గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిదిమంది, యెరూషలేములో కాపురమున్న వారందరికంటే అపరాధులని తలంచుచున్నారా? (5) కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు.

2 పేతురు 3:9 – కొందరు ఆలస్యమని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు.

లూకా 16:19–31 – (19) ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములను ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడుచుండువాడు. (20) లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని ఇంట వాకిట పడియుండి (21) అతని బల్లమీదనుండి పడు రొట్టె ముక్కలతో ఆకలి తీర్చుకొనగోరెను; అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. (22) ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల–చేత అబ్రహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడెను. (23) అప్పుడతడు పాతాళములో బాధపడుతూ, కన్నులెత్తి దూరమునుండి అబ్రహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి (24) –తండ్రీపైన అబ్రాహామా, నాయందు కనికరపడి తన వ్రేలికొనను నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతన పడుచున్నానని కేకలువేసి చెప్పెను. (25) అందుకు అబ్రాహాము–కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి, అలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసుకొనుము; ఇపుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతన పడుచున్నావు. (26) అంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాట గోరువారు దాటి పోజాలకుండునట్లును,

అక్కడివారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నదని చెప్పెను. (27) అప్పుడతడు–తండ్రీ, అలాగైతే నా కయిదుగురు సహోదరులున్నారు (28) వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండా వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను. (29) అందుకు అబ్రాహాము–వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు; వారి మాటలు వినవలెనని అతనితో చెప్పగా (30) అతడు– తండ్రీపైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు; మృతులలోనుండి ఒకడు వారియొద్దకు పెళ్లినయెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను. (31) అందుకతడు–మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు వినని యెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను.

లూకా 16:30 – అతడు– తండ్రీపైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు; మృతులలోనుండి ఒకడు వారియొద్దకు పెళ్లినయెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను.

అపోస్తలుల 26:16–18 – నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను. నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము; నేను ఈ ప్రజలవలనను అన్యజనులవలనను హాని కలుగకుండా నిన్ను కాపాడెదను; వారు చీకటినుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవునిపైపునకును తిరిగి, నా యందలి విశ్వాసముచేత పాపక్షమాప–ణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరుచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.

అపోస్తలుల కార్యములు 26:20 – మొదట దమస్కులోని వారికిని, యెరూషలేములోను యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారుమనస్సు పొంది దేవునితట్టు తిరిగి మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని.

మత్తయి 7:21–23 – (21) –ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. (22) ఆ దినమందు అనేకులు నన్ను చూచి–ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. (23) అప్పుడు –నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును.

యెషయా 55:7 – భక్తిహీనులు తమ మార్గములను విడువవలెను దుష్టులు తమ తలంపులను మానవలెను వారు యెహోవాపైపు తిరిగినయెడల ఆయన వారియందు జాలిపడును వారు మన దేవునిపైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును

లూకా 15:7 – అటువలే మారుమనస్సు అక్కరలేని తొంబదితొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటే మారుమనస్సుపొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.

అపోస్తలుల కార్యములు 3:19–20 – (19) ప్రభువు సముఖమునుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును (20) మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచిపేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.

## జవాబులు

1. పశ్చాత్తాపమును నిర్వచించుము
జ.ఎ. అది నూతన నిశ్చయతకు నాంది.
బి. అది మానసిక పరిణామము.

సి. ఒకడు తన స్వంత మార్గమునుండి దేవుని మార్గము పైపు, దేవుని పైపు మార్చబడు ఫలితార్థ హృదయ పరివర్తన.
డి.సంపూర్ణత కాకపోయినప్పటికి దిశాగమనములో మార్పు
ఇ. ఒకని జీవితపు గమనంలో సంపూర్ణ దిశానిర్దేశం కలిగించే పరివర్తనాత్మక నిర్ణయం.
ఎఫ్. పాతమార్గమునుండి మరలి దేవునిపైపు మరియు ఆయన మార్గముపైపు తిరుగజేయు సంపూర్ణ నిశ్చయత.
జీ. ఒక వ్యక్తిని యేసుక్రీస్తుద్వారా దేవునిపైపునకు మరల్చుట.

2. లూకా 13:1–5 చదువుము. మనము నశింపకుండుటకు చేయవలసినదేమి?
జ.పశ్చాత్తాపము.

3. 2 పేతురు 3:9 చదువుము. ప్రజలందరిపట్ల దేవుడు కలిగియున్న ఆశ ఏమిటి?
జ.అందరు మారుమనస్సు పొందవలెనని.

4. లూకా 16:19–31 వరకు చదువుము, లూకా 16:28 లో మృతులలోకములోనుండి ఒకడు తిరిగివచ్చి తన సహోదరులకు బోధించాలని ధనవంతుడు ఎందుకు కోరుచున్నాడు?
జ.వారు ఈ పేదనకరమైన స్థలమునకు రాకుండా తప్పింపబడుదురని

5. లూకా 16:30 చదువుము. పేదనాభరితమైన (నరకము) స్థలమునకు పెళ్లకుండుటకు సహోదరులు ఏమి చేయాలి?
జ.వారు తప్పక పశ్చాత్తాపపడాలి

6. అపోస్తలుల 26:18 చదువుము. ప్రత్యేకంగా చెప్పకపోయినప్పటికీ ఈ వచనము పశ్చాత్తాపమును గురించి చెప్పుచున్నది. పశ్చాత్తాపము నొందని వారికి సంభవించునదేమి?
జ. ఎ. కన్నులు తెరువబడును
బి. చీకటినుండి పెలుగుపైపుకు తిరుగుట
సి. సాతాను అధికారమునుండి దేవునిపైపు తిరుగుట
డి. పాపక్షమాపణ నొందుట
ఇ. స్వాస్థ్యమును పొందుట

7. అపోస్తలుల కార్యములు 26:20 చదువుము. ఈ వచనము చివరి భాగములో అన్యులు చేయవలసిన మూడు విషయములను గురించి వ్రాయబడింది. ఆ మూడు విషయాలు ఏవి?
జ. ఎ. పశ్చాత్తాపము
బి. దేవునిపైపు తిరుగుట
సి. వారిక్రియలద్వారా వారి పశ్చాత్తాపమును నిరూపించుట

8. మత్తయి 7:21–23 వరకు చదువుము. దేవుని చిత్తమునకు బదులుగా ఈ మనుష్యులు ఏమి చేయుచున్నారని యేసు చెప్పెను?
జ.అక్రమము చేయువారలారా లేదా అన్యాయస్థులారా

9. దీనిని బట్టి దేవుని పెదవులతో ఆరాధించుట కన్నా నిజమైన పశ్చాత్తాపము నొందుట యొక్క ప్రాధాన్యతను గూర్చి నీకేమి తోచుచున్నది?
జ.రక్షణ హృదయములో నుండి కలుగును పెదవుల ద్వారా కాదు.

10. యెషయా 55:7 చదువుము. దుష్టులు చేయవలసినది ఏమి?
జ.వారి మార్గములను విడువవలెను.

11. భక్తిహీనులు చేయవలసిన రెండు విషయములు ఏవి?
జ.తన తలంపులను మానుకొని యెహోవాపైపు తిరుగవలెను.

12. పైన పేర్కొన్న పనులను చేసిన వ్యక్తి పట్ల దేవుడు ఏమి చేస్తాడు?
జ.కరుణచూపించును మరియు బహుగా క్షమించును.

13. లూకా 15:7 చదువుము. పశ్చాత్తాపము నొందిన పాపి విషయములో పరలోకము యొక్క ప్రతిస్పందన ఏమిటి?
జ.పరలోకములో సంతోషము కలుగును.

14. అపోస్త 3:19 చదువుము. నీవు పశ్చాత్తాపము నొంది మార్చబడితే నీ పాపమునకు ఏమి సంభవించును?
జ.నా పాపములు తుడిచిపేయబడును.

## భాగము – 1

## పాఠము – 7

# సమర్పణ

**డాన్ క్రో**

లూకా 14ః25–26 – బహు జనసమూహములు ఆయనతో కూడా వెళ్లుచున్నప్పుడు ఆయన వారితట్టు తిరిగి –ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు.

బహు జనసమూహము ఆయనతో కూడా వెళ్లుచున్నప్పుడు ఆయన వారితట్టు తిరిగి .... (లూకా 14ః25) ఈ సమయములో యేసు పరిచర్యలో బహుజనసమూహము యేసును వెంబడించారు. ఈ విషయము ఇంగ్లీషు భాషలో తేటపరచబడలేదు కాని గ్రీకు బాషలో తెలియపరచబడింది. దీనికి అర్థమేమనగా ఈ సమయములో బహుజనసమూహములు మానక మరల మరల యేసును వెంబడిస్తున్నారు. బహుశ ఆయన అద్భుత కార్యములు కావచ్చు లేదా ఆయన వారికి ఆహారమిచ్చుట కావచ్చు మనకైతే సరియైన కారణము తెలియదు కాని బహుజనసమూహములు ఆయనను వెంబడించుచున్నారు. సరిగ్గా ఇటువంటి తరుణములోనే యేసు ఉద్దేశ్యపూర్వకముగా వారిపైపు తిరిగి అనేకులు తిరిగి వెళ్లునట్లు, ఇకమీదట తనను వెంబడించకుండా చేయునట్లు అనిపించేలా కొన్ని విషయాలను చెప్పాడు.

ఎవడైనను నా యొద్దకు వచ్చి (దాని భావమేమనగా నన్ను వెంబడించాలనుకొనువారు, నాతో కూడా ఉండగోరువారు నన్ను అనుసరించుచు వచ్చే వారికి అవసరమైనది ఇది) తన తండ్రిని, తల్లిని, భార్యను, పిల్లలను, అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కాడు (లూకా 14ః26) నేను ఈ లేఖనాన్ని పరిశీలించినప్పుడు, "ప్రభువా, ద్వేషించుట అనే పదమునకు ఏదైతే అర్థమున్నదో నీవు దానిని అదే అర్థంతో చెప్పి ఉండవు" అని అనుకున్నాను. కాని నేను దానిని అధ్యయనం చేయడం ప్రారంభించి ఆ ద్వేషించుట అను పదమునకు అర్థం అక్షరాలా ద్వేషించుటయే అని కనుగొన్నాను.

యేసు ఈ విషయాన్ని నొక్కి చెప్పుటకొరకు శక్తివంతమైన పదాన్ని ఉపయోగించాడు. నీవు నీ తల్లిదండ్రులని, నీ తల్లిని, నీ అక్క/చెల్లిలిని నీ అన్న/తమ్ముడిని చివరకు నీ ప్రాణమును కూడా ద్వేషింపకపోతే ఆయన శిష్యుడివి కాలేవు. నేను మిమ్ములను ఒక విషయము అడగాలనుకుంటున్నాను. మీకు ఈ భూమిమీద ఉన్నటువంటి అత్యంత సన్నిహితమైన బాంధవ్యం ఏది? అది నీ తల్లి మరియు నీ తండ్రి లేదా నీ భార్య మరియు పిల్లలే. ఒక వేళ నీ భార్య నీకు విరోధముగా మారి నీకు విడాకులిచ్చినట్లయితే లేదా నీ తల్లి, నీ తండ్రి మరణించిన–ట్లయితే ఏమి జరుగుతుంది? అలాంటప్పుడు నిన్ను హత్తుకొనిఉండే వారెవరు? వారు నీ అక్క చెల్లెండ్రు మరియు అన్నదమ్ములై ఉండవచ్చు. యేసు నీవు వారిని ద్వేషింపకుంటే నీవు నా శిష్యుడవు కావు అని అంటున్నాడు. ఆయన ఏమి చెప్పుచున్నాడు?

యేసు మనకు ఎప్పుడూ ఉండే సన్నిహితసంబంధాలను గురించి మాట్లాడుచున్నాడు. ఆయన నీ నుండి ఒక నిశ్చయత కోరుచున్నాడు. తాను మాత్రమే ప్రాధాన్యత కలిగి ఉండేటువంటి నిశ్చయత. ఆయన నీ జీవితమంతటిలో ఏకైక వ్యక్తిగా ఉండాలనుకొంటున్నాడు. ఆయన నీతో తనకుగల బాంధవ్యాన్ని భూమిమీద నీవు కలిగియున్న అత్యంత సన్నిహితమైన బంధుత్వాలతో పోల్చి చెప్పుచున్నాడు. "ద్వేషించుట" అను పదము ఒక "రూపాలంకారము" పోల్చి చెప్పుటకు వాడబడే ఒక పదము. మరియు యేసు చెప్పుచున్నాడు, "నేను నీతో కలిగియున్న బాంధవ్యము అత్యంత ప్రాముఖ్యమైనది అందుకే నేను అది భూమిమీద నీవు కలిగియున్న అన్ని విషయాలకంటే ఉన్నతమైనదిగా ఉండాలని ఆశిస్తున్నాను." నీ భార్యకన్నా, నీ పిల్లలకన్నా, నీ తల్లికన్నా, నీ తండ్రికన్నా

లేక నీ అన్నదమ్ములు, నీ అక్కచెల్లెండ్ర కన్నా అధికంగా నీవు ప్రేమించే ఒకవ్యక్తి ఉన్నాడు. ఆ వ్యక్తి ఎవరో నీకు తెలుసా? దేవుడు కాడు. నీవే. నీవు నీకున్న అత్యంత సన్నిహిత బాంధవ్యముగల వారందరికంటే నిన్ను నీవే ఎక్కువగా ప్రేమిస్తావు.

వివాహాలు ఎందుకు విడిపోతున్నాయి? ఎందుకు జనులు విడాకులు తీసుకుంటున్నారు? ఎందుకంటే వారు తమతమ జీవితభాగస్వామి కన్నా తమను తామే ఎక్కువగా ప్రేమిస్తున్నారు కాబట్టి "నీవు నేను అనుకున్నట్లుగా చేయడం లేదు అందుకే నేను నిన్ను విడచిపెడుతున్నా".

నేనే అన్నింటికన్నా ప్రథమ ప్రాధాన్యత కలిగిన వాడినిగా ఉండాలి అనుకునే బాంధవ్యం ఒకటి ఉన్నది. అదే నీ స్వార్థపూరితమైన జీవితం అని యేసు చెప్పాడు. ఆయన విలువ చెల్లించకుండా కలిగే శిష్యత్వాన్ని గురించి మాట్లాడడం లేదు. మనము తనను వెంబడించాలని ఆయన కోరుచున్నాడు. ఆయనకే మనజీవితాలలో ప్రథమ ప్రాధాన్యత ఉండాలని ఆశిస్తున్నాడు. ఇదే నిజమైన శిష్యత్వం.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. లూకా 9:57–62 చదువుము. యేసును అనుసరించుట గురించిన నిశ్చయత స్థాయి విషయములో ఈ వాక్యభాగము ఏమని బోధించుచున్నది?
జ.

2. లూకా 8:13–14 క్రైస్తవ విశ్వాసమునుండి కొంతమంది ఎందుకు తప్పిపోవుచున్నారు లేదా పడిపోవుచున్నారు?
జ.

3. యెహెజ్కేలు 16:8 దేవుడు తన ప్రజలతో కలిగియుండు సంబంధమును గురించి వివరించుటకు వివాహ బంధమును ఉపయోగించుచున్నాడు. ఈ సంబంధములోనికి వచ్చిన వ్యక్తి ఎవరిని కలిగియుంటాడు?
జ.

4. 1 కొరింథి 6:19 చదువుము. నీవు ఎవరికి చెందియున్నావు?
జ.

5. 1 కొరింథి 6:20 చదువుము. నీ శరీరము నీ ఆత్మ ఎవరిదైయున్నది?
జ.

6. యాకోబు 4:4 చదువుము. దేవునికి విరోధముగా నీవు ఆత్మీయ వ్యభిచారము చేయుట సాధ్యమా?
జ.

7. దేవుని దృష్టిలో ఆత్మీయ వ్యభిచారము చేయుట ఎలా సంభవించును? రోమా 1:25 చూడుము.
జ.

8. యోహాను 2:23–25 చదువుము. ఈ వాక్యమూలమునుండి మనము నిశ్చయత మరియు విశ్వాసములను గురించి ఏమి నేర్చుకొనగలము?
జ.

9. లూకా 14:28–30 యేసును వెంబడించుటకు అవసరమగు క్రయధనమును నీవు తలంచితివా? నీవు ఆయనను అనుసరించెదవా?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

లూకా 9:57–62 – (57) వారు మార్గమున వెళ్లుచుండగా ఒకడు –నీవెక్కడికి వెళ్లినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. (58) అందుకు యేసు–నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్యకుమారునికి తలవాల్చుకొనుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను. (59) ఆయన మరియొకనితో–నావెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవిచేసెను. (60) అందుకాయన –మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. (61) మరియొకడు –ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా యింట నున్న వారియొద్ద సెలవు తీసుకొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా (62) యేసు–నాగటిమీద చెయ్యి పెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవునిరాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను.

లూకా 8:13–14 – (13) రాతినేలనుండు వారెవరనగా, వినునప్పుడు వాక్యమును సంతోషముగా అంగీకరించువారు గాని వారికి వేరు లేనందున కొంచెము కాలము నమ్మి శోధనకాలమున తొలగిపోవుదురు. (14) ముండ్ల పొదలలో పడిన (విత్తనమును పోలిన)వారెవరనగా, విని కాలము గడిచిన కొలది ఈ జీవన సంబంధమైన విచారములచేతను ధనభోగములచేతను అణచివేయబడి పరిపక్వముగా ఫలింపని వారు.

యెహెజ్కేలు 16:8 – మరియు నేను నీ యొద్దకు వచ్చి నిన్ను చూడగా ఇష్టము పుట్టించు ప్రాయము నీకు వచ్చియుండెను గనుక నీకు అవమానము కలుగకుండా నిన్ను పెండ్లి చేసుకొని నీతో నిబంధన చేసికొనగా నీవు నా దానవైతివి; ఇదే ప్రభువైన యెహోవా వాక్కు

1 కొరింథి 6:20 – విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి.

యాకోబు 4:4 – వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును.

రోమా 1:25 – అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగములవరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్.

యోహాను 2:23–25 – (23) ఆయన పస్కా (పండుగ) సమయమున యెరూషలేములో ఉండగా, ఆ పండుగలో అనేకులు ఆయన చేసిన సూచకక్రియలను చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి. (24) అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు (25) గనుక ఎవడును మనుష్యునిగూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు.

లూకా 14:28–30 – (28) మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపగోరినయెడల దానిని కొనసాగించుటకు కావలసినది తనయొద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి తగులుబడి మొదట లెక్క చూచుకొనడా? (29) చూచుకొనని యెడల అతడు దాని పునాది వేసి, ఒకవేళ దానిని కొనసాగింపలేక పోయినందున (30) చూచువారందరు –ఈ మనుష్యుడు కట్ట మొదలుపెట్టెను గాని కొనసాగింపలేక పోయెనని అతని చూచి యెగతాళి చేయసాగుదురు.

### జవాబులు

1. లూకా 9:57–62 చదువుము. యేసును అనుసరించుట గురించిన నిశ్చయత స్థాయి విషయములో ఈ వాక్యభాగము ఏమని బోధించుచున్నది?

జ.సంపూర్ణముగా లోబడుట గురించి

2. లూకా 8:13–14 క్రైస్తవ విశ్వాసమునుండి కొంతమంది ఎందుకు తప్పిపోవుచున్నారు లేదా పడిపోవుచున్నారు?
జ.వారు దేవుని వాక్యమునందు ఎప్పటికీ వేళ్లూనుకొనలేక పోయారు. జీవితమును గూర్చిన విచారములు, ధనభోగములు మరియు జీవన సౌఖ్యములు వారిని తొలగించెను.

3. యెహెజ్కేలు 16:8 దేవుడు తన ప్రజలతో కలిగియుండు సంబంధమును గురించి వివరించుటకు వివాహ బంధమును ఉపయోగించుచున్నాడు. ఈ సంబంధములోనికి వచ్చిన వ్యక్తి ఎవరిని కలిగియుంటాడు?
జ.దేవుని

4. 1 కొరింథి 6:19 చదువుము. నీవు ఎవరికి చెందియున్నావు?
జ.దేవునికి

5. 1 కొరింథి 6:20 చదువుము. నీ శరీరము నీ ఆత్మ ఎవరిదైయున్నది?
జ.దేవునివి
6. యాకోబు 4:4 చదువుము. దేవునికి విరోధముగా నీవు ఆత్మీయ వ్యభిచారము చేయుట సాధ్యమా?
జ.అవును

7. దేవుని దృష్టిలో ఆత్మీయ వ్యభిచారము చేయుట ఎలా సంభవించును? రోమా 1:25 చూడుము.
జ.దేవుని నుండి విగ్రహములపైపు మరలిన హృదయము. (దేవునికన్నా ఎక్కువగా నీవు ప్రాధాన్యత నిచ్చిన విషయములు) రోమా 1:25 చూడుము

8. యోహాను 2:23–25 చదువుము. ఈ వాక్యమూలమునుండి మనము నిశ్చయత మరియు విశ్వాసములను గురించి ఏమి నేర్చుకొనగలము?
జ.యేసు మన హృదయమంతటిని సంపూర్ణముగా కోరుచున్నాడు (సంపూర్ణత గల్గిన నిశ్చయత)

9. లూకా 14:28–30 యేసును వెంబడించుటకు అవసరమగు క్రయదనమును నీవు తలంచితివా? నీవు ఆయనను అనుసరించెదవా?
జ.అవును.

# భాగము – 1

## పాఠము – 8
# నీటి బాప్తిస్మము
డాన్ క్రో

ప్రశ్న: పరలోకమునకు వెళ్ళు నిమిత్తము నేను బాప్తిస్మము నొందవలసియున్నదా అనే విషయమును తెలిసికొనగోరుచున్నాను. నేను ఏడు సంవత్సరముల వయసున్నప్పుడు దేవుని ప్రేమించి బాప్తిస్మము నొందితిని. ఇపుడు నాకు పద్దెనిమిది సంవత్సరముల వయసు, మతవర్గ శాఖకు చెందని ఒక చర్చికి చెందిన ఒకరు ఇంత చిన్న వయస్సులో ఎవరు రక్షించబడరని, బాప్తిస్మము నొందజాలరని నాతో అన్నారు. నీవు పరలోకమునకు వెళ్ల నిమిత్తము బాప్తిస్మము నొందవలసియున్నదని కూడా వారు నాతో అన్నారు. అయితే బాప్టిస్ట్ సంఘమునకు చెందిన నా కుటుంబము నీకు వద్దని అన్నది. నేను పరలోకము వెళ్లనిష్టపడ్డాను. నేను నాకు సంబంధించిన ప్రతిమార్గములో నేను దేవునికొరకే శక్తిమేరకు జీవించుచున్నాను. అయితే ప్రస్తుతం తెలిసిన వయసుగల వాడనైన నేను తిరిగి బాప్తీస్మము నొందవలెనా అనునదొక్కటే నేను తెలిసికొనగోరుచున్నాను. సాధ్యమైనంత త్వరలో నాకు సహాయపడగలరు. దైవాశిస్సులు మరియు ధన్యవాదములు.

ప్రతిస్పందన: రక్షణ మరియు పాపక్షమాపణ యేసునందు విశ్వాసముంచుట ద్వారా ఉచితముగా కలుగుచున్నది. అపోస్త 10:43 చెప్పునదేమనగా –"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్య మిచ్చుచున్నారనెను." విశ్వాసము వలననే రక్షణ కలుగును అనగా యేసునందు విశ్వాసముంచి నమ్ముట వలన ఆయన చిందించిన రక్తము నిన్ను దేవునియెదుట యధార్థముగా నిలుపును. అపో 10:44–48 లో విశ్వాసముంచిన వారికి (వారి రక్షణను నిర్ధారించుచు) పరిశుద్ధాత్ముడు వారు బాప్తిస్మము పొందకమునుపే అనుగ్రహింపబడ్డాడు.

ఇది వాస్తవమైనప్పటికిని, వేరొక సమయాలలో పాపక్షమాపణ బాప్తిస్మము నొందిన సమయములో కలిగినట్లు తెలుస్తుంది. అపో 2:38. ఇది ఎందువలననగా బాప్తిస్మము అనునది ఒకవ్యక్తి యేసు వైపు మరలి పశ్చాత్తాపమునొంది మరియు విశ్వసించుటకు సంబంధించిన ఒక భావవ్యక్తీకరణ లేదా విశ్వాసక్రియ. (మార్కు 16:16 చెప్పునదేమనగా "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.") ప్రభువునందు నిర్మలమైన మనస్సాక్షి గలవారై పిలువబడుటకు ఇది కూడా ఒక విధానము (అపో. 22:16 మరియు 1 పేతురు 3:21).

నీవు నిజముగా నీ ఏడు సంవత్సరముల వయస్సులో హృదయపూర్వకముగా యేసువైపు తిరిగి బాప్తిస్మము నొందియుంటే యేసు నీ విశ్వాసమును అంగీకరించును. బాప్తీస్మమునకు అర్హతలు లేవు. ఒకేఒక అర్హత కావాలి అదే పశ్చాత్తాపము. నీవు పాపమునుండి యేసువైపు మరలి ఆయన క్షమాపణనొంది నీ హృదయములో మరియు నీ మనస్సులో మార్పును కలిగియున్నావా? యేసును నీ ప్రభువుగా, మరియు రక్షకునిగా విశ్వసించి అనుసరించుచున్నావా? లేకపోతే ఇప్పుడే యేసు వైపు మరలుము, నీ పాపమును ఒప్పుకొనుము, నిన్ను క్షమించుటకు నీవు ఆయన కృపవైపు తిరుగుము మరియు ఆ తీర్మానమును ఆయనననుసరించుటకు బాప్తిస్మము గుండా ముద్రించుకొనుము.

బాప్తిస్మము యేసునందలి విశ్వాసమును కనపరచు ఒక క్రియ. ఆ విశ్వాసము లేకుండా ఆ క్రియ నిరర్థకము. యేసువైపు మరలి ప్రభువుగా రక్షకునిగా అంగీకరించిన ప్రజలందరూ ఆ విశ్వాసమును బహిరంగముగా యేసును ఒప్పుకొని బాహాటముగా ప్రకటించుటకు ఇష్టపడుచున్నారు. ఎవరైతే యేసు ఆజ్ఞకు లోబడనొల్లక "వద్దు" అనుచున్నారో వారు మృత విశ్వాసముగలవారై యున్నారు. అలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగాఉండి మృతమైనదగును (యాకోబు 2:18–19). విశ్వాసమొక్కటే రక్షించును, అయితే రక్షణార్థమైన

విశ్వాసము ఎన్నడూ ఒంటిది కాదు. అది ఎల్లప్పుడు తనను తాను కనబరచుకొనగోరును. విశ్వాసమును కనబరచు విధానములో బాప్తిస్మము ఒకటి. బాప్తిస్మము రక్షించదు యేసు రక్షించును. నీరు నీ పాపములను కడిగిపేయజాలదు యేసు రక్తము కడిగిపేస్తుంది. అయితే విశ్వాసము ఆయన రక్తమును నీకు అన్వయింపజేయును. కొన్ని సందర్భాలలో ఆ విశ్వాసము ఒక వ్యక్తి బాప్తిస్మము నొందు సమయములో కనపరచబడును అపో 22:16. ప్రశ్న ఏమిటంటే నీవు పశ్చాత్తాపపడ్డావా? నీవు ఆయన (యేసు) యందు విశ్వాసముంచావా? అలాగైతే ఇక ఆలస్యం చేయుట ఎందుకు? లేచి బాప్తిస్మము నొందుము!

## శిష్యత్వపు ప్రశ్నలు

1. యౌవనస్థుడు అడుగుచున్న ప్రశ్న ఏమిటి?
జ.

2. అపో 10:43 ప్రకారము రక్షణ మనకు ఎట్లు కలుగును?
జ.

3 బాప్తిస్మమనగా సాధారణముగా రక్షణనొందిన సమయములో కనబరచు ఒక విశ్వాసక్రియ. ఈ సత్యమును అపో 2:3 ఏ విధముగా తెలియబరుస్తుంది?
జ.

4. మార్కు 16:16 ఈ సత్యమును ఎట్లు ప్రకటించుచున్నది?
జ.

5. బాప్తిస్మమనగా ప్రభువు నామమందు పిలువబడు విధానము. అపో 22:16 ఈ సత్యమును ఎట్లు కనబరచుచున్నది?
జ.

6. బాప్తిస్మమనగా ప్రభువు నామములో నిర్మలమైన మనస్సాక్షి గల వారుగా పిలువబడు ఒక విధానము 1 పేతురు 3:21 ఈ సత్యమును నిర్ధారించుచున్నదా?
జ.

7. అపో 2:38 ప్రకారము బాప్తిస్మము పొందుటకు అవసరమైనవి ఏవి?
జ.

8. మార్కు 16:16 ప్రకారము బాప్తిస్మమునకు ఏమేమి కావాలి?
జ.

9. శిశువు పశ్చాత్తాప పడగలడా?
జ.

10. శిశువు విశ్వసించగలడా?
జ.

11. అపో 10:43–48 చదువుము. క్రీస్తునందు విశ్వాసముంచిన తరువాత విశ్వాసి చేయవలసిన తదుపరి అడుగు ఏది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

అపోస్త 10:43 – ఆయన యందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను.

అపోస్త 2:38 – పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

మార్కు 16:16 – నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపడును.

అపోస్త 22:16 – గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను.

1పేతురు 3:21 – దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే.

అపోస్త 10:44–48 – (44) పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను (45–46) సున్నతి పొందినవారిలో పేతురుతో కూడా వచ్చిన విశ్వాసులందరు పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి. ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా వినిరి. (47) అందుకు పేతురు–మనవలే పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండా ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా అని చెప్పి (48) యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమయొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి.

### జవాబులు

1. యౌవనస్థుడు అడుగుచున్న ప్రశ్న ఏమిటి?
జ.అతడు పరలోకమునకు వెళ్లుటకు బాప్తిస్మము పొందవలసియున్నదా అని.

2. అపో 10:43 ప్రకారము రక్షణ మనకు ఎట్లు కలుగును?
జ.ఉచితముగా, యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా ఒక బహుమతిలాగా ఇవ్వబడుతుంది.

3. బాప్తిస్మమనగా సాధారణముగా రక్షణనొందిన సమయములో కనబరచు ఒక విశ్వాసక్రియ. ఈ సత్యమును అపో 2:3 ఏ విధముగా తెలియబరుస్తుంది?
జ.పేతురు – "పశ్చాత్తాపపడి బాప్తిస్మము పొందుడని" చెప్పెను.

4. మార్కు 16:16 ఈ సత్యమును ఎట్లు ప్రకటించుచున్నది?
జ.యేసు చెప్పెను – నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షింపబడును. ఆ సమయములో సంభవించునని అర్థమిచ్చున–ట్లుగా.

5. బాప్తిస్మమనగా ప్రభువు నామమందు పిలువబడు విధానము. అపో 22:16 ఈ సత్యమును ఎట్లు కనబరచుచున్నది?
జ.ఒక వ్యక్తి ప్రభువు నామమందు ప్రార్థన చేస్తే వారి పాపములు కడిగివేయబడునని ఈ లేఖనము తెలుపుచున్నది. ఇది నోరు తెరచి ప్రభువు నామమున ప్రార్థన చేయుట అన్నట్లు తోచుచున్నది. (లూకా 18:13) లేదా ఈ లేఖనములో తెలుపబడినట్లుగా బాప్తిస్మపు క్రియద్వారా.

6. బాప్తిస్మమనగా ప్రభువు నామములో నిర్మలమైన మనస్సాక్షి గల వారుగా పిలువబడు ఒక విధానము 1 పేతురు 3ః21 ఈ సత్యమును నిర్ధారించుచున్నదా?
జ.అవును.

7. అపో 2ః38 ప్రకారము బాప్తీస్మము పొందుటకు అవసరమైనవి ఏవి?
జ.పశ్చాత్తాపము.
8. మార్కు 16ః16 ప్రకారము బాప్తీస్మమునకు ఏమేమి కావాలి?
జ.ఒక వ్యక్తి తప్పక విశ్వసించవలెను.

9. శిశువు పశ్చాత్తాప పడగలడా?
జ.పశ్చాత్తాపపడలేడు.

10. శిశువు విశ్వసించగలడా?
జ.విశ్వసించలేడు.

11. అపో 10ః43–48 చదువుము. క్రీస్తునందు విశ్వాసముంచిన తరువాత విశ్వాసి చేయవలసిన తదుపరి అడుగు ఏది?
జ.నీటి బాప్తిస్మము

## భాగము – 1

## పాఠము – 9

# క్రీస్తునందు సారూప్యత (1 వ భాగము)

# { క్రీస్తునందు మీ వ్యక్తిత్వము }

**ఆండ్రూ వోమక్**

2 కొరింథి 5:17 చెప్పునదేమనగా, "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" నూతన నిబంధన పరిబాషలో ఈ "క్రీస్తునందు" అను పదము 300 పర్యాయములకు పైగా వాడబడినది. వాడబడిన ప్రతీసారి దేవుని సారూప్యత నందు గల సజీవ సంబంధమును ఎత్తి చూపుచున్నది. ఒకసారి అది సంభవించాక నీవు నూతన సృష్టి. నిజానికి కొన్ని తర్జుమాలలో "నూతన సృష్టి" అని కూర్చబడియున్నది.

ఇది క్రీస్తుతో నీకు గల నూతన సంబంధమును గురించి అవగాహన కలిగియుండుటలో నీకు సహాయపడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఇది భౌతిక రాజ్యములో జరుగునది కాదు. ఇది మీ భౌతిక శరీరమును గూర్చి చెప్పుటలేదు. మీ ఆకారము మారినట్లు అది పరిపూర్ణముగా జరుగు మార్పు గురించి చెప్పుటలేదు. రక్షణ పొందకముందు ఒక వ్యక్తి లావుగా ఉంటే రక్షణ పొందినవారు ఆహారనియమములు పాటించు వరకు తర్వాత కూడా అలాగే లావుగానే ఉంటారు. అంతేకాదు అది చాలామంది నిజానికి "నేను ఫలానా" అని బావించుకుంటారో అలాంటి మీ మానసిక లేదా బావోద్రేకముల విషయము గూర్చి చెప్పుటలేదు. రక్షణ పొందకముందు మీరు చాలా చురుకైనవారుగా ఉండకపోతే రక్షణ పొందిన తర్వాత కూడా మీరలాగే ఉంటారు. కాని ఆ ఆలోచనలు జ్ఞాపకాలు చాలామట్టుకు మీరు అలాగే కలిగియుండవచ్చు.

మూడవ భాగము ఒకటున్నది. ఈ లేఖనముల ప్రకారము తొలగింపు ప్రక్రియ ద్వారా మనలో మార్పు చెందిన భాగముగా ఉండునది –అదే మన అంతరంగ పురుషుడు. ఈ విషయాన్ని విశదపరచే లేఖనము ఏదనగా 1 థెస్సలోని 5:23 పౌలు థెస్సలోనికయులకొరకు ప్రార్థించుచూ "సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మనప్రభుపైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక." ఈ వాక్యభాగము మనము ఒక ఆత్మను, శరీరమును, జీవమును (ప్రాణమును) కలిగియున్నామని తేటపరచుచున్నది. శరీరమైతే చాలా సుస్పష్టమైన భాగము. అది మనకు కంటికి కనిపించు భాగమై మన బాహ్యపురుషుడై యున్నది. అయితే దీనికి అతీతంగా మరొక భాగమున్నదని మనమందరము గుర్తెరిగియున్నాము. అది మన భావోద్రేకమైన మానసిక భాగము. దానినే లేఖనము జీవము అనుచున్నది. ఒక మనిషి మీ చేత భౌతికంగా తాకబడక పోయినప్పటికినీ మీ మాటలద్వారా అవి మంచిపైనా కావచ్చు చెడ్డపైనా కావచ్చు వాటిచేత తాకబడవచ్చునని మనకందరికి తెలుసు. చాలామంది భౌతిక మరియు జీవము విషయములో స్పష్టత కలిగియున్నారు. అయితే లేఖనము ప్రకారము మరియొక భాగమున్నది అదే ఆత్మ.

మనము రక్షణ పొందినపుడు మనలో మార్చబడిన మరియు క్రొత్తగా చేయబడిన భాగము మన ఆత్మ. నిజానికి ఇదే మనకు ప్రాణమిచ్చు భాగము. యాకోబు 2:26 చెప్పునదేమనగా "ప్రాణము లేని శరీరమేలాగు మృతమో అలాగే క్రియలు లేని విశ్వాసము మృతము". దీనిని బట్టి ఆత్మయే నిజముగా మనలో మన భౌతిక శరీరములో ప్రాణమును శ్వాసింపజేయునదని స్పష్టమగుచున్నది. అదే మన జీవమునకు మూలాధారము. అదికాండము 2 వ అధ్యాయములో దేవుడు ఆదాము మరియు హవ్వ శరీరమును పూర్తిగా నిర్మించి వారిలో తన జీవవాయువును ఊదెను. ఈ ఊదుట అనే పదము పాతనిబంధనలోని హెబ్రీభాషలో ప్రస్తుతము మనము ఉపయోగించుచున్న శ్వాస అను అర్థమునకు సమాన అర్థమిచ్చునదై కొన్ని చోట్ల "ఆత్మ" అని కూర్చబడి తర్జుమా చేయబడింది. దేవుడు

భౌతికంగా ఆదామును శరీరము, జీవము గల్గిన వ్యక్తిగా సృష్టించాడు. అయితే దేవుడు తన జీవవాయువును అతని–లోనికి ఊదగా అతడు జీవించు ఆత్మ ఆయెను. ఆత్మ మనకు ప్రాణమిచ్చు మనలోని భాగము.

రక్షణ పొందక పూర్వము, ఒకవ్యక్తి తన జీవితమును సంపూర్ణముగా మార్చుకొని మరియు ప్రభువు తనలోనికి వచ్చుటకు పూర్వము అతనిలోని ఆత్మ మృతమైనదిగా ఉండెను. ఎఫెసీ 2:1 చెప్పునదేమనగా "మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను." మనము తిరిగి జన్మింపక పూర్వమే మనము బ్రదికియున్నామని మనకు తెలియును. అయితే "బ్రదికించెను" అనుపదము ఆత్మీయమైన జీవితమును గూర్చి చెప్పుచున్నది. ఈ దినములలో కొందరు అనుకొనుచున్నట్లుగా బైబిల్ నందు మరణమంటే వారి ఉనికి అంతమై పోవుట కాదు. అక్షరార్థంగా అయితే అది "వేరు పరచబడుట" అని అర్థము. ఎప్పుడైతే మనిషి భౌతికంగా మరణిస్తాడో అప్పుడావ్యక్తి ఉనికి అంతమైపోదు. వెంటనే వారు దేవుని సముఖమునకు గాని లేదా నరకమునకు గాని వెళ్లుదురని బైబిల్ బోధిస్తుంది. జీవము మరియు ఆత్మ తన జీవితాన్ని కొనసాగిస్తూనే ఉంటాయి. అయితే మరణించినప్పుడు భౌతిక శరీరమునుండి వేరుపరచబడును.

ఆదికాండము 2:17 చెప్పునదేమనగా "అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను." ఇది భౌతికంగా మరణిస్తారు అను అర్థమును కాకుండా దేవుని నుండి వెరుపరచబడి ఆత్మీయంగా మరణిస్తారని చెప్పబడింది. మనలోనికి ఊదబడిన దేవుని జీవవాయువు అయిన ఆత్మ, ఏదైతే మనకు జీవమును, ప్రేరణను కలిగించునో ఆ ఆత్మ దేవుని అంతరంగ జీవమునుండి... ఆయన పరిశుద్ధతనుండి... సంపూర్ణ జీవమునుండి వేరుపరచబ–డుతుంది. దానిని బైబిల్ "జీవసంబంధమైన" జీవము లేక "సంపూర్ణత లేక సమృద్ధియైన జీవమని" చెప్పుచున్నది. అప్పటినుండి మానవుడు పతనము కావడం ప్రారంభమైనది. అతడు ఇప్పుడూ పనిచేయుచుండవచ్చు కాని అతడు స్వయంగా దేవునినుండి వేరుపరచబడి పనిచేయుచున్నాడు. అదే మన అందరి జీవితాలలో అన్ని సమస్యలకు... అన్ని భావోద్రేకాలకు మరియు ఒత్తిడిలకు కారణమై యున్నది.

ఎవరైనా ఒక వ్యక్తి ప్రభువు వద్దకు వచ్చినప్పుడు యేసు, యోహాను 3:5 లో చెప్పిన ఆయన పరిభాషా ప్రకారము వారు కొత్త ఆత్మను పొంది తిరిగి జన్మించెదరు. అదేవిధముగా మనుష్యుడు భౌతికముగా ఒక ఆత్మ, ఒక జీవము, ఒక శరీరముతో జన్మించినట్లుగా అతడు క్రీస్తు అత్మను పొంది తిరిగి జన్మిస్తాడు. గలతీ 4:6 లో చెప్పబడినట్లుగా "మరియు మీరు కుమారులైయున్నందున–నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను." దేవుడు అక్షరాలా తన ఆత్మను మనయందుంచాడు. మరియు మనము ఇప్పుడు నూతన గుణాత్మకమైన జీవమును, నూతన సారూప్యతను మరియు సంపూర్ణత్వము కలిగిన పురుషుని మన ఆత్మలో కలిగియున్నాము.

మిగతా క్రైస్తవ జీవితము నీ ఆత్మలో సంభవించిన దానిని నీ జీవసంబంధమైన, మానసిక సంబంధమైన రాజ్య విషయమును నేర్చుకొనుటయై యున్నది. సత్యమేమనగా నీవు యేసుక్రీస్తును నీ స్వంత ప్రభువుగా చేర్చుకున్న క్షణమే మూడు వంతులలోని ఒక వంతు రక్షణ పూర్తి అయింది. నీ ఆత్మ సంపూర్ణముగా మార్చి వేయబడినది. నిత్యత్వమంతటిలో నీవు ఆ ఆత్మనే కలిగియుందువు. అది సంపూర్తిగా దేవుని సన్నిధిని, ప్రేమను, సంతోషమును, శాంతిని కలిగియున్నది. నీ ఆత్మలో ఏ లోటు, కొరతలేదు అయితే నీవు దానిని గ్రహించాలి, దానికి దేవుని వాక్యమును అధ్యయనము చేయుటే క్రైస్తవ జీవితమునకు ప్రాణాధారమైయున్నది. నీవు సంపూర్ణముగా ఒక సరికొత్త వ్యక్తివి అయితే నీవు ఆ జ్ఞానము నొందువరకు నీవు మారవు. మీరు ఎప్పుడైతే ఆత్మయు జీవమునైయున్న దేవుని వాక్యమును పరిశీలించగలిగే సామర్థ్యము పొందగలరో అప్పుడు మీ క్రైస్తవ జీవితములో విజయాలు కలుగుతాయి. అది మీరు ఏమై యున్నారో, దేవుడు ఏమి చేసియున్నాడో తెలియజేస్తూ మీరు దానిని విశ్వసించుటకు ఆరంభముగా యుండును.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 2 కొరింథి 5:17 చదువుము. ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడేమైయుండును?

జ.

2. 2 కొరింథి 5:17 చదువుము. పాతవాటికి ఏమి సంభవించినది?

జ

3. 2 కొరింథి 5ః17 చదువుము. క్రొత్తవిగా చేయబడినవి ఏవి?
జ.

4. ఎఫెసీ 2ః1 చదువుము. నీవు నూతనముగా జన్మించుటకు లేక సజీవుడిగా ఎంచబడుటకు పూర్వము నీ స్థితి ఎట్టిది?
జ.

5. ఎఫెసీ 2ః2 చదువుము. ఒక అవిశ్వాసిగా నీవు ఎలా ప్రవర్తిస్తావు? జీవిస్తావు?
జ.

6. ఎఫెసీ 2ః3–5 చదువుము. దేవుడు ఎందులో సంపన్నుడు?
జ.

7. ఎఫెసీ 2ః4 చదువుము. దేవుడు ఎందుకు కరుణాసంపన్నుడై యున్నాడు?
జ.

8. ఎఫెసీ 2ః5 చదువుము. మన అపరాధములచేతను మరియు పాపములచేతను ఇంకను చనిపోయిన వారమైయున్నప్పుడు దేవుడు ఏమి చేసెను?
జ.

9. ఎఫెసీ 2ః5 చదువుము. దేవుడు మనలను ఎట్లు రక్షించెను?
జ.

10. 1 కొరింథి 6ః9–10 చదువుము. ఈ పట్టికలో పేర్కొనబడిన వాటిలో దేనికైనను చెందియున్నావా?
జ.

11. 1 కొరింథి 6ః11 చదువుము. ఇందులో "యుంటిరి" అను పదము భూతకాల స్థితికి చెందినదా? లేక వర్తమాన, భవిష్యత్కాలముల స్థితికి చెందినదా?
జ.

12. 1 కొరింథి 6ః11 చదువుము. నీవు "తిరిగి జన్మించినప్పుడు నీలో సంభవించిన మూడు విషయములు ఏవి?
జ.

13. 1 కొరింథి 6ః11 చదువుము. ఇది భూతకాల స్థితికి సంబంధించినదా? లేక వర్తమాన భవిష్యత్ కాలముల స్థితికి సంబంధించినదా?
జ.

14. 1 కొరింథి 6ః17 చదువుము. "ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ___________ యున్నాడు".
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

1 కొరింథి 5ః17 – కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను;

ఎఫెసీ 2ః1 – మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను.

ఎఫెసీ 2:2 – మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించుశక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి.

ఎఫెసీ 2:3–5 – (3) వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమవారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి. (4–5) అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడా బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు.

1 కొరింథీ 6:9,10 – (9) అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుషసంయోగులైనను (10) దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు.

1 కొరింథీ 6:11 – మీలో కొందరు అట్టివారైయుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

1 కొరింథీ 6:17 – అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు.

**జవాబులు**

1. 2 కొరింథీ 5:17 చదువుము. ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడేమైయుండును?
జ.నూతన సృష్టి.

2. 2 కొరింథీ 5:17 చదువుము. పాతవాటికి ఏమి సంభవించినది?
జ గతించెను.

3. 2 కొరింథీ 5:17 చదువుము. క్రొత్తవిగా చేయబడినవి ఏమి?
జ.సమస్తమును.

4. ఎఫెసీ 2:1 చదువుము. నీవు నూతనముగా జన్మించుటకు లేక సజీవుడిగా ఎంచబడుటకు పూర్వము నీ స్థితి ఎట్టిది?
జ.నా అపరాధములచేతను పాపములచేతను చచ్చిన వాడనై యుంటిని.

5. ఎఫెసీ 2:2 చదువుము. ఒక అవిశ్వాసిగా నీవు ఎలా ప్రవర్తిస్తావు? జీవిస్తావు?
జ.ప్రపంచ ధర్మము చొప్పున నేను నడుచుకొనుచు, వాయుమండల సంబంధమైన అధిపతికి లోబడి అవిధేయమైన ఆత్మ గలిగి నడుచుకొనుచుంటిని.

6. ఎఫెసీ 2:3–5 చదువుము. దేవుడు ఎందులో సంపన్నుడు?
జ.కరుణయందు.

7. ఎఫెసీ 2:4 చదువుము. దేవుడు ఎందుకు కరుణాసంపన్నుడై యున్నాడు?
జ.ఆయన మన యెడల చూపిన మహాప్రేమచేత.

8. ఎఫెసీ 2:5 చదువుము. మన అపరాధములచేతను మరియు పాపములచేతను ఇంకను చనిపోయిన వారమైయున్నప్పుడు దేవుడు ఏమి చేసెను?
జ.మనలను క్రీస్తుతో కూడా బ్రదికించెను.

9. ఎఫెసీ 2:5 చదువుము. దేవుడు మనలను ఎట్లు రక్షించెను?
జ.ఆయన కృపచేత.

10. 1 కొరింథి 6:9–10 చదువుము. ఈ పట్టికలో పేర్కొనబడిన వాటిలో దేనికైనను చెందియున్నావా?
జ.అవును.

11. 1 కొరింథి 6:11 చదువుము. ఇందులో "యుంటిరి" అను పదము భూతకాల స్థితికి చెందినదా? లేక వర్తమాన, భవిష్యత్కాలముల స్థితికి చెందినదా?
జ.భూతకాలపు స్థితి.

12. 1 కొరింథి 6:11 చదువుము. నీవు "తిరిగి జన్మించినప్పుడు నీలో సంభవించిన మూడు విషయములు ఏవి?
జ.మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

13. 1 కొరింథి 6:11 చదువుము. ఇది భూతకాల స్థితికి సంబంధించినదా? లేక వర్తమాన భవిష్యత్ కాలముల స్థితికి సంబంధించినదా?
జ.వర్తమానకాలపు స్థితి.

14. 1 కొరింథి 6:17 చదువుము. "ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ___________ యున్నాడు".
జ.ఏకాత్మయై

# భాగము – 1

## పాఠము – 10

# క్రీస్తునందు సారూప్యత (2 వ భాగము)
# { క్రీస్తునందు మీ వ్యక్తిత్వము }

ఆండ్రూ వోమక్

గత పాఠములో మనము తిరిగి జన్మించుట అనగా ఏమిటో మన ఆత్మలోను, హృదయములోను మార్పు చెందుట ఏమిటో చర్చించుకొన్నాము. మనము "కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను;" అని చెప్పిన 2 కొరింథి 5:17 లేఖనమును ఉపయోగించుకున్నాము. మనము ఎప్పుడైతే తిరిగి జన్మిస్తామో అప్పుడు మన ఆత్మలో సంపూర్ణమైన మార్పు సంభవిస్తుందని గ్రహించడం ప్రారంభించాము. మరియు మన ఆత్మలో ఏదైతే మార్పు చెందినదో దానికి ఏకైక మార్గము కేవలము దేవుని వాక్యమని గ్రహించాము. వాటిని మనము బాహ్యమైన విషయముల ద్వారా గ్రహింపజాలము మరియు మనము దానిని మన భావోద్రేకముల ద్వారా కూడా తెలిసికొనలేము ఎందుకనగా అది జీవమునకు సంబంధించిన రాజ్యమునందు ఉండును. అయితే మనలో ఆత్మకు సంబంధించిన భాగములో సంపూర్ణమైన మార్పు ఉండును.

యేసును తన జీవితములో పొందుకొనిన తరువాత ఒకవ్యక్తి జీవితములో సంభవించు విషయములను గూర్చి తెలిపే కొన్ని లేఖనాలను ఉపయోగింపనివ్వండి. ఎఫెసీ 4:24లో చెప్పబడినదేమనగా "నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను" ఒక వ్యక్తి ఎప్పుడైతే తిరిగి జన్మిస్తాడో అప్పుడు తన ఆత్మ నీతిగలదియు, యథార్థమైనదియు, పరిశుద్ధమైనదిగా మారును. వాస్తవమునకు బైబిలు రెండురకముల నీతిని గురించి తెలియజేస్తుంది.

నీ క్రియల ద్వారా ఉత్పన్నం చేసే నీతి ఒక రకమైనది. నీవు ప్రజలతో కలిగియున్న సంబంధములలో తప్పకుండా ఈ విధమైన నీతిని కనపరచవలసి వస్తుంది. నీవు యథార్థముగా జీవింపకపోయినా మరియు పనిచేయకపోయినా మీ యజమాని మిమ్ములను ఉద్యోగమునుండి తొలగించును. మీ జీవిత భాగస్వామి మీకు విడాకులివ్వవచ్చు కనుక నీవు నీ స్వంత నీతిని కలిగియుండాలి. ఏది ఏట్లైనా దేవుడు నీ స్వనీతిని ఆధారముగా నిన్ను అంగీకరింపడు. దేవుడు అక్షరాల తన నీతిసే నీకు అనుగ్రహించును.

2 కొరింథి 5:21లో మనము దేవుని నీతి గలవారమగుట కొరకు తండ్రియైన దేవుడు తన కుమారుని పాపముగా చేసెనని చెప్పుచున్నది. అనగా మన బాహ్యాపరమైన నీతికి అతీతంగా మనకొరకు దేవుడు చేసిన దానిమీద ఆధారపడిన నీతి ఒకటి ఉన్నది. మనము క్రీస్తునందలి విశ్వాసము ద్వారా అక్షరాలా దేవుని నీతిని పొందగలము. మనము నీతియందు, పరిశుద్ధతయందు సృష్టింపబడ్డాము. మనము ఆ నీతిలోనికి ఎదుగుటలేదు. మనము ఇప్పటికే నీతిమంతులమై యున్నాము. మనము ఇప్పటికే దేవుని ఎదుట యథార్థవంతులుగా నిలువబెట్టబడియున్నామని అతి సామాన్యముగా నిర్వచించవచ్చు.

దేవుడు మన ఇతర ఏ విషయములతో కాకుండా క్రీస్తును ఆధారముగా చేసుకొని మనగురించి సంతోషించుచున్నాడు. మార్పు మన ఆత్మలో సంభవించుచున్నది. మనము ఇప్పటికే నీతిమంతులముగాను, మరియు పరిశుద్ధముగాను సృష్టించబడి సరిక్రొత్త నూతనవ్యక్తులమై యున్నాము. ఎఫెసీ 2:10 చెప్పుచున్నది, "మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము". మన ఆత్మలో మనము పరిపూర్ణులమును, సంపూర్ణులమునై యున్నాము. ఎలాంటి పాపమును, కొరతయు లేదు. ఎఫెసీ 1:13 లో "మీరును

సత్యవాక్యమును అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి" అని చెప్పుచున్నది.

మీలో కొంతమంది "మంచిది, నేను తొలిసారి ప్రభువునందు విశ్వాసముంచినప్పుడు, నేను సంపూర్ణముగా క్షమించబడి కడగబడ్డానని విశ్వసించితిని, అంతా బాగానేయున్నది. అయితే ఆ సమయమునుండి నేను పాపము చేసి తిరిగి దేవుడిని విఫలుడిగా చేసాను" అని అనుకొనుచుండవచ్చును. ఒకవేళ మీరు అట్లు చేసినట్లయితే మీరు మీ క్రియలలోను, మీ మానసిక మరియు బావోద్వేగాల విషయములలోను వైఫల్యము చెందియుండవచ్చుగాని మీ ఆత్మ పాపము చేయలేదు. ఒక స్త్రీ పండ్లను ఒక జాడిలో వేసి వాటిమీద ఎలాంటి మలినములు చేరకుండా అవి పాడుగాకుండా ఎప్పటికి గాలిచొరబడకుండా వాటిపై ఫారాఫిన్ వేసి బిగించి వేస్తుందో ఆ విధంగానే ఆత్మ కూడా ముద్రింపబడియున్నది. మీరు ఎప్పుడైతే తిరిగి జన్మించి, నూతన ఆత్మను పొందుకున్నారో అప్పుడే పాపము మీలో చొరబడకుండా ఉండేలా దేవుడే మిమ్మును ముద్రించాడు. మీకొక క్రొత్త గుర్తింపు కలిగింది. కాబట్టి మీరు మీ శరీరమును బట్టి గాక మీలోని ఆత్మ ద్వారా మీరేమైయున్నారో దానిని బట్టియే దేవునితో సహవాసము కలిగి ఆయనను ఆరాధించుటకు దేవునితో సంబంధము కలిగియున్నారు.

క్రైస్తవ జీవితములో ఒకవ్యక్తి తన వ్యక్తిత్వమును మార్చుకొనుట నిజంగా ఒక గొప్ప మార్పు అయి ఉన్నది. మీరు భౌతిక రాజ్యములో చేయు క్రియల ఆధారముగా కాకుండా, మీ మనసులో ఆలోచించుదానిని బట్టి కాకుండా, దేవుడు మీ కొరకు ఏమి చేసాడో దానిని బట్టి మీరు ఏమై యున్నారో దాని ఆధారంగా మీరు దేవునితో సంబంధము కలిగియుండవలెను. అది మార్పు (ముందుకు మరియు వెనుకకు) చెందనిదై సంపూర్ణముగా చేయబడిన పనియైయున్నది. మీరు నీతియందును, యధార్థతయందును మరియు పరిశుద్ధతయందును సృష్టింపబడినవారైయున్నారు. మీరు దేవునితో సహవాసము కలిగిన వారైయుండి ఆయనను సత్యముతోను, ఆత్మతోను ఆరాధించుటకు అది మీలోని ఆత్మ భాగమైయున్నది. మీకు కలిగిన ఈ వ్యక్తిత్వముతో మీరు క్రీస్తులో ఏమైయున్నారో ఆ రీతిగా నిలబడవలసియున్నది.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 1 కొరింథి 6:17 చదువుము. మన ఆత్మయందు సంపూర్ణమైన మార్పు కలుగజేయు ఏకైక మార్గము దేవుని వాక్యము మాత్రమే అని తెలుసుకొనగలము. ఈ వాక్యము మనకు ఏమి సంభవించినదని తెలియజేయుచున్నది?
జ.

2. ఎఫెసీ 3:17 చదువుము. క్రీస్తు ప్రస్తుతము ఎక్కడ నివసించుచున్నాడు?
జ.

3. ఎఫెసీ 3:17 చదువుము. ఇది ఎట్లు సంభవించినది?
జ.

4. 1 యోహాను 5:12 చదువుము. రక్షణ పొందుటకొరకు మనము ఎవరిని కలిగియుండవలెను?
జ.

5. కొలస్సి 1:26–27 యుగములలోను, తరములలోను మరుగుచేయబడి ఇప్పుడు బయలుపరచబడుచున్న మర్మము ఏది?
జ.

6. ఎఫెసీ 4:23–24 చదువుము. నీతియందు, యధార్థ భక్తియందు సృష్టింపబడునది ఏది?
జ.

7. 2 కొరింథి 5:21 చదువుము. మనము ఎవరి నీతిని కలిగియున్నాము?
జ.

8. ఎఫెసీ 1ః4 చదువుము. దేవుని యెదుట విశ్వాసి నిలుచు విధానమేది?
జ.

9. ఎఫెసీ 1ః6 చదువుము. మనము ఎట్లు అంగీకరింపబడ్డాము?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

1 కొరింథి 6ః17 – అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు.

ఎఫెసీ 3ః15–18 – (15–18) మీరు అంతరంగ పురుషునియందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని పెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును...

1 యోహాను 5ః12 – దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే.

కొలస్సి 1ః25–27 – (25–26) దేవుని వాక్యమును, అనగా యుగములలోను తరములలోను మరుగుచేయబడియున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని. (27) అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను.

ఎఫెసీ 4ః23–24 – (23) మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై, (24) నీతియు యధార్థమైన భక్తియు గలవారై, దేవునిపోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.

2 కొరింథి 5ః21 – ఎందుకనగా మనమాయన వలన దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

ఎఫెసీ 1ః4–6 – (4–6) ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

### జవాబులు

1. 1 కొరింథి 6ః17 చదువుము. మన ఆత్మయందు సంపూర్ణమైన మార్పు కలుగజేయు ఏకైక మార్గము దేవుని వాక్యము మాత్రమే అని తెలుసుకొనగలము. ఈ వాక్యము మనకు ఏమి సంభవించినదని తెలియజేయుచున్నది?
జ.మన ఆత్మలు ప్రభువుతో ఏకమైయున్నవి

2. ఎఫెసీ 3ః17 చదువుము. క్రీస్తు ప్రస్తుతము ఎక్కడ నివసించుచున్నాడు?
జ. మన హృదయములో

3. ఎఫెసీ 3:17 చదువుము. ఇది ఎట్లు సంభవించినది?
జ. విశ్వాసము ద్వారా

4. 1 యోహాను 5:12 చదువుము. రక్షణ పొందుటకొరకు మనము ఎవరిని కలిగియుండవలెను?
జ.కుమారుడు (యేసుక్రీస్తు)

5. కొలస్సి 1:26–27 యుగములలోను, తరములలోను మరుగుచేయబడి ఇప్పుడు బయలుపరచబడుచున్న మర్మము ఏది?
జ.మనలోని క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడు

6. ఎఫెసీ 4:23–24 చదువుము. నీతియందు, యధార్థ భక్తియందు సృష్టింపబడునది ఏది?
జ.నూతన పురుషుడు (తిరిగి జన్మించిన మన ఆత్మ)

7. 2 కొరింథి 5:21 చదువుము. మనము ఎవరి నీతిని కలిగియున్నాము?
జ.క్రీస్తునందు దేవునియొక్క నీతిని

8. ఎఫెసీ 1:4 చదువుము. దేవుని యెదుట విశ్వాసి నిలుచు విధానమేది?
జ.పరిశుద్ధులముగాను, నిర్దోషులముగాను

9. ఎఫెసీ 1:6 చదువుము. మనము ఎట్లు అంగీకరింపబడ్డాము?
జ.ఆయన ప్రియుని (యేసుక్రీస్తు)యందు.

## భాగము – 1

## పాఠము – 11

# క్రైస్తవుడు పాపము చేసినప్పుడు ఏమి జరుగును?

డాన్ క్రో

"క్రైస్తవుడు పాపము చేసినప్పుడు ఏమి జరుగును" అను అంశమును గురించి మనము చూద్దాం.

1 యోహాను 1:8,9 వచనములలో "మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" అని బైబిలు మనకు బోధిస్తుంది. క్రైస్తవులుగా మనము ఎప్పుడో ఒకసారి తొట్రిల్లవచ్చు లేదా పాపము చేయవచ్చు. క్రొత్త స్వభావము కలిగియున్న మనకు మరియు మార్పు చెందక పూర్వము ఉండిన మనకు గల వ్యత్యాసము ఏ విధంగా తెల్పబడుతుంది. అది పాపము గూర్చి దుఃఖమును మనకు కలుగజేయును. మనము పాపము చేయుటకు ఇష్టపడము. మనము నీతివంతమైన జీవితము జీవించాలని ఆశపడుతాము. అయితే మనము పాపము చేసినప్పుడు ఏమి జరుగుతుంది? మనము తిరిగి రక్షింపబడవలసిన అవసరము ఉన్నదా? బైబిలు బోధించుచున్నది అదేనా? అలాగైతే మనకు భద్రత లేదు. మరోవిధంగా చెప్పాలంటే లోకములో ఉన్నవారి కంటే ఎక్కువగా మనమే నిరీక్షణలేని వారిగా ఉంటాము. లోకస్తులు వారి మనస్సాక్షిలో పాపమును బట్టి వేదన పడుటలేదు కాని అనేక విశ్వాసులు దోషారోపణతో నిండినవారై ఆంతర్యములో వేదన పడుచున్నారు. అయితే ఒక విశ్వాసిగా నీవు పాపముపైన నీ దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం లేదు. హెబ్రీ 10:2 చెప్పునదేమనగా యేసు బలిదానము వలన విశ్వాసికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు అని చెప్పుచున్నది. వేరొక విధంగా చెప్పాలంటే పాపము మన జీవితమునకు కేంద్రము కారాదు. దేవుడే మనకు కేంద్రము కావాలి.

రోమా 4:2 చెప్పునదేమనగా "అబ్రహాము క్రియలమూలముగా నీతిమంతుడని తీర్చబడినయెడల అతడికి అతిశయకారణము కలుగును గాని అది దేవునియెదుట కలుగదు". రక్షణ మన పుణ్యమును బట్టి, చేయు పనుల యోగ్యతను బట్టి లభించిన యెడల మనము డంబములు చెప్పుకొందుము. "ఓ ప్రభువా, నీవు సిలువమీద చేసిన దానిని బట్టి నిన్ను నేను అభినందిస్తున్నాను, అయితే నేను చేసిన పనులను కూడా కాస్త జ్ఞాపకము చేసుకో!" అని చెప్పెడి వారమై యుందుము. నిత్యత్వమంతా మనము యేసును అభినందించి, అదే సమయంలో మనలను మనము అభినందించుకొనే అవకాశముండేది. ఆలాగు కాదు గాని దేవుడు ఏ మనుష్యుడు కూడా డాంబికములు చెప్పుకొనకుండా, తనను తాను మహిమ పరచుకోకుండా ఉండేవిధంగా రక్షణ ప్రణాళికను చేసాడు. అతిశయము కాని మహిమ గాని కేవలం ప్రభుపైన యేసునందు మాత్రమే (రోమా 3:27). నిత్యజీవము ఒక బహుమతిలాగా అనుగ్రహింపబడుతుందే తప్ప దానిని సంపాదించ వీలుకాదు (రోమా 6:23).

రోమా 4:2 లో ఒక వేళ అబ్రహాము తన క్రియలవలన నీతిమంతుడుగా తీర్చబడియుండిన యెడల అతిశయపడుటకు ఒక కారణము ఉండెడిది. కాని జరిగినది అది కాదు అని చెప్పబడింది. ఒక మనుష్యుడు ఏ విధముగా రక్షింపబడునని లేఖనము చెప్పుచున్నది? అతని స్వంత నీర్పరితనము వలననా? తన స్వకార్యముల వలననా? తను ఆచరించు విషయములవలననా? ఏ విధముగా అబ్రహాము నీతిమంతుడుగా ఎంచబడెను? లేదా నీతిమంతుడుగా ప్రకటింపబడెను? అతడు చేసిన లేదా చేయని క్రియల మూలముగానా లేకా కేవలం విశ్వాసముంచుట, నమ్ముట మరియు విశ్వాసము ద్వారా దేవునిపై ఆధారపడుట మూలముగానా? రోమా 4:3 లో "అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను" అని బైబిల్ చెప్పుచున్నది.

నేను పలుమార్లు విఫలుడనై, పాపము చేసినప్పటికినీ నాశనము నుండి తప్పించి నన్ను భద్రపరచు స్థితియందుంచునది ఏది? మరెవరో కాదు అది యేసే, నా పాపములన్నిటిని సిలువమీద భరించాడు మరియు ఆయన యందు విశ్వాసముంచుట ద్వారా (నా స్వంత క్రియలవలన కాదు) నేను నీతిమంతునిగా తీర్చబ–డితిని (దేవుని ఎదుట నీతిమంతునిగా చేయబడితిని).

రోమా 4:6 చెప్పునదేమనగా "ఆ ప్రకారమే క్రియలు లేకుండా దేవుడెవనిని నీతిమంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని దావీదు కూడా చెప్పుచున్నాడు." పాతనిబంధనయందు దావీదు మనుష్యుని పనులతో నిమిత్తము లేకుండా క్రొత్తనిబంధన ద్వారా దేవుడు నీతిని, యధార్థతను ఆరోపించు దినము రానైయున్నదని చెప్పుచున్నాడు. తరువాత ఆయన 7 వ వచనము నందు "ఎవని అక్రమములు క్షమించబడెనో ఎవరి పాపములు కప్పివేయబడెనో వారు ధన్యులు" అయితే మనము దృఢముగా పట్టుకోవలసిన విషయము "ప్రభువు ఏ మనుష్యుని గూర్చి పాపమును ఆరోపించడో వాడు ధన్యుడు" అని చెప్పుచున్నాడు (రోమా 4:7) దేవుడు చేయక పోవచ్చునని చెప్పుటలేదు. కొన్ని సార్లు చేయవచ్చును కొన్ని సార్లు చేయక పోవచ్చును అని చెప్పుట లేదు. "ప్రభువు ఏ మనుష్యుని పాపమును ఎంచడో వాడు ధన్యుడు" అని చెప్పుచున్నది. గ్రీకు బాషలో ఇది నొక్కి చెప్పబడిన వ్యతిరేకార్ధక వాక్యము. ఆయన ఎప్పటికినీ, ఎల్లప్పుడు పాపమును మన ఖాతాలో లెక్కించువాడు కాదు అని దాని అర్థము. క్రొత్తనిబంధన యొక్క శుభవర్తమానము ఇదే. హెబ్రీ 10:16లో "ఏలాగనగా –ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే–నా ధర్మ విధులను వారి హృదయమునందుంచి (హృదయములపైన) వారి మనస్సుమీద (మనసులమీద కూడా) వాటిని వ్రాయుదును" అని చెప్పుచూ ఆ నిబంధనలోని భాగంగానే దేవుడు తిరిగి 17 వ వచనము నందు "–వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు".

నీవు పాపము చేసినప్పటికిని, నీకు ఒప్పుకొనుటకు సమయములేక పోయినను, నిన్ను నీతిమంతునిగా తీర్చి యదార్థవంతునిగా నిలువబెట్టె స్థాయిలో నిలుపునదేది? అది యేసుక్రీస్తునందు నీకు గల విశ్వాసమే. ఆయన పేరు యేసు, ప్రజలను వారిపాపములనుండి ఆయనే రక్షించును (మత్తయి 1:21).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. రోమా 4:5 చదువుము. దేవుడు నీతిమంతులుగా తీర్చు (నీతిమంతులుగా చేయు) ప్రజలు ఎవరు?
జ.

2. రోమా 4:2, 3 చదువుము. దేవుడు అబ్రాహాము లెక్కలో (ఆయన విశ్వసించినప్పుడు) అతడు అంతకుముందు కలిగియుండనిది అనుగ్రహించాడు అది ఏమి?
జ.

3. రోమా 4:22–24 చదువుము. మనము అబ్రాహాములాగా విశ్వసించినట్లయితే దేవుడు మన ఖాతాలో ఏమి అనుగ్రహిస్తాడు?
జ.

4. రోమా 4:6 చదువుము. దేవుడు ఒక వ్యక్తి ఖాతాలోనికి నీతిని (యధార్థముగా నిలువబెట్టుటను) దేనిని బట్టి అనుగ్రహిస్తాడు?
ఎ. వారు చేయు పనులను అనుసరించి
బి. వారి పనులతో నిమిత్తము లేకుండా
సి. వారు ఎంత చక్కగా ఉన్నారో దానిని బట్టి.
జ.

5. హెబ్రీ 10:14 చదువుము. విశ్వాసులు దేవుని సముఖములో ఎంతకాలము సంపూర్ణులుగా నుందురు?
జ.
6. రోమా 5:17 చదువుము. నీతిని ఎలా పొందుకుంటాము?
ఎ. దానిని సంపాదించుట వలన

బి. ఒక బహుమానముగా
సి. దానికొరకు పనిచేయుట వలన
జ.

7. "బహుమానము" అను పదము యొక్క భావమేమి?
జ.

8. యేసును నీ స్వంత రక్షకునిగా అంగీకరించినప్పుడు ________ వెళ్లువరకు ఆయన నిన్ను నడిపించగలడని విశ్వసించవలెను.
ఎ. చర్చికి
బి. పరలోకమునకు
సి. రష్యాకు
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

రోమా 4:5 – పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది.

రోమా 4:2,3 – (2) అబ్రాహాము క్రియలమూలముగా నీతిమంతుడని తీర్చబడిన యెడల అతనికి అతిశయ కారణము కలుగును కాని అది దేవుని యెదుట కలుగదు. (3) లేఖనమేమి చెప్పుచున్నది? అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను.

రోమా 4:22–24 – (22) అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను. (23) అది అతనికి ఎంచబడెనని అతని నిమిత్తము మాత్రమే కాదుగాని (24) మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మననిమిత్తము కూడా వ్రాయబడెను.

రోమా 4:6 – ఆ ప్రకారమే క్రియలు లేకుండా దేవుడెవనిని నీతిమంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని దావీదు కూడా చెప్పుచున్నాడు.

హెబ్రీ 10:14 – ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధపరచబడువారికి సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

రోమా 5:17 – మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకనిద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.

### జవాబులు

1. రోమా 4:5 చదువుము. దేవుడు నీతిమంతులుగా తీర్చు (నీతిమంతులుగా చేయు) ప్రజలు ఎవరు?
జ.భక్తిహీనులు.

2. రోమా 4:2, 3 చదువుము. దేవుడు అబ్రాహాము లెక్కలో (ఆయన విశ్వసించినప్పుడు) అతడు అంతకుముందు కలిగియుండనిది అనుగ్రహించాడు అది ఏమి?
జ.నీతి లేక దేవునితో యధార్థవంతులుగా నిలువబెట్టబడుట.

3. రోమా 4:22–24 చదువుము. మనము అబ్రాహాములాగా విశ్వసించినట్లయితే దేవుడు మన ఖాతాలో ఏమి అనుగ్రహిస్తాడు?
జ.నీతి లేక దేవునితో యధార్థవంతులుగా నిలువబెట్టబడుట

4. రోమా 4:6 చదువుము. దేవుడు ఒక వ్యక్తి ఖాతాలోనికి నీతిని (యధార్థముగా నిలువబెట్టుటను) – అనుగ్రహిస్తాడు?
జ.బి. వారి పనులతో నిమిత్తము లేకుండా.

5. హెబ్రీ 10:14 చదువుము. విశ్వాసులు దేవుని సముఖములో ఎంతకాలము సంపూర్ణులుగా నుందురు?
జ.ఎల్లప్పుడు.

6. రోమా 5:17 చదువుము. నీతిని ఎలా పొందుకుంటాము?
జ.బి. ఒక బహుమానముగా.

7. "బహుమానము" అను పదము యొక్క భావమేమి?
జ.దానిని ఎవరైతే పొందుదురో వారికి ఎలాంటి ఖరీదు లేకుండా ఉచితముగా ఇవ్వబడునది.

8. యేసును నీ స్వంత రక్షకునిగా అంగీకరించినప్పుడు ________ వెళ్ళువరకు ఆయన నిన్ను నడిపించగలడని విశ్వసించవలెను.
జ.బి. పరలోకమునకు

## భాగము – 1

## పాఠము – 12

# దేవుని వాక్యముయొక్క సంపూర్ణత

ఆండ్రూ వోమక్

మార్కు సువార్త 4వ అధ్యాయము దేవుని వాక్యములోని సంపూర్ణత అనగా వాక్యములోని శక్తి, గుణము మరియు మనము వాక్యములో కలిగియుండాల్సిన విశ్వాసమును గూర్చి తెలియజేయుచున్నది. ఒకే రోజులో దాదాపు 10 ఉపమానములు బోధింపబడ్డాయి. మీరు స్పష్టత కలిగియుండవలయునంటే మార్కు సువార్త 4 వ అధ్యాయముతో మత్తయి సువార్త 13 వ అధ్యాయమును మరియు లూకా సువార్త 8 వ అధ్యాయమును పోల్చి చూడాలి. విత్తువాని ఉపమానముతో కలిపి ఎన్నో ఉపమానములు ఉన్నాయి. మార్కు 4:26–27 నందు "మరియు ఆయన – ఒక మనుష్యుడు భూమిలో విత్తనము చల్లి, రాత్రింబగళ్లు నిద్రపోవుచు, మేల్కొనుచునుండగా, వానికి తెలియని రీతిగా ఆ విత్తనము మొలిచి పెరిగినట్లే దేవుని రాజ్యమున్నది" అని చెప్పబడినది. గమనించండి 14 వ వచనములో ఈ విత్తనము దేవుని వాక్యమని చెప్పబడినది. దేవుడు నిజంగా నీవు వ్యవసాయకునివలె ఎలా ఉండాలో నేర్పుతూ, ఆత్మీయ సత్యమును ఆవిష్కరించుటకు ఒక సామాన్యమైన విషయాన్ని ఉపయోగించుచున్నాడు. 27 వ వచనము చెప్పుచున్నదేమనగా, "రాత్రింబగళ్లు నిద్రపోవుచు, మేల్కొనుచునుండగా, వానికి తెలియని రీతిగా ఆ విత్తనము మొలిచి పెరిగినట్లే దేవుని రాజ్యమున్నది", ప్రస్తుతము ఇది ప్రాముఖ్యమైనదని నేను విశ్వసిస్తున్నాను. ఆ మనుష్యుడు నిజంగా తెలిసికొనలేదని ఇది చెప్పుచున్నది. ఇది ఏ విధంగా జరుగుతుందో అతనికి తెలియడం లేదు.

కొంతమంది "మీరు ఏమి చెప్పుచున్నారో నాకు అర్థం కావడంలేదు, నిజముగా నాలో మార్పు కలిగించి నాలోనికి దేవుని జీవమును తెచ్చు విధానముగా దేవుని వాక్యాన్ని ఎలా చదవాలి?" అని అంటుంటారు. నేను దానిని సంపూర్ణముగా అర్థం చేసుకోలేను. కానీ అది పని చేస్తుందని నాకు తెలుసు. ఒక విత్తనాన్ని భూమిలో నాటినప్పుడు అది ఏ రీతిగా మొలకెత్తి నూరంతల పంటను ఉత్పత్తి చేస్తుందో నాకెప్పుడూ అర్థం కాలేదు. ఆలాగుననే దేవుని వాక్యము ఎలా పనిచేస్తుందో మనకర్థం కాకపోయినను అది మాత్రం తప్పక పని చేస్తుంది. అయితే మనము వాక్యమును చదువుట ద్వారా ఆ వాక్యము మన పైఖరిని, ఆలోచనా విధానమును మరియు అనుభవాలను మార్చుటకు మనము దానికి అనుమతినిస్తున్నాము.

28 వ వచనము నందు "భూమి మొదట మొలకను తరువాత వెన్నును అటుతరువాత వెన్నులో ముదురు గింజలను తనంతట తానే పుట్టించును" అని చెప్పబడుచున్నది. విత్తనమును తనలో పొదువుకొని, దానిని అంకురింపజేసి, దానియందు జీవమును విడుదలచేయుట కొరకే భూమి తయారు చేయబడినది. నిజముగా నీ హృదయము కూడా దేవుని వాక్యము కొరకు తయారు చేయబడియున్నది. దేవుని వాక్యము నీ హృదయమునందు విత్తబడుట కొరకే సృజించబడినది. కేవలం బైబిలును మూసి చేతపట్టుకొనుట వలననో, నీవు కాఫీ త్రాగు బల్లమీద ఉంచుట వలనో లేదా నీతో పాటు దానిని వెంట తీసుకొని వెళ్లుట వలననో ఎటువంటి ప్రయోజనము ఉండదు. అది నీ జీవితములో శక్తిని విడుదల చేయదు. నీవు దేవుని వాక్యమును తీసుకొని దానిని విత్తనముగా మార్చి నీ హృదయమునందు నాటుకోవాలి. నీవు ఆ విధానంగా ఎప్పుడైతే చేస్తావో అప్పుడు నీ హృదయము కూడా ప్రథమ ఫలమును ఫలించే విధానముగా రూపొందించబడుతుంది. నీ పనులలో, నీ జీవితగమనములోను అదే తనంతట తానే మార్పు కలుగజేస్తుంది. ఆ వచనమును అలాగే చదివితే –"భూమి మొదట మొలకను తరువాత వెన్నును అటుతరువాత వెన్నులో ముదురుగింజలను తనంతటతానే పుట్టించును." దీనిని బట్టి ఎదుగుదల యందును, పరిపక్వతనొందుట యందును దశలు లేదా మెట్లు ఉన్నాయని అర్థమగుచున్నది. కొంతమంది అనేకసార్లు నా యొద్దకు వచ్చి వారు దేవునియందు విశ్వాసముంచామని తెలియజేస్తూ ఉంటారు, నిజముగా అది మంచి విషయమే, దేవునికి సంబంధించినదే, నేను కూడా అంగీకరిస్తాను. అయితే వారు ఎప్పటికి ఏమీ చేయకపోతే, ఎప్పటికి ఒక్క

మనిషినైనా ప్రభువువద్దకు నడిపించకపోతే వారు రాబోయే కొద్ది వారాలలో రేడియో పరిచర్యను గాని, టెలివిజను పరిచర్యనుగాని కలిగియుండరని మీతో నిశ్చయముగా నేను చెప్పగలను.

మీరు పనులను దశలవారీగా చేయాలి. దేవుని నుండి పొందుకొనుటలో కూడా దశలున్నాయి. దానినే ఈ ఉపమానము తేటతెల్లం చేస్తుంది. అన్నిటికంటే ముందుగా మీరు ప్రారంభించాలి, తరువాత నిరీక్షణ కలుగుతుంది, తరువాత విశ్వాసము, ఆ తరువాత ఫలితాలు వస్తాయి. విజయానికి ఎప్పుడూ మెట్లు ఉంటాయి. ఎవరు కూడా ఒకేసారి సున్న మైలు నుండి గంటకు పెయ్యి మైళ్ల వేగముతో వెళ్లలేరు. అది దేవుని చిత్తమైతే తప్ప ఆ దిశలో జరుగదు. ఈ లేఖనము దేవుని రాజ్యము విత్తనమును పోలియున్నదని చూపుచున్నది. దేవుని వాక్యము మీ హృదయములలో విత్తబడాలి మరియు ఎదుగుదల దశలవారిగా వస్తుంది. మొదట మొలక తరువాత వెన్ను అటుతరువాత వెన్నులో గింజలు, తరువాత వచనము చెప్పుచున్నది "పంట పండినప్పుడు కోతకాలము వచ్చినదని సేద్యగాడు వెంటనే కొడవలి పెట్టి కోయునని చెప్పెను." దశలు ఉన్నాయి అయితే ఒకానొక దశలో పరిపక్వత మరియు ఫలభరితమయ్యే కాలమున్నది.

ఈ విషయము 35వ వచనములో చెప్పబడినది "ఆ దినమే సాయంకాలమైనప్పుడు ఆయన–అద్దరికి పోవుదమని వారితో చెప్పగా, వారు జనులను పంపివేసి, ఆయనను ఉన్నపాటున చిన్న దోనెలో తీసికొని–పోయిరి; ఆయన వెంబడి మరికొన్ని దోనెలు వచ్చెను" యేసు ఆ రోజంతా కూడా దేవుని వాక్యము యొక్క శక్తిని గురించి, ఆ వాక్యము విత్తనమును పోలి ఉన్నదని మరియు అది దేవుని జీవమును మీ జీవితాలలో ఎలా విడుదల చేస్తుందో బోధించుచునే యుండెను. ఆయన దీనిని దాదాపు 10 ఉపమానములుగా బోధించాడు. కనుక ఆయన వారికి ఇక్కడ ఒక పరీక్షను ఇచ్చాడు. "సరే, మంచిది. ఇదిగో దేవుని వాక్యము అంటే ఇదే–సరే, మనము ఈ సరస్సు అవతలి ఒడ్డుకు వెళ్లుదము" అని వారితో అన్నాడు. "మనము పడవలో వెళ్లుదము, సగం దూరం వెళ్లుదాము ఆపై మునుగుదాము" అనలేదు, అయితే "మనము అద్దరికి వెళ్లుదము". తరువాత ఆయన పడవలోనికి ఎక్కి నిద్రపోయాడు. కథ కొనసాగింది, గొప్ప తుఫాను వచ్చి పడవను నీటితో నింపివేసింది. ఇక్కడ మీరొక విషయము గమనించాలి. యేసు ఉన్నచోట పొడిగా ఉండి ఆయనకు ఏమి జరుగుతుందో తెలియకుండా ఉండడానికి ఆ దోనె–లో గదులు (క్యాబిన్) ఉండి అమరములో పడకలు (బెర్త్ లు) ఉన్న భారి సామాగ్రి మోసుకువెళ్ళు ఓడకాదు. అది పై కప్పు లేని చిన్న దోనె, నీటి అలల చేత అటు, ఇటు కొట్టబడుతుంది, అందులో యేసు నిద్రిస్తున్నాడు. దీనికి కారణము జరుగబోయేదేమిటో యేసుకు ముందే అర్థమై పోయింది అయినా నిద్రించేందుకు ప్రయత్నిస్తున్నాడు. శిష్యులు కలవరపడ్డారు. ఆయన యొద్దకు వచ్చి "బోధకుడా, మేము నశించిపోవుచున్నాము నీకు చింతలేదా?" అని అన్నారు. ఇంకో విధంగా చెప్పాలంటే "ఏదో ఒకటి చేయ్! ముంతో మూకుడో తీసుకొని నీటిని ఎత్తి పోసెయ్ లేదా తెడ్లు వేసి పడవను నడుపు, ఏదో ఒకటి చేయ్! నీవు ఏ భారము మోయడంలేదు, బాధ్యతా తీసుకోవడంలేదు" అని చెప్పియుండవచ్చు.

ఈనాడు చాలాసార్లు ప్రజలు దేవునితో ఈ విధంగానే ప్రవర్తిస్తూ "దేవుడా, నీవు నాకెందుకు ఏదో ఒకటి చెయ్యకూడదు?" అని అంటూ ఉంటారు. దేవుడు చేయవలసింది చేసాడు. ఆయన ప్రభువైన యేసుద్వారా చేసిన నిబంధన ద్వారా మనకు అవసరమైన ప్రతిదానిని సమకూర్చాడు. ఆయన తన వాక్యమును ఏర్పరచి ఈ విత్తనములన్నిటిని మనకు అనుగ్రహించాడు. వాటిని మన హృదయాలలో విత్తుకోవడం మన బాధ్యతయైయున్నది. ఆయన మనకు లేఖనాలను అనుగ్రహించాడు. ఆ విత్తనము తీసుకోవడం, మన హృదయాలలో ఉంచుకోవడం మరియు అది జీవం విడుదల చేయువరకు ధ్యానించడం మన బాధ్యత. అయితే శిష్యులు యేసును నిద్ర లేపాలనుకొని నిద్రలేపి "నీవు ఎంతో కొంత చేయవా?" అని అన్నారు. ఆయన లేచి, గాలిని, అలలను, సముద్రాన్ని గద్దించాడు. ప్రశాంతత నెలకొంది. అప్పుడు యేసు శిష్యులవైపు తిరిగి "మీరెందుకు అంతగా భయపడ్డారు? మీలో విశ్వాసము లేకపోతే ఎలా?" అని అడిగాడు. అంతేకాని "ఇదిగో అబ్బాయిలూ, మీరేమి అనుకోకుండా, నేనే ఏదో ఒకటి చేసి ఉండాల్సింది" అని అనలేదు. అదికాదు. వాక్యమును, వాగ్దానమును అనుగ్రహించడం ఆయన వంతైయుండగా ఆ వాక్యమును పొందుకొని ఆ వాగ్దానమును విశ్వసించవలసిన బాధ్యత వారిదై యుండెను. భూమిమీదకు రావడము ద్వారా దేవుడు సమస్తమును సమకూర్చియున్నాడు. నీ జీవితములో ప్రతిచోటా నీవు విజయము పొందవలెనని దేవుడు సమస్తమును వాక్యములో విత్తనరూపముగా అనుగ్రహించియున్నాడు. నీవు చేయవలసినదంతా ఒకటే దేవునివాక్యపు విత్తనమును తీసుకొని దానిని చదువుట, ధ్యానించుట, తలపోయుచుండుట ద్వారా నీ హృదయములో విత్తుకొని, అది నీలో వేరుపారువిధముగా చేయుట మాత్రమే. నీవు అలా చేసినప్పుడు నీవు లేచి నీ జీవితములోని తుఫానును అణచివేయగలిగే శక్తి కలిగియుంటావు.

ఆ రోజు యేసు ఈ బోధ చేసి శిష్యులతో "మనము అద్దరికి పోవుదము" అని చెప్పుట అనునది దేవుడు వారికిచ్చిన శ్రేష్ఠత అని నేను నమ్ముచున్నాను. వారు "ఈ రోజు ఆయన మాకు బోధించినది సమస్తమును బట్టి ఇది ఒక వాగ్దానమైయున్నది" అని చెప్పియుండవచ్చు మనము సగము దూరము వెళ్లి మునిగిపోదాము అని చెప్పకుండా మనము అద్దరికి పోవుదము అని చెప్పిన వ్యక్తి ఈ సమస్త విశ్వమునకు సృష్టికర్తయై యున్నాడు. వారు ఆ మాటను తీసుకొని తమ విశ్వాసముతో కలుపుకొని గాలిని, అలలను గద్దించియుండవచ్చు. యేసు వారితో నిశ్చయముగా "అల్ప విశ్వాసులారా, మీరేల సందేహపడితిరి" అని అన్నాడు. అదేమిటో నీకు తెలుసా? మనము దేవునివాక్యమును నమ్మి దాని ప్రకారము జీవించవలసిన అవసరమున్నది.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 13:19 చదువుము. దేవుని వాక్యమును మన హృదయములో విత్తుకొనని యెడల దానికేమి జరుగును?
జ.

2. యెహోషువా 1:8 చదువుము. దేవుని వాక్యమును మనము ఎప్పుడు ధ్యానించాలి?
జ.

3. యోహాను 6:63 చదువుము. ఈ వచనము ప్రకారము దేవుని వాక్యము ఏమైయున్నది?
జ.

4. మత్తయి 4:4 చదువుము. మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేని వలన జీవించును?
జ.

5. ఎఫెసీ 6:17 చదువుము. దేవుని వాక్యము ఎటువంటి ఆయుధమై యున్నది?
జ.

6. ఖడ్గము శత్రువును నష్టపరచగలదా?
జ.

7. రోమా 8:6 చదువుము. దేవుని వాక్యమునకు మనము మన జీవితములో తగిన స్థానమును ఇచ్చినట్లైతే మనకు ఏమి కలుగును?
జ.

8. 2 కొరింథి 3:18 చదువుము. మనము దేనిమీద మనస్సు నిలుపుకొని, దేనిచేత నింపబడి, రూపొంది, దేనిని ప్రతిఫలింపజేయవలెను?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మత్తయి 13:19 – ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యమును వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొనిపోవును; త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే.

యెహోషువా 1:8 – ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దానిని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

యోహాను 6:63 – ఆత్మయే జీవింపజేయుచున్నది; శరీరము కేవలము నిష్ ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి గాని

మత్తయి 4:4 – అందుకాయన–మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదుగాని దేవునినోటనుండి వచ్చు ప్రతిమాటవలన జీవించును అని వ్రాయబడియున్నదనెను.

ఎఫెసీ 6:17 – మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి.

రోమా 8:6 – శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది.

2 కొరింథి 3:18 – మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలే ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబ–డుచున్నాము.

**జవాబులు**

1. మత్తయి 13:19 చదువుము. దేవుని వాక్యమును మన హృదయములో విత్తుకొనని యెడల దానికేమి జరుగును?
జ.దుష్టుడు వచ్చి దానిని ఎత్తుకొని పోవును గనుక అది మనలో జీవమును ఉత్పత్తి చేయలేదు.

2. యెహోషువా 1:8 చదువుము. దేవుని వాక్యమును మనము ఎప్పుడు ధ్యానించాలి?
జ.దివారాత్రములు (రాత్రింబగళ్ళు)
3. యోహాను 6:63 చదువుము. ఈ వచనము ప్రకారము దేవుని వాక్యము ఏమైయున్నది?
జ.ఆత్మయు, జీవమునై.

4. మత్తయి 4:4 చదువుము. మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేని వలన జీవించును?
జ. దేవునినోటనుండి వచ్చు ప్రతిమాటవలనను.

5. ఎఫెసీ 6:17 చదువుము. దేవుని వాక్యము ఎటువంటి ఆయుధమై యున్నది?
జ.ఖడ్గము.

6. ఖడ్గము శత్రువును నష్టపరచగలదా?
జ.అవును.

7. రోమా 8:6 చదువుము. దేవుని వాక్యమునకు మనము మన జీవితములో తగిన స్థానమును ఇచ్చినట్లైతే మనకు ఏమి కలుగును?
జ.జీవమును, సమాధానమును.

8. 2 కొరింథి 3:18 చదువుము. మనము దేనిమీద మనస్సు నిలుపుకొని, దేనిచేత నింపబడి, రూపొంది, దేనిని ప్రతిఫలింపజేయవలెను?
జ.ప్రభువును మరియు ఆయన మహిమను.

## భాగము – 1

## పాఠము – 13

# దేవుడు నేరారోపణతో లేడు

ఆండ్రూ వోమక్

ఈ రోజు నేను దేవుడు నా జీవితములో చేసిన అత్యంత ప్రాముఖ్యమైన విషయాలను పంచుకోవాలని ఆశిస్తున్నాను. ప్రజలు తమ జీవితములో జరిగే ప్రతివిషయము కూడా ఆయన ఆధీనములో ఉంటూ దేవునివలననే జరిగిందని యథాప్రకారంగా నమ్మేస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఈ విధంగా వారు అనుకోవడానికి కారణము, దేవుడు సర్వోన్నతుడు, సర్వశక్తిమంతుడు గనుక సంభవించేవన్ని తన ఆధీనములో ఉన్నాయని వారు భావిస్తున్నారు. దానిని అవిశ్వాసులు కూడా నమ్ముతారు. ఈ సిద్ధాంతమును తమ జీవితములలో బాగుగా వంటబట్టించుకొని హెచ్చుచేసి చెప్పే క్రైస్తవులు అనేకులు ఉన్నారు. అయితే లేఖనము బోధించుచున్నది దానికి విరుద్ధముగా ఉన్నదని మరియు ఈ పాఠము ద్వారా మీరు నేర్చుకొనబోవు ప్రాధాన్యత గల్గిన అంశము అదేనని నేను విశ్వసించుచున్నాను. యాకోబు 1:13–17 చెప్పునదేమనగా –"దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు–నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును. నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి. శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై, జోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనమువలన కలుగు ఏ ఛాయయైనను లేదు."

దేవుడు శ్రేష్టమైన మంచి విషయములకు సృష్టికర్తయని మనకు ఈ వచనము ద్వారా సుస్పష్టమగుచున్నది. యోహాను 10:10 యందు "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని యేసు ప్రభువు చెప్పాడు. అది మంచిదైతే దేవుడు చేసాడని, అది చెడ్డదైతే అపవాది చేసాడని అర్థము. ఇది చాలా సులువైన వేదాంతము. అసలు కారణము చాలా క్లిష్టమైనది ఎందుకంటే యాకోబు 4:7 నందు "కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" అని చెప్పబడినది. మనము దేవునికి లోబడి లేదా ఆయన అదుపులో ఉండుటకు సమ్మతించి దుష్టులను ఎదిరించాలని ఈ వచనం చెప్పుచున్నది. ఎదిరించుట అనే పదానికి "చురుకుగా ఎదురు నిలిచి పోరాడుట"అని అర్థము.

ఎప్పుడైతే ప్రజలు ప్రతివిషయము కూడా దేవునినుండే సంభవిస్తుందని విశ్వసిస్తారో (ఉదా: రోగము, వ్యాపారములో విఫలమగుట, ఉద్యోగము కోల్పోవుట, తిరుగబడే మనస్థత్వంగల పిల్లలు లేదా విడాకులు) అదంతా వారిని నిస్సహాయ స్థితిలో ఉండేలా చేస్తుంది. ఒకవేళ ఏదైనా పరిస్థితికి దేవుడే కారణమని మనము తలచిన యెడల ఆ పరిస్థితి ద్వారా దేవుడు మనను శిక్షిస్తున్నాడని లేదా క్రమశిక్షణలో పెడుతున్నాడని భావిస్తాము. ఇటువంటి పరిస్థితిని మనము ఏ మాత్రము ఎదిరించలేము. ఎందుకంటే మనము ఎదురిస్తే దేవుని పై తిరుగుబాటు చేసినవారమవుతాము. కాని అపవాదిని ఎదురించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును అని యాకోబు 4:7 చెప్పుచునేయున్నది. మీరు దేవునికి లోబడియుండాలి. దీనిని బట్టి ఒక విధమైన విషయాలు దేవునివని మరొక విధమైన విషయాలు సాతానువని మనకు తెలియుచున్నది. మీ జీవితంలో సంభవించు అన్ని విషయాలు దేవునినుండే సంభవించడం లేదు గాని లోకములో సాతాను శక్తి కూడా ఉన్నది. మీరు ఈ విషయాన్ని అర్థం చేసుకోలేకపోతే సాతాను ఆధీనమునకు లోబడిన వారై నిజానికి సాతానును బలపరచువారిగా మిగిలిపోతారు.

తరచుగా దుర్వినియోగం చేయబడుచున్న ఒక భాగమును రోమీయులకు వ్రాసిన పత్రిక నుండి పెల్లడి చేయాలని నేను ఆశిస్తున్నాను, నిజానికి నేను దేవునిగురించి ఏ మాత్రము తెలియనివారు, చర్చిలకు పెళ్లనివారు మరియు లేఖనములుగురించి అసలేమాత్రము తెలియనివారైనటువంటి ప్రజలకు సంబంధించిన అంత్యక్రియలకు పెళ్లుచూ ఉంటాను. అయితే వారికి ఇదొకటి మాత్రము తెలుసు. ఏదనగా రోమా 8:28 లో చెప్పబడిన "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము." మీ జీవితములో ఏమి సంభవించిన అది ఏదో ఒక విధంగా మేలు కలుగుట కొరకే సమకూర్చబడి దేవునివలననే సంభవించుచున్నదనే అర్థం వచ్చేలా అన్వయించబడుచున్నది. యౌవనస్తులైన ఒక అబ్బాయి మరియు అమ్మాయి మద్యము మరియు మాదకద్రవ్యాలు సేవించి, కారు ఎక్కి జారుడుగా ఉండే రోడ్డుమీద పేగంగా నడుపుతూ ఒక మలుపువద్ద అదుపుతప్పి టెలిఫోను స్తంభమును గుద్దుకొని చనిపోగా నేను ఆ అంత్యక్రియలకు పెళ్ళియుంటిని. అక్కడున్న బోధకుడు ఈ లేఖనమును ఉదహరించి చెప్పాడు. అన్ని విషయాలు (సమస్తము) కూడా సమకూడి మేలుకలుగుటకే జరుగుతాయని మనకు తెలుసు" అని చెప్పుచూ దీనిని జరిగించుటవల్ల దేవుడు ఏదో ఉద్దేశ్యము కలిగియున్నాడని చెప్పాడు. దేవుడు యుక్తవయస్సులో ఉన్న వారిని చంపలేదని మరోరకంగా చెప్పాలంటే సాతానే చంపాడని కూడా చెప్పలేము. సాతాను వారిని ఆకర్షించి వారి తల్లిదండ్రులు మరియు పెద్దలు ఏర్పరచిన ప్రమాణాలకు విరుద్దంగా తిరుగబడేవారుగా చేసియుంటాడని నా నిశ్చితాభిప్రాయం. అయినా అది వారి ఎంపికకే చివరకు వదలిపేయబడింది. వారే మధ్యపానము మాదకద్రవ్యాలు సేవించారు, వారే టెలిఫోన్ స్తంభాన్ని ఢీ కొట్టారు. అది సర్వసాధారణమైన విషయం, దానికి దేవుడు మూలము కాదు.

"సమస్తమును సమకూడి మేలు కలుగుటకై జరుగుచున్నవి" అని చెప్పుట వలన దాని భావమేమిటి? అన్నిటికంటే ముందుగా, సమస్తమును మేలుకలుగుటకై సమకూడి దేవునిచేత జరుపబడుచున్నాయని అది చెప్పుటలేదని మనమెరుగుదుము. సమస్తమును సమకూడి మేలు కలుగుటకు జరుగుచున్నదని చ్ప్పుచున్నను వాటికి కొన్ని అర్హతలున్నాయి. "దేవుని ప్రేమించువారికి" అన్నదే ఆ అర్హత. దేవుని ప్రేమించని వారికి ఈ లేఖనము పనిచేయదు. మద్యం సేవించి, మాదకద్రవ్యాలు తీసుకొని తమ దేవునికిని, ఆయన నియమాలకును విరోధముగా తిరుగుబాటు చేసేటువంటి ఈ యౌవనస్థులలాంటి సంఘటనలలోను, విషయాలలోను ప్రజలు ఈ వాక్యాన్ని అన్వయించడం విస్మయం కలిగిస్తుంది, ఇది ఇంత సుస్పష్టంగా ఉన్నా వారు దాన్ని చెప్పకనే పెల్లడిస్తున్నారు. దేవుని ప్రేమించువారికి మరియు అపవాదిని ఎదిరించువారికి మాత్రమే సమస్తమును సమకూడి మేలుకలుగుటకై జరుగుచున్నాయని మరియు ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి అని కూడా స్పష్టంగా తెలియజేస్తుంది.

1 యోహాను 3:8 నందు "అపవాదియొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను" అని చెప్పబడుచున్నది. సాతాను క్రియలను లయపరచుటకు దేవుడు తనను తానే ప్రత్యక్షపరచుకున్నాడు. అదే ఆయన సంకల్పం మరియు సమస్తమును సమకూడి మేలుకలుగుటకై కేవలము ఆయనను ప్రేమించువారికిని, ఆయన సంకల్పము ప్రకారము పిలువబడిన వారికిని మాత్రమే జరుగుచున్నది. అంటే ఎవరైతే పిలుపునకు తగినట్లు నడుచుకుంటున్నారో మరియు దుష్టున్ని ఎదిరించుచున్నారో, వాని క్రియలను లయపరచుటకు పనిచేయుచున్నారో వారికి మాత్రమే. ఎవరైతే దేవున్ని ప్రేమించి సాతానును ఎదిరిస్తున్నారో వారికి మాత్రమే సాతాను వారి జీవితాలలో ఏమి చేసాడో, వాటిని దేవుడు పూర్తిగా మార్చిపేసి వారికి మేలు కలుగడానికి సమస్తము చేయునని ఖచ్చితముగా చెప్పగలరు.

దేవుడు మనజీవితంలోని అన్ని విషయాలను నియంత్రించడం లేదని వివేచించి మనము తెలుసుకొనే అవసరత కలిగియున్నాము. హత్య చేయుటకును, దొంగలించుటకును, నాశనము చేయుటకును వచ్చే శత్రువు అనేవాడు ఒకడున్నాడు, అయితే యేసుప్రభువు జీవమును కలిగించుటకే వచ్చాడు. మనము జీవమును ఎన్నుకొనవలసిన వారమైయున్నాము. మరియు మన జీవితములో సంభవించు ప్రతివిషయమును గురించి దేవుడు దోషారోపణతో లేడని గుర్తించవలసియున్నది.

ఒకపేళ దేవుడే గనుక భౌతికంగా మానవుడైయుండి కలవరాలను, వికృతములను, మానసిక కృంగుదలను, విచారములను, దుఃఖములను ప్రజలకు కల్పించే వాడుగా ఉంటే, ఆయనపై నేరములు మోపబడియుండేవి గనుక ఆయనను బంధించుటకు గాని, చెరసాలలో ఉంచుటకు గాని, ఆయనను అడ్డుకొనకుండా ఉండే ప్రభుత్వాలుగాని భూమిమీద ఉండేవి కావని నేను ఖచ్చితముగా చెప్పగలను. ఇప్పటికి మనం మన జీవితాలలో ఏ మనిషికన్నా గొప్పగా అత్యంత అధికమైన కరుణ చూపించే వాడుగా దేవున్నే భావిస్తున్నాం, ఊహించుకుంటున్నాము. ఆయనే ప్రజలను సంధించుచూ, పర్యపేక్షించువాడునై యున్నాడు. దేవుడు నిర్ణయించి చేయనివి, సాతాను సృష్టించే ప్రకృతి వైపరీత్యములు మరియు విపత్తులు, విధ్వంసములు దాడులు కొన్ని ఉన్నాయి. కొన్ని ఇన్స్యూరెన్సు కంపెనీలు

తమ పాలసీలలో "భూకంపములు మరియు తెగుళ్లవంటి దేవుని కార్యములు" అని వ్రాస్తారు. అలా కాదు. దేవుడు వీటన్నిటికి కర్తకాదు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. యాకోబు 1:13 చదువుము. దేవుడు మనుష్యులను కీడుచేత శోధిస్తాడా?
జ.

2. యాకోబు 1:17 చదువుము. శ్రేష్టమైన మంచి ఈవులు ఎక్కడినుండి వస్తాయి?
జ.

3. యోహాను 10:10 చదువుము. దొంగ ఎవడు?
జ.

4. యోహాను 10:10 చదువుము. దొంగ ఉద్దేశ్యములు ఏమి?
జ.

5. యోహాను 10:10 చదువుము. యేసు వచ్చిన కారణమేమి?
జ.

6. యాకోబు 4:7 చదువుము. మిమ్మును మీరు దేవునికి లోబరుచుకొని సాతానును ఎదిరించుట వలన కలుగు ఫలితమేమి?
జ.

7. రోమా 8:28 చదువుము. సమస్తమును దేవునినుండే కలుగుచున్నాయని రోమా 8:28 చెప్పుచున్నదా?
జ.

8. అపోస్త 10:38 చదువుము. రోగము దేవునినుండి వచ్చునా?
జ.

9. 1 యోహాను 3:8 చదువుము. దేవుని కుమారుడు ప్రత్యక్షపరచబడుటలో గల ఉద్దేశ్యమేమి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

యాకోబు 1:13 – దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు–నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు.

యోహాను 10:10 – దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

యాకోబు 1:17 – శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై, జోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనమువలన కలుగు ఏ ఛాయయైనను లేదు.

యాకోబు 4:7 – కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును.

రోమా 8:28 – దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

అపోస్త 10:38 – అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

1 యోహాను 3:8 – ".....అపవాదియొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.

## జవాబులు

1. యాకోబు 1:13 చదువుము. దేవుడు మనుష్యులను కీడుచేత శోధిస్తాడా?
జ.లేదు

2. యాకోబు 1:17 చదువుము. శ్రేష్టమైన మంచి ఈవులు ఎక్కడినుండి వస్తాయి?
జ.జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి
3. యోహాను 10:10 చదువుము. దొంగ ఎవడు?
జ.అపవాది (దుష్టుడు)

4. యోహాను 10:10 చదువుము. దొంగ ఉద్దేశ్యములు ఏమి?
జ.దొంగలించుట, హత్య చేయుట, నాశనము చేయుట

5. యోహాను 10:10 చదువుము. యేసు వచ్చిన కారణమేమి?
జ. సమృద్ధియైన జీవమును ఇచ్చుటకు

6. యాకోబు 4:7 చదువుము. మిమ్మును మీరు దేవునికి లోబరుచుకొని సాతానును ఎదిరించుట వలన కలుగు ఫలితమేమి?
జ.అపవాది నా యొద్దనుండి పారిపోవును

7. రోమా 8:28 చదువుము. సమస్తమును దేవునినుండే కలుగుచున్నాయని రోమా 8:28 చెప్పుచున్నదా?
జ.లేదు

8. అపోస్త 10:38 చదువుము. రోగము దేవునినుండి వచ్చునా?
జ.లేదు

9. 1 యోహాను 3:8 చదువుము. దేవుని కుమారుడు ప్రత్యక్షపరచబడుటలో గల ఉద్దేశ్యమేమి?
జ.సాతాను క్రియలను లయము చేయుటకు

## భాగము – 1

## పాఠము – 14

# ఆత్మచేత నింపబడిన జీవితముయొక్క శక్తి

**డాన్ క్రో**

మార్కు 16:15–16 వచన భాగములలో ఉన్న గొప్ప ఆదేశము మనందరికి సుపరిచతమే. "మరియు –మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" అని యేసు ప్రభువు తన శిష్యులతో చెప్పాడు. అపో 8 వ అధ్యాయము 5 మరియు 12 వ వచనములలో ఈ ఆదేశము సమరయ ప్రాంతములో ఫిలిప్పు ద్వారా ఏ విధంగా నిర్వర్తించబడిందో మనం చూడగలము. "అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును కూడా బాప్తిస్మము పొందిరి."

మార్కు 16:15–16 ప్రకారము సమరయులైన ఈ ప్రజలు క్రైస్తవులుగా చేయబడ్డారా అన్నదే ప్రశ్న. అవును, వారు చేయబడ్డారు. ఫిలిప్పు సమరయ పట్టణమునకు వెళ్ళాడు, యేసుక్రీస్తును ప్రకటించాడు, వారు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా స్త్రీలును, పురుషులును బాప్తిస్మము పొందారు. గొప్ప ఆదేశమును అనుసరించి ఈ ప్రజలు రక్షించబడ్డారని మనం చెప్పవచ్చు. అయితే వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నారా?

యోహాను నీటియందు బాప్తిస్మము ఇచ్చుచుండెనని అయితే యేసుక్రీస్తు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇవ్వగలవాడని బైబిలు చెప్పుచున్నది. లేఖనముల ప్రకారము ఎవరైతే నమ్మి, రక్షింపబడి, నీటిబాప్తిస్మము పొందుకున్నారో వారు ఇంకను పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందలేదు. అపోస్త 8:14–17 చెప్పునదేమనగా, "సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి. అంతకుముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి."

లేఖనములను బట్టి ఒక వ్యక్తి కేవలము విశ్వసించి బాప్తిస్మము పొంది రక్షింపబడినంత మాత్రమున అతడు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నట్లు కాదని మనము చూడగలము. పరిశుద్ధాత్ముడు వారి జీవితములోనికి రావాలి. యోహాను 20:22 లో శిష్యులు పరిశుద్ధాత్మయందు తిరిగి జన్మించినట్లు మనము చూడగలము. అయితే పెంతెకోస్తు దినమున వారు పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొంది దేవునిచేత బలపరచబడ్డారు. పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిమీదకు దిగివచ్చుటకును, పరిశుద్ధాత్మయందు రక్షణలో శిశువుగా రూపొందించబడుటకును వ్యత్యాసమున్నది. పరిశుద్ధాత్మ వ్యక్తులమీదికి దిగివచ్చి వారిని బలపరచుటకు వారు పరిశుద్ధాత్మలో ముంచబడాలి. ఒక వ్యక్తి బాప్తిస్మము పొందుకున్నప్పటికినీ అది అతడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుకున్నాడనే అర్థము కాదు.

అపోస్త 19:1–2 ఈ విధముగా చెప్పుచున్నది. "అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా, పౌలు పైప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి –మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారినడుగగా వారు–పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి". పౌలు "మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా?" అని అడిగాడు. అందుకు వారు "పరిశుద్ధాత్మ గురించి మాకు ఏమియు తెలియదు" అని సమాధానమిచ్చారు. పౌలు "మీరు పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొందకుంటే మీరు ఎప్పుడు విశ్వసించారు మరియు మీరు దేనియందు బాప్తిస్మము పొందుకున్నారని పౌలు ప్రశ్నించాడు, అందుకు

సమాధానంగా వారు "మేము బాప్తిస్మమిచ్చు యోహాను బాప్తిస్మము పొందాము" అని చెప్పారు. పౌలు చాలా చక్కగా యేసే క్రీస్తయి యున్నాడని వివరించియుంటాడని, అప్పుడు ఈ విశ్వాసులు నీటి బాప్తిస్మముద్వారా యేసును ఎరిగియుంటారని నేను విశ్వసిస్తున్నాను. 6–7 వచనాలలో చూచినట్లయితే "తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదకి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలు పెట్టిరి. వారందరు ఇంచుమించు పండ్రెండుగురు పురుషులు.

వీరందరూ రానైయున్న మెస్సియాయందు విశ్వసించి బాప్తిస్మమునొంది శిష్యులుగా జీవించుచున్నప్పటికినీ వారింకనూ పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొందలేదు. పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొందకున్నప్పటికినీ, ఒకవ్యక్తి నీటి బాప్తీస్మముద్వారా తిరిగి జన్మించగలడు. పరిశుద్ధాత్మయందలి బాప్తిస్మము అనునది మారుమనస్సునుండి ఒక ప్రత్యేకమైన, విభిన్నమైన అనుభవము.

నేను ఒకవ్యక్తికి నీటిలో బాప్తిస్మము ఇవ్వగలిగినప్పటికినీ పరిశుద్ధాత్మయందు అతనికి నేను బాప్తిస్మము ఇవ్వలేను, యేసుప్రభువు మాత్రమే దానిని ఇవ్వగలడు. మీరు ఇదివరకెప్పుడూ పరిశుద్ధాత్మయందు బాప్తీస్మమివ్వమని యేసుప్రభువును అడగనట్లయితే ఇప్పుడే మీరు ఆయనను అడగండి. లూకా 11:12–13 చెప్పునదేమనగా "కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను." మీరెందుకు ఆయనను ఈరోజే అడగకూడదు?

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మార్కు 16:16 చదువుము. ఇప్పుడు అపోస్త 8:5,12 చదువుము. అపోస్త 8:12 నందు పేర్కొనబడిన ప్రజలు క్రైస్తవులుగా చేయడ్డారా?
జ.

2. అపోస్త 8:14–16 చదువుము. ఈ ప్రజలు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నారా?
జ.

3. అపోస్త 19:1–5 చదువుము. ఈ ప్రజలు విశ్వాసులా?
జ.

4. అపోస్త 19:1–5 చదువుము. వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నారా?
జ.

5. లూకా 11:13 చదువుము. ఇది చెప్పుచున్నదేమి? మనము పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందవలసిన అవసరము ఉన్నదా?
జ.

6. 1 కొరింథి 14:2 చదువుము. ఒకవ్యక్తి భాషలతో ఎప్పుడు మాట్లాడుతాడు? వారేమి చేయుచున్నారు?
జ.

7. 1 కొరింథి 14:14 చదువుము. ఒకవ్యక్తి భాషలతో ఎప్పుడు మాటలాడుతాడు? వారేమి చేయుచున్నారు?
జ.

8. 1 కొరింథి 14:16–17 చదువుము. వారేమి చేయుచున్నారు?
జ.

9. అపోస్త 2:4 చదువుము. ఎవరైనా భాషలతో మాట్లాడునప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మాటలాడుతాడా లేక వ్యక్తి తన వ్యక్తిగతంగా మాటలాడుతాడా?
జ.

10. అపోస్త 2:4 చదువుము. భాషలు మాట్లాడు వ్యక్తిని మాట్లాడింపజేయువారెవరు?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మార్కు 16:16 – నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.

అపోస్త 8:5, 12 – (5) అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. (12) అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.

అపోస్త 8:14–16 – (14) సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపోస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి. (15) వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి. (16) అంతకుముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి.

అపోస్త 19:1–5 (1) అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా, పౌలు పై ప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి –మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారినడుగగా (2) వారు–పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. (3)అప్పుడతడు–అలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారు–యోహాను బాప్తిస్మమును బట్టియే అని చెప్పిరి. (4) అందుకు పౌలు–యోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యేసు నందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను. (5) వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి.

అపోస్త 19:6–7 – తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదకి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలు పెట్టిరి. వారందరు ఇంచుమించు పండ్రెండుగురు పురుషులు.

లూకా 11:13 – పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.

1 కొరింథి 14:14 – నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థన చేయును కాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు.

1 కొరింథి 14:16–17 – (16) లేనియెడల నీవు ఆత్మతో స్తోత్రము చేసినప్పుడు ఉపదేశము పొందనివాడు నీవు చెప్పుదానిని గ్రహింపలేడు గనుక, నీవు కృతజ్ఞతాస్తుతులు చెల్లించినప్పుడు–ఆమేన్ అని వాడేలాడు పలుకును? (17) నీవైతే బాగుగానే కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నావు గాని యెదుటివాడు క్షేమాభివృద్ధి పొందడు.

అపోస్త 2:4 – అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

### జవాబులు

1. మార్కు 16:16 చదువుము. ఇప్పుడు అపోస్త 8:5,12 చదువుము. అపోస్త 8:12 నందు పేర్కొనబడిన ప్రజలు

క్రైస్తవులుగా చేయబడ్డారా?
జ.అవును

2. అపోస్త 8:14–16 చదువుము. ఈ ప్రజలు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నారా?
జ.లేదు

3. అపోస్త 19:1–5 చదువుము. ఈ ప్రజలు విశ్వాసులా?
జ.అవును

4. అపోస్త 19:1–5 చదువుము. వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నారా?
జ.లేదు (గమనిక: ఈ అనుభవము రక్షణానుభవమునకు భిన్నమైనదని ఇది చూపుచున్నది.)

5. లూకా 11:13 చదువుము. ఇది చెప్పుచున్నదేమి? మనము పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందవలసిన అవసరము ఉన్నదా?
జ. అడగవలెను
6. 1 కొరింథి 14:2 చదువుము. ఒకవ్యక్తి భాషలతో ఎప్పుడు మాట్లాడుతాడు? వారేమి చేయుచున్నారు?
జ.దేవునితో మాటలాడుచున్నాడు మర్మములు పలుకుచున్నాడు.

7. 1 కొరింథి 14:14 చదువుము. ఒకవ్యక్తి భాషలతో ఎప్పుడు మాటలాడుతాడు? వారేమి చేయుచున్నారు?
జ.వారి ఆత్మ దేవునిని ప్రార్థించుచున్నది.

8. 1 కొరింథి 14:16–17 చదువుము. వారేమి చేయుచున్నారు?
జ.వారు ఆత్మతో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నారు.

9. అపోస్త 2:4 చదువుము. ఎవరైనా భాషలతో మాట్లాడునప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మాటలాడుతాడా లేక వ్యక్తి తన వ్యక్తిగతంగా మాటలాడుతాడా?
జ.ఆ వ్యక్తి మాటలాడుచున్నాడు.

10. అపోస్త 2:4 చదువుము. భాషలు మాట్లాడు వ్యక్తిని మాట్లాడింపజేయువారెవరు?
జ.పరిశుద్ధాత్ముడు

# భాగము – 1

## పాఠము – 15

# పరిశుద్ధాత్మను ఎలా పొందుకోవాలి?

**డాన్ క్రో**

ఈ రోజు మనము పరిశుద్ధాత్మను ఎలా పొందుకోవాలి అనే అంశము గురించి చర్చించబోవుచున్నాము. అపో 10:1 చెప్పుచున్నది "ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన కొర్నేలి అను భక్తిపరుడొకడు కైసరయలో ఉండెను." ఇది ఒక సైనికహోదా, బహుశా ఒక పటాలమునకు నాయకుడై యుండవచ్చు. రెండవ వచనములో "అతడు తన యింటివారందరితో కూడా దేవునియందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు." అని కొనసాగింపబడినది. అతడు నీతిపరుడును, అనేక విషయములను యథార్థతతో చేయువాడనియు, దేవునియందు భయభక్తులు గలవాడనియు, అవసరతలో ఉన్న ప్రజలకు తగినంత దానమును ఇచ్చువాడనియు చెప్పడమే కాకుండా అతడు ఎల్లప్పుడు దేవునికి ప్రార్థన చేయువాడనియు బైబిల్ తెలియజేయుచున్నది. అయితే మనము కనుగొనబోయే విషయము చాలా ఆశ్చర్యకరమైనది అదేదనగా అతడు అన్ని పనులను యథార్థతతో చేయువాడైయుండినప్పటికిని, అతడు దేవునియందు భయభక్తులు కలిగియుండినప్పటికిని, ప్రార్థనాజీవితమును కలిగియున్నప్పటికినీ అతడు యేసు ప్రభువు ద్వారా దేవునితో వ్యక్తిగత సంబంధము కలిగియుండిన వాడు కాడు.

3–6 వచనములో చెప్పబడుచున్నదేమనగా – "పగలు ఇంచుమించు మూడు గంటలవేళ దేవునిదూత అతనియొద్దకు వచ్చి–కొర్నేలి, అని పిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను. అతడు దూతవైపు తేరిచూచి భయపడి–ప్రభువా, యేమని అడిగెను. అందుకు దూత–నీ ప్రార్థనలును నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి. ఇప్పుడు నీవు యొప్పేకు మనుష్యులను పంపి, పేతురు అను మారుపేరు గల సీమోనును పిలిపించుము; అతడు సముద్రపు దరినున్న సీమోనను ఒక చర్మకారుని యింట దిగియున్నాడని అతనితో చెప్పెను."

ఈ మనుష్యుడు దేవుని యందు భయభక్తులు కలిగినవాడు, వీలైనంతవరకు అన్ని విషయములోను మేలైన వాటిని చేయువాడు, దేవునియెదుట ప్రార్థనాజీవితము గలవాడు అయినప్పటికినీ అతని యొద్దకు దేవుని దూత పంపబడి ఆ దూత చేత సీమోను పేతురును పిలిపించుమని అతడు వచ్చి ఏమి చేయవలయునో ఇతనికి తెలియజేస్తాడని బోధించబడ్డాడు. అపోస్త 10:43 లో పేతురు అతనికి చెప్పవలసినదానిని గూర్చి ఖచ్చితముగా సూచించబడినట్లు మనం చూడగలము. "ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను." ఇది ఆశ్చర్యకరంగా లేదంటారా? ఈ మనుష్యుడు తన ఘనతకోరకు వీటన్నిటిని కలిగియున్నాడు కాని దేవునితో యేసుక్రీస్తుద్వారా వ్యక్తిగతసంబంధమును కలిగియుండలేదు. దేవుడు ఇతనితో "నీవు చేయుచున్న క్రియలు గొప్పవి, అవి అద్భుతమైనవి మరియు అవి నా సన్నిధిలో జ్ఞాపకార్థముగానున్నవి, అయితే నీవు చేయవలసినది ఏదో అది నీకు నేను చెప్పుదును. పేతురు అనే పేరుగల మనుష్యుని నీ యొద్దకు పంపమని చెప్పుటకు నేను నా దూతను పంపియున్నాను. అతడు నీవు ఏమి చేయవలసియున్నదో దానిని నీతో చెప్పును" అనెను. అపోస్త 10:43 లో పేతురు కొర్నేలి ఇంటికి వెళ్లినప్పుడు "ఆయన (యేసుక్రీస్తు ప్రభువు) యందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని" చెప్పాడు.

ఇక్కడ ఏమి జరిగిందో ఇప్పుడు చూడండి "పేతురు ఈ మాటలు ఇంకను చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను." క్రీస్తును గురించి వినినవెంటనే కొర్నేలి క్రీస్తునందు విశ్వాసముంచాడు మరియు తన పాపములకు క్షమాపణ పొందాడు. అతడు ఎప్పుడైతే విశ్వసించాడో అప్పుడే ఆ

యింటిలో ఉన్నవారందరిమీదకు పరిశుద్ధాత్ముడు దిగెను. ఇది 45వ వచనములో చెప్పబడింది. "సున్నతి పొందినవారిలో పేతురుతో కూడా వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సయితము కుమ్మరింపబ–డుట చూచి విభ్రాంతినొందిరి." అది వారికెలాగు తెలిసింది? "ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవునిని ఘనపరచుచుండగా వినిరి." (46 వ వచనము)

క్రొత్తనిబంధనలో పరిశుద్ధాత్మ వ్యక్తులమీదికి దిగివచ్చిన ప్రతిసారి వారు పరిశుద్ధాత్మతో నింపబడ్డారనుటకు ఋజువుగా ఏదో ఒక పరిశుద్ధాత్మవరము ఇవ్వబడి ప్రత్యక్షపరచబడింది. క్రొత్తనిబంధనలో వారు భాషలతో మాటలాడారు, ప్రవచించారు.

డాలెస్, టెక్సస్ నగరములోని ఒక మైదానములో ఒక సాయంత్రము నేను మోకాళ్లూని "దేవా, ఈ భాషతో మాట్లాడడము మరియు ప్రజలందరు మాట్లాడుకుంటున్న పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము అనేవాటిగురించి నాకు తెలియదు. అయితే నేను నిన్ను స్తుతించు విధానము, నేను నిన్ను ఘనపరచు విధానము అనేది మానవులదైన ఈ ఇంగ్లీషు భాషకన్నా అతీతమైనది ఏదైనా ఉంటే అది నాకు కావాలని" నేను దేవుని ఆరాధించడం ప్రారంభించాను. నేను ఆరాధించిన వెంటనే పరిశుద్ధాత్ముడు నాకు నేనెన్నడూ ఉచ్చరించని లేదా నేర్చుకోని ఒక భాషను ఇచ్చాడు. బైబిలు అపోస్త 2ః4 లో చెప్పుచున్నది, "అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి." ఎవరు మాటలాడుచున్నారు? వారే. వాక్‌శక్తి ఎవరు ఇచ్చారు? పరిశుద్ధాత్మ.

లూకా 11ః13 చెప్పుచున్నది "పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను." ఇప్పుడు మీరు చేయవలసినదంతా ఒక్కటే, అడగడము, పొందుకున్నామని విశ్వసించడము, దేవునికి లోబడి ఆయనను ఆరాధించడమే. మీరు ఈ విధముగా ఆయనను ఆరాధించుచుండగా మీకు తెలియని నూతనమైన భాషను మీరు పొందుకుంటారు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. రక్షణ కొరకు బైబిలు ఉపయోగించిన కొన్ని పర్యాయపదములను వివరించండి?
జ.

2. అపోస్త 11ః15 చదువుము. పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొందు అనుభవమును ఈ వచనము ఏ విధముగా వివరించుచున్నది?
జ.

3. యేసు శిష్యులు పరిశుద్ధాత్మను పొందుకున్నారు (యోహాను 20ః22). అయితే వాస్తవానికి కొన్ని రోజుల తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకున్నారు (అపోస్త 2ః1–4) ఈ సత్యమును (యోహాను 20ః22, అపోస్త 2ః1–4) పరిశీలించి పోల్చి చెప్పండి.
జ.

4. అపోస్త 1ః8 చదువుము. పరిశుద్ధాత్మ యందు బాప్తిస్మము పొందుటలోగల ఉద్దేశ్యమేమి?
జ.

5. అపోస్త 2ః38–39 మరియు 1 కొరింథి 1ః7 చదువుము. పరిశుద్ధాత్మయందలి బాప్తిస్మము నేడు మనకొరకు ఉద్దేశించబడినదా?
జ.

6. లూకా 11ః13 చదువుము. నీవు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొనకుండా యుంటే ప్రస్తుతము నీవేమి చేయాలి?
జ.

7. అపోస్త 2ః4 చదువుము. దేవుడు నీకు అనుగ్రహింపనున్న భాషలో దేవుని స్తుతించుటకు, మాటలాడుటకు నీవు

ప్రార్థనద్వారా దేవుని అడిగెదవా?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

యోహాను 3:3 – అందుకు యేసు అతనితో –ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

అపొస్త 3:19–20 – (19) ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును (20) మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి.

మార్కు 16:16 – నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.

కొలస్సి 2:13–15 – (13–15) మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండా దానిని ఎత్తివేసి మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతో కూడా మిమ్మును జీవింపజేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.

రోమా 8:9 – దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు ఆత్మ స్వభావము కలవారే గాని శరీర స్వభావము కలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు కాడు.

మత్తయి 25:46 – వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు.

అపొస్త 11:12 – అప్పుడు ఆత్మ–నీవు భేదమేమియు చేయక వారితోకూడా వెళ్లుమని నాకు సెలవిచ్చెను. ఈ ఆరుగురు సహోదరులు నాతోకూడా వచ్చిరి; మేము కొర్నేలి యింట ప్రవేశించితిమి.

యోహాను 20:22 – ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది–పరిశుద్ధాత్మను పొందుడి.

అపొస్త 2:1–4 – (1) పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. (2) అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. (3) మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగా (4) అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

అపొస్త 1:8 – అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

అపొస్త 2:38–39 – (38) పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. (39) ఈ వాగ్దానము

మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మనదేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను.

1 కొరింథి 1:7 – గనుక ఏ కృపావరమునందును లోపములేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నారు.

లూకా 11:12–13 – (12) కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా (13) పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.

అపోస్త 2:4 – అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

## జవాబులు

1. రక్షణ కొరకు బైబిలు ఉపయోగించిన కొన్ని పర్యాయపదములను వివరించండి?
జ.తిరిగిజన్మించుట (యోహాను 3:3) విశ్వాసముంచుట మరియు బాప్తిస్మము పొందుట (మార్కు 16:16), పాపములు క్షమింపబడుట (కొలొస్స 2:13) క్రీస్తు ఆత్మను పొందుకొనుట (రోమా 8:9) మరియు నిత్యజీవము (మత్తయి 25:46).
2. అపోస్త 11:15 చదువుము. పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము పొందు అనుభవమును ఈ వచనము ఏ విధముగా వివరించుచున్నది?
జ.ఎవరిమీదనైనా పరిశుద్ధాత్మ దిగుట.

3. యేసు శిష్యులు పరిశుద్ధాత్మను పొందుకున్నారు (యోహాను 20:22). అయితే వాస్తవానికి కొన్ని రోజుల తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకున్నారు (అపోస్త 2:1–4) ఈ సత్యమును (యోహాను 20:22, అపోస్త 2:1–4) పరిశీలించి పోల్చి చెప్పండి.
జ.యోహాను 20:22 నందు శిష్యులు పరిశుద్ధాత్మను పొందుకున్నారు. అపోస్త 2:1–4 నందు అదే శిష్యులు పరిశుద్ధాత్మ చేత నింపబడ్డారు. (బాహ్యంగా మరియు అంతరంగమందు నింపబడుట) అపోస్త 1:8 చూడుము.

4. అపోస్త 1:8 చదువుము. పరిశుద్ధాత్మ యందు బాప్తిస్మము పొందుటలోగల ఉద్దేశ్యమేమి?
జ.సేవ చేయుట కొరకు (సాక్ష్యము) బలపరచబడుట.

5. అపోస్త 2:38–39 మరియు 1 కొరింథి 1:7 చదువుము. పరిశుద్ధాత్మయందలి బాప్తిస్మము నేడు మనకొరకు ఉద్దేశించబడినదా?
జ.అవును, పరిశుద్ధాత్మ వరములు యేసుప్రభువు రెండవరాకడ సమయములో నిలిపివేయబడుతాయి. అయితే అప్పటివరకు మనకొరకు ఉద్ధేశించబడియున్నవి.

6. లూకా 11:13 చదువుము. నీవు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొనకుండా యుంటే ప్రస్తుతము నీవేమి చేయాలి?
జ.దానికొరకు అడగాలి.

7. అపోస్త 2:4 చదువుము. దేవుడు నీకు అనుగ్రహింపనున్న భాషలో దేవుని స్తుతించుటకు, మాటలాడుటకు నీవు ప్రార్ధనద్వారా దేవుని అడిగెదవా?
జ.అవును నేను మాటలాడుతాను, అయితే పరిశుద్ధాత్మ నాకు మాటలను (భాషను) అనుగ్రహిస్తాడు.

## భాగము – 1

## పాఠము – 16

# భాషలతో మాటలాడుట వలన ప్రయోజనములు

**ఆండ్రూ వోమక్**

పరిశుద్ధాత్మ బాప్తిస్మము తొలిసారిగా పొందుకున్నప్పుడు అక్కడున్న ప్రజలందరు అన్యభాషలతో మాట్లాడారు. అపోస్త 2:4 చెప్పుచున్నదేమనగా పెంతెకోస్తు దినమునందు వారు పరిశుద్ధాత్మచేత నింపబడి ఆత్మ వారికి అనుగ్రహించిన వాక్ శక్తి ప్రకారము అన్యభాషలను మాటలాడారు. తదనుగుణముగానే అపోస్తలుల కార్యములు గ్రంథమంతటిలోను ప్రజలు పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడు దేవుని సన్నిధి ప్రత్యక్షపరచబడింది.

పరిశుద్ధాత్ముడు భాషలతో మాట్లాడించుట మాత్రమే కాకుండా ఇంకా ఎన్నో చేయును, అయితే వాటిలో ప్రధానమైన ప్రత్యక్షత భాషలతో మాటలాడడము. కొరింథియులకు వ్రాసిన మొదటి పత్రిక 14:13–14 చెప్పునదేమనగా "భాషతో మాటలాడువాడు అర్థము చెప్పు శక్తి కలుగుటకై ప్రార్థన చేయవలెను. నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థన చేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు." ఎప్పుడైన మీరు భాషతో ప్రార్థన చేసిన యెడల మీ ఆత్మ ప్రార్థన చేస్తుంది. మీరు భాషతో ప్రార్థన చేస్తే, అర్థము చెప్పు శక్తినిమ్మని ప్రార్థన చేయండి అందువల్ల మీ మనస్సు ఫలవంతముగా ఉంటుంది.

పరిశుద్ధాత్మయందు బాప్తిస్మమునొంది భాషలు మాటలాడుట ప్రారంభించినప్పుడు జరిగిన విషయాలను నా వ్యక్తిగత సాక్ష్యంగా నేను చెప్పగలను. అది నాజీవితాన్ని విచిత్రంగా మార్చివేసింది. ఎప్పుడైతే నేను తిరిగి జన్మించానో అప్పుడు క్రీస్తు నాలోనికి నాజీవితములోనికి వచ్చాడు సమస్తాన్ని నాకు సమకూర్చాడు అయితే పరిశుద్ధాత్మ ఎప్పుడైతే నామీదకు వచ్చాడో అప్పుడు అవి నాకును ఇతరులకును ప్రత్యక్షపరచబడడం ప్రారంభమైనదని నేను విశ్వసిస్తున్నాను. రెండువిషయాలు సంభవించాయి. మొదటి సంవత్సరము నేను భాషతో ప్రార్థించినప్పుడు అది నా మనస్సునకు పెర్రితనమని తోచింది, నేను చేస్తున్నదంతా సమయమును వృథా చేస్తున్నట్లు అనిపించింది. నేను భాషతో ప్రార్థించడానికి విశ్వాసము అవసరమైంది. దీనికి కారణము యూదా వ్రాసిన పత్రిక 20 వ వచనములో మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైన దానిమీద మిమ్మును కట్టుకొనుడి అని చెప్పుచున్నది. అది మిమ్మును ప్రకృతిసంబంధమైన ఆలోచనావిధానం నుండి మరియు హేతుబద్ధతనుండి బయటకు తీసుకువెళ్ళి అలౌకికమైన ప్రకృతి బాహ్యమైన విశ్వాసరాజ్యమునందు మిమ్మును ఉంచుతుంది.

నేను అనుభూతిచెందిన మరొక విషయమేమనగా, నేను భాషలతో ప్రార్థించుట ప్రారంభించగానే సంవత్సరాలనుండి నాకు గుర్తుకురాని, నేను ఆలోచించని ప్రజలకొరకు ప్రార్థించడం ప్రారంభించేవాడిని, ఒకటిలేదా రెండు రోజులులోగా వారు వచ్చి నన్ను కలిసేవారు మరియు నేను ఏదో అద్భుతం జరిగిందని కనుగొనేవాడని, ఈ విధంగా అనేక పర్యాయములు జరిగింది. చివరకు నేను వీటన్నిటిని క్రోడికరించి నేను ఎప్పుడైతే భాషలతో ప్రార్థించడం ప్రారంభిస్తానో అప్పుడు నా మానసికస్థితికి అతీతమైన జ్ఞానముతో ప్రార్థించుచున్నానని తెలుసుకొనగలిగాను. నా ఆత్మ క్రీస్తుకు కలిగిన మనసును పొంది, ప్రజలకొరకును, అన్ని విషయములకొరకును, నేను ఎప్పుడూకూడా నాభౌతిక అవగాహన ప్రకారము చేయలేని విధానముగా తెలిసికొని ప్రార్థనచేస్తుండేవాడిని.

నేను చెప్పిన విధముగా ఒకరోజు నేను భాషతో ప్రార్థన చేయుచున్నాను – భాషతో మాటలాడుటకు నాకు విశ్వాసము అవసరమైయుండెను మరియు నేను కొన్ని ఆలోచనలతో ఘర్షణపడుతున్నాను, "ఈ అసంగతమైన మాటలను మాటలాడుటకు బదులుగా ఇంగ్లీషులో మాటలాడుచూ ఎంతో కొంతమేలు చేయవచ్చును కదా" అనే ఆలోచనను ప్రక్కనపెట్టి ప్రార్థనలో కొనసాగాను. నాలుగు సంవత్సరములనుండి నేను చూడని ఒక అబ్బాయి మా తలుపు తట్టాడు. అతడు నన్ను ఏ మాత్రము పలుకరించకుండా లోపలికి వచ్చాడు. క్రిందకూర్చొని బిగ్గరగా

ఏడుస్తూ తన హృదయాన్ని కుమ్మరించాడు ఎందుకనగా అతనికి చాలా సమస్యలు ఉన్నాయి. నేను అక్కడ కూర్చుని "అయ్యో, నేను ఇంగ్లీష్ లో ప్రార్థన చేస్తూ ఉండవలసింది" అని ఆలోచించాను. నాకు మరో ఆలోచన కలిగింది, అవును, "నాలుగు సంవత్సరాలుగా చూడని ఇతనికొరకు ప్రార్థన చేయాలని నేను ఎలా తెలుసుకొన్నాను?" చివరకు, నేను ప్రార్థించుచుండగా వెలిగింది దేవుడు నన్ను సిద్ధపరచుచుండెనని నేను నా అవగాహనతో చేయలేనిదానిని అతనికొరకు విజ్ఞాపన చేయుచుంటిని. హఠాత్తుగా, నాకు ఒక విషయము బయలుపరచబడుట ఆరంభమైనది, నేను అతనితో "నీ సమస్య ఏమిటో నేను నీకు చెప్పగలను" అన్నాను. నేను అతని కథంతయు చెప్పి దానికి జవాబుకూడా తెలిపాను.

నేను ఒక సంఘములో (ఆంనినీంతినిజీబితినీనిజీద అతబీఫిఇఖత) ఉండినప్పుడు ఈ సంఘటన జరిగింది. నాకు ఏమి జరిగిందో అతనికి తెలియదు. నేనుకూడా ఖచ్చితంగా చెప్పలేను, అది మమ్ములను ఇద్దరిని భయపెట్టింది. అయితే అది దేవుని శక్తియొక్క ప్రత్యక్షత మరియు ఆయన దానిని అలౌకికంగా ఉపయోగించాడు. దీని అర్థమేమనగా; మీరు భాషతో ప్రార్థించినప్పుడు మీ ఆత్మ ప్రార్థిస్తుంది. మీ ఆత్మ తిరిగి జన్మించింది, క్రీస్తు మనస్సును కలిగియున్నది మరియు ఏమి చేయవలెనో పరిపూర్ణముగా ఎరిగియున్నది. అన్ని విషయములను గ్రహించుటకు అది దేవునినుండి అభిషేకము కలిగియున్నది. అభిషేకము మరియు నీ ఆత్మయందు హద్దులేవి ఉండవు. నీవు ఆత్మ మరియు ప్రత్యక్షతలో నడిచిన యెడల అది నీ భౌతిక జీవితమును మార్చివేయగలదు. దానిని చేయుటకు ఒక మార్గము కేవలము భాషతో మాటలాడడము. మీరు మాట్లాడినప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకొండి మీరు విశ్వసించిన అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరే కట్టుకొనుచున్నారని, మీ ఆత్మ మర్మమైన దేవుని జ్ఞానముతో ప్రార్థించుచున్నదని మరియు పరిపూర్ణమైన దేవుని ప్రత్యక్షత రాబోవుచున్నదని విశ్వసించండి. అప్పుడు 1 కొరింథి 14:13 ప్రకారం అర్థము చెప్పు శక్తి కలుగుటకై ప్రార్థన చేయండి అనగా మీరు అన్యభాషలతో ప్రార్థించడం ఆపివేసి మీ మాతృ భాషలో ప్రార్థిచుమనికాదు కాని మీరు అన్యభాషలలో మాట్లాడునపుడు మీ మనస్సుతో దానిని గ్రహించగలగాలని అర్థము.

నీవు సంఘమునందు అన్యభాషలలో మాట్లాడుతూ సందేశము ఇచ్చినట్లయితే దానిని ఆపివేసి తెలుగులో అర్థము చెప్పాలి. నేను వ్యక్తిగతంగా ప్రార్థించునప్పుడు అన్యభాషలలో ప్రార్థించుచు దేవుడు నాకు ప్రత్యక్షత నివ్వబోతున్నాడని నమ్మేవాడని. కొన్నిసార్లు నా ఉద్దేశ్యాలు కొద్దిగా మారుతుండేవి. నాకు ఫలానాపదం అంటూ వచ్చేది, అయితే అకస్మాత్తుగా ఆ విషయాలను గురించి స్పష్టముగా తెలిసి నా దృక్పథములో మార్పు కలిగేది. కొన్ని పర్యాయములు సంపూర్ణప్రత్యక్షత రావడానికి వారం రోజులు కూడా పట్టేది. అయితే భాషలతో ప్రార్థిస్తూ సమయమును గడిపినప్పుడల్లా దాని అర్థము చెప్పుట కూడా అందులో ఒక భాగమని నేను నమ్మేవాడిని.

అన్యభాషలలో మాట్లాడుట పరిశుద్ధాత్మను పొందుకున్నామని నిర్ధారించుట కంటే ఎక్కువ ప్రాధాన్యతను కలిగియున్నది. ఇది మన అనుదిన జీవితములో ఒక ప్రాముఖ్యమైన భాగమై ఉండాలి. భయములతో మరియుఅనుమానములతో నిండియున్న మన మెదడును మించిన మార్గములో మనము తండ్రియైన దేవునితో నేరుగా మన హృదయమునుండే సంభాషించుటకు అన్యభాషలలో ప్రార్థించుట సహాయపడుతుంది. అంతమాత్రమేగాక అతిపరిశుద్ధమైన మన విశ్వాసమును కట్టుకొనుటకు మరియు మరుగైయున్న దేవుని జ్ఞానమును తెలుసుకొనుటకు సహాయపడుతుంది. మీరందరు విశ్వాసము ద్వారా అన్యభాషలతో మాట్లాడుట వలన కలుగు ప్రతి లాభమును పొందుకొని ఆత్మశక్తిలో ప్రవహించాలని నేను ప్రార్థిస్తున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. యూదా 20 చదువుము. పరిశుద్ధాత్మయందు ప్రార్థించినప్పుడు పొందగలుగు గొప్ప ప్రయోజనము ఏది?
జ.

2. అపోస్త 2:4 చదువుము. పరిశుద్ధాత్మ ద్వారా ఎంతమంది నింపబడ్డారు?
జ.

3. అపోస్త 2:4 చదువుము. పరిశుద్ధాత్మచేత నింపబడుటకు ఫలితముగా వారందరు ఏమి చేసారు?
జ.

4. 1 కొరింథి 14:14 చదువుము. నీవు నీకు తెలియని అన్యభాషలలో ప్రార్థించునప్పుడు నీలోని ఏ భాగము ప్రార్థించుచున్నది?

5. 1 కొరింథి 14:2 చదువుము. ఒకవ్యక్తి అన్యభాషలో మాట్లాడుచున్నప్పుడు అతడు ఎవరితో మాటలాడుచున్నాడు?
జ.

6. 1 కొరింథి 14:2 చదువుము. ఒక వ్యక్తి అన్యభాషలో ప్రార్థించినప్పుడు ఏమి ప్రార్థిస్తున్నాడో ప్రజలకు అర్థమౌతుందా?
జ.

7. 1 కొరింథి 14:2 చదువుము. అన్యభాషలో మీరు ప్రార్థించినప్పుడు మీ ఆత్మ ఎవరితో ఏమి మాట్లాడుచున్నది?
జ.

8. 1 కొరింథి 14:4 చదువుము. నీవు భాషతో ప్రార్థన చేయుచున్నప్పుడు ఏమి చేస్తావు?
జ.

9. 1 కొరింథి 14:16 చదువుము. నీవు భాషలతో ప్రార్థించుచున్నప్పుడు నీవు ఏమి చేయుచున్నావు?
జ.

## ప్రశ్నలలో ఉపయోగించవలసిన లేఖనములు

యూదా 20 వ వచనము – ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు....

అపోస్త 2:4 – అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

1 కొరింథి 14:14 – నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థన చేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు.

1 కొరింథి 14:2 – ఎందుకనగా భాషతో మాటలాడువాడు మనుష్యులతో కాదు దేవునితో మాటలాడుచున్నాడు; మనుష్యుడెవడును గ్రహింపడుగాని వాడు ఆత్మవలన మర్మములను పలుకుచున్నాడు.

1 కొరింథి 14:4 – భాషతో మాటలాడువాడు తనకే క్షేమాభివృద్ధి కలుగజేసుకొనును గాని ప్రవచించువాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును.

1 కొరింథి 14:16 – లేనియెడల నీవు ఆత్మతో స్తోత్రము చేసినప్పుడు ఉపదేశము పొందనివాడు నీవు చెప్పుదానిని గ్రహింపలేడు గనుక, నీవు కృతజ్ఞతాస్తుతులు చెల్లించినప్పుడు –ఆమేన్ అని వాడేలాగు పలుకును?

### జవాబులు

1. యూదా 20 చదువుము. పరిశుద్ధాత్మయందు ప్రార్థించినప్పుడు పొందగలుగు గొప్ప ప్రయోజనము ఏది?
జ.నేను పరిశుద్ధాత్మయందు ప్రార్థన చేసినప్పుడు నన్ను నేను కట్టుకొందును.

2. అపోస్త 2:4 చదువుము. పరిశుద్ధాత్మ ద్వారా ఎంతమంది నింపబడ్డారు?
జ.వారందరు.
3. అపోస్త 2:4 చదువుము. పరిశుద్ధాత్మచేత నింపబడుటకు ఫలితముగా వారందరు ఏమి చేసారు?
జ.వారు భాషలతో మాటలాడిరి.

4. 1 కొరింథి 14:14 చదువుము. నీవు నీకు తెలియని అన్యభాషలలో ప్రార్థించునప్పుడు నీలోని ఏ భాగము ప్రార్థించుచున్నది?
జ.నా ఆత్మ ప్రార్థించుచున్నది.

5. 1 కొరింథి 14:2 చదువుము. ఒకవ్యక్తి అన్యభాషలో మాట్లాడుచున్నప్పుడు అతడు ఎవరితో మాటలాడుచున్నాడు?
జ.దేవునితో.

6. 1 కొరింథి 14:2 చదువుము. ఒక వ్యక్తి అన్యభాషలో ప్రార్థించినప్పుడు ఏమి ప్రార్థిస్తున్నాడో ప్రజలకు అర్థమౌతుందా?
జ.అర్థం చేసుకొనలేరు.

7. 1 కొరింథి 14:2 చదువుము. అన్యభాషలో మీరు ప్రార్థించినప్పుడు మీ ఆత్మ ఎవరితో ఏమి మాట్లాడుచున్నది?
జ.మర్మములు రహస్యమైన సంగతులు (నూతన శతాబ్ధపు పాఠాంతరము) కేవలము నాకు దేవునికి మధ్యగల అన్యోన్యతలు (సందేశము)

8. 1 కొరింథి 14:4 చదువుము. నీవు భాషతో ప్రార్థన చేయుచున్నప్పుడు ఏమి చేస్తావు?
జ.నన్ను నేను అభివృద్ధిపరచుకొంటాను (నన్ను నేను నిర్మించుకొంటాను)

9. 1 కొరింథి 14:16 చదువుము. నీవు భాషలతో ప్రార్థించుచున్నప్పుడు నీవు ఏమి చేయుచున్నావు?
జ.దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను

# శిష్యత్వపు
# సువార్తీకరణ

# సంక్షిప్త పాఠాంతరము
# మరియు అభ్యాసన పుస్తకము

## భాగము – 2

# భాగము – 2

## పాఠము – 1

# అహంభావమే సమస్త వేదనలకు మూలము

ఆండ్రూ వోమక్

మనము అనుభవించే అనేక సమస్యలకు మూల కారణము అహంభావమే. సామెతల గ్రంథము 13 వ అధ్యాయములో గల ఒక వచనమును మీరు తప్పనిసరిగా పరిశీలించాలి. ఎందుకంటే మీరు మీ బైబిలునందు ఆ వచనాన్ని చదవకపోతే మీరు ఆ విషయాన్ని నమ్మలేరు. 10 వ వచనము చెప్పుచున్నది "గర్వము వలన జగడమే పుట్టును ఆలోచన వినువానికి జ్ఞానము కలుగును." చాలామంది ఈ విషయాన్ని మొదట వివాదాంశంగా పరిగణించి, ఘర్షణకు లేదా కలహమునకు అహం ఒక్కటే కారణము కాదని చెప్పుతారు. సామె 17:14 చెప్పినట్లుగా కలహమునకు వివాదమే ఆరంభము, కనుక గర్వముకన్న వివాదమే జగడము పుట్టుటకు అధిక కారణము అని కొందరంటారు. కాని అది ఆ విధంగా జరుగదు. కేవలము గర్వమువలననే జగడము పుట్టునని లేఖనము తెలియజేస్తుంది. ఇది ముఖ్యకారణములలో ఒకటి కాదు కాని అది మాత్రమే కారణము. మరికొంతమంది ఈ విషయాన్ని తిరిగి వివాదాంశంగా తీసుకొని "నాకు అన్ని రకాల సమస్యలున్నాయి, అయితే వాటిలో గర్వము సమస్య కాదు ఎందుకంటే ఎవరేమనుకున్నా ఏదేమైనా నేను నా గురించి చాలా తక్కువగా ఆలోచిస్తాను కాబట్టి నేను గర్విష్ఠిని కానని వారంటారు.

గర్వము అంటే ఏమిటో మనము తిరిగి నిర్వచించుకోవాలి. అది మీరు ఇతరులకన్నా నయం అని అనుకోవడం మాత్రమే కాదు, అయితే సాధారణంగా చెప్పాలంటే అది ప్రతివిషయానికి మీరే కేంద్రమని భావించుటే. అహంభావమే నిజానికి అన్నిరకాల గర్వమునకు మూలం. సంఖ్యాకాండము 12:2 లో మోషే అన్నయైన అహరోను మరియు అక్కయైన మిర్యాములు మోషే అన్యస్త్రీని వివాహమాడిన విషయములో అతనికి వ్యతిరేకముగాలేచి ఆయనను విమర్శించుచు "మోషే చేత మాత్రమే యెహోవా పలికించెనా? ఆయన మాచేతను పలికింపలేదా?" అని చెప్పుకొన్నారు. 3 వ వచనమునందు మోషే భూమిమీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు అని లేఖనము చాలా సుస్పష్టముగా చెప్పుచున్నది. ఆయన వారు మాటలాడిన దానిని ప్రతిఘటింపక మధ్యవర్తిగా వ్యవహరించి వారికొరకు ప్రార్థన చేయనారంభించాడు.

భూమి మీద నున్నవారందరిలో మోషే మిక్కిలి సాత్వికుడు అని చెప్పబడుచుండగా ఒక నిమిషము ఆగి దాని గురించి ఆలోచించండి. ఆ కాలములో భూమిమీద ఎంత మంది ప్రజలు ఉండిరో మనకు తెలియదు, అయితే ఖచ్చితంగా లక్షలాదిమంది ఉండియుంటారు, వారందరిలో కూడా మోషేయే మిక్కిలి సాత్వికుడు. దీనిలో అత్యంత ఆశ్చర్యకరమైన అద్భుత విషయమేమనగా ఆ వ్యక్తే దానిని వ్రాసి వాంగ్మూలమిచ్చి అది సత్యమని తెలిపాడు. ఒక వ్యక్తి నిజమైన సాత్వికము గలవాడైతే అతను తాను సాత్వికుడనని చెప్పుకొనడని చాలామంది భావిస్తారు. కాని ఇది చాలా తప్పుడు అభిప్రాయము. గర్వము అనునది కేవలం ఇతరులకంటే మీరు నయం అనుకొనుట కాదు – అది అహంభావమే. ఇది ఒక వైపు దురహంకారము మరియొక వైపు తక్కువస్థాయిలోని అహంభావము వంటిది. అవి ఒకే విషయానికి చెందిన భిన్నమైన భావాలు, అయితే అవి రెండుకూడా ఒక్క కఱ్ఱయొక్క రెండు కొనల వంటివి. అదే అహంభావము. నీవు అందరికన్నా నయమా లేక హీనమా అనే ఆలోచనలతో సంబంధము లేదు, నీవు నిశ్చయముగా అహంభావము గలవాడివే. ప్రతి విషయముకూడా దీనిగుండా వడబోయబడుతుంది. పిరికివాడు, బిడియముగలవాడును కూడా చాలా గర్వము గలవాడు మరియు అహంభావము గలవాడు అనగా కేవలం తన గురించే ఆలోచించేవాడు.

అహంభావము అన్ని విధములైన గర్వమునకు మూలమని నేను ఖచ్చితముగా చెప్పుచున్నాను. మీరు దీనిని సామెతలు 13:10తో పోల్చి చూచినట్లయితే "గర్వము వలన జగడమే పుట్టును" అంటే మన అహంభావమే మనకు కోపము తెప్పిస్తుంది. ఇతరులు మనకు చేసే వాటివల్లకాదు. ఇతరులు మన పట్ల చేసిన–

దానికి ప్రతిస్పందించేందుకు కారణము అహంభావమే. ఇతరులు మనపట్ల కలిగివుండే వ్యతిరేక ఆలోచనలు మరియు మాటలు మన ఆధీనంలో ఉండవు మనముంచుకోలేము కూడా. విశ్వాసమనగా ఇతరులను మన ఆధీనంలో ఉంచుకొనుట లేదా నియంత్రించుట కాదు కాని ఇతరులు మన గురించి ఏమి ఆలోచించినా, మనకు ఏమి చేసినా మనల్ని మనము ఆధీనంలో ఉంచుకొని మన ఆంతర్యములో ఉన్నవాటిని సరిచేసుకొనుటయే.

యేసు సిలువ వేయబడుచున్నప్పుడు ఆయన తనను సిలువ వేయుచున్నవారిపైపు చూచి "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని ప్రార్థించాడు. ఆయన వారిని అదుపు చేయలేదు కాని దానికి బదులుగా ఆయన తననుతాను అదుపు చేసుకొన్నాడు. అయితే అహంభావము మనకు కోపము కలిగిస్తుంది. యేసుప్రభువు ఇక్కడకు తనకొరకు రాలేదు కాని ఆయన లోకమును ఎంతో ప్రేమించాడు గనుక మనకొరకు వచ్చాడు. ఆయన సిలువలో ప్రేలాడుతూ కూడా తన తల్లిని గురించి ఆలోచించి ఆమె సంరక్షణ చూచుకోమని తన శిష్యులలో ఒకరికి చెప్పాడు. కారణం ఏమిటనగా తీవ్రమైన వేదనలమధ్యలో, అన్యాయము మరియు అనేక విషయములు ఆయనను ఇబ్బంది పెట్టినా ఆయన స్వయంకేంద్రకస్వభావము లేనివాడు కాబట్టి ఆయన క్షమించుటకును ప్రేమించుటకును సామర్థ్యము కలిగియున్నాడు.

మీకు కోపము కలుగుటకు మీ స్వార్థమే కారణము, ఇంకా లేఖనము మీరు చచ్చినవారైయుండగా అని చెప్పుచున్నది. ఒక వేళ నా యెదురుగా ఒక శవము ఉంటే నేను దానిని అవమానపరచి తన్ని, దానిమీద ఉమ్మివేసి లేదా దానిని నిర్లక్ష్యము చేసినా, నిజంగా అది శవమే అయితే దానికి ఎలాంటి ప్రతిస్పందన ఉండదు. మీ చుట్టుప్రక్కల ఉన్న విషయములపట్ల మీరు ఎలా ప్రతిస్పందిస్తారనేది మీ ఆంతర్యములో ఉన్న విషయములే నిర్ణయిస్తాయి కాని మీ బాహ్య విషయాలు కాదు. ఏ ఆటంకము మరియు ప్రతికూల పరిస్థితులు లేని జీవితమును జీవించుటకుకావలసిన బలమైన విశ్వాసమును నీవు ఎన్నడూ కలిగియుండలేవు. అయితే నీకు ప్రతికూలమైన పరిస్థితులు ఎదురైనప్పుడు నిన్ను నీవు అదుపులో ఉంచుకోగలవు. నీ జీవితానికి యేసును ప్రభువుగా చేసుకున్నప్పుడు నీకంటే ఎక్కువగా యేసును, ఆయన రాజ్యమును మరియు ఇతరులను నీవు ప్రేమించగలిగే స్థాయికి చేరుకోగలవు. నీవు ఈ విధముగా చేసి స్వార్థమును నియంత్రించుకోగలిగితే జగడమును కలహమును నీ జీవితములో ఆగిపోవడం నీవు గమనించగలవు.

దేవుడు తన రాజ్యమును, మీ స్వార్థ ప్రయోజనముల కొరకు ఇవ్వలేదని మీరు గ్రహించుట వలన ఆయన చేసినవన్నియు మీ జీవితములో అన్వయింపజేసికోగలరు. మిమ్మును మీరు ఉపేక్షించుకొనుట ద్వారా జీవితములోని నిజమైన అర్థమును మీరు తెలుసుకోగలరు. అదేమనగా దేవునిని మరియు ఇతరులను మీ కంటే ఎక్కువగా ప్రేమించడమే. మీరు ఇలా చేసినప్పుడు మీ ఆంతర్యములో ఉన్న కోపమును మరియు గాయములను నయము చేసుకోగలరు.

మీ అహంభావమే సమస్త వేదనలకు మూలమని ఈ పాఠ్యభాగము ద్వారా మీరు గ్రహించగలగాలని నేను దేవున్ని ప్రార్థిస్తున్నాను. మీ జీవితములో వున్న ప్రతికూల పరిస్థితులకు ఇతరులను నిందించడం మాని మిమ్మును మీరు దేవుని యెదుట తగ్గించుకొని, మీ పరిస్థితిని ఎదుర్కొనుటకు బాధ్యతను స్వీకరించి దేవునిని మీ జీవితములో అత్యంత ప్రాముఖ్యమైన వ్యక్తిగా కలిగియుండి విజయ మార్గమున సాగిపోండి.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మార్కు 9:33–34 చదువుము. కపెర్నహూమునకు వెళ్లు మార్గమునందు శిష్యులు దేనిగురించి వాదులాడుకొనుచుండిరి?
జ.

2. ఈ విషయము మన అందరిలో గల స్వార్థమును ప్రతిఫలింపజేయుచున్నదా?
జ.

3. మార్కు 9:35 చదువుము. ఈ లేఖనము ప్రకారము మొదటివాడుగా ఉండగోరువాడు ఏమి కావలసియున్నది?
జ.

4. లూకా 22:24–27 వచనములలో గల యేసు బోధను గురించి వివరించి చెప్పుము?

5. సామెతలు 13:10 చదువుము. కలహము పుట్టుటకు గల ఏకైక కారణమేది?
జ.

6. గలతీ 2:20 చదువుము. మన జీవితమును ఎలా జీవించాలి?
జ.

6. మత్తయి 7:12 చదువుము. స్వయంకేంద్రకత్వమునకు విరుగుడు ఏమిటి?
జ

## ప్రశ్నలలో ఉపయోగింపబడిన లేఖనములు

మార్కు 9:33–35 – (33) అంతట వారు కపెర్నహూమునకు వచ్చిరి. వారు –ఎవడు గొప్పవాడని మార్గమున ఒకనితో ఒకడు వాదించిరి గనుక (34) ఆయన ఇంట ఉన్నప్పుడు –మార్గమున మీరు ఒకరితో ఒకరు దేనినిగూర్చి వాదించుచుంటిరని వారినడుగగా (35) వారు ఊరకుండిరి. అప్పుడాయన కూర్చుండి పండ్రెండుమందిని పిలిచి– ఎవడైనను మొదటివాడై యుండగోరిన యెడల, వాడందరిలో కడపటివాడును అందరికి పరిచారకుడునై యుండవలెనని చెప్పి

లూకా 22:24–27 – (24) తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా (25) ఆయన వారితో ఇట్లనెను–అన్యజనములలో రాజులు వారిమీద ప్రభుత్వము చేయుదురు; వారిమీద అధికారము చేయువారు ఉపకారులనబడుదురు. (26) మీరైతే అలాగు ఉండరాదు; మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను. (27) గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా పరిచర్యచేయువాడా? పంక్తిని కూర్చుంచువాడే గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలే ఉన్నాను.

సామెతలు 13:10 – గర్వము వలన జగడమే పుట్టును ఆలోచన వినువానికి జ్ఞానము కలుగును.

గలతీ 2:20 – నేను క్రీస్తుతోకూడా సిలువ వేయబడియున్నాను; ఇక జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను.

మత్తయి 7:12 – కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది.

### జవాబులు

1. మార్కు 9:33–34 చదువుము. కపెర్నహూమునకు వెళ్లు మార్గమునందు శిష్యులు దేనిగురించి వాదులాడుకొనుచుండిరి?
జ.ఎవడు గొప్పవాడని వారు వాదించుకొనిరి

2. ఈ విషయము మన అందరిలో గల స్వార్థమును ప్రతిఫలింపజేయుచున్నదా?
జ.అవును

3. మార్కు 9:35 చదువుము. ఈ లేఖనము ప్రకారము మొదటివాడుగా ఉండగోరువాడు ఏమి కావలసియున్నది.
జ.అందరికి పరిచారకుడు
4. లూకా 22:24–27 వచనములలో గల యేసు బోధను గురించి వివరించి చెప్పుము?
జ. మరియు రాబోవు రాజ్యమునందు ఎవడు అధికుడుగా ఉండునో అని వారిలో వారికి వాదము పుట్టెను.

అప్పుడు యేసు వారితో ఇట్లనెను–ఈ లోకమునందు రాజులు తమ చుట్టుగల వారిని పాలించుచు వారిమీద అధిపతులైయుందురు. మరియు వారు "ప్రజల స్నేహితులు" (ఉపకారులు) అనబడుదురు. మీరైతే గొప్పవాడుగా ఉండగోరువాడు కడపటివాడుగా ఉండవలెను. మరియు నాయకుడు పరిచారకునివలె ఉండవలెను. సాధారణముగా యజమానుడు బల్లయొద్ద కూర్చుండగా సేవకులు వడ్డించెదరు. అయితే ఇక్కడ అలాగుకాక నేను మీకు పరిచారకునివలె ఉన్నాను. లూకా 22ః24–27 (న్యూలివింగ్ తర్జుమా).

5. సామెతలు 13ః10 చదువుము కలహము పుట్టుటకు గల ఏకైక కారణమేది?
జ. గర్వము

6. గలతీ 2ః20 చదువుము. మన జీవితమును ఎలా జీవించాలి?
జ.క్రీస్తునందలి విశ్వాసము ద్వారా (లేదా క్రీస్తుయొక్క విశ్వాసముచేత) మన స్వంత శక్తిమీద గాని, బలహీనతలయందు గాని లక్ష్యముంచకూడదు.

6. మత్తయి 7ః12 చదువుము. స్వయంకేంద్రకత్వమునకు విరుగుడు ఏమిటి?
జ. క్రీస్తు కేంద్రకత్వము మరియు ఇతరుల కేంద్రకత్వము. మనకు ఇతరులు ఏమి చేయాలని కోరుకుంటామో అలాగే మనము ఇతరులకు చేయాలి.

## భాగము – 2

## పాఠము – 2

# దేవుని వాక్యమును ఎలా ధ్యానించాలి?

**డాన్ క్రో**

"ధ్యానించుట" అను పదమునకు తలపోసికొనుట, లోతుగా ఆలోచించుట, సంకల్పించుకొనుట, మనస్సునందు ప్రణాళికాబద్ధముగా యోచించుట, నిశ్చయించుకొనుట అను అర్థములు కలవు. గ్రీకు భాషయందు ఈ పదమునకు "మనస్సునందు ఒక విషయమును గూర్చి నిరంతరాయముగా (మానకుండా) ఆలోచించుట" అనే భావము కలదు. అయితే అది "తలంచుకొను" ఊహించుట అనే పదము ద్వారా తర్జుమా చేయబడినది.

బైబిలు ధ్యానించుటకు రెండు కారణములు ఏవనగా సరియైన జ్ఞానమును గురించి లోతుగా ఆలోచించుట, దీనినే మనస్సును నూతనపరచుకొనుట అనవచ్చు. రెండవది వాక్యపు నేపథ్యములో ప్రార్థన ద్వారా, స్తుతిఆరాధన ద్వారా మరియు ధ్యానించుట అనగా తలపోయుట, లోతుగా ఆలోచించుట ద్వారా వాక్యము వెనుక మరుగైయున్న దేవునితో సంబంధమును కలిగియుండుటను సూచించుటయైయున్నది.

ధ్యానము ఆయా అంశముల ప్రకారముగా చేయవచ్చు. ఒక అంశమును ఎంపిక చేసుకొని దానిమీద లోతుగా ఆలోచించుట. ఉదాః బాప్తిస్మము. ఈ పదము యొక్క నిర్వచనమును గ్రీకు, హెబ్రీ భాషలనుండి లేదా ఏదైనా ఒక మంచి నిఘంటువునుండి తెలిసికొనుము. అది ఏ పదమునుండి పుట్టినదో ఆ మూలపదమును కనుగొనుము, మీ అధ్యయనమును కొనసాగించుటకు దానికి సంబంధించిన అంశములైన పాపక్షమాపణ (అపోస్త 2ః38), పశ్చాత్తాపము (అపోస్త 2ః38), విశ్వాసము (మార్కు 16ః16), మనస్సాక్షి (1 పేతురు 3ః21), ప్రభువు నామమునందు ప్రార్థన చేయుట (అపోస్త 22ః16) మొదలగునటువంటి అంశములను గురించి లోతుగా ఆలోచించుము.

ఇంకా మీరు బాప్తిస్మము నొందుటకు ముందుగా ఏ అర్హతలు కలిగియుండాలి? బాప్తిస్మము యొక్క ఉద్దేశ్యము ఏమిటి? అది ఎప్పుడు ఆచరించబడినది? అది ఏ కాలపరిధిలో జరిగింది? మొదలగు మీకు కలుగు ప్రశ్నలకు మరియు లేఖనము ద్వారా పుట్టు ప్రశ్నలకు సమాధానాలను లోతుగా ఆలోచించవలసిన అవసరము ఉన్నది.

ధ్యానము వ్యాఖ్యానపూర్వక వివరణలద్వారా చేయవచ్చు. అనగా బైబిలులోని ఒక గ్రంథములో ఉన్న ప్రతి వచనమునకు గల వ్యాఖ్యానములు అధ్యయనము చేయుటద్వారా ఏదైనా ఒక గ్రంథముపై వీలైనంత ఎక్కువ కాలము లోతుగా ఆలోచించుచుండుట వలన ఆ పుస్తకమందు వ్రాయబడిన (వచనములు అధ్యాయములు) సారాంశమంతయు మీకు సుపరిచితమైయుండుటకు ఇది ముఖ్య సాధనమైయున్నది.

ధ్యానము పదములవారిగా చేయవచ్చు, ఫలానాపదము యొక్క అర్థము ఏమిటి? విశ్వసించుట అను దానికి గల భావమేమి? ప్రభువు అను పదమునకు గల భావార్థమేమి? యేసు అను పదమునకు గల నిర్వచనమేమి? క్రీస్తు అను పదమునకు గల అర్థవివరణ ఏమిటి? తీర్పు తీర్చుట (సమర్థించుట) అను పదమునకు గల తాత్పర్యమేమి? మొదలగునవి.

బైబిలు నందలి పేరాగ్రాఫ్ (పద్దు) ల ప్రకారముగా మీరు ధ్యానం చేయవచ్చు. పేరాగ్రాఫ్ అనునది రచనా ప్రక్రియలో ఒక భావనాంశపు పరిమాణమై సర్వసాధారణముగా కొన్ని వాక్యముల సముదాయమై యుండును. రచయిత ఎప్పుడైతే తన భావనాఒరవడిలో మార్పును తెలియజేయాలనుకుంటాడో అప్పుడు ఆ విషయాన్ని నొక్కి చెప్పుట కొరకు ఒక క్రొత్త పేరాగ్రాఫ్ ప్రారంభించడం పరిపాటి.

లేఖనాలను ధ్యానం చేయుచున్నప్పుడు ప్రశ్నార్థకములు (ఖిబీంబబితినీని ఓజీఖ) మొదలగు విరామ చిహ్నములను (ఖబీనిఞబిబీజీబితినీనిబ) పరిశీలించుము. ఈ ప్రశ్న ఎందుకు అడగబడింది? అందులోని సారాంశమునకు ఈ ప్రశ్నకు గల సంబంధమేమి? మొదలగు విషయాలు గమనించాలి.

బైబిలు ధ్యానమంటే కేవలం పదాలను పరిశీలించడం కాదుగాని ఆ వాక్యముమాటున ఉన్న దేవునిని పరిశీలించి తెలుసుకొనుటయే.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. "ధ్యానించుట" అను పదమునకు గల అర్థమేమి?
జ.

2. బైబిలు ధ్యానమునకు గల రెండు కారణములు ఏమి?
జ.

3. అంశముల ప్రకారము అధ్యయనము చేయుట అనగానేమి?
జ.

4. వ్యాఖ్యానపూర్వక వివరణలద్వారా లేఖనములను అధ్యయనం చేయుట అనగానేమి?
జ.

5. లూకా 6:46 చదువుము. "ప్రభువు" అను పదమునకు గల అర్థమును గూర్చి నీవేమనుకొనుచున్నావు?
జ.

6. మత్తయి 1:21 చదువుము. "యేసు" అను పదమునకు గల అర్థమును గూర్చి నీవేమనుకొనుచున్నావు?
జ.

7. లూకా 23:1–2 చదువుము. "క్రీస్తు" అను పదమునకు గల అర్థముపట్ల మీ అవగాహన ఏమి?
జ.

8. పేరాగ్రాఫ్ అనగా నేమి?
జ.

9. బైబిలు ధ్యానమనగా కేవలము పదములను పరిశీలించడం మాత్రమే కాదు గాని ________________

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

లూకా 6:46 – నేను చెప్పు మాటలప్రకారము మీరు చేయక –ప్రభువా ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?

మత్తయి 1:21 – ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

లూకా 23:1–2 – (1) అంతట వారందరు లేచి ఆయనను పిలాతునొద్దకు తీసుకొనిపోయి (2) –ఇతడు మా జనమును తిరగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయనమీద నేరము మోపసాగిరి.

**జవాబులు**

1. "ధ్యానించుట" అను పదమునకు గల అర్థమేమి?
జ.తలపోయుట, లోతుగా ఆలోచించుట, మనస్సునందు ఒక విషయమును గురించి మానక నిరంతరాయముగా ఆలోచించుట

2. బైబిలు ధ్యానమునకు గల రెండు కారణములు ఏమి?
జ.సరియైన జ్ఞానమును గూర్చి లోతుగా ఆలోచించుట (నా మనస్సు తిరిగి నూతన పరచుకొనుట) మరియు తన వాక్యము మాటుననున్న దేవునితో సంబంధము కలిగియుండుట (తలపోసికొనుట, లోతుగా ఆలోచించుట మరియు ఆయనను గురించే యోచించుట)

3. అంశముల ప్రకారము అధ్యయనము చేయుట అనగానేమి?
జ.బైబిలు నందలి ఏదైనా ఒక అంశమును ఎంపిక చేసికొని దానిమీద లోతుగా ఆలోచించి అధ్యయనము చేయుట.

4. వ్యాఖ్యానపూర్వక వివరణలద్వారా లేఖనములను అధ్యయనం చేయుట అనగానేమి?
జ.బైబిలునందలి ఏదైనా ఒక గ్రంథమును వచనాలవారిగా అధ్యయనము చేయుట.

5. లూకా 6:46 చదువుము. "ప్రభువు" అను పదమునకు గల అర్థమును గూర్చి నీవేమనుకొనుచున్నావు?
జ.మనము ఎవరికి విధేయులమౌతామో ఆ వ్యక్తి (ఒక యజమానిలాగా)

6. మత్తయి 1:21 చదువుము. "యేసు" అను పదమునకు గల అర్థమును గూర్చి నీవేమనుకొనుచున్నావు?
జ.ఇతరులను వారి పాపములనుండి రక్షించువాడు.

7. లూకా 23:1-2 చదువుము. "క్రీస్తు" అను పదమునకు గల అర్థముపట్ల మీ అవగాహన ఏమి?
జ.రాజుగా ఉండుటకు అభిషేకించబడినవాడు.

8. పేరాగ్రాఫ్ అనగా నేమి?
జ.రచనా ప్రక్రియలో భావనల ఒరవడియొక్క ప్రమాణము.

9. బైబిలు ధ్యానమనగా కేవలము పదములను ఎరిశీలించడం మాత్రమే కాదు గాని
వాక్యముమాటున నున్న దేవునితో సంబంధము కలిగియుండుట

# భాగము – 2

## పాఠము – 3
# మనస్సును నూతనపరచుకొనుట
### డాన్ క్రో

ఈ రోజు మనం మనస్సును నూతనపరచుకొనుటను గురించి చర్చించాలని ఆశిస్తున్నాను. రెండు వాక్యభాగములను చదువుటకు ఇష్టపడుచున్నాను. మొదటిది ఫిలిప్పీ 4:8 నుండి ఈ వచనము చెప్పునదేమనగా "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి" అపోస్తలుడైన పౌలు మనము వేటిని గురించి ఆలోచించవలయునో స్పష్టముగా చెప్పుచున్నాడు. మరోరకంగా చెప్పాలంటే మనం మన ఆలోచనలను ఎంపికచేసికొనవచ్చును. మనలో అందరికి కూడా రోమా 7వ అధ్యాయము 22 మరియు 23 వచనముల ప్రకారముగా కొన్ని సమయాలలో దేవుని వాక్యముతో విభేదించే ఆలోచనలను కలిగియుంటామని నాకు తెలుసు. పాపపు నియమములకు సంబంధించిన పోరాటము మన మనస్సులమీద దాడి చేయును. అయితే ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రికద్వారా బైబిలు మనం ఆ తలంపుల్లోనే తిష్ఠవేసుకొని ఉండిపోయి, మన ఆలోచనలు గూళ్ళు కట్టుకొని పోయేదాకా ఉండకుండా మనము దేనిని గురించి ఆలోచించాలో దానిని ఎంపిక చేసుకోగలమని మనకు చెప్పుచున్నది. ఒక మనుష్యుడు ఏ విధముగా ఆలోచించునో ఆ విధముగా ఉండునని (సామెతలు 23:7) బైబిలు మనకు చెపుచున్నది. కనుక మనము ఏమి ఆలోచిస్తున్నాము అనేది నిజముగా చాలా ప్రాముఖ్యమైన విషయము.

రోమా 12:1 మరియు 2 వ వచనములలో బైబిల్ ఈ విధముగా చెప్పుచున్నది, "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి". మన మనస్సు నూతన పరచబడుట ద్వారా రూపాంతరము పొందగలమని బైబిల్ చెప్పుచున్నది. అపోల్లో అంతరిక్ష నౌక అంతరిక్షములోనికి వెళ్లినప్పుడు వారు ప్రతి పది నిమిషముల కొకసారి తమ దిశను సరిదిద్దుకొనుటకు శ్రమించారన్న విషయము మీకు తెలుసా? వారు చంద్రుని మీదకు సర్పిలాకార మార్గములాగా వంకరటింకరగా వెళ్లారు. చివరకు వారు అక్కడ ఆ వాహనము దించుటకు 500 మైళ్ళ విస్తీర్ణముగల క్షేత్రము నిర్ధేశించి యుండగా వారు ఆ క్షేత్రానికి సరిహద్దులకు కొన్ని అడుగులలోపు దింపగలిగారు అయినా ఆ ప్రయాణము విజయవంతముగా జరిగినదని భావిస్తాము. మనము ప్రభువైన యేసుక్రీస్తునకు సజీవయాగముగా సమర్పింపబడువారముగా సంపూర్ణ సమర్పణ నిశ్చయతతో శ్రమించవలసియున్నది. సజీవయాగము విషయములో సమస్య ఏమిటంటే కొన్ని సమయాలలో యాగముగా అర్పింపబడునది బలిపీఠము మీదనుండి ప్రాకుతూవెళ్లిపోవాలని అనుకొనవచ్చు, కనుక మనము మన ఆలోచనల దిశను సరిదిద్దుకొనుటకు శ్రమించవలసినవారమై యున్నాము. "ప్రభువా, నాకు నీవు కావాలి మరియు నీ మార్గము కావాలి" అని చెప్పగలిగే హృదయాన్ని మనము కలిగియుండాలి.

అయితే విజయవంతమైన క్రైస్తవ జీవితమును కలిగియుండాలంటే మనము సంపూర్ణ సమర్పణ కలిగిన వారమైయుండుటయే గాక తరువాత దశయైన మన మనస్సు మారి నూతన పరచబడి రూపాంతరము చెందువారముగా ఉండవలసిన అవసరత గలవారమైయున్నాము. ఈ లోకపు ఫలితాలను ఆశించని వారమైతే మనము ఈ లోకమువలె ఆలోచించకూడదు. ఫిలిప్పి 4:8 లో చదివినట్లుగా మనము దేనినిగూర్చి ఆలోచించాలో దానిని ఎంపిక చేసుకోగలము. "ఏవి రమ్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచుకొనుడి". పాతనిబంధనలోని వారు ఏమి చేసేవారంటే వారు దేవుని వాక్యమును తీసుకొని గడపకమ్ములమీదను వారి వస్త్రములమీదను ఉంచుకొనెడివారు. దేవుని వాక్యమును వారి ఎదుట ఉంచుకునేవారు. వారు ఏమి చేయవలయునో గుర్తెరుగుట

కొరకు రేయింబవళ్లు దేవుని వాక్యమును ధ్యానించవలెనని దేవుడు వారికి ఆజ్ఞాపించెను. అంతేకాక ఈ విషయముల గురించి వారు వారి పిల్లలకు చెప్పుట అవసరమై యుండింది. నిజమైన విజయవంతమైన జీవితము జీవించుట కొరకు, దేవుని వాక్యమును మన యెదుట ఉంచుకొనుట కూడా చాలా ప్రాముఖ్యమైనది. రమ్యమైన, న్యాయమైన, ఖ్యాతిగల వాటి గురించి కాక వ్యతిరేకముగా ఆలోచించుట అనగా దేవుని గురించి, ఆత్మకు సంబంధించిన సంగతులను గురించి ఆలోచించకపోవుట. రోమా 8:6 "శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది" అని చెప్పుచున్నది. దేవుని ఆత్మకు సంబంధించిన విషయములను గూర్చి ఆలోచించుటయే జీవమును మరియు సమాధానమునై యున్నది. అయితే మనము వ్యభిచారము, లోకమునకు చెందిన విషయములు, ధనము మరియు దురాశ మొదలగువాటిని గురించి ఆలోచించనారంభించినట్లయితే మన జీవితాలలో ఏమి సంభవించునో మీకు తెలుసా? ఒక మనుష్యుడు ఏవిధంగా ఆలోచిస్తాడో అదే విధంగా ఉంటాడు. కావున మనం ఆ విషయాలకొరకు కృషి చేస్తాము; మన బాహ్యజీవితాలను నాశనం చేసికొంటాము. గమనించండి! నిజమైన క్రైస్తవ జీవన పోరాటములో సాతానును ఎదిరించుటకును మరియు గద్దించుటకును సమయ సందర్భములున్నప్పటికినీ ఎల్లవేళలా అదే చేయడం విశ్వాసి లక్ష్యం కాదు. అయితే ఆత్మీయ పోరాటమనునది మనము ఏమి అలోచిస్తున్నాము మరియు దేనియందు తలపోయుచున్నాము అనునది.

బైబిలు నందలి యెషయా 26:3 చెప్పుదానిని గమనించండి, "ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు", రోమా 12లో చెప్పబడినట్లుగా మనలను మనము సర్దుకొనుటకు అనుదినము సమయము గలవారిపై శ్రమపడవలసియున్నది. "దేవా, అవన్నియు చెడు తలంపులే. నన్ను నేను తరచిచూచుకొని నా మనస్సు మార్చుకొని నూతన పరచుకొని రమ్యమైన వాటిని గురించి, న్యాయమైన వాటిని గురించి, ఖ్యాతి గల వాటిని గురించి ఆలోచించుట ప్రారంభిస్తాను" అని మనము చెప్పవలసిన వారమైయున్నాము.

నీవు బంధకములో ఉన్నావని నీవు ఆలోచించకూడని వాటిని గురించి ఆలోచిస్తున్నవాడిగా నీ గురించి నీకు అనిపించినట్లయితే తక్షణమే నిన్ను నీవు పట్టుకోవలసిన అవసరతయున్నది. "మనము ప్రభువును సమీపించిన యెడల ఆయన మనలను సమీపించును, అపవాదిని ఎదిరించిన యెడల వాడు మీ యొద్దనుండి పారిపోవును" అని బైబిల్ చెప్పుచున్నది. నా జీవితములో కొన్ని విషయములో తొట్రిల్లి క్రుంగుదల హెచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఆ సమయములో బైబిలు తీసుకొని కూర్చొని ఏదైనా ఒక వాక్యభాగము తీసుకొని "దేవా, నా గురించి ఏదైతే చెప్పావో అది ఇదే, నేనేమైయున్నానని నా గూర్చి అన్నావో అది నేనే, నా బలము నీవే" అని చెప్పడానికి కూడా చాలా కష్టముగా ఉండేది కాని మీ విజయం చాలా సులభము అనే విషయము మీకు తెలుసా? "నేను సాతానుకు ఏమి చేయడానికి వీలు కల్పించావో దానిని ఇప్పుడే నేను ఎదిరించబోవుచున్నాను" నేను కూర్చొని బైబిలు తెరచి ఆ పేజీలలోని అక్షరాలను చదువబోవుట లేదు గాని ఆ వాక్యాల వెనుకనున్న దేవునితో నేను సంబంధము కలిగియుండబోవుచున్నాను. నేను నా మనస్సును ఆయనమీద స్థిరముగా నిలుపబోవుచున్నాను. మరియు ప్రభువా నీ వాక్యములో నా గురించే చెప్పినావు. నేను క్షమించబడ్డానని నీవు సెలవిచ్చావు. నేను కడుగబడ్డానని సెలవిచ్చావు. ఏదికూడా నీ ప్రేమనుండి నన్ను వేరు పరచజాలదని చెప్పావు" అని మీరు చెప్పాలి. మీరు ఎప్పుడైతే కూర్చుని దేవుడు మీకు చేసిన మేలులన్నిటి విషయమై ఆలోచిస్తారో కేవలం కొద్ది క్షణాలలో మీరు ఆ మిగిలిన ఇతర విషయాలన్నిటిని మరచిపోతారు

నన్నొక ఉదాహరణ చెప్పనివ్వండి, ఒకప్పుడు ఒక వ్యక్తి "ఇప్పుడు నేను రాబోవు పది నిమిషాలలో మీరు గులాబిరంగు ఏనుగులను గూర్చి ఆలోచించవద్దని" అని చెప్పుట నేను విన్నాను. అప్పుడు ఏమైందో మీకు తెలుసా? అ తరువాత పది నిమిషాలంతా మేము గులాబిరంగు ఏనుగులను గురించే ఆలోచించాము. అప్పుడు అతడు స్టాచ్యూ ఆఫ్ లిబర్టి ఏ రంగులో ఉందని అడిగాడు. ఆకుపచ్చ అని ఎవరో చెప్పారు. మరల అతడు "మంచిది, స్టాచ్యూ ఆఫ్ లిబర్టి యొక్క ఏ చేయి పైకెత్తి పెట్టబడింది?" అని ప్రశ్నించాడు. ఇంకొకరెవరో కుడిచేయి అని సమాధానమిచ్చారు. అప్పుడతడు స్టాచ్యూ ఆఫ్ లిబర్టి చేతిలో ఏమి ఉన్నది?" అని అడిగాడు. కాగడా అంటూ ఒకరు జవాబిచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి గులాబిరంగు గల ఏనుగులను గురించిన మీ ఆలోచనలు ఏమయ్యాయి? అని అడిగాడు అవి వెళ్లిపోయాయి. గమనించండి "ఇప్పుడు ఈ అలోచనలు గురించి ఆలోచించవద్దు అని చెప్పడం గొప్ప విషయమేమి కాదు. ఎందుకంటే ఆ ఆలోచనలను గురించి మీరు ఆలోచిస్తారని మీకు తెలుసు. ఆ ఆలోచనల స్థానంలో దేవుని ఆలోచనలతో నింపాలని నిజంగా మనకు లేఖనాలు చెప్పుచున్నాయి. మరియు ఎప్పుడైతే విషయాలు మనకు వ్యతిరేకంగా పరిణమిస్తున్నాయో, ఎప్పుడైతే మనము చేయకూడని ఆలోచనలు చేస్తున్నామో అప్పుడు మనం తక్షణమే మన మనస్సుకు మన నూతన వ్యక్తిత్వాన్ని గురించి చెప్పాలి. తక్షణమే మనము దేవునివైపు తిరగాలి, ఆయనతో సంబంధాన్ని కలిగియుండాలి. కేవలం పేజీలమీదనున్న అక్షరాలతో కాదు గాని వాటి మాటునవున్న దేవుని–

తో సంబంధం కలిగియుండాలి. మరియు దేవుడనుగ్రహించు శాంతినిబట్టి మన మనస్సు ఆయనపై స్థిరముగా నిలువబడి ఆత్మీయ విషయములను చూడగలము అని చెప్పుచున్నది. సహోదరులారా, ఈ విషయములను గురించి ఆలోచించుడి. మరియు క్రీస్తు మీ కొరకు వెల చెల్లించిన స్వేచ్ఛా, స్వతంత్ర్యములో నడుచుకొనుడి.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. రోమా 12:1 చదువుము. మన దేహములతో మనము ఏమి చేయాలి?
జ.

2. రోమా 12:2 చదువుము. మనము ______________ కన్న భిన్నమైనవారముగా ఉండవలెనని లేఖనము చెప్పుచున్నది.

3. అపోస్త 17:11 చదువుము. మనము మన ఆలోచనాసరళిని ________________ తో తీర్చిదిద్దుకోవాలి.

4. రోమా 8:5-6 చదువుము. ఆత్మానుసారమైన మనస్సు ______________ యున్నది.

5. రోమా 12:1-2 చదువుము. ఈ వచనముల ప్రకారము మనము చేయవలసిన రెండు అంశములు ఏవి?
జ.

6. యెషయా 26:3 చదువుము. పూర్ణశాంతి యందు మనము ఎట్లు ఉండగలము?
జ.

7. యెషయా 26:3 చదువుము. మనము మన మనస్సులను ప్రభువు మీద నిలుపుకొను విధానములు ఏవి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

రోమా 12:1 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను.

రోమా 12:2ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

అపోస్త 17:11 – వీరు థెస్సలోనికలో ఉన్న వారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.

రోమా 8:5-6 – (5) శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు, ఆత్మానుసారులు ఆత్మవిషయములమీద మనస్సునుంతురు (6) శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది.

రోమా 12:1-2 (1) కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. (2) మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును,

సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

యెషయా 26:3 ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.

యెషయా 26:4 – యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి.

**జవాబులు**

1. రోమా 12:1 చదువుము. మన దేహములతో మనము ఏమి చేయాలి?
జ.దేవునికి వాటిని సమర్పించుకోవాలి లేదా బలిగా అర్పించాలి

2. రోమా 12:2 చదువుము. మనము లోకము లేదా అవిశ్వాసులకన్న భిన్నమైనవారముగా ఉండవలెనని లేఖనము చెప్పుచున్నది.

3. అపోస్త 17:11 చదువుము. మనము మన ఆలోచనాసరళిని లేఖనములు, దేవుని వాక్యము తో తీర్చిదిద్దుకోవాలి.

4. రోమా 8:5–6 చదువుము. ఆత్మానుసారమైన మనస్సు జీవమును, సమాధానమునై యున్నది.

5. రోమా 12:1–2 చదువుము. ఈ వచనముల ప్రకారము మనము చేయవలసిన రెండు అంశములు ఏవి?
జ.మనలను మనమే సజీవయాగముగా దేవునికి సమర్పించుకోవాలి మరియు మనస్సును నూతన పరచుకోవాలి

6. యెషయా 26:3 చదువుము. పూర్ణశాంతి యందు మనము ఎట్లు ఉండగలము?
జ.మన మనస్సు ప్రభువు మీద ఆనుకొనుట వలన

7. యెషయా 26:3 చదువుము. మనము మన మనస్సులను ప్రభువు మీద నిలుపుకొను విధానములు ఏవి?
జ.ప్రార్థించుట, స్తుతించుట, వాక్యమును ధ్యానించుట, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట మొదలగునవి.

# భాగము – 2

## పాఠము – 4

# క్రీస్తు సంఘముయొక్క ప్రాముఖ్యత

డాన్ క్రో

ఈ రోజు మనము క్రీస్తు సంఘము యొక్క ప్రాముఖ్యతను గూర్చి చర్చించుచున్నాము. హెబ్రీ 10:25 నుండి ఒక లేఖనభాగమును చదువనిష్టపడుచున్నాను. ఆ లేఖనము చెప్పుచున్నదేమనగా, "కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము". క్రీస్తు సంఘముయొక్క ప్రాధాన్యతను మనము పరిశీలిస్తున్నప్పుడు "సంఘం అంటే ఏమిటి?" అన్నది నా ప్రశ్న.

ఈ శిష్యత్వపు సువార్తీకరణ కార్యక్రమమును ఇక్కడి కొలరాడో స్ప్రింగ్స్‌లో నేను చేపట్టాను. మేము సంఘములో నా ప్రజలకు దీనిని ఎలా ఉపయోగించాలో వారికి శిక్షణ నిచ్చాము మరియు బయట పరిచర్యలో దీనిని ఉపయోగించుకున్నాము. ఈ స్థానిక సంఘముతో కలిసి పనిచేసిన ఆరువారములోపే మేము స్థానిక సంఘము వెలుపల ఇరువది బైబిలు అధ్యయన కార్యక్రమములను విస్తరింపజేసాము. నెలల తరబడిగా మేము బైబిల్ అధ్యయన తరగతులలో వీరితో కలిసి పని చేయుచున్నాము. "సంఘము విస్తరించు విధముగా ప్రభువు అనుదినము సంఘమునకు అనేకులను కలిపియున్నాడని బైబిల్ చెప్పుచున్నదని, అయితే బైబిల్ అధ్యయన తరగతుల కొరకు వచ్చుచున్న వీరు మన సంఘమునకు హాజరు కావడం మనమెందుకు చూడలేకపోతున్నామో మీకు తెలుసా?" అని చెప్పి ఆ సంఘకాపరి గారు నన్ను తికమకపెట్టాడు.

మేము బయట పరిచర్యలో ఉండినప్పుడు ప్రజలు రక్షింపబడుచూ మరియు వారు శిష్యత్వములోను, పరిచర్యయందును ఉంటున్నారు. అయితే అ సంఘకాపరిగారు నిజంగా అభిప్రాయపడినదేమంటే "ఆదివారము ఉదయము సంఘము కూడుకొను ఈ భవనమునకు ఎందుకు వచ్చుట లేదు?" అయితే ఆ సంఘకాపరి గారు చెప్పినది నన్ను ఇబ్బంది పెట్టింది మరియు ఏమి చేయాలో కూడా నాకు తోచలేదు. "ఈ శిష్యత్వపు సువార్తీకరణ కార్యక్రమం అనేది నిజంగా పనిచేస్తుందా? మేము నిజంగా ప్రజల జీవితాలను చేరగలుగుతున్నామా?" అని నేను ఆలోచించాను. మేము చాలా మందిని చేరగలుగుచున్నామనే విషయం నాకు తెలుసు అయితే నన్ను తికమకపరచింది ఆదివారం రోజు వారు సంఘానికి ఎందుకు రావడం లేదు అన్నదే.

"సంఘము" అనే పదం గురించి అధ్యయనం చేయాలని నేను తీర్మానించుకున్నాను. నేను కనుగొన్న ఆ విషయాలే ఈ పాఠములో సమీక్షింపబడియున్నవి. రోమా 16:3; 1 కొరింథి 16:19; కొలస్సి 4:15; ఫిలేమోను 2; అపోస్త 5:42 మరియు అపోస్త 20:20 లలో ఎవరో ఒకరి ఇంటిలో సంఘముగా కూడుకొనే నూతన నిబంధనలో తొలి దినాలలోని సంఘమును గురించి బైబిల్ ప్రాథమికముగా చెప్పుచున్నది. ఆ రోజుల్లో వివిధరకాల సంఘములు ఉన్నాయని నాకు తెలుసు. గృహ సంఘములు ఉన్నాయి. కొంతమంది లేదా ఎక్కువ జనాభాతో కూడిన సంఘాలు ఉన్నాయి. మరియు మహా సంఘములు కూడా ఉన్నాయి. అయితే, క్రొత్తనిబంధనలోని లేఖనాలలో నా దృష్టిని ఆకర్షించిన అంశమేదనగా చిన్న సంఘాలుగా ప్రజలు గృహములవద్ద కూడుకొనుటయే.

లారెన్స్. ఒ. రిచర్డ్స్ గారు రచించిన "వ్యాఖ్యానపూర్వక బైబిల్ పదముల నిఘంటువు" (పేజి. నెం. 164) నందు చెప్పబడినదేమనగా "సంఘము" అను పదమునకు గల అర్థము వల్ల కొద్దిగా అస్పష్టత కలిగియున్నవారు మన్నింపబడవచ్చు. ఎందుకనగా సంఘము అను పదమును మనము అనేక విధములుగా ఉపయోగించుదుము. దానికి ఒక ప్రత్యేకమైన భవనము (ఉదాహరణకు 4 వ వీధిలోని చర్చి), ఒక మతశాఖ లేక

విశ్వాస నిర్వహణ సమాజము (అమెరికాలోని సంస్కరణ సంఘము) లేక బాప్టిష్టు సంఘము మరియు అదివారము జరుగు కూడిక కూడా (ఉదా ॥ నీవు ఈ రోజు చర్చికి వెళ్లావా?) ఈ ఉపయోగింపబడిన పదాలన్ని కూడా ప్రత్యేకించి బైబిల్ కు సంబంధించినవే కావు. నిజముగా దీని అర్థము ఏమి? "సంఘము" అను పదమునకు గల నిజమైన అర్థము ఏమిటి? అని నేను ఆలోచించసాగాను. మరియొక అభిప్రాయాన్ని చెప్తాను. చాలామంది సంఘము అంటే అదొక మత సంబంధిత ప్రక్రియ కొరకు ఆరాధించుటలో నిమగ్నమైయుండుట కొరకు ఉద్దేశించబడిన ఒక భవన నిర్మాణమని చెప్పుకొనుచు "సంఘము" అను పదానికి గల అర్థమును అపార్థము చేసుకుంటున్నారని, పెడార్థములకు దారితీస్తుంది అని తెలుస్తుంది. "ఎక్లేషియా" అను గ్రీకు పదమునకు అర్థము ప్రజలు ఒకచోట కూడి దేవుని కొరకు కనిపెట్టుచు, ఆరాధించుచు, ప్రార్థించుచు నిర్వహించుకూడికను "చర్చ్" (సంఘము) అని ఉపయోగించారు. ఇక్కడ నేను మరికొన్ని విషయములను చదువబోవుచున్నాను. అదేమనగా నూతన నిబంధనలో "ఎక్లేషియా" అనగా సంఖ్యతో నిమిత్తము లేకుండా కూడుకొనే విశ్వాసుల సమూహము. అది చిన్న గుంపులుగా ఇంటివద్ద కూడుకొనువారికి (రోమా 16:5) ఉపయోగింపబడినది. అధిక సంఖ్యలో పెద్ద నగరమందు కూడుకొను విశ్వాసుల కూడికయై యున్నది (అపోస్త 11:12). లేక ఆసియా, గలతీయులుగా, పెద్ద భౌగోళిక ప్రదేశమునకు చెందిన ప్రాంతము కావచ్చు. ఇంకా చెప్పాలంటే "గృహములవద్ద జరిగే సంఘములు మాదిరికరమైనవి. సమాజముగా కూడినప్పుడు అందులోని ప్రతిఒక్కరు పాటలు పాడి, హితవాక్యము విని, దర్శనమును, భాషతో మాట్లాడుట లేదా భాషకు అర్థము చెప్పుటయు కలిగియుండి (1 కొరింథి 14:26), వ్యక్తిగతముగా ఒకరితో ఒకరు జాగ్రత్త గలిగి భారముతో బోధింపబడిన దాని పంచుకోవడం (1కొరింథి 14:29). ఈ విధములైన పాలుపంపులు అత్యంత ప్రాధాన్యత కలిగి సంఘముయొక్క నిజమైన మనుగడకు, ఒక విశ్వాస సమాజముగా రూపొందుటకు దోహదపడేవి. ప్రతి ఒక్కరు కూడా తమ ఎదుటివారికి, ఇతరులకు తనకు అనుగ్రహింపబడిన ఆత్మీయ వరముల ప్రకారము సేవలందించాలని భావించేవారు.

హెబ్రీ 10:25లో "సమాజముగా కూడుట మానక" అని చెప్పుచున్నది. సంఘం అంటే యేసువైపు చూచుచు, ప్రభువును స్తుతించుచు, ప్రభువునుండి మార్గోపదేశము పొందుచు, ఆ దిశలో ప్రభువును అనుసరించాలనే ఆశగలిగిన ఉద్దేశ్యముతో కూడివచ్చు ప్రజల సమూహము. నూతన నిబంధనలోని ఆదిమ సంఘముయొక్క ప్రాథమిక ఉద్దేశ్యమే నిష్ఠ కలుగచేసుకొనుట. వారు ఒకరినొకరు విశ్వాసము నందు బలపరచుకోవాలనే ఉద్దేశ్యముతో సంఘముగా కూడుకొనేవారు.

ఆదిమ సంఘము సువార్తీకరణ సంఘము. ప్రజలు అన్ని చోట్లకు చెదిరిపోయి క్రీస్తునందు తమకు గల విశ్వాసమును ప్రకటించుచుండెవారు. మరియు వారు ఆ విధముగా చేయుచుండగా ప్రభువు ప్రజలను ఒక భవన నిర్మాణములోనికి కాకుండా విశ్వసించి మారుమనస్సు పొందే వారిగా మార్చి వారిని సంఘమునకు చేర్చుచుండెడివాడు. అప్పుడు వారు ఒకరితో ఒకరు సంఘముగా కూడుకొనుచు ఒకరినొకరు ప్రోత్సహించుకొనేవారు. ఇతరులకు పరిచర్య చేయుటలోను, ఒకరితో ఒకరు సహవాసము కలిగియుండుటలోను, అన్న పానములను పుచ్చుకొనెడివారు. వారు ఒకరితో ఒకరు సంఘముగా కూడినప్పుడు ఒకరినొకరు నిష్ఠ కలుగజేసుకొనుట (క్షేమాభివృద్ధి) కొరకు వారికి కలిగిన వరములను వినియోగించుకొనెడివారు. ఎక్కడ సంఘంగా కూడుకుంటున్నామనేది వారు పట్టించుకొనేవారు కారు. అది ఎవరి ఇల్లైనా కావచ్చు లేదా ఒక భవనమైనా కావచ్చు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేదైనా కావచ్చు లేదా ఇండ్ల దగ్గర తక్కువ సంఖ్యలో ప్రజలు కూడుకొనేదైనా కావచ్చు. వారు ప్రభువు నామమందు సంఘముగా కూడుకొని, తమ ఆత్మీయ వరములను సాధన చేసికొనుటకు ఒకరికొకరు ప్రోత్సహించుకొనుచు సహవాసము కలిగియుండుచు, బోధించుకొనుచు ఫలితాంశముగా ఒకరినొకరు ఆత్మీయంగా కట్టుకొని, అభివృద్ధి చెందించుకొనుట మినహాయించి మిగతా ఏ విషయాలు వారి గ్రహింపునకు వచ్చేవి కావు.

నేను గతంలో ప్రస్తావించిన విధముగా ఆ నగరమంతటియందు స్థానిక సంఘముతో కలిసి ఇరువది ప్రాంతములలో బైబిల్ అధ్యయన తరగతులను శిష్యత్వపు సువార్తీకరణ కార్యక్రమము ద్వారా నిర్వహించుచు తద్వారా మేము ఇరువది వేరు వేరు సంఘాలలో సహవాసము కలిగియున్నామని నేను కనుగొన్నాను. సంఘము అంటే నేడు మనము అనుకుంటున్న సంఘాలు కాదు, అయితే మేము వారమునకు ఇరువది పర్యాయములు సంఘముగా కూడుకొనేవారము, ఎందుకనగా మేము ప్రభువైన యేసు నామములో కూడుకొని, ఒకరినొకరం ప్రోత్సహించుకొనుచు, యేసు వైపు చూచుచు, దేవుని వాక్యము ద్వారా హెచ్చరింపబడుచు మరియు మా ఆత్మీయ వరములను మేము సాధన చేసుకొనెడివారము.

మీరు ఏ సంఘమునకు వెళ్లతారు అన్నది ముఖ్యము కాదు. మీరు మత శాఖకు సంబంధించిన సంఘానికి వెళ్లతారా? మతశాఖకు సంబంధించని సంఘమునకు వెళ్లతారా? అనేది ప్రసక్తి కాదు. మీరు చాలా పెద్ద సంఘానికి వెళ్లతారా లేక ఇంటివద్ద జరిగే చిన్న కూడికకు వెళ్లతారా అనేది కాదు, లేఖనము చెప్పుచున్నదేమనగా

ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది, పాపము విస్తరించిన కొలది దేవుని కృపకూడా మరి అధికముగా విస్తరించును. ఎక్కడైతే యేసుక్రీస్తు పరిచర్యలో భాగముగా ప్రతి విశ్వాసి పాలుపంపులు కలిగియుంటాడో ఆ సంఘములో మీరు మీ ఆత్మీయ వరములను ఒకరితో ఒకరు సాధన చేసికొనుచు పరిచర్య చేసికొనవచ్చును. ఒకరినొకరు ప్రోత్సహించుకొనవచ్చును మరియు ఒకరినొకరు బుద్ధిచెప్పుకొనవచ్చును.

ఈ విధముగా మనము విశ్వాసులుగా సమాజముగా కూడుట వల్ల అందరము ప్రయోజనము పొందవచ్చును. చివరకు అది ప్రభువు నామమందు ఇద్దరు లేక ముగ్గురు కూడుకొనే చిన్న కూడిక అయినా సరే. కాని మనము క్రమం తప్పకుండా సమాజముగా కూడుకొనాలి. ఒకరితో ఒకరు ఆత్మీయ వరములను సాధన చేసికొనుచు, ఒకరినొకరు బుద్ధి చెప్పుకొనుచు, ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుచు, యేసు వైపు చూచుచు ఒకరినొకరు ప్రార్థన చేయుట మిక్కిలి శ్రేష్టమైయున్నది. సంఘము గురించి మనము చెప్పుటకు చాలాయున్నది. మనము సంఘ పెద్దలను గురించి, పై విచారణ కర్తలను గురించి, సంఘకాపరులను గురించి మనము చెప్పుటకు చాలా యున్నది. మనము సంఘ పెద్దల గురించి, పై విచారణ కర్తలను గురించి, సంఘకాపరులను గురించి మరియు సంఘ పరిపాలన గురించి చర్చించవచ్చు అయితే అది నేడు మన బోధనాంశమునకు సంబంధించినది కాదు. సంఘమును గురించి తెలిసికొనుట, మన బోధనాంశము మరియు మనలో ఎవరి ఉద్దేశ్యము కూడా ద్వీపము వలే ఏకాకిలాగా ఉండనవసరం లేదని తెలుసుకొనవలెను. ఆవిధంగా మనం బ్రతుకలేము. మనము రక్షణ పొందినప్పుడే దేవుడు మనలను క్రీస్తు శరీరమందు ఉంచాడు. సార్వత్రిక విశ్వాసుల శరీరమునందు ఉంచాడు. దేవుడు మనకు అనుగ్రహించిన ఆత్మీయ వరములతో మనము ఒకరితో ఒకరికి అవసరము కలిగినవారమై, ఒకరితో ఒకరము దేవుని సమాజముగా కూడుకొనువారమై, ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచు ఒకరికొకరము పరిచర్య చేసికొనవలసిన ఆవశ్యకత కలిగియున్నాము. దేవుని ప్రజలతో ఒకరితో ఒకరు సహవాసము కలిగియుండమని నేడు నేను మిమ్ములను ప్రోత్సహించుచున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. హెబ్రీ 10:25 చదువుము. మనము దేనిని మానకూడదు?
జ.

2. అపోస్త 5:42 చదువుము. ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను యేసే __________ మరియు ___________ ప్రకటించుచుండిరి.

3. అపోస్త 2:42 చదువుము. ఆదిమ సంఘము చేయుచు కొనసాగించిన నాలుగు అంశములు ఏవి?
జ.

4. అపోస్త 2:44-45 చదువుము. ఆదిమ సంఘము ఒక పెద్ద వాహనములను నిలిపియుండు స్థలము నిర్మించుట కొరకు ధనమును ఇవ్వసాగెను. అవును/కాదు

5. 1 కొరింథీ 12:28 చదువుము. దేవుడు తన సంఘమునందు ఉంచిన ఎనిమిది విధములైన దేవుని వరములను వ్రాయుము.
జ.

6. 1 కొరింథీ 14:26 చదువుము. దేవుని సంఘమునందు కూడినప్పుడు వారికి వారి వరములను వ్యక్తీకరించే స్వేచ్ఛయుండేది. వారు సంఘముగా కూడినప్పుడు జరిగిన అయిదు సంఘటనలను తెలుపుము.
జ.

7. అపోస్త 6:1 చదువుము. నూతన నిబంధన ఆదిమ సంఘము ప్రతి దినము ఆహారమును __________ తో పంచుకొనెడి వారు.

8. యాకోబు 1:27 చదువుము. దేవుడు లక్ష్యపెట్టు భక్తి ఏదనగా ________________.

9. 1 తిమోతి 5:9–11 చదువుము. క్రొత్త నిబంధన ఆదిమ సంఘము చేత ఆదరింపబడిన వితంతువుల కొరకు స్థిరపరచబడిన ప్రామాణికత ఏది?
జ.

10. 1 కొరింథీ 9:14 చదువుము. వితంతువులను, అనాధలను మరియు పేదవారిని ఆదరించుటతో బాటుగా సంఘము ______________ కూడా ఆదరించిరి.

11. మత్తయి 25:35–40 చదువుము. కానుకల పళ్లెములో కానుకలను అర్పించుటయే దేవునికి సమర్పించుట అని ప్రజలు ఎందుకు భావించారు?
జ.

12. అపోస్త 4:32–45 మరియు సామెతలు 3:9–10 చదువుము. ఆదిమ సంఘపు కాపరులు, పెద్దలు డబ్బును ఏమి చేసారు?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

హెబ్రీ 10:25 – కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.

అపోస్త 5:42 – ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి.

అపోస్త 2:42 – వీరు అపోస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి.

అపోస్త 2:44–45 – (44) విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. (45) ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారివారి అక్కరకొలది పంచిపెట్టిరి.

1 కొరింథీ 12:28 – మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపోస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటుపిమ్మట కొందరిని అద్భుతములు చేయువారిని గాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానా భాషలు మాటలాడువారినిగాను నియమించెను.

1 కొరింథీ 14:26 – సహోదరులారా, ఇప్పుడు మీలో ఏమి జరుగుచున్నది? మీరు కూడి వచ్చునప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు; మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలుపరచబ–డినది ప్రకటన చేయవలెనని యున్నాడు; మరియొకడు భాషతో మాటలాడవలెనని యున్నాడు; మరియొకడు అర్థము చెప్పవలెనని యున్నాడు. సరే, సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి.

అపోస్త 6:1 – ఆ దినములలో శిష్యులసంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయులమీద గ్రీకుభాష మాట్లాడు యూదులు సణగసాగిరి.

యాకోబు 1:27 – తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కలంకమునైన భక్తి యేదనగా –దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండా తన్నుతాను కాపాడుకొనుటయునే.

1తిమోతి 5:9–11 – (9) అరువది ఏండ్లకంటే తక్కువ వయస్సు లేక, ఒక్క పురుషునికే భార్యయై, (10) సత్ క్రియలకు పేరుపొందిన విధవరాలు పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమపడువారికి, సహాయము చేసి, ప్రతి సత్కార్యముచేయ బూనుకొనినదైతే ఆమెను విధవరాండ్ర లెక్కలో చేర్చవచ్చును.

1 కొరింథీ 9:14 – ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు.

మత్తయి 25:35–40 – (35) నేను ఆకలి గొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి; పరదేశినైయుంటిని నన్ను చేర్చుకొంటిరి; (36) దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును (37) అందుకు నీతిమంతులు –ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? (38) ఎప్పుడు పరదేశివైయుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి? (39) ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో యుండుటయైనను చూచి, నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. (40) అందుకు రాజు –మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును.

అపోస్త 4:32–35 – (32) విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను. (33) ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను. (34) భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వెల తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టుచు వచ్చిరి. (35) వారు ప్రతివానికి వానివాని అక్కరకొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను.

సామెతలు 3:9–10 – (9) నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము. (10) అప్పుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును నీ గానుగలలోనుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొరలి పారును.

## జవాబులు

1. హెబ్రీ 10:25 చదువుము. మనము దేనిని మానకూడదు?
జ.విశ్వాసులుగా సమాజముగా కూడుట

2. అపోస్త 5:42 చదువుము. ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను యేసే బోధింపబడెను మరియు ప్రకటింపబడెను ప్రకటించుచుండిరి.

3. అపోస్త 2:42 చదువుము. ఆదిమ సంఘము చేయుచు కొనసాగించిన నాలుగు అంశములు ఏవి?
జ.అపోస్తలుల బోధలు వినుట, సహవాసమందుండుట, రొట్టె విరుచుట (ప్రభురాత్రి భోజనమును కలిసిపంచుకొనుచు, మరియు భుజించుచు) మరియు ప్రార్థించుట.

4. అపోస్త 2:44-45 చదువుము. ఆదిమ సంఘము ఒక పెద్ద వాహనములను నిలిపియుండు స్థలము నిర్మించుట కొరకు ధనమును ఇవ్వసాగెను. అవును/కాదు
జ.కాదు

5. 1 కొరింథి 12:28 చదువుము. దేవుడు తన సంఘమునందు ఉంచిన ఎనిమిది విధములైన దేవుని వరములను వ్రాయుము.
జ.అపోస్తలులు, ప్రవక్తలు, బోధకులు, అద్భుతకార్యములు చేయువారు, స్వస్థత వరములు గలవారు, ఉపకారము చేయువారు, ప్రభుత్వములు చేయువారు, నానావిధములైన భాషలు మాటలాడువారు.

6. 1 కొరింథీ 14:26 చదువుము. దేవుని సంఘమునందు కూడినప్పుడు వారికి వారి వరములను వ్యక్తీకరించే స్వేచ్ఛయుండేది. వారు సంఘముగా కూడినప్పుడు జరిగిన అయిదు సంఘటనలను తెలుపుము.
జ.ఒకడు పాటపాడవలెననియుండుట, మరి ఒకరు బోధింపవలెనని యుండుట, ప్రభువు వలన తనకు కలిగిన దర్శనమును ప్రకటన చేయవలెనని మరి ఒకరికియుండుట, మరియొకరు భాషతో మాట్లాడవలెనని యుండుట, మరి ఒకడు భాషతో చెప్పబడిన దానికి అర్థము చెప్పవలెనని యుండుట.

7. అపోస్త 6:1 చదువుము. నూతన నిబంధన ఆదిమ సంఘము ప్రతి దినము ఆహారమును విధవరాండ్ర తో పంచుకొనెడి వారు.

8. యాకోబు 1:27 చదువుము. దేవుడు లక్ష్యపెట్టు భక్తి ఏదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుట

9. 1 తిమోతి 5:9-11 చదువుము. క్రొత్త నిబంధన ఆదిమ సంఘము చేత ఆదరింపబడిన వితంతువుల కొరకు స్థిరపరచబడిన ప్రామాణికత ఏది?
జ.విధవరాండ్ర లెక్కలోనికి చేర్చబడు స్త్రీ కనీసము అరువది సంవత్సరములపైబడి వయస్సుగలదియుండి ఒక భర్తతోనే కాపురము చేసియుండాలి. ఆమె చేసిన మంచి క్రియలను బట్టి అందరిచే గౌరవింపబడునదై యుండాలి. ఆమె తన పిల్లలను బాగుగా పోషించినదా? పరదేశులపట్ల దయగలిగి ఆదరించేదా? ఆమె పరిశుద్ధులైన క్రైస్తవులకు తగ్గింపు స్వభావముతో పరిచర్య చేసినదా? ఇబ్బందులలో ఉన్నవారికి ఆమె సహాయపడినదా? ఆమె ఎల్లప్పుడు మేలు చేయుటకొరకు సిద్దపడియున్నదా? యౌవనస్థులైన విధవరాండ్రను లెక్కలో చేర్చకూడదు.

10. 1 కొరింథీ 9:14 చదువుము. వితంతువులను, అనాధలను మరియు పేదవారిని ఆదరించుటతో బాటుగా సంఘము దేవుని వాక్యమును ప్రకటించు సేవకులనుకూడా ఆదరించిరి.

11. మత్తయి 25:35-40 చదువుము. కానుకల పళ్లెములో కానుకలను అర్పించుటయే దేవునికి సమర్పించుట అని ప్రజలు ఎందుకు భావించారు?
జ.ఎందుకనగా ఆ విధముగా బోధించబడ్డారు.

12. అపోస్త 4:32-45 మరియు సామెతలు 3:9-10 చదువుము. అదిమ సంఘపు కాపరులు, పెద్దలు డబ్బును ఏమి చేసారు?
జ.అక్కరగలవారికి వారి వారి అవసరతల మేరకు పంచిపెట్టుచు ప్రభువును ఘనపరచారు.

# భాగము – 2

## పాఠము – 5

# విడుదల

**డాన్ క్రో**

ఈ రోజు మనము దయ్యములకు సంబంధించిన శాస్త్రమును గురించి చర్చించబోవుచున్నాము. యేసు ప్రభువు భూమి మీద దయ్యములను వెళ్లగొడుతూ, రోగులను స్వస్థపరచుచు, మరణించిన వారిని లేపుచు మరియు ఇతర అద్భుతకార్యములు చేయుచు తన పరిచర్యను కొనసాగించాడు. ఆయన పరిచర్యలో నాలుగవ వంతు ప్రజలలోనుండి అపవిత్రాత్మలను వెళ్లగొట్టడంతోనే సాగింది. అపోస్త 10:38 నందు బైబిల్ మనకు చెప్పునదేమనగా "అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను." అలాగే 1 యోహాను 3:8 చెప్పునదేమనగా, "అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను." దయ్యములకు సంబంధించిన శాస్త్రమును గూర్చి నేను భిన్నమైన దృక్పథమును కలిగియుండేవాడిని .అదేదనగా భూతములు, దుష్టాత్మలు, అపవిత్రాత్మలు, దయ్యములు మీరు ఏ పేరుతోనైనా వాటిని పిలవండి, అవన్నికూడా నిజమైన సజీవుడైన దేవునిని ఆరాధించకుండా విగ్రహాలను ఆరాధించే మూడవ ప్రపంచ దేశాలలోనే అవి తారసపడుతాయి అని నేను పొరపడ్డాను.

డల్లాస్, టెక్సాస్ నందు ఒక చర్చిలో కొన్ని సంవత్సరముల క్రితము నేను ఎదుర్కొన్న ఒక అనుభవమును గూర్చి మీకు చెప్పాలి. అందరు పాటలు పాడుచున్న సమయములో ఈ బాలిక హఠాత్తుగా నేల మీదకు పడిపోయింది. చూస్తే ఆమె మూర్ఛతో పడిపోయినట్లు అనిపించింది. అదే సమయములో డా॥ రైస్ అను పేరుగల వైద్యుడు అక్కడ ఉండినాడు. ఈ సంఘంలోని వారైన కొందరికి సంబంధించిన ఇల్లు ఆ భవనం ప్రక్కనే ఉండడం వల్ల అతడు ఆమెను పరీక్షించు నిమిత్తము అక్కడికి చేర్చమన్నాడు. మేము ఎప్పుడైతే ఆమెను ఆ యింటికి చేర్చామో అప్పుడు ఆ అమ్మాయి అడవి పిల్లిలాగా ఉంది! ఆమె కన్నులు పెద్దవయ్యాయి. వంద పౌండ్ల లోపు బరువుకలిగి 18, 19 సం॥ల యౌవనదశలో ఉండి ఎంతో పొందికగా ఉన్న ఆ చిన్నారి బాలికలోనుండి ఒక బలమైన పురుషుని స్వరము మాట్లాడడం మొదలుపెట్టింది. ఉన్నట్టుండి ఆ శబ్దాలు "నీవు నరకమునకు వెళుతావు" అంటూ అరుస్తూ నామీద దాడి ప్రారంభించాయి. " నేను కాదు నేను కాదు" అన్నాను. అంతకు మునుపెన్నడూ నేను ఇలాంటివి చూడనందునవల్ల నేను భయపడ్డాను. "నీవు నరకమునకు వెళుతావు" అని మళ్లీ అనింది. "కాదు నేను కాదు. నేను నరకమునకు వెళ్లను" అని నేను చెప్పాను. చూస్తుంటే అది నామీద తన శక్తిని, పెత్తనాన్ని చూపించాలనుకుంటుంది. ఆ అమ్మాయిలో ఉన్న దానితో నేను ఎలా వ్యవహరించాలో నాకు అర్థం కాలేదు.

నా మంచి మిత్రులలో ఒకరు భయపడి వెంటనే వెళ్లిపోయాడు. నేనైతే అక్కడే ఉండిపోయాను. నేను ఏమి చేయాలి? అని ఆలోచించాను. ఆ అమ్మాయిలో అలౌకిక శక్తి ఉన్నది. మరియు ఆమె ఎన్నడు నేర్చుకొనియుండని జర్మను భాషనుపోలిన భాషలో మాట్లాడడం ప్రారంభించినది. ఆమెలోనుండి ఆ దయ్యముయొక్క క్రూరమైన ప్రత్యక్షతలన్నీ బయటకొస్తున్నాయి. ఆమెకు దయ్యం పట్టింది. ఏమి చేయాలో నాకు అర్థం కాకపోయినప్పటికీ నేను ఎప్పుడూ బైబిల్‌కు శక్తి ఉందని విశ్వసిస్తాను. అదెలాగంటే మీరు చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు రక్తపిశాచులకు సంబంధించిన సినిమాలు చూసి ఉంటారు. ఉన్నట్టుండి ఆ వ్యక్తి సిలువ బయటకు లాగిన వెంటనే హఠాత్తుగా ఒక పిశాచి "తుర్రుమని" పారిపోతుంది అందుకే నేను బైబిల్‌ను నమ్మేవాడిని. దానికి శక్తి ఉందని నాకు తెలుసు, అయితే ఆ బైబిల్ నుండి శక్తిని ఎలా పొందుకోవాలో నాకు తెలియదు. దేవుని కృప నన్ను ఆదుకొన్నది, ఎందుకంటే ముందెన్నడు ఇలాంటి వాటిని నేను ఎరుగను. నేను నా బైబిల్‌ను తెరచి క్రొత్తనిబంధనలోని ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక తిరగేశాను. నేను 2వ అధ్యాయము 8–11 వచనములను చదువనారంభించాను, "మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై,

తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను."

ఆ దయ్యం "ఆ మాటలు చెప్పవద్దు, నేను తట్టుకోలేను, ఆ మాటలు చెప్పవద్దు!" అని చెప్పింది. "ఏం ప్రతిస్పందన!" నేను ఆలోచించాను. వెంటనే నేను "సరే, పరలోకమందున్న వారిలోగాని, భూమిమీదనున్న వారిలో గాని, భూమి క్రిందనున్న వారిలోగాని, ప్రతి మోకాలును యేసు నామమునకు వంగును" అని చెప్పాను. "అలా చెప్పవదు, నేను ఆ మాటలను తట్టుకోలేను! అలా చెప్పవద్దు, అలా చెప్పవద్దు!!" అంటూ ఆమె కేకలు వేసింది. "నేను కేవలం దేవుని వాక్యమును చదువుతున్నాను దీనితోనే ఆ అమ్మాయిలో ఉన్న దయ్యానికి వెర్రెత్తుతుంది" అని నేను భావించాను. నేను తిరిగి చదవడం ప్రారంభించాను, "మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమిక్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును...." మళ్లీ అదే ప్రతిస్పందన "అలా చెప్పవద్దు, నేను తట్టుకోనలేను!" అప్పుడు ఆ దయ్యం ఆ అమ్మాయి చెవులను వేగంగా పట్టివేయగా ఆ అమ్మాయి "అలా చెప్పవద్దు, నేను ఆ పదములను భరించలేను, అలా చెప్పవద్దు!" అనింది. ఆ దయ్యము నా ఎదురుగా ఆమెను క్రిందికి పడద్రోసినందున యేసు ప్రభువు పేరట మోకరించడం ప్రారంభించింది. "పరలోకమందున్న వారైనా, భూమిమీద ఉన్నవారైనా, భూమి క్రింద ఉన్న వారైనా యేసు నామమున ప్రతి మోకాలు వంగును" అని నేనన్నాను.

కొద్దిక్షణాల క్రితము ఆ దయ్యము నా మీద తన అధికారాన్ని పెత్తన్నాన్ని చెలాయించింది. వాడు నన్ను కొరడాతో కొట్టడంగాని, కొట్టడం గాని, క్రిందికి పడద్రోయడం గాని మూడింటిలో ఏదో ఒకటి చేస్తాడని నేను అనుకొన్నాను, నాకు తెలియదు! నాకు తెలిసిందల్లా ఒక్కటే. బైబిల్ శక్తి కలది, నేను దానిని తెరిచి చదవడం ప్రారంభించినాను. ఎఫెసీ 6:17 నందు బైబిల్ చెప్పునదేమనగా "దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి" గమనించండి! శత్రువును ఖండించి గాయపరచగల ఖడ్గమువంటి ఆత్మరక్షణ సాధనము ఒకటి ఉన్నది. అది దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గము. యేసు శోధింపబడినప్పుడు ఏమి చేసాడో మీకు గుర్తుందా? సాతాను ఆయన యొద్దకు వచ్చి "నీవు నాకు మ్రొక్కి నన్ను ఆరాధించినట్లయితే ఈ లోక రాజ్యములన్నిటిని నీకు ఇస్తాను" అని చెప్పినప్పుడు "యేసు వానితో సాతానా, పొమ్ము –నీ దేవుడైన ప్రభువునకు నమస్కరించి ఆయనను మాత్రమే సేవింపవలెను" (మత్తయి 4:10) అని అన్నాడు. అప్పుడు సాతాను ఆయనను శోధించాడు. మరియు తిరిగి శోధించాడు అయితే యేసు "వ్రాయబడియున్నది, సాతానా ..... ఇలా వ్రాయబడియున్నది." అంటూ దేవుని వాక్యమును ఎత్తిప–ట్టి ఉదహరించాడు. ఆయన దేవునివాక్యమను ఆత్మఖడ్గమును ఉపయోగించాడు. మరియు సాతాను ఆయనను కొద్దికాలం వరకు విడచిపెట్టి పోయాడని బైబిల్ చెప్పుతుంది.

శత్రువును జయించడానికి మనకున్న ఏకైక ఆయుధము దేవుని వాక్యమనే ఆత్మ ఖడ్గమే. దానినుండి నేను ఏమి నేర్చుకున్నానో మీకు తెలుసా? నేను ఏమి నేర్చుకున్నానంటే: నేను వాక్యము చదవాలనుకున్నప్పుడెల్లా ఆకలేసి ఏదో ఒకటి తినడానికి వెదకి ఆకలి తీర్చుకోవాలని ఆలాగే ఆరోజు చేయని పనులను గురించి ఆలోచిస్తు ఉంటాను. అవి బైబిల్ చదువకుండా కలిగే ఆటంకములు. అదే విధంగా ఈ శిష్యత్వపు తరగతులకు రానందుకు వారు తెలిపే సాకులు కూడా అలాంటివేనని నేను తెలుసుకున్నాను. బైబిల్‌లోని ఏదో విషయం గురించి దేవుడు మనము తెలుసుకోవాలని ఆశిస్తే సాతాను మనం ఆ విషయం గూర్చి తెలుసుకోకూడదని ఆశిస్తుంది. కనుక మీరు ప్రతిసారి బైబిల్‌ను అధ్యయనం చేయుటకు వచ్చునప్పుడు లేక శిష్యత్వపు తరగతులకు వచ్చునప్పుడు దేవుని వాక్యములో సాతాను మీరు తెలుసుకోకూడదని ఆశించేసంగతులు కొన్ని ఉన్నాయి. మీరు తెలిసికోకపోవడమే కాదు ఆ వాక్యముల మాటున ఉన్న దేవుని గురించి కూడా తెలిసికొనకూడదని వాని కోరిక.

అంధకార రాజ్యము ఒకటి ఉన్నది మరియు దేవుని ప్రియకుమారుని రాజ్యము ఒకటి ఉన్నది. కొలస్సి 1:13 నందు పౌలు చెప్పునదేమనగా, "ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను." మీరు ఏ రాజ్యములో ఉన్నారు? రాజ్యమనగా ఒక్కరి చేతిలో రాజ్యము, పరిపాలనా హక్కు వుండుట. క్రీస్తు ఒక రాజైయున్నాడు. మీరు ఎప్పుడైన మీ జీవితమును ఆయనకు సమర్పించారా? మీరు ఈ రోజు ఆయనను అనుసరించువారిగా ఉన్నారా లేక ఇతర విషయములు మీ జీవితములో ప్రాధాన్యత కలిగియుండేందుకు అనుమతించుచున్నారా? లూకా 6:46లో యేసు చెప్పుచున్నాడు, "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక –ప్రభువా ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?" ఆయన మీ

జీవితములో సర్వశ్రేష్ఠుడిగాను, ప్రథముడుగాను ఉండగోరుచున్నాడు. మీ జీవితములో ఆయన సర్వశ్రేష్ఠతనుండి దూరము చేసి ఆ చోటును పరిపాలించుటకు ప్రయత్నించే అంధకార రాజ్యము ఒకటి ఉన్నది, ఈ కారణము వల్లనే సాతాను సర్వశ్రేష్ఠత గల ఆ స్థానమునందు ఉండాలని చూస్తున్నాడు. నేడే యేసుపైపు హృదయపూర్వకముగా తిరిగి నీకో శత్రువు ఉన్నాడని తెలుసుకో, అతడి పేరు సాతాను, వాడు దుష్టశక్తులు కలిగియున్నాడు. కాని బైబిల్ చెపుతుంది వాడిపై మనకు అధికారము ఇవ్వబడిందని.

మత్తయి 10:8 నందు "రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి." అని యేసు సెలవిచ్చియున్నాడు. శత్రువు మీద అధికారము కలిగిన వారై వెళ్లి రాజ్యసువార్తను ప్రకటించుడి. దేవుడు మీ జీవితమునకు ఏమైయున్నాడో దానిని మించి సాతాను మాటలాడుటకు వానికి అవకాశమియ్యకుడి. యేసును మీ జీవితములో ప్రభువుగాను, ప్రథముడుగా చేసుకోండి. మీరు ఎప్పటికినీ దానివల్ల వ్యసనపడరు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. ఎఫెసీ 6:12 చదువుము. దురాత్మల సమూహముతో మనము చేయు పోరాటమును గూర్చి ఈ వాక్యములో ఏమని వర్ణించబడినది?
జ.

2. మార్కు 16:17 చదువుము. విశ్వాసి అధికారమును గూర్చి ఈ వాక్యము మనకు ఏమని బోధించుచున్నది?
జ.

3. యాకోబు 4:7 చదువుము. దయ్యములనుండి విడిపించబడుటకు ఒక మనుష్యుడు ఏమి చేయాలి?
జ.

4. యాకోబు 1:14 చదువుము. సాతాను మనలను దురాశలచేత మరలు గొలిపి ఏ విధంగా మోసం చేస్తాడు?
జ.

5. రోమా 6:13 చదువుము. ఒక మనుష్యుడు తన జీవితమును క్రీస్తుకు సంబంధించిన విషయములలో నింపివేస్తే దురాత్మలు నిలువజాలక వాటంతట అవే వెళ్లిపోతాయి. ఈ వచనము మనకు ఏమని చెప్పుచున్నది?
జ.

6. రోమా 13:14 చదువుము. దయ్యములు శరీరక్రియల చేత పోషింపబడుతాయి కనుక ప్రేమ, పరిశుద్ధతలు కలిగి దేవుని మార్గములో నడుచుట ద్వారా వాటిని పస్తులు ఉంచండి. మనము శరీరము కొరకు _____________ సిద్ధము చేయకూడదు.

7. లూకా 10:17–19 చదువుము. దయ్యములను వెళ్లగొట్టుటకు తనకు ప్రార్థన చేయమని యేసు ఎప్పుడూ మన–తో చెప్పడు. ఆయన మనకు అధికారమునిచ్చాడు. మనము ___________ పై శక్తి మరియు అధికారము కలిగియున్నామని ఈ వాక్యము చెప్పుచున్నది.

## ప్రశ్నలతో ఉపయోగించబడిన లేఖనములు

ఎఫెసీ 6:12 – ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.

మార్కు 16:17 – నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాటలాడుదురు,

యాకోబు 4:7 – కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును.

యాకోబు 1:14 – ప్రతివాడును తన స్వకీయమైన దురాశలచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును.

రోమా 6:13 – మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతుల–లోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతిసాధనములుగా దేవునికి అప్పగించుడి.

రోమా 13:14 – మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.

లూకా 10:17–19 – (17) ఆ డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి –ప్రభువా, దయ్యములు కూడా నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా (18) ఆయన–సాతాను మెరుపు వలే ఆకాశమునుండి పడుట చూచితిని (19) ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువుబలమంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను; ఏదియు మీకెంతమాత్రమును హానిచేయదు.

## జవాబులు

1. ఎఫెస్సీ 6:12 చదువుము. దురాత్మల సమూహముతో మనము చేయు పోరాటమును గూర్చి ఈ వాక్యములో ఏమని వర్ణించబడినది?
జ.పోరాటము లేక పెనుగులాటగా వర్ణించబడినది

2. మార్కు 16:17 చదువుము. విశ్వాసి అధికారమును గూర్చి ఈ వాక్యము మనకు ఏమని బోధించుచున్నది?
జ.యేసు నామమున దయ్యములను వెళ్లగొట్టుటకు మనకు అధికారము కలదు.

3. యాకోబు 4:7 చదువుము. దయ్యములనుండి విడిపించబడుటకు ఒక మనుష్యుడు ఏమి చేయాలి?
జ.తమను తాము దేవునికి లోబరచుకొని అపవాదిని ఎదిరించాలి.

4. యాకోబు 1:14 చదువుము. సాతాను మనలను దురాశలచేత మరలు గొలిపి ఏ విధంగా మోసం చేస్తాడు?
జ.వాడు మన స్వంత కోరికల ద్వారా పనిచేస్తాడు (దురాశల ద్వారా మరలు కొలుపును).

5. రోమా 6:13 చదువుము. ఒక మనుష్యుడు తన జీవితమును క్రీస్తుకు సంబంధించిన విషయములలో నింపివేస్తే దురాత్మలు నిలువజాలక వాటంతటఅవే వెళ్లిపోతాయి. ఈ వచనము మనకు ఏమని చెప్పుచున్నది?
జ.పాపమునకు లోబడక దేవునికి లోబడియుండాలి. మన అవయవములను నీతి సాధనములుగా లోబరచాలి.

6. రోమా 13:14 చదువుము. దయ్యములు శరీరక్రియల చేత పోషింపబడుతాయి కనుక ప్రేమ, పరిశుద్ధతలు కలిగి దేవుని మార్గములో నడుచుట ద్వారా వాటిని పస్తులు ఉంచండి. మనము శరీరము కొరకు ______________ సిద్ధము చేయకూడదు.
జ.మనము శరీరమును పోషించుటకు ఆలోచన చేయకూడదు

7. లూకా 10:17–19 చదువుము. దయ్యములను వెళ్లగొట్టుటకు తనకు ప్రార్థన చేయమని యేసు ఎప్పుడూ మన–తో చెప్పడు. ఆయన మనకు అధికారమునిచ్చాడు. మనము ____________ పై శక్తి మరియు అధికారము కలిగియున్నామని ఈ వాక్యము చెప్పుచున్నది.
జ.మనము సాతాను శక్తి అంతటిపై శక్తి మరియు అధికారము కలిగియున్నామని ఈ వాక్యము చెప్పుచున్నది.

## భాగము – 2

## పాఠము – 6

# విశ్వాసియొక్క అధికారము

ఆండ్రూ వోమక్

నేటి సమావేశమునందు దేవుడు మనకు విశ్వాసులుగా ఉండుటకు అనుగ్రహించిన అధికారమును గూర్చి మాటలాడాలని ఆశిస్తున్నాను. ఈ విషయమును వివరించుటకుగాను మనకు అనుగ్రహించబడిన అధికారము గూర్చి మాత్రమేగాకుండా సాతానుకు కలిగియున్న అధికారమును గూర్చికూడా మనము పరిశీలించబోవుచున్నాము. క్రైస్తవులుగా మనము మనకన్నా అధికశక్తి గలవానితో పోరాడుచున్నామనే దోరణిలో ఆలోచించుటకు నడిపింపబడుతున్నాము. గనుక మనము అతికష్టంగా ఎదుర్కోగలము అనే అభిప్రాయము కలిగియున్నాము. లేఖనము ఏ మాత్రము ఆ విధంగా బోధించుట లేదు. ఎఫెసీ 6:12 లో చెప్పబడిన విధంగా, "ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము." నిజముగా సాతాను అనువాడు ఉనికి కలిగియున్నాడు. వాడు మనము నిత్యము నిర్వహణానుసంబంధాలు కలిగియుండు ప్రధానులపైనను మరియు అధిపతులపైనను అధికారము గలవాడు. అయితే ఈ వచనమునకు ముందు భాగమునందు మనము అపవాది తంత్రములను ఎదిరించుటకు దానికి విరోధముగా నిలువబడవలయునని చెప్పుచున్నది. మనలను ఎదిరించుటకు సాతాను కలిగియున్న ఏకైక శక్తి మోసగించడమే. వాడికి మనలను జయించుశక్తి లేదు.

ఆదికాండము 3వ అధ్యాయమునందు ఆదాము మరియు హవ్వలకు కలిగిన తొలిశోధనను మనము చూస్తే సాతాను ఏదో ఒక గొప్ప బల(గ)ముతో రాలేదు. దృష్టాంతము కొరకు ఏ ఏనుగులోను లేదా మమ్మోతు వంటి భీకరాకారపు జంతువులోనో చొరబడి వచ్చి ఆదాము తలమీద కాలుపెట్టి, "నన్నే సేవించండి లేదంటే అని అనుటకు బదులుగా దేవుడు సృష్టించిన ప్రాణియగు సర్పములో చొరబడి వచ్చాడు. యుక్తిగల అను పదమునకు కుయుక్తిగల మోసపూరిత స్వభావముగల, లేక జిత్తులమారియైన అను అర్థము కలదు. ఈ విధంగా సాతాను సర్పముద్వారా వచ్చుటకు కారణము వాడికి ఆదాము మరియు హవ్వలను బలవంతపెట్టు శక్తి లేనివాడు కావడమే. వాడు కేవలము మోసము మాత్రమే చేయగలడు. వాడు దేవుని స్వభావమునకు మరియు గుణగణములకు విరుద్దముగా వచ్చి ఆయనను గూర్చి దేవుడు నిజముగా మిమ్మును ప్రేమించుట లేదు, ఆయన మీకు విషయములను మరుగుపరచుచున్నాడు అని చెప్పాడు. ఆదాము మరియు హవ్వలు దేవునికి విరోధముగా పాపము చేయుటకు వాడు మోసమును ఉపయోగించాడు. వారు సర్వాధికారములు కలిగియుండినవారు, అయినను సాతాను ఆ విధముగా చేయుటకు కారణము వాడికి దేవుని ఎదిరించేశక్తి లేకపోవుటయే.

ఇంకా చెప్పుటకు మరెన్నో విషయములు కలవు కాని లోతుగా వెళ్ళుటకు నాకు సమయము లేదు. అయితే నేను విశ్వాసియొక్క అధికారమును గూర్చి ఆశక్తి గలిగి పరిశీలించగోరుచున్నాను. మీరొక విషయము గుర్తించాలి, సాతానుకు మిమ్మును జయించుటకు వానికిగల శక్తి శూన్యము అనగా అసలు శక్తి లేదు. వాడొక జయింపబడిన లేక పరాజయానికి గురైన శత్రువు. వాడు నిన్ను ఎదుర్కొనుటకు నీకు వ్యతిరేకముగా వానికున్న శక్తి అబద్దము మరియు మోసకారితనమే. నీ జీవితము ఒకవేళ పతనమైయుండినట్లయితే నీవు "ఈ తూటాలను నా వైపు కాల్చుచున్నవాడు సాతానే" అని నీవు చెప్పేవాడివి. అయితే వాడిచేతికి ఆయుధములు అందజేయువాడవు నీవే. వాడి అబద్దములకు మరియు మోసమునకు స్పందించువాడవు నీవే. ఆ విధముగా చేయనియెడల నీకు విరోధముగా దాడి చేయుటకు వాడు బలము కలిగియుండేవాడు కాదు. 2 కొరింథీ 10:3–5 వచనములలో చెప్పబడినదేమనగా, "మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము. మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి. మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తు లోబ–

డునట్లు చెరపట్టి..." ఈ లేఖనములు మీ పోరాటమునకు సంబంధించిన ఆయుధములను గూర్చి చెప్పుచున్నవి. మరియు పేర్కొనబడిన ప్రతి ఆయుధము కూడా మీ మనస్సుకు సంబంధించినది. ఆలోచనలతో నిర్వహించబడునది. మోసము ద్వారానే తప్ప సాతానుకు మిమ్ములను ఏమి చేయుటకైనను శక్తిలేదు.

నేను కొన్ని విషయములను త్వరగా సంగ్రహముగా తెలుపగోరుచున్నాను. అదియందు దేవుడు సర్వశక్తిమంతుడు ఆయన అన్ని అధికారాలు కలిగినవాడు. సర్వ అధికారము మరియు శక్తి దేవునినుండియే కలుగును ఎందుకనగా ఆయన ఒక్కడు మాత్రమే తనయందు శక్తిగల్గినవాడు. సమస్తమును ఆయన చేత ఇవ్వబడినది. ఆయన భూమ్యాకాశములను సృష్టించినప్పుడు ఆయన సర్వశక్తిని అధికారమును కలిగియుండెను. అయితే ఆదికాండము 1:26 నందు దేవుడు ఆదామును మరియు హవ్వను సృష్టించినప్పుడు ఆయన "..... సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతిజంతువును ఏలుదురు గాక....." అనెను. దీనిని "ఆకాశములు యెహోవా వశము భూమిని ఆయన నరులకిచ్చియున్నాడు...." అని చెప్పుచున్న కీర్తన 115:16 తో పోల్చి చూడండి. సర్వసృష్టికి దేవుడు ప్రతిదానిమీదను యజమానునిగా హక్కు కలిగియున్నాడు. అయితే ఆయన భూమిపై ఏలుబడిని లేక అధికారమును భౌతికమైన మానవునికి అనుగ్రహించాడు. సాతానుకు భూమిని ఏలుటకు గాని పరిపాలించుటకు గాని ఏవిధమైన హక్కు ఎన్నటికినీ లేదు. వాడు మానవుని మోసగించి పాపము చేయించుట ద్వారా దానిని పొందాడు. దేవుడు ఆ అధికారాన్ని మానవులకిచ్చాడు. అయితే మానవుడు పడిపోయినప్పుడు దేవుడు తనకు అనుగ్రహించిన అధికారమును సాతానుకు లోబరిచాడు. దేవుడు ఎప్పుడుకూడా మనుష్యుని అణగద్రొక్కుటకు గాని, భూమిని ఏలుటకు గాని సాతానుకు శక్తి లేక అధికారము ఇవ్వలేదు.

సాతాను లోకమునకు దేవుడైయున్నాడు అని లేఖనములు చెప్పుచున్నవి, గాని అది దేవుడు వానిని లోకమునకు దేవుడుగా చేసినందునకాదు. దేవుడు మానవునికి పై స్థాయిలో సాతానును ఎన్నడు ఉంచలేదు. ఆయన ఈ భూమిమీద మానవునికి ఏలుబడిని, అధికారమును అనుగ్రహించాడు. ప్రజలు దేవుడు తమకు అనుగ్రహించిన అధికారమును సాతానుకు లోబరుచుట అనునది ఒక్కటే వారిని సాతాను అణిచివేయుటకు దౌర్జన్యము చేయుటకు లేదా సమస్యలను సృష్టించుటకు గల కారణమైయున్నది. ఇదే దేవుని ఎదుట ఒక నిజమైన సమస్యగా నులుస్తుంది. ఎందుకనగా ఆయన ఆత్మయై యున్నాడు. ఆయనయే భౌతికముగా నరులైయున్నవారికి భూమిని ఏలుటకు అధికారమును అనుగ్రహించాడు. భౌతికంగా శరీరము కలిగియున్న వారికి మాత్రమే ఏలుటకు అధికారమును మరియు శక్తిని సాధన చేయువారౌతారు.

సాతాను మనయొద్దకు వచ్చి మన అధికారమును వాడికి లోబరచుకుంటాడు. వాడు శరీరములను ఆస్పదము చేసికొనుటకు అది ఒక్కటే కారణమైయున్నది. దయ్యములు ఒక శరీరము కలిగియుండాలని భౌతిక శరీరమును కలిగియుండి దానిని ఉపయోగించువరకు సాతాను ఏ పనియు చేయజాలడని లేఖనములయందు కలదు. ఎందుకనగా దేవుడు ఆత్మయైయుండి భౌతికమైన మానవునికి అధికారమును అనుగ్రహించుట అనునది మరొకరకంగా చూస్తే తన చేతులను తానే కట్టిపడిపేసినట్లుగా అయ్యింది. అందుకు దేవుడు శక్తి, అధికారము, కలిగియుండకపోవడము కాదుగాని ఆయన నీతిన్యాయములు గలవాడగుటయే కారణము. ఆయన తన వాక్కుద్వారా యధార్థపరుడైయుండి, నరమాత్రులైనవారికి అధికారమును అనుగ్రహించాడు. ఆయన "నేను ఆశించిన విధానము ఇదికాదు. సమయము అయిపోయింది, ఆపండి, మనం తిరిగి ప్రారంభిద్దాం" అని చెప్పి దానిని వెనుకకు తీసికొనలేడు. దేవుడు తన మాటకు తానే కట్టుబడియున్నాడు. చరిత్రలో మొత్తములో ఆయన తాను కార్యము చేయుట కొరకు ఎవరో ఒకరికొరకు కనిపెట్టుచునేయున్నాడు. అయితే మానవులందరూ నీతిమాలినవారై తమను తామే సాతానుకు లోబరుచుకొంటున్నారు. కనుక దేవుడేమి చేయగలడు?

చివరికి దేవుడే స్వయముగా భూమిమీదకు ఒక నరునిలా వచ్చాడు. దీనిని మీరు అర్థము చేసికొన్నప్పుడు చాలా అద్భుతమైన విషయము. ఎందుకనగా అపవాది ఇప్పుడు గొప్ప చిక్కులో పడ్డాడు. వాడు మనుష్యులకివ్వబడిన అధికారమును ఉపయోగించుకొనుచున్నాడు. సమస్యను పరిష్కరించుటకు దేవుడు నేరుగా జోక్యము కలిగించుకోలేకపోయాడు. ఎందుకంటే మానవుడు తన ఇష్టపూర్వకముగా న్యాయబద్ధముగా తనకు దేవుడు అనుగ్రహించిన అధికారమును సాతానుకు లోబరిచాడు. సాతాను తాను చేసిన దానిని బట్టి దోషియైయున్నాడు. అయితే మానవుడు తమకు ఇవ్వబడిన అధికారమును వానికి అప్పగించుట ద్వారా వాడికి అధికారమును కట్టబెట్టాడు. అయితే ఇప్పుడు దేవుడే వచ్చాడు మరియు ఆయన ఆత్మ స్వరూపిగానేయుండక నరమాత్రునిలా భౌతిక శరీరమైయున్నాడు. ఇదే అపవాదిని దుస్థితిలోనికి పడవేసింది. ఎందుకనగా దేవుడు మాత్రమే పరలోకమందు అధికారము గలవాడై నరరూపికావడం వల్ల ఆయనకు భూమిమీదకూడా అధికారము వచ్చింది. యోహాను 5:26–27 నందు యేసు చెప్పినదేమనగా "తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో

అలాగే కుమారుడును తనంతటతానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. మరియు ఆయన మనుష్యకుమారుడు గనుక తీర్పుతీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను." ఆయన తన భౌతిక దేహమును గూర్చి మాటలాడుచున్నాడు.

యేసు వచ్చి దేవుడు అనుగ్రహించిన అధికారమును సాధనం చేసాడు. అపవాది ఆయనను శోధించాడు కాని ఆయన ఎప్పుడూ లొంగలేదు. ప్రతిపోరాటములోను ఆయన చేతిలో సాతాను ఓడిపోయాడు. యేసు మన పాపములను భరించాడు. వాటికొరకు మరణించి పాతాళమునకు వెళ్లి తిరిగిలేచిన తరువాత మత్తయి 28:18 నందు "....పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది." అని అన్నాడు. మానవుడు దుర్వినియోగము చేసినట్టి మానవులకు దేవుడు అనుగ్రహించిన అధికారమును యేసు తిరిగి సాధించాడు. శరీరధారియైన దేవుడుగా యేసు ఇప్పుడు పరలోకమునందును భూమిమీదను అధికారము గలవాడైయున్నాడు. ఆ తరువాతనే ఉన్న వచనమునందు "మీరు వెళ్లి ఈ కార్యములు చేయుడి" అని ఆయన అన్నాడు, అంటే "నాకు పరలోకమందును భూమిమీదను సర్వాధికారము కలదు. నేను దానిని మీకు పంచి ఇచ్చుచున్నాను." అని చెప్పుచున్నాడు. ఎట్లున్నను, ఈసారి విశ్వాసులమైన మనకు దేవుడు తిరిగి అనుగ్రహించిన అధికారము భిన్నత్వముగలది, అది మనకును మరియు యేసు ప్రభువునకు మధ్యగల ఉమ్మడి అధికారమైయున్నది. అది అధికారము భిన్నత్వము గలది, అది మనకు ఒంటరిగా ఇవ్వబడలేదు. వారు ప్రాథమికముగా నిరీక్షణలేనివారైయుండి, సాతాను వారిని అణచివేయుటకు వీలు కల్పిస్తూ ఆ అధికారమును అప్పగించియుండిరి, అయితే నేడు మన అధికారము యేసుక్రీస్తుతో పంచుకోబడింది. అది ధనమును పొందుట కొరకు చెక్ మీద సంతకములు అవసరమైయున్న సంయుక్తఖాతా వంటిదైయున్నది. మన అధికారము యేసుతో పంచుకోబడింది. మరియు ఆయన అధికారము సంఘముతో పంచుకోబడినంది.

మనము వైఫల్యము చెందినా దేవుడు ఈ అధికారమును సాతానుకు ఎన్నటికి రాసివ్వబోవడంలేదు. మీరు ఏ విషయంలో స్వచ్ఛందంగా వానికి లొంగిపోతారో ఆ విషయములో తప్ప మరి ఏ విషయములోను వాడు మిమ్మును మోసపుచ్చు సామర్థ్యము కలిగినవాడు కాడు. మీరు మీ జీవితములో వానికి అధికారము ఇవ్వవచ్చు అందుకు మీరే వ్యక్తిగతంగా బాధపడాలి. అయితే మానవునికి దేవుడు అనుగ్రహించిన అధికారము తిరిగి ఎప్పటికినీ సాతానుకు అందించబడదు. అది ఇప్పుడు మనకును ప్రభువైన యేసుకును మధ్య పంచబడింది మరియు ఏమి జరిగినను ఆయన నమ్మదగినవానిగా మిగిలిఉంటాడు. ఆ అధికారము మరియు శక్తి గలవారు మీరేయని మీరు గుర్తించుకోవాలి. సాతాను మీ తలంపులమీద దాడి చేస్తాడు. అయితే మీరు మీ ఆలోచనలమీద పట్టు సాధించగలిగే ఆయుధములను గలవారైయున్నారు. సాతాను మిమ్మును అణచివేయుట శరీరరీతిగా తప్పు. అయితే మీరు స్వస్థతను గురించి చెప్పుచున్న లేఖనము కనుగొని మీరు ఏమి చెప్పుచున్నదో గుర్తించగలవారైయుండాలి. యోహాను 8:32 చెప్పునదేమనగా, "అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును....." శక్తి అధికారములు గలిగినవారు మీరు ఒక్కరే. దేవుడు మీకు అనుగ్రహించాడు, మీరు ఇంకను మీ ఆలోచనలమీద పట్టు కలిగియుండకపోవుటయే మీరు దానిని సాధన చేయుటనుండి తప్పించువిషయమైయున్నది. మీరు మీ మనస్సును నూతన పరచుకొని గ్రహింపు కలిగినవారై మీరు కలిగియున్న ఆత్మీయ ఆయుధములను మీరిప్పటివరకు ఉపయోగించలేదు. శక్తి మరియు అధికారము నొందినవారు మీరేనని తెలిసికొనుటకు అదెంతో ప్రోత్సాహకరం.

మీరందరు ఈ విషయాలను గ్రహించి వీటిని గురించి ధ్యానించాలని, సాతానును వణికించెడి వారు మీరే అన్న నిజాన్ని దేవుడు మీకు ప్రత్యక్షపరచునట్లు నేను ప్రార్థించుచున్నాను. మీరు సాతానును చూచి బెదరకూడదు ఎందుకనగా దేవుడు అనుగ్రహించిన శక్తిని మరియు అధికారమును కలిగియున్నవారు మీరు మాత్రమే. మీరు అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును (యాకోబు 4:7).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. ఆదికాండము 3:1 చదువుము. సాతాను ఉనికి ఉంది. అయితే నిజమైన శక్తి వాడు మనలను మోసగించుటకు సామర్థ్యము గలవాడైయున్నాడు. సర్పము (దుష్టుడు) హవ్వను ఏమని ప్రశ్నించాడు?
జ.

2. ఆదికాండము 3:1 చదువుము. సాతాను కుయుక్తిని ఎంచుకున్నాడని నీవు ఎందుకు భావించుచున్నావు?
జ.

3. ఆదికాండము 1:26–28 చదువుము. మానవునికి తన అధికారమును ఎవరు ఇచ్చారు?
జ.

4. కీర్తనలు 8:4–8 చదువుము. దేవుడు ఏ విధముగా మనుష్యుని సృష్టించాడు?
జ.

5. 2 కొరింథి 4:4 చదువుము. ఈ లేఖనము ఏమి జరిగిందని సూచించుచున్నది?
జ.

6. మత్తయి 4:8–9 చదువుము. ఈ వచనములు ఈ విషయాన్ని బలపరచుచున్నాయా?
జ.

7. మత్తయి 28:18 చదువుము. యేసు మరణపునరుత్థానముల తరువాత పరలోకమందును భూమిమీదను ఎవరికి సర్వాధికారము కలదు?
జ.

8. మత్తయి 28:18–19 చదువుము. ఈ వచన భాగము ప్రకారము అధికారము ఎవరికి ప్రాతినిధ్యము నిచ్చుచున్నది?
జ.

9. ఎఫెస్సీ 1:19 చదువుము. దేవునియొక్క ఎడతెగని బలాతిశయము ఎవరికొరకు ఉద్ధేశించబడినది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

ఆదికాండము 3:1 – దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో –ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను.

ఆదికాండము 1:26 – దేవుడు –మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను.

కీర్తనలు 8:4–8 – (4) నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? (5) దేవునికంటే వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు మహిమాప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. (6) నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు. (7) గొర్రెలనన్నిటిని, ఎడ్లనన్నిటిని అడవి మృగములను ఆకాశపక్షులను సముద్ర మత్స్యములను (8) సముద్రమార్గములలో సంచరించువాటినన్నిటిని వాని పాదములక్రింద నీవు ఉంచియున్నావు.

2. కొరింథి 4:4 – దేవుని స్వరూపమైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

మత్తయి 4:8–9 – (8) మరలా అపవాది మిగుల యెత్తయిన ఒక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి (9) –నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసినయెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా...

మత్తయి 28:18 – అయితే యేసు వారియొద్దకు వచ్చి –పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

మత్తయి 28:19 – కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు...

ఎఫెస్సీ 1:19 – ...ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమస్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానము ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

## జవాబులు

1. ఆదికాండము 3:1 చదువుము. సాతాను ఉనికి ఉంది. అయితే నిజమైన శక్తి వాడు మనలను మోసగించుటకు సామర్థ్యము గలవాడైయున్నాడు. సర్పము (దుష్టుడు) హవ్వను ఏమని ప్రశ్నించాడు?
జ.దేవుని మాటను, దేవుడు చెప్పాడా?

2. ఆదికాండము 3:1 చదువుము. సాతాను కుయుక్తిని ఎంచుకున్నాడని నీవు ఎందుకు భావించుచున్నావు?
జ.వాడు వారిని బలవంతముగా అవిధేయులుగా చేయజాలడు. వారు వారి అధికారమును వదిలిపెట్టుటకు వారిని మోసగించవలసివచ్చింది.

3. ఆదికాండము 1:26–28 చదువుము. మానవునికి తన అధికారమును ఎవరు ఇచ్చారు?
జ.దేవుడు

4. కీర్తనలు 8:4–8 చదువుము. దేవుడు ఏ విధముగా మనుష్యుని సృష్టించాడు?
జ.ఆయన (దేవుడు) తన హస్తకృతములైన ప్రతి పనిమీద అధికారముండునట్లు

5. 2 కొరింథి 4:4 చదువుము. ఈ లేఖనము ఏమి జరిగిందని సూచించుచున్నది?
జ.సాతాను మానవుని అధికారమును పొందుకొని ఈ లోక దేవతగా మారాడని (ఈ వ్యవస్థ లేదా ఈ యుగమునకు చెందిన)

6. మత్తయి 4:8–9 చదువుము. ఈ వచనములు ఈ విషయాన్ని బలపరచుచున్నాయా?
జ.అవును

7. మత్తయి 28:18 చదువుము. యేసు మరణపునరుత్థానముల తరువాత పరలోకమందును భూమిమీదను ఎవరికి సర్వాధికారము కలదు?
జ.యేసు ప్రభువుకు

8. మత్తయి 28:18–19 చదువుము. ఈ వచన భాగము ప్రకారము అధికారము ఎవరికి ప్రాతినిధ్యము నిచ్చుచున్నది?
జ.విశ్వాసికి

9. ఎఫెస్సీ 1:19 చదువుము. దేవునియొక్క ఎడతెగని బలాతిశయము ఎవరికొరకు ఉద్దేశించబడినది?
జ.విశ్వసించుచున్న మనకొరకు

# భాగము – 2

## పాఠము – 7

# ప్రాయశ్చిత్తబలిలో స్వస్థత కలదు

ఆండ్రూ వోమక్

ఈనాటి సమావేశము స్వస్థతను గురించి మరియు అది యేసు ప్రభువు ఈపాటికే వెలయిచ్చి కొనిన దానియందు ఎలా భాగమైయున్నదో తెలిసికొనుటకొరకైనది. మార్కు 2వ అధ్యాయము మరియు లూకా 5 వ అధ్యాయములయందు అనేకులు కూడియున్న ఇంటియందు బోధించుచుండగా ఆయన కూర్చొనియుండిన చోటుకు ఒక పక్షవాయువు గలవానిని ఇంటిపైకప్పుగుండా అతని స్నేహితులు పోవిడిచారు. మరియు యేసు అతనియందు కనికరము గలవాడై స్వస్థపరిచాడు. మత్తయి 8:14–16 నందు యేసు ప్రజలను స్వస్థపరచుచున్న తదుపరి బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది, "తరువాత యేసు పేతురింటిలో ప్రవేశించి, జ్వరముతో పడియున్న అతని అత్తను చూచి ఆమె చెయ్యిముట్టగా జ్వరమామెను విడిచెను; అంతట ఆమె లేచి ఆయనకు ఉపచారము చేయసాగెను. సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయనయొద్దకు తీసుకొనివచ్చిరి. 17 వ వచనమునందు ఈ సంభవమునకు కారణము చెప్పబడినది. "ఆయన మాటవలన దయ్యములను వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను." అందువలన –ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబడినది నెరవేరెను." ఈ సంఘటనయందు యేసు అనేకులను స్వస్థపరచుచుండెను మరియు ప్రత్యేకించి దీనికి గల నేపథ్యమును యెషయా 53:3–5 నుండి ఎత్తి చూపబడినది. "అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులందరివలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి. నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."

ఇవి శక్తివంతమైన లేఖనభాగములు. కొందరు వీటిని తీసుకొని "ఒక్క నిమిషమాగండి, ఇవి ఆత్మీయ గ్రహింపుతో చెప్పబడియున్నాయి" అని అంటారు. నేను పోషింపబడిన సంఘము భౌతికమైన శరీర సంబంధమైన స్వస్థతను విశ్వసించదు. వారు ఇటువంటి లేఖనములను తీసుకొని దానికి ఆత్మీయతను అద్ది మనము భావోద్వేగములలో గాయపరచబడుచున్నామని మనము ఎప్పుడైతే మన ప్రభువుకు సమర్పించుకుంటామో, అప్పుడు ఆయన మనలను స్వస్థపరుస్తాడని బోధిస్తారు. యేసు మీ భావోద్వేగాల పరంగా మిమ్మును స్వస్థపరచగలడు అన్నది నిజమే కాని ఈ లేఖనములు భౌతిక సంబంధమైన శరీర స్వస్థతలను గురించి చెప్పుచున్నాయి. మత్తయి 8:17 నందు చెప్పబడినట్లుగా మనము ఇదివరకే చదువుకున్న యెషయా చేత పలుకబడిన "అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" అను ప్రవచనమునకు నెరవేర్పుగా ఈ స్వస్థతలు సంభవించాయని చెప్పబడుచున్నది. ఆయన తానే మన వ్యసనములను రోగములను భరించెనని ఇది చెప్పుచున్నది. ఇది భౌతికమైన రోగములు, గాయములు మరియు వేదనలను గురించి చెప్పుచున్నది. మనము ఆయన పొందిన దెబ్బలచేత స్వస్థపరచబడ్డామనే ప్రవచనము నెరవేర్చుటకు యేసు ప్రజలను భౌతికంగా స్వస్థపరచును.

బైబిల్ ఇంకా 1 పేతురు 2:24 నందు "మనము పాపముల విషయమై చనిపోయి, నీతిమంతులమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరుఉ స్వస్థత నొందితిరి." అని చెప్పుచున్నది. ఇది భూతకాల క్రియారూపమై యున్నది. యేసు ప్రభువు వచ్చాడు, మరియు మీ భౌతిక శరీరాల స్వస్థతాకార్యము ఆయన రాకడలోని ఒక భాగమైయున్నది. ఆయన మీ పాపములను క్షమించుటకు కూడా వచ్చాడను సత్యమును నేను తక్కువ చేయడము లేదు. పాపక్షమాపణ

అనునది మిగతా వాటన్నిటికన్నా ముఖ్యమైనదై ప్రవేశ ద్వారమువంటిదై యున్నది. అయితే కేవలము మీ పాపములను క్షమించుటకొరకు మాత్రమే రాలేదు, ఆయన మీ శరీరము స్వస్థపరచుటకు కూడా వచ్చాడు. క్రొత్తనిబంధన–లోని గ్రీకు భాషయందు వ్రాయబడిన పదము రక్షణకొరకు "సోజో (గనీళినీ)" అని వ్రాయబడింది. భిన్నమైన అనేక విషయములతో కూడుకొనినదై అన్నిటికిని అన్వయింపబడునట్టి పదముగా ఉన్నది. అయితే మీరు పరిశీలించిన–ట్లయితే ఆ పదము "స్వస్థతపొందు" అను పదముగా తర్జుమా చేయబడినట్లు గమనించవచ్చు. యాకోబు 5:14–15 చెప్పునదేమనగా "మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థన చేయవలెను. "రక్షణ" అను పదము గ్రీకు భాషయందు "సోజో (గనీళినీ)" అను పదమైయున్నది. మరియు భౌతికముగా తమ శరీరములయందు కలిగిన రోగములకు స్వస్థత పొందుటను గూర్చి ఇది చెప్పుచున్నది. ఇదే పదము క్రొత్తనిబంధనయందు వందలపర్యాయములు పాపక్షమాపణగా తర్జుమా చేయబడినది మరియు స్వస్థపరచబడుట అను పదముగా కూడా తర్జుమా చేయబడినది.

మత్తయి 10 వ అధ్యాయమునందు యేసు తన శిష్యులను బయటకు పంపునప్పుడు రోగులను స్వస్థపరచుడి, కుష్ఠరోగులను శుద్ధి చేయుడి, చనిపోయిన వారిని లేపుడి, దయ్యములను వెళ్లగొట్టుడి మరియు వారికి సువార్త ప్రకటించుడి అని ఆజ్ఞాపించాడు. సువార్తను వారికి ప్రకటించుడి అని చెప్పిన ప్రాధాన్యత స్థాయిలోనే రోగులను స్వస్థపరచమని, కుష్ఠరోగులను శుద్ధిచేయమని, దయ్యములను వెళ్లగొట్టుమని ఆయన చెప్పాడు. మీ పాపములు క్షమించుటలో బాటుగా స్వస్థపరచుట కూడా ఆయన మీ జీవితములోనికి వచ్చాడు.

అదే విధముగా మీరు పాపమును చేయుటద్వారా మీరు ఏదో నేర్చుకోవాలని ప్రభువు ఆశించుచున్నాడని మీరు ఎన్నడూ తలంచరాదు. ఆయన మీరు రోగములతో బ్రతకాలని ఎన్నడూ కోరలేదు. మీ జీవితమునందు కలుగు రోగములకు దేవుడు కర్త కాదు. కొన్ని సందర్భాలలో ప్రజలు "మంచిది, ఈ రోగము నాకు ఆశీర్వాదకరమైనది ఎందుకనగా అది నన్ను ప్రభువు పైపునకు మరలించింది" లాంటివి చెప్పుచుంటారు. అది సత్యమే, సంకటసమయములోనే ప్రజలు దేవునిపైపునకు మరలుచుంటారు. అయితే మీకు బుద్ధి చెప్పడం కోసం ఆయన రోగములను పంపడు. మీరు పాపములో ఉండుట వలన ఏమైనా నేర్చుకోగలరా? మీరు వ్యభిచరించుటవలననో లేదా పురుషసంభోగము వల్లనో జబ్బుపడితే మీ జీవన విధానము తప్పు అని మీరు నేర్చుకోగలరా? ఖచ్చితంగా నేర్చుకోవచ్చు కాని మీరు ఆలాంటి జీవిత విధానంలో బ్రతకాలన్నది దేవుని ఉద్దేశ్యము కాదు. పాపము చేయుటద్వారా మీరు నేర్చుకోగలిగినప్పటికీ ఆయన మీ జీవితములో పాపమును ఉంచలేదు. అయినా మీరు మీ తలను గోడకేసి బాదుకొని అది చేయదగిన పనికాదు అని మీరు నేర్చుకోవచ్చు. మీరు ప్రతివిషయమును కఠినమైన దెబ్బలద్వారా నేర్చుకోవలసిన పనిలేదు. మిమ్మును విధేయులుగా చేయుట కొరకో లేదా మీకు ఏదో నేర్పుట కొరకో దేవుడు మీ జీవితమందు రోగములను ఉంచడు. యేసు మీ పాపములను బట్టి మిమ్మును క్షమించుటకును మరియు మీ రోగములను బట్టి మిమ్మును స్వస్థపరచుటకొరకును మరణించాడు. ఆయన తనకు తానే మీ పాపములను తన శరీరమునందు భరించాడు మరియు ఆయన పొందిన దెబ్బలచేత మీకు స్వస్థత కలిగియున్నది.

దేవుని అద్భుతమైన దైవిక స్వస్థత మనకు అందరికి లభ్యమై యేసు మరణము ద్వారా ఉత్పన్నమైన పాపక్షమాపణలో ఒక భాగమైయున్నది. మీరు మీ స్వస్థతను పొందుకోకుండా ఉంటే దేవుడు మీ పట్ల ముభావముగా ఉన్నాడని అర్థము కాదు. దేవుని ప్రేమించుటకొరకు మీరు స్వస్థపరవబడవలసిన అవసరం లేదు. స్వస్థతను నమ్మకపోయినా మీరు మీ హృదయపూర్వకముగా దేవుని ప్రేమించగలిగినట్లయితే పరలోకమునకు వెళ్లగలరు. నిజానికి ఆరోగ్యవంతులుగా ఎలా నడుచుకోవాలో మీకు తెలియకపోయినందున చాలా త్వరగా అక్కడికి అనగా పరలోకానికి చేరుకోవచ్చు.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 8:16–17 చదువుము. యేసు ఎంతమంది ప్రజలను స్వస్థపరచాడు?
జ.

2. యెషయా 53:3–5 చదువుము. ఈ వచనములు ఏ విధమైన స్వస్థతను గూర్చి చెప్పుచున్నవి?
జ.

3. మత్తయి 8:17 చదువుము. మన రోగములను మరియు బలహీనతలకు ఏమి సంభవించినది?
జ.

4. 1 పేతురు 2:24 చదువుము. యేసు మనకొరకు చేసిన ఏ రెండు విషయములను గూర్చి ఈ వచనము చెప్పుచున్నది?
జ.

5. యాకోబు 5:14–15 చదువుము. 15 వ వచనములోని "పాప క్షమాపణ పొందుట" అను పదము "విడుదల పొందుట, కాపాడబడుట, స్వస్థత పొందుట, భద్రము చేయబడుట, సంపూర్ణత్వము పొందుట" అను పదములుగా అనువదింపబడిన గ్రీకు పదమైన "సోజో" అయి ఉన్నది. ఇదే పదము బైబిల్ నందలి పాపక్షమాపణ అను పదమును సూచించునదైయున్నది. పాపక్షమాపణ అను గ్రీకు పదనిర్వచనమునకు ఈ వచనము ప్రకారము పాపక్షమాపణకు ఏమి జతపరచబడినది?
జ.

6. మత్తయి 10:7 చదువుము. యేసు తన శిష్యులను వెలుపలికి పంపినప్పుడు ఆయన తన శిష్యులతో ఏమని చెప్పమనెను?
జ.

7. మత్తయి 10:8 చదువుము. వారు ఏమి చేయవలెనని యేసు వారితో చెప్పెను?
జ.

8. మార్కు 16:15 చదువుము. యేసు తన శిష్యులను ఏమి  చేయవలెనని చెప్పెను?
జ.

9. మార్కు 16:16 చదువుము. సువార్తను అంగీకరించువారు ఏమి చేయవలెను?
జ.

10. మార్కు 16:17 చదువుము. విశ్వాసిని అనుసరించు సూచనలు ఏవి?
జ.

11. మార్కు 16:18 చదువుము. విశ్వాసిని అనుసరించుఇ ఇతర సూచనలు ఏవి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మత్తయి 8:16–17 – (16) సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయనయొద్దకు తీసుకొనివచ్చిరి. (17) ఆయన మాటవలన దయ్యములను వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన –ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబ–డినది నెరవేరెను.

యెషయా 55:3–5 (3) అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులందరివలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి. (4) నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. (5) మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.

మత్తయి 8:17 – ఆయన మాటవలన దయ్యములను వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన –ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబడినది నెరవేరెను.

1 పేతురు 2:24 – మనము పాపముల విషయమై చనిపోయి, నీతిమంతులమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరుఁ స్వస్థత నొందితిరి.

యాకోబు 5:14–15 (14) చెప్పునదేమనగా "మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థన చేయవలెను.(15) విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.

మత్తయి 10:7 – వెళ్లుచు –పరలోకరాజ్యము సమీపించియున్నదని ప్రకటించుడి.

మత్తయి 10:8 – రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి.

మార్కు 16:15 – మరియు –మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

మార్కు 16:16 – నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.

మార్కు 16:17 – నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు,

మార్కు 16:18 – పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

**జవాబులు**

1. మత్తయి 8:16–17 చదువుము. యేసు ఎంతమంది ప్రజలను స్వస్థపరచాడు?
జ.ఆయనయొద్దకు వచ్చిన వారినందరిని

2. యెషయా 53:3–5 చదువుము. ఈ వచనములు ఏ విధమైన స్వస్థతను గూర్చి చెప్పుచున్నవి?
జ.అన్ని విధములైన స్వస్థతల గురించి (భౌతిక స్వస్థతలతో కలిపి)

3. మత్తయి 8:17 చదువుము. మన రోగములను మరియు బలహీనతలకు ఏమి సంభవించినది?
జ.యేసు వాటిని భరించెను.

4. 1 పేతురు 2:24 చదువుము. యేసు మనకొరకు చేసిన ఏ రెండు విషయములను గూర్చి ఈ వచనము చెప్పుచున్నది?
జ.ఆయన మన పాపములను తన శరీరముమీద మోసికొనెను మరియు మన స్వస్థత కొరకు దెబ్బలను భరించెను.

5. యాకోబు 5:14–15 చదువుము. 15 వ వచనములోని "పాప క్షమాపణ పొందుట" అను పదము "విడుదల పొందుట, కాపాడబడుట, స్వస్థత పొందుట, భద్రము చేయబడుట, సంపూర్ణత్వము పొందుట" అను పదములుగా అనువదింపబడిన గ్రీకు పదమైన "సోజో" అయి ఉన్నది. ఇదే పదము బైబిల్ నందలి పాపక్షమాపణ అను పదమును సూచించునదైయున్నది. పాపక్షమాపణ అను గ్రీకు పదనిర్వచనమునకు ఈ వచనము ప్రకారము పాపక్షమాపణకు ఏమి జతపరచబడినది?
జ.స్వస్థత

6. మత్తయి 10:7 చదువుము. యేసు తన శిష్యులను వెలుపలికి పంపినప్పుడు ఆయన తన శిష్యులతో ఏమని చెప్పమనెను?
జ.పరలోకరాజ్యము సమీపించియున్నదని

7. మత్తయి 10:8 చదువుము. వారు ఏమి చేయవలెనని యేసు వారితో చెప్పెను?
జ.రోగులను స్వస్థపరచమని, చనిపోయినవారిని లేపమని మరియు దయ్యములను వెళ్లగొట్టుమని

8. మార్కు 16:15 చదువుము. యేసు తన శిష్యులను ఏమి చేయవలెనని చెప్పెను?
జ.సర్వలోకమునకు వెళ్లి ప్రతి ఒక్కరికి సువార్త ప్రకటించుమని

9. మార్కు 16:16 చదువుము. సువార్తను అంగీకరించువారు ఏమి చేయవలెను?
జ.నమ్మి బాప్తిస్మము పొందవలెను.

10. మార్కు 16:17 చదువుము. విశ్వాసిని అనుసరించు సూచనలు ఏవి?
జ.వారు దయ్యములను వెళ్లగొట్టుదురు మరియు భాషలతో మాటలాడుదురు.

11. మార్కు 16:18 చదువుము. విశ్వాసిని అనుసరించుఇ ఇతర సూచనలు ఏవి?
జ.వారు రోగులమీద చేతులుంచినప్పుడు రోగులు స్వస్థపరచబడుదురు.

# భాగము – 2

## పాఠము – 8
# స్వస్థతకు ఆటంకములు
### ఆండ్రూ వోమక్

మన గత పాఠములలో స్వస్థత దేవుని చిత్తమని మరియు ఆ స్వస్థత ప్రాయశ్చిత్తబలిలోని భాగమని చెప్పాను. ఇంకా ఎన్నో చెప్పగలము అయితే మీరు లేఖనములను చూచి దానిని అంగీకరించినప్పటికీ "స్వస్థపరచబడుట దేవుని చిత్తమైతే, ఎందుకు ప్రతిఒక్కరు స్వస్థతనొందలేకున్నారు?" వంటి ప్రశ్నలెన్నో ఉదయింపజేస్తుంది. కారణాలు అనేకములున్నాయి. అయినా నేను నాకు తెలిసిన విషయాలు పైపైననే ప్రస్థావించుచున్నాను. ఒక కారణము ఏమనగా అజ్ఞానము. ఏదైనా ఒక తెలియని విషయము లేదా మీకు అర్థము కాని దానిని మీరు నిర్వహింపజాలరు. మరియు అది నా జీవితములో ఖచ్చితమైన వాస్తవమైయున్నది.

కావున నా అజ్ఞానము వల్ల అసంఖ్యాకమైన సంఘటనలు ఎన్నో జరిగాయి. మా తండ్రిగారు నాకు పన్నెండు సంవత్సరముల వయస్సు ఉన్నప్పుడు మరణించాడు, అలాగే ఇద్దరు ముగ్గురు వ్యక్తులు నా ఇరువది ఒక్క సంవత్సరముల వయస్సులోపలే నా యెదురుగానే మరణించారు, వారందరు స్వస్థపరచబడాలని వారి అందరికోసం నేను ప్రార్థన చేసే వాడిని, అయితే వారికి స్వస్థత కలుగలేదు. అది దేవుని చిత్తము కాకపోవడం వల్ల కాదుగాని నా వైపు అజ్ఞానముండుట వలనే. సంభవములు జరుగకపోవుటకు అజ్ఞానము ఒక కారణము. అయితే అది ఒక సాకు మాత్రం కాదు. అది గురుత్వాకర్షణ సిద్ధాంతము వంటిది. ఒక వ్యక్తి చెప్పవచ్చు "మంచిది" ఒక పది అంతస్తుల మేడ మీద నుండి నడిచిపోయినట్లయితే అది చావుకు దారి తీస్తుంది. ఇది నేను గ్రహించలేదు ఆ సిద్ధాంతము మీకు విరోధముగా పనిచేసి సంపూర్ణ స్వభావము మీమీద కలిగించుటకుగ్రహింపు కలిగియుండవలసిన అవసరము లేదు. ప్రజలు దేవుని నియమము పట్ల అజ్ఞానముతో ఉన్నారు. దేవుని నుండి స్వస్థత ఏవిధముగ పనిచేస్తుందో వారికి తెలియదు. కనుక అజ్ఞానము ఎంతోమంది ప్రజలను చంపుతుంది.

మనము స్వస్థపరచబడకుండునట్లు మనలను ఆటంకపరచు విషయము మరియొకటి కలదు. అది పాపము. మీరు ఈ సంగతి చెప్పినప్పుడు ప్రజలు నిజముగా కలవరపడుతారు. ఎందుకనగా వారు అన్ని రోగములు మనలో ఏదో ఒక పాపమువలన అని అన్వయించుకుంటారు, అది తప్పు. నేను చెప్పుచున్నది అది కాదు. ఒక సంఘటన యోహాను 9 వ అధ్యాయములో ఉన్నది. గ్రుడ్డివాడుగా పుట్టిన ఒక మనుష్యుని ఉద్దేశించి 2 వ వచనములో శిష్యులు అన్నారు, "బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా?" అని అడిగారు. మరోవిధంగా చెప్పాలంటే ఆ రోగమువానికి కలుగుటకు కారణము అది వాడు చేసిన పాపమా లేక వాని తల్లిదండ్రులు చేసిన పాపమా అని అడుగుచు వారు నేరుగా అతని రోగమును పాపమునకు అంటగట్టుటకు ప్రయత్నించుచున్నారు. యేసు సమాధానము ఆ పరిస్థితి ఎవరి పాపమును బట్టి కూడా కాదు. అయితే వారి పాపము నేరుగా అతనికి గ్రుడ్డితనము కలుగజేయలేదు. రోగములన్నిటికి కారణము పాపమే అని చెప్పుట సరియైనది కాదు. అలాగే రోగకారణములలో పాపము ఒకటికాదు అని చెప్పడము కూడా సరియైనది కాదు.

యోహాను 5 వ అధ్యాయమునందు యేసు బెతెస్థ కోనేటి దగ్గర ఉన్నప్పుడు జరిగిన సంఘటన ఒకటి యున్నది, ఆయన ఒక మనుష్యుని అద్భుతంగా స్వస్థపరచాడు. ఆ స్థలములో ప్రజలు అనేకులు ఉన్నారు అయినా ఒక్క వ్యక్తి మాత్రమే స్వస్థపరచబడ్డాడు. ఆ మనుష్యుడు తనను ఎవరు స్వస్థపరచాడో తనకు తెలియదని యూదులు అతనిని అడిగినప్పుడు చెప్పినట్లుగా మనకు తరువాత అదే అధ్యాయము 12 వ వచనము చూపుచున్నది. "వారు–నీ పరుపెత్తుకొని నడువుమని నీతో చెప్పినవాడెవడని వానిని అడిగిరి." 13–14 వచనాలలో "ఆయన ఎవడో స్వస్థతనొందిన వానికి తెలియలేదు; ఆ చోటను గుంపు కూడియుండెను గనుక యేసు తప్పించుకొనిపోయెను. అటు తరువాత యేసు దేవాలయములో వానిని చూచి –ఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండున–

ట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా" యేసు ఇక్కడ అతనికి సంభవించిన పక్షవాతముకన్నా పాపము మరి యెక్కువ కీడు కలుగజేయునని చెప్పాడు. ఆయన రోగముయొక్క ఫలితమును పాపమునకు కట్టిపేసాడు. ఆయన యోహాను సువార్త 9 వ అధ్యాయమునందు ఆ మనుష్యుడు గ్రుడ్డివాడుగా పుట్టుటకు ఎవరు చేసిన పాపము కూడా కారణము కాదని చెప్పాడు.

కొన్ని విషయములు కేవలం సహజంగా సంభవిస్తాయి. అయితే పాప ఫలితము సేరుగా రోగములను, వ్యాధులను లేదా సమస్యలను కలుగజేసిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి విషయాలలోకూడా వాటిని మనకు కలిగేలా చేసేవాడు దేవుడే అని భావము కాదు. ఉదాహరణకు ఒక వ్యక్తి పురుష సంయోగ జీవన విధానమును అవలంభించినచో అది ప్రకృతి విరుద్ధము. మానవ శరీరము ఆ విధంగా బ్రతుకుటకొరకు తయారు చేయబడలేదు. సంభోగ క్రియల వలన సంక్రమించే రోగాలు ఆ విధమైన జీవనశైలివలన వస్తాయి. ఈ రోగములకు దేవుడు కర్త కాడు. – అది కేవలము దాని నియమములను ఉల్లంఘించినందుకు ప్రకృతి తిరుగుబాటు, ఎందుకనగా ఆ విధముగా జీవించాలని ఏర్పరచబడలేదు. ఉదాహరణకు మీరు బయటకు పెళ్లి తినకూడని ఆహారము తిన్నట్లయితే మీ శరీరము ప్రతిస్పందిస్తుంది, దానిని దేవుడు నీకు చేయలేదు. ప్రకృతి సంబంధమైన నియమములు ప్రకృతి సంబంధమైన కారణములు ఉన్నాయి. కనుక ప్రజలు స్వస్థతనొందక పోవుటకు పాపము ఒక కారణము కాగలదనునది సత్యము.

జీవితమునందు మీకు తెలిసిన పాపము ఏదైనా ఉండి స్వస్థత కొరకు దేవునిపై మీరు విశ్వాసం ఉంచినట్లయితే మీరు ఆ పాపమును మానిపేయాలి, ఎందుకనగా దేవుడు దానిద్వారా మీ జీవితములో చేయబోవుదానిని ఆటంకపరచుటకు మీరే సాతానుకు వీలు కల్పిస్తున్నారు. రోమా 6:16 చెప్పునదేమనగా, "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావునిమిత్తముగా పాపమునకే గాని, నీతినిమిత్తముగా విధేయతకేగాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?" దీనివల్ల యజమానునిగా సాతానుకు అధిపత్యం వస్తుందని తద్వారా మీరు మీ రక్షణను కోల్పోయి నరకమునకు పెళ్ళుతారని అర్థం కాదుగాని, మీరు క్రైస్తవుడవు అయినప్పటికీ కాకపోయినప్పటికీ –మీరు పాపములో జీవిస్తున్న యెడల సాతాను మీ జీవితములో అవకాశము కల్పించుటద్వారా వాడిని శక్తివంతుడిగా చేయుచున్నావు. మీరు స్వస్థత కొరకు దేవుని ఎంతైనా ప్రార్థించుచుండవచ్చు కాని మీ క్రియలద్వారా సాతాను లోపలికి వచ్చి మీకు రోగము కలిగించుటకు అనుమతించుచున్నారు, కనుక మీరు పాపములో జీవించుచున్నట్లయితే దానిని మీరు మానిపేయవలసిన అవశ్యకత ఉన్నది.

మీరు లోలోపల అంతర్మధనం చెందినవారై "మంచిది, సేను ఎల్లప్పుడు ఉండవలసిన స్థాయికన్నా తక్కువస్థాయిలో ఉన్నాను" అనుకొనువారై మిమ్మును దేవుడు స్వస్థపరచేస్థాయిలో ఉన్నప్పటికి అది కూడా పూర్తిగా తప్పు. మనలో ఎవరుకూడా ఎన్నటికి మనయోగ్యతను బట్టి దేవునిచేత స్వస్థపరచబడలేము. దేవుడు ఎప్పుడు కూడా యోగ్యులను ఆయన కొరకు పనిచేయువారిగా కలిగియుండలేదు. –కావున మీ క్రియలను బట్టి దేవుడు పని చేయునని మీ పరిశుద్ధతతో ఆయనను జతపరచకూడదు. దానికి యేసు నీ కొరకు చేసిన దానిపై విశ్వాసముంచుటకు పునాదియైయున్నది. అదే సమయములో నిన్ను నీపే సాతానుకు లోబరుచుకొనుటద్వారా నీకు ఆటంకము కల్పించే నీ క్రియలను నీవు విస్మరించకూడదు. సాతాను నీ జీవితములో దాడి చేయుటకు అవకాశము కల్పించు పనులను విడచిపెట్టి పశ్చాత్తాపము నొందినట్లయితే స్వస్థత నీ జీవితములో ఎంతో సునాయాసమైనదిగా మరియు ఎంతో శ్రేష్టమైనదిగా ఉండును.

స్వస్థతను ప్రభావితము చేయగల మరొక అంశము ఏదనగా కొంతమంది ప్రజలు ఇతరులతో ఉన్న వ్యతిరేకస్వభావము మరియు అవిశ్వాసము వారి స్వస్థతను ఆటంకపరచునని ఆలోచింపరు. దీనికి మార్కు సువార్త 6 వ అధ్యాయములోని సంఘటన శ్రేష్టమైన ఉదాహరణ. యేసు తన స్వంత పట్టణములో ఉండినప్పుడు అక్కడ ఉన్న ప్రజలు ఆయనను బాల్యమునుండి ఎరిగియుండిన వారైనందువల్ల ఆయన తల్లి మరియు ఆయన తండ్రి ఆయన తమ్ముళ్ళు, అక్కచెల్లెల్లు అందరికి తెలుసు, గనుక వారు ఆయనను గౌరవించలేదు. వారాయనకు వ్యతిరేకముగా లేచి ఆయనను విమర్శించారు. మార్కు 6:4–6 చెప్పుచున్నదేమనగా, "అందుకు యేసు –ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన యింటివారిలోను తప్ప మరియెక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను. అందువలన కొద్దిమంది రోగులమీద చేతులుంచి వారిని స్వస్థపరచుట తప్ప మరి ఏ అద్భుతమును ఆయన అక్కడ చేయజాలక పోయెను. ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడెను." యేసు ఏ అద్భుతకార్యములు చేయలేదని చెప్పడం లేదు కాని ఆయన చేయజాలకపోయెను అని చెప్పబడుతుంది. ఇక్కడ దేవుని కుమారుడైయుండి, మనుష్యులకొరకే భూమిమీదకు వచ్చి తనయందు విశ్వాసములో ఏ లోపము లేనటువంటి యేసు ఉన్నాడు. అంతేకాదు ఆయన యందు ఖచ్చితముగా ఏ దోషారోపణకూడా లేదు. అయినప్పటికినీ ప్రజలయందుగల అవిశ్వాసమును బట్టి ఆయన ఇతరులకు ఏమి చేయాలనుకున్నాడో దానిని చేయకుండా పరిమితి చేయబడెను. దీనిని మత్తయి 13:58 యందు

"వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు." అని చెప్పుచున్న లేఖనముతో పోల్చి చూడండి, యేసునందు ఏ విధమైన పరిమితులు లేవని, సాతాను దోషారోపణ చేయుటకు ఆయనయందు ఏ పాపమును లేదని మనమెరుగుదుము. ఆయన చుట్టుఉన్న ప్రజల కారణముగానే ఆయన పరిమితి చేయబడెను.

అన్ని వేళలయందు అందరిని స్వస్థపరచాలన్నదే దేవుని చిత్తమైయున్నదని అర్థము చేసుకోవడమే నేను చెప్పు విషయములో ప్రధానమైనదైయున్నది. ప్రతిఒక్కరు స్వస్థపరచబడాలన్నది దేవుని చిత్తమైయున్నదని మీరు ఒక వైద్యశాలకు వెళ్లి వారినందరిని స్వస్థపరచే శక్తి సామర్థ్యము మీకు కలదని నమ్మి దానిలో ఉన్న రోగులందరిని స్వస్థపరచి ఆసుపత్రినే ఖాళి చేయాలని మీరు వెళితే మీరు తప్పుచేసినవారు అవుతారు. వారిని స్వస్థపరచడము దేవుని చిత్తమే అయితే ఆయన వారి స్వంత ఇష్టమునకు వ్యతిరేకముగా ఏమియు చేయడు. వారు రోగులుగా ఉండాలని ఇష్టపడినా లేదా స్వస్థత కూడదనుకునే వారి హక్కును దేవుడు సంరక్షిస్తాడు. ఎవరుకూడా మీరు స్వస్థత పొందాలని బలవంతము చేయరు – అలాగే మరొకరి విశ్వాసమును బట్టి ఎవరుకూడా దానిని చేయరు. కారు న్యూట్రల్ లో ఉంచబడినప్పుడు మీరు కారును త్రోయగలరు. కాని కారు నిలిపివేయబడి లేక రివర్స్ గేర్ లో ఉంటే మీరు దానిని త్రోయలేరు. ఒక వ్యక్తి తాను స్వస్థత పొందుటకు వ్యతిరేకముగా ఉంటే మీరు దానిని అధిగమించలేరు. ఈ కారణము వల్లనే మీరు ఆసుపత్రికి వెళ్లి దానిని ఖాళీ చేయలేరు. సంఘ ఆరాధనలకు వెళ్లి వారి సహకారములు లేకుండా వారిని స్వస్థపరచలేరు.

దీనిని గురించి చెప్పాలంటే ఇంకా ఎంతో ఉంది. యేసు ప్రజలను స్వస్థపరచునప్పుడైనా, మృతులను లేపినప్పుడైనా ఆయన ఎవరో ఒకరివద్దకు వెళ్లి "దుఃఖించకండి" అని చెప్పేవాడు. ఆయన కుమారుని కోల్పోయి దుఃఖిస్తున్న తల్లియొద్దకు వెళ్లి ఆమెను దుఃఖించవద్దని చెప్పి ఆమె కుమారుని బ్రతికించాడు. కొంతమంది విశ్వాసము కొన్ని చోట్ల ఉపయోగపడుతుంది. మనయందుకూడా విశ్వాసము అవసరమైయున్నది. మరియు స్వస్థపరచడంలో ఇంకా చాలా చాలా అంశాలు ఇమిడియున్నాయి. నేను ఈ రోజు వాటిలో కొన్ని విషయాలను ఇక్కడ చర్చించాను, అవి మీకు తప్పక సహాయపడగలవని విశ్వాసముంది, అయితే ఇక్కడ మీరొక ముఖ్యమైన విషయమును గ్రహించాలి, అదేమనగా దేవుడు నమ్మదగినవాడు. మీరు స్వస్థపరచబడడము ఆయన చిత్తమైయున్నది. అయితే మీరు ఆయనకు ఏవిధముగా సహకరించాలో నేర్చుకోవాలి. ఆయన మీ కొరకు దానిని చేయలేడు; ఆయన మీ ద్వారా దానిని చేయువాడైయున్నాడు. అది మీలోనుండే రావాలి.

ఈ విషయాలన్నియు దేవుని శక్తి మీ యందుండి ప్రవహించుటకును మీరు ఆయన ఆత్మీయ ఆరోగ్యమునందు నడుచుకొనువారిగా చేయుటకును మిమ్ములను మీరు లోబరుచుకొనుటకు ప్రారంభించేలా సహాయపడేందుకు నేను ప్రార్థన చేయుచున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 8:17 చదువుము. మనకు స్వస్థతను చేకూర్చుటకొరకు యేసు ఏమి చేసాడు?
జ.

2. హోషేయ 4:6 చదువుము. కొందరు ప్రజలకు స్వస్థత కలుగకపోవుటకు కారణమేమి?
ఎ. వారు అంత మంచివారు కాకపోవచ్చును
బి. వారు చర్చికి వెళ్లకపోవుట
సి. అజ్ఞానము (జ్ఞానము లేకపోవుట)

3. యోహాను 9:1–3 చదువుము. ఈ మనుష్యుని గ్రుడ్డితనమునకు ఏమి కారణమని శిష్యులు తలంచారు?
_____________, వారి ఆలోచన సరియైనదేనా? _______________
జ.

4. యోహాను 5:14 చదువుము. పాపము రోగమునకు దారులు తెరుచును, అయితే అన్నివేళలాకాదు, ఒక వ్యక్తియందు రోగముతో బాటుగా పాపము ఏమి కలిగించును?
జ.

5. రోమా 5:12–14 చదువుము. (లివింగ్ బైబిల్ నందు "శక్యమైతే") పాపము ఎల్లప్పుడు రోగమునకు కారణము కానట్లయితే అందుకు కారణమగు మరొక అంశమేమి?
జ.

6. అపోస్త 10:38 చదువుము. అపోస్త 10:38 ప్రకారము రోగములు కలుగుటకు కారణమేమి?
జ.

7. మత్తయి 13:58 చదువుము. స్వస్థత ___________ వలన ఆటంకపరచబడును.
జ.

8. యాకోబు 5:15 చదువుము. రోగిని రక్షించునది ఏది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మత్తయి 8:17 – ఆయన మాటవలన దయ్యములను వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన –ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబడినది నెరవేరెను.

హోషేయ 4:6 – నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండా నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మశాస్త్రము మరచితివి గనుక నేనును నీ కుమారులను మరతును.

యోహాను 9:1–3 – (1) ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను. (2) ఆయన శిష్యులు –బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా? అని ఆయనను అడుగగా (3) యేసు –వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదుగాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను.

యోహాను 5:14 – అటుతరువాత యేసు దేవాలయములో వానిని చూచి –ఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా...

రోమా 5:12–14 – (12) ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును, పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించునో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. (13) ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెనుగాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు. (14) అయినను ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారిమీదకూడా, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణ మేలెను; ఆదాము రాబోవువానికి గురుతైయుండెను.

అపోస్త 10:38 – అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననున–దియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

మత్తయి 13:58 – వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు.

యాకోబు 5:15 – విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.

**జవాబులు**

1. మత్తయి 8ః17 చదువుము. మనకు స్వస్థతను చేకూర్చుటకొరకు యేసు ఏమి చేసాడు?
జ.ఆయన మన బలహీనతలను తీసికొని మనరోగములను భరించెను

2. హోషేయ 4ః6 చదువుము. కొందరు ప్రజలకు స్వస్థత కలుగకపోవుటకు కారణమేమి?
ఎ. వారు అంత మంచివారు కాకపోవచ్చును
బి. వారు చర్చికి వెళ్లకపోవుట
సి. అజ్ఞానము (జ్ఞానము లేకపోవుట)
జ.ఎ. అజ్ఞానము (జ్ఞానము లేకపోవుట)

3. యోహాను 9ః1-3 చదువుము. ఈ మనుష్యుని గ్రుడ్డితనమునకు ఏమి కారణమని శిష్యులు తలంచారు?
పాపము, వారి ఆలోచన సరియైనదేనా? కాదు

4. యోహాను 5ః14 చదువుము. పాపము రోగమునకు దారులు తెరుచును, అయితే అన్నివేళలాకాదు, ఒక వ్యక్తియందు రోగముతో బాటుగా పాపము ఏమి కలిగించును?
జ.రోగము కన్నా ఘోరమైన వాటిని ఎన్నిటినో చివరకు మరణమును (రోమా 6ః23) కూడా.

5. రోమా 5ః12-14 చదువుము. (లివింగ్ బైబిల్ నందు "శక్యమైతే") పాపము ఎల్లప్పుడు రోగమునకు కారణము కానట్లయితే అందుకు కారణమగు మరొక అంశమేమి?
జ.పతనము (అది 3 వ అధ్యాయము) అదాము తన అతిక్రమముద్వారా పాపమును రోగమును మానవజాతిలోనికి ప్రవేశపెట్టాడు.

6. అపోస్త 10ః38 చదువుము. అపోస్త 10ః38 ప్రకారము రోగములు కలుగుటకు కారణమేమి?
జ.సాతాను చేత అణచివేయబడుట

7. మత్తయి 13ః58 చదువుము. స్వస్థత ___________ వలన ఆటంకపరచబడును.
జ.అవిశ్వాసము

8. యాకోబు 5ః15 చదువుము. రోగిని రక్షించునది ఏది?
జ.విశ్వాససహితమైన ప్రార్థన

# భాగము – 2

## పాఠము – 9

# ఇతరులను క్షమించుట

### డాన్ క్రో

మనము ఈ రోజు మత్తయి 18:21–22 నుండి క్షమాపణ అను అంశమును గురించి పరిశీలించబోవుచున్నాము. "ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి –ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతని–తో ఇట్లనెను–ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్లమారులమట్టుకని నీతో చెప్పుచున్నాను." అనెను. పేతురు తనపట్ల తప్పిదము చేసినవానిని ఎన్నిమారుల మట్టుకు క్షమించవలెనో తెలిసికొనుటకు ఒక రోజులో ఏడుమారుల మట్టుకని నీవు భావిస్తున్నావా? అని ప్రశ్నించి గొప్ప దాతృత్వము గలవాడినని అనుకొనియుంటాడని నేను భావిస్తున్నాను. "పేతురు, ఏడుమారులమట్టుకు కాదు డెబ్బది ఏళ్ల మారులమట్టుకు" అని యేసు చెప్పాడు. అంటే 490 పర్యాయములు, అయితే 490 పర్యాయముల తరువాత నీవు అతనిని క్షమించనవసరము లేదని అర్థము కాదు. యేసు చెప్పినదేమంటే ఒకరోజులో ఒకవ్యక్తి సంభవించుటకు అసాధ్యమైన ఒక సంఖ్యను చెప్పాడు. క్షమాపణ అనునది, అలాగే కొనసాగింపబడునదిగా ఉండాలని ఆయన చెప్పుచున్నాడు. క్షమాపణ అనునది క్రైస్తవునియొక్క నిజమైన స్వభావమైయుండాలి. లూకా 23:34 నందు "యేసు–తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను." అలాగే హతసాక్షియైన స్తెఫనుకూడా అపోస్తలులకార్యములు 7:60 లో "...ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను." ప్రజలందరూ క్షమాపణను పొందలేరు. అయితే క్రైస్తవుని హృదయమందున్న స్వభావమును ఎప్పుడూ ఇతరులకు దానిని ఇవ్వగలిగేలా ఉండాలి.

యేసు మత్తయి సువార్త 18:23 నందు క్షమాపణను గురించి ఉపమానము కొనసాగిస్తూ "కావున పరలోక రాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది. అతడు లెక్క చూచుకొన మొదలుపెట్టినప్పుడు, అతనికి పదివేల తలాంతులు (ఈ మొత్తము కోటి డాలర్లకు సమానమైనటువంటిదని లివింగ్ బైబిల్ చెప్పుచున్నది. 10 మిలియన్ డాలర్లు అంటే కోటి డాలర్లు. దానిని ప్రస్తుత విలువ ప్రకారము భారతీయ కరెన్సిలోనికి మార్చితే 50 కోట్ల రూపాయలు అవుతుంది) అచ్చియున్నయొకడు అతనియొద్దకు తేబడెను. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను. కాబట్టి ఆ దాసుడు అతనియెదుట సాగిలపడి మ్రొక్కి–నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా...."ఇప్పుడు ఇక్కడ పరిస్థితిని గమనించండి; తన యజమానునికి కోటి డాలర్లు నిజంగా బాకిపడియున్న ఒక వ్యక్తి ఉన్నాడు. దానిని అతడు చెల్లించేదారి ఏదీలేదు. అతడు చెల్లించలేడనే విషయము అతనికి తెలుసు, అతని యజమానునికి తెలుసు. ఆ దినములలో ఇప్పటివలె అమెరికా సంయుక్త రాష్ట్రములయందు వ్యాపార లావాదేవీలలో నష్టపోయి దివాలా ఎత్తేసే అవకాశముండెడిది కాదు. వారు మిమ్ములను, మీభార్యను, మీ పిల్లలను మీకు కలిగిన సమస్తమును అమ్మివేసేవారు. తద్వారా మీరు బానిసలుగా మారిపోయేవారు. చేసిన అప్పు మొత్తము తీర్చబడువరకు మీరు జైలునకు పంపబడేవారు. అది ఎప్పటికి తీర్చకపోతే మీరు జీవితమంతా జైలులోనే ఉండిపోయేవారు. ఈ మనుష్యుడు  చేయగలిగినది ఒక్కటే: అతడు సాగిలపడి మ్రొక్కి దయకొరకు మొరపెట్టాడు, "ప్రభువా, నా యెడల దయచేసి ఓర్చుకొనుము, మిమ్మును వేడుకొనుచున్నాను. నీకు అంతయు చెల్లింతును. కొంత ఓర్చుకొనుము!" ఏమి జరిగిందో 27 వ వచనము నందు గమనించండి. అతని యజమానుడు వానిపట్ల దయగలిగి వాని అప్పును క్షమించినట్లు దానిద్వారా మనకు తెలుస్తుంది.

మనము చెల్లించలేని ఋణము మనకొకటి యుండెను. పాపము వలన వచ్చు జీతము మరణము అని బైబిల్ (రోమా 3:23) చెప్పుచున్నది. –నిత్యజీవముకొరకై దేవుని నుండి వేరుపరచబడుటను – ఈ ప్రపంచమునందలి వెండిబంగారమంతయు మనలను విడిపించలేదు. అప్పుడు దేవుడు మనయెడల దయాకనికరములు గలిగినవాడై

మనము తీర్చలేని ఋణమును, చెల్లించుటకొరకు తన కుమారుడైన యేసును భూమిమీదకు పంపించాడు. దేవుడు మనమీద దయను కనికరమును చూపి "నేను ఆ ఋణమును క్షమించుచున్నాను" అని చెప్పాడు.

కోటి డాలర్లు విషయమునందు క్షమించబడిన ఈ మనుష్యుడు తన తోటి దాసునికి ఇరువది డాలర్లు అప్పు ఇచ్చియుండినాడు. ఇతడు వానిని కనుగొని "నేను కోటి డాలర్ల విషయములో క్షమించబడ్డాను. మరియు నాకు రావలసిన ఇరువది డాలర్లు ఏపాటిది? నేను ఎంత స్వేచ్ఛను పొందానో నీవు కూడా అంతే స్వేచ్ఛ పొందాలని ఆశిస్తున్నాను! సరే, జరిగిందేదో జరిగింది, నేను కోటి డాలర్ల విషయములో క్షమించబడ్డాను! అని చెప్పడము జరగాలి కాని అలా జరుగలేదు. నిజానికి ఏమి జరిగిందో మనం మత్తయి 18:28-31 వచనాలలో చదువుదాము, "అయితే ఆ దాసుడు బయటకు పెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోటిదాసులలో ఒకనిచూచి, వాని గొంతు పట్టుకొని-నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి-నా యెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెనుగాని వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను. కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి." తాను కోటి రూపాయల విషయములో క్షమించబడిన వాడైనప్పటికినీ అతడు వానిని కేవలం ఇరువది డాలర్లకొరకు జైలులో పెట్టించాడు.

32-34 వచనములు చెప్పునదేమనగా, "అప్పుడు వాని యజమానుడు వాని పిలిపించి -చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని; నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను. అందుచేత వాని యజమానుడు కోపప-డి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వాని నప్పగించెను." తన తోటి దాసుని-తో ప్రవర్తించిన తీరునుబట్టి ఆ దాసుడు చెరసాలలో వేయబడ్డాడు. మరియు అతడు ఆవిధంగా యథార్థముగా తనకు కలిగిన క్షమాపణను నష్టపరచుకున్నాడు. 35 వ వచనమునందు "మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపుతండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను." అని యేసు చెప్పెను. ఏ పాపములకై జీతము మరణము మరియు దేవునినుండి నిరంతర ఎడబాటు ఉండెనో - దానంతటినుండి క్షమించబడిన తరువాత - దానిని తిరస్కరించుట మూర్ఖము కాదా? "ప్రభుపైన యేసునందు నాయెడల కనికరమును చూపి నన్ను క్షమించుమని" చెప్పుచూ మనము దేవుని వేడుకోవాలి. క్షమాపణను పొందుకోవాలి. మనము చేసిన వాటికన్నిటికీ క్షమాపణ పొందుకున్న తరువాత అప్పుడు మనపట్ల ఇతరులు చేసిన చిన్న విషయాలు, మనం ఏవైతే పెద్దవి అనుకుంటున్నామో వారిపైపు తిరిగి క్షమించుటకు నిరాకరిస్తాము. దేవుడు దీనినే దుష్టత్వం అంటున్నాడు.

నేను కొద్దికాలము క్రితం ఒక సంఘమునందు కాపరి పరిచర్య చేసాను. అక్కడ భవిష్యత్తులో సంభవించబోవు విషయములను చెప్పగలుగు శక్తిగల యువతి ఉండెను. ఆమె ఒకరోజు నా యొద్దకు వచ్చి "భవిష్యత్తునందు జరుగబోవు విషయములను చెప్పుచున్నది, చూపించుచున్నది పరిశుద్ధాత్మయేనా అని అడిగింది. ప్రజలు ఎప్పుడు మరణిస్తారో వారి కారు ఎప్పుడు ధ్వంసం కాబోతుందో మొదలగునటువంటి విషయాలు నాకు ముందే తెలుస్తాయి." అందుకు నేను "నా సమాధానము మీకు నచ్చదు, అయితే అది పరిశుద్ధాత్మ అని నేను నమ్మను, అది సోదె చెప్పు ఆత్మయని నేను భావిస్తాను. ఇలాంటి ఆత్మయే ఆపోస్తలుల కార్యములు 16 వ అధ్యాయమునందు పౌలువెంట తిరుగుతు అనుసరించింది. చివరకు అతడు దానిని గద్దించి బయటకు రమ్మని ఆజ్ఞాపించగా ఆమె ఇతరుల భవిష్యత్తును గురించి చెప్పు శక్తిని కోల్పోయింది" అని చెప్పాను. నేను దేవుని కాను అని చెప్పుచూ ఆమెతో "మీరు యేసు ప్రభువు యొద్దకు పెళ్లి ఆయనను "ప్రభువా, నేను రక్షింపబడకముందు కూడా నాకు సమాచారముని-చ్చుచు విషయములను చెప్పుచున్నదేమిటి? అది నీ పరిశుద్ధాత్మయేనా లేక వేరొకటా?" అని అడగమని కోరుచున్నానని చెప్పాను. ఆమె ఒకరోజు నాయొద్దకు తిరిగివచ్చి "నేను దాని విషయమై ప్రభువుతో మాటలాడాను, అది అవసరమైన-దేనని నేను భావిస్తున్నాను" అని చెప్పింది. అందుకు నేను "ప్రభువు ఏదైతే చెప్పాడో అదే సరియైనది -నేను గొఱ్ఱెల ప్రధాన కాపరిని కాను" అని చెప్పాను.

ఇది 1986 తొలిదినాలకు సంబంధించినది. 1986లో ఏమి జరిగిందో మీకు తెలుసా? చాలెంజర్ అని పిలువబడే ఒక అంతరిక్ష ఓడను మనము కలిగియుంటిమి. అందులో ఎనిమిదిమంది పైకి పెళ్లారు. వారిలో ఒక స్త్రీ పాఠశాల ఉపాధ్యాయురాలు. ఇంతకుముందు చెప్పిన యౌవనస్థురాలు టెలివిజన్ లో "రేపు నేను ఛాలెంజర్ లో పైకి పెళ్ళుచున్నాను" అని ఆ టీచర్ చెప్పుదానిని చూచింది. ఒక ఆత్మ ఆమెతో "ఆమె మరణించబోతుంది, ఆమె మరణించబోతుంది" అని చెప్పింది. ఆ మరుసటి రోజే ఎప్పుడైతే ఛాలెంజర్ ఆకాశములోనికి ప్రవేశపెట్టబ-డిందో అప్పుడే అది పేలిపోయి యావత్ ప్రపంచం చూచినట్లుగా అందులోని సిబ్బంది మొత్తము మరణించారు. ఆ యౌవనస్తురాలు నాయొద్దకు తిరిగివచ్చి "సహోదరుడైన డాన్ గారు, నాతో మాట్లాడుతూ నాకు సమాచారము

నందిచుచున్నది పరిశుద్ధాత్మ కాకపోవచ్చు అని అనుకుంటున్నాను. నాకొరకు ప్రార్థించగలరా?" అని అడిగింది. ఆరోజు సంఘ ఆరాధన ముగిసిన వెంటనే అందరూ వెళ్లిపోయాక నేను ఆమె చేయి పట్టుకొని "సోదె చెప్పుచున్న అపవిత్రాత్మ ఈమెలోనుండి బయిటకు రా!" అని నేను చెప్పాను. ఏమి జరుగలేదు. ఒకప్పుడు ఒక మనుష్యుని–లోనుండి యేసు శిష్యులు అపవిత్రాత్మను వెళ్లగొట్టుటకు ప్రయత్నించారు, గాని ఏమి జరుగలేదు. అప్పుడు యేసు "ఆ యౌవనస్థుడిని నా యొద్దకు తీసుకురమ్మని" చెప్పెను.నేను ఈ విధంగా చేప్పాను, "ప్రభువా, ఇక్కడ ఏమి జరుగుచుండినదో నాకు తెలియుననుకొన్నాను. అయితే నేను ఈ యౌవనస్థురాలిని నీయొద్దకు తీసుకొనివస్తున్నాను. ఏమి జరుగుచున్నదో మాకు చూపించుము" అని అన్నాను. నా భార్య నాతో కూడా ఉండి ప్రార్థించుచుండెను దేవుడు ఆమెకొక జ్ఞానవాక్యమును ఇచ్చెను. "అది ఆమె తల్లిని బట్టి ఏదో జరుగుచున్నది" అని నా భార్య చెప్పింది. "నీవు మీ తల్లిగారిని క్షమించగలవా?" అని నేను ఆ యౌవనస్తురాలిని అడిగాను. నేను ఆ మాట చెప్పిన క్షణంలోనే ఆమెలోనుండి ఒక స్వరము "లేదు, ఆమె నన్ను వదిలేసింది" అంటూ అరిచింది. అప్పుడు నేను "అపవిత్రాత్మ నేను నిన్ను బంధించుచున్నాను" అని చెప్పి తిరిగి ఆమె తన తల్లిని క్షమించగలదా అని ఆమెను అడిగాను. అప్పుడు ఆమె గ్రహింపు కలిగినదై తన తల్లిని క్షమించి ఆమె తల్లిపైనున్న ద్వేషమును వదలిపెట్టుటకు, క్షమించుటకు నిర్ణయము తీసుకొన్న వెంటనే ఆమె స్వేచ్చను పొందెను.

మత్తయి 18 నందు యేసు చెప్పినట్లుగానే, పరలోకమందున్న మన తండ్రి ద్వారా అంతగొప్ప ఋణమును క్షమించబడిన తరువాత మనము మన హృదయపూర్వకముగా క్షమించినట్లయితే మనము బాధించువారి చేతులకు అప్పగింపబడెదము అని నేను చెప్పుచున్నాను. "బాధించువారు ఎవరు?" వారు అన్ని రకములైన వారిగా ఉంటారు. దయ్యములచేత బలముగా పట్టబడుట, అణిచివేయబడుట, రోగములు, మానసిక కృంగుదల, వ్యాధులు మరియు ఇతరములైన అనేకములు. మూలకారణమేదనగా క్షమించకపోవుటయే. మనము క్షమించబడిన తరువాత మనము క్షమించకపోవుట అపవాదికి మన జీవితములోనికి అడుగుపెట్టుటకు మార్గమేర్పడును. బైబిల్ క్షమించుటకు నిర్ణయము తీసుకొనవలెనని చెప్పుచున్నది. ప్రభువు నేర్పిన ప్రార్థనయందు (మత్తయి 6:9–15) మనము క్షమించబ–డిన రీతిగానే క్షమించవలెనని యేసు చెప్పాడు.

మార్కు 11:25–26 వచనములయందు మనము ప్రార్థించినప్పుడు ఎవరికి విరోధముగా ఏదైనా నుండిన యెడల మనము క్షమించవలెను. దాని అర్థమేమిటి? క్షమించకుండుట మన హృదయములలో ఎంతకాలము ఉండవచ్చును? మనము దానిని ప్రభువు యొద్దకు తీసుకువెళ్లి ప్రార్థించునంతవరకు, మరియు మనము ఎవరి విషయములోనైనా అతి కొద్ది పాటి క్షమించకుండుట అను లక్షణమును కలిగియుండినట్లయితే "దేవా, నేను వారిని పోవిడచుచున్నాను. నేను వారిని క్షమించుచున్నాను. నీవు గొప్పదైన ఋణమును క్షమించినందువలన నేను ఒక అవకాశమును కల్పించుకొనుచున్నాను" అని చెప్పాలి.

ప్రభువా, ఈ పాఠము చదువుచున్న వారిలో ఏ ఒక్కరికైనా క్షమించకపోవుట అనునది వారి జీవితములయందు ఉండినట్లయితే, వారు ఆ వ్యక్తిని ఈ క్షణమందే క్షమించి విడచిపెట్టుటకు నిర్ణయము తీసుకొందురు గాక, వారు బ్రతికియున్నను లేక మరణించియున్నను క్షమింపబడుదురు గాక అని ప్రార్థించుచున్నాను. నేడే వారు వారిని క్షమించి వదలిపెట్టుదురని నేను ప్రార్థించుచున్నాను. ప్రభువా, యేసు నామమున నీకు కృతజ్ఞతలు, ఆమేన్.

## శిశ్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 18:21 చదువుము. పేతురు ఎన్ని పర్యాయములు క్షమించుటకు సిద్దపడియుండెను?
జ.

2. మత్తయి 18:22 చదువుము. మనము ఎన్ని మారులు క్షమించాలని యేసు చెప్పాడు?
జ.

3. మత్తయి 18:23–24 చదువుము. ఈ సేవకుడు తన యజమానునికి ఎంత ధనము అచ్చియున్నాడు?
జ.

4. మత్తయి 18:25 చదువుము. ఈ సేవకుడు వ్యాపార లావాదేవిలయందు నష్టమును గూర్చి వ్యాజ్యమాడలేక పోయినందున, ఏమి జరుగనైయుండెను?

5. మత్తయి 18:26 చదువుము. సేవకుని అభ్యర్థన ఏమిటి? అతడు మొత్తమును చెల్లించగలిగెనా?
జ.

6. మత్తయి 18:27 చదువుము. తన సేవకుని పట్ల యజమానుడు ఎటువంటి వైఖరిని ప్రదర్శించుచున్నాడు?
జ.

7. మత్తయి 18:28 చదువుము. క్షమించబడిన సేవకునికి తోటి సేవకుడైన అతనికి అప్పుపడిన వ్యక్తి ఎంత అప్పుపడియుండెను?
జ.

8. మత్తయి 18:28 చదువుము. తన తోటి దాసునిపట్ల ఈ సేవకుని వైఖరి ఏ విధముగా నుండెను?
జ.

9. మత్తయి 18:29–30 చదువుము. తన తోటి దాసునికి ఈ సేవకుడు ఏమి చేసాడు?
జ.

10. మత్తయి 18:31–33 చదువుము. క్షమించలేని సేవకుడిని అతని యజమాని ఏమని పలికాడు?
జ.

11. మత్తయి 18:33 చదువుము. అతడు ఏమి చేసియుండవలసినదని సేవకునితో యజమానుడు చెప్పాడు?
జ.

12. మత్తయి 18:34 చదువుము. జరిగిన విషయములను తెలిసికొనిన తరువాత అది అతని భావోద్వేగములపై ఏవిధమైన మార్పు కలుగజేసెను?
జ.

13. మత్తయి 18:34 చదువుము. ఈ క్షమించని సేవకుడు తన క్రియల (నిర్ణయముల) ద్వారా నిజముగా తనకు అనుగ్రహింపబడియున్న క్షమాపణను నష్టపరచుకొన్నాడా?
జ.

14. మత్తయి 18:35 వదువుము. ఈ ఉపమానము వల్ల తెలియు ముఖ్యాంశము ఏది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనాలు

మత్తయి 18:21 – ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి –ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను.

మత్తయి 18:22 – అందుకు యేసు అతనితో ఇట్లనెను–ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్లమారులమట్టుకని నీతో చెప్పుచున్నాను."

మత్తయి 18:23–24 (23) కావున పరలోక రాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది. (24) అతడు లెక్క చూచుకొన మొదలుపెట్టినప్పుడు, అతనికి పదివేల తలాంతులు అచ్చియున్నయొకడు అతనియొద్దకు తేబడెను. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను.

మత్తయి 18:25 అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను.

మత్తయి 18:26 కాబట్టి ఆ దాసుడు అతనియెదుట సాగిలపడి మ్రొక్కి–నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా...."

మత్తయి 18:27 – ఆ దాసుని యజమానుడు కనికరపడి, వానిని విడిచిపెట్టి, వాని అప్పు క్షమించబడెను.

మత్తయి 18:28 – అయితే ఆ దాసుడు బయిటకు పెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోటిదాసుల–లో ఒకనిచూచి, వాని గొంతు పట్టుకొని–నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను.

మత్తయి 18:29–30 (29) అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి–నా యెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని పేడుకొనెనుగాని (29) వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో పేయించెను.

మత్తయి 18:31–33 (31) కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి. (32) "అప్పుడు వాని యజమానుడు వాని పిలిపించి –చెడ్డ దాసుడా, నీవు నన్ను పేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని; (33) నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను.

మత్తయి 18:33 – నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను.

మత్తయి 18:34 – అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వాని నప్పగించెను.

మత్తయి 18:35 – (బైబిల్ సందేశం)మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపుతండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను.

**జవాబులు**

1. మత్తయి 18:21 చదువుము. పేతురు ఎన్ని పర్యాయములు క్షమించుటకు సిద్ధపడియుండెను?
జ.ఏడు పర్యాయములు

2. మత్తయి 18:22 చదువుము. మనము ఎన్ని మారులు క్షమించాలని యేసు చెప్పాడు?
జ.నాలుగువందల తొంబదిమారులు (లేక ఎడతెగక, అనంతముగా)

3. మత్తయి 18:23–24 చదువుము. ఈ సేవకుడు తన యజమానునికి ఎంత ధనము అచ్చియున్నాడు?
జ.పదిపేల తలాంతులు లేక కోటి డాలర్లు (బహుశా ఎన్నటికి తీరలేని మొత్తము)

4. మత్తయి 18:25 చదువుము. ఈ సేవకుడు వ్యాపార లావాదేవిలయందు నష్టమును గూర్చి వ్యాజ్యమాడలేక పోయినందున, ఏమి జరుగనైయుండెను?
జ.అతడు, అతని భార్య, అతని పిల్లలు మరియు అతనికి కలిగియున్నదంతయు బానిసల సంతయందు అతని అప్పు

తీర్చు నిమిత్తము వేలము వేయబడి అమ్మబడుదురు.

5. మత్తయి 18:26 చదువుము. సేవకుని అభ్యర్థన ఏమిటి?
జ.తన యజమాని అప్పు అంతయు తీర్చివేయునట్లు తన యెడల ఓర్చుకొనుమని
అతడు మొత్తమును చెల్లించగలిగెనా?
జ.బహుశా చెల్లించలేక పోయేవాడు

6. మత్తయి 18:27 చదువుము. తన సేవకుని పట్ల యజమానుడు ఎటువంటి వైఖరిని ప్రదర్శించుచున్నాడు?
జ.కనికరము మరియు క్షమాపణను ప్రదర్శించాడు.

7. మత్తయి 18:28 చదువుము. క్షమించబడిన సేవకునికి తోటి సేవకుడైన అతనికి అప్పుపడిన వ్యక్తి ఎంత అప్పుపడియుండెను?
జ.వంద దేనారములు

8. మత్తయి 18:28 చదువుము. తన తోటి దాసునిపట్ల ఈ సేవకుని వైఖరి ఏ విధముగా నుండెను?
జ.ఓర్పు లేనితనముగా, కఠినముగా మరియు క్షమించలేనివిధముగా ఉండెను.

9. మత్తయి 18:29–30 చదువుము. తన తోటి దాసునికి ఈ సేవకుడు ఏమి చేసాడు?
జ.ఇతనికి రావలసిన చిన్న మొత్తమును చెల్లించువరకు చెరసాలలో పెట్టించాడు.

10. మత్తయి 18:31–33 చదువుము. క్షమించలేని సేవకుడిని అతని యజమాని ఏమని పలికాడు?
జ.చెడ్డ దాసుడా

11. మత్తయి 18:33 చదువుము. అతడు ఏమి చేసియుండవలసినదని సేవకునితో యజమానుడు చెప్పాడు?
జ.యజమానుడు తనమీద దయచూపించిన విధముగా అతడు తన తోటిదాసునిమీద కనికరము చూపియుండవలసినదని, అతనిని క్షమించి వదలివేసియుండవలసిందని చెప్పాడు.

12. మత్తయి 18:34 చదువుము. జరిగిన విషయములను తెలిసికొనిన తరువాత అది అతని భావోద్వేగములపై ఏవిధమైన మార్పు కలుగజేసెను?
జ. అతడు కోపపడెను

13. మత్తయి 18:34 చదువుము. ఈ క్షమించని సేవకుడు తన క్రియల (నిర్ణయముల) ద్వారా నిజముగా తనకు అనుగ్రహింపబడియున్న క్షమాపణను నష్టపరచుకొన్నాడా?
జ.అవును

14. మత్తయి 18:35 చదువుము. ఈ ఉపమానము వల్ల తెలియు ముఖ్యాంశము ఏది?
జ.మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపుతండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను.(మత్తయి 18:35 సందేశము)

# భాగము – 2

## పాఠము – 10

# వివాహము (భాగము – 1)

డాన్ క్రో

ఈరోజు సమావేశములో మనము వివాహమును గూర్చి చర్చించుకోబోతున్నాము. అన్నిటికన్నా ముందుగా నేను మీకు గత కొన్ని గణాంత వివరములు ఇవ్వాలని ఆశించుచున్నాను. 75 శాతము కుటుంబాలు వివాహమును గురించిన ఏదో ఒక విధమైన సలహాలను పొందే అవసరత కలిగియున్నారు. ప్రతి రెండు వివాహములలో ఒక వివాహము విడాకులతో ముగియనున్నది. 50 శాతము వైవాహిత జంటలలో ఒకరు మొదట అయిదు సంవత్సరములలోన వివాహేతర సంబంధం కలిగియుంటారు. క్రైస్తవ వ్యవస్థయందుకూడా దాదాపు 30 శాతమునకు పైబడి పరిచర్యలో ఉండువారు తమ సంఘములోనివారిలో ఎవరో ఒకరితో అక్రమ సంబంధము కలిగియుంటారు. ఈ గణాంకములు (బంనిబంలీ) వాస్తవమైతే బైబిల్ సిద్ధాంతములను మనము స్పష్టముగా అర్థము చేసుకోలేదని నాకు అనిపించుచున్నది. మనము వివాహము అను విషయము గురించి పరిశీలించి దేవుడు దానిని గురించి చెప్పిన కొన్ని విషయములను పరిశీలించి వివాహసంబంధమును ఎలా బలపర్చుకోవాలో తెలుసుకుందాము.

మొట్టమొదటగా నేను చెప్పాలనుకునేదేమనగా వివాహము దేవుని తలంపు. ఆయనే దానిని రూపొందించాడు. ఆది 2:18 లో చెప్పబడినదేమనగా, "మరియు దేవుడైన యెహోవా–నరుడు ఒంటరిగా ఉండుట మంచిదికాదు; వానికి సాటియైన సహాయము చేయుదుననుకొనెను." అలాగే ఆది 1:31 యందు " దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలామంచిదిగానుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను." అని చెప్పబడినది. అది ఒక సంపూర్ణత కలిగియున్న ఒక సృష్టి అనే విషయమును మీరు గుర్తుంచుకోవాలి. దేవుడు వచ్చి మనుష్యునితో సహవాసము చేసాడు, ఆయన నరునితో అద్భుత సంబంధాన్ని కలిగియుండెను. ప్రతిరోజు అయన సాయంత్రపు చల్లపూట వచ్చి ఆదాముతో సహవాసము చేసెడివాడు. కొన్నిసార్లు మనము దేవునితో సరియైన సంబంధమును కలిగియుంటేచాలు ఇంకేమి అవసరము లేదు. అని మనము అనుకుంటాము కాని అది సరియైనది కాదు. దేవుడు తాను చేసిన సృష్టిని గురించి ఆదికాండము 1:31 యందు తాను చేసిన యావత్తును చూచినప్పుడు "అది చాలా మంచిదిగానుండెను" అని చెప్పాడు. "బాగులేదు" అని దేవుడు చెప్పిన మొదటి విషయము అదికాండము 2:18 నందు కనుగొనగలము "నరుడు ఒంటరిగానుండుట మంచిదికాదు...." కనుక నరుని కొరత తీర్చుటకొరకు దేవుడు చేసిన యోచన వివాహము. అది నరునికి సాటియైన సహాయముగాను తన జీవితములో ఒంటరితనమును అనుభవించుట అను సమస్యకు పరిష్కారముగాను చేయబడినది. వివాహము ఒకవేళ మనము నియమ నిబంధనలను అనుసరించి దేవుడు కోరిన దానిని అందులో నిలిపి ఉంచినట్లయితే అది సంతోషము కలిగించును, దుఃఖము కాజాలదు.

అదికాండము 2:24 నందు బైబిల్ తొలిసారి వివాహమును గురించి నిజంగా చాలా గొప్పదిగా చెప్పింది, అదేమనగా "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు." వివాహమననది అన్ని అనుబంధాలను విడచి, మీ జీవితమును మరొక వ్యక్తిపై దృష్టిని కేంద్రీకరించుటయే మరియు దేవుడు దానిని ఆవిధంగానే రూపొందించాడు. అది త్రేకత్వ సంబంధము వంటిది. నా భావమును మీరు ఎలా అర్థము చేసుకున్నారో నాకు తెలియదు, కాని వివాహబంధమునందు దేవుడు ఆదాము మరియు హవ్వలను ఒకరినొకరుగా ఎప్పుడైతే పిలిచాడో అది దేవునితో ఆదామో లేక హవ్వనో వ్యక్తిగతముగా సంబంధము కలిగియుండాలని కాదు. ఇప్పుడు ఆదాము మరియు హవ్వలు ఒక భాగము. దేవునితో ఏకత్వసంబంధము కలిగియుండాలని ఆయన ఉద్దేశ్యము. 1 పేతురు 3:7 నందు బైబిల్ చెప్పుచున్నది, "అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో (మీ భార్యలతో)

కాపురము చేయుడి." ఆదికాండము 5:1-2 యందు చెప్పబడినది నిజముగా గొప్ప లేఖనమైయున్నది, "ఆదాము వంశావళి గ్రంథము ఇదే. దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని పోలికెగాను అతని చేసెను; మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి వారు సృజించబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని (ఆదాము అని) పేరు పెట్టెను." గమనించండి, ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టాడు అయితే దేవుడు ఆదాము మరియు హవ్వ అని ఇద్దరిని కలిపి ఒకరిగానే ఆదాము అని పిలుచుచున్నాడు. కనుక వివాహసంబంధమునందు దేవుడు నేను అని గాని, దేవుడు ఆ స్త్రీ అని గాని ఎంతో కాలము ఉండదు. అది నేను, నా భార్యా కలిసి ఏకత్వమునందే, జీవమను కృపావరమునందు పాలిభాగస్తులై దేవునిని సేవించాలనే ఉద్దేశ్యముతో ఏకత్వములో కలిసి ఒకరిగా నడవాలని పిలువబడియున్నాము.

ఆదికాండము 2:24 వచనమును మనము ఇదివరకు చదివియున్నాము, మనుష్యుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును వారేకశరీరమైయుందురు. "హత్తుకొను" అను పదమునకు "అంటిపెట్టుకొను, విడువకయుండు, ఏకమగు, ఏక ఉద్దేశ్యముతో ఉండు" అను అర్థములు కలవు. నేడు మీ వివాహబంధమునందు ఏదైనా సమస్య కలిగియుంటే కొన్ని ప్రశ్నలు మిమ్మును అడగనివ్వండి; మీరు మీ జీవితభాగస్వామితో ప్రవర్తించే విధానము, చేయుచున్నపనులు, మీరు వారితో చెప్పుచున్న విషయములు మిమ్ములను ఒకరినొకరు దగ్గరగా చేయునవిగా ఉన్నాయా? లేక కలహమునకు ఎడబాటుకు కారణమయ్యేవిగా ఉన్నాయా? వివాహవిషయములో లేఖనములు హత్తుకొనియుండుమని అంటిపెట్టుకొనియుండుమని ఆజ్ఞాపిస్తున్నాయి. కాబట్టి మీరు చేయుచున్న క్రియలు మీ బంధాన్ని నిర్మించేదిగా ఉన్నాయా? లేక కూల్చివేసేదిగా ఉన్నాయా? మీరు ఈ కొద్ది విషయాలను గమనించాల్సిన అవసరమున్నది.

ప్రేమ ఒక భావోద్వేగ అనుభూతి అని ప్రజలు భావిస్తారు; "ఒకప్పుడు నిన్ను ప్రేమించాను, ఇప్పుడు నాకు అలా అనిపించడం లేదు, ఇంక నేను నిన్ను ప్రేమించలేను", మీరొక కట్టుబాట్లు లేని మీ కుటుంబము కారణముగా మీరెప్పుడు ప్రేమను చూడలేదు. అది మీ కుటుంబములో వ్యక్తీకరించబడడం కూడా మీకు తెలియదు. మీరు ఏ వ్యక్తితోనైతే జతపరచబడ్డారో ఆ వ్యక్తిని అమితంగా ప్రేమించాలనుకున్నా కూడా మీరు కట్టుబాట్లు లేనివారైనందున మీరు ఇదివరకు ఎప్పుడూ ప్రేమ వ్యక్తీకరింపబడడము చూడలేదు, అనుభవించలేరు, బహుశా మీరు వైఫల్యం చెందవచ్చు. రాబోవు కొద్ది రోజులలో మీరు సలహా నిమిత్తము పెళ్లి "మేము కలిసి ఉండలేకపోవుచున్నాము, నేను వారిని ఇంక ప్రేమించలేను" అని చెప్పేవారిగా ఉంటారు. సరే, ఈ రోజు నేను మీకొక శుభవార్త తెచ్చాను. మీ వివాహబంధములో సమస్యలు ఉన్నట్లయితే మీరు వాటిని సరిదిద్దుకొనే విషయాలు కొన్ని ఉన్నాయి.

మీరు ఒక రిఫ్రిజిరేటర్ కొన్నప్పుడు అందులో ఏదైనా సమస్య ఉంటే దానికి సంబంధించిన సమాచార పుస్తకమును చూస్తారని మీకు తెలుసు. ఆ సమాచార పుస్తకము ఫలానా లోపమునకు బహుశా ఇది కారణము అని తెలియజేస్తుంది. లేదా మీరు దానిని సరిచేయువారియొద్దకు తీసుకుపెళ్లాలి. వివాహమును స్థిరపరచుటకు మరియు సరిచేయుటకు ఒక సమాచార పుస్తకమున్నది. దానిపేరు దేవుని వాక్యము మరియు తీతు 2:4 యందు బైబిల్ మనకు చెప్పునదేమనగా ప్రేమ నేర్పబడవలసియున్నది, నేర్చుకొనవలసియున్నది. మీరు కట్టుబాట్లు లేని కుటుంబమునుండి వచ్చిన యెడల నిజముగా మీ జీవిత భాగస్వామిని ప్రేమించడం ఏలాగో తెలియదు. -మీ వివాహము కూలిపోయే అవకాశముంది, -మీకొక శుభవార్త 1 యోహాను 5:3 నందు "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కాదు." అని చెప్పబడియున్నది. యేసు క్రీస్తు ఆజ్ఞలద్వారా ఆయన మనపట్ల ఎలా ప్రేమను, దయను, దాతృత్వముతో ప్రదర్శించారో మీ వివాహబంధములో కూడా ఏవిధముగా ఎదుటివ్యక్తి సంక్షేమమును ఎలా పెదకాలో నేర్పును. ఆ దేవుడు మీ కొరకు వైవాహిక పరిస్థితులను మార్చగలడు.

వివాహము అను అంశమునకు ఇది కేవలము పరిచయము మాత్రమే. దాని గురించి మనము మరొక పాఠములో కొనసాగనైయున్నాము. అయితే "మీరు మీ అధ్యయనమును నేడు కొనసాగించునట్లు దేవుడు మిమ్మును ఆశీర్వదించాలని" చెప్పుటకు ఆశపడుతున్నాను. ఈ అంశమును పరిశీలించిన కొలది దేవుడు మరెంతో జ్ఞానమును మరియు వివేకమును మీకు నేర్పించగలడని మేము విశ్వసించుచున్నాము.

## శిశ్యత్వపు ప్రశ్నలు

1. ఎఫెసీ 5:31-32 చదువుము. ఎఫెసీ 5:31; ఆదికాండము 2:24 నుండి ఎత్తి వ్రాయబడినది. ఎఫెసీ 5:32 ను పరిశీ-లించుట ద్వారా నిజముగా దేవుడు ఈ వాక్యభాగముద్వారా ఏమి మాట్లాడుచున్నాడని నీవనుకొనుచున్నావు?

2. యాకోబు 4:4–5 చదువుము. ఈ వచనములు ఏమని బోధించుచున్నవి?
జ.

3. 1 పేతురు 3:7 చదువుము. మీ భార్య లేక మీ భర్తతో ఏకస్తులై ప్రేమయందు ఎందుకు మీరు నడుచుకోవాలి?
జ.

4. యోహాను 15:5 చదువుము. క్రీస్తు మీ జీవితమునకు ప్రభువుగా లేకుండా మీ వివాహము సఫలమౌతుందా?
జ.

5. తీతు 2:4 చదువుము. ప్రేమ కేవలం ఒక భావోద్వేగము కాదు, లేఖనముల ప్రకారము ప్రేమ ____________.
జ.

6. 1 యోహాను 5:3 చదువుము. మనము దేవుని ఆజ్ఞలయందు నడుచుకుంటే మనము _____________ యందు నడుస్తాము.
జ.

7. మత్తయి 7:12 చదువుము. మన వివాహమునందు మనము సమస్య కలిగియున్నట్లయితే దానికి ఎవరో ఒకరు _____________ యందు నడుచుకొనుటలేదు.
జ.

8. 1 కొరింథి 13:4 చదువుము. ప్రేమ అనునది ____________
ఎ. భావోద్వేగమైనది
బి. ఒక వెచ్చని అనుభూతి
సి. దయ

## ప్రశ్నలతో ఉపయోగించబడిన లేఖనాలు

ఎఫెసీ 5:31–32 – (31) ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరు ఏకశరీరమగుదురు. (32) ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను.

యాకోబు 4:4–5 – (4) వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. (5) –ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా ఆపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా?

1 పేతురు 3:7 – అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి.

యోహాను 15:5 – ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.

తీతు 2:3–5 (3) ఆలాగుననే వృద్ధస్త్రీలు కొండెకత్తెలును, మిగుల మద్యపానాసక్తులునై యుండక, ప్రవర్తనయందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవునివాక్యము దూషింపబడకుండునట్లు, యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధిగలవారును మంచివారునైయుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశముచేయువారునై యుండవలెననియు బోధించుము.

1 యోహాను 5:3 – "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కాదు.

మత్తయి 7:12 – కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది.

1 కొరింథి 13:4 – ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు;

**జవాబులు**

1. ఎఫెసీ 5:31–32 చదువుము. ఎఫెసీ 5:31; ఆదికాండము 2:24 నుండి ఎత్తి వ్రాయబడినది. ఎఫెసీ 5:32 ను పరిశీ–లించుట ద్వారా నిజముగా దేవుడు ఈ వాక్యభాగముద్వారా ఏమి మాట్లాడుచున్నాడని నీవనుకొనుచున్నావు?
జ.క్రీస్తునందు మరియు ఆయన సంఘమునకు గల సంబంధము (వివాహమునకు జతపరచబడినది)

2. యాకోబు 4:4–5 చదువుము. ఈ వచనములు ఏమని బోధించుచున్నవి?
జ.దేవుడు మనలను మత్సరపడునంతగా ఆపేక్షించుచున్నాడు. మరియు ఆయన పట్ల మనము యథార్థముగా ఉండాలని కోరుచున్నాడు.

3. 1 పేతురు 3:7 చదువుము. మీ భార్య లేక మీ భర్తతో ఏకస్తులై ప్రేమయందు ఎందుకు మీరు నడుచుకోవాలి?
జ.నా ప్రార్థనలకు ఆటంకము కలుగకుండు నిమిత్తము

4. యోహాను 15:5 చదువుము. క్రీస్తు మీ జీవితమునకు ప్రభువుగా లేకుండా మీ వివాహము సఫలమౌతుందా?
జ.కాదు

5. తీతు 2:4 చదువుము. ప్రేమ కేవలం ఒక భావోద్వేగము కాదు, లేఖనముల ప్రకారము ప్రేమ ____________.
జ.బోధింపబడాలి

6. 1 యోహాను 5:3 చదువుము. మనము దేవుని ఆజ్ఞలయందు నడుచుకుంటే మనము ____________ యందు నడుస్తాము.
జ.ప్రేమయందు

7. మత్తయి 7:12 చదువుము. మన వివాహమునందు మనము సమస్య కలిగియున్నట్లయితే దానికి ఎవరో ఒకరు ____________ యందు నడుచుకొనుటలేదు.
జ.ప్రేమయందు

8. 1 కొరింథి 13:4 చదువుము. ప్రేమ అనునది ____________
జ.సి. దయ

# భాగము – 2

## పాఠము – 11

# వివాహము (భాగము –2)

**డాన్ క్రో**

ఈ సమావేశములో వివాహమును గూర్చి మరల చూద్దాం, "వివాహమనగా ఏమిటి?" అనునది ప్రశ్న. దీనిని గూర్చి ఎప్పుడైన ఆలోచించారా? బైబిల్ ప్రకారము ఇది దేవుని యోచన, దేవుడే దీనిని రూపొందించాడు. వివాహము ఇరువురు ఏకమగుట, ఐక్యమత్యము, ఏకీభవించుట,. ఆది 2ః24 "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడచి తన భార్యను హత్తుకొనును; వారు ఏకశరీరమైయుందురు" అని తెలుపుచున్నది. వివాహము ఏకమగుటకన్నను, ఏకీభవించుటకన్నను గొప్పదని మీరు ఆలోచించారా? ఉదాహరణకు 1 కొరింథి 6ః15, 16 నేను క్రైస్తవుడనైయుండి బయిటకు వెళ్లి వేశ్యతో సాంగత్యము చేసినచో ఆమెతో ఏకదేహమైయుందునని చెప్పుచున్నది. ఇప్పుడు ఆది 2ః24 వివాహము గురించి చెప్పుచున్నదానిని విచారించిచూడుము. దీనిని బట్టి వేశ్యతో కలిసికొనినంత మాత్రమున యాంత్రికంగా నేను నా భార్యను పరిత్యజించి ఆ వేశ్యతో వివాహము చేయబడిన వాడిని కానేరను. అయితే వివాహమేమిటి? వివాహము ఏకమగుట, ఏకీభవించుట, ఏకదేహమగుటయైనచో వేశ్యతో కలిసికొనుటలో వ్యత్యాసమేమిటి? ఎందుకనగా వేశ్యను కలిసికొనినప్పుడు ఆమెతో ఏకదేహమగుదును.

బైబిల్ వివాహము ఏకమగుట, ఐక్యమత్యము, ఏకీభవించుటకన్నను గొప్పదని చెప్పుచున్నది. అది నిబంధనలో ఏకమగుట, హెబ్రీ భాషలో నిబంధన అను పదము "బెరిత్" అను పదమునుండి వచ్చినది. దాని భావము ఒక చోట బంధించియుంచుట, మరణము వేరుచేయునంతవరకు నిబంధనలో కట్టబడియుండుట (ఃతినిటతినిణ). నేను వేశ్యయొద్దకు వెళ్లునంతటి పాపము చేసినట్లయితే ఆమెతో నాకు ఏ నిశ్చయత ఉండదు. వివాహముయొక్క సారాంశము ప్రధానంగా అందరిని, అన్నింటిని విడచిపెట్టుట. నీవు నీ తండ్రిని, నీ తల్లిని విడిచి నీ భార్యను హత్తుకొందువని బైబిల్ చెప్పుచున్నది. యెహెజ్కేలు "నీవు నాదానవైతివి" అని చెప్పుచున్నది. అనగా భార్య కొరకు సమస్తము విడచిపెట్టి, భార్యతో అంటుకట్టబడియుండుట. వాస్తవముగా నీవు వివాహితుడవైయుండి, అవినీతిపరుడిగా మరియొకరితో కలిసికొనినయెడల వివాహమును, నిబంధనద్వారా ఏర్పడిన నిశ్చయతను, ఏకత్వమును, ఐక్యమత్యమును అతిక్రమింతువు. యెహెజ్కేలు 16ః8 దీనిని వివాహ నిబంధన అని చెప్పుచున్నది. ఎఫెసీ 5 నుండి వివాహముద్వారా క్రీస్తు సంఘమును ప్రేమించిన విధముగా తన భర్త భార్యను ప్రేమించబద్ధుడైయున్నాడని యు, ఈ సంబంధము ప్రేమ నిబంధనయైయున్నదని నేర్చుకొనుచున్నాము. ప్రేమ ఏలుచుండెడి నియమమైనందున ఇది ప్రేమ నిబంధనయైయున్నది. అన్నిటికన్నను ప్రేమ ఏలుచుండు నియమమైయున్నది.

వివాహము ఐక్యమత్యముతో కూడిన నిబంధన. 1 పేతురు 3ః7 ప్రకారము "భార్య జీవమను కృపావరములో మీతో పాలివారైయున్నదని యెరిగి యెక్కువ బలహీనఘటమని భార్యను సన్మానించనియెడల ప్రార్థనలకు అభ్యంతరము కలుగునని" చెప్పుచున్నవి. దానిని గురించి ఆలోచించండి –భార్యతో దేవుడు ఏర్పరచిన వివాహసంబంధములో ఐక్యమత్యముతో సౌమ్యతతోను ఏకీభవించనియెడల మన ఆత్మీయ జీవితములో అభ్యంతరములు కలుగును. సామెతలు 2ః16,17 తన యౌవన కాలపు వివాహమున విడచిన స్త్రీని గురించి వివరించుచు వివాహము తన దేవుని నిబంధన అని చెప్పుచున్నది. ఇది చాలా గంభీరమైన విషయము. –ఇది మనము ఒక వ్యక్తితో చేయు నిబంధన అయినను ఇది దేవునియెదుట చేయు నిబంధనయైయున్నది. నేను ఇతరులకు పరిచర్య చేయుటకు ఇష్టపడువాడను, అయినను దేవుడు నాకు నియమించిన ప్రధానమైనది ఒకటున్నది అది వివాహముపై ధ్యానముంచుట. వివాహము అనగా మీ ధ్యానము (ఈనీఇబీబ) మీ భాగస్వామిపై నిలిపియుంచుట, నేనిదివరకు చెప్పిన ప్రకారము ప్రేమ ఏలుచుండు నియమమైయుండవలెను.

మత్తయి 7:12 "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది." అని చెప్పుచున్నది. ఖచ్చితముగా వివాహములో ఇది ఏలుచుండు నియమమైయున్నది. స్వార్థపూరితముగానైనను, ఎదుటివ్యక్తి మీకు ఏమి ఇవ్వగలరనియైనను ఆలోచించుట కాదు. బైబిల్ 1 కొరింథి 13:4 లో ప్రేమ, దయ చూపించును. ఇతరులప్రయోజనమును ఆలో–చించును అని చెప్పుచున్నది. ఎల్లప్పుడు దయగలిగి ఎదుటివ్యక్తి ప్రయోజనమునుగూర్చి ఆలోచించుట. వివాహము ఆ విధముగా నిర్మాణము చేయబడుటకు కారణము దేవునితో వాస్తవముగా ఉండవలసిన సంబంధమునకు ఉదాహరణయైయున్నది. ఆయనతో మనకు ఉండవలసిన నిత్యమైన, శాశ్వతమైన సంబంధమునకు సాదృశ్యముగా ప్రకృతిపరంగా ఒక మంచి వివాహము, ఘనమైనది, మరణమువరకు ఉండునది. పునరుత్థానమునందు, ఎవరును వివాహమాడరని బైబిల్ చెప్పుచున్నది. మంచి వివాహము –ప్రేమ నియమములతో కూడినదై –నిస్వార్థముగా ఎదుటివ్యక్తికి ఇచ్చునదని మనము గ్రహించవలెనని దేవుడు కోరుచున్నాడు. దేవుడు చెప్పునదేమనగా "మీరు వాస్తవముగా గ్రహించవలసినది ఏమనగా నేను మిమ్మును నాతో వివాహసంబంధములోనికి పిలిచియున్నాను – కొన్ని సంవత్సరములు కొనసాగి అంతమైపోవు తాత్కాలిక సంబంధముకాదు – శాస్వతమైన సంబంధము, నిరంతరము నా ప్రేమంత్తయు మీపై ప్రత్యక్షపరచబడు సంబంధము."

కొన్ని వివాహ నియమములను మీకు ఇచ్చుటకు అనుమతించండి. వివాహము కేవలము భాగస్తులు (ఎజీఫబినింఫబ) గా కాదు లోనగువారిగా ఉండుట (ఓంఫణంఫ) అది 4 వ అధ్యాయములో ఎరుగుట అని చెప్పబడియున్నది. కృపావరములో తోటి పాలివారని 1 పేతురు 3:7లో చెప్పబడియున్నది. వివాహము ఒక నిబంధనయైయున్నది అనగా ఒకరితో అంటుకట్టబడియుండుదానిలో సమర్పణ (అనీఎంతిబింనిబి) ఇమిడియున్నది. పాపము మొదటి సంఘములో ప్రవేశించలేదు, మొదటి వివాహములో ప్రవేశించెను, కావున వివాహమును గూర్చిన నియమనిబంధనలు అవసరమైయున్నవి. మన జీవితములో ప్రేమనియమములను పాటించవలెను. ప్రేమయొక్క నిర్వచనం వాస్తవముగా నిస్వార్థముగా నుండుట. యెషయా 53:6 "మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను" అయితే వివాహములో మన ధ్యాస ఎదుటివ్యక్తిపై కేంద్రీకరించబ–డి వారి ప్రయోజనమును మరియు మేలును కోరుదుము.

ఎఫెసీ పత్రికలో తన భార్యను ప్రేమించువాడు, తన స్వశరీరమును ప్రేమించుటతో సమానమని చెప్పుచున్నది. భర్తలమైన మనము దేవుడు అనుగ్రహించిన భార్యలను పోషించి, సంరక్షించబద్ధులమైయున్నాము. అనగా ఆమెను మెచ్చుకొనుట. మీ స్వశరీరమును ప్రేమించుట అనగా ఒక చోట కూర్చొని మీ చేతులు మీరే పట్టుకొని "ఓ నేను నిన్ను ప్రేమించుచున్నానని" మీతో మీరు చెప్పుకొనుట కాదు, ఏ మాత్రము అలా కాదు. మిమ్మును మీరు ప్రేమించుకొనుట అనగా మిమ్మును మీరు కాపాడుకొనుట, పోషించుకొనుట, మీ అవసరతలు మీరే తీర్చుకొనుట. మనము మన భార్యలను అలుసుగా తీసుకొనకూడదు. సమాజము ఎదుట వారి బలహీనతలను వ్యక్తపరచకూడదు. మనలను మనము ప్రేమించుకొనురీతిగా వారిని ప్రేమించవలయును.

మొదటగా మీరు మీ చేతులెత్తి దేవుడు మిమ్మును ప్రేమించుచున్నందుకు వందనములు తెలుపండి. రెండవదిగా ఆయన మీకు అనుగ్రహించిన మీ సహకారి మీ జీవిత భాగస్వామికొరకు వందనములు తెలుపండి. భార్యను మెచ్చుకొనక ఆమెను తగ్గించుట బైబిల్ స్వార్థమని, పాపమని చెప్పుచున్నది. అది మీ సమస్యకు ఒక భాగముకూడా కావచ్చును. ఎఫెస్సీ 5వ అధ్యాయములో యేసు సంఘమును వాక్యముతో ఉదక స్నానము చేత పవిత్రపరచి, పరిశుద్ధపరచెనని చెప్పుచున్నది. మీరు ఒకవేళ "నీవు దేనికి పనికిరావు, నీవు కురూపిపి, నీవు స్థూలకాయము గలదానవు" అని పలికినయెడల నీవు నీ వివాహమును అణగగొట్టి ఇరువురిలో ఏ ఒక్కరికిని మేలు చేయలేవు. ఎడబాటును మనస్సు విరిగిపోవుట, కలిగించు వాడవగుదువు. అయితే నీవు "ప్రియా, నీవు చేయు పనులన్నియు మంచివి, నేను నిన్ను మెచ్చుకొనుచున్నాను, నేను నిన్ను ప్రేమించుచున్నాను" అని దయతో మాట్లాడి మాటలను క్రియలద్వారా ఋజువు పరచినయెడల మీ భాగస్వామి ఆమెను గురించి మీరు పలికిన మాటలన్నిటి స్థాయికి ఎదుగును.

మీ వివాహజీవితములోని అనేక సమస్యలకు మీరు పలికే మాటలే కారణమని మీరు చూడలేరా? మీ భార్యను పైకెత్తుటకు బదులు ఆమెను అణగగొట్టుచున్నారు. ఈనాడు మీరు మీ భాగస్వామితో మంచిమాటలు పలుకవలెనని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను. ప్రేమ ఒక అనుభూతి కాదు; ప్రేమ మీరు ఎట్టి అనుభూతి గుండా వెళ్ళుచున్నను ఎదుటివ్యక్తి యొక్క మేలు మరియు ప్రయోజనమును కోరును. కఱ్ఱపైన అనేకమార్లు రంగుపూసినట్లు, ఈనాడు దయతో కూడిన కార్యములు చేయుటకు మొదలుపెట్టండి. ప్రేమ చిన్న చిన్న దయగల కార్యములు చేయుటద్వారా కట్టబడును. మీ భాగస్వామిపై ఆమెను ఘనపరచునట్టి, యోగ్యముగా ఎంచునట్టి

ప్రేమతో కూడి మాటలు మాట్లాడుట మొదలు పెట్టండి. వ్యత్యాసము మీరే చూడగలరు. ఈ నియమములు మీరు పాటించుచుండగా దేవుడు మిమ్మును దీవించును గాక!

## శిష్యత్వపు ప్రశ్నలు

1. సామెతలు 18:22 చదువుము. – "వివాహమనునది?"
ఎ) ఒక మంచి కార్యము బి) భయంకరమైనది సి) దేవుని సంతోషపరచునది
జ.

2. హెబ్రీ 13:4 చదువుము. – "వివాహ పాన్పు అనునది:"
ఎ) పాపము బి) మురికి లేక చెడు సి) పవిత్రమైనది
జ.

3. ప్రసంగి 9:9 చదువుము – "దైవికమైన వివాహము ప్రభువు ఈ జీవితములో నీకు అనుగ్రహించిన బహుమానము దానము." అవును/కాదు
జ.

4. 1 యోహాను 3:18 చదువుము – "మనము ప్రేమను ఏవిధముగా చూపించవలెను?"
జ.

5. ఎఫెసీ 5:28 చదువుము – "నా సొంత శరీరమును నిర్లక్ష్యము చేయని విధముగా నేను నా భార్యను నిర్లక్ష్యము చేయకూడదు." అవును/ కాదు
జ.

6. 1 యోహాను 3:16 చదువుము – "నిన్ను ప్రేమించుచున్నాను" అనే మాట క్రియతో కూడినదైతే అందముగా కనిపించును. యేసుక్రీస్తు మనకొరకు తనజీవితము అర్పించి తన వాక్కును దృఢపరిచారు. అలాగే సాధ్యమైనన్ని విషయములలో మన జీవిత భాగస్వామి నిమిత్తము మనముకూడా సమర్పించుకోవాలి." అవును/కాదు
జ.

7. ఎఫెసీ 5:25, 26 చదువుము – "నా భార్య నిమిత్తము ఏది మాట్లాడుచున్నానో దాని ప్రకారము తను జీవించును. ఆమెను గూర్చి నేను మాటలాడు నా మాటలవలన ఆమె శక్తివంతురాలైయుండును" అవును/కాదు
జ.

8. రోమా 8:38,39 మరియు 1 యోహాను 4:19 చదువుము – అన్యోన్యమైన మాటలవలన, క్రియలవలన మనము ప్రేమింపబడుచున్నాము. పరిశుద్ధగ్రంథములోని ఆయన ప్రేమలేఖలద్వారా అన్యోన్యతవలన ప్రేమింపబడ్డాము." అవును/కాదు
జ.

9. 1 యోహాను 5:3 మరియు 2 యోహాను 6 చదువుము – "యేసుక్రీస్తు ఆజ్ఞలవలన నిజమైన ప్రేమను వెల్లడిపరచియున్నారు. దేవుని మాటలవలన ఈ ప్రేమ సూత్రములను నేర్చుకొనుచున్నాము." అవును/కాదు
జ.

10. యోహా 14:15 చదువుము. –"ప్రేమ అనేది నీ ఉద్వేగము కాదు, అది ఇష్టము/చిత్తము బైబిల్ గ్రంథములో ఆజ్ఞలన్నియు మనిషి ఇష్టము/చిత్తము మేరకు ఇవ్వబడినవి, కాని అతని ఉద్వేగమునకు యివ్వబడలేదు. దేవుడు నీవు ఎలా క్రియ చేయాలని చెప్పారు, కాని ఎట్టి అనుభూతి చెందాలని చెప్పలేదు." అవును/కాదు
జ.

11. గలతీ 5:22, 23 చదువుము – "ప్రేమ ప్రకృతి సంబంధమైనది కాదు. అది పరిశుద్ధాత్మచేత మనిషిలో ఉత్పన్నము

చేయబడి సేర్చుకోవలసిన విషయము. ప్రేమయొక్క ఫలము."
ఎ. ఒక మనిషి ఆలోచన బి. మనిషి స్వభావము సి. దేవుని ఆత్మ
జ.

12. ఎఫెసీ 5ః31,32 చదువుము. "మంచి వివాహము దేనికి సాదృశ్యముగా ఉన్నది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగపడిన లేఖనములు

సామెతలు 18ః22 – భార్య దొరికినవానికి మేలు దొరికెను అట్టివాడు యెహోవావలన అనుగ్రహము పొందినవాడు.

హెబ్రీ 13ః4 – వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును.

ప్రసంగి 9ః9 – దేవుడు నీకు దయచేసిన వ్యర్థమైన నీ ఆయుష్కాలమంతయు నీవు ప్రేమించు నీ భార్యతో సుఖించుము, నీ వ్యర్థమైన ఆయుష్కాలమంతయు సుఖించుము, ఈ బ్రదుకునందు నీవు కష్టపడి చేసుకొనిన దానియంతటికి అదే నీకు కలుగు భాగము.

1 యోహాను 3ః18 – చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము.

ఎఫెసీ 5ః28 – అటువలెనే పురుషులుకూడా తమ సొంత శరీరములనువలె తమ భార్యలను ప్రేమింపబద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు.

1 యోహాను 3ః16 – ఆయన మన నిమిత్తము మన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ ఎట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడా సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమై యున్నాము.

ఎఫెసీ 5ః25–27 – పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను.

రోమా 8ః38, 39 – మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవునిప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను.

1 యోహాను 5ః3 – మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.

యోహాను 14ః15 – మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు.

గలతీ 5ః22, 23 – (22) అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము. (23) ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు.

ఎఫెసీ 5:31, 32 – (31) ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరు ఏకశరీరమగుదురు. (32) ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను.

**జవాబులు**

1. సామెతలు 18:22 చదువుము. – "వివాహమనునది?"
ఎ) ఒక మంచి కార్యము బి) భయంకరమైనది సి) దేవుని సంతోషపరచునది
జ.ఒక మంచి కార్యము దేవుని సంతోషపరచునది

2. హెబ్రీ 13:4 చదువుము. – "వివాహ పాన్పు అనునది:"
ఎ) పాపము బి) మురికి లేక చెడు సి) పవిత్రమైనది
జ.పవిత్రమైనది

3. ప్రసంగి 9:9 చదువుము – "దైవికమైన వివాహము ప్రభువు ఈ జీవితములో నీకు అనుగ్రహించిన బహుమానము దానము." అవును/కాదు
జ.అవును

4. 1 యోహాను 3:18 చదువుము – "మనము ప్రేమను ఏవిధముగా చూపించవలెను?"
జ.క్రియతోను సత్యముతోను

5. ఎఫెసీ 5:28 చదువుము – "నా సొంత శరీరమును నిర్లక్ష్యము చేయని విధముగా నేను నా భార్యను నిర్లక్ష్యము చేయకూడదు." అవును/ కాదు
జ.అవును

6. 1 యోహాను 3:16 చదువుము – "నిన్ను ప్రేమించుచున్నాను" అనే మాట క్రియతో కూడినదైతే అందముగా కనిపించును. యేసుక్రీస్తు మనకొరకు తనజీవితము అర్పించి తన వాక్కును దృఢపరిచారు. అలాగే సాధ్యమైనన్ని విషయములలో మన జీవిత భాగస్వామి నిమిత్తము మనముకూడా సమర్పించుకోవాలి." అవును/కాదు
జ.అవును, క్రియలలో మన ప్రేమను చూపించవలెను.

7. ఎఫెసీ 5:25, 26 చదువుము – "నా భార్య నిమిత్తము ఏది మాట్లాడుచున్నానో దాని ప్రకారము తను జీవించును. ఆమెను గూర్చి నేను మాటలాడు నా మాటలవలన ఆమె శక్తివంతురాలైయుండును" అవును/కాదు
జ.అవును గ్రీకు భాషలో "రెమ" అనగా పలుకబడే మాటలు అని అర్థము (ఎఫె 5:26)

8. రోమా 8:38,39 మరియు 1 యోహాను 4:19 చదువుము – అన్యోన్యమైన మాటలవలన, క్రియలవలన మనము ప్రేమింపబడుచున్నాము. పరిశుద్ధగ్రంథములోని ఆయన ప్రేమలేఖలద్వారా అన్యోన్యతవలన ప్రేమింపబడ్డాము." అవును/ కాదు
జ.అవును, దేవుని వాక్యమంతయు ప్రేమతో నింపబడియున్నది.

9. 1 యోహాను 5:3 మరియు 2 యోహాను 6 చదువుము – "యేసుక్రీస్తు ఆజ్ఞలవలన నిజమైన ప్రేమను వెల్లడిపరచియున్నారు. దేవుని మాటలవలన ఈ ప్రేమ సూత్రములను నేర్చుకొనుచున్నాము." అవును/కాదు
జ.అవును

10. యోహా 14:15 చదువుము. –"ప్రేమ అనేది నీ ఉద్వేగము కాదు, అది ఇష్టము/చిత్తము బైబిల్ గ్రంథములో ఆజ్ఞలన్నియు మనిషి ఇష్టము/చిత్తము మేరకు ఇవ్వబడినవి, కాని అతని ఉద్వేగమునకు యివ్వబడలేదు. దేవుడు నీవు ఎలా క్రియ చేయాలని చెప్పారు, కాని ఎట్టి అనుభూతి చెందాలని చెప్పలేదు." అవును/కాదు
జ.అవును

11. గలతీ 5:22, 23 చదువుము – "ప్రేమ ప్రకృతి సంబంధమైనది కాదు. అది పరిశుద్ధాత్మచేత మనిషిలో ఉత్పన్నము చేయబడి నేర్చుకోవలసిన విషయము. ప్రేమయొక్క ఫలము."
ఎ. ఒక మనిషి ఆలోచన బి. మనిషి స్వభావము సి. దేవుని ఆత్మ
జ.దేవుని ఆత్మ

12. ఎఫెసీ 5:31,32 చదువుము. "మంచి వివాహము దేనికి సాదృశ్యముగా ఉన్నది?
జ.యేసుక్రీస్తుకును, సంఘమునకును సాదృశ్యముగా ఉన్నది.

# భాగము – 2

## పాఠము – 12
# దేవుని ప్రేమను పోలిన ప్రేమ (భాగము – 1)
డాన్ క్రో

దేవుని ప్రేమను పోలిన ప్రేమను గురించి నేడు మనము మాట్లాడబోవుచున్నాము. 1 కొరింథి 13:13 చెప్పుచున్నది, "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే." 1 కొరింథి 14:1 "ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుడి. ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో ఆపేక్షించుడి; విశేషముగా మీరు ప్రవచనవరము ఆపేక్షించుడి." అని చెప్పుచున్నది. బైబిల్ ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుడి, అపేక్షించుడి దానిని మీ ఉన్నతమైన గురిగా కలిగియుండుడి అని చెప్పుచున్నది. కొన్ని తర్జుమాలలో దానిని మీ అత్యున్నతమైన అన్వేషణగా కలిగియుండుమని వ్రాయబడియున్నది. ఈ జీవితమునుండి మనము నిత్యత్వమునకు తీసుకొనిపెళ్ళనది ఇది ఒక్కటే. మనము మన వాహనములు, భవనములు, ధనమును తీసుకొని పెళ్ళలేము, గాని యేసుక్రీస్తు పరిశుద్ధాత్మద్వారా మన జీవితములోనికి ఇచ్చిన ప్రేమను మాత్రమే తీసుకొని పెళ్ళుదుము. శాశ్వతమైన విలువ మరియు సారము ప్రేమ మాత్రమే కలిగియున్నది.

ప్రేమ వాస్తవముగా ఏమైయున్నది? నేను నా భార్యను ప్రేమిస్తున్నాను, ఐస్ క్రీమ్ ప్రేమిస్తున్నాను, ఆపిల్ ను ప్రేమిస్తున్నాను అని అంటూంటారు. ప్రేమను వర్ణించుటకు ఆంగ్లములో ఒకే ఒక్క పదము కలదు; కావున నేను నా భార్యను ప్రేమించుచున్నాను అని చెప్పి, తరువాత నేను పిల్లిని ప్రేమిస్తున్నాను అని చెప్పినచో నా భార్య మనస్సు ఆనందించునా? ఏ మాత్రము ఆనందించదు. నేను చెప్పుచున్నదానిని మీరు గ్రహించుచున్నారా? కొందరు ప్రేమ అంటే లైంగిక ఆకర్షణ అనుకొందురు. మరియు కొందరు మంచి అనుభూతి అనుకొందురు. అయితే గ్రీకు భాషలో నాలుగు ముఖ్య పదములు కలవు. ఒకటి "ఇరోస్", ఇది బైబిల్ లో వాడబడని పదము, అయితే అది లైంగిక ఆకర్షణకు వినియోగించు పదమైయున్నది. దేవుడు లేఖనములలో ఒక మనుష్యుడు తన తండ్రిని, తన తల్లిని విడిచి, తన భార్యను హత్తుకొనును వారేక శరీరమగుదురు అని చెప్పినప్పుడు అట్టి ప్రేమను నిర్ణయించెను. బైబిల్ లోని పరమగీతము అను పుస్తకము లైంగిక సంబంధమైన ప్రేమను వివాహమునకు పరిమితి చేయుటను తెలుపుచున్నది. ఇతర రకమైన ప్రేమలు, మానవజాతి అంతయు వినియోగించుకొనే స్వతంత్రము కలదు. అయితే "ఇరోజ్" వివాహసంబంధమునకు పరిమితి చేయబడినది.

మరొకరకమైన ప్రేమ "స్టోర్జ్", ఇది కుటుంబసభ్యులమధ్య కొనసాగే అనురాగము. మూడవది "ఫిలాయో" దీని మూలపదము "ఫిలియో". ఈ పదముయొక్క భావము అభిమానముతో కూడిన లేక ఉత్సాహముతో కలిగించే ఒక అనుభూతి, ఇది క్రొత్తనిబంధనలో డెబ్బది రెండుసార్లు ఉపయోగించబడెను. "నేను ప్రేమలో పడ్డాను మరియు ప్రేమ చల్లారిపోయింది." అని చెప్పేవారు, అదే ప్రేమ అని భావించి అలా మాట్లాడుచుంటారు. మీ వివాహము అటువంటి ప్రేమపై కట్టబడినట్లయితే మీరు హెచ్చు, తగ్గు స్థాయిలలో కొనసాగుచుందురు. ఆ కారణముచే మీరు ప్రేమలో పడుట దానిలోనుండి బయట పడుట సంభవించుచునేయుండును

మనము దేవుని ప్రేమను పోలిన ప్రేమతో అనగా "అగాపే" ప్రేమతో ప్రేమించవలెనని బైబిల్ చెప్పుచున్నది. "అగాపే" ప్రేమ అనగానేమి? అది అనేక కోణములు కలిగినది. 1 కొరింథి 13 వ అధ్యాయములో దీని సంపూర్ణ నిర్వచనము ఇవ్వబడియున్నది. 1 యోహాను 5:3 "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు." యేసు యొక్క ఆజ్ఞలు ప్రేమను స్పష్టము చేయుచున్నవి. అన్నిటియొక్క సారాంశమును నేను మత్తయి 7:12 ద్వారా తెలుపదలచుకొన్నాను "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది." ఇది సంఘములోని వారెవరును నన్ను ప్రేమించరు, నన్ను ఎవరు పట్టించుకోరు, ఇదీ, అదీ మరొకటి అనే విషయం కాదు.

అలా కాదు, మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో మొదట మీరే వారికి ఆలాగున చేయుడి. అదే ప్రేమ. ఇది మన శరీర ధర్మము స్వభావమునకు మరియు మన సహజమైన వ్యక్తిత్వమునకు వ్యతిరేకమైనది గనుక "అగపే" ప్రేమను కనపరచుటకు మనకు దేవుడు అవసరమైయున్నాడు. బైబిల్ ఆత్మ ఫలము ప్రేమ మరియు దేవుడు ప్రేమయైయున్నాడని చెప్పుచున్నది. ప్రేమకు ఆయనే ఉత్పత్తి స్థానము, మరియు తన ఆజ్ఞలద్వారా ప్రేమించుట మనకు నేర్పువాడైయున్నాడు. ఆయనే మన శరీరమును అధిగమించి, సరియైన నిర్ణయములు, వాటిని ఎంపిక చేసికొనుటకును, నియమానుసారముగా పనులు చేయుటకు మనకు శక్తి అనుగ్రహించును.

నేను ఆండ్రూ వోమాక్ గారి పరిచర్యలో పనిచేస్తాను, కొన్ని సంవత్సరములక్రితం అలవాటు ప్రకారము పని ముగించిన తరువాత ప్రార్థించుటకు పార్క్ కు వెళ్లాను. "దేవా, నేను ఎవరికైనా పరిచర్య చేయాలని ఆశిస్తున్నాను" అని చెప్పాను. వాతావరణము చాలాబాగుంది, ఒక చిన్న బాలుడు, చిన్న బాలికను ఊయలమీద చూసాను, మూడవది ఖాళీగా ఉండడం చూచి వెళ్లి కూర్చున్నాను. ఆ చిన్న బాలికవైపు చూచి "ఈరోజు చాలా బాగుంది కదా?" అని పలుకరించాను. ఆ బాలిక "నేను ఇంగ్లీష్ మాట్లాడలేను" అని జవాబిచ్చింది, అప్పుడు నేను "మీరు ఎక్కడినుండి వచ్చారు?" అని అడిగాను, రుమేన్యా నుండి వచ్చినట్లు తెలిపింది. అక్కడ కొందరు రుమేన్యాకు చెందినవారున్నారని, నేను వారి పిల్లలతో మాట్లాడుటను బట్టి నావైపు ఆశ్చర్యంగా చూస్తున్నారని ఎరిగి వారిదగ్గరకు వెళ్లి "నేను మీకు సహాయము చేయాలని ఆశిస్తున్నాను" అని చెప్పాను. వెంటనే వారు "మీరు మాకు సహాయము చేస్తారా? మేమెవరో మీకు తెలియదు. మాకు సహాయము చెయ్యాలని ఎందుకు అనుకొనుచున్నారు?" అని అడిగారు. "ఎందుకనగా దేవుడు మీకు సహాయము చేయగోరుచున్నాడు" అని అన్నాను. నేను 1 యోహాను 3:18 "...మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము" అను వాక్యముతోను ధ్యానించుచుంటిని. మనము మాటతోను, నాలుకతోను మాత్రమేకాక క్రియతోను ప్రేమించవలెను. సాధారణముగా నేను డబ్బు నా యొద్ద ఉంచుకొనను గాని ఆ దినము నావద్ద కొంత డబ్బు, నేను ఉపవాసముతో ఉన్నందున కొంత ఆహారముకూడా ఉండెను. అవి వారికి అందించి "ఇది మీ కుటుంబము కొరకు" అని చెప్పితిని. అది వారిలో భావోద్రేకము కలిగించింది. "మీరెవరు" అని అడిగారు, నేను "ఇది దేవుడు మనము కలిసికొనుటకు ఏర్పరచిన దైవిక సంకల్పము, నేను మరల మిమ్ములను కలుస్తాను" అని చెప్పాను.

నేను ఇంటికి వెళ్లి నా భార్యతో రుమేనియుల గురించి చెప్పాను. మరునాడు వారికొరకు భోజనము, ఒక పెట్టెనిండుగా వంట సామాగ్రి కొని తిరిగి నా భార్యతో పాటు పార్కుకు వెళ్లాము. రుమేన్యా వారు వారి పిల్లలతో బాటు పార్కులో ఉండిరి. నేను "మీ కోసం బహుమానములు తెచ్చాము అయితే వాటి బరువు చాలా ఎక్కువ ఉన్నందున మీరు నివాసం చేస్తున్న స్థలము వరకు నా వాహనములో తెచ్చి ఇచ్చెదను" అని చెప్పాను. వారుంటున్న చిన్న ఇంటిలోనికి వెళ్లి వెండితో చేసిన పాత్రలు ఒక్కొక్కటి వారికి ఇస్తుండగా వారి బుగ్గపై కన్నీళ్ళు జారడం మొదలైంది, అప్పుడు ఆ స్త్రీ "నాకు ఏడుపొస్తుంది! నాకు ఏడుపొస్తుంది!" అని చెప్పి ఏడువసాగింది. నేను "మా ఇంటిలో సోమవారము రాత్రి బైబిలు అధ్యయనము జరుగును, నేను మిమ్ములను ఆహ్వానించాలనుకొనుచున్నాను" అని చెప్పాను. "మాకు రావాలని ఉంది" అని చెప్పారు. అయితే నేను "మీకు నేను బహుమతులు ఇచ్చినందుకు కాదు" అన్నాను. "లేదు, మీ స్నేహితులతో కలుసుకొనుటకు రావాలనుకొనుచున్నాము" అని చెప్పారు.

వారికి ప్రయాణ సౌకర్యము లేనందున నేనే వారిని మా యింటికి తీసుకొని వెళ్లడం మొదలుపె–ట్టాను. ఎంతో సమయము గడవకముందే దేవుడు వారిని తాకనారంభించెను. వారికి ఇంగ్లీషు భాష ఎక్కువగా తెలియక పోయినను మేము ప్రార్థించుచుండగా ఆయన వారిని తాకెను, ఆయన ప్రేమ ప్రత్యక్షత వారికి కలిగెను. కొద్ది కాలములో మేము ఇంకొక రుమేన్యా జంటను కలుసుకొంటిమి, మొదటి జంటతో నేను "ఇంకొక రుమేన్యా జంటను కలుసుకొనుటకు నాకు సహాయము చేయుదురా?" అని ప్రశ్నించితిని. వారు సమ్మతించిరి, ఆ రెండవ జంట ఒకరోజు ఫోన్ చేసి "డాన్ గారు మేము మీ గురించి వినియున్నాము. ఒంటరితనముతో బాధపడుచున్నాము, మిమ్మును కలవాలని ఆశిస్తున్నాము" అని చెప్పారు. మొదటి జంటతో వారిని దర్శించుటకు, బహుమానములు, భోజనము, అన్ని రకముల వస్తువులు తీసుకొనివెళ్లి తరచుగా వారిని దర్శించితిని. మొదటి జంట వారితో "మీరు బైబిల్ అధ్యయనమునకు రాలాలి. వారు యేసునుగూర్చి బోధిస్తారు. చాలా అద్భుతముగా ఉంటుంది" అని చెప్పేంతవరకు అంతా సవ్యంగానే ఉంది. అది చెప్పిన వెంటనే వారు "ఆగండి! మేము ఒక కమ్యూనిష్టు దేశమునుండి (అనీఎఎబీనితిబబి అనీబీనిబిఖళ) వచ్చియున్నాము, దేవుడు ఉన్నాడో లేదో మేమెరుగము. ఆ యేసును గూర్చిన వ్యర్థపు మాటలు మాకువద్దు" అని చెప్పారు.

నేను "మీ స్నేహితునిగా ఉండనివ్వండి" అన్నాను. వారంతములో వారిని బయటకు తీసుకొనివెళ్లి వారికి అక్కరగా ఉన్న వాటిని కొనేవాడిని. "మీకు కోటు అవసరము లేదా" అని అడిగాను, అయితే వారు ఇబ్బందిప–

డుతూ అయిష్టముగా "సరే, అవును కావాలి, అయితే ....." అన్నారు. వారిని క్రియతో ప్రేమించుచు "సరే, ఈ కోటు మీ కొరకు తీసుకుందాము" అన్నాను, "బహుశా అక్కడ కొందరు అమెరికనులు నీకు ఉద్యోగము ఇప్పించగలవారు ఉండవచ్చును" అని చెప్పేంతవరకు వారు మాయింటిలో జరుగు బైబిల్ తరగతికి రాలేదు. ఆ విధంగా చెప్పినవెంటనే వారు వచ్చిరి. ఆ రాత్రి బైబిల్ తరగతిలో నేను ప్రభువుతో ఒక బుద్ధిహీనమైన విధముగా మాట్లాడాను, "ప్రభువా, ఈ రోజు నీవు నాకు వాస్తవమైన భాషల వరము ఇవ్వబోవుచున్నావు, ఎందుకనగా వీరితో మేము సంభాషించలేక పోవుచున్నాము" ఆ రాత్రి అక్కడ కొందరు అమెరికనులు వారి సాక్ష్యము పంచుకొనిరి. నేను మాట్లాడుట మొదలుపెట్టగానే రుమేన్యా నుండి వచ్చిన రెండవజంట స్త్రీలో ఏదో జరుగుచున్నట్లు నేను గ్రహించితిని. కూడిక ముగిసిన వెంటనే నేను "ప్రార్థన చేద్దాము" అని చెప్పాను, మేము ప్రార్థన చేయుచుండగా హఠాత్తుగా దేవుడు వారిని దర్శించెను. మరియు ఆ గదిలోని వాతావరణమంతయు ఆయన ప్రేమతో నింపబడిపోయెను. ఆ స్త్రీ "అమెరికనులు మాట్లాడినప్పుడు నేను అర్థము చేసుకోలేకపోయాను, మీరు లేచి యేసుని గురించి ఆయన ప్రేమను గురించి ఆయనతో మనము సంబంధము కలిగియుండుటకు ఆయన ఏమిచేసాడో చెప్పినప్పుడు మీరు పలికిన ప్రతిమాట నేను గ్రహించగలిగితినని మీరెరుగుదురా! నేను సంపూర్ణముగా గ్రహించాను! అది దేవుడే చేసాడు! దేవుడే చేసాడు!" దానిని బట్టి రుమేనీయులు మాత్రమేకాదు అందరిజీవితము మార్పునొందెను.

తరువాత ఏమి జరిగిందో చెప్పనివ్వండి. ప్రతి సోమవారము రాత్రి మా ఇల్లు అంతర్జాతీయులతో –రూమేన్యా దేశస్తులు, బల్ గేరియా దేశస్తులు, రష్యాదేశస్తులతో నిండిపోసాగెను. దేవుడు వారి జీవితములను మార్చుచుండెను. మేము వారిని ప్రేమించుచున్నామని వారెరిగియుండిరి. ఆఫ్రికా దేశస్తులు కూడా వచ్చుచుండిరి. మేము ఒకరితోనొకరు మాట్లాడుకోలేకపోయినను (భాషనుబట్టి) మేము ప్రార్థించునప్పుడు, దేవుడు తానే వారికి ప్రత్యక్షపరచుకొనునని వారెరిగియుండిరి. నేను వారిని ప్రేమించుచున్నానని వారి నిమిత్తము ఏదైనా చేయుటకు సిద్ధమనస్సు కలిగియున్నానని వారెరిగియుండిరి. దేవుడు వారి జీవితములను, ఇతరుల జీవితములను కూడా మార్చుచుండెను, అది ఏవిధముగా జరిగెనో నేను చెప్పగోరుచున్నాను. ఒకనాడు నేను పార్కులో వేరే వర్ణము, వేరే దేశమునకు చెందిన వారిని చూచుటవలన కలిగెను. నాలో ఉత్సాహముతో కూడిన అనుభూతి ఏమియు కలుగలేదు, అయితే మనుష్యులు ఏమి చేయవలెనని మీరు కోరుదురో వారికి మీరును ఆలాగుచేయుట ప్రేమ అని నేను ఎరిగియుంటిని. నా అనుభూతితో ప్రమేయము లేకుండా నేను వారి మేలును, ప్రయోజనమును కోరితిని, ఏమి జరిగిందో మీరెరుగుదురా? వారు దానిని తెలిసికొనిరి "ఫిలియా" ప్రేమ వారిలో ఉత్పన్నమాయెను, ఆ ప్రేమ వారికి నా పట్ల సద్భావము కలిగించెను, వారు నాతో నేను నిన్ను ప్రేమించుచున్నాను" అని చెప్పుచు, నన్ను కౌగలించుకొని ముద్దుపెట్టుట మొదలుపెట్టిరి. మీ అనుభూతితో ప్రమేయము లేకుండా ఇతరుల క్షేమము, మేలును కోరండి, అది వారిలో మీపట్ల అనుభూతిని ఉత్పన్నము చేయును.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 1 యోహాను 5:3 చదువుము – "దేవుడు తన ప్రేమను దేనిద్వారా చూపెను?"
జ.

2. రోమా 13:9, 10 చదువుము – రోమా 13:9,10 లో ప్రేమించుమను ఆజ్ఞ ఏ విధముగా చూపించబడెను?
జ.

3. రోమా 12:19–21 చదువుము – ప్రేమించుటకు ఇష్టము లేకపోయినను, మన శత్రువులను ఏ విధముగా ప్రేమించవలయును?
జ.

4. తీతు 2:4 చదువుము – ప్రేమ గూర్చి ఈ వచనము మనకేమి తెలుపుచున్నది?
జ.

5. 1 కొరింథి 13:4–8 చదువుము – ప్రేమయొక్క నియమములు వివరముగా వర్ణించుము.
జ.

6. 1 యోహాను 3:18 చదువుము – ప్రేమను ఎలా అభ్యాసము చేసుకోవాలి?

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

1 యోహాను 5:3 – మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.

రోమా 13:9, 10 – (9) ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు అనునవియు, మరి ఏ ఆజ్ఞయైన ఉన్నయెడల అదియు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నవి. (10) ప్రేమ పొరుగువానికి కీడుచేయదు గనుక ప్రేమకలిగియుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.

రోమా 12:19–21 – (19) ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి–పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది. (20) కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. (21) కీడువలన జయింపబడక, మేలుచేత కీడును జయించుము.

తీతు 2:4 – యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసుకొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధిచెప్పుచు.... బోధించుము.

1 కొరింథీ 13:4–8 – (4) ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; (5) అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. (6) దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. (7) అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. (8) ప్రేమ శాశ్వతకాలముండును.

1 యోహాను 3:18 – చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము.

### జవాబులు

1. 1 యోహాను 5:3 చదువుము – "దేవుడు తన ప్రేమను దేనిద్వారా చూపెను?"
జ.తన ఆజ్ఞలవలన

2. రోమా 13:9, 10 చదువుము – రోమా 13:9,10 లో ప్రేమించుమను ఆజ్ఞ ఏ విధముగా చూపించబడెను?
జ.ప్రేమ పొరుగువానికి కీడు చేయదు. ఏ ప్రతి ఆజ్ఞయు ఎవరితో ఏవిధముగా వ్యవహరించవలెనో చూపుచున్నది.

3. రోమా 12:19–21 చదువుము – ప్రేమించుటకు ఇష్టము లేకపోయినను, మన శత్రువులను ఏ విధముగా ప్రేమించవలయును?
జ.నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము. దప్పిగొనియుంటే దాహమిమ్ము. మనము ఎట్టి అనుభూతి కలిగియున్నామని చూడక, ఇతరుల క్షేమముకొరకు, ఆశీర్వాదముకొరకు మేలు చేయవలెను.

4. తీతు 2:4 చదువుము – ప్రేమ గూర్చి ఈ వచనము మనకేమి తెలుపుచున్నది?
జ.ప్రేమ బోధింపబడవచ్చును. అది ఒక అనుభవం మాత్రమే కాదు.
5. 1 కొరింథీ 13:4–8 చదువుము – ప్రేమయొక్క నియమములు వివరముగా వర్ణించుము.
జ.ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును

మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; ఆన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును.

6. 1 యోహాను 3:18 చదువుము – ప్రేమను ఎలా అభ్యాసము చేసుకోవాలి?
జ.మాటతోను నాలుకతోనుకాక, క్రియతోను సత్యముతోను ప్రేమింతము

# భాగము – 2

## పాఠము – 13

# దేవుని ప్రేమను పోలిన ప్రేమ (భాగము – 2)

**డాన్ క్రో**

దేవునిప్రేమను పోలిన మొదటి భాగములో, పార్కులో కలిసిన మొదటిజంటనుగూర్చి మీకు తెలిపిన తరువాత జరిగిన విషయములను చెప్పాలని ఆశించుచున్నాను, దానికి ముందు, దేవుని ప్రేమను గురించి మనము ముందు మాట్లాడిన విషయములను జ్ఞాపకం చేయ్యాలని ఆశిస్తున్నాను. యేసుక్రీస్తు దేవునిప్రేమయొక్క అత్యున్నతమైన మూర్తిమంతమైయున్నాడు. అయినను బైబిల్ లో వ్రాయబడిన వాటిప్రకారము ఆయన "నేను నిన్ను ప్రేమించుచున్నాను" అని చెప్పినట్లు లేదు. అది అద్భుతము కాదా? ప్రేమయొక్క అత్యున్నతమైన మూర్తిమంతమైయుండియు, ఒక్కసారికూడా, "నేను నిన్ను ప్రేమించుచున్నాను" అని చెప్పలేదు. ఎందుకో మీకు తెలుసా? ఎందుకంటే ప్రేమ మాటలకు మీంచినది, అది క్రియ. నేను నా భార్యతో "నేను నిన్ను ప్రేమించుచున్నాను అని చెప్పి బయటకు పెళ్లి వ్యభిచారము చేసినచో ఆమె నా మాటలు నమ్ముతుందా లేక నా క్రియలను నమ్ముతుందా? ఆమె నేను చేయుదానినే నమ్మును. ఎందుకనగా ప్రేమ 95% మాటలు లేకుండా క్రియలో చూపునది; అది మీరు పలికే మాటల్లో కాకుండా మీరు చేసే పనులలో కనబడుతుంది.

1 యోహాను 3:18 లో "మాటతోను, నాలుకతోను, కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము" అని చదువుచున్నాము. ప్రేమ క్రియారూపకమైన పదము. మత్తయి 25:35,36 "నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి; పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినైయుంటిని నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును" అని ప్రేమవలన చేయబడు కార్యములను వివరించెను. తరువాత 40వ వచనములో "మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను" ప్రేమ క్రియారూపము ధరించునదిగా చూడవచ్చును. హెబ్రి 6:10 "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు." అని తెలుపుచున్నది. మత్తయి 22లో అన్నిటికన్నా ముఖ్యమైన ఆజ్ఞ ఏది అని యేసును ప్రశ్నించినప్పుడు ఆయన దేవుడైన ప్రభువును ప్రేమించుట మరియు పొరుగువారిని ప్రేమించుట అని చెప్పెను. దీనిని సరియైన విధముగా గ్రహించినచో ఈ రెండు ఒకే ఆజ్ఞయైయున్నది. అల్పులైన ఈ నా సహోదరులకు చేయునప్పుడు వాస్తవముగా నాకు చేసినట్లే అని యేసు చెప్పెను. ఇతరులను ప్రేమించుటద్వారా యేసును ప్రేమించుటకు మనము అద్భుతమైన తరుణమును కలిగియున్నామని బైబిల్ చెప్పుచున్నది.

ఇంతకుముందు పాఠములో నేను రుమేన్యా వారిని గూర్చి చెప్పాను. నా అనుభూతితో ప్రమేయములేకుండా వారి మేలు మరియు క్షేమము కోరుటవలన వారి జీవితములు మార్పు చెందెను. యేసు చేసిన విధముగా వారి వర్ణము, జాతి బేధములేకుండా వారి మేలు మరియు క్షేమము కోరి దేవునిప్రేమను పోలిన ప్రేమను చూపించితిమి. యేసు సిలువకు పెళ్లాలనుకోలేదు. "తండ్రీ నీ చిత్తమైతే ఈ పాత్రను తొలగించుము, అయినను నా చిత్తముకాదు నీ చిత్తమే సిద్ధించునుగాక" అని చెప్పెను. తన అనుభూతితో నిమిత్తములేకుండా మనమేలు మన క్షేమము కోరెను.

రుమేన్యా వారు ఫోన్ చేసారు. గత 7 1/2 సం ॥ వారు అమెరికాలో ఉంటున్నారు. కాన్ సాస్ అనే పట్టణములో ఉద్యోగము చేయుచుండిరి. కన్నీళ్లతో ఈ విధముగా చెప్పారు. "ప్రభుత్వమునుండి వచ్చిన ఉత్తర్వు ప్రకారము 30 రోజుల్లో పై న్యాయస్థానములో ఫిర్యాదు చేసుకోవాలి, వారి అనుమతి దొరకనిచో మేము మేము ఈ దేశమునుండి పెళ్లగొట్టబడెదము" అట్టి పరిస్థితిలో రెండు లేక మూడు శాతమే దేశములో ఉండనిచ్చే అవకాశము

ఉంటుంది. వీరికి ఆ అవకాశముకూడా లేదని లాయర్ తెలిపియుండెనని వారితో చెప్పెను. ఇప్పుడు వారి పిల్లలు రుమేన్యా భాష కూడా మరిచిపోయారు. – ఇప్పుడు వారిని వెనుకకు పంపించుట చాలా అన్యాయముగా తోచింది.

వారు కాన్ సాస్ లో ఉన్నందున నా స్నేహితునికి పరిచయస్తుడైన కాంగ్రెస్ కార్యకర్త, కాన్ సాస్ సెనేటర్ సామ్ బ్రౌనుబాక్ గారిని సంప్రదించవలసినదిగా హెచ్చరించబడెను. అది అద్భుతముగా తోచింది ఎందుకనగా ఆ సెనేటర్ దగ్గర నా స్నేహితురాలు కిమ్ పనిచేయుచుండెను. కిమ్ తో మాట్లాడిన వెంటనే వాషింగ్ టన్ డి.సి. లో ఆ నలుగురిని ఆ పనిలో నియమించింది. ఆ తరువాత వారిని గురించి "మంచివారు, పన్నులు చెల్లించువారు, వారు కష్టపడి పనిచేయువారు, వారి అవసరత ఇక్కడ ఉంది" అని సిఫారసు చేయబడింది. ఒక వార్త పత్రికనిండా వారిని గూర్చిన విషయమంతయు అచ్చువేయబడింది. అది ఒక అద్భుతక్రియ. ప్రభుత్వములో మంచి పదవిలో ఉన్నవారు జరుగుచున్నదానిని సరిగా అర్థం చేసుకున్నందున వారు అమెరికా దేశములోనే ఉండవచ్చునని జారీ చేయబడెను.

రుమేన్యా స్నేహితులు వారు పొందిన మేలుకొరకై సెనేటర్ బ్రౌన్ గారికి కృతజ్ఞతలు తెలుపుచున్న సమయములో నేను (వారికి తెలుపకుండా) వారిని దర్శించుటకు వెళ్లితిని. ఆయన వ్యక్తిగతంగా వారితో మాట్లాడియుండక పోవచ్చును. ఎందుకనగా ఆ రోజు ప్రెసిడెంట్ క్లింటన్ ప్రజా పదవినుండి తొలగించబడే కార్యక్రమము జరుగుచుండెను. వారు నన్ను చూచినవెంటనే పరుగెత్తి నన్ను కౌగలించుకొనుచుండగా ఏబిసి, ఎన్ బిసి విలేఖరులు కెమెరాలు నాపై కేంద్రీకరించిరి. వారు "మీరెవరు, వీరు మీకేలా తెలుసు" అని ప్రశ్నించిరి. నేను వారిని కలుసుకొన్న వృత్తాంతమంతయు తెలిపి మత్తయి 7:12 యేసు ప్రభువు, దేవుడు కోరిన విధంగా వారి మేలును క్షేమమును కోరి సహాయము చేసానని తెలిపితిని.

తరువాత మేమందరము, ఎరుపు, తెలుపు మరియు రంగు బుగ్గలతో అలంకరింపబడిన జిమ్నెజియంకు వెళ్లితిమి. అక్కడ కూడిన ప్రజలందరు పాటలు పాడుచు కేకలు వేయుచుండగా, నా స్నేహితులు కన్నీళ్లు విడుచుచుండిరి. "ఈ రోజు ఫిబ్రవరి 12 రుమేన్యా కుటుంబమును ఘనపరచురోజు" అని మేయర్ చెప్పి వాషింగ్ టన్ డిసి పై ఎగరేసిన అమెరికా పతాకమును మా స్నేహితులకు బహూకరించిరి. వారి జీవితకాలమంతయు అమెరికా దేశములో ఉండుటకు అనుమతి పత్రములనుకూడా బహూకరించిరి. ఆ సమయములో వారు నన్ను ప్రార్థించమని కోరిరి. "ఇంకా మనము యుక్తముగా కృతజ్ఞతలు తెలుపని ఒకరున్నారు, ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు" అని చెప్పాను. 7 1/2 సం ॥ క్రితము కొలెరెడో స్ప్రింగ్స్ లోని ఒక పార్కులో ప్రభువా ఈ రోజు నేను నీ ప్రేమను ఎవరికైనా తెలుపాలని ఆశించుచున్నానని ప్రార్థించగా దేవుడు నన్ను వీరియొద్దకు నడిపించాడని ఆ వృత్తాంతమంతటిని చెప్పి "దేవుడు మీకు సహాయము చేయగోరుచున్నాడు – అమెరికా దేశమునకు స్వాగతము" అని చెప్పితిని.

ఇదంతా ఒక అద్భుతముగా జరిగెను. నేను సరియైన మనుష్యులను, సరియైన స్థలములో సరియైన సమయములో కలుసుకొంటిని. ఇదంతయు జరుగకముందు ఒక సంవత్సరము క్రితము నా స్నేహితురాలు కిమ్ సెనేటర్ బ్రౌన్ బాక్ గారు వచ్చి నన్ను ఆండ్రూ హోమాక్ గారి పరిచర్య స్థలములో కలుసుకొనునట్లు ఏర్పాటు చేసియుండిరి. నాకు అతనితో కలుసుకొనుట కొంత అసౌకర్యమనిపించినప్పటికిని కిమ్ ఆయనతో "మీరు తప్పక డాన్ క్రో ను కలుసుకోవాలి" అని చెప్పెను. మనుష్యులు మనకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో మీరును వారికి అలాగే చేయవలెనను ఆజ్ఞ నెరవేరుటనుబట్టి ఆయన ఒక కుటుంబమునకు సహాయముచేసి తన్నుతాను, తన ప్రేమను వారికి ప్రత్యక్షపరచుకొనుటకు అన్నింటిని సిద్దము చేయుచున్నాడని నాకేమాత్రము తెలిసియుండలేదు. వారెన్నడును మరచిపోలేని అద్భుతము "ఇదంతయు దేవుని మూలముగా జరిగియున్నది." అని వారు మీకు చెప్పెదరు. రుమేన్యా స్త్రీ అనకా "నా విశ్వాసమునందు కొంత సందేహము పొడచూపినా, దేవుడు నమ్మదగిన వాడు, ఆయన మమ్మును అమెరికా దేశములో ఉండుటకు అనుమతించెను" అని చెప్పెను.

ఈ సమయమున ప్రేమ కొరకు తపించే జనసమూహములన్ని దేవుని వాక్యమునుండి ఆయన ప్రేమను నియమములను గ్రహించుటకు మీరు, నేను తీర్మానము చేసుకొనుట మాత్రమే దానికి ఏకైక మార్గము. ప్రేమ దయచూపించును. ఇతరుల క్షేమము, మేలును కోరును – యేసుకూడా మన మేలును, క్షేమమును కోరి సిలువకు వెళ్లెను. దేవుని ప్రేమను పోలిన ప్రేమయొక్క నిజార్థమును మరియు నియమములను మీరు తెలుసుకొనుచుండగా దేవుడు మిమ్మును దీవించును గాక.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 7:12 చదువుము. "స్వర్ణ నియమము ఏమిటో నీ సొంత మాటలలో తెలుపుము.
జ.

2. మత్తయి 7:12 చదువుము. "ప్రేమను కనుగొన ప్రయత్నించువారు, చాలమంది సరియైన వ్యక్తిని కనుగొనుటకు ప్రయత్నించుచున్నారు. నీవు సరియైన వ్యక్తిని కనుగొనుటకు ప్రయత్నించవలెనా లేక నీవు సరియైన వ్యక్తిగా మారవలెనా?
జ.

3. 1 యోహాను 5:3 చదువుము. –"ప్రేమ మనోభావమా లేక ప్రేమ ఏదైనా చేయునదా?
జ.

4. 1 యోహాను 3:18 చదువుము. –"నేను నిన్ను ప్రేమించుచున్నానని" నీ భార్యతో లేక నీ భర్తతో చెప్పి వ్యభిచారము చేసినయెడల అతడు/ఆమె నీ మాటలను నమ్మునా, క్రియలను నమ్మునా?
జ.

5. రోమా 5:6–8 చదువుము – "యేసు క్రీస్తు మనకొరకు చనిపోవుటకు ఇష్టపడెనా?
జ.

6. గలతీ 5:22 చదువుము – "మన జీవితమునకు దేవుడు కేంధ్రముగా లేకపోయినను నిజముగా ప్రేమించగలమా?
జ.

7. 1 యోహాను 4:8 చదువుము. –"ఇతరులను నిజముగా ప్రేమించుటకు దేవుని సహాయము మనకు కావాలి, కారణము ఆయన ఒక్కడే
జ.

8. 1 కొరింథి 13:5 చదువుము –" క్రింది వ్రాయబడిన మాటలను ఎన్నుకొనుము, ఏది ప్రేమకు చెందిన వివరణ కాదు? ఎ. కౄరత్వము బి. స్వార్థము సి. క్షమించలేనితనము.
జ.

9. 1 కొరింథి 13:8 చదువుము –"ఇప్పుడు జీవించు జీవితమునుండి రాసైయున్న జీవితమునకు దేనిని తీసుకొని పెళ్లగలవు?
జ.

10. సామె 10:12; 1 కొరింథి 13:5 చదువుము –"ప్రేమ దోషములన్నిటిని కప్పును, ప్రేమ ఎంతటి పాపమును కప్పును?"
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మత్తయి 7:12 – కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది.

1 యోహాను 5:3 – మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.

1 యోహాను 3:18 – చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము

రోమా 5:6–8 – (6) ఏలయనగా మనమింక బలహీనులమైయుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చని–పోయెను. (7) నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చని–పోవ తెగింపవచ్చును. (8) అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.

గలతి 5:22 – అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము."

1 యోహాను 4:8 – దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవునిని ఎరుగడు.

1 కొరింథి 13:5 – అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు.

1 కొరింథి 13:8 – ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును;

సామెతలు 10:12 – పగ కలహమును రేపును ప్రేమ దోషములన్నిటిని కప్పును.

**జవాబులు**

1. మత్తయి 7:12 చదువుము. "స్వర్ణ నియమము ఏమిటో నీ సొంత మాటలలో తెలుపుము.
జ.మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుకుంటారో ఆలాగుననే మీరును వారికి చేయుడి.

2. మత్తయి 7:12 చదువుము. "ప్రేమను కనుగొన ప్రయత్నించువారు, చాలమంది సరియైన వ్యక్తిని కనుగొనుటకు ప్రయత్నించుచున్నారు. నీవు సరియైన వ్యక్తిని కనుగొనుటకు ప్రయత్నించవలెనా లేక నీవు సరియైన వ్యక్తిగా మారవలెనా?
జ.సరియైన వ్యక్తిగా మారవలెను

3. 1 యోహాను 5:3 చదువుము. –"ప్రేమ మనోభావమా లేక ప్రేమ ఏదైనా చేయునదా?
జ.దేవుని ఆజ్ఞలనుబట్టి నడుచుకొనుట

4. 1 యోహాను 3:18 చదువుము. –"నేను నిన్ను ప్రేమించుచున్నానని" నీ భార్యతో లేక నీ భర్తతో చెప్పి వ్యభిచారము చేసినయెడల అతడు/ఆమె నీ మాటలను నమ్మునా, క్రియలను నమ్మునా?
జ.క్రియలను, ఎందుకనగా మాటలకంటే క్రియలు ఎక్కువగా పనిచేయును.

5. రోమా 5:6–8 చదువుము – "యేసు క్రీస్తు మనకొరకు చనిపోవుటకు ఇష్టపడెనా?
జ.లేదు, తనకు ఇష్టముగా ఉన్ననూ లేకపోయినను మన సంతోషము, ఆశీర్వాదము కొరకు తనను తాను అప్పగించుకొనెను.
6. గలతీ 5:22 చదువుము – "మన జీవితమునకు దేవుడు కేంద్రముగా లేకపోయినను నిజముగా ప్రేమించగలమా?
జ.ప్రేమించలేము.

7. 1 యోహాను 4:8 చదువుము. –"ఇతరులను నిజముగా ప్రేమించుటకు దేవుని సహాయము మనకు కావాలి, కారణము ఆయన ఒక్కడే
జ.ప్రేమాస్వరూపి.

8. 1 కొరింథి 13:5 చదువుము –" క్రింది వ్రాయబడిన మాటలను ఎన్నుకొనుము, ఏది ప్రేమకు చెందిన వివరణ కాదు? ఎ. కౄరత్వము బి. స్వార్థము సి. క్షమించలేనితనము.
జ.అన్నియూ ప్రేమతో సంబంధము లేనివే

9. 1 కొరింథి 13:8 చదువుము –"ఇప్పుడు జీవించు జీవితమునుండి రాసైయున్న జీవితమునకు దేనిని తీసుకొని వెళ్లగలవు?
జ.ప్రేమ, ఎందుకనగా అది నిరంతరము నిలుచునది.

10. సామె 10:12; 1 కొరింథి 13:5 చదువుము –"ప్రేమ దోషములన్నిటిని కప్పును, ప్రేమ ఎంతటి పాపమును కప్పును?"
జ.దోషమంతటిని

# భాగము – 2

## పాఠము – 14

# ఆర్థికములు (భాగము – 1)

### ఆండ్రూ వోమక్

ఆర్థికపరంగా మీరు అభివృద్ధి పొందాలని యేసు ఆశిస్తున్నాడనే విషయము నేడు మనము ధ్యానిద్దాం. ఇది అందరికి ప్రాముఖ్యమైన విషయము. ఇతరులకు ఆశీర్వాదకరముగా ఉండుటకు మరియు జీవితము కొనసాగుటకు ద్రవ్యము అవసరమైయున్నది. "నేను మీ ఆత్మీయ జీవితము గురించి శ్రద్ధకలిగియున్నాను, ఆర్థిక విషయాల్లో మీరేమి చేసుకోంటారో నాకు పట్టింపులేదు, మీది మీరే చూసుకోండి" అని చెప్పి ఈ విషయంలో దేవుడు మనలను ఒంటరిగా విడిచిపెట్టలేదు. ఆయన మిమ్మును సంపూర్ణముగా ప్రేమిస్తున్నాడు. –ఆత్మ, ప్రాణము (జీవము) – దేహము – అన్నిటికొరకు ఏర్పాటు చేసియుంచాడు. మతము సమృద్ధికి విరోధంగా, వ్యతిరేకంగా నిలిచినప్పటికినీ, అనేకులు ఆర్థిక అభివృద్ధి కొంతవరకు అవసరమని గ్రహించెదరు.

బైబిల్ అత్యాశకు విరోధంగా బోధించినప్పటికిని ద్రవ్యము కలిగియుండుట ఆశీర్వాదకరమని సుస్పష్టము చేయుచున్నది. 3 యోహాను 2 లో అపోస్తలుడైన యోహాను "ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను." అని చెప్పెను. ఎంత బలమైన వాంగ్మూలము..... యోహాను "అన్ని విషయములకన్నను" అని చెప్పుచున్నాడు. అది స్వస్థత, ఉద్వేగము, సంబంధములు మరియు ఆర్థిక విషయములను గూర్చి తెలుపుచున్నది. అన్నిటిని మించి మీరు వర్థిల్లి ఆరోగ్యముగా ఉండవలెనని ప్రభువు కోరుచున్నాడు. మీరు ఆత్మ, ప్రాణము మరియు దేహముతో వర్థిల్లవలెనని కోరుచున్నాడు. మీ విషయములలో అది ఆయన చిత్తమైయున్నది.

మతసంబంధులనేకులు మీరు దరిద్రులుగా ఉండుట దేవుడు కోరునని పేదరికము భక్తియని, ఎంత పేదలైతే అంత ఎక్కువ భక్తిపరులగుదురని చెప్పుచుంటారు. సేవకులకు ఎక్కువ ధనముండకూడదు. –లేమిలో జీవించువారే విశ్వాసులని –అలోచించువారిమధ్య పెంచబడితిని. అయితే దానికి వాక్యాధారములేదు. అబ్రహాము తన సమకాలికులలో బహు ధనవంతుడైనందున వారి దేశ ఆర్థిక స్థితిపై దెబ్బ పడకుండునట్లు తమ దేశము విడిచిపె–ట్టుమని కొందరు రాజులు అతనితో చెప్పిన సంఘటనలు కూడా కలవు. ఇస్సాకు, యాకోబుల విషయములోకూడా అది సత్యమే. యోసేపు అభివృద్ధి పొందిన వారిలో ఒకడు. అత్యధిక సమృద్ధి కలిగియుండెను. దావీదు తన స్వంత ఖజానాలో నుండి 2.5 బిల్యన్ డాలర్లు విలువచేసే వెండి, బంగారము ఆలయ నిర్మాణము కొరకు ఇచ్చెను. దావీదు కుమారుడైన సొలోమోను భూ ప్రపంచములో జీవించిన వారందరికన్నను ధనవంతుడుగా ఉండెను. వాక్యపరంగా చూచినట్లయితే దేవుని సేవించిన వారినందరిని దేవుడు ఆర్థికంగా ఆశీర్వదించెనని స్పష్టమగుచున్నది.

లేమితో ప్రయాసపడిన వారి దృష్టాంతములు కూడా కలవు. పౌలు ఫిలిప్పి 4:13 తనను బలపరచు క్రీస్తునందు సమస్తము చేయగలను, ఏ స్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నానని చెప్పెను. దీనస్థితిలో సంపన్నస్థితిలొ కూడా ఉండనెరుగుదును అని చెప్పెను. దేవుని సేవకులు శ్రమ, పేదరికము గుండా వెళ్ళ కొన్ని సమయములుండును, అయితే ఎక్కువ పేదరికము ననుభవించువారు ఎక్కువ భక్తిగలవారగుదురని వాక్యములో ఎక్కడా కూడా చెప్పబడలేదు. అది వాస్తవము కాదు. మీరు వీధిలోనికి వెళ్లి నిరాకరింపబడుట చూచెదరు. "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము" అని 1 తిమోతి 6:10లో చెప్పబడిన దాని ప్రకారము ధనాపేక్ష తప్పు. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము అని వాక్యము చెప్పుచుండగా కొందరు ధనమే సమస్తమైన కీడులకు మూలమని చెప్పుదురు. కొందరు ధనమును ప్రేమింతురు గాని ఒక కాసు కూడా కలిగియుండరు. మరి కొందరు భహుధనము కలిగియుండి, దానిని ఉపగోయోగించుకొని దానిని ప్రేమించరు.

ద్వితి 8:18 ఆర్థిక / ధన సమృద్ధియొక్క నిజమైన ఉద్దేశ్యము చూపించుచున్నది. ఇశ్రాయేలీ–యులు ఎన్నడు అనుభవించనంత ధనమును సమృద్ధిని అనుభవించుటకు వాగ్దానభూమిలో ప్రవేశింపకముందు ప్రభువు వారితో మాట్లాడుచుండెను. "కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటివలే స్థాపింపవలెనని మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే" అని వారితో చెప్పెను. ఈ వాక్యభావము ప్రకారము దేవుడు కలుగజేసే సమృద్ధి స్వార్థవినియోగార్థమై కాదు, ఈ భూమిపై ఆయన నిబంధన స్థాపించుట కొరకు మాత్రమే. వేరుగా చెప్పాలంటే మీరు ఆశీర్వదింపబడేది ఇతరుల ఆశీర్వాదముకొరకే. ఆది 12 లో దేవుడు అబ్రహాముతో "నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్పచేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు" అనెను. మీరు ఇతరులకు ఆశీర్వాదకరముగా నుండునట్లు, మొదట మీరు ఆశీర్వదింపబడవలెను.

మీరు కొన్ని అవసరతలు కలిగియున్నారు. మరియు దేవుడు తీర్చాలనే కోరే అవసరాలు ఉన్నవి. అయితే అది స్వార్థమును మించిన విషయము. ఆయన మిమ్మును ఆశీర్వదించి, మీరు ఆశీర్వాదకరముగా ఉండునట్లు మీ ద్వారా ఇతరులకు తన ద్రవ్యమును ఇచ్చుటకు ఉద్దేశ్యమును కలిగియున్నాడు. 2 కొరింథి 9:8 "మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలోమీరు ఎల్లప్పుడు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీ యెడల సమస్తవిధములైన కృపను విస్తరింపజేయగలడు." దేవుడు ఎందుకు మిమ్ములను అభివృద్ధి నొందించాలనుకొనుచున్నాడో ఈ వాక్యము తెలుపుచున్నది. – ఉత్తమమైన ప్రతికార్యము చేయుట కొరకు, వాస్తవానికి ఇది అభివృద్ధిని గూర్చి వాక్యమిచ్చు నిర్వచనమైయున్నది. అభివృద్ధి అనగా ఏమిటి? విలువైన కారు, మంచి భవనము, మంచి బట్టలు మరియు మంచి భోజనము కలిగియుండడమా? ఈ వాక్య ప్రకారము, మీ అవసరములన్నియు తీర్చబడుట మరియు ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు సామర్థ్యము కలిగియుండుట. దేవుడు మీ హృదయమును ప్రేరేపించు వాటికొరకు మీరు ఇవ్వలేనప్పుడు .....ఇతరులకు మీరు ఆశీర్వాదకరముగా ఉండాలని కోరిక కలిగియుండి కూడా మీరు చేయలేనప్పుడు ....వాక్యము సెలవిచ్చురీతిగా మీరు ఆర్థిక అభివృద్ధి పొందుట లేదు. మీ ప్రతి అవసరము తీర్చబడి, ఉత్తమమైన ప్రతికార్యము కూడా చేయగలుగుస్థాయికి దేవుడు మిమ్మును ఆశీర్వదించెదనని చెప్పుచున్నాడు.

వాస్తవమైన బైబిల్ కు సంబంధించిన అభివృద్ధి మీ అవసరములు తీర్చబడుట మాత్రమే కాదు, మీరు ఇతరులకు కూడా ఆశీర్వాదకరముగా ఉండుట. తమ్మును గూర్చి మాత్రమే ఆలోచించుకొనువారు స్వార్థపరులు, ఎవరైనా "నేను ఇంక ఎక్కువ కొరకు దేవునిపై విశ్వాసముంచుచున్నను" అని చెప్పినట్లైతే ఆ వ్యక్తిని గూర్చి ఇతరులు పేరాశ గలవాడని ఆలోచించవచ్చును, అయితే తాత్పర్యము ప్రాముఖ్యమైనది. మీరు పెద్ద ఇల్లు, విలువైన కారు సంపాదించుకొనుటకాదు. మీరు దేవునియొద్ద ఇంక ఎక్కువ కోరుట, మీ అవసరము తీర్చబడి ఇతరులకు సహాయము చేయుటకొరకైతే అది దేవుడు మీనుండి ఆశించుతత్వము. మీరు అభివృద్ధినొందవలెనని ఆయన కోరుచున్నాడు అది ఆయన చిత్తమైయున్నది.

మత్తయి 6 వ అధ్యాయము మన అవసరములను గురించి చెప్పుచు, మనము ఆయన రాజ్యము మరియు నీతిని వెదకినయెడల ఆ అవసరములన్నియు తీర్చబడునని తెలుపుచున్నది. మీరు దేవునికి ప్రథమస్థానము ఇచ్చినచో వీటన్నిటిని ఆయనే తీర్చును. మీ అవసరములు తీర్చబడును, మరియు మీరు ఇతరులకు ఆశీర్వాదకరముగా నుందురు. దేవుడు మిమ్మును అభివృద్ధి నొందించుటకు ఇష్టపడుచున్నాడు. అయితే ఈ విషయములు మీ తాత్పర్యము మరియు క్రియపై ఆధారపడియుండును.

ఇవి మిమ్మును సవాలు చేయుటను బట్టి మీరు అభివృద్ధి పొందుట ఆయన మీకై కలిగియున్న శ్రేష్ఠమైన వాటికొరకు విశ్వాసము ఆరంభమగునని వేడుకొనుచున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 2 కొరింథి 8:7,8 చదువుము – అవసరతలో ఉన్నవారికి నీవు ఇచ్చునప్పుడు, ఇది సరియైనదని నీవు నిరూపించగల మార్గమేది?
జ.

2. 2 కొరింథి 8:13–14 చదువుము. మనమందరము చేరి యిచ్చుచుండగా దేవుడు అక్కడ ఏమి ఉండవలెనని కోరుచున్నాడు?

3. 2 కొరింథి 8:13, 14 చదువుము. "ప్రతివాని అవసరతలు ఏ విధముగా తీర్చబడుచున్నవి?"
జ.

4. ఎఫెసీ 4:28 చదువుము. "దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగునిమిత్తము తన చేతులతో మంచిపని చేయవలెను. ఇంకా ఈ లేఖనభాగము ఏమి చేయవలెనని చెప్పుచున్నది?"
జ.

5. ఆది 13:2 మరియు 12:2 చదువుము. దేవుడు అబ్రహామును నమ్మి అతనికి ఐశ్వర్యమునిచ్చెను, కారణము అతడు తన సొంతకార్యముల నిమిత్తము మాత్రమే ఆలోచింపక యితరులకు ఏ విధముగా ఉన్నాడు?
జ.

6. 1 తిమోతి 6:17, 18 చదువుము. ధనవంతులు వారి ధనముతో ఏ మూడు కార్యములు చేయవలెను?
జ.

7. డబ్బు విషయములో దేవుడు నిన్ను నమ్మగలడా?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

2 కొరింథి 8:7,8 – (7) మీరు ప్రతివిషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును మీకు మాయెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో అలాగే మీరు ఈ కృపయందుకూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి. (8) అజ్ఞానపూర్వకముగా మీతో చెప్పుటలేదు; ఇతరుల జాగ్రత్తను మీకు చూపుటచేత మీ ప్రేమ ఎంత యధార్థమైనదో పరీక్షింపవలెనని చెప్పుచున్నాను.

2 కొరింథి 8:13, 14 – (13) ఇతరులకు తేలికగాను మీకు భారముగాను ఉండవలెనని ఇది చెప్పుటలేదు గాని (14) హెచ్చుగా కూర్చుకొనినవానికి ఎక్కువ మిగులలేదనియు తక్కువగా కూర్చుకొనినవానికి తక్కువ కాలేదనియు – మీ యక్కరకు సహాయమై యుండవలెనని ఈలాగు చెప్పుచున్నాను.

ఎఫెసీ 4:28 దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచిపని చేయుచు కష్టపడవలెను.

ఆది 13:2 – అబ్రాము వెండి బంగారము పశువులు కలిగి బహు ధనవంతుడైయుండెను.

ఆది 12:2 – నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు.

1 తిమోతి 6:17, 18 – (17) ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. (18) వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవుకాలమునకు మంచి పునాది తమ కొరకు వేసికొనుచు, మేలుచేయువారును , సత్ క్రియలు అను ధనము గలవారును, ఔదార్యముగలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము.

## జవాబులు

1. 2 కొరింథి 8:7,8 చదువుము – అవసరతలో ఉన్నవారికి నీవు ఇచ్చునప్పుడు, ఇది సరియైనదని నీవు నిరూపించగల మార్గమేది?
జ.నీ ప్రేమ నిజమైనదని

2. 2 కొరింథి 8:13–14 చదువుము. మనమందరము చేరి యిచ్చుచుండగా దేవుడు అక్కడ ఏమి ఉండవలెనని కోరుచున్నాడు?
జ.సమానత్వము, అందరు తమకు కలిగినది ఇతరులకు ఇవ్వవలెను

3. 2 కొరింథి 8:13, 14 చదువుము. "ప్రతివాని అవసరతలు ఏ విధముగా తీర్చబడుచున్నవి?"
జ.మీరు ఎప్పుడు, ఏది ఇవ్వగలరో దానిని ఇచ్చుటను బట్టి

4. ఎఫెసీ 4:28 చదువుము. "దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగునిమిత్తము తన చేతులతో మంచిపని చేయవలెను. ఇంకా ఈ లేఖనభాగము ఏమి చేయవలెనని చెప్పుచున్నది?"
జ.దరిద్రులకు ఇవ్వవలెను, కొరతలో ఉన్నవారికి ఇవ్వవలెను

5. ఆది 13:2 మరియు 12:2 చదువుము. దేవుడు అబ్రహామును నమ్మి అతనికి ఐశ్వర్యమునిచ్చెను, కారణము అతడు తన సొంతకార్యముల నిమిత్తము మాత్రమే ఆలోచింపక యితరులకు ఏ విధముగా ఉన్నాడు?
జ.ఇతరులకు ఆశీర్వాదముగా ఉండెను

6. 1 తిమోతి 6:17, 18 చదువుము. ధనవంతులు వారి ధనముతో ఏ మూడు కార్యములు చేయవలెను?
జ.1. మేలు చేయవలెను 2. సత్ క్రియలు చేయవలెను 3. తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెను.

7. డబ్బు విషయములో దేవుడు నిన్ను నమ్మగలడా?
జ.అవును

# భాగము – 2

## పాఠము – 15

# ఆర్థికములు (భాగము – 2)

ఆండ్రూ వోమక్

ధనము (ద్రవ్యము) గురించి ఈ రోజు ఇంకా ఎక్కువ పరిశీలిద్దాం. ఇంతకు పూర్వము మనము అధ్యయనము చేసినప్పుడు మీరు అభివృద్ధి చెందుట దేవుని చిత్తమని నేను చెప్పియున్నాను. లూకా 6:38 "...ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరలా కొలువబడునని చెప్పెను" అనేక నియమములతో కూడిన విషయమైనప్పటికిని, ఇచ్చుటను మినహాయించి అభివృద్ధిని గురించి మాట్లాడలేము.

ఆర్థిక అభివృద్ధిని గురించి మాట్లాడునప్పుడు అనేకులు "మంచిది, నేను అభివృద్ధినొందుట దేవునిచిత్తమైయున్నది, అయితే ఇచ్చుటకు ఏమియు లేదు" అని చెప్పుచుందురు. బైబిల్ లో రెండు కాసులు కానుక పెట్టెలో వేసిన స్త్రీని గూర్చి యేసు ప్రభువు మాట్లాడెను. ఆయన ధనవంతులు ఎక్కువ వేయుట గమనించెను, అయినను ఆయన్ తన శిష్యులను సమకూర్చి వారితో ఈ స్త్రీ అందరికన్నను ఎక్కువ యిచ్చెను. ఎందుకనగా వారు తమ సమృద్ధిలో నుండి కొంత ఇచ్చిరి, గాని ఈ స్త్రీ తనకు కలిగినదంతయు ఇచ్చెను. దేవుడు నీ కానుకను డబ్బుతో విలువ కట్టడు. అయితే ఇచ్చుటకు మీరు కలిగియుండికూడా దానిలోనుండి ఇచ్చిన శాతము చూస్తాడు. "ఇచ్చుటకు నాయొద్ద ఏమి లేదు" అని ఒక వ్యక్తి చెప్పితే అది అబద్ధము, ఏది లేనిచో కనీసము ఒక జత వస్త్రములైనా కలిగియుండవచ్చును, దానినైనను ఇవ్వవచ్చును. ప్రతి ఒక్కరు ఏదో ఒకటి కలిగియుంటారు, కావున ఇచ్చుటకు ఏమి లేదు అనే వాదము విడచిపెట్టండి. వాస్తవమేమనగా ఇచ్చుటకు మీరు కొంచమే కలిగియున్న సమయములో ఏమి లేని సమయమును మించిన శాతము చేయగలరు. పది డాలర్లు ఇచ్చినట్లయితే, కొన్ని బిలియన్ల డాలర్లు కలిగినవ్యక్తి పది లక్షలు ఇచ్చినప్పుడు రెండవ వ్యక్తికంటే మొదటివ్యక్తి అధిక శాతము ఇచ్చిన వాడగును. ప్రతియొక్కరు ఇవ్వగలుగునట్లు దేవుడు అందరికి ఇచ్చియున్నాడు.

ఇచ్చుటను గురించి దేవుడు ఎందుకు చెప్పాడు? అనేక కారణములున్నప్పటికినీ, ఒక ముఖ్య కారణము ఏమనగా మీ జీవితములోని ప్రతివిషయమును గూర్చి ఆయనయందు విశ్వాసముంచాలని దేవుడు ఆశించుచున్నాడు. "ఇయ్యుడి, మీకు ఇయ్యబడును" అని చెప్పే దేవుడే లేనట్లయితే ఆయన వాక్యము అసత్యమైతే, కలిగియున్న దానిలోనుండి కొంత తీసి ఇచ్చేస్తే అంతకన్నా మూర్ఖత్వము పెర్రితనము మరొకటి లేదు. మీకు కావలసినవన్నియు తీర్చబడు గమ్యమునకు మీరు వెళ్లుటకు బదులు, దానికి భిన్నమైన దానియొద్దకు అనగా దేవుడు వాగ్దానమే చేయలేదనే దిశకు వెళ్ళుచున్నారు. దేవుడు చెప్పిన విధముగా ఇచ్చుటకు విశ్వాసము అవసరమైయున్నది, అందుకే దేవుడు ఇచ్చుటను ప్రేరేపించాడు.

లూకా 16 లో తన యజమానుని మోసగించిన ఒక దాసుడున్నాడు. దాని సారాంశము ఈ విధముగా నున్నది; అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండనియెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? చిన్న విషయములలో, ఆర్థిక విషయములలో మీరు దేవునిపై విశ్వాసముంచని యెడల, ఆత్మీయ విషయములవంటి ప్రాముఖ్యమైన వాటిని మీరు ఎలా పొందుకొనగలరు? ఇలాంటి వాక్యములు ఆర్థిక గృహనిర్వాహకత్వము అన్నిటికన్నను స్వల్పమైనదిగా చూపించుచున్నవి. ఆర్థిక విషయాల్లో మీరు దేవుని నమ్మకపోతే మీ శాశ్వత గమ్యము విషయములో ఆయనను ఎలా నమ్మగలుగుదురు?

యేసు మీ పాపములను క్షమించాడని, మీ నిత్యత్వమును పరలోకమందు గడుపుతామని ఎలా విశ్వసించగలరు? ధనము, ద్రవ్యము తో పోల్చి చూచినచో ఆత్మ సంబంధమైన విషయాల్లో ప్రభువునందు

విశ్వాసముంచుట చాలా ప్రాముఖ్యమైనపైయున్నవి. ద్రవ్యము చాలా స్వల్ప విషయము మరియు దేవునియందు నమ్మికటలో ప్రారంభదశయైయున్నది.

సామెతలు 11:24 పెదజల్లి అభివృద్ధిపొందువారు కలరు, తగినదానికన్నా తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు, అది వారి అంతరంగములో దారిద్రమును కలుగజేయును అని చెప్పుచున్నది.

మీరు మొదట దేవుని రాజ్యమును నీతిని వెదకితే వీటన్నిటిని ఆయన మీకు అనుగ్రహించును. మీ ఆర్థిక విషయాల్లో మీరు దేవుని సహాయము కోరువారైతే – ఆయన రాజ్యమును వెదకకుండా ఆయన సహాయము కొరకు ప్రార్థిస్తున్నట్లయితే మరియు మీ ఆర్థిక విషయములో, మీ ఇచ్చుట విషయములో మీరాయనను నమ్ముటకు విశ్వాసముతో అడుగుపేయనియెడల –మీరు నిజముగా ఆయనయందు నమ్మికముంచుట లేదు.

## శిశ్యత్వపు ప్రశ్నలు

1. యోహాను 3:16 చదువుము. దేవుడు మనకు ఇచ్చుటకు ప్రేరేపించినది ఏమిటి?
జ.

2. 1 కొరింథి 13:3 – ఇచ్చుటలో మన ఉద్దేశ్యము ఏమైయుండాలి
జ.

3. యాకోబు 2:15–16 _ చదువుము. 15, 16 వచనములు యొక్క అర్థమును వివరించుము?
జ.

4. లూకా 6:38 చదువుము. ఈ లేఖన భాగము నీకేమి చెప్పుచున్నది?
జ.

5. లూకా 6:38 చదువుము. దేవుడు తన ఐశ్వర్యము చొప్పున మనకు ఇచ్చెనా లేకా ఆయన ఐశ్వర్యములో నుండి కొంత ఇచ్చెనా?"
జ.

6. సామె 19:17 చదువుము. నీవు బీదలకిచ్చునప్పుడు నీవేమి చేయుచున్నావు? దేవుడు నీకు తిరిగి ఇచ్చునా?
జ.

7. కీర్తన 41:1–3 చదువుము. బీదలను పోషించువారికి దేవుడు చేయు 5 కార్యములేవి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

యోహాను 3:16 – దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

1 కొరింథి 13:3 – బీదల పోషణకొరకు నా ఆస్థి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు.

యాకోబు 2:15, 16 – (15) సహోదరుడైనను, సహోదరియైనను దిగంబరులై ఆనాటికి భోజనము లేక యున్నప్పుడు, (16) మీలో ఎవడైనను శరీరమునకు కావలసిన వాటిని ఇయ్యక –సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము?

లూకా 6:38 – ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని చెప్పెను.

ఎఫెసీ 1:7 – దేవుని కృపా మహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

సామెతలు 19:17 – బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును.

కీర్తన 41:1–3 – (1) బీదలను కటాక్షించువాడు ధన్యుడు ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును. (2) యెహోవా వానిని కాపాడి బ్రదికించును భూమిమీద వాడు ధన్యుడగును వాని శత్రువుల ఇచ్ఛకు నీవు వానిని అప్పగింపవు. (3) రోగశయ్యమీద యెహోవా వానిని ఆదరించును రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు.

## జవాబులు

1. యోహాను 3:16 చదువుము. దేవుడు మనకు ఇచ్చుటకు ప్రేరేపించినది ఏమిటి?
జ.ఆయన ప్రేమ

2. 1 కొరింథి 13:3 – ఇచ్చుటలో మన ఉద్దేశ్యము ఏమైయుండాలి
జ.మన అనుభూతితో ప్రమేయం లేకుండా ఇతరుల యొక్క క్షేమము కొరకు, ఆశీర్వాదము కొరకు మేలు చేయవలెను (మత్తయి 7:12).

3. యాకోబు 2:15–16 _ చదువుము. 15, 16 వచనములు యొక్క అర్థమును వివరించుము?
జ.మనము చూపించే ప్రేమ 95%, మాటలతో కాదు. అనగా మనము మాటలతో కాక క్రియా రూపకముగా ప్రేమను చూపించుదుము

4. లూకా 6:38 చదువుము. ఈ లేఖన భాగము నీకేమి చెప్పుచున్నది?
జ.మీరు ఏ కొలతతో కొలుతురో (పెద్దదైనను/చిన్నదైనను) ఆ కొలతతోనే మీకు మరల కొలవబడును.

5. లూకా 6:38 చదువుము. దేవుడు తన ఐశ్వర్యము చొప్పున మనకు ఇచ్చెనా లేకా ఆయన ఐశ్వర్యములో నుండి కొంత ఇచ్చెనా?"
జ.తన ఐశ్వర్యము చొప్పున ఇచ్చెను. మనలను విడిపించుటకు తన సర్వమును ఇచ్చెను. తన అద్వితీయ కుమారునికూడా ఇచ్చెను.

6. సామె 19:17 చదువుము. నీవు బీదలకిచ్చునప్పుడు నీవేమి చేయుచున్నావు? దేవుడు నీకు తిరిగి ఇచ్చునా?
జ.యెహోవాకు అప్పిచ్చువాడనగుదును. ఆయన మరలా నాకు ఇచ్చును.

7. కీర్తన 41:1–3 చదువుము. బీదలను పోషించువారికి దేవుడు చేయు 5 కార్యములేవి?
జ. 1) ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును.
2) యెహోవా వానిని కాపాడి బ్రదికించును
3) భూమిమీద వాడు ధన్యుడగును
4) వాని శత్రువుల ఇచ్ఛకు నీవు వానిని అప్పగింపవు
5) రోగము కలుగగా వానిని స్వస్థపరచును.

## భాగము – 2

## పాఠము – 16

# ప్రార్థనకు జవాబు రానట్లు అగుపడితే?

ఆండ్రూ వోమక్

ప్రార్థనకు జవాబు, సమాధానము రానట్లు అగుపడితే ఏమి చేయ్యాలో ఈ రోజు మీకు చెప్పాలని ఆశిస్తున్నాను, మరియు ప్రార్థనలకు జవాబు రానట్లు "అగుపడుట" ను నొక్కి చెప్పాలనుకొనుచున్నాను. విశ్వాసముతో ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన ఎల్లప్పుడు, ఎల్లప్పుడు జవాబు ఇచ్చును. 1 యోహాను 5:14, 15 "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలుగునని యెరుగుదుము." అని చెప్పబడియున్నది. ఇది చాలా గొప్ప ధైర్యము. దేవుడు ఎల్లప్పుడు ప్రార్థనలకు జవాబు ఇచ్చును, అయితే జవాబు ఇచ్చినట్లు అగుపడదు. మత్తయి 7:7,8 "అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును." అని తెలుపుచున్నది. ఈ వాక్యము దేవుడు జవాబు ఇచ్చును అని చెప్పుచున్నది. అయినప్పటికిని, మనము మన జీవితములో ఏదోఒక సమయమునందు, విశ్వాసముంచి సరియైనది, పూర్తిగా స్వార్థపరము కాని దేవుని చిత్తమునకు వెలుపట లేనిది అడిగినను సమాధానము, జవాబు చూడలేనిది ఆలోచిస్తాము.

దేవుని వాక్యము, అడిగినప్పుడు పొందుదుమని చెప్పుచున్నది: అయితే మన అనుభవము అడిగికూడా పొందలేదని చెప్పుచున్నది. ఏది వాస్తవము? జవాబు మీకు ఆశ్చర్యము కలిగించవచ్చును, వాస్తవమేమనగా రెండు సత్యమే "ఒక్క నిమిషము ఆగండి, దేవుని వాక్యము ఆయన జవాబిచ్చునని చెప్పుచున్నది, అయితే అది జరుగుట నేను చూడలేదు" అని అనేకులు ఆలోచించవచ్చును. యోహాను 4:24 "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" అని సెలవిచ్చుచున్నది. దేవుడు ఆత్మీయ క్షేత్రములో పనిచేయువాడు. ఆ క్షేత్రమునుండి మీ జవాబును పొందుట కొరకు విశ్వాసము అవసరమైయున్నది. ఆత్మీయ ప్రపంచమునుండి ప్రకృతి సంబంధమైన ప్రపంచములోనికి తరలించు పనిచేయునది విశ్వాసమొక్కటే. హెబ్రీ 11:1 ప్రాథమికముగా దీనినే చెప్పుచున్నది. "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువైయున్నది." ఉనికి లేనివాటికి విశ్వాసము ఋజువైయున్నదని చెప్పుట–లేదు, ఉనికి కలిగియున్నవిగాని, ప్రకృతి సంబంధమైన ప్రపంచములో చూడలేనివికాని విశ్వాసము ఆ క్షేత్రమునుండి ఆత్మీయ క్షేత్రములో వాటిని కనపరచి ప్రకృతి సంబంధమైన ప్రపంచములోనికి తెచ్చును.

అది రేడియో సిగ్నల్ ను పోలినది. రేడియో మరియు టివి ప్రసారములు ఎడతెగక కొనసాగుచున్నవి. సిగ్నల్ ను చూడలేని ఒక గదిలో మీరున్నంత మాత్రాన సిగ్నల్ లేదని కాదు. మీరు రేడియోను మ్రోగించినప్పుడు అది మీ దృష్టికి మరుగైన క్షేత్రమునుండి లాగి వినగలిగిన క్షేత్రములో ప్రసారమును మానవ చెవికి వినబడజేయును. దేవుడు కూడా మనకు ఆవిధముగా జవాబిచ్చును. మనము అడుగువాటికి ఆయన ఆత్మీయ క్షేత్రములో జవాబిచ్చును. విశ్వాసముద్వారా వాటిని ఆ క్షేత్రమునుండి ప్రకృతి సంబంధమైన ప్రపంచములోనికి తీసుకొనిరావలయును. దేవుడు మీ ప్రార్థనలకు జవాబిచ్చును. విశ్వాసము ఆ రెండు క్షేత్రములమధ్య వంతెనవలె పనిచేయనిచో మీరు వాటి నెరవేర్పు చూడలేరు.

ఉదాహరణకు, దేవుని దాసుడు, దానియేలు, ఒక ప్రత్యక్షత కొరకు దేవుని ప్రార్థించుచుండెను. కాల పరిమితిని బట్టి నేను ఆ కథ సారాంశమును తెలుపుచున్నాను. దేవుడు దానియేలుకు జవాబిచ్చుటకుగాను గబ్రియేలు దూతను పంపెను. దానియేలు 9:22,23 ".....దానియేలూ, నీకు గ్రహింపశక్తి ఇచ్చుటకు నేను వచ్చితిని. నీవు బహు ప్రియుడవు గనుక నీవు విజ్ఞాపనము చేయనారంభించినప్పుడు, ఈ సంగతిని నీకు చెప్పుటకు వెళ్లవలెనని

ఆజ్ఞ బయలుదేరెను; కావున ఈ సంగతిని తెలిసికొని నీకు కలిగిన దర్శనభావమును గ్రహించుము." అసలు విషయమిది: దానియేలు విజ్ఞాపనము చేయనారంభించినప్పుడు, అతనికి జవాబు ఇచ్చుటకు బయలుదేరుమని దేవుడు ఆజ్ఞాపించెనని గబ్రియేలు చెప్పెను. జవాబు అతనికి చేరుటకు ఎంత సమయము పట్టెను, ఇంచుమించు మూడు నిమిషములు, దేవుని ఆజ్ఞ బయలుదేరిన సమయమునకు, నెరవేరుటకు మధ్య కాలము మూడు నిమిషములని బైబిల్ తెలుపుచున్నది.

మనము అనేక ఊహలు కలిగియుంటాము, దేవుడు నిజంగా దేవుడైతే చిటికెలో పనులు జరిగిపోవాలని అనుకుంటాము. అయితే అది సత్యము కాదు. ఈ సందర్భములో దేవుని ఆజ్ఞ బయలుదేరిన సమయమునుండి నెరవేర్పు సమయమునకు మధ్య మూడు నిమిషములు వ్యవధియుండెను. ప్రార్థనలకు జవాబు పొందుటకు పట్టుకాలము అంత సుదీర్ఘమైన యెడల బహుశ మనము అంతకాలము వేచియుండగలము, అన్నిటికి అంతకాలము పట్టకపోవచ్చును.

దానియేలు 10 వ అధ్యాయములో అతడు మరలా ప్రార్థించుట, జవాబు వచ్చువరకు మూడు వారములు పట్టెనని తెలియుచున్నది. దీనిని చదువువారనేకులు "దానియేలు మొదటి ప్రార్థనకు జవాబు వచ్చుట మూడు నిమిషములు పట్టెను. రెండవ ప్రార్థనకు మూడు వారములు పట్టెను. దేవుడు ఎందుకు ఆ విధముగా చేసెను" అని అనవచ్చును. దానియేలు 10:11,12 "దానియేలూ, నీవు బహు ప్రియుడవు గనుక నేను నీ యొద్దకు పంపబడితిని; నీవు లేచి నిలువబడి నేను నీతో చెప్పుమాటలు తెలిసికొనుమనెను. అతడీమాటలు నాతో చెప్పగా నేను వణకుచు నిలువబడితిని. అప్పుడతడు–దానియేలూ, భయపడకుము, నీవు తెలుసుకొనవలెనని నీ మనస్సును అప్పగించి, దేవునియెదుట నిన్ను తగ్గించుకొనిన ఆ మొదటిదినము మొదలుకొని నీవు చెప్పిన మాటలు వినబడినవి గనుక నీ మాటలను బట్టి నేను వచ్చితిని." దానియేలు ప్రార్థన ఆరంభించిన మొదటి దినముననే దేవుడు దూతకు ఆజ్ఞాపించెనని తెలుపబడియున్నది. ఆ జవాబు నెరవేరుటకు మూడువారముల కాలము పట్టెను. అయినను దేవుడు నమ్మదగినవాడు. వాక్యము "ఆయన నిన్న నేడు ఒకటేరీతిగా ఉన్నాడు, అవును యుగయుగములకు ఒక్కటే రీతిగా ఉండును" అని చెప్పుచున్నది (హెబ్రీ 13:8).

మీరు 9వ మరియు 10 వ అధ్యాయములను కలిపి పరిశీలించినచో దేవుడు రెండు ప్రార్థన–లకు వెనువెంటనే జవాబు ఇచ్చెనని నమ్ముచున్నాను. ఒకటి నెరవేరుటకు మూడు నిమిషములు పట్టెను. రెండవది మూడు వారములు పట్టెను అయినను దేవునిలో మార్పేమియు లేదు. విషయమిది: దేవుడు మన ప్రార్థనలకు జవాబిచ్చును. ఆయన జవాబిచ్చుటకు అది మీ యొద్దకు చేరుటకు మధ్య కాలములో ఆటంకపరచేవి మార్పు కలిగించునవి అనేకములు కలవు. మీరు విశ్వాసముంచాలి; విశ్వాసము ఆత్మీయ క్షేత్రములోనికి వెళ్లి మనము జీవిస్తున్న ప్రకృతి సంబంధమైన ప్రపంచమునకు జవాబు తెచ్చువరకు వేచియుండవలెను. కావున విశ్వాసము ఒక ప్రాముఖ్యమైన విషయమైయున్నది.

మరియు మీరు దానియేలు 10:13 లో "పారశీకుల రాజ్యాధిపతి ఇరువది యొక్క దినములు నన్ను ఎదిరించెను. ఇంక పారసీకుల రాజుల సముఖమున నేను నిలుచుచుండగా ప్రధానాధిపతులలో మిఖాయేలను ఒకడు నాకు సహాయము చేయవచ్చెను," అని వ్రాయబడియుండుట చూస్తాము. ఇది ఒక నరుని గూర్చి కాదు దురాత్మకలుగజేసిన ఆటంకమును గూర్చి చెప్పుచున్నది. ఈ కార్యక్రమమంతటిలో మార్పు తెచ్చేవాడు సాతాను ఒకడున్నాడు. కొన్ని పర్యాయములు దేవుడు మన ప్రార్థనకు జవాబు ఇచ్చిన తరువాత కొందరు వ్యక్తులద్వారా ఆటంకములు కలుగును, ఉదాహరణకు మీరు ఆర్థిక సహాయముకొరకు విశ్వసించుచుండగా దేవుడు వ్యక్తిగతముగా తానే మీకు ద్రవ్యము తెచ్చి ఇవ్వడు. ఆయన అమెరికాలో లేక ఇతర దేశములలో చలామణి అగు డబ్బును నకిలి–నోట్లు అచ్చువేసి మీకివ్వడు. ఆకాశమునుండి డబ్బును మీ జేబులోనికి కురిపించడు. లూకా 6:38 లో "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు." అని చెప్పబడియున్నది. దేవుడు మీ ప్రార్థనకు జవాబిచ్చినను అది మనుష్యులద్వారా మీయొద్దకు రావాలి. కొందరు పేరాశగలవారు, వారికి మీపై కోపము వచ్చినా లేక వారిని అభ్యంతరపరచునది మీరేదైనా చేసినా, సాతాను మీ జవాబును వారిద్వారా ఆటంకపరచవచ్చును. మీరు డబ్బు కొరకు ప్రార్థించునప్పుడు ఆ విషయములో మీకు అద్భుతము జరుగుటలో ఇతరులుకూడా భాగమైయున్నారని గ్రహించి వారికొరకు కూడా ప్రార్థించవలెను.

దేవుడు నమ్మదగినవాడు. ఆయన తన వాక్యానుసారముగాను, విశ్వాసముతోను చేయబడిన ప్రార్థనలలో ఒకదానినైనను జవాబిచ్చుట మానలేదు. ఆయన ఎల్లప్పుడు ఇచ్చేవాడైయున్నాడు. అయినను ఇతరమైన

ఆటంకముల మూలముగా మీరు దాని నెరవేర్పును కనుగొనకపోవచ్చును. ఇది మీ విశ్వాసమును కట్టుటకును, దేవుడు ఎల్లప్పుడు ప్రార్థనలకు జవాబు ఇచ్చునని తెలుపుటకు సహాయపడవలెనని ప్రార్థిస్తున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మత్తయి 7:7 చదువుము. మనమడిగినప్పుడు దేవునినుండి దేనికొరకు ఎదురుచూచుచున్నాము?
జ.

2. మత్తయి 7:7–8 చదువుము. మనము దేవుని వెదకితే, మనము దేనికొరకు ఎదురుచూచుచున్నాము?
జ.

3. మత్తయి 7:7–8 చదువుము. మనము తట్టినప్పుడు ఏమి జరగాలని చూచుచున్నాము?
జ.

4. యోహాను 10:35 చదువుము. ఆయన వాగ్దానము ప్రకారముకంటే దేవుడు ఏపైనా తక్కువ ఇచ్చునా?
జ.

5. యాకోబు 4:1–3 చదువుము. దేవునినుండి పొందుకొనకుండా వీరిని ఆటంకములు ఎందుకు వచ్చెను?
జ.

6. 1 పేతురు 3:7 చదువుము. మీ సహకారితో (అనగా భార్యను/భర్తను) సరిగా ప్రవర్తించనిచో మీ ప్రార్థనా జీవితములో కలుగు ఫలితము ఏమి?
జ.

7. 1 యోహాను 5:14,15 చదువుము. మీ ప్రార్థన వినబడుటకు తగిన తాళపు చెవి ఏది?
జ.

8. మార్కు 11:24 చదువుము. నీవు ప్రార్థించునప్పుడు ఏమి చేయవలెను?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మత్తయి 7:7,8 – (7) అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, (8) తట్టుడి మీకు తీయబడును, అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.

యోహాను 10:35 – లేఖనము నిరర్థకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పినయెడల –నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు,

యాకోబు 4:1–3 – (1) మీలో యుద్ధములును పోరాటములను దేనినుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛలనుండియే గదా? (2) మీరాశించుచున్నారు గాని మీకు దొరకుటలేదు; నరహత్య చేయుదురు మత్సరపడుదురు కాని సంపాదించుకొనలేరు, పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడగనందున మీ కేమియు దొరుకదు. (3) మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు.

1 పేతురు 3:7 – అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగుకుండునట్లు, జ్ఞానముచొప్పున వారితో కాపురము చేయుడి.

1 యోహాను 5:14 – ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే.

మార్కు 11:24 – అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.

**జవాబులు**

1. మత్తయి 7:7 చదువుము. మనమడిగినప్పుడు దేవునినుండి దేనికొరకు ఎదురుచూచుచున్నాము?
జ.అది అనుగ్రహింపబడునని నమ్ముచున్నాము

2. మత్తయి 7:7–8 చదువుము. మనము దేవుని వెదకితే, మనము దేనికొరకు ఎదురుచూచుచున్నాము?
జ.మనకు దొరుకును

3. మత్తయి 7:7–8 చదువుము. మనము తట్టినప్పుడు ఏమి జరగాలని చూచుచున్నాము?
జ.మనకు తీయబడును

4. యోహాను 10:35 చదువుము. ఆయన వాగ్దానము ప్రకారముకంటే దేవుడు ఏమైనా తక్కువ ఇచ్చునా?
జ.లేదు

5. యాకోబు 4:1–3 చదువుము. దేవునినుండి పొందుకొనకుండా వీరిని ఆటంకములు ఎందుకు వచ్చెను?
జ.వారి ఆలోచనలు/హృదయస్థితి సరిగాలేనందున వారికొరకే ఆశించినందున.

6. 1 పేతురు 3:7 చదువుము. మీ సహకారితో (అనగా భార్యను/భర్తను) సరిగా ప్రవర్తించనిచో మీ ప్రార్థనా జీవితములో కలుగు ఫలితము ఏమి?
జ.మీ ప్రార్థనలకు ఆటంకము కలుగును

7. 1 యోహాను 5:14,15 చదువుము. మీ ప్రార్థన వినబడుటకు తగిన తాళపు చెవి ఏది?
జ.ఆయన చిత్తానుసారముగా ప్రార్థన చేయవలెను.

8. మార్కు 11:24 చదువుము. నీవు ప్రార్థించునప్పుడు ఏమి చేయవలెను?
జ.మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్మవలెను. అప్పుడవి మీకు కలుగును.

# శిష్యత్వపు
# సువార్తీకరణ

## సంక్షిప్త పాఠాంతరము
## మరియు అభ్యాసన పుస్తకము

## భాగము – 3

## భాగము – 3

## పాఠము – 1

# దైవికమైన ప్రవాహము

ఆండ్రూ వోమక్

దేవుడు మీ ద్వారా ఇతరులకు పరిచర్యచేయు నిమిత్తము మీరు ఆయనను అనుమతించుట ఎలా మొదలుపెట్టాలో దానినిగూర్చి మీతో కొన్ని విషయములు పంచుకొననాశించుచున్నాను. మీరు దేవుని శక్తి మరియు అభిషేకము కలిగియున్నారు. అయితే దానిని ఇతరుల కొరకు మీలో నుండి బయిటకు తెచ్చు విధానమేమిటి? అనేక లేఖనములద్వారా దానిని ఆరంభించవచ్చును. ఫిలేమోను 6 వ వచనములో "క్రీస్తును బట్టి మీయందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవపూర్వకముగా ఎరుగుటవలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను." అని పౌలు ప్రార్థించుచున్నాడు. మీలోనున్న శ్రేష్ఠమైన వరములను అనుభవపూర్వకముగా ఎరుగుట, దేవుని శక్తియొక్క ప్రవాహము ఇతరులకు చేరుటయే మొదటి మెట్టు. మీలో లేనిదానిని మీరు ఇవ్వలేరు. అయితే ఒక్కసారి మీరు మీలో కలిగియున్న దానిని గ్రహించినచో కార్యములు యాంత్రికముగా జరుగును. మీ ఉత్సాహాన్ని మీరు ఇతరులతో పంచుకొంటారు. దేవుడు మీ జీవితములో చేసినవాటినిగూర్చి సాక్ష్యము ఇస్తారు, తద్వారా ఇతరులు మేలు పొందుదురు.

1 యోహాను 4:7,8 "ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవునిమూలముగా కలుగుచున్నది;.... దేవుడు ప్రేమాస్వరూపి;" అని చెప్పుచున్నది. ఎప్పుడైతే ఇతరులపట్ల మీలోనుండి ప్రేమ ప్రవహించుట కనుగొందురో, అప్పుడు దేవుడు మీద్వారా ప్రవహించుచున్నాడు. వాస్తవానికి గ్రీకు భాషలో ప్రేమను వివరించుటకు నాలుగు ముఖ్యమైన పదములు కలవు, వాటిలో ఉన్నతమైనది "అగాపే" దేవుని ప్రకృతి బాహ్యమైన ప్రేమకు వినియోగింపబడిన పదమైయున్నది. ఇతరులపట్ల మీకు కలుగు ఆకర్షణ మరియు కోరికలకును, ఉన్నతమైన దేవుని ప్రేమకును మధ్యగల వ్యత్యాసమును మీకు చూపించగోరుచున్నాను. మీ ద్వారా ఇతరులపట్ల దేవుని ప్రేమ ప్రవహించుట కనుగొనినప్పుడు అది మీ స్వార్థత కాదు. 1 కొరింథి 13:4–8 లో దేవుని ప్రేమను వర్ణించు విషయములనుబట్టి మిమ్మును మీరు పరిశీలించుకొని అవి కలిగియున్నది లేనిది తెలుసుకోవాలి. అది డంబముగా ప్రవర్తించదు, స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు మొదలగునవి. ప్రేమ అని పిలువబడుచున్నదానిని విశ్లేషించి అది దేవుని ప్రేమా కాదా తెలుసుకోవాలి – అది స్వార్థముగా ప్రవర్తింపదు, స్వప్రయోజనమును విచారించదు – అనగా ఒక వ్యక్తి ఏమి చేయగలరో దానిని బట్టి మీకు ఆ వ్యక్తిని ప్రేమించుట కాదు. ఈ వివేచనయందు మీరు ఎదుగుచున్న కొలది, దేవుని ప్రేమను గ్రహించుచుండగా, అది మీ ద్వారా ఇతరులపట్ల ప్రవహించుటను అనుభవించగలరు – అది దేవుడు చేయుచున్నది. దేవుని ప్రేమ మీ ద్వారా ప్రవహించుటను గ్రహించగలిగినప్పుడు, మీరు చేయవలసినది ఏదో ఒక ప్రోత్సాహపరచుక్రియ లేక వాక్యము ద్వారా పెంబడించుట, ఏదైనా ఒక కార్యము ద్వారా వ్యక్తపరచండి.

నేను ప్రార్థించుచున్న సమయములో, ఒక వ్యక్తి నా మనస్సులో మెదలాడుట, ఆ వ్యక్తి కొరకు దేవునిప్రేమ మరియు కనికరము వారిపట్ల కలుగుట కొన్ని పర్యాయములు జరుగుచుండెను. ఇది కేవలము ప్రకృతి బాహ్యమైనదే గాని వేరొక విధముగా జరిగే ఆస్కారమే లేదు. అప్పుడు నేను వారిని పిలిచి మాట్లాడడము, ఉత్తరము వ్రాయడము, ఏదో ఒక విధముగా వారిని సంప్రదిస్తుంటాను. ఇంచుమించు ప్రతిసారి వారు "అది దేవుడు మీ ద్వారా నాతో మాట్లాడుచున్నాడు, దానిద్వారా దేవుడు నా జీవితమును తాకియున్నాడు" అని ఆ వాక్యము చెప్పుచుందురు. అది ఎలా జరిగిందో మీరు గ్రహించారా? దేవుని ప్రేమను నేను గ్రహించి దైవికమైన కనికరమును నాద్వారా ఎదుటివ్యక్తికి ప్రవహించుటకు అనుమతించుటద్వారా అది జరిగెను. అది జరిగినప్పుడు అది నేను కాదు– దేవుడే అని గుర్తింతును. దేవుడు ప్రేమాస్వరూపి, నేను ఇతరులను ప్రేమించునప్పుడు అది ఆయన నా ద్వారా ఇతరులను ప్రేమించుచున్నాడు. యేసు ఈ విధముగా, తన పరిచర్య జరిగించెను. మత్తయి 14:14 "ఆయన (యేసు) వచ్చి ఆ

గొప్ప సమూహమును చూచి, వారిమీద కనికరపడి, వారిలో రోగులైన వారిని స్వస్థపరచెను." అని చెప్పుచున్నది. ఆయన ఎవరికైతే పరిచర్య చేయుచుండెనో ఆ ప్రజలపట్ల కలిగిన కనికరము మరియు ప్రేమను బట్టి దేవుని శక్తి యేసుక్రీస్తుద్వారా ప్రవహించెను. మత్తయి 8:2,3 లో యూదుల ధర్మశాస్త్రము ప్రకారము అంటరానివాడైన కుష్ఠరోగి (ఆ వ్యక్తిని ఎవరును ముట్టకూడదు, ముట్టినయెడల వారును అంటరానివారును అపవిత్రులగుదురు) ఎలుగెత్తి "ప్రభువా, నీ కిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను. అందుకాయన చెయ్యి చాపి వాని ముట్టి – నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శుద్ధియాయెను" ఆయన కుష్ఠరోగి పట్ల కనికరముతో కద–లించబడినవాడై అతనిని ముట్టెను. వాక్యము చదువుచుండగా ఈ కనికరమును ఈ దైవికమైన ప్రేమను అనేకమార్లు మీరు కనుగొందురు, అది కేవలము ఉద్వేగము కాదుకాని మన ద్వారా ప్రవహించు కనికరమైయున్నది.

యేసు సిలువపై ప్రేలాడుచున్న సమయములో తన చుట్టునున్న ప్రజలపై కనికరపడినవాడై "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని చెప్పెను. వారు ఆయనను సిలువ వేయుచుండిరి అయినను వారిపై అయన కనికరపడి క్షమించుమని తండ్రిని వేడుకొనెను. ఆయన కేవలము ఏదో బావోద్రేకముతో ఆ మాటలు పలుకలేదు కాని ఆ విధముగా క్షమించుటకు నిర్ణయము చేసుకొనెను. ఆయన కనికరముతో నిండినవాడై ఇతరులపట్ల దానిని వ్యక్తపరచెను. తిరిగి జన్మించిన మీ అందరిలో దేవుడు నివాసము చేయుచున్నాడు. మనము ప్రారంభించిన లేఖనము ప్రకారము 1 యోహాను 4:8, దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు, ఆయన మీ ద్వారా ప్రవహించి ఇతరులను చేరుకోవాలని ఆశపడుచున్నాడు. అది జరిగించుటకు, ఆయన తన కనికరమును మీ ద్వారా విడుదల చేసి ఇతరులను చేరుకొనును. అప్పుడు మీరు దేవునితో సహకరించువారగుదురు.

ఎల్లప్పుడు ఏదో ఒక ప్రత్యేకమైనది చేయనవసరము లేదు. "ఇదే ప్రభువైన యెహోవా వాక్కు" అని కాదు. కొన్ని సార్లు ఇతరులపట్ల కనికరము మీలో కలిగినప్పుడు మీరు వెళ్లి వారి భుజముపై చేయి వేసి "దేవుడు మిమ్మును ప్రేమించుచున్నాడు, నేనును మిమ్మును ప్రేమించుచున్నాను" అని చెప్పవచ్చును. ఒకసారి నేను క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పుడు అలాంటిది నా పట్ల పనిచేసింది, ఆ సమయములో నేను సంఘమును నడుపుచుంటిని, మనుష్యులు నాపై అబద్దములు కల్పించినందుకు నేను సంఘమునుండి వెలివేయబడే పరిస్థితి ఏర్పడెను, ఒక వ్యక్తి నన్ను చంపుదునని బెదిరించెను. "దేవా ఏమి లాభము; నేను చేయుచున్న ప్రయత్నములను ఎవరును మెచ్చుకొనుట–లేదు" అని ఆలోచించితిని. ఈ విషయములో నేను అపవాదితో పోరాడుచుంటిని, దూరమునుండి ఒక స్నేహితుడు నాతో ఫోన్ లో మాట్లాడెను, కొన్ని విషయములు మాట్లాడిన తరువాత నేను "మీరు ఎందుకు ఫోన్ చేసారని అడిగాను" అతడు "మీతో మాట్లాడి నేను మిమ్మును ప్రేమించుచున్నానని చెప్పాలనుకున్నాను, నేను ప్రార్థిస్తుండగా మీ పట్ల దేవుని ప్రేమను అనుభవించాను, మీరు చేయుచున్న వాటిని అభినందించుచున్నాను" అని చెప్పాడు. నేనున్న పరిస్థితులు అతనికి ఏమాత్రము తెలియదు, అయితే దేవుడు తన ప్రేమను వ్యక్తపరచి, నన్ను పరిచర్యలో నిలిపి, నా జీవితమును మార్చివేసెను.

చాలా గొప్ప అనుభూతి చెందించేవిగాని గొప్ప మాటలు గాని అవసరము లేదు. దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు. మీద్వారా ప్రేమ ప్రవహించుట మీరెప్పుడైన గుర్తించినచో అది దైవిక ప్రవాహము..... దైవిక జీవమైయున్నది. దానిని మీరు గుర్తించినచో దానికి మీరు ప్రతిస్పందించవలెను. మీరు వెళ్లి ఇతరులతో ఏదైనా చెప్పండి, చెయ్యండి, వారిని ఏవిధముగానైనా ఆశీర్వదించండి. దేవుడు మీ నోట తన మాటలు పెట్టును, ఆయన మిమ్మును వాడుకొనును, మీరు ఆయన కనికరముతో కదలింపబడి మీ చుట్టున్నవారికి పరిచర్య చేయుచుండగా ఆయన వారిని స్వతంత్రులుగా చేయును.

## శిష్యత్వపు ప్రశ్నలు

గమనిక: ఈ పాఠములో, దేవుడు ఇతరులకొరకు మనలో ప్రవాహము పెట్టుటకు ఎలా అనుమతించాలో పరిశీ–లించెదము.

1. ఫిలేమోను 6 చదువుము. దేవుడు మనద్వారా ఆయన కనికరమును ప్రవహించేలా చేయు మొదటి మెట్టు ఏమిటి?
జ.

2. 1 యోహాను 4:7,8 చదువుము. దేవుని ప్రేమ ఇతరులకు చేరుటకు నిజమైన మూలాధారం ఏమిటి?

3. ఏ సమయంలోనైనా దేవుని ప్రేమ మీ ద్వారా ఇతరులకు ప్రవహించినప్పుడు, దేవుడు మీ ద్వారా క్రియ చేయుచున్నాడని అర్థం అని ఆండ్రూగారు చెప్పుచుంటారు. 1 యోహాను 4:7లో ఈ భాగము ఏమి నిరూపిస్తుంది?
జ.

4. 1 కొరింథీ 13:4–8 చదువుము. దేవుని ప్రేమయొక్క కొన్ని గుణ లక్షణములను తెలుపుము?
జ.

5. మత్తయి 14:14 చదువుము. ఇతరులకు పరిచర్య చేసేటప్పుడు యేసు ఎలా సేవచేసెను?
జ.

6. మత్తయి 27:37–40 చదువుము. మనము ఇతరులను ప్రేమించి, కనికరపడినప్పుడు నిజముగా ఎవరిని ప్రేమించి, పరామర్శిస్తున్నాము?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

ఫిలేమోను 6 వ వచనము – "క్రీస్తును బట్టి మీయందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవ పూర్వకముగా ఎరుగుటవలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను.

1 యోహాను 4:7 – ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవునిమూలముగా కలుగుచున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవునిని ఎరుగును.

1 యోహాను 4:8 – దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు.

1 కొరింథీ 13:4–8 – (4) ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; (5) అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. (6) దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. (7) అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. (8) ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్ధకమగును;

మత్తయి 14:14 – ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి, వారిమీద కనికరపడి, వారిలో రోగులైన వారిని స్వస్థపరచెను.

మత్తయి 25:37–40 – (37) అందుకు నీతిమంతులు –ప్రభువా, ఎప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? (38) ఎప్పుడు పరదేశివైయుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి? (39) ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. (40) అందుకు రాజు–మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును.

హెబ్రీ 6:10 – మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుట–చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు.

## జవాబులు

గమనికః ఈ పాఠములో, దేవుడు ఇతరులకొరకు మనలో ప్రవాహము పెట్టుటకు ఎలా అనుమతించాలో పరిశీ–లించెదము.

1. ఫిలేమోను 6 చదువుము. దేవుడు మనద్వారా ఆయన కనికరమును ప్రవహించేలా చేయు మొదటి మెట్టు ఏమిటి?
జ.క్రీస్తుయేసును బట్టి మీ యందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై, కార్యకారి అగుట

2. 1 యోహాను 4ః7,8 చదువుము. దేవుని ప్రేమ ఇతరులకు చేరుటకు నిజమైన మూలాధారం ఏమిటి?
జ.దేవుడు ప్రేమాస్వరూపి

3. ఏ సమయంలోనైనా దేవుని ప్రేమ మీ ద్వారా ఇతరులకు ప్రవహించినప్పుడు, దేవుడు మీ ద్వారా క్రియ చేయుచున్నాడని అర్థం అని ఆండ్రూగారు చెప్పుచుంటారు. 1 యోహాను 4ః7లో ఈ భాగము ఏమి నిరూపిస్తుంది?
జ.ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది. (ఆయనే దానికి మూలము) 1 యోహాను 4ః7

4. 1 కొరింథి 13ః4–8 చదువుము. దేవుని ప్రేమయొక్క కొన్ని గుణ లక్షణములను తెలుపుము?
జ.1 కొరింథి 13ః4 – ప్రేమ దీర్ఘకాలము సహించును – దీని భావము ప్రేమ ఎల్లప్పుడు ఒకే విధముగా ఉండును.
1 కొరింథి 13ః4 – ప్రేమ దయ చూపించును – అన్ని కార్యములు దయతో చేయుట, ఎల్లప్పుడు ఒకే రీతిగా ఉండుట
1 కొరింథి 13ః4 – ప్రేమ మత్సరపడదు. ఇతరులయొక్క ఆశీర్వాదమును బట్టి సఫలతను బట్టి మత్సరపడదు.
1 కొరింథి 13ః4 – ప్రేమ డంబముగా ప్రవర్తింపదు. తనను తాను మెచ్చుకొనదు, గర్వముగా ఉండదు.
1 కొరింథి 13ః4 – అది ఉప్పొంగదు, హెచ్చించుకొనదు, తనను తాను హెచ్చించుకొనదు, అహంకారపడదు.
1 కొరింథి 13ః4 – అమర్యాదగా నడువదు, కఠినముగా ప్రవర్తించదు, వాస్తవమునకు విరోధముగా నడుచుకొనదు, గర్వించదు.
1 కొరింథి 13ః5 – స్వప్రయోజనమును విచారించుకొనదు, స్వయంకొరకు క్రియలు చేయదు.
1 కొరింథి 13ః5 – అపకారములు మనస్సులో ఉంచుకొనదు. ఇతరులు చేసె తప్పులను మనస్సులో ఉంచుకొనదు.
1 కొరింథి 13ః6 దుర్నీతి విషయమై సంతోషపడదు, తప్పులు చేయుటలో సంతోషపడదు.
1 కొరింథి 13ః6 – సత్యమునందు సంతోషించును.
1 కొరింథి 13ః7 – అన్నిటికి తాళుకొనును, ఇతరులను ఉత్సాహపరచును, ప్రోత్సహించును.
1 కొరింథి 13ః7 – అన్నిటిని నమ్మును, ప్రేమ ఎప్పుడు నమ్మకం చూపును.
1 కొరింథి 13ః7 – అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును, ప్రేమ ఎల్లప్పుడు నిరీక్షిస్తూ అన్నిటిని ఓర్చుకొనును.
1 కొరింథి 13ః8 – ప్రేమ శాశ్వతకాలముండును, ప్రేమ ఎల్లప్పుడు ఉండును. నిత్యము ఓర్చుకొనును.

5. మత్తయి 14ః14 చదువుము. ఇతరులకు పరిచర్య చేసేటప్పుడు యేసు ఎలా సేవచేసెను?
జ.కనికరముతో సార్థకమైన దయతో, కృపతో సేవచేసెను.

6. మత్తయి 27ః37–40 చదువుము. మనము ఇతరులను ప్రేమించి, కనికరపడినప్పుడు నిజముగా ఎవరిని ప్రేమించి, పరామర్శిస్తున్నాము?
జ.యేసుక్రీస్తును (హెబ్రీ 6ః10)

## భాగము – 3

## పాఠము – 2

# పరిచర్యలో వరములు వినియోగించుట

ఆండ్రూ వోమక్

దేవునినుండి మీరు పొందిన ప్రేమను ఇతరుల పట్ల వినియోగించుట –ఇతరులకు మీరు సార్థకమైన పరిచారకుడుగా ఎలా ఉండాలో ఈ రోజు మాట్లాడాలని కోరుచున్నాను. 1 పేతురు 4:11 "ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించవలెను" అని చెప్పుచున్నది. "దైవోక్తులు" అను పదము పాతనిబంధనలో అతి పరిశుద్ధస్థలమునందు మందసములో పెట్టబడిన దేవునివాక్యమును గూర్చి చెప్పుచున్నది. అది దైవోక్తులు అని పిలువబడెను, కావున "దైవోక్తులను బోధించినట్టు బోధింపవలెను." అనగా దేవుని (నోటి బూరవలె) నోటినుండి వెలువడిన వాటినే బోధించుట అని దాని భావమైయున్నది. పై వచనము కొనసాగించుచు "ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తుద్వారా మహిమపరచబ–డును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్" అనిచెప్పుచున్నది. మీరు ప్రజలకు పరిచర్య చేయునప్పుడు, మీ స్వంత సామర్థ్యముతో కాక దేవుడు మీకనుగ్రహించు సామర్థ్యముతో పరిచర్య చేయవలెను.

క్రైస్తవ జీవితములోని గొప్ప విషయాలలో ఒకటి మన స్వంత సామర్థ్యముతో మీరు, నేను ఇతరులతో మాట్లాడుట గాని, పరిచర్య చేయుటగాని కాదు, అయితే దేవుడే స్వయంగా వచ్చి మనలో నివాసము చేయును. మీద్వారా మాట్లాడుటకు, ప్రవహించుటకు మొదలుపెట్టును. శబ్దార్థ ప్రకారముగా మీరు దేవుని స్వాధీనములో ఉండగలరు, తద్వారా దేవునిఆత్మ మీద్వారా ప్రవహించును. మీరు ఇతరులకు పరిచర్య చేయుచుండగా, ఇవి ఆత్మ వరములు అని పిలువబడుచున్నవి, పరిచర్యకొరకే నిర్దేశించబడియున్నవని జ్ఞాపకముంచుకొనవలెను. దేవుడు సంఘములోని ప్రతివ్యక్తికి ఒక ప్రత్యేకమైన వరమును అనుగ్రహించును. 1 కొరింథి 12 లో ఆయన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకమైన వరములను అనుగ్రహించియున్నాడని చెప్పుచున్నది. 4 నుండి 6 వ వచనములలో "కృపావరములు నానా విధములుగా ఉన్నవిగాని ఆత్మయొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నింటిని జరిగించు దేవుడు ఒక్కడే" అని చూచుచున్నాము. అనగా వీటన్నిటిని దేవుడే మనందరిలో జరిగించువాడైయున్నాడు. 7వ వచనములో "అయినను అందరి ప్రయోజనముకొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది" లేక అందరిమేలుకొరకు అని చెప్పుచున్నది.

ఈ లేఖనముల చొప్పున మనలో పతివాని అంతరంగములో దేవుడు ప్రకృతి బాహ్యమైన సామర్థ్యమును, శక్తి ఉంచియున్నాడు. మీరు యేసును ప్రభువుగా అంగీకరించినట్లయితే –మీరు శిష్యత్వపు సరణిలో ఇంతవరకు నేర్చుకొనిన తరువాత –దేవుని యొద్దనుండి పొందుకొను విధానమును నేర్చుకొని మీ జీవితములో దానిని ఉపయోగించుట ప్రారంభించినట్లయితే, పరిశుద్ధాత్మశక్తి మీలో కార్యము చేయుచున్నాడని నేను హామి ఇవ్వగలను. ఇతరులకొరకైన అద్భుతములు మీ అంతరంగములోనున్నవి –ఇతరులకొరకైన అద్భుతములు జరిగే బీజము దేవుడు మీలో పెట్టియున్నాడు. దానిని ఇతరులజీవితములోనికి ప్రవేశపెట్టునట్లు మీలోనుండి వెలుపలికితెచ్చు బాధ్యత మీదైయున్నది. ఏ ఒక్కరినికూడా మినహాయించకుండ ఆత్మ ద్వారా అందరికి అనుగ్రహింపబడియున్నదని వాక్యము చెప్పుచున్నది. 1 కొరింథి 12 వ అధ్యాయములో 9 ఆత్మ వరములు పేర్కొనబడియున్నవి, బుద్ధివాక్యము, జ్ఞానవాక్యము, ఆత్మల వివేచనయు, అద్భుతకార్యములు చేయుశక్తి, స్వస్థపరచు వరము మొదలగునవి. రోమా 12లో ఇతర వరముల వివరములున్నవి. సమయపరిమితిని బట్టి వాటిని చర్చించుటకు వీలుపడదు. వాటిని మీరే స్వయంగా అభ్యసించవలెను, మరియు పరిశుద్ధాత్మ మీలో ప్రతియొక్కరిలో ప్రత్యేకమైన అభిషేకము –ప్రత్యేక సామర్థ్యత –ఇతరులకు పరిచర్యచేయునిమిత్తము పెట్టియున్నాడని గుర్తించవలెను. ఉదాహరణకు అందరు నావలె

పరిచర్య చేయలేకపోవచ్చును. నావలె మీకు బోధించువరము లేక పోయినను క్రీస్తు శరీరమునందు ప్రతిఒక్కరు తమ విశ్వాసమును ఇతరులతో పంచుకొనవచ్చును. కొందరు బోధించుటకును, ప్రసంగించుటకును మరియు సంఘకాపరిగా ఉండుటకు ప్రత్యేకమైన పిలుపు కలిగియుండవచ్చును. రోమా 12 లో ఆతిథ్యము ఇచ్చుట కూడ ఒక వరముగా పేర్కొనబడియున్నది. మీలో అనేకులు సామర్థ్యము లేదా వరము కలిగియుండియు వాటిని గూర్చిన అవగాహన లేనివారుగా ఉండవచ్చును. ఎవరినైన ఆశీర్వదించాలనే కోరిక కలిగియుండవచ్చును. మీరు ఒక గదిలోనికి వెళ్లి, అవసరతలో లేక అనారోగ్యతతో ఉన్న వ్యక్తిని కనుగొని, వారిపై దయకలిగి వారు అనుభవిస్తున్న బాధను అర్థం చేసుకొని వారికి పరిచర్య చేసే రకమైన వ్యక్తి కావచ్చును. అది ప్రకృతి బాహ్యమైన దేవుని వరమని మీరెరుగుదురా?

రోమా 12 ప్రకారము ఇచ్చుట కూడ ఒక వరమని చెప్పబడియున్నది. వారు డబ్బు సంపాదించుట–లో సామర్థ్యము కలిగినవారై దానిని సువార్త సేవకొరకు ఇచ్చుచుందురు. అది ఒక వరము. వారి జీవితము దానికొరకై పిలువబడి ఆ పరిచర్యచేయుట కొరకై పిలుపు కలిగియున్నారు. మీలో కొందరు హెచ్చరించువరము కలిగియున్నారు. ఇతరులు పై విచారణ చేయువరమును కలిగియున్నారు, దీనినే సంఘములో సహాయపడు పరిచర్య/వరము అని పిలుచుచున్నాము. సంఘములో చేయబడుపనులేకాక అనుదినము ఇతరులతో నిర్వర్తించుటకొరకు ఉపయోగపడు ఇతరమైన పనులు కలవు. నేను వాక్యము బోధించుటద్వారా చేయలేనిది, నిరాశలో ఉన్నవారిని ప్రోత్సాహపరచువరము సామర్థ్యత మీలో కొందరు కలిగియుండవచ్చును. మీరు వారియొద్దకు వెళ్లి వారి భుజముపై చెయ్యివేసి వారున్న స్థితిలోనుండి వారికి విడుదల కలుగజేయగలరు. నేను చెప్పదలచిన విషయమేమనగా అట్టివి చేయునప్పుడు "నేను అలాంటి వ్యక్తిత్వమునకు చెందిన వ్యక్తిని" అని గాని అది ప్రకృతి సంబంధముగా సాధారణముగా జరుగుచున్న విషయమని గాని అలోచింపకూడదు. అలాంటి వ్యక్తిత్వము గలవారిగా మిమ్మునుగూర్చి మీరు అనుకొనవచ్చును, అయితే కొన్ని విషయములను చేయుటకు మీరు ఆకర్షింపబడునట్లు దేవుడే మీలో ఈ తలాంతును, ఆ వరమును మరియు సంఘటనలను ఆ విధముగా చూచునట్లు పరిశుద్ధాత్మ మీలో పెట్టిన సామర్థ్యమైయున్నది.

మీరు ఇతరులకు పరిచర్య చేయునప్పుడు, దేవుడు మీలో ఉంచిన వాటిని బట్టి పరిచర్య చేయవలయునని వాక్యము చెప్పుచున్నది. మనమందరము పూర్తి సమయము సేవ చేయువారిగాను, ఉద్యోగస్థులమందైనను, మనమెక్కడ ఉన్నను పరిచారకులమైయుండవలెను. మీ పొరుగువారికి, కొట్టులో ఉన్నవారికి, ఎవరికైనను దేవుడు మీలో ఉంచిన సామర్థ్యము చొప్పున పరిచర్య చేయవలెను తప్ప మీ స్వంత సామర్థ్యము చొప్పున కాదు. కావున నేను దేవుని అడిగి ఆయన మీలో ఉంచిన వరము ఏదో కనుగొని ఒకవేళ ఆ పదమును బట్టి పూర్తిగా పరిచర్యకొరకు సమర్పించుకొనవలసివచ్చినను దానిని కొనసాగించవలెనని ప్రోత్సాహపరచుచున్నాను. మీలో ప్రతియొక్కరికి పరిశుద్ధాత్మ పంచిఇచ్చిన ప్రకృతి బాహ్యమైన సామర్థ్యమును గురించి ఇతరులకు పరిచర్య చేయాలి.

వాటిని సాధన చేయుటకు సమయము పట్టును. ఒక్కసారే పరిపూర్ణులు కాలేరు. కావున భయపడక సాధన చెయ్యండి. మీరు పొరపాటు చేసినంత మాత్రాన దేవుడు తన సింహాసనమునుండి పడిపోడు. అయితే ఇతరులు మీ హృదయ యధార్థతను గమనించెదరు. దేనినైనా మీరు సంపూర్ణముగా చేయలేక పోయినను మీ ప్రేమ వారికి పరిచర్య జరిగించును. ఇతరులకు పరిచర్య చేయుటకు మొదలు పెట్టండి. మీరే దేవుని వరమని గ్రహించి, ఆయన మీలో ఉంచిన ప్రకృతి బాహ్యమైన సామర్థ్యతను ఇతరులతో పంచుకొనుట మొదలుపెట్టండి.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 1 పేతురు 4:11 చదువుము. ఎవరి సామర్థ్యాన్ని బట్టి మనం పరిచర్య చేయవలెను?
జ.

2. 1 కొరింథి 12:4 చదువుము. కృపావరములు అనేకమైనను అన్నిటికి ఆధారం ఎవరు?
జ.

3. 1 కొరింథి 12:6 చదువుము. ఈ క్రిందివానిలో సరియైన మాట ఎంపిక చేయండి?
ఎ. దేవుడు ఒకే మార్గములోనే పనిచేయును
బి. దేవుడు ప్రజలద్వారా అనేక విధాలుగా కార్యాలు పనిచేయును.
సి. దేవుడు కేవలం బోధకులద్వారా పనిచేయును.

4. 1 కొరింథి 12:7 చదువుము. అందరి మేలుకొరకై పరిశుద్ధాత్మ సన్నిధి, కృపావరములు మనలో అందరికి ఇవ్వబడ్డాయి. సత్యమా? అసత్యమా?
జ.

5. 1 కొరింథి 12:8–10 చదువుము. ప్రజలకు దేవుడిచ్చే కృపావరములు కొన్ని వివరించుము?
జ.

6. రోమా 12:6–8 చదువుము. ఈ వాక్యభాగములో ప్రజలకు దేవుడిచ్చిన కృపావరములు ఏవి?
జ.

7. దీనిలో ఏవైనా మీ ద్వారా పనిచేయుచున్నట్లు గమనించితిరా? ఉన్నట్లయితే అవి ఏవి?
జ.

8. 1 కొరింథి 12:7 చదువుము. ఈ కృపావరములవలన ఎవరు మేలు పొందుదురు?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

1 పేతురు 4:11 – ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించినట్టు బోధించవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తుద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్.

1 కొరింథి 12:4 – కృపావరములు నానా విధములుగా ఉన్నవిగాని ఆత్మయొక్కడే.

1 కొరింథి 12:6 –నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నింటిని జరిగించు దేవుడు ఒక్కడే"

1 కొరింథి 12:7 – అయినను అందరి ప్రయోజనముకొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది"

1 కొరింథి 12:8–10 – (8) ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించి జ్ఞానవాక్యమును, (9) మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచువరములను (10) మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచనవరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరియొకనికి భాషల అర్థముచెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి.

అపోస్త 27:21–25 – (21) వారు బహుకాలము భోజనము లేకయున్నందున పౌలు వారి మధ్యను నిలిచి –అయ్యలారా, మీరు నామాట విని క్రేతునుండి బయలుదేరకయే యుండవలసినది. అప్పుడీహానియు నష్టమును కలుగకపోవును. (22) ఇప్పుడైనను ధైర్యము తెచ్చుకొనుడని మిమ్మును వేడుకొనుచున్నాను, ఓడకేగాని మీలో ఎవని ప్రాణమునకును హాని కలుగదు. (23) నేను ఎవనివాడనో, ఎవనిని సేవించుచున్నానో, ఆ దేవుని దూత గడచిన రాత్రి నాయొద్ద నిలిచి –పౌలా, భయపడకుము; (24) నీవు కైసరు ఎదుట నిలువవలసియున్నది; ఇదిగో నీతోకూడ ఓడలో ప్రయాణమైపోవుచున్న వారందరిని దేవుడు నీకనుగ్రహించియున్నాడని నాతో చెప్పెను. (25) కాబట్టి అయ్యలారా, ధైర్యము తెచ్చుకొనుడి; నాతో దూత చెప్పిన ప్రకారము జరుగునని నేను దేవుని నమ్ముచున్నాను.

అపోస్త 9:11,12 – (11) అతడు –ప్రభువా, ఇదిగో నేనున్నాననెను. అందుకు ప్రభువు –నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికిపెళ్లి, యూదా అనువానియింట తార్సువాడైన సౌలు అనువానికొరకు విచారించుము; ఇదిగో అతడు ప్రార్థన

చేయుచున్నాడు. (12) అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టి పొందునట్లు తలమీద చేతులుంచుట చూచియున్నాడని చెప్పెను.

1 కొరింథి 13:2 – ప్రవచించు కృపావరముకలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగలవాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను.

మార్కు 16:18 – పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థతనొందుదురని వారితో చెప్పెను.

హెబ్రీ 2:3–4 – (3) ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహాత్కార్యముల–చేతను, నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితో కూడా సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను.

అపోస్త 11:27–28 – (27) ఆ దినములయందు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి. (28) వారిలో అగబు అను ఒకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరువు రాబోవుచున్నదని ఆత్మ ద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను.

1 కొరింథి 14:3 – క్షేమాభివృద్ధియు హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు, ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు.

అపోస్త 16:16–18 – (16) మేము ప్రార్థనాస్థలమునకు వెళ్లుచుండగా (పుతోను అను) దయ్యము పట్టినదై, సోదె చెప్పుటచేత తన యజమానులకు బహు లాభము సంపాదించుచున్న యొక చిన్నది మాకు ఎదురుగా వచ్చెను. (17) ఆమె పౌలును మమ్మును వెంబడించి –ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు; వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారైయున్నారని కేకలు వేసి చెప్పెను.(18) ఆమె ఈలాగు అనేకదినములు చేయుచుండెను గనుక పౌలు వ్యాకులపడి దానివైపు తిరిగి –నీవు ఈమెను వదలిపొమ్మని యేసుక్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను; వెంటనే అది ఆమెను వదలిపోయెను.

అపోస్త 2:4–11 – (4) అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. (5) ఆ కాలమున ఆకాశము క్రిందనుండు ప్రతి జనములలోనుండి వచ్చిన భక్తిగల యూదులు యెరూషలేములో కాపురముండిరి. (6) ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి, ప్రతిమనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. (7) అంతట అందరు విభ్రాంతినొంది ఆశ్చర్యప–డి–ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులు కారా? (8) మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపుభాషతో వీరు మాటలాడుట మనము వినియున్నామే; ఇదేమి? (9) పార్తీయులు మాదీయులు ఏలామీయులు, మెసొపొతమియ యూదయ కప్పదొకియ, పొంతు ఆసియ ఫ్రుగియ పంఫులియ ఐగుప్తు అను దేశములయందలివారు, (10) కురేనే–దగ్గర లిబియ ప్రాంతములయందు కాపురమున్నవారు, రోమానుండి పరవాసులుగా వచ్చినవారు, యూదులు, యూదమత ప్రవిష్టులు, (11) క్రేతీయులు అరబీయులు మొదలైన మనమందరమును, వీరు మన భాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి.

1 కొరింథి 14:13–14 – (13) భాషతో మాటలాడువాడు అర్థము చెప్పు శక్తి కలుగుటకై ప్రార్థన చేయవలెను. (14) నేను భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ ప్రార్థన చేయునుకాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు.

రోమా 12: 6–8 – (6) మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున ప్రవచింతము; (7) పరిచర్యయైతే పరిచర్యలోను, (8) బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందుము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగించవలెను.

2 తిమోతి 4:11 – లూకా మాత్రమే నాయొద్ద ఉన్నాడు. మార్కును వెంటబెట్టుకొని రమ్ము, అతడు పరిచారము నిమిత్తము నాకు ప్రయోజనకరమైనవాడు.

అపోస్త 13:1 – అంతియొకయలోనున్న సంఘములో బర్నబా, నీగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియ చతుర్థాధిపతియైన హేరోదుతో కూడా పెంచబడిన మన యేను, సౌలు అను ప్రవక్తలను బోధకులును ఉండిరి.

అపోస్త 13:15 – ధర్మశాస్త్రమును ప్రవక్తల లేఖనములను చదివిన తరువాత సమాజమందిరపు అధికారులు –సహోదరులారా, ప్రజలకు మీరు ఏదైన బోధవాక్యము చెప్పవలెనని యున్నయెడల చెప్పుడని వారికి వర్తమానము చేసిరి.

సామెతలు 22:9 – దయాదృష్టిగలవాడు తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును అట్టివాడు దీవెననొందును.

అపోస్త 20:28 – దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

మత్తయి 5:7 – కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు.

1 కొరింథి 12:7 – అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది.

**జవాబులు**

1. 1 పేతురు 4:11 చదువుము. ఎవరి సామర్థ్యాన్ని బట్టి మనం పరిచర్య చేయవలెను?
జ.దేవుని సామర్థ్యమును బట్టి

2. 1 కొరింథి 12:4 చదువుము. కృపావరములు అనేకమైనను అన్నిటికి ఆధారం ఎవరు?
జ.దేవుడు/పరిశుద్ధాత్మ

3. 1 కొరింథి 12:6 చదువుము. ఈ క్రిందివానిలో సరియైన మాట ఎంపిక చేయండి?
ఎ. దేవుడు ఒకే మార్గములోనే పనిచేయును
బి. దేవుడు ప్రజలద్వారా అనేక విధాలుగా కార్యాలు పనిచేయును.
సి. దేవుడు కేవలం బోధకులద్వారా పనిచేయును.
జ.బి. దేవుడు ప్రజలద్వారా అనేక విధాలుగా పనిచేస్తాడు

4. 1 కొరింథి 12:7 చదువుము. అందరి మేలుకొరకై పరిశుద్ధాత్మ సన్నిధి, కృపావరములు మనలో అందరికి ఇవ్వబ–డ్డాయి. సత్యమా? అసత్యమా?
జ. సత్యము

5. 1 కొరింథి 12:8–10 చదువుము. ప్రజలకు దేవుడిచ్చే కృపావరములు కొన్ని వివరించుము?
జ.బుద్ధివాక్యము = దేవునియొక్క మనస్సును, ఆలోచనలను ప్రకృతి బాహ్యముగా బయలుపరచువరము (అపోస్త 27:21–25)
జ్ఞానవాక్యము = ఏదైన ఒక సత్యమును గురించి లేదా సంభవమును గురించి బయలుపరచే వరము (అపోస్త 9:11:12)
విశ్వాసము = ఈ సందేహములేకుండా ప్రకృతి బాహ్యముగా దేవుని విశ్వసించు వరము (1 కొరింథి 13:2)
స్వస్థపరచువరము = ఎటువంటి మందులు వాడకుండా, ఏ వ్యక్తియొక్క సహాయము లేకుండా వ్యాధులను స్వస్థపరచు ప్రకృతి బాహ్యమైన వరము
అద్భుతకార్యములు చేయుశక్తి = ప్రకృతికి వ్యతిరేకముగా అద్భుతకార్యములు చేయు ప్రకృతి బాహ్యమైన వరము
ప్రవచన వరము = తెలిసిన భాషలో, దేవుని ప్రేరేపణతో ప్రకృతి బాహ్యముగా పలికే మాటల వరము (అపోస్త 11:27–28; 1 కొరింథి 14:3)
అత్మల వివేచనము = ఆత్మలయొక్క పనులను గూర్చి లేక వాటి ఉనికిని గూర్చి ప్రకృతి బాహ్యముగా బయలుపరచేవరము.
నానా విధ బాషలు = తెలియని భాషలో, దేవుని ప్రేరేపణతో ప్రకృతి బాహ్యముగా పలికే మాటలు (అపోస్త 2:4–11)
భాషల అర్థము చెప్పు శక్తి = దేవుని ప్రేరేపణతో తెలియని భాషలో పలికే మాటలకు అర్థం చెప్పుట (1 కొరింథి 14:13–14)

6. రోమా 12:6–8 చదువుము. ఈ వాక్యభాగములో ప్రజలకు దేవుడిచ్చిన కృపావరములు ఏవి?
జ.ప్రవచనవరము = తెలిసిన భాషలో, దేవుని ప్రేరేపణతో ప్రకృతి బాహ్యముగా పలికే మాటలు
పరిచర్య = ఇతరులకు పరిచర్యచేయు అనుభవముతో సేవచేయుట (2 తిమోతి 4:11)
బోధించుట = ఇతరులకు బోధించుట, ఇతరులు అర్థము చేసుకొను విధముగా చెప్పడం (అపోస్త 13:1)
హెచ్చరించుట = ఇతరులకు ఆలోచన చెప్పుట, ప్రోత్సహించుట, ఉత్సాహపరచుట, సమాధానపరచుట, హెచ్చరిక ఇచ్చుట (అపోస్త 13:15)
పంచిఇచ్చుట = దేవునికి, ఇతరులకును సంతోషముగా మనకున్నవాటిని పంచిపెట్టుట (సామెత 22:9)
పై విచారణ చేయుట = అధికారము/అధికారి (అపోస్త 20:28)
కరుణించుట = తప్పుచేసిన వానియెడల లేదా బాధపడువాని యెడల కరుణ చూపించుట (మత్త 5:7)

7. దీనిలో ఏవైనా మీ ద్వారా పనిచేయుచున్నట్లు గమనించితిరా? ఉన్నట్లయితే అవి ఏవి?
జ.

8. 1 కొరింథి 12:7 చదువుము. ఈ కృపావరములవలన ఎవరు మేలు పొందుదురు?
జ.మీకున్న వరములను ఉపయోగించి ఇతరులకు సహాయము చేయునప్పుడు దేవుడు మీద్వారా అందరికి మేలు చేయును.

# భాగము – 3

## పాఠము – 3

# అద్భుతములు దేవుని మహిమ పరచును

ఆండ్రూ వోమక్

దేవుని శక్తిలో నడుచుట మరియు ఆయన అనుగ్రహించు వరములద్వారా ఇతరులకు పరిచర్య చేయుటను గూర్చి మనము సంభాషించుచున్నాము. దేవుడు అనుగ్రహించు ప్రకృతి బాహ్యమైన శక్తిని వాడాలని ఆశిస్తున్నాడు, అయితే అవి దేవుని ఏ విధముగా మహిమ పరుస్తాయో దానిని గూర్చి కొంత మీతో పంచుకోవాలని కోరుచున్నాను. ఈ సందర్భములో వాక్యములు అనేకములున్నను, నేను కొన్నిటినే వినియోగించగలను. ఉదాహరణకు మత్తయి 9లో యేసు పక్షవాయువు వ్యాధి గలవానిని స్వస్థపరచు వృత్తాంతము వ్రాయబడియున్నది. అయితే మార్కు 2 వ అధ్యాయము ద్వారా దానిని వివరముగా తెలుపగోరుచున్నాను. మత్తయి 9:8 "జనులు అది చూచి భయపడి, మనుష్యులకిట్టి అధికారమిచ్చిన దేవుని మహిమపరచిరి." ఆత్మ వరములు – అద్భుతములు – దేవుని మహిమ పరచునని మీరెరుగుదురా? దానికొరకే దేవుడు మనకు అద్భుతమైన శక్తిని ఇచ్చియున్నాడు.

వీటినిగూర్చి ఇతరులతో మీరు చెప్పినప్పుడు, వారు అనుమానించి ప్రశ్నలు కూడా అడుగుట సహజమే "మంచిది, మీరు చెప్పుచున్నది సత్యమని నాకెలా తెలుసు?" అని అంటారు. లక్షలాది ప్రజలను దేవుని వద్దకు నడిపించిన ప్రఖ్యాతిగాంచిన సువార్తికుడు టి. యల్ ఒస్ బార్న్ ఇతర దేశములకు వెళ్లినప్పుడు కలిగిన అనుభవములను గూర్చి చెప్పుట వింటిని. మనుష్యులకు క్రీస్తును గూర్చి చెప్పుచున్నప్పుడు, ఆయన చెప్పిన దానిని వారేమాత్రము విశ్వసించలేదు. చివరికి ఒకరోజు ఆయన "అయితే బైబిల్ చెప్పుచున్నది" అని ఆయన చెప్పగానే ఒక వ్యక్తి "నీ నల్ల పుస్తకము ఇతర నల్ల పుస్తకములకంటే ఎందుకు ప్రత్యేకమైనది?" అని ప్రశ్నించాడు. అప్పుడు ఒస్ బార్న్ "ఈ ప్రజలు బైబిల్ సత్యమని ఎలా తెలుసుకోగలరు? నేనైతే బైబిల్ దేవునివాక్యమని విశ్వసిస్తున్నాను, అయితే వీరిని ఒప్పింపచేసేదెలా? అని ఆలోచించెను.

ఆయన ఓటమితో, నిరాశతో ఆ దేశమునుండి తిరిగి స్వదేశమునకు వచ్చి దేవుని వెదుకుట ఆరంభించెను. ప్రభువు అతనితో ప్రకృతి బాహ్యమైన శక్తిని వినియోగింపవలెననియు, గురుతులు, మహాత్కార్యములు, దేవుని వాక్యమును స్థిరపరచును. అదే ప్రజల జీవితములను మార్చివేయునని చెప్పెను. 1 పేతురు 1:23 "మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమైన జీవముగల దేవునివాక్యమూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబ–డినవారు...." అని చెప్పుచున్నది. ప్రజలను మార్చునది దేవుని వాక్యమే, అయితే దేవుడే మాట్లాడుచున్నాడని వారిని విశ్వసింపజేయుట ఎలా? అద్భుతముల ఉద్దేశమే అది. మనము ఒక వ్యక్తి స్వస్థపరచబడుట దేవుని చిత్తము అని ప్రసంగించి చెప్పినప్పుడు, యేసు నామమున ఆ వ్యక్తికొరకు ప్రార్థన ద్వారా నిదర్శనము చూపవలెను. గ్రుడ్డివారు చూపునొందుట చెవిటివారు వినుటద్వారా అది దేవుని కార్యమని స్థిరపరచబడును. అద్భుతములు మనుష్యులను మార్చజాలవు, అయితే అవి మీరు చెప్పిన వాక్యము దేవునివాక్కు అని వారు విశ్వసించునట్లు చేయును.

మార్కు 2:1–9 లో స్వస్థతనొందిన పక్షవాయువుగల వ్యక్తిని గూర్చిన వివరణ వాక్యములోని ఉదాహరణయై యున్నది. "కొన్ని దినములైన పిమ్మట ఆయన మరలా కపెర్నహూములోనికి వచ్చెను ఆయన ఇంట ఉన్నాడని వినవచ్చినప్పుడు అనేకులు కూడివచ్చిరి గనుక వాకిటనైనను వారికి స్థలము లేకపోయెను. ఆయన వారికి వాక్యము బోధించుచుండగా కొందరు పక్షవాయువుగల ఒక మనుష్యుని నలుగురిచేత మోయించుకొని ఆయనయొద్దకు తీసుకొనివచ్చిరి. చాలామంది కూడియున్నందున వారాయనయొద్దకు చేరలేక, ఆయన యున్నచోటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందుచేసి పక్షవాయువుగలవానిని పరుపుతోనే దింపిరి. యేసు వారి విశ్వాసము చూచి–కుమారుడా, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువుగలవానితో చెప్పెను. శాస్త్రులలో కొందరు అక్కడ కూర్చుండియుండిరి. వారు–ఇతడు ఇట్లెందుకు చెప్పుచున్నాడు? దేవదూషణ చేయుచున్నాడు గదా; దేవుడొక్కడే

తప్ప పాపమును క్షమింపగలవాడెవడని తమ హృదయములలో ఆలోచించుకొనిరి. వారు తమలోతాము ఈలాగున ఆలోచించుకొనుట యేసు వెంటనే తన ఆత్మలో తెలిసికొని –మీరీలాటి సంగతులు మీ హృదయములలో ఎందుకు ఆలోచించుకొనుచున్నారు? ఈ పక్షవాయువు గలవానితో –నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా? నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుమని చెప్పుట సులభమా?" అని వ్రాయబడియున్నది. వాస్తవమేమనగా సాంకేతిక పరిభాషలో ఈ రెండు అసంభవమైనవే. ఒకవ్యక్తి పాపములు క్షమించుట అసాధ్యమే, మరియు పక్షవాయువు వ్యాధిని స్వస్థపరచుట అసాధ్యమే. కావున దేవుడు ఒకటి చేయగలిగినయెడల మరొకటి కూడా చేయగలడు.

యేసు 10–12 వచనములలో ఇలా చెప్పాడు "అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెనని వారితో చెప్పి పక్షవాయువుగలవానిని చూచి –నీవు లేచి నీ పరుపెత్తుకొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నాననెను. తక్షణమే వాడు లేచి, పరుపెత్తుకొని, వారందరియెదుట నడిచిపోయెను గనుక, వారందరు విభ్రాంతినొంది–మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెపుకొనుచు దేవుని మహిమపరచిరి." యేసు " అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెను......" అని వారితో స్పష్టముగా తెలిపెను. ఆయన మాట సెలవిచ్చుటద్వారా వారు చూచిన విధముగా ప్రకృతి క్షేత్రములో కార్యములు జరిగించినప్పుడు, ఆత్మ క్షేత్రములోకూడా పాపములు క్షమించుట వంటి కార్యములు చేయగలడని ప్రజలను తెలియజేసెను. యేసు తన వాక్కును స్థిరపరచుటకొరకు అద్భుతములు జేసెను.

హెబ్రీ 2ః2,3 లో చెప్పబడినట్లే జరిగెను, "ఎందుకనగా దేవదూతలద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొందియుండగా ఇంతగొప్ప రక్షణను మనము నిర్లక్ష్యముచేసినయెడల ఏలాగు తప్పించుకొందుము?" నేను చెప్పదలచినదేమిటనగా ఇతరులకు పరిచర్య చేయుటకొరకు దేవుని ప్రకృతి బాహ్యమైన సామర్థ్యమును, శక్తిని వినియోగించవలెనని దేవుడు కోరుచున్నాడు. పరిశుద్ధాత్మ వరములద్వారా సంభవించు అద్భుతములను ఆయన తానే వారితో మాట్లాడుచున్నానని ఋజువుపరచుటకై వినియోగించవచ్చును. చివరికి ఆయన మానవులు తమ హృదయములో విడుదలపొందాలని కోరుచున్నాడు, అయితే ఒక వ్యక్తి హృదయాంతరంగములోనికి ప్రవేశము వారి దేహము మరియు ఉద్వేగముగుండా కావచ్చును. ఆ విధంగా వారితో నిర్వహించి విడుదల పొందినట్లయితే, వారు దేవుడు తమ జీవితము తాకునట్లు అనుమతించి శబ్దార్థముగా వారు సంపూర్ణముగా ఆయనకు సమర్పించుకొనును.

1 కొరింథి 2ః1 పౌలు కొరింథీయులకు వ్రాస్తూ మొదట అతడు ఎలాగు వారియొద్దకు వచ్చెనో చెప్పుచున్నాడు, "సహోదరులారా, నేను మీయొద్దకు వచ్చినప్పుడు వాక్చాతుర్యముతో గాని జ్ఞానాతిశయముతో గాని దేవుని మర్మమును మీకు ప్రకటించుచు వచ్చిన వాడను కాను. నేను, యేసుక్రీస్తును అనగా, సిలువవేయబ–డిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీమధ్య నెరుగకుండునని నిశ్చయించుకొంటిని. మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీయొద్ద నుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసుకొనక, దేవుని శక్తిని ఆధారము చేసుకొని యుండవలెనని,...." తాను వారి మధ్యకు వాక్చాతుర్యముతోను మాటలతోను కాక ఆత్మ శక్తిని ప్రదర్శించుచు వచ్చుటకు కారణము వారి విశ్వాసము మనుష్యుల జ్ఞానమును అధారము చేసుకొనక దేవుని శక్తిని ఆధారము చేసికొనియుండుటకేనని స్పష్టము చేసెను.

క్రైస్తవత్వము గొప్ప తర్కముతో కూడినది. ఒక్కసారి దానియందలి సత్యమును కనుగొనగానే ఇంతవరకు ఎందుకు కనుగొనలేదని అందరు దానిని ఎందుకు అంగీకరించుకొనుటలేదని ఆశ్చర్యపడుదుము. అది కేవలము తర్కమే కాదు.... అది నిజమైన దేవునితో నిజమైన అనుభవమైయున్నది. ఆయన నేడును సజీవుడు, తన వాక్యములో ఈ రీతిగా ప్రత్యక్షపరచుకొనెనో అదేవిధముగా తన్నుతాను తన శక్తితో ప్రత్యక్షపరచుకొననాశించుచున్నాడు. "యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకు ఒక్కటే రీతిగా ఉండును" అని హెబ్రీ 13ః8 లో చెప్పబడియున్నది. యేసు దేవునిచేత అంగీకరింపబడిన నరునిగా గురుతులు, అద్భుతకార్యములతో మన మధ్యకు వచ్చెను. అపోస్త 10ః38 ప్రకారము "అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను." ఆయన తన వాక్కులను స్థిరపరచుచుండెను, ఆయన ద్వారా జరుగుచుండిన అద్భుతములు ప్రజలను గంటమ్రోగించి పిలిచినట్లు ఆకర్షించుచుండెను. వాటిద్వారా దేవుడు మహిమపరచుచుండెనని అనేక వాక్యభాగములు తెలుపుచున్నవి, ప్రజల జీవితము మార్చుటకొరకు యేసు పరిశుద్ధాత్మ శక్తిని వినియోగించినయెడల, ఆయనకంటే గొప్పవాటిని ఏ విధముగా చేయగలమని ఆలో–చించుచున్నారు? యేసు తన వర్తమానము వినుటకు ప్రజలను అద్భుతములను ఆకర్షించినప్పుడు, ప్రకృతి బాహ్యమైన

దేవుని శక్తిలేకుండా నేటి ప్రపంచమును ఒప్పింపగలమని ఎలా అనుకొనుచున్నారు? వాస్తవమేమంటే అద్భుతములు దేవుని మహిమపరుస్తాయి, ప్రజలను ఆకర్షించుటకు మ్రోగు గంటలు వంటివి. భోజనము సమయములో మ్రోగు గంట –మిమ్మును ఆహారముతో నింపును, అయితే ఈ గంట మీ ధ్యానమును ఆకర్షించేపైయున్నవి. గంట మ్రోగనిచో కొందరు ఆ పూట భోజనము పోగొట్టుకుంటారు. అద్భుతములు లేకుండా కొందరు దేవుడు వాస్తవమైనవాడు, వారి జీవితమును మార్చగలడు మరియు పాపములను క్షమించగలడు అను నిజస్థితిని పోగొట్టుకుంటారు.

దేవుడు మన ఒక్కొక్కరిద్వారా ప్రవహించి ఇతరుల జీవితములో అద్భుతములు చేయగోరుచున్నాడని మీరు గ్రహించవలెనని నేను మిమ్మును ప్రోత్సాహపరచుచున్నాను. మీలో కొందరు "అయితే అది నన్ను జడిపించేస్తుంది, నేను ఎవరికొరకైనా ప్రార్థించిన తరువాత వారు స్వస్థపడకపోతే ఎలా? అది ఖచ్చితంగా జరుగునని తెలిసేదెలా?" అని అంటుంటారు. క్రియ చేయునది మీరు కాదు; దేవుడే చేయునని మీరు గ్రహించాలి. వారు విడుదల పొందితే దానికి మీరే కారణమని ఎంచవద్దు, అది జరుగకపోయినా మిమ్మును దోషిగా ఎంచవద్దు. దేవుడు మిమ్మును అద్భుతమైనరీతిగా వాడుకొనుటకు కోరుచున్నాడు. బైబిల్ చదివి ఇతరులద్వారా ఎలా కార్యములు జరిగెనో గమనించిచూచి, వాటిని మీ జీవితమునకు ఉపయోగించుకొని, దేవుని ప్రకృతి బాహ్యమైనశక్తి మీద్వారా నేడు ప్రవహించునట్లు అనుమతించండి.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. అద్భుతం అనగా ఏమిటి?
జ.

2. మార్కు 2:10–12 చదువుము. యేసు ప్రభువు చేసిన అద్భుతమును బట్టి ఏమి చేయుటకు శక్తి కలిగియుండెనో వివరించుము?
జ.

3. మార్కు 16:15–18 చదువుము. విశ్వాసులుగా మనము ఏమి చేయ్యాలి?
జ.

4. అపోస్త 8:5–8, 12 చదువుము, ప్రజలు ఏమి చూసారు? ఎలా స్పందించారు?
జ.

5. అపోస్త 3:12 చదువుము. అపోస్తలుడైన పేతురు తన పరిశుద్ధత విషయములో ఏ విధముగా అద్భుతములు జరుగునని వివరించెను?
జ.

6. అపోస్త 3:16 చదువుము. అద్భుతములు ఎలా జరుగును?
జ.

7. క్రొత్తనిబంధనలో అపోస్తలులద్వారా కాకుండా అద్భుతాలు జరిగిన సంఘటనలున్నాయా?
జ.

8. 1 కొరింథి 1:7 చదువుము. అద్భుతములు చేయువరం ఎప్పుడు నిలిచిపోవును?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మార్కు 2:10–12 – (10) అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెనని వారితో చెప్పి, (11) పక్షవాయువుగలవానిని చూచి –నీవు లేచి నీ పరుపెత్తుకొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నాననెను. (12) తక్షణమే వాడు లేచి, పరుపెత్తుకొని, వారందరియెదుట నడిచిపోయెను గనుక, వారందరు విభ్రాంతినొంది–మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెపుకొనుచు దేవుని మహిమపరచిరి.

మార్కు 16:15–18 – (15) మరియు –మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. (16) నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును. (17) నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాటలాడుదురు, (18) పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

అపొస్త 8:5–8, 12 – (5) అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. (6) జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచకక్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా (7) అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలువేసి వారిని వదలిపోయెను; పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. (8) అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను. (12) అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.

అపొస్త 3:12 – పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను–ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై యెందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంత శక్తిచేతనైనను భక్తిచేతనైనను నడవను వీనికి బలమిచ్చినటుగా మీరెందుకు మాతట్టు తేరిచూచుచున్నారు?

అపొస్త 3:16 – ఆయన నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగియున్న వీనిని బలపరచెను; ఆయనవలన కలిగియున్న విశ్వాసమే మీ అందరియెదుట వీనికి ఈ పూర్ణస్వస్థత కలుగజేసెను.

మార్కు 9:38–39 – (38) అంతట యోహాను –బోధకుడా, ఒకడు నీ పేరట దయ్యములను వెళ్లగొట్టుట చూచితిమి; వాడు మనలను వెంబడించువాడు కాడు గనుక ఆటంకపరచితిమని చెప్పెను. (39) అందుకు యేసు–వానిని ఆటంకపరచకుడి; నాపేరట అద్భుతము చేసి నన్ను చులకనగా నిందింపగల వాడెవడును లేడు;

అపొస్త 8:5–7 (5)అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. (6) జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచకక్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా (7) అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలువేసి వారిని వదలిపోయెను; పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి.

అపొస్త 9:10–18 – (10) దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు–అననీయా, అని అతనిని పిలువగా (11) అతడు –ప్రభువా, ఇదిగో నేనున్నాననెను. అందుకు ప్రభువు –నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువానికొరకు విచారించుము; ఇదిగో అతడు ప్రార్థన చేయుచున్నాడు. (12) అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టి పొందునట్లు తలమీద చేతులుంచుట చూచియున్నాడని చెప్పెను. (13) అందుకు అననీయ –ప్రభువా, ఈ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసియున్నాడని అతనిగూర్చి అనేకులవలన వింటిని. (14) ఇక్కడను నీ నామమును

బట్టి ప్రార్థన చేయువారినందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకులవలన అధికారము పొందియున్నాడని ఉత్తరమిచ్చెను. (15) అందుకు ప్రభువు –నీవు వెళ్లుము, అన్యజనులయెదుటను రాజులయెదుటను ఇశ్రాయేలీ–యుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు (16) ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అతనితో చెప్పెను. (17) అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతనిమీద చేతులుంచి –సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టి పొంది పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను. (18) అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి, లేచి బాప్తిస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

1 కొరింథి 1:7 – గనుక ఏ కృపావరమునందును లోపములేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నారు.

**జవాబులు**

1. అద్భుతం అనగా ఏమిటి?
జ.దైవశక్తి వలన మాత్రమే సాధ్యమైనదని గణింపబడే ఒక అసాధారణమైన అసమానమైన సంఘటన. ప్రకృతి నియమాలకు అతీతంగా జరిగే దేవుని శక్తి

2. మార్కు 2:10–12 చదువుము. యేసు ప్రభువు చేసిన అద్భుతమును బట్టి ఏమి చేయుటకు శక్తి కలిగియుండెనో వివరించుము?
జ.పాపమును క్షమించుటకు

3. మార్కు 16:15–18 చదువుము. విశ్వాసులుగా మనము ఏమి చేయ్యాలి?
జ.సువార్తను ప్రకటించి, నమ్మువారికి బాప్తిస్మము ఇవ్వవలెను, యేసుక్రీస్తు నామమున దయ్యములను వెళ్లగొట్టవలెను. క్రొత్తభాషలు మాటలాడవలెను, రోగులను స్వస్థతపరచవలెను.

4. అపోస్త 8:5–8, 12 చదువుము, ప్రజలు ఏమి చూసారు? ఎలా స్పందించారు?
జ.వారు సూచకక్రియలను చూచిరి. (6, 7 వచనాలు) యేసుక్రీస్తును నమ్మి, బాప్తీస్మము పొందిరి (వ. 12)

5. అపోస్త 3:12 చదువుము. అపోస్తలుడైన పేతురు తన పరిశుద్ధత విషయములో ఏ విధముగా అద్భుతములు జరుగునని వివరించెను?
జ.ఆ మనిషి స్వస్థత పొందినందుకు తన స్వశక్తి చేతనైనను, భక్తిచేతనైనను గాక యేసుక్రీస్తు నామమున స్వస్థత పొందెను అని చెప్పెను.

6. అపోస్త 3:16 చదువుము. అద్భుతములు ఎలా జరుగును?
జ.యేసుక్రీస్తు నామమున, ఆయనయందు విశ్వాసముంచుట ద్వారా

7. క్రొత్తనిబంధనలో అపోస్తలులద్వారా కాకుండా అద్భుతాలు జరిగిన సంఘటనలున్నాయా?
జ.అవును, యేసుక్రీస్తును వెంబడించిన పేరుతెలియని ఒక వ్యక్తి (మార్కు 9:38 చదువుము) ఫిలిప్పు (అపోస్త 8:5–7 చదువుము) అననీయ (అపోస్త 9:10–18).

8. 1 కొరింథి 1:7 చదువుము. అద్భుతములు చేయువరం ఎప్పుడు నిలిచిపోవును?
జ.యేసుక్రీస్తు రెండవ రాకడలో.

# భాగము – 3

## పాఠము – 4
# దైవికమైన సంబంధములయొక్క శక్తి
**డాన్ క్రో**

దైవికమైన సంబంధములయొక్క శక్తిని గురించి ఈ రోజు మనము మాట్లాడుకొనబోవుచున్నాము. ఉదాహరణకు, "సంఘము" అను పదము "ప్రత్యేకింపబడిన గుంపు" అను భావమిచ్చు "ఎక్లీషియా" అను గ్రీకు పదమునుండి వచ్చియున్నది. దైవవాక్యములో చూచినట్లైతే సంఘము, లేక దేవుని ప్రజలు సంఘముగా కూడుకొనుటకు ప్రోత్సాహింపబడుచున్నారు. వారు ఏకీభవించి ప్రార్థించుటకును ఒకనినొకరు ప్రోత్సహించుకొనుటకును హెచ్చరింపబడియున్నారు. ఐక్యమత్యములో నడుచుచుండగా దైవికమైన సంబంధముయొక్క శక్తి ద్వారా ప్రోత్సాహింపబడుదురు. "పెద్ద" అను పదము వాక్యములో అనేకమారులు ఉపయోగింపబడెను. వాక్యములో అనేక పర్యాయములు వాడబడి, వయస్సులో పెద్దవారు, క్రైస్తవజీవితములో నడిచి, ఎదిగి, అనుభవముగలవారును, వైవాహిక జీవితములోను, కుటుంబజీవితములో సఫలులైన వారినిగూర్చి వివరింపబడియున్నదని చూడగలము. నా వైవాహిక జీవితములో సమస్య తలెత్తినయెడల, దైవభక్తి గలిగి, సంవత్సరముల తరబడి దైవజ్ఞానము సంపాదించుకొనిన వ్యక్తి యొద్దకే వెళ్ళుదును.

క్రీస్తు శరీరమును (సంఘమును) వాక్యము చేతులు, కళ్ళు, చెవులు మరియు ఇతరమైన అవయవములు కలిగిన మానవ శరీరమునకు పోల్చి చూపుచున్నదని కూడా గ్రహించవలెను. మనమందరమును ఒకరినొకరము భాగమైయున్నాము, ఒకరినుండి ఒకరము శక్తిని తీసుకొనువారమైయున్నాము. ప్రతి అవయవము, ఒక్కొక్క వరము, తలాంతు వ్యక్తిగతముగా కలిగియున్నందున తనలోని శక్తిని, జ్ఞానమును, ఇతర అవయవములకు ఇచ్చును.

యాకోబు 5:16 "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును." అని చెప్పుచున్నది. దైవిక సంబంధముల యొక్క శక్తిని గూర్చి వాక్యములో చెప్పబడిన ఒక ఉదాహరణము. క్రీస్తు శరీరములో ఒక విషయము లోపించియున్నదని మీకు తెలుసా? విశ్వాసియొక్క యాజకత్వము బట్టి ఒకరియొద్దకు ఒకరు వెళ్లక, నేరుగా దేవునియొద్దకు వెళ్లుటవలన కొన్నిటిని మనము కోల్పోయామని నేను ఆలోచించుచున్నాను. పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనవలెనని బైబిల్ తెలుపుచున్నది. డా. లారెన్ లూయిస్ అనే పేరుగల ఒక వృద్ధ స్నేహితుని నేను కలిగియున్నాను, బహుశ అతడు 78 సం ॥ వయస్సు గలవాడు, మేము ఇరువురుము కలిసి చాలా సమయము గడిపాము. ఆయన గ్రీకు భాషలో విధ్వాంసుడు, గ్రీకు భాష సరళముగా చదువగలడు. వాక్యములో ఏదైన నేను గ్రహించలేకపోయినచో గ్రీకు భాషలో ఏమి చెపుచున్నదో తెలిసుకొనుటకు నేను ఆయనయొద్దకు వెళ్తాను. ఏ కాలమును ఆ వాక్యము చూపించుచున్నదో కూడా అడిగి తెలుసుకొంటాను. నా వాక్య పఠనలో చాలా సహాయపడుతుంటాడు. ఆయనతో నేను గంటలు గడుపుచుంటాను. ఆయన దైవభక్తి గలవాడు, జ్ఞానము గలవాడు, జయప్రదమైన కుటుంబ మరియు వైవాహిక జీవితము గలవాడు. మన జీవితములో మనమందరము ఏదో ఒక సమయమున మన పొరపాట్లు ఒప్పుకొన వలసియుండును. మన పాపములు ఇతరులతో ఒప్పుకొని వారు వాటిని క్షమిస్తారనే భావనతో నేను చెప్పుటలేదు, ఎందుకనగా బైబిల్ మన పాపములను దేవునియొద్ద ఒప్పుకొనవలెనని చెప్పుచున్నదని నేనెరిగియున్నాను. మన జీవితములో బాధ్యతాయుతమైన స్థితిని (ఉత్తరవాదత్వము) కలిగిన వారమైయుండుట అవసరము.

దైవిక సంబంధములోని శక్తి ఎవరో ఒకరు బాధ్యత వహించి ప్రభువును వెదకునట్లు మనలను ప్రోత్సాహపరచుటకు అవసరమైన శక్తియైయున్నది. హెబ్రీ పత్రికలో అనుదినము ఒకనినొకడు హెచ్చరించుచు,

సమాజముగా కూడుట మానక, ఒకరినొకరు ప్రోత్సాహపరచుచు, పాపము వలన కలుగు భ్రమచేత ఎవడును తన హృదయమును కఠినపరచకొనకుండా ఒకరినొకరు హెచ్చరించుకొనుట అవసరమని బైబిల్ మనకు చెప్పుచున్నది. ఇదంతయు దైవిక సంబంధముల ప్రాముఖ్యతను తెలుపుచున్నది. మరొక పైపు దైవభక్తి లేనివారి సంబంధములు మన మనస్సును మరియు ఆలోచన శక్తిని భ్రష్టపరచునని, బైబిల్ మనకు అనేక మారులు హెచ్చరించుచున్నది. దైవ సంబంధమైన సలహాతో మనలను మనము కాపాడుకొననందున, మనము గ్రహించకముందే, చేయకూడని పనులలోనికి మనము నడిపించబడుదుము. (సామెతలు 11:14; 13:20; 1 కొరింథి 15:33). "నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము" అని బైబిల్ చెప్పుచున్నది (2 కొరింథి 6:14).

క్రైస్తవ జీవితములో మీరు నడుచుచుండగా దైవిక సంబంధములు మీ చుట్టు ఉండుటకు జాగ్రత్తపడుడి మరియు మిమ్మలను భిన్నమైన త్రోవలో నడిపించువారి నుండి పారిపోవలెను. దైవభక్తిగల విశ్వాసులు మన జీవితములో మనలను మనము పదునుపెట్టుకొనుటకై కలిగియుండుట (సామెతలు 27:17), మరియు వారియెడల బాధ్యతాయుతమైన సంబంధము కలిగియుండుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది. ఈ విషయములను గూర్చి మీరు ఆలోచించి, ధ్యానించుచుండగా దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 1 కొరింథి 15:33 చదువుము. సంబంధముల గురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.

2. 1 కొరింథి 12:12 చదువుము. క్రైస్తవ జీవితం గురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.

3. హెబ్రీ 10:24 చదువుము. దైవిక సంబంధములగురించి ఈ వచనంలో ఏమి నేర్చుకొనగలము?
జ.

4. హెబ్రీ 10:25 చదువుము. సంబంధములగురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.

5. సామెతలు 5:22–23 చదువుము. అవిశ్వాసుల సంబంధములనుండి మనలను మనం ఎందుకు కాపాడుకొనవలెను?
జ.

6. 2 తిమోతి 2:22 చదువుము. మనం ఎవరితో కలిసి నీతిని, విశ్వాసమును, ప్రేమ సమాధానములను పెంటాడవలెను?
జ.

7. హెబ్రీ 13:7 చదువుము. ఎవరిని జ్ఞాపకము చేసుకొని మన జీవితములను మలచుకొనవలెను?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

1 కొరింథి 15:33 – మోసపోకుడి. దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును.

1 కొరింథి 12:12 – ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరముయొక్క అవయవములన్నియు అనేకములైయున్నను ఒక్కశరీరమై యున్నవో, అలాగే క్రీస్తు ఉన్నాడు.

హెబ్రీ 10:24 – కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు...."

హెబ్రీ 10:25 – ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.

సామెతలు 5:22–23 – (22) దుష్టుని దోషములు వానిని చిక్కులపెట్టును వాడు తన పాపపాశములవలన బంధింపబడును. (23) శిక్షలేకయే అట్టివాడు నాశనమగును అతిమూర్ఖుడై వాడు త్రోవతప్పి పోవును.

2 తిమోతి 2:22 – నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థనచేయువారితో కూడా నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము.

హెబ్రీ 13:7 – మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసుకొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి.

## జవాబులు

1. 1 కొరింథి 15:33 చదువుము. సంబంధముల గురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును

2. 1 కొరింథి 12:12 చదువుము. క్రైస్తవ జీవితం గురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.శరీరము యేలాగున్నదో అదే విధముగా యేసుక్రీస్తు సంఘములో ఉన్న వారందరును అవసరము.

3. హెబ్రీ 10:24 చదువుము. దైవిక సంబంధములగురించి ఈ వచనంలో ఏమి నేర్చుకొనగలము?
జ.దైవిక సంబంధములు కలిగినవారు ఒకరికొకరు ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ప్రోత్సాహించబడుదురు.

4. హెబ్రీ 10:25 చదువుము. సంబంధములగురించి ఈ వచనం ఏమి చెప్పుచున్నది?
జ.సంఘముగా కూడి, ఒకనినొకడు హెచ్చరించుచు, ఒకనినొకడు పురికొల్పవలెను.

5. సామెతలు 5:22–23 చదువుము. అవిశ్వాసుల సంబంధములనుండి మనలను మనం ఎందుకు కాపాడుకొనవలెను?
జ.వారి మూర్ఖత్వం మనలను త్రోవ తప్పించును

6. 2 తిమోతి 2:22 చదువుము. మనం ఎవరితో కలిసి నీతిని, విశ్వాసమును, ప్రేమ సమాధానములను వెంటాడవలెను?
జ.పవిత్రహృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడా నీతిని, విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడాలి.

7. హెబ్రీ 13:7 చదువుము. ఎవరిని జ్ఞాపకము చేసుకొని మన జీవితములను మలచుకొనవలెను?
జ.మనకు దేవుని వాక్యమును బోధించిన నాయకులను

# భాగము – 3

## పాఠము – 5

# శ్రమ

### డాన్ క్రో

ఈ రోజు మనము శ్రమను గూర్చి మరియు మత్తయి 10:16–23 లో యేసు పలికిన మాటలను గూర్చి మాట–లాడుకొనబోవుచున్నాము. ఆయన తన శిష్యులను ప్రతిపక్షమునకు సిద్ధపరచగోరెను, పతి పక్షము, ఎదిరింపు రానైయున్నదని వారెరుగవలెనని కోరెను. "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింస పొందుదురు (2 తిమోతి 3:12). అది మీరు గద్దించగలిగినది కాదు. శత్రువు దానిపెనుక ఉండవచ్చును, అయితే నీతి నిమిత్తము నిలువబడుటలో శ్రమ ఒక భాగమైయున్నది. క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకువారికి శ్రమ కలుగునని బైబిల్ చెప్పుచున్నది. "ఇదిగో తోడేళ్లమధ్యకు గొఱ్ఱెలను పంపినట్లు నేను మిమ్మును పంపుచున్నాను" అని చెప్పుటద్వారా యేసు తన శిష్యులను సిద్ధపరచెను (మత్తయి 10:16) "ఇదిగో" అను పదము "నా మాట వినండి అబ్బాయిలు ఇది మీరు గ్రహించాలని నేను కోరుచున్నాను. నేను మిమ్మును తోడేళ్లమధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు పంపుచున్నాను" అని చెప్పుచున్నది. నెనెరిగినంతమట్టుకు గొఱ్ఱెలు బధ్రత లేనివి మరియు ఇతరులపై ఆధారపడు జంతువులైయున్నవి. గొఱ్ఱెలు సర్పమువలె కోరలుగాని, విషముగాని లేనివి వాటికి ఏ రకమైన బధ్రత లేదు. అవి కలిగియున్న ఏకైక బధ్రత కాపరి.

గొఱ్ఱెల మందలోనికి తోడేళ్లు రాకుండా చూచుట కాపరి బాధ్యత, ఇప్పుడు యేసు భిన్నమైన దానిని చెప్పుచున్నాడు: "నేను మిమ్మును తోడేళ్ల గుంపులోనికి గొఱ్ఱెలను పంపినట్టు పంపుచున్నాను" అది చాలా ఆశ్చర్యకరమైనది కదా? ఆ విధముగా చెప్పుటకు కారణము ఆయన వారిని ప్రతిపక్షముకొరకు సిద్ధపరచుచున్నాడు. "ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము" అని ఎఫెసీ 6:12 లో చెప్పబడియున్నది. ప్రతిపక్షము ఉంటుంది. ప్రతిపక్షము క్రైస్తవజీవితములో ఒక భాగము, ఆ విషయము మీరు తెలుసుకొనవలెనని యేసు కోరుచున్నాడు. దాని కొరకు "మీరు పాములవలె వివేకులునైయుండవలెనని" (మత్తయి 10:16) చెప్పుచు వారిని సిద్ధపరచుచున్నాడు. "వివేకము" అనగా ప్రతి పరిస్థితిలో అనవసరమైన సమస్యను పురికొల్పుట కాదు గాని జ్ఞానమును మీ వెంట తీసుకొనిపోవుట అని అర్థము. పాములవలె వివేకులును, పావురమువలె నిష్కపటులునైయుండవలెను.

తరువాత అయన "మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి" (మత్తయి 10:17) అని చెప్పెను. శత్రువు మనుష్యులను వాడుకొనును. ఎఫెసీ 2:2 "వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించుశక్తి" అని చెప్పుచున్నది. మనకు ప్రతిపక్షముగా, యేసుక్రీస్తు ఉద్దేశమునకు ప్రతిపక్షముగా దేవుని వాక్యమునకు ప్రతిపక్షముగా సాతాను మనుష్యులను వాడుకొనబోవుచున్నాడు. "మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి; వారు మిమ్మును మహా సభలకు అప్పగించి, తమ సమాజ మందిరములలో మిమ్మును కొరడాలతో కొట్టింతురు (మత్తయి 10:17). 2 కొరింథి 11:23,24 లో పౌలు "అయిదు మారులు ఒక్కటి తక్కువ నలువది దెబ్బలు తింటిని, ముమ్మారు బెత్తెములతో కొట్టబడితిని, క్రీస్తుయేసు నిమిత్తము ఆయన పరిచర్య నిమిత్తము మరియు సువార్త వర్తమానము నిమిత్తము" అని చెప్పుచున్నాడు. యేసుప్రభువు అధికారులకు మిమ్మును అప్పగింతురని చెప్పుచున్నాడు –కొన్నిసార్లు ప్రభుత్వముకూడా యేసుక్రీస్తు యొక్క సంకల్పములకు విరోధముగా వినియోగింపబ–డును. మీరు అధికారులు మరియు రాజులకు అప్పగింపబడెదరు, వారికి సాక్షార్థముగా లేక వారికి విరోధముగా మీరు నిలువవలసివచ్చును.

నేను కారిస్ బైబిల్ కళాశాలలో ఉపాధ్యాయుడిని, సువార్తీకరణను గూర్చి నేర్పించుచున్న సమయములో, సువార్తీకరణ పత్రమును లేక వ్యక్తిగత సాక్ష్యమును నశించుచున్నవారియొద్దకు ఎలా తీసుకొని వెళ్లాలో విద్యార్థులకు నేర్పుచుంటిని. నేను ఒక సాక్ష్యము సిద్ధము చేసి 50–100 వ్యక్తులకు పంపించితిని, రెండు మూడు రోజుల తరువాత మేరి అనే ఒక మహిళ నాకు ఫోన్ చేసి "యేసుక్రీస్తును గూరించి నాకు చెప్పలేవు; నీవు తప్పించుకొని–పోలేవు; నీవు తప్పించుకొనిపోలేవు; నా ఫోన్ నెంబరు నీకు ఎక్కడినుండి లభించింది?" అని ప్రశ్నించమొదలుపెట్టెను. "ఫోన్ బుక్" లో నుండి అని నేను జవాబిచ్చాను. అప్పుడు ఆమె "నీవు అబద్ధికుడివి! నా పేరు నా ఫోన్ నెంబరు ఫోన్ బుక్ లో లేవు" అని చెప్పింది. "దానినుండే నేను తెలుసుకున్నాను" అని నేనన్నాను. "రేపు పోలీసులు నీ యొద్దకు వస్తారు" అని చెప్పింది. "బైబిల్ వాస్తవముగా సత్యమేనా" అని నాలో నేను ఆలోచింపసాగాను. మరునాడు పోలిసులు నన్ను సంప్రదించి రెండుగంటలు ప్రశ్నించారు.

నేను చెప్పుచున్నదానిని మీరు గ్రహించుచున్నారా? వీధిలో ఎందరో నేరస్తులుండగా నాపై రెండుగంటల సమయాన్ని వ్యర్థ చేసుకొన్నారు. ఎందుకు? యేసుక్రీస్తు విషయములో మరియు సువార్త విషయములో, మీరు యేసును ప్రకటించుటకు, మనుష్యుల యెదుట నీతియుతమైన జీవనము జీవించుటకు మరియు సాక్షియైయుండుటకు ధైర్యము కలిగియున్నట్లైతే మీరు వ్యతిరేకతను ఎదుర్కొనవలసియుండును. దుష్టశక్తులున్నాయి, మంచిశక్తులు కూడా ఉన్నాయి. తన శిష్యులు సిద్ధపడియుండాలని యేసు కోరెను.

మత్తయి 10:19లో "వారు మిమ్మును అప్పగించునప్పుడు, – ఏమి మాటలాడుదుము? ఏమి చెప్పుదుము? అని చింతింపకుడి; మీరేమి చెప్పవలెనో అది ఆ ఘడియలోనే మీకనుగ్రహింపబడును" అని చెప్పెను. దేవుని ఆత్మను బట్టి ఏమి మాట్లాడాలో మీకు స్తెఫను మాటలలోని జ్ఞానముయెదుట మనుష్యులు నిలువలేకపోయిరి. యేసు 22, 23 వచనములలో ఈ విధంగా చెప్పెను, "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు; అంతమువరకు సహించిన వాడు రక్షింపబడును. వారు ఈ పట్టణములో మిమ్మును హింసించినప్పుడు మరియొక పట్టణమునకు పారిపోవుడి;" మీరు కేవలము వినువారు కాక కార్యము చేయువారైతే యేసు సంకల్పములకు విరోధముగాను, నీతికి విరోధముగాను వ్యతిరేకము, ప్రతిపక్షము తప్పనిసరిగా ఉండును.

కొంతకాలము క్రితము ఒకనాడు నేను ఒక పార్కులో ఉంటిని, ఒక వృద్ధురాలు ఊయలో ఉండుట చూచి, "ఆమె ఏ హాని చేయలేదనియు; బాధపరచజాలదనియు" నా మట్టుకు నేను ఆలోచించి వెళ్లి ఆమెతోబాటు ఊయలలో కూర్చోవచ్చునా అని తెలుసుకొని కూర్చున్నాను, ఆమెతో సంభాషణ ఆరంభించి ఆమె పేరు జేన్ అని తెలుసుకున్నాను, "జాన్, మీరేమి చేస్తుంటారు?" అని అడిగాను. "నేను వృద్ధస్త్రీని; నేను పనిచేయుట మానివేసాను, నేను ఉద్యోగము విరమించుకున్నాను" అని చెప్పి "మీరేమి చేస్తుంటారు" అని అడిగింది, "నేను సంఘములో, సంస్థలో పనిచేయుచున్నానని" చెప్పాను. వెంటనే ఆమె ముఖ కవళికలు మారిపోయాయి. "దేవుని గురించిగాని, యేసు గురించి గాని నాతో చెప్పవద్దు" అని చెప్పింది. "ఓ, జేన్ ఆ విధంగా మాట్లాడకూడదని చెప్పియున్నాను. యేసుక్రీస్తును గురించి చెప్పబోవుచున్నావు దేవుడు నీ కుటుంబానికి ఏమి చేసాడో చెప్పబోవుచున్నావు గాని నేను మాట్లాడుటకు అనుమతించను. నీవు ఏమాత్రము మాట్లాడకూడదు" అని అనెను. నేను జేన్, దయచేసి యేసును గురించి మీకు చెప్పుట అవసరమైయున్నది" అన్నాను. ఆమె "లేదు! నోరు మూసుకొనుమని నేను మీతో చెప్పుచున్నాను!" అని చెప్పింది.

ఆమెతో ఒక కుక్క కూడ ఉండెను ఆ కుక్క నావైపు "గుర్ ర్ ర్ " అనేంతవరకు దానిని లాగి తరువాత ఆ స్థలమును విడచి వెళ్లిపోయింది. ఆమె ఒక అదుపు కట్టుబాటు లేని స్త్రీ, ఎందుకనగా ఆమెలోనుండి ఒక ఆత్మ అనగా అవిధేయులగువారిని ప్రేరేపించు ఆత్మ ఆమెలో చెలరేగెను. ఆమె శత్రువుయొక్క అదుపు, ఆధీనములో ఉండెను. "మనుష్యులు నాపై బొబ్బరించే పరిస్థితిగాని, నా ముఖము మీదకి వచ్చి అమర్యాదగా ప్రవర్తించుటకు గాని నేను అలవాటు పడిన వాడిని కాను" అని నాలో నేను ఆలోచించుకొంటిని. అయితే జేన్ పట్ల నేను ప్రేమ, కనికరము మాత్రము కలిగియుంటిని. ఆమె పూర్తిగా అదుపు తప్పియుండెను. నేను పూర్తి అదుపులో ఉంటిని. నేను ఇంటికి వెళ్లి, "ప్రభువా, నీకు తెలుసా? గొప్ప అద్భుతమేమంటే నేను పూర్తిగా అదుపులో ఉంటిని. ఒకరు నా ముఖము మీదికి వచ్చి అమర్యాదగా ప్రవర్తించినప్పుడు కూడా నాలో ప్రేమ మరియు కనికరము తప్ప మరేమియు లేకుండెను" అన్నాను.

యేసు నామమున మీరు బయిటకు వెళ్లినప్పుడు హింస మరియు వ్యతిరేకత, ప్రతిపక్షము వచ్చును. యేసును ప్రకటించునప్పుడు ఆయనకొరకు త్రోసివేయబడినప్పుడు కూడా ధైర్యమునిచ్చు దేవుని ఆత్మ, ప్రతి పరిస్థితిలో కూడా ఆదరణ మరియు శక్తి దయచేయును.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 2 తిమోతి 3:12 చదువుము. సద్భక్తితో బ్రతుకనుద్ధేశించువారు దేనిని ఎదుర్కొందురు?
జ.

2. "శ్రమ" (హింస) అనే పదాన్ని ఎలా వర్ణించెదరు?
జ.

3. మార్కు 4:16–17 చదువుము – వ్యతిరేకత, హింస/శ్రమ ఎందుకు కలుగును?
జ.

4. అపోస్త 8:1–4 చదువుము. యెరూషలేములోని హింస దేనికి దారితీసెను?
జ.

5. మత్తయి 5:10–12 చదువుము. దేని నిమిత్తము హింస/శ్రమ పొందినవారికి బహుమానము లభించును?
జ.

6. మత్తయి 5:12 చదువుము. విశ్వాసులు నీతికొరకు హింసించబడినప్పుడు వారు భవిష్యత్తులో ఏమి పొందుకుంటారు?
జ.

7. అపోస్త 9:4–5 చదువుము. సౌలు ఎవరిని హింసించెను?
జ.

8. అపోస్త 9:1 చదువుము. నిజానికి సౌలు హింసించినది ఎవరిని?
జ.

9. గలతీ 6:12 చదువుము. గలతీ పత్రికలోని యూదా మతాధికారులు సువార్తకు ఏ మత చట్టమును జతపర్చాలనుకున్నారు? అలా చేయుటద్వారా దేనిని దూరం చేయగోరిరి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

2 తిమోతి 3:12 – క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింస పొందుదురు

మార్కు 4:16–17 – (16) అటువలె రాతినేలను విత్తబడిన వారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు; (17) అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను, కలుగగానే వారు అభ్యంతరపడుదురు.

అపోస్త 8:1, 4 – (1) ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, అపోస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి. (4) కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి.

మత్తయి 5:10–12 – (10) నీతినిమిత్తము హింసించబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. (11) నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. (12) సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.

అపోస్త 9:4–5 – (4) అప్పుడతడు నేలమీదపడి –సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను. (5) –ప్రభువా నీవెవడవని అతడడుగగా ఆయన –నేను నీవు హింసించుచున్న యేసును;

అపోస్త 9:1 – సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదిరించుటయును హత్య చేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధానయాజకునియొద్దకు వెళ్లి...

గలతీ 6:12 – శరీరవిషయమందు చక్కగా అగపడగోరువారెవరో వరు తాము క్రీస్తుయొక్క సిలువ విషయమై హింసపొందకుండుటకు మాత్రమే సున్నతి పొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు.

## జవాబులు

1. 2 తిమోతి 3:12 చదువుము. సద్భక్తితో బ్రతుకనుద్ధేశించువారు దేనిని ఎదుర్కొందురు?
జ.హింసను

2. "శ్రమ" (హింస) అనే పదాన్ని ఎలా వర్ణించెదరు?
జ.విశ్వాసము కొరకు శ్రమలు అనుభవించుట, దెబ్బలు పొందుట, కష్టపడుట

3. మార్కు 4:16–17 చదువుము – వ్యతిరేకత, హింస/శ్రమ ఎందుకు కలుగును?
జ.దేవుని వాక్యము నిమిత్తము అనగా దేవుని వాక్యమును తొలగింపజేయుటకు

4. అపోస్త 8:1–4 చదువుము. యెరూషలేములోని హింస దేనికి దారితీసెను?
జ.సువార్త వాక్యమును అనేక స్థలములలో సంచారము చేయుచు ప్రకటించుటకు

5. మత్తయి 5:10–12 చదువుము. దేని నిమిత్తము హింస/శ్రమ పొందినవారికి బహుమానము లభించును?
జ.నీతినిమిత్తము

6. మత్తయి 5:12 చదువుము. విశ్వాసులు నీతికొరకు హింసించబడినప్పుడు వారు భవిష్యత్తులో ఏమి పొందుకుంటారు?
జ.పరలోకమందు అధిక ఫలము

7. అపోస్త 9:4–5 చదువుము. సౌలు ఎవరిని హింసించెను?
జ.యేసుప్రభువు యొక్క శిష్యులను, క్రైస్తవులను

8. అపోస్త 9:1 చదువుము. నిజానికి సౌలు హింసించినది ఎవరిని?
జ.యేసుక్రీస్తును

9. గలతీ 6:12 చదువుము. గలతీ పత్రికలోని యూదా మతాధికారులు సువార్తకు ఏ మత చట్టమును జతపర్చాలనుకున్నారు? అలా చేయుటద్వారా దేనిని దూరం చేయగోరిరి?
జ.యేసుక్రీస్తు సిలువ నిమిత్తము హింస పొందుట. అనగా దేవుని కృపను బట్టి, విశ్వాసము ద్వారా మాత్రమే రక్షణ అని బోధించుట వలన కలుగు హింసను తప్పించుకొనుటకు.

## భాగము – 3

## పాఠము – 6

# రాజు మరియు ఆయన రాజ్యము

**డాన్ క్రో**

పాతనిబంధనలో ఇశ్రాయేలును, ఇతర దేశములలో ప్రత్యేకమైనదిగా చేయుటకు కారణము దేవునిరాజ్యముగా ఎంచుకొన్న రాజ్యవ్యవస్థ (ఖతంనీఇఛజీఇళ) యై యుండుట. వేరేవిధంగా చెప్పాలంటే దేవుడిచే పరిపాలించబడుట (యెషయా 43:15) తరువాత ఇశ్రాయేలు చరిత్రలో, వారు ఇతర దేశములవలె మానవ రాజుచే పరిపాలించబడుటకు కోరుకొనిరి (1 సమూయేలు 8:15–19). కావున దేవుడు వారి మనవి నాలకించి సౌలును రాజుగా ఏర్పరచెను (1 సమూయేలు 10:24,25). అటుపిమ్మట సౌలు అవిధేయతను బట్టి దేవుడు, తన దృష్టికి యధార్థముగా నడుచుకొను దావీదును రాజుగా లేపెను (అపోస్త 13:21, 22; 1 రాజులు 15:3).

రాజు అదృశ్యుడైన దేవునియొక్క దృశ్యమైన పతినిధియైయుండెను (ద్వితి 17:14–20). రాజు ప్రభువును పెంబడించినప్పుడు తాను తన రాజ్యము వర్థిల్లును, అతడు ప్రభువును పెంబడింపక పెనుదీసినప్పుడు, తాను తన రాజ్యము బానిసత్వములోనికి పెళ్లి నశించిపోవును (1 సమూయేలు 15:22,23).

దేవుడు రాజును ఏర్పరచినప్పుడు ఆయన ప్రవక్త ఆ వ్యక్తిని నూనెతో అభిషేకించుటకు పంపె–డివాడు. ఇది పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిపైకి వచ్చుచు ఆ వ్యక్తికి పరిపాలనాధికారమునకు మరియు అభిషేకమునకు సాదృశ్యమైయుండెను. ఆ సమయములో, దేవుని ఆత్మ ఆ వ్యక్తిమీదికి వచ్చి, దేవుడు అతనికి తోడైయుండినందున, నీతితో రాజ్యపాలన చేయుటకు అతని హృదయమును మార్చుచుండెను (1 సమూయేలు 10:1,6,7 మరియు 9) పరిపాలనార్థమైన అభిషేకము మెస్సీయ్యా వచ్చుటకు తాత్పర్యముగానుండెను. అభిషేకమునకు హెబ్రీ పదము "మెషియాక్" (మెస్సీయ్యా) దానిని గ్రీకులో "క్రిస్ టోస్" (క్రీస్తు) అని భాషాంతరము చేయబడెను. పాతనిబంధన ప్రవక్తలు మెస్సీయ (లేక అభిషిక్తుడు) వచ్చునని, పరలోకపు దేవుడు ఎన్నడు అంతము కాని (నశించని) రాజ్యము స్థాపించునని ప్రవచనరూపకముగా తెలిపిరి (దానియేలు 2:44; 7:14; మరియు 27). లేఖనములలో, మీరు గమనించిన–చో యేసు యూదులకు రాజ్యమును గూర్చి చెప్పినప్పుడు దాని విషయము ఆయన ఉద్దేశ్యమేమైయున్నదో ఎన్నడు చెప్పలేదు. వారు ఎదురుచూచుచున్న పాతనిబంధన ప్రత్యయము లేక సంకల్పమైయుండెను (యెషయా 9:6,7; 11:1–6; దానియేలు 2:44; 7:13,14,18 మరియు 27).

రాజ్యమును గూర్చిన గ్రహింపు లేకుండా యేసు వర్తమానములను గ్రహించుట అసంభవము. యేసు రాజ్య సువార్తను మాత్రమే ప్రకటించెను, మరియు శిష్యులకు కూడా దానినే ప్రకటించుటకు ఆజ్ఞాపించెను (మార్కు 1:14,15; లూకా 9:1,2; అపోస్త 28:23–31; లూకా 16:16 మరియు మత్తయి 24:14). ఈ వర్తమానము "రక్షణ" లేక "నిత్యజీవము" ను గూర్చిన వర్తమానమని కూడా తెలుపబడెను (హెబ్రీ 2:3; మత్తయి 19:16 చూడుము) దానిని (మత్తయి 19:23; అపోస్త 28:23,24,28 మరియు 30,31)తో పోల్చి చూడుము. "దేవుని రాజ్యము" అను ప్రత్యేకార్థముగల ఈ పదములలోనే దేవునిచే పరిపాలించబడు ప్రజలగుంపు అను భావము కలదు. దేవుని రాజ్యములో ప్రవేశించుటకు దాని నియమములను పూర్తిచేయవలెను. హృదయమార్పు అవసరమైయున్నది. ఈ మార్పు చెందుటను బైబిల్ మారుమనస్సు అని పిలుచుచున్నది. అది దేవునిపట్ల హృదయము మార్పు చెందుట; అనగా సాతాను, పాపము మరియు దాని మార్గములనుండి, దేవునిపైపునకు, క్రీస్తు మరియు ఆయన మార్గములపైపునకు తిరుగుట. మార్పు చెందిన వ్యక్తికి, దేవుడు ఇచ్చునది (యేసు కార్చిన రక్తముద్వారా ఒక బహుమానము) పాపక్షమాపణ మరియు నిత్యజీవము (రోమా 6:23) ఈ "సువార్త" "కృపాసువార్త"గాను లేక "దేవుని రాజ్యముగాను" గూర్చిన వర్తమానమని చెప్పబడియున్నది (అపోస్త 20:24, 25 చూడుము).

దేవుని రాజ్యము కృపా స్వభావికమైనదై (మత్తయి 20:1-16) యేసు పరిచర్యలోనికి బహు త్వరితముగాను రహస్యముగాను ప్రవేశించెను (మత్తయి 13:33) భవిష్యత్తులో ఒకనాడు మహిమ రూపముగాను మరియు దృశ్యంగాను సంపూర్ణము కానైయున్నది (మత్తయి 13:36-43).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. దానియేలు 2:14 చదువుము. పాతనిబంధన ప్రవక్తలు భవిష్యత్తులో "మెస్సీయ్య" (అభిషిక్తుడు) వచ్చునని ప్రవచించిరి. ఆయన ద్వారా దేవుడు ఏర్పరచే రాజ్యం ఎంతకాలం ఉండును?
జ. అ) 1000 సం ॥ ఆ) ఎన్నడును నశించని రాజ్యం ఇ) స్వల్ప సమయము ఉండురాజ్యం

2. మత్తయి 4:17,23 చదువుము. యేసు సందేశం ఏమిటి?
జ.

3. మార్కు 1:14, 15 చదువుము. యేసు ప్రకటించిన వర్తమానము ఏమిటి?
జ.

4. లూకా 4:43 చదువుము. దేవునియొద్దనుండి యేసు పంపబడుటకు కారణం ఏమి?
జ.

5. యోహాను 4:25 చదువుము. లేఖనాలలో, యేసు తన బోధలో యూదులకు ఎప్పుడూ దేవుని రాజ్యం గురించి చెప్పలేదు. అది పాతనిబంధన యొక్క తలంపు. దేవుని రాజ్యము గురించి వారికి తెలిసినది ఏమిటి?
అ) దాని గురించి కొద్దిగా తెలిసినవారు ఆ) అది ఎప్పుడు రాదని వారు అనుకున్నారు ఇ) దాని కొరకు వేచియుండిరి
జ.

6. లూకా 9:1,2 చదువుము. శిష్యులు ఏ మూడు విషయములు చేసిరి?
జ.

7. లూకా 10:1,2,8,9 చదువుము. యేసు డెబ్బది మందిని ఏ వర్తమానము ప్రకటించుమని చెప్పెను?
జ.

8. లూకా 23:2 చదువుము. యూదా మత నిర్వచనం ప్రకారం "క్రీస్తు" అనే పదమునకు అర్థము ఏమి?
జ.

9. అపోస్త 17:7 చదువుము. రోమీయుల చట్టమునకు విరోధముగా, యూదులు అపోస్తలుడైన పౌలు ________ అనే పేరొక ___________ ఉన్నాడని బోధించెనని చెప్పిరి.

10. అపోస్త 19:8-10 చదువుము. పౌలు దేనిని గురించి ధైర్యముగా ఎఫెసులో తర్కించుచు, ఒప్పించుచు బోధించెను?
జ.

11. అపోస్త 28:23-31 చదువుము. 31 వ వచనములో పౌలు బోధించిన అంశం ఏమిటి?
జ.

12. మత్తయి 24:14 చదువుము. ప్రపంచమంతా బోధింపబడవలసిన సందేశం ఏమిటి?
జ.

13. అపోస్త 20:24-25 చదువుము. దేవుని రాజ్యమును గురించిన సువార్తకు మరియొక పేరేమిటి?
జ.

14. లూకా 16:16 చదువుము. దేవునిగూర్చిన ప్రాథమిక అవగాహన లేకుండా యేసు బోధ గ్రహించలేము. దేవుని రాజ్యమును గూర్చి ఆయన మాట్లాడి, శిష్యులకు చేయమని చెప్పిన ఏకైక అంశమేదనగా
అ) ప్రకటించుట ఆ) పట్టించుకోవద్దు ఇ) ఆలోచించుట
జ.

15. మత్తయి 6:10 చదువుము. ప్రాధమికముగా, దేవుని రాజ్యం ఆయన పరిపాలనలో ఉన్న రాజ్యం గూర్చి ఈ వచనంలో ఎలా తెలుపబడెను?
జ.

16. కొలసి 1:13–14 మరియు రోమా 14:9 చదువుము. "దేవునిరాజ్యం" అనే పదంలో ఒక గుంపు ప్రజల ఆలోచనయైయున్నది.
అ) వారి హృదయములో యేసును అంగీకరించగోరుట.
ఆ) దేవుని రాజ్యమును ఒప్పుకొని, (సాతాను రాజ్యమును త్రోసిపుచ్చి) క్షమాపణను పొందుకొనవలెను.
ఇ) సంఘములో చేర్చబడవలెను.
జ.

17. మత్తయి 4:17 చదువుము. దేవుని రాజ్యములో ప్రవేశించుటకు హృదయములో మార్పు అవసరము. ఇది బైబిల్ ప్రకారము
అ) పశ్చాత్తాపము ఆ) ధర్మశాస్త్రముయొక్క క్రియలు ఇ) మారుమనస్సు
జ.

18. అపోస్త 26:18 చదువుము. పాపక్షమాపణ పొందుటకు మీరు _________ లోనుండి వెలుగులోనికి, సాతాను అధికారమునుండి _____________ అధికారమునకు మార్పు చెందితిరా?
జ.

19. యెహెజ్కేలు 36:26–27; అపోస్త 11:15–18 చదువుము. నిన్ను దేవుని మార్గములో నడిపించే క్రొత్తహృదయము, క్రొత్త ఆత్మను పొందితిరా?
జ.

20. లూకా 18:13–14 చదువుము. మీ పాపములు క్షమించమని దేవునిని అడిగితిరా?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

దానియేలు 2:44 – ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందినవారికే గాక మరెవరికిని చెందదు; అది ముందుచెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగయుగముల వరకు నిలుచును.

మత్తయి 4:17, 23 – (17) అప్పటినుండి యేసు–పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింపమొదలు పెట్టెను. (23) యేసు వారి సమాజమందిరములలో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు....

మార్కు 1:14,15 – (14) యోహాను చెరపట్టబడిన తరువాత యేసు (15) –కాలము సంపూర్ణమైయున్నది, దేవునిరాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను.

లూకా 4:43 – ఆయన–నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందునిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను.

యోహాను 4:25 – ఆ స్త్రీ ఆయనతో –క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా....

లూకా 9:1–2 – (1) ఆయన తన పండ్రెండుమంది (శిష్యులను) పిలిచి, సమస్తమైన దయ్యములమీది శక్తిని అధికారమును, రోగములు స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి (2) దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను.

లూకా 10:1,2, 8,9 – (1) అటుతరువాత ప్రభువు డెబ్బదిమంది యితరులను నియమించి, తాను వెళ్లబోవు ప్రతి–ఊరికిని ప్రతిచోటికిని తనకంటే ముందు ఇద్దరిద్దరినిగా పంపెను. (2) పంపినప్పుడాయన వారితో ఇట్లనెను–కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే; కాబట్టి కోత యజమానుని తన కోతకు పనివారిని పంపవేడుకొనుడి. (8) మరియు మీరు ఏ పట్టణములోనైనా ప్రవేశించునప్పుడు వారు మిమ్మును చేర్చుకొంటే మీ ముందర పెట్టునవి తినుడి. (9) అందులో నున్న రోగులను స్వస్థపరచుడి–దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి.

లూకా 23:2 – –ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగిరి.

అపోస్త 17:7 – వీరందరు యేసు అను వేరొక రాజున్నాడని చెప్పి, కైసరు చట్టములకు విరోధముగా నడుచుకొనువారు అని కేకలు వేసిరి.

అపోస్త 19:8–10 – (8) తరువాత అతడు సమాజమందిరములోనికి వెళ్లి ప్రసంగించుచు, దేవుని రాజ్యమును గూర్చి తర్కించుచు, ఒప్పించుచు, ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను. (9) అయితే కొందరు కఠినపరచబ–డినవారై యొప్పుకొనక, జనసమూహము ఎదుట ఈ మార్గమును దూషించుచున్నందున అతడు వారిని విడిచి, శిష్యులను ప్రత్యేకపరచుకొని ప్రతిదినము తురన్ను అను ఒకని పాఠశాలలో తర్కించుచు వచ్చెను. (10) రెండేండ్లవరకు ఈలాగున జరిగెను గనుక యూదులేమి గ్రీసుదేశస్థులేమి ఆసియలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి.

అపోస్త 28:23–31 – (23) అతనికి ఒక దినము నియమించి, అతని బసలోనికి అతనియొద్దకు అనేకులు వచ్చిరి. ఉదయమునుండి సాయంకాలమువరకు అతడు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములోనుండియు ప్రవక్తలలోనుండియు సంగతులెత్తి యేసును గూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను. (24) అతడు చెప్పిన సంగతులు కొందరు నమ్మిరి, కొందరు నమ్మకపోయిరి. (25) వారిలో భేదాభిప్రాయములు కలిగినందున పౌలు వారితో ఒక మాట చెప్పినతరువాత వారు వెళ్లిపోయిరి. అదేదనగా. (26) –మీరు వినుటమట్టుకు విందురు గని గ్రహింపనే గ్రహింపరు; చూచుట మట్టుకు చూతురు గాని కాననే కానరని ఈ ప్రజలయొద్దకు వెళ్లి చెప్పుము. (27) ఈ ప్రజలు కన్నులారా చూచి చెవులారా విని మనస్సారా గ్రహించి నావైపు తిరిగి నావలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వియున్నది. వారు చెవులతో మందముగా విని కన్నులు మూసికొనియున్నారు. అని పరిశుద్ధాత్మ యెషయా ప్రవక్త ద్వారా మీ పితరులతో చెప్పిన మాట సరియే. (28) కాబట్టి దేవుని వలననైన ఈ రక్షణ అన్యజనులయొద్దకు పంపబడి యున్నదని మీరు తెలుసుకొందురు గాక, వారు దాని విందురు. (29) అతడీసంగతులు చెప్పినతరువాత యూదులు తమలోతాము చాలా తర్కించుకొని వెళ్లిపోయిరి. (30) పౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన అద్దె యింట కాపురముండి, తన యొద్దకు వచ్చువారినందరిని సన్మానించి (31) ఏ ఆటంకమును లేక పూర్ణధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను.

మత్తయి 24:14 – మరియు ఈ రాజ్య సువార్త సకలజనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును.

అపోస్త 20:24, 25 – (24) అయితే దేవుని కృపాసువార్తనుగూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు. (25) ఇదిగో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించుచుంటిని; మీలో ఎవరును ఇకమీదట నా ముఖము చూడరని నాకిప్పుడు తెలియును.

లూకా 16:16 – యోహాను కాలమువరకు ధర్మశాస్త్రమును ప్రవక్తలును ఉండిరి; అప్పటినుండి దేవుని రాజ్య సువార్త ప్రకటింపబడుచున్నది; ప్రతివాడును ఆ రాజ్యములో బలవంతముగా జొరబడుచున్నాడు.

మత్తయి 6:10 – నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక.

కొలస్స 1:13,14 – (13) ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను. (14) ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

రోమా 14:9 – తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందునిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను.

మత్తయి 4:17 – అప్పటినుండి యేసు–పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను.

అపోస్త 26:18 – వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవుని వైపుకును తిరిగి, నాయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరుచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.

యెహెజ్కేలు 36:26–27 – (26) నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. (27) నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.

అపోస్త 11:15–18 – (15) నేను మాటలాడనారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను. (16) అప్పుడు–యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెను గాని మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురని ప్రభువు చెప్పినమాట నేను జ్ఞాపకము చేసికొంటిని. (17) కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడా సమానవరము అనుగ్రహించియుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటి వాడనని చెప్పెను. (18) వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక –అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసియున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి.

లూకా 18:13,14 – (13) అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు–దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. (14) అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను.

**జవాబులు**

1. దానియేలు 2ః14 చదువుము. పాతనిబంధన ప్రవక్తలు భవిష్యత్తులో "మెస్సీయ్య" (అభిషిక్తుడు) వచ్చునని ప్రవచించిరి. ఆయన ద్వారా దేవుడు ఏర్పరచే రాజ్యం ఎంతకాలం ఉండును?
అ) 1000 సం ॥ ఆ) ఎన్నడును నశించని రాజ్యం ఇ) స్వల్ప సమయము ఉండురాజ్యం
జ.ఆ) ఎన్నడును నశించని రాజ్యం

2. మత్తయి 4ః17,23 చదువుము. యేసు సందేశం ఏమిటి?
జ.మారుమనస్సు పొందుడి, పరలోకరాజ్యము సమీపించియున్నది.

3. మార్కు 1ః14, 15 చదువుము. యేసు ప్రకటించిన వర్తమానము ఏమిటి?
జ.దేవుని రాజ్యము గురించిన సువార్త

4. లూకా 4ః43 చదువుము. దేవునియొద్దనుండి యేసు పంపబడుటకు కారణం ఏమి?
జ.దేవుని రాజ్యసువార్తను ప్రకటించుటకు

5. యోహాను 4ః25 చదువుము. లేఖనాలలో, యేసు తన బోధలో యూదులకు ఎప్పుడూ దేవుని రాజ్యం గురించి చెప్పలేదు. అది పాతనిబంధన యొక్క తలంపు. దేవుని రాజ్యము గురించి వారికి తెలిసినది ఏమిటి?
అ) దాని గురించి కొద్దిగా తెలిసినవారు ఆ) అది ఎప్పుడు రాదని వారు అనుకున్నారు ఇ ) దాని కొరకు వేచియుండిరి
జ.ఇ) దాని (దేవుని రాజ్యము) కొరకు వేచియుండిరి.

6. లూకా 9ః1,2 చదువుము. శిష్యులు ఏ మూడు విషయములు చేసిరి?
జ.దయ్యములను వెళ్లగొట్టుట, రోగులను స్వస్థత పరచుట, దేవుని రాజ్యమును ప్రకటించుట

7. లూకా 10ః1,2,8,9 చదువుము. యేసు డెబ్బది మందిని ఏ వర్తమానము ప్రకటించుమని చెప్పెను?
జ.దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని ప్రకటించవలెను.

8. లూకా 23ః2 చదువుము. యూదా మత నిర్వచనం ప్రకారం "క్రీస్తు" అనే పదమునకు అర్థము ఏమి?
జ.రాజు

9. అపోస్త 17ః7 చదువుము. రోమీయుల చట్టమునకు విరోధముగా, యూదులు అపోస్తలుడైన పౌలు ________ అనే వేరొక ___________ ఉన్నాడని బోధించెనని చెప్పిరి.
జ. యేసు, రాజు

10. అపోస్త 19ః8–10 చదువుము. పౌలు దేనిని గురించి ధైర్యముగా ఎఫెసులో తర్కించుచు, ఒప్పించుచు బోధించెను?
జ.దేవుని రాజ్యము గురించి

11. అపోస్త 28ః23–31 చదువుము. 31 వ వచనములో పౌలు బోధించిన అంశం ఏమిటి?
జ.దేవుని రాజ్యము మరియు యేసుక్రీస్తుకు సంబంధించిన విషయములను పౌలు బోధించెను.

12. మత్తయి 24ః14 చదువుము. ప్రపంచమంతా బోధింపబడవలసిన సందేశం ఏమిటి?
జ.దేవుని రాజ్యమును గూర్చిన సువార్త

13. అపోస్త 20ః24–25 చదువుము. దేవుని రాజ్యమును గురించిన సువార్తకు మరియొక పేరేమిటి?
జ.దేవుని కృప సువార్త

14. లూకా 16:16 చదువుము. దేవునిగూర్చిన ప్రాథమిక అవగాహన లేకుండా యేసు బోధ గ్రహించలేము. దేవుని రాజ్యమును గూర్చి ఆయన మాట్లాడి, శిష్యులకు చేయమని చెప్పిన ఏకైక అంశమేదనగా
అ) ప్రకటించుట ఆ) పట్టించుకోవద్దు ఇ) ఆలోచించుట
జ.ప్రకటించుట

15. మత్తయి 6:10 చదువుము. ప్రాధమికముగా, దేవుని రాజ్యం ఆయన పరిపాలనలో ఉన్న రాజ్యం గూర్చి ఈ వచనంలో ఎలా తెలుపబడెను?
జ.దేవుని చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరవలెను.

16. కొలసి 1:13–14 మరియు రోమా 14:9 చదువుము. "దేవునిరాజ్యం" అనే పదంలో ఒక గుంపు ప్రజల ఆలోచనయైయున్నది.
అ) వారి హృదయములో యేసును అంగీకరించగోరుట.
ఆ) దేవుని రాజ్యమును ఒప్పుకొని, (సాతాను రాజ్యమును త్రోసిపుచ్చి) క్షమాపణను పొందుకొనవలెను.
ఇ) సంఘములో చేర్చబడవలెను.
జ.ఆ) దేవుని రాజ్యమును ఒప్పుకొని, (సాతాను రాజ్యమును త్రోసిపుచ్చి) క్షమాపణను పొందుకొనవలెను.

17. మత్తయి 4:17 చదువుము. దేవుని రాజ్యములో ప్రవేశించుటకు హృదయములో మార్పు అవసరము. ఇది బైబిల్ ప్రకారము
అ) పశ్చాత్తాపము ఆ) ధర్మశాస్త్రముయొక్క క్రియలు ఇ) మారుమనస్సు
జ.మారుమనస్సు

18. అపోస్త 26:18 చదువుము. పాపక్షమాపణ పొందుటకు మీరు _________ లోనుండి వెలుగులోనికి, సాతాను అధికారమునుండి _____________ అధికారమునకు మార్పు చెందితిరా?
జ.చీకటి, దేవుని, అవును

19. యెహెజ్కేలు 36:26–27; అపోస్త 11:15–18 చదువుము. నిన్ను దేవుని మార్గములో నడిపించే క్రొత్తహృదయము, క్రొత్త ఆత్మను పొందితిరా?
జ.అవును

20. లూకా 18:13–14 చదువుము. మీ పాపములు క్షమించమని దేవునిని అడిగితిరా?
జ.అడిగాను

# భాగము – 3

## పాఠము – 7

# రక్షణార్థమైన విశ్వాసము యొక్క తాత్పర్యము

డాన్ క్రో

మీరు మీ వివాహము రోజు, పాస్టర్ ఎదుట నిలువబడియుండగా హఠాత్తుగా ఆయన ఇలా చెప్పుట విన్నట్లు ఈ సన్నివేశము జరిగినట్లు ఊహించుకొనండి. "ఈ స్త్రీని మీరు వంటమనిషిగా, మీ ఇల్లు మరియు పాత్రలు శుభ్రము చేయుటకు, మీరు అంగీకరించుచున్నారా? ఈ రోజునుండి మీరు జీవించుకాలమంతయు ఈమె మీ ఇల్లు మరియు గృహోపకరణములన్నియు దుమ్ముదులిపి శుభ్రపరచుటకు అంగీకరించుచున్నారా? హఠాత్తుగా ఆమె "ఆపండి! కేవలము మీ పనులన్ని చేసిపెట్టేవ్యక్తిగా నేను కావలసివస్తే మీరు ఒక పనిమనిషిని కూలికి పెట్టుకొనండి, మీరు నన్ను ప్రేమించి నేనేమైయున్నానో ఆ విధంగానే అంగీకరించాలని కోరుకొనుచున్నాను. ఆవిధంగా నన్ను అంగీకరిస్తే నేను ఇవన్నీ మీ కొరకు చేసి పెడ్తాను, అయితే మీరు నన్ను నన్నుగా అంగీకరించాలి! నన్ను సంపూర్ణంగా! నన్ను ఒక వ్యక్తిత్వంగల దానిగా కాక కేవలము నా ద్వారా కలుగు మేలు కొరకు మాత్రమే అంగీకరించకూడదు" అని చెప్పిందనుకోండి.

ఏ. డబ్ల్యూ. టోజర్ "నీతిమంతుల పేర్లు" (ఖీనీనీబిబ నీడ బితం ఖీతిణతబింనీబీబ) అనే పుస్తకములో ఈ విధంగా అన్నారు "కొందరు బోధకులు క్రీస్తు తానే రక్షణార్థమైన విశ్వాసమునకు తాత్పర్యమని "రక్షకునిగా" గాని "ప్రభువు" గా మాత్రమే కాక క్రీస్తు తానే తాత్పర్యమని ఎన్నడూ గమనించలేదు. దేవుడు యేసుక్రీస్తుయొక్క ఒక కార్యనిర్వాహణ కార్యమును మాత్రమే విశ్వసించువారికి రక్షణను ఇయ్యజూపడు, లేక యేసుయొక్క ఒక కార్యనిర్వాహణ క్రియను విశ్వాసమునకు తాత్పర్యముగా యేసును పాక్షికంగా అంగీకరించుటకు మన ముందుంచలేదు. మనము కూడా, ఆయన ప్రాయశ్చిత్తబలిగాని, సిలువనుగాని, రక్షకుని ప్రధానయాజకత్వమును గాని వీటన్నిటిలో ఏదో ఒక దానిని మాత్రమే విశ్వసించుటకు హెచ్చరింపబడలేదు. ఇవన్నియు క్రీస్తు వ్యక్తిత్వములో మూర్తీభవించియున్నవి, అంతేగాని, అవి పేరు చేయబడలేదు. ఏ ఒక్కటి ఇతరమైన వాటినుండి ఒంటరిగా పేరుపరచబ–డలేదు. మనము క్రీస్తుయొక్క కార్యనిర్వహణ కార్యములలో ఒక దానిని అంగీకరించి మరియొక దానిని విసర్జించుటకు అనుమతింపబడలేదు. ఆ విధముగా అనుమతి కలిగియున్నామనే అభిప్రాయము అధునిక భిన్నమతావలంబనము వలన కలుగుచున్నది. మరల చెప్పుచున్నాను, గతములోని భిన్నమతావలంబనము పొందిన చెడు పర్యవసానములవలె క్రైస్తవుల మధ్యనున్న ఈ భిన్నమతావలంబనము అనుకరించువారికి కూడా అట్టి పర్యవసానములే కలుగును".

విషయమును గ్రహించితిరా? మనము క్రీస్తును గాక ఆయనలో భాగమును (ఆయన వలన కలుగు మేలులు), ఆయన కార్యనిర్వహణ క్రియలలో ఒక దానిని మాత్రమే ఎందుకు నొక్కి చెప్పుదుము? అది ఒక స్త్రీని వ్యక్తిగా భార్యగా అంగీకరించక వంటమనిషిగా అంగీకరించినట్లుండును.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. 1 యోహాను 1:12 చదువుము. _______ ఎందరంగీకరింతురో వారికందరికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.
ఎ. తన్ను (ప్రభువైన యేసుక్రీస్తును)
బి. యేసును రక్షకునిగా
సి. యేసు ప్రభువుగా
డి. బోధకునిగా
ఇ.

2. అపోస్త 16:31 చదువుము. మనలను మనము అప్పజెప్పుకొనునంతగా ఎవరిని విశ్వసించవలెను?
జ.

3. లూకా 6:46 చదువుము. "ప్రభువు" అను పదం దేనిని చూచించుచున్నది?
జ.

5. లూకా 23:2 చదువుము. క్రీస్తు అను పదము దేనిని సూచించుచున్నది?
జ.

6. రోమా 1:16 చదువుము. ఈ వచనం ప్రకారం సువార్త లేదా శుభవార్త అనగానేమి?
జ.

7. రోమా 1:1–3 చదువుము. దేవుని సువార్తకు యేసు కొంతవరకు కేంద్రమైయున్నాడా? లేక యేసే సంపూర్ణముగా కేంద్రమైయున్నాడా?
జ.

8. యోహాను 6:54 చదువుము. మీరు ఏదైనా తినుట దేనిని సూచిస్తుంది?
జ.

9. గలతి 3:27 చదువుము. ఒక వ్యక్తి క్రీస్తులోనికి బాప్తీస్మము పొందినప్పుడు క్రీస్తులోని ఏభాగమును ధరించుకొనును?
జ.

10. అపోస్త 9:5–6 చదువుము. పౌలు మారుమనస్సును పొందిన తరువాత యేసును అడిగిన రెండు ప్రశ్నలు ఏమిటి?
జ.

11. రోమా 7:4 చదువుము. ఎవరిని మనం వివాహము చేసుకోవాలి? క్రీస్తులోని ఏ భాగమును వివాహము చేసికొందుము?
జ.

12. క్రీస్తుతో మంచి వివాహ సంబంధాన్ని మీరనుభవిస్తున్నారా? _________ మీరాయనతో మాట్లాడుచు, నడచుచు ఆయనను ప్రేమించి ఆరాధిస్తున్నారా?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

యోహాను 1:12 – తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు అయన అధికారము అనుగ్రహించెను

అపోస్త 16:31 – అందుకు వారు–ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పెను.

లూకా 6:46 – నేను చెప్పుమాటలప్రకారము మీరు చేయక–ప్రభువా ప్రభువా, అని నన్నుపిలుచుట ఎందుకు?

మత్తయి 1:21 – ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు "యేసు" అను పేరు పెట్టుదువనెను.

లూకా 23:2 – ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయనమీద నేరము మోపసాగిరి.

రోమా 1:16 – సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీస్తుదేశస్తునికి, కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది.

రోమా 1:1–3 – యేసుక్రీస్తు దాసుడును, అపోస్తలుడుగానుండుటకు పిలువబడిన వాడును, దేవుని సువార్తనిమిత్తము ప్రత్యేకింపబడిన వాడునైన పౌలు రోమాలో ఉన్న దేవుని ప్రియులకందరికి అనగా పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబ–డిన వారికందరికిని (శుభమని చెప్పి) వ్రాయునది. మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపాసమాధానములు మీకు కలుగును గాక.

యోహా 6:54 – నాశరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు; అంత్యదినమున నేను వానిని లేపుదును

గలతీ 3:27 – క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు.

అపోస్త 9:5,6 – (5) –ప్రభువా, నీ వెవడవని అతడడుగగా ఆయన –నేను నీవు హింసించుచున్న యేసును; (6) లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను.

రోమా 7:4 – కావున నా సహోదరులారా, మనము దేవునికొరకు ఫలమును ఫలించునట్లు మృతులలోనుండి లేపబ–డిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరముద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి.

**జవాబులు**

1. 1 యోహాను 1:12 చదువుము. _______ ఎందరంగీకరింతురో వారికందరికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.
ఎ. తన్ను (ప్రభువైన యేసుక్రీస్తును)
బి. యేసును రక్షకునిగా
సి. యేసు ప్రభువుగా
డి. బోధకునిగా
జ.ఎ) తన్ను (ప్రభువైన యేసుక్రీస్తును)

2. అపోస్త 16:31 చదువుము. మనలను మనము అప్పజెప్పుకొనునంతగా ఎవరిని విశ్వసించవలెను?
జ.ప్రభువైన యేసుక్రీస్తును

3. లూకా 6:46 చదువుము. "ప్రభువు" అను పదం దేనిని చూచించుచున్నది?
జ.అధికారి, యజమానులు, మన జీవితమును పరిపాలించు అధికారము కలవాడు దేవుడు.

4. మత్తయి 1:21 చదువుము.యేసు అను పదము దేనిని సూచించుచున్నది?
జ.రక్షకుడు

5. లూకా 23:2 చదువుము. క్రీస్తు అను పదము దేనిని సూచించుచున్నది?
జ.యేసుక్రీస్తు మన రాజు, మెస్సియా (అభిషిక్తుడు)

6. రోమా 1:16 చదువుము. ఈ వచనం ప్రకారం సువార్త లేదా శుభవార్త అనగానేమి?
జ.దేవుని శక్తియైయున్నది.

7. రోమా 1:1–3 చదువుము. దేవుని సువార్తకు యేసు కొంతవరకు కేంద్రమైయున్నాడా? లేక యేసే సంపూర్ణముగా కేంద్రమైయున్నాడా?
జ.సంపూర్ణముగా ఆయనసే

8. యోహాను 6:54 చదువుము. మీరు ఏదైనా తినుట దేనిని సూచిస్తుంది?
జ. దాని అర్థం మీరు తినునదంతయు మీలోనికి వెళ్లి అది మీకు ఆరోగ్యమును, జీవమును కలుగజేయును.

9. గలతి 3:27 చదువుము. ఒక వ్యక్తి క్రీస్తులోనికి బాప్తీస్మము పొందినప్పుడు క్రీస్తులోని ఏభాగమును ధరించుకొనును?
జ.ఆయనను సంపూర్ణముగా ధరించుకొనును

10. అపోస్త 9:5–6 చదువుము. పౌలు మారుమనస్సును పొందిన తరువాత యేసును అడిగిన రెండు ప్రశ్నలు ఏమిటి?
జ.ప్రభువా, నీవెవరవు? నేను ఏమి చేయవలెను?

11. రోమా 7:4 చదువుము. ఎవరిని మనం వివాహము చేసుకోవాలి? క్రీస్తులోని ఏ భాగమును వివాహము చేసికొందుము?
జ.యేసును, ఆయనను సంపూర్ణముగా

12. క్రీస్తుతో మంచి వివాహ సంబంధాన్ని మీరనుభవిస్తున్నారా? _________ మీరాయనతో మాట్లాడుచు, నడచుచు ఆయనను ప్రేమించి ఆరాధిస్తున్నారా?
జ.అవును

## భాగము – 3

## పాఠము – 8

# దేవుని ధర్మశాస్త్రమును సక్రమముగా వినియోగించుట

డాన్ క్రో

ఒకరోజు నేను, జో కలిసి బిల్ మరియు స్టీవ్ తో సరస్సు వద్ద మాట్లాడుచుంటిమి. అక్కడ తలెత్తిన ప్రశ్న "దేవునిగూర్చి గాని యేసుక్రీస్తును గూర్చిగాని ఎన్నడూ వినని ప్రజలను దేవునియెదుట ఎలా బాధ్యులుగా చేయగలము?" అప్పుడు నేను, "బిల్, మీరు స్టీవ్ ఇంటికి వెళ్లేసరికి అతని భార్య మాత్రమే ఇంటిలో ఉండగా, స్టీవ్ ఇంటిలో లేని సమయములో మీరు ఆమెతో అక్రమ సంబంధమును కలిగినయెడల మీ స్నేహితుని భార్యతో ఆ విధంగా ప్రవర్తించినందున నీవు దోషివౌతావు? మీరు ఎన్నడూ బైబిల్ చదువకపోయియుండవచ్చును, పది ఆజ్ఞలను వినియుండకపోవచ్చును. దోషారోపణ మరియు జవాబుదారియగుట ఎక్కడినుండి వచ్చెను? అని అడిగాను.

దేవుడు ప్రతివ్యక్తికి ధర్మశాస్త్రము ద్వారా మరియు మనస్సాక్షిద్వారా మంచివి గూర్చిన ఇంద్రియ బోధనము మరియు తప్పుచేసినప్పుడు దోషారోపణ కలిగించు సామర్థ్యతను కలుగజేసెను. ధర్మశాస్త్రము మరియు మనస్సాక్షి స్వీయ తీర్పు చర్యకొరకై అనగా వారి ప్రవర్తనపై అధారపడి నిందమోపుటకు లేక మన్నింపునకు ఉంచియున్నాడు (రోమా 2:14,15).

అప్పటివరకు బిల్ తాను ఎంతో మంచి వ్యక్తినని చెప్పేవాడు. రక్షకుని అవసరత ఉన్నట్లు అతడు చూడలేదు. నేను నిర్గమకాండము 20 వ అధ్యాయము తెరచి పది ఆజ్ఞలు బిల్ కొరకు చదివితిని "బిల్ ప్రపంచములోని అన్నిటికంటే మీరు దేవుని ఎక్కువ ప్రేమించారా, ఆయన మీ జీవితములో ప్రథమస్థానము వహించియున్నాడా? లేనియెడల మీరు మొదటి ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:3) "దేవునికంటే దేనికైనా ఎక్కువ ఘనపరచారా? అలాగైన రెండవ ఆజ్ఞను అతిక్రమించారు" నిర్గమ 20:4). "ఎప్పుడైన యేసుక్రీస్తు నామమును అసభ్యకరమైన పదములతో దూషించారా? మీరు మూడవ ఆజ్ఞను అతిక్రమించి నిందితులయ్యారు" (నిర్గమ 20:7). "మీరు దేవుని ఘనపరచుటకును, ఆరాధించుటకును ఒక దినమును ప్రత్యేకపరచితిరా? మీరు నాలుగవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:8). మీ యౌవన కాలములో మీ తల్లిని తండ్రిని సన్మానించారా? మీరు అయిదవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:12). మీరు ఎవరిపైనైనా మిక్కిలి ఆగ్రహపడితిరా? మీరు ఆరవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:13– మత్తయి 5:21,22 తో పోల్చి చదువుము). "మీరు ఎప్పుడైనా స్త్రీని మోహపుచూపుతో చూసారా? మీరు ఏడవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:14 – మత్తయి 5:27,28 తో పోల్చి చదువుము). "మీరు ఎప్పుడైన మీకు చెందని దానిని తీసుకొన్నారా? మీరు ఎనిమిదవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:15). "మీరు ఎల్లప్పుడు సత్యమే మాటలాడెదరా? లేనిచో మీరు తొమ్మిదవ ఆజ్ఞను అతిక్రమించారు (నిర్గమ 20:16). "ఎప్పుడైన పరులకు కలిగిన దానిని ఆశించారా? మీరు పదియవ ఆజ్ఞను అతిక్రమించారు" (నిర్గమ 20:17) "యేసు పాపులను రక్షించుటకు వచ్చియున్నానని ఎందుకు చెప్పాడో చూసారా?" (మార్కు 2:16,17).

మనము మంచివారమని ఆలోచించుటలో, లేక పరలోకమునకు వెళ్లగలిగినంత మంచి చేయుటకు ప్రయత్నించుటలో, సమస్య ఏమనగా వాస్తవముగా మనమందరము పది ఆజ్ఞలను అతిక్రమించియున్నాము. యాకోబు 2:10 "ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పిపోయినయెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును" అని మనతో చెప్పుచున్నది. దర్మశాస్త్రము మిమ్మును నీతిమంతునిగా చేయుటకు ఏమాత్రము ఇవ్వబడలేదు, గాని మీ పాపము ఎత్తి చూపించుటకు మాత్రమే ఇవ్వబడెను (రోమా 3:19,20)

మన అందరికి రక్షకుని అవశ్యత కలదు! "రక్షకుడు" అను పదముయొక్క భావమేమనగా పాప శిక్షనుండి మిమ్మును విడిపించగల వ్యక్తి యేసు నిత్యజీవము పొందునట్లు నశించిన వారిని రక్షించును (మత్తయి 1:21) .

పరలోకమునకు వెళ్లగలిగినంట మంచితనము కావాలంటే దేవుని తో సమానమైన నీతి కలిగిన వారమైయుండాలి (2 కొరింథి 5:21) సువార్తయొక్క మంచి వర్తమానమేమనగా, యేసు కేవలము మన పాపములు క్షమించుటే కాదు, ఆయన తన స్వంత నీతిని –ఉచితమైన బహుమానముగా –ఇచ్చుచునన్నాడు (రోమా 5:17 చూడుము) "మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు"

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మార్కు 2:16,17 చదువుము. యేసు ఎవరిని రక్షించుటకు వచ్చెను?
జ.

2. రోమా 2:1 చదువుము. మనము ఇతరులకు తీర్పు తీర్చునప్పుడు, మనకు మనము ఏమి చేసుకొనుచున్నాము? ఎందుకు?
జ.

3. యాకోబు 2:10 చదువుము. మనము దేవుని ఆజ్ఞలలో ఎక్కువభాగము అనుసరించినా ఏదో చిన్న విషయములో తప్పిపోతే, మనము ఏ విషయములో అపరాధులగుదుము?
జ.

4. గలతీ 3:10 చదువుము. ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులమగుటకు ధర్మశాస్త్రమును ఎంతవరకు పాటించవలెను? ఎంతకాలము పాటించవలెను? మన ప్రయత్నము వల్ల మనము ఎందుకు రక్షింపబడలేమో గ్రహించితిరా?
జ.

5. గలతి 2:16; 1 కొరింథి 15:3–4 మరియు రోమా 4:25 చదువుము. నీతిమంతులముగా తీర్చబడుట దేవుడనుగ్రహించిన వరము అందునుబట్టి ఒకవ్యక్తి దేవునియెదుట యోగ్యతను సరియైన సంబంధమును కలిగియుండును. యేసుక్రీస్తు మరణపునరుత్థానము ద్వారా ఒక్కసారే సంపాదించి ఆయనయందు విశ్వాసముంచు పాపులకు నీతిని అనుగ్రహించెను.
మానవుడు దేనిని బట్టి నీతిమంతుడుగా తీర్చబడలేదు?
మానవుడు ఏ విధముగా రక్షింపబడును?
ధర్మశాస్త్రము మూలముగా ఎందరు నీతిమంతులుగా తీర్చబడెదరు?
జ.

6. రోమా 6:14 చదువుము. క్రైస్తవునిగా నీవు ప్రవర్తించుదానిక్రింద గీత గీయుము?
ఎ). ధర్మశాస్త్రమునకు లోనైనవారు బి). కృపకు లోనైనవారు
జ.

7. యెహెజ్కేలు 18:20 చదువుము. ధర్మశాస్త్రమునకు లోనైనవారైతే మీ పాపములవలన మీకు కలిగే శిక్ష ఏమిటి?
జ.

8. రోమా 4:6–8 చదువుము. కృపచేత మీ పాపమునకు దేవుడు చేసిన మూడు విషయములు ఏమిటి?
జ.

9. రోమా 5:1 చదువుము. మనము నీతిమంతులుగా తీర్చబడియున్నాము గనుక మనకు కలుగు ప్రయోజనం ఏమిటి?

10. రోమా 5:9 చదువుము. యేసు రక్తముచేత రక్షింపబడినందున, దేనినుండి మనము తప్పించబడెదము?
జ.

11. రోమా 10:4 చదువుము. విశ్వసించు ప్రతివానికి __________ కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు.
జ.

12. 1 కొరింథి 1:30 చదువుము. దేవుడు యేసుక్రీస్తును మనకు ______ మరియు ______ గా చేసెను.
జ.

13. ఫిలిప్పీ 3:9 చదువుము. మీరు మోషే ధర్మశాస్త్రము ద్వారా మీ స్వంత _______ పొందుటకు ప్రయత్నించుచున్నారు.
జ.

14. 1 కొరింథి 11:1 చదువుము. క్రైస్తవులుగా, క్రీస్తు నియమములో జీవించుచున్నాము. అది లోబడియుండుటకు ఆజ్ఞల సముదాయము కాదుకానీ, ఒక వ్యక్తిని అనుసరించుచు జీవించుట. ఆ వ్యక్తి ఎవరు?
జ.

15. రోమా 8:3 చదువుము. ధర్మశాస్త్రము మనలను రక్షించలేదు. ఎందుకనగా ధర్మశాస్త్రము తప్పయినందున కాదు గాని, మనలోని బలహీనతలను బట్టి దానిని అనుసరింపలేకపోవుచున్నాము.
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మార్కు 2:16–17 – (16) పరిసయ్యులలోనున్న శాస్త్రులు ఆయన సుంకరులతోను పాపులతోను భుజించుట చూచి– ఆయన సుంకరులతోను పాపులతోను కలిసి భోజనము చేయుచున్నాడేమని ఆయన శిష్యులనడుగగా (17) యేసు ఆ మాట విని –రోగులకే గాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు; నేను పాపులను పిలువ వచ్చితినిగాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను.

రోమా 2:1 – కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరుత్తరుడవై యున్నావు. దేనివిషయములో ఎదుటి వానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని నీకు నీవే తీర్పు తీర్చుకొనుచున్నావు; ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయుచున్నావు కావా?

యాకోబు 2:10 – ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును;

గలతీ 3:10 – ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా– ధర్మశాస్త్రగ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

గలతీ 2:16 – మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననేగాని ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసమువలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచియున్నాము; ధర్మశాస్త్రసంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా.

రోమా 6:14 – మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.

యెహెజ్కేలు 18:20 – పాపము చేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుట– లేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును.

రోమా 4:6–8 – (6) ఆ ప్రకారమే క్రియలు లేకుండా దేవుడెవనిని నీతిమంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని దావీదుకూడా చెప్పుచున్నాడు. (7) ఎలాగనగా –తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. (8) ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడిన వాడు ధన్యుడు.

రోమా 5:1 – కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.

రోమా 5:9 – కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన– ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము.

రోమా 10:4 – విశ్వసించు ప్రతివానికి నీతికలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు.

1 కొరింథి 1:30–31 – (30) అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు. (31) –అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడియున్నది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను.

ఫిలిప్పీ 3:9 – క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసమూలమువలనైన నీతి అనగా విశ్వాసమునుబట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు అగపడు నిమిత్తమును......

1 కొరింథి 11:1 – నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి

రోమా 8:3 – శరీరమునను సరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్రసంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని .......

**జవాబులు**

1. మార్కు 2:16,17 చదువుము. యేసు ఎవరిని రక్షించుటకు వచ్చెను?
జ.పాపులను

2. రోమా 2:1 చదువుము. మనము ఇతరులకు తీర్పు తీర్చునప్పుడు, మనకు మనము ఏమి చేసుకొనుచున్నాము? ఎందుకు?
జ.మనకు మనమే తీర్పు తీర్చుకొనుచున్నాము. ఎందుకనగా మనము కూడా ఇతరులు చేసే తప్పులను చేయుచున్నాము

3. యాకోబు 2:10 చదువుము. మనము దేవుని ఆజ్ఞలలో ఎక్కువభాగము అనుసరించినా ఏదో చిన్న విషయములో తప్పిపోతే, మనము ఏ విషయములో అపరాధులగుదుము?

జ.అన్ని విషయములలో

4. గలతీ 3:10 చదువుము. ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులమగుటకు ధర్మశాస్త్రమును ఎంతవరకు పాటించవలెను? ఎంతకాలము పాటించవలెను? మన ప్రయత్నము వల్ల మనము ఎందుకు రక్షింపబడలేమో గ్రహించితిరా?
జ.అన్నియూ, ఎల్లప్పుడునూ ఒక దానిని కూడా విడచిపెట్టకుండా చేయవలెను.

5. గలతి 2:16; 1 కొరింథి 15:3–4 మరియు రోమా 4:25 చదువుము. నీతిమంతులముగా తీర్చబడుట దేవుడనుగ్రహించిన వరము అందునుబట్టి ఒకవ్యక్తి దేవునియెదుట యోగ్యతను సరియైన సంబంధమును కలిగియుండును. యేసుక్రీస్తు మరణపునరుత్థానము ద్వారా ఒక్కసారే సంపాదించి ఆయనయందు విశ్వాసముంచు పాపులకు నీతిని అనుగ్రహించెను. మానవుడు దేనిని బట్టి నీతిమంతుడుగా తీర్చబడలేదు?
జ.తన స్వంత క్రియలను
మానవుడు ఏ విధముగా రక్షింపబడును?
జ.క్రీస్తుయేసునందు విశ్వాసముంచుట ద్వారా
ధర్మశాస్త్రము మూలముగా ఎందరు నీతిమంతులుగా తీర్చబడెదరు?
జ.ఏ ఒక్కరూ కూడా నీతిమంతులుగా తీర్చబడరు.

6. రోమా 6:14 చదువుము. క్రైస్తవునిగా నీవు ప్రవర్తించుదానిక్రింద గీత గీయుము?
ఎ). ధర్మశాస్త్రమునకు లోనైనవారు బి). కృపకు లోనైనవారు
జ.కృపకు లోనైయున్నాము

7. యెహెజ్కేలు 18:20 చదువుము. ధర్మశాస్త్రమునకు లోనైనవారైతే మీ పాపములవలన మీకు కలిగే శిక్ష ఏమిటి?
జ.మరణము

8. రోమా 4:6–8 చదువుము. కృపచేత మీ పాపమునకు దేవుడు చేసిన మూడు విషయములు ఏమిటి?
జ.అతిక్రమములకు పరిహారము చేసెను, పాపములను క్షమించెను, మనలను నిర్దోషులుగా తీర్చెను.

9. రోమా 5:1 చదువుము. మనము నీతిమంతులుగా తీర్చబడియున్నాము గనుక మనకు కలుగు ప్రయోజనం ఏమిటి?
జ.దేవునితో సమాధానపరచబడియున్నాము, దేవుడు ఎన్నడునూ మనపై కోపగించుకొనడు

10. రోమా 5:9 చదువుము. యేసు రక్తముచేత రక్షింపబడినందున, దేనినుండి మనము తప్పించబడెదము?
జ.దేవుని ఉగ్రతనుండి, దేవుని కోపమునుండి, మన పాపములకు వచ్చు తీర్పునుండి

11. రోమా 10:4 చదువుము. విశ్వసించు ప్రతివానికి __________ కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు.
జ.నీతి

12. 1 కొరింథి 1:30 చదువుము. దేవుడు యేసుక్రీస్తును మనకు ______ మరియు ______ గా చేసెను.
జ.జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయూ మరియు విమోచనము

13. ఫిలిప్పీ 3:9 చదువుము. మీరు మోషే ధర్మశాస్త్రము ద్వారా మీ స్వంత _______ పొందుటకు ప్రయత్నించుచున్నారు.
జ.స్వనీతిని

14. 1 కొరింథి 11:1 చదువుము. క్రైస్తవులుగా, క్రీస్తు నియమములో జీవించుచున్నాము. అది లోబడియుండుటకు ఆజ్ఞల సముదాయము కాదుకానీ, ఒక వ్యక్తిని అనుసరించుచు జీవించుట. ఆ వ్యక్తి ఎవరు?
జ.యేసుక్రీస్తు

15. రోమా 8:3 చదువుము. ధర్మశాస్త్రము మనలను రక్షించలేదు. ఎందుకనగా ధర్మశాస్త్రము తప్పయినందున కాదు గాని, మనలోని బలహీనతలను బట్టి దానిని అనుసరింపలేకపోవుచున్నాము.
జ.శరీర

# భాగము – 3

## పాఠము – 9
# ధర్మశాస్త్రము ఆధీనంలో కాదు కృప ఆధీనంలోనే
డాన్ క్రో

గతరాత్రి నా స్వప్నములో ఒక స్త్రీ తాను చేసిన తప్పులన్నిటికి (తన పాపములకు) శిక్షింపబడుచుండెను. ఒక పురుషుడు ఆమె వెంట వెళ్లుచు ఆమె పొరపాటు చేసినప్పుడెల్లా చీదరించుకొనుచు, బెల్టు తీసి ఆమెను కొట్టుచుండెను. ఒక తప్పు పని చేసినను, తప్పు మాట పలికినను, అతడు ఆమెను శిక్షించుచుండెను, ఆమె కుంటుచు చిరునవ్వు మరియు మంచి తీరు కనబరచుటకు ప్రయత్నము చేయుచుండెను. అయినను తనను శ్రమపెట్టే పొరపాట్లు చేయుచుండెను. అవి పెద్ద విషయములు కాదు, చిన్న పొరపాట్లయినను ఆ పురుషుడు గమనించి ఆమెను కొట్టుచుండెను. పరిస్థితి నిరాశజనకంగా ఉండెను. ఆమె తనను బాధలో ఇరికించె తప్పులు చేయకుండా ఉండలేకపోయెను. ఆమె పట్ల నాకు బాధ కలిగినట్లు జ్ఞాపకమున్నది. ఎల్లప్పుడు కొట్టుచున్న ఆ నీచమైన పురుషునినుండి ఆమెను విడిపించాలని ఆశించాను. ఇంతలో నేను నిద్రనుండి మేల్కొన్నాను.

నేను, అనర్హమైన మనము సంపాదించలేని దేవుని కృపను గూర్చి దేవుని అనుగ్రహము మరియు శక్తిని గూర్చి ఆలోచించుట మొదలుపెట్టితిని. మన హృదయము కృపలో స్థిరపడినప్పుడు, ఇక మన క్రియలద్వారా మనము అంగీకరించబడవలెనని కోరము. మరియు మన స్వశక్తితో ఆయన ధర్మశాస్త్రమును నేరవేర్చుటకు ప్రయత్నము చేయము. ధర్మశాస్త్రము నెరవేర్చినందున వచ్చే దెబ్బలనుండి చివరకు మనము విడుదలపొందియున్నాము. మనము యేసు ద్వారా విడిపింపబడియున్నాము.

అనుగ్రహముగూర్చి ఆలోచించుము. దాని భావము ఒకరి అంగీకారము, నిర్వహణ లేక ఆశీర్వాదము. మీకు ఒకరి అనుగ్రహము అవసరమైనప్పుడు ఏమి చేస్తారు? వారు ఆమోదించువాటన్నిటిని చేయుదురు, వారు ఇష్టపడని వాటిలో దేనిని చేయకుండా జాగ్రత్తపడెదరు. ఆ విధంగా ప్రతినిత్యము సరియైన రీతిగా ప్రవర్తించుటకు ప్రయాసపడెదరు. దానిని జరిగించుట అసాధ్యము? ఆ ప్రయాసము ఆకర్షణ శక్తిని ధిక్కరించిన–ట్లుండును. కొంతవరకు దానిని జరిగించి తరువాత ఓడిపోవుదురు. అది మీ కంటే బలమైనది.

దీనిని నా స్వప్నములో చూచిన స్త్రీతో పోల్చిచూచితిని. నేను అన్ని సరిగా చేయుటకు ఎంతో ప్రయత్నించితిని, అయినను చిన్న విషయములలో ఓడిపోతిని. ఒక్కరోజైనా ఏ గందరగోళం లేకుండా ఉండగలిగే నేను ఎంతోకొంత సాధించగలను అనుకొన్నాను. గాని నా బలహీనతలు ఎల్లప్పుడు నన్ను అసంపూర్ణుడిగానే చేసాయి. నేను కేవలము నా పరలోకపు తండ్రిని నిరుత్సాహపరచడమే కాదు, నన్ను నేను నిందించుకొని, బాదేసుకోవాలని ఆలో–చించాను. నేను స్వయం అపజయమునొందిన వానిని. నేను నా సమర్థతాసమర్థతలపై నాదృష్టిని నిలిపియుంటిని. దేనికి పనికిరాని వానిగా ఒక స్థాయికి తగిన మంచి చేయలేని వానిగాను, నన్ను విడిపించువారొకరు అవసరమైన స్థితిలో ఉంటిని.

దేవుడు తన కనికరమును బట్టి తన సహాయమును పంపెను. ఆ సహాయకుని పేరే యేసు. మన స్వయం నుండి మరియు ధర్మశాస్త్రము నెరవేర్చలేకపోయినందున కలుగు మరణమునుండి విడి–ఎంచి, స్వతంత్రులనుగా చేసి ఆయనతో కూడా నిత్యజీవము కలిగియుండుటకు గాను యేసు మన శిక్షను తానే భరించెను. తండ్రియైన దేవుని యెదుట, ధర్మశాస్త్రము యొక్క విధులన్నిటికి సరిపడు యేసు నీతియను వరమును అనుగ్రహించెను. ఆయన తన మరణము, భూస్థాపనము మరియు పునరుత్థానము ద్వారా చేసిన కార్యమును బట్టి మనము దేవునితో సమాధానము కలిగియున్నాము. దేవునియొద్ద మనము సంపాదించలేని మరియు పొందే యోగ్యతలేని అనుగ్రహము కలిగియున్నాము. అదే కృప.

ఆయన మిమ్ములను ప్రేమించుచున్నందున దానిని చేసెనని ఎరిగి దానియందు విశ్వాసముంచుట ద్వారా మీ హృదయములు నిస్సందేహముగా స్థిరపడవలెను. యేసులో మనకు కావలసినంత సర్వసమృద్ధి అనుగ్రహింపబడియున్నదని ఏ అనుమానముగాని సందేహముగాని లేకుండా మీ హృదయమును ఆయన కృపలో దృఢముగాను, భద్రముగాను మరియు స్థిరముగాను నిలిపియుంచవలెను.

మనమింకను మన బలహీతలు, పొరపాట్లు మరియు పాపముపైన దృష్టినిలిపి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు యేసుపైపునకు చూడక ఉండినచో దేవునినుండి దేనినైనా పొందాలంటే మన హృదయములు భక్తిహీనముగాను బాధతోను ఉండును. మన హృదయముతో మనము ఆయన నీతి మరియు కృపను విశ్వసించగలము మరియు పొందుకొనగలము. మన హృదయములు సంపూర్ణముగా ఆయనకు చెందినవైయుండవలెను. అప్పుడే మనము సఫలులముగాను అంతరంగ విశ్రాంతితోను జీవించగలము.

నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము (సామెతలు 4:23).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. ఈ పాఠములో "కృప" ఎలా నిర్వహించబడెను?
జ.

2. మన హృదయము కృపతో కట్టబడినప్పుడు, మనయొక్క ____________ ద్వారా దేవుని అంగీకారము కొరకు ప్రయత్నించే అవసరము లేదు.
జ.

3. హెబ్రీ 10:14 చదువుము. డాన్ యొక్క పొరపాట్లు అతనిని అస్థిరునిగా చేసాయి. ఈ వచనం ప్రకారము మనము ఎలా స్థిరులము కాగలము?
జ.

4. రోమా 5:17 చదువుము. యేసు మనకు నీతి అను ______ ఇచ్చెను. దాని మూలముగా ధర్మశాస్త్రము నెరవేర్చే ప్రతి అవసరత తీర్చబడి, మనము తండ్రియైన దేవునియెదుట నీతిమంతులముగాను, పరిశుద్ధముగాను నిలబడగలము.
జ.

5. యెషయా 26:3 చదువుము. మన విశ్వాసమునకు కర్త, కొనసాగించువాడైన యేసు వైపు కాకుండా, మన పొరపాట్లు తప్పులపైపు చూచుట కొనసాగిస్తే మన హృదయములు బాధతో, శక్తిహీనముగా దేవునినుండి దేనిని పొందుకోలేనివిగా మారును. మన హృదయములను దేనిపై స్థిరపరచాలి?
జ.

6. ఎఫెసీ 3:17 చదువుము. మన హృదయములు ఆయనతో నిండియుండవలెను. మనము ఆ స్థితికి చేరినప్పుడు;
________________

7. రోమా 4:5 చదువుము. రక్షణ దేవుని ఉచితమైన కృపనా లేక మనము సంపాదించుకొనవలసిన జీతమా?
జ.

8. రోమా 5:17 చదువుము. నీతి (దేవుని యెదుట యధార్థముగా నిలువగలుగుట) ఒక బహుమానము దానిని పొందుటకు మనము కృషి చెయ్యాలా? బహుమానము ఎలా పొందగలము?
జ.

9. రోమా 6:23 చదువుము. ఈ వచనములో ఉన్న దేవుడు కృపద్వారా ఉచితముగా ఇచ్చిన బహుమానము ఏమిటి?
జ.

10. తీతు 3:5 చదువుము. మీ రక్షణకు మీ నీతిక్రియలు మరియు కార్యములు ఎంతవరకు ఉపయోగపడును?
జ.

11. రోమా 6:14 చదువుము. "దేవుని కృపలో ఉండుట" అను విషయమును మీ స్వంత మాటలలో వివరింపుము.
జ.

12. రోమా 11:6 చదువుము. దేవుని ఆశీర్వాదములు కృపచేత ఇవ్వబడినయెడల, అవి మనయొక్క ________ వల్ల ఇవ్వబడలేదు.
జ.

13. రోమా 3:24 చదువుము. ఈ వచనం యొక్క అర్థం మీ స్వంత మాటలలో వివరించుము?
జ.

14. ఎఫెసీ 1:17 చదువుము. మన పాపముల క్షమాపణ ________ బట్టి కలిగియున్నది.
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

హెబ్రీ 10:14 – ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడువారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

రోమా 5:17 – మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకనిద్వారానే యేలుదురు.

యెషయా 26:3 – ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు.

ఎఫెసీ 3:17 – క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యముచొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి...

రోమా 4:5 – పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది.

రోమా 6:23 – ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.

తీతు 3:5 – మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానముద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

రోమా 6:14 – మీరు కృపకేగాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.

రోమా 11:6 – అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు; కానియెడల కృప ఇకను కృప కాకపోవును.

రోమా 3:24 – కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనముద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.

ఎఫెసీ 1:7 – దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**జవాబులు**

1. ఈ పాఠములో "కృప" ఎలా నిర్వహించబడెను?
జ.మనము పొందలేని, మనకు అర్హతలేని వాటిని పొందుటకైన దేవుని అనుగ్రహము/సామర్థ్యము

2. మన హృదయము కృపతో కట్టబడినప్పుడు, మనయొక్క ____________ ద్వారా దేవుని అంగీకారము కొరకు ప్రయత్నించే అవసరము లేదు.
జ.క్రియల

3. హెబ్రీ 10:14 చదువుము. డాన్ యొక్క పొరపాట్లు అతనిని అస్థిరునిగా చేసాయి. ఈ వచనం ప్రకారము మనము ఎలా స్థిరులము కాగలము?
జ.యేసుక్రీస్తు యొక్క బహుమానము ద్వారా మనము ఎల్లప్పటికి సంపూర్ణులుగా చేయబడియున్నాము.

4. రోమా 5:17 చదువుము. యేసు మనకు నీతి అను ______ ఇచ్చెను. దాని మూలముగా ధర్మశాస్త్రము సెరపేర్చే ప్రతి అవసరత తీర్చబడి, మనము తండ్రియైన దేవునియెదుట నీతిమంతులముగాను, పరిశుద్ధముగాను నిలబ–డగలము.
జ.బహుమానము

5. యెషయా 26:3 చదువుము. మన విశ్వాసమునకు కర్త, కొనసాగించువాడైన యేసు పైపు కాకుండా, మన పొరపాట్లు తప్పులపైపు చూచుట కొనసాగిస్తే మన హృదయములు బాధతో, శక్తిహీనముగా దేవునినుండి దేనిని పొందుకోలేనివిగా మారును. మన హృదయములను దేనిపై స్థిరపరచాలి?
జ.మన హృదయములు దేవునిపై స్థిరపరచవలెను.

6. ఎఫెసీ 3:17 చదువుము. మన హృదయములు ఆయనతో నిండియుండవలెను. మనము ఆ స్థితికి చేరినప్పుడు; ______
జ.మనము పరిపూర్ణులుగా సమాధానముతో జీవించుదుము.

7. రోమా 4:5 చదువుము. రక్షణ దేవుని ఉచితమైన కృపనా లేక మనము సంపాదించుకొనవలసిన జీతమా?
జ.దేవుని కృపద్వారా పొందునది బహుమానము.

8. రోమా 5:17 చదువుము. నీతి (దేవుని యెదుట యధార్థముగా నిలువగలుగుట) ఒక బహుమానము దానిని పొందుటకు మనము కృషి చెయ్యాలా? బహుమానము ఎలా పొందగలము?
జ.లేదు, పనిచేయక కేవలము ఇవ్వబడిన దానిని పొందుకొనవలెను.

9. రోమా 6:23 చదువుము. ఈ వచనములో ఉన్న దేవుడు కృపద్వారా ఉచితముగా ఇచ్చిన బహుమానము ఏమిటి?
జ.నిత్యమరణమునకు బదులుగా నిత్యజీవము

10. తీతు 3:5 చదువుము. మీ రక్షణకు మీ నీతిక్రియలు మరియు కార్యములు ఎంతవరకు ఉపయోగపడును?
జ. ఉపయోగపడవు

11. రోమా 6:14 చదువుము. "దేవుని కృపలో ఉండుట" అను విషయమును మీ స్వంత మాటలలో వివరింపుము.
జ.మనము చేసే తప్పులకు, పాపములకు తగిన శిక్ష పొందక యేసుక్రీస్తుద్వారా దేవుడు ఇచ్చు మంచివాటిని పొందుకొనుచున్నాము. నీతి, అంగీకరింపబడుట, క్షమాపణ ఇవన్ని దేవుని కృపవలన స్వంతము చేయబడియున్నవి.

12. రోమా 11:6 చదువుము. దేవుని ఆశీర్వాదములు కృపచేత ఇవ్వబడినయెడల, అవి మనయొక్క ________ వల్ల ఇవ్వబడలేదు.
జ.క్రియల

13. రోమా 3:24 చదువుము. ఈ వచనం యొక్క అర్థం మీ స్వంత మాటలలో వివరించుము?
జ.యేసుక్రీస్తు సిలువపైన చేసిన రక్షణ కార్యమును బట్టి, దేవుని కృపను బట్టి విశ్వాసులమైన మనకు నీతి బహుమానముగా అనుగ్రహింపబడెను.

14. ఎఫెసీ 1:17 చదువుము. మన పాపముల క్షమాపణ ________ బట్టి కలిగియున్నది.
జ.దేవుని కృపామహదైశ్వర్యమును.

## భాగము – 3

## పాఠము – 10

# పాపగ్రహణ శక్తి ఇకను ఉండదు

**డాన్ క్రో**

ఒకరోజు మధ్యము సేవించిన వ్యక్తి తన వాహనమును తప్పు మార్గములో నడుపుకుంటూ వెళ్లి ఇంకొక వాహనముతో ఢీ కొన్నాడు. ఆ ప్రమాధములో 18 సంవత్సముల వయస్సుగల బాలిక మరణించింది. ఆమె కుటుంబీకులు అతనిపై దావా వేసి 1.5 మిలియన్ డాలర్లు వాజ్యములో గెలుపొందారు.

ఆ కుటుంబీకులు అంతపెద్ద మొత్తము తీసుకొనే బదులు 936 డాలర్లతో సరిపుచ్చుకొన్నారు. కారణము ఆ వ్యక్తి తాను చేసిన దానిని జ్ఞాపకముంచుకొనునట్లు ఒక ప్రత్యేకమైన పద్దతిలో అనగా వారమునకు ఒక డాలర్ చొప్పున మరణించిన అమ్మాయి పేరున చెక్కు వ్రాసి ఆ కుటుంబమునకు పంపునట్లు ఒప్పందము చేసుకొన్నారు. 1.5 మిలియన్ డాలర్లకు బదులు 936 డాలర్లు చాలా మంచి బేరమే అని మీరనుకొనవచ్చును. మొదట్లో వారమునకు ఒక డాలరు సులభమనిపించింది, గాని కొంతకాలానికి తననుబట్టి మరణించిన అమ్మాయి పేరుతో చెక్ వ్రాయుట అతని తలంపులపై ప్రబలమైయుండెను. ప్రతివారము అతడు ఆ అమ్మాయిని చంపినందుకు ఆలోచించుచు కృంగిపోవుచుండెను.

కొన్ని సంవత్సరముల తరువాత అతడు చెల్లించుట మానివేసెను. ఆ కుటుంబీకులు అతనిని మళ్లీ న్యాయస్థానమునకు తీసుకొని వెళ్లి డబ్బు తిరిగి చెల్లించుటకు ఆదేశించిరి. ఆరు, ఏడు సంవత్సరముల మధ్య కాలములో నాలుగు లేక ఐదు మారులు చెక్ పంపించుట ఆపివేసినందున ప్రతిసారి న్యాయస్థానము నుండి తిరిగి చెల్లించుటకు ఆదేశింపబడెను.

ఈ కుటుంబీకుడు అతనిమీద కోపముగా లేమని, అతడు చేసినదానిని జ్ఞాపకము చేయనాశించుచున్నామని చెప్పిరి.

దీనిని బట్టి మీరు ఆలోచిస్తే ఆ కుటుంబీకులు, డబ్బు చెల్లిస్తున్న వ్యక్తి అందరూ బంధకములో ఉన్నారు. ప్రతివారము చెక్ అందుకొన్నప్పుడు వారికి కలిగిన నష్టమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుచు, కుమార్తె మరణమును విస్మరించలేకపోయిరి.

ఇప్పుడు అ వ్యక్తి తనను న్యాయస్థానమునకు తీసుకొని వెళ్లిన కుటుంబముపై "కౄరమైన, అసాధారణమైన శిక్ష" అనే దావా వేసెను, "ఇది నన్ను చంపేస్తుంది! నా జీవితమును నాశనము చేయుచున్నది! గతమును వెనుకకు త్రోసివేసి జీవితమును కొనసాగించలేకపోవుచున్నాను" అని చెప్పెను.

ఈ కథ వెలుగులో చూస్తే నేను కలుసుకొన్న క్రైస్తవులనేకులు ఆ విధమైన తీర్పునే అనుభవించుచున్నారు. "యేసు మొత్తము విలువ చెల్లించెను" అని వారికి చెప్పబడింది, అయినను ప్రతివారము వారు మతసంబందమైన పనులను చేయనిచో దేవుడు వారిని అంగీకరించడు అని అనుకొందురు.

### శిష్యత్వపు ప్రశ్నలు

1. ఆ వ్యక్తి పరిహారము చెల్లించే సమయములో ఆ కుటుంబముతో ఎటువంటి సంబంధము కలిగియుండగలడు?
జ.

2. హెబ్రీ 10:1 చదువుము. ధర్మశాస్త్రము చేయలేకపోయినది ఏమిటి?
జ.

3. హెబ్రీ 10:1 చదువుము. పాతనిబంధన బలులు మనకు సంపూర్ణసిద్ధి కలుగజేయలేవను భావము ఈ వచనము ఏ విధముగా తెలుపుచున్నది?
జ.

4. హెబ్రీ 10:2 చదువుము. పాపమును వాస్తవముగా నిర్వహించగల బలి యుండినయెడల అది ఆరాధికులకు ఏమి చేయును?
జ.

5. త్రాగిన వ్యక్తి ఏమి చేయుటకు బలవంతపెట్టబడెను?
జ.

6. హెబ్రీ 10:14 చదువుము. దేవుడు తన ప్రజలను __________ ద్వారా స్థిరులను చేయును. ఎ. మంచి క్రియలు బి. సంఘమునకు వెళ్లటం సి. పది ఆజ్ఞలు నెరవేర్చుట ద్వారా డి .యేసు బలిగా అర్పింపబడుట
జ.

7. హెబ్రీ 10:14 చదువుము. యేసుయొక్క బలియాగం ఎంతవరకు విశ్వాసిని సంపూర్ణులనుగా చేయును (విశ్వాసముద్వారా అంగీకరించునది)?
ఎ. వారు తిరిగి పాపం చేసే వరకు బి. వారి పూర్వ పాపాలు మాత్రమే సి. శాశ్వతముగా
జ.

8. ఆదికాండము 20:1–18 చదువుము. ఈ కథలో ఉదహరింపబడిన ఇరువురు వ్యక్తులు ఎవరు?
జ.

9. ఆదికాండము 20:2,5 చదువుము. రెండవ వ్యక్తిని అబద్ధమాడి మోసగించిన వ్యక్తి ఎవరు?
జ.

10. ఆదికాండము 20:7 చదువుము. అబ్రహాము చేసిన దానిని దేవుడెంతమాత్రం అంగీకరించడని నేనెరుగుదును. దేవుడెవరి పక్షము వహించెను? అబ్రహామునా, అబీమెలెకునా? ఎందుకు? ఆదికాండము 15:1,18 మరియు యాకోబు 2:23 చదువుము
జ.

11. ఆదికాండము 20:7,17,18 చదువుము. అబ్రహాము అపరాధి అయినప్పటికినీ ఎవరు ఎవరికొరకు ప్రార్థించాలని దేవుడు సెలవిచ్చెను?
ఎ. అబ్రహాము అబీమెలెకు కొరకు బి. అబీమెలెకు అబ్రహాము కొరకు సి. ఇద్దరు ఒకరినొకరికొరకు
జ.

12. రోమా 8:31 చదువుము. మనము కొన్నిసార్లు విఫలమైనా మన పక్షాన ఎవరుంటారు?
జ.

13. రోమా 4:8 చదువుము. మనము పొరపాట్లు చేసినా, దేవుడు ఏమి చేయునని చెప్పెను?
జ.

14. హెబ్రీ 8:12, 13 చదువుము. క్రొత్తనిబంధనలో, దేవుడు ఏమి చేయునని వగ్దానము చేసెను?
జ.

15. ఎఫెసీ 2:5,8,9 చదువుము. మనము ఏవిధముగా రక్షింపబడితిమి?
జ.

16. తీతు 3:5 చదువుము. మనము ఏ విధముగా రక్షింపబడలేదు? ఏవిధముగా రక్షింపబడ్డాము?
జ.

17. ఎఫెసి 1:6 చదువుము. మనలను రక్షించినందుకు నిత్యమంతయు దేవుని స్తుతింతుము. ఆయన మనలను తన ________ ప్రియునియందు __________ చేసారు (యేసుక్రీస్తులో)
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

హెబ్రీ 10:1 – ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలులు ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు అ యాజకులు ఏటేట ఎడతెగకుండా అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయ నేరవు.

హెబ్రీ 10:2 – అలాగు చేయగలిగినయెడల సేవించువారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా.

హెబ్రీ 10:14 – ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధపరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

ఆది 20:1–18 – (1) అక్కడనుండి అబ్రహాము దక్షిణ దేశమునకు తర్లిపోయి కాదేషుకును షూరుకును మధ్యప్రదేశములో నివసించి గెరారులో కొన్నాళ్లు ఉండెను. (2) అప్పుడు అబ్రహాము తన భార్యయైన శారనుగూర్చి –ఈమె నా చెల్లెలని చెప్పెను గనుక గెరారు రాజైన అబీమెలెకు శారాను పిలిపించి తన యింట చేర్చుకొనెను. (3) అయినను రాత్రివేళ దేవుడు స్వప్నమందు అబీమెలెకునొద్దకు వచ్చి –నీవు నీ యింట చేర్చుకొనిన స్త్రీ ఒక పురుషుని భార్య గనుక ఆమె నిమిత్తము నీవు చచ్చినవాడవు సుమా అని చెప్పెను. (4) అయితే అబీమెలెకు ఆమెతో పోలేదు గనుక అతడు–ప్రభువా ఇట్టి నీతిగల జనమును హతము చేయుదువా? (5) –ఈమె నా చెల్లెలని అతడు నాతో చెప్పలేదా? మరియు ఆమెకూడా –అతడు నా అన్న అనెను. నేను చేతులతో ఏ దోషము చేయక యధార్థహృదయముతో ఈ పని చేసితిననెను. (6) అందుకు దేవుడు –అవును, నీవు యధార్థహృదయముతో దీని చేసితివని నేనెరుగుదును; మరియు నీవు నాకు విరోధముగా పాపము చేయకుండా నేను నిను అడ్డగించితిని; అందుకే నేను నిన్ను ఆమెను ముట్టనియ్యలేదు. (7) కాబట్టి ఆ మనుష్యుని భార్యను తిరిగి అతని కప్పగింపుము; అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును, నీవు బ్రదుకుదువు. నీవు ఆమెను అతని కప్పగించనియెడల నీవును నీవారందరును నిశ్చయముగా చచ్చెదరని తెలుసుకొనుమని స్వప్నమందు అతనితో చెప్పెను. (8) తెల్లవారినప్పుడు అబీమెలెకు లేచి తన సేవకులందరిని పిలిపించి ఈ సంగతులన్నియు వారికి వినిపించినప్పుడు ఆ మనుష్యులు మిగుల భయపడిరి. (9) అబీమెలెకు అబ్రహామును పిలిపించి –నీవు మాకు చేసిన పనియేమిటి? నీవు నా మీదికిని నా రాజ్యము మీదికిని మహాపాతకము తెప్పించునట్లు నేను నీ యెడల చేసిన పాపమేమిటి? చేయరానికార్యములు నాకు చేసితివని అతనితో చెప్పెను. (10) మరియు అబీమెలెకు –నీవేమి చూచి ఈ కార్యము చేసితివని అబ్రహాము నడుగగా (11) అబ్రహాము –ఈ స్థలమందు దేవుని భయము ఏమాత్రమును లేదు గనుక నా భార్య నిమిత్తము నన్ను చంపుదురనుకొని చేసితిరి. (12) అంతేకాక –ఆమె నా చెల్లెలనుమాట నిజమే; ఆమె నా తండ్రి కుమార్తెగాని నా తల్లి కుమార్తె కాదు; ఆమె నాకు భార్యయైనది. (13) దేవుడు నన్ను నా తండ్రి యిల్లు విడిచి దేశాంతరము పోవునట్లు చేసినప్పుడు నేను ఆమెను చూచి–మనము పోవు ప్రతిస్థలమందు –ఇతడు నా సహోదరుడని నన్నుగూర్చి చెప్పుము; నీవు నాకు చేయవలసిన ఉపకారమిదేయని చెప్పితిననెను. (14) అబీమెలెకు గొఱ్ఱెలను గొడ్లను దాసదాసీ జనులను రప్పించి, అబ్రహాముకిచ్చి అతని భార్యయైన శారాను అతనికి తిరిగి అప్పగించెను. (15) అప్పుడు అబీమెలెకు –ఇదిగో నా దేశము నీ యెదుట నున్నది. నీకిష్టమైన స్థలమందు కాపురముండుమనెను. (16) మరియు అతడు శారాతో –ఇదిగో నీ అన్నకు నేను వెయ్యి రూపాయలిచ్చియున్నాను. ఇది నీ యొద్దనున్న వారందరి దృష్టికి ప్రాయశ్చిత్తముగా నుండుటకై యిది నీ పక్షముగా ఇచ్చియున్నాను. ఈ విషయమంతటిలో నీకు న్యాయము తీరిపోయినదనెను. (17) అబ్రహాము దేవుని ప్రార్థింపగా దేవుడు అబీమెలెకును అతని భార్యను అతని దాసీలను బాగుచేసెను; వారు

పిల్లలుకనిరి. (18) ఏలయనగా అబ్రహాము భార్యయైన శారాను బట్టి దేవుడు అబీమెలెకు ఇంటిలో ప్రతిగర్భమును మూసియుండెను.

ఆది 20:2,5 (2)అప్పుడు అబ్రహాము తన భార్యయైన శారనుగూర్చి –ఈమె నా చెల్లెలని చెప్పెను గనుక గెరారు రాజైన అబీమెలెకు శారాను పిలిపించి తన యింట చేర్చుకొనెను. (5)–ఈమె నా చెల్లెలని అతడు నాతో చెప్పలేదా? మరియు ఆమెకూడా –అతడు నా అన్న అనెను. నేను చేతులతో ఏ దోషము చేయక యధార్థహృదయముతో ఈ పని చేసితిననెను.

ఆది 20:7 – కాబట్టి ఆ మనుష్యుని భార్యను తిరిగి అతని కప్పగింపుము; అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును, నీవు బ్రదుకుదువు. నీవు ఆమెను అతని కప్పగించనియెడల నీవును నీవారందరును నిశ్చయముగా చచ్చెదరని తెలుసుకొనుమని స్వప్నమందు అతనితో చెప్పెను.

ఆది 15:1,18 – (1) ఇవి జరిగిన తరువాత యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి –అబ్రామా, భయపడకుము; నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను. (18) ఆ దినమందే యెహోవా– ఐగుప్తు నది మొదలుకొని గొప్పనదియైన యూఫ్రటీసు నదివరకు ఈ దేశమును, అనగా....

యాకోబు 2:23 – కాబట్టి –అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను అను లేఖనము నెరవే– ఏర్చబడెను. మరియు దేవుని స్నేహితుడని అతనికి పేరుకలిగెను.

అది 20:7,17,18 – (7) కాబట్టి ఆ మనుష్యుని భార్యను తిరిగి అతని కప్పగింపుము; అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును, నీవు బ్రదుకుదువు. నీవు ఆమెను అతని కప్పగించనియెడల నీవును నీవారందరును నిశ్చయముగా చచ్చెదరని తెలుసుకొనుమని స్వప్నమందు అతనితో చెప్పెను. (17) అబ్రహాము దేవుని ప్రార్థింపగా దేవుడు అబీమెలెకును అతని భార్యను అతని దాసీలను బాగుచేసెను; వారు పిల్లలుకనిరి. (18) ఏలయనగా అబ్రహాము భార్యయైన శారాను బట్టి దేవుడు అబీమెలెకు ఇంటిలో ప్రతిగర్భమును మూసియుండెను.

రోమా 8:31 – ఇట్లుండగా ఏమందుము? దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు?

రోమా 4:8 – ప్రభువుచేత నిర్దోషి అని ఎంచబడినవాడు ధన్యుడు.

హెబ్రీ 8:12,13 – (12) నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. (13) ఆయన క్రొత్తనిబంధన అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది.

ఎఫెసీ 2:5,8,9 – (5) మనము మన అపరాధములచేత చచ్చినవారమైయుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడా బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు. (8) మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. (9) అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

తీతు 3:5 – మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

ఎఫెసి 1:6 – ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

## జవాబులు

1. ఆ వ్యక్తి పరిహారము చెల్లించే సమయములో ఆ కుటుంబముతో ఎటువంటి సంబంధము కలిగియుండగలడు?
జ.క్షమాపణ పొందలేక, పోరాటము, నిరసనతో కూడిన సంబంధము కలిగియుండెను.

2. హెబ్రీ 10:1 చదువుము. ధర్మశాస్త్రము చేయలేకపోయినది ఏమిటి?
జ.ఆరాధికులను సంపూర్ణులుగా చేయలేకపోయెను. (ఎటువంటి కొరత లేక తప్పులేని విధముగా)

3. హెబ్రీ 10:1 చదువుము. పాతనిబంధన బలులు మనకు సంపూర్ణసిద్ధి కలుగజేయలేవను భావము ఈ వచనము ఏ విధముగా తెలుపుచున్నది?
జ.పాతనిబంధన బలులు అనుదినము, వారము, మాసము చెల్లిస్తూనే ఉండేవారు. దీని భావము ఏమనగా అటువంటి బలులు నిరంతరము పాపపరిహారము చేయలేకపోయెను.

4. హెబ్రీ 10:2 చదువుము. పాపమును వాస్తవముగా నిర్వహించగల బలి యుండినయెడల అది ఆరాధికులకు ఏమి చేయును?
జ.పాపమును గూర్చిన జ్ఞప్తిని తీసివేయును

5. త్రాగిన వ్యక్తి ఏమి చేయుటకు బలవంతపెట్టబడెను?
జ.అతడు చేసిన పాపమును ఎల్లప్పుడు చేసుకొనే స్థితి

6. హెబ్రీ 10:14 చదువుము. దేవుడు తన ప్రజలను __________ ద్వారా స్థిరులను చేయును.
ఎ. మంచి క్రియలు బి. సంఘమునకు వెళ్లటం సి. పది ఆజ్ఞలు నెరవేర్చుట ద్వారా
డి. యేసు బలిగా అర్పింపబడుట
జ.డి. యేసు బలిగా అర్పింపబడుట

7. హెబ్రీ 10:14 చదువుము. యేసుయొక్క బలియాగం ఎంతవరకు విశ్వాసిని సంపూర్ణులనుగా చేయును (విశ్వాసముద్వారా అంగీకరించునది)?
ఎ. వారు తిరిగి పాపం చేసే వరకు బి. వారి పూర్వ పాపాలు మాత్రమే సి. శాశ్వతముగా
జ.సి. శాశ్వతముగా

8. ఆదికాండము 20:1–18 చదువుము. ఈ కథలో ఉదహరింపబడిన ఇరువురు వ్యక్తులు ఎవరు?
జ.అబ్రహాము, అబీమెలెకు

9. ఆదికాండము 20:2,5 చదువుము. రెండవ వ్యక్తిని అబద్ధమాడి మోసగించిన వ్యక్తి ఎవరు?
జ.అబ్రహాము

10. ఆదికాండము 20:7 చదువుము. అబ్రహాము చేసిన దానిని దేవుడెంతమాత్రం అంగీకరించడని నేనెరుగుదును. దేవుడెవరి పక్షము వహించెను? అబ్రహామునా, అబీమెలెకునా? ఎందుకు? ఆదికాండము 15:1,18 మరియు యాకోబు 2:23 చదువుము
జ.అబ్రహాము పక్షము వహించెను. ఎందుకనగా అతడు దేవునితో నిబంధన కలిగియుండెను.

11. ఆదికాండము 20:7,17,18 చదువుము. అబ్రహాము అపరాధి అయినప్పటికినీ ఎవరు ఎవరికొరకు ప్రార్థించాలని

దేవుడు సెలవిచ్చెను?
ఎ. అబ్రహాము అబీమెలెకు కొరకు బి. అబీమెలెకు అబ్రహాము కొరకు సి.
ఇద్దరు ఒకరినొకరికొరకు
జ.ఎ. అబ్రహాము అబీమెలెకు కొరకు

12. రోమా 8:31 చదువుము. మనము కొన్నిసార్లు విఫలమైనా మన పక్షాన ఎవరుంటారు?
జ.దేవుడు (యేసుక్రీస్తు)

13. రోమా 4:8 చదువుము. మనము పొరపాట్లు చేసినా, దేవుడు ఏమి చేయునని చెప్పెను?
జ.దోషిగా ఎంచడు

14. హెబ్రీ 8:12, 13 చదువుము. క్రొత్తనిబంధనలో, దేవుడు ఏమి చేయునని వగ్దానము చేసెను?
జ.ఇకను ఎన్నడునూ మన పాపములను జ్ఞాపకము చేసికొనని వాగ్దానము చేసెను.

15. ఎఫెసీ 2:5,8,9 చదువుము. మనము ఏవిధముగా రక్షింపబడితిమి?
జ.కృపచేత విశ్వాసము ద్వారా

16. తీతు 3:5 చదువుము. మనము ఏ విధముగా రక్షింపబడలేదు? ఏవిధముగా రక్షింపబడ్డాము?
జ.క్రియల మూలమున కాక, కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానముద్వారా
బ
17. ఎఫెసి 1:6 చదువుము. మనలను రక్షించినందుకు నిత్యమంతయు దేవుని స్తుతింతుము. ఆయన మనలను తన ________ ప్రియునియందు __________ చేసారు (యేసుక్రీస్తులో)
జ.కృపద్వారా, అంగీకరించెను.

# భాగము – 3

## పాఠము – 11

# నేను ప్రేమింపబడుచున్నాను, నేను అందమైనదానను

**డాన్ క్రో**

ఒకరోజు మైఖేల్ తన సహవిద్యార్థులగురించి చాలా అంతరంగికమైన సమాచారమును నాకు చెప్పాలని నా కార్యాలయమునకు వచ్చాడు. బైబిల్ కళాశాలయందలి ఒకానొక తరగతియందు నేను బోధించుచుండగా, పెట్రిషియా తాను వ్రాసుకొనే నోట్ బుక్ యందు ఏదో వ్రాయుచుండినట్లుగా అనిపించింది, అమె నోట్ బుక్ యందు ఈ వాంగ్మూలములు ఉండినవి. "నేను ప్రేమింపబడుతున్నాను, నేను అందమైనదానను". పెట్రిషియా ఎల్లప్పుడు ఇతరుల దృష్టిని తనపైపునకు మరల్చుకొనే విధముగా వస్త్రధారణ చేసుకొనే విధమైన వ్యక్తి. నిజానికి పెట్రిషియా ఈ పదములద్వారా వ్యక్తీకరించనుద్దేశించినదేమనగా వాస్తవానికి ఆమె ప్రేమింపబడుచున్నట్లు లేదా అందమైన దానను అనే అనుభూతిని పొందుటలేదు. అయితే ఆమె తిరస్కరించబడుచున్నట్లుగా మరియు ప్రేమించబడకుండా ఉన-ట్లుగా అనుభూతి చెందియుండెను.

మనుష్యులందరు ఒకే విధమైన ప్రాథమిక అవసరతలు కలిగియున్నట్లుగానే –ప్రేమించబ-డుటకు, అంగీకరించబడుటకు మరియు గొప్పగా ఎంచబడుటకు స్వయం విలువలు కలిగియున్నవారమైయున్నావ ఎని మరియు దేవునియెదుట యధార్థముగా ఉన్నామని తెలిసికొనుటకు తపన కలిగినవారైయుంటారు. మతము అధికభాగము మనము ప్రేమించబడడం లేదని, విలువైన వారము కాదని మరియు అంగీకరింపబడ్డవారము కాదనే అనుభూతిని పొందేలా చేస్తుంది. విశ్వాసులుగా మనం ఆత్మీయత యందు నిలకడగా ఉన్నామనే భావనలతో ఉన్న క్షణమందే మనకు విరోధముగా సాతాను అపరాధభావము కలిగించి తప్పులను ఎత్తిచూపి ఖండించుటపై గొప్ప పట్టుగలవాడై వాటిని మనపైకి ప్రయోగిస్తాడు.

ఇప్పుడొక ప్రశ్న: మీలో ఎంతమంది మొట్టమొదటి సారిగా యేసుప్రభువుయొద్దకు వచ్చినప్పుడు ఆయన మిమ్మును ప్రేమించుచున్నాడని చెప్పుట మాత్రమే కాకుండా, ఆయనను అంగీకరించుటవల్ల ఆయన మీకు సంపూర్ణమైన నీతియైయున్నాడని చెప్పబడియున్నారు? వాస్తవానికి ఆయన మీకు సమకూర్చు నీతి ఎప్పటికినీ అవసరమైయుండు, సమస్తమునకు చాలిన నీతియైయుండును. ("–అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతిని పరిశుద్ధతయు విమోచనమునాయెను." 1 కొరింథి 1:31). సువార్త యొక్క శుభవర్తమానము ఇదే. "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది. ఎందుకనిక –నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబ-డిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబ-డుచున్నది." (రోమా 1:16–17). "పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది." (రోమా 4:5). విశ్వాసమునందు విశ్వాసముంచుటకొరకో లేదా వ్యర్థమైన వాటికొరకు విశ్వాసముంచుట కొరకో దేవుడు మనలను పిలువలేదు కానీ, విశ్వాస్యత, నమ్మకత్వము గలవారమై ఆయనపై ఆధారపడి విశ్వసించుట కొరకు పిలిచాడు.

దేవుడు ఈ పాటికే మనలను ప్రేమించియున్నదానికన్నా అధికముగా మనలను ఆయన ప్రేమింపజాలడు. ఆయన ప్రేమయైయున్నాడు (1 యోహాను 4:8). అయితే మీరు దానిని అధికముగా పొందగలరు, అధికముగా అనుభూతి చెందగలరు మరియు అధికముగా అనుభవింపగలరు. మీరు అధికముగా విశ్వసిస్తారో అంత అధికముగా ఆయనను మీరు ప్రేమించుచున్నట్లు కనుగొనగలరు. లేఖనము చెప్పునదేమనగా "ఆయనే మొదట

మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" 1 యోహాను 4:19. దీనిని గూర్చి ఆలోచించుడి. దీనిని నమ్మండి, దీనిసే పొందుకోండి!

## శిష్యత్వపు ప్రశ్నలు

1. రోమా 8:38,39 ప్రకారము అపోస్తలుడైన పౌలు దేనిని నమ్మాడు?
జ.

2. నేను బైబిల్ కళాశాలలో ఉన్నప్పుడు మా లెక్చరర్ ఇలా నోట్స్ ఇచ్చారు. "నీతిమంతులుగా తీర్చుట న్యాయసంబంధమైన క్రియ. ఆయనను నమ్మిన వారిని నీతిమంతులుగా చేయుట కాదు, నీతిమంతులుగా తీర్చును". నేను వ్యక్తిగతముగా వాక్యము చదివి, నీతిమంతులుగా తీర్చబడుట దేవుని నీతి దానమైయున్నది, అది నన్ను దేవుని దృష్టిలో నీతిమంతునిగా నిలుపునని ఒప్పింపబడితిని. రోమా 5:19 చదువుము. యేసుక్రీస్తు విధేయత ద్వారా (ధర్మశాస్త్రము నెరవేర్చునిమిత్తము సిలువకు వెళ్లెను) అనేకులు;
ఎ. నీతిమంతులుగా తీర్చబడిరి
బి. నీతిమంతులుగా ఆలోచించబడ్డారు
సి. నీతిమంతులుగా తయారుచేయబడ్డారు
జ.

3. 2 కొరింథి 5:21 చదువుము. దేవుడు పాపము ఎరుగని ఆయనను (యేసుక్రీస్తును) మనకొరకు పాపముగా చేసినందున మనం–
జ.

4. కొలస్సీ 1:21,22 చదువుము. యేసుక్రీస్తు లోకమునకు వచ్చి మన పాపములకొరకు చనిపోయెను. దీనివలన మనము దేవుని సన్నిధిలో నిలువబడి పరిశుద్ధులముగా, నిందారహితులముగా, నిరపరాధులుగా ఎవరిదృష్టిలో ఉందుము.
ఎ. మీ భాగస్వామి దృష్టిలో
బి. మీ స్నేహితుల దృష్టిలో
సి. దేవుని దృష్టిలో
జ.

5. ఎఫెసీ 1:6 చదువుము. మనము నిత్యత్వము అంతటిలో దేవుని స్తుతిస్తాము. ఎందుకనగా ఆయన మనలను ––––––––––– చేసెను.
జ.

6. హెబ్రీ 10:14 చదువుము. యేసుక్రీస్తుద్వారా మరియు ఆయన సిలువలో చేసిన బలియాగముద్వారా ఎంతవరకు మనము సంపూర్ణులము?
ఎ. మరలా పాపము చేసేవరకు
బి. సంఘానికి వెళ్లేవరకు
సి. శాశ్వతముగా
జ.

7. హెబ్రీ 10:15–17 చదువుము. క్రొత్తనిబంధనలో దేవుడు మన పాపములను ఎప్పుడు జ్ఞాపకము చేసుకుంటానని వాగ్దానం చేసెను?
ఎ. పాపము చేసే ప్రతి సమయములో
బి. దశమభాగం ఇవ్వనప్పుడు
సి. ఎన్నటికినీ జ్ఞాపకము చేసికొనడు.
జ.

8. రోమా 6:1–2 చదువుము. మన పాపము కన్నను దేవుని కృప గొప్పదని కనుపరుచుటకు మనము పాపములో కొనసాగాలా?
జ.

9. హెబ్రీ 9:12 చదువుము. ఏవిధమైన విడుదల యేసు మనకొరకు సంపాదించెను? (పాపదండన నుండి విడుదల చేసినది)
ఎ. తాత్కాలికమైనది
బి. పాక్షికమైన
సి. శాశ్వతమైన
జ.

10. రోమా 8:33 చదువుము. దేవుని చేత ఎన్నుకోబడిన వానిపై విరోధముగా అధికారము చేయగల వారిసెవరినైనా ఒకరిని తెలుపండి.
జ.

11. రోమా 8:34 చదువుము. దేవుని ప్రజలపై నేరము మోపగలవారి పేరు తెలుపుము?
జ.

12. రోమా 8:35 చదువుము. దేవుని ప్రేమనుండి ఒక క్రైస్తవుని ఎడబాపగలవాడెవడు?
జ.

13. రోమా 8:31 చదువుము. ఈ పాఠముయొక్క సారాంశం ఏమిటి?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

రోమా 8:38,39 – (38) మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తైనను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను.

రోమా 5:19 – ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.

2 కొరింథీ 5:21 – ఎందుకనగా మనమాయనయందు దేవునినీతియగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

కొలస్సీ 1:21,22 – (21) మరియు గతకాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్ క్రియలవలన మీ మనస్సులో విరోధభావము గలవారునై యుండిన మిమ్మును కూడా (22) తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను.

ఎఫెసీ 1:6 – తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయా సంకల్పము చొప్పున, మనము తనయెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

హెబ్రీ 10:14 – ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధపరచబడువారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

హెబ్రీ 10:15–17 – (15) ఈ విషయమై పరిశుద్ధాత్మ కూడా మనకు సాక్ష్యమిచ్చుచున్నాడు. (16) ఎలాగనగా –ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే–నా ధర్మవిధులను వారి హృదయమునందుంచి వారి మనస్సుమీద వాటిని వ్రాయుదును అని చెప్పిన తరువాత (17) –వారి పాపమును వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు.

రోమా 6:1,2 – (1) అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? (2) అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?

హెబ్రీ 9:12 – మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను.

రోమా 8:33 – దేవుని చేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే;

రోమా 8:34 – శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే; అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడా చేయువాడును ఆయనే

రోమా 8:35 – క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరువైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?

రోమా 8:31 – ఇట్లుండగా ఏమందుము? దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు?

## జవాబులు

1. రోమా 8:38,39 ప్రకారము అపోస్తలుడైన పౌలు దేనిని నమ్మాడు?
జ.దేవుని ప్రేమనుండి మనలను ఏది యెడబాపనేరదు, మరణమైనను, జీవమైనను, దేవదూతలైనను, ప్రధానులైనను, ఉన్నవియైనను, రాబోవునవైననూ, అధికారులైనను, ఎత్తయినను, లోతైనను, సృష్టింపబడిన మరియేదైనను మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి యెడబాపనేరవని రూఢిగా నమ్మెను.

2. నేను బైబిల్ కళాశాలలో ఉన్నప్పుడు మా లెక్చరర్ ఇలా నోట్స్ ఇచ్చారు. "నీతిమంతులుగా తీర్చుట న్యాయసంబంధమైన క్రియ. ఆయనను నమ్మిన వారిని నీతిమంతులుగా చేయుట కాదు, నీతిమంతులుగా తీర్చును". నేను వ్యక్తిగతముగా వాక్యము చదివి, నీతిమంతులుగా తీర్చబడుట దేవుని నీతి దానమైయున్నది, అది నన్ను దేవుని దృష్టిలో నీతిమంతునిగా నిలుపునని ఒప్పింపబడితిని. రోమా 5:19 చదువుము. యేసుక్రీస్తు విధేయత ద్వారా (ధర్మశాస్త్రము నెరవేర్చునిమిత్తము సిలువకు వెళ్లెను) అనేకులు;
ఎ. నీతిమంతులుగా తీర్చబడిరి
బి. నీతిమంతులుగా ఆలోచించబడ్డారు
సి. నీతిమంతులుగా తయారుచేయబడ్డారు
జ.ఎ. నీతిమంతులుగా తీర్చిరి.

3. 2 కొరింథీ 5:21 చదువుము. దేవుడు పాపము ఎరుగని ఆయనను (యేసుక్రీస్తును) మనకొరకు పాపముగా చేసినందున మనం–

జ.దేవుడు పాపము యెరుగని యేసును మనకొరకు పాపముగా చేసినందున ఆయనయందు మనలను నీతిగా చేసెను.

4. కొలస్సీ 1:21,22 చదువుము. యేసుక్రీస్తు లోకమునకు వచ్చి మన పాపములకొరకు చనిపోయెను. దీనివలన మనము దేవుని సన్నిధిలో నిలువబడి పరిశుద్ధులముగా, నిందారహితులముగా, నిరపరాధులుగా ఎవరిదృష్టిలో ఉందుము.

ఎ. మీ భాగస్వామి దృష్టిలో
బి. మీ స్నేహితుల దృష్టిలో
సి. దేవుని దృష్టిలో
జ.సి. దేవుని దృష్టిలో

5. ఎఫెసీ 1:6 చదువుము. మనము నిత్యత్వము అంతటిలో దేవుని స్తుతిస్తాము. ఎందుకనగా ఆయన మనలను __________ చేసెను.
జ.ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

6. హెబ్రీ 10:14 చదువుము. యేసుక్రీస్తుద్వారా మరియు ఆయన సిలువలో చేసిన బలియాగముద్వారా ఎంతవరకు మనము సంపూర్ణులము?
ఎ. మరలా పాపము చేసేవరకు
బి. సంఘానికి వెళ్లేవరకు
సి. శాశ్వతముగా
జ.సి. శాశ్వతముగా

7. హెబ్రీ 10:15–17 చదువుము. క్రొత్తనిబంధనలో దేవుడు మన పాపములను ఎప్పుడు జ్ఞాపకము చేసుకుంటానని వాగ్దానం చేసెను?
ఎ. పాపము చేసే ప్రతి సమయములో
బి. దశమభాగం ఇవ్వనప్పుడు
సి. ఎన్నటికినీ జ్ఞాపకము చేసికొనడు.
జ.సి. ఎన్నటికినీ జ్ఞాపకము చేసికొనడు

8. రోమా 6:1–2 చదువుము. మన పాపము కన్నను దేవుని కృప గొప్పదని కనుపరుచుటకు మనము పాపములో కొనసాగాలా?
జ.లేదు

9. హెబ్రీ 9:12 చదువుము. ఏవిధమైన విడుదల యేసు మనకొరకు సంపాదించెను? (పాపదండన నుండి విడుదల చేసినది)
ఎ. తాత్కాలికమైనది
బి. పాక్షికమైన
సి. శాశ్వతమైన
జ. సి. శాశ్వతమైన

10. రోమా 8:33 చదువుము. దేవుని చేత ఎన్నుకోబడిన వానిపై విరోధముగా అధికారము చేయగల వారిసెవరినైనా ఒకరిని తెలుపండి.
జ.ఎవరు లేరు

11. రోమా 8:34 చదువుము. దేవుని ప్రజలపై నేరము మోపగలవారి పేరు తెలుపుము?
జ.ఎవరు లేరు

12. రోమా 8:35 చదువుము. దేవుని ప్రేమనుండి ఒక క్రైస్తవుని ఎడబాపగలవాడెవడు?
ఎవరు లేరు

13. రోమా 8:31 చదువుము. ఈ పాఠముయొక్క సారాంశం ఏమిటి?
జ.దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధి ఎవరు.

# భాగము – 3

## పాఠము – 12

# రక్షణయొక్క ఫలము (భాగము – 1)

**డాన్ క్రో**

విశ్వాసముంచుట అను ఒక పర్యాయపు క్రియ అది కొనసాగింపకపోయినట్లయితే అది "కాపాడబగలదా? అది ఆగిపోతుందా మరియు వాగ్దానము పొందుకోగలదా? అబ్రహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా యెంచబడెను (ఆది 15:6). ఒకవేళ అబ్రహాము విశ్వాసము నిలిచిపోయియుంటే (ఆగిపోయిఉంటే) అతనికి నీతి ఎంచబడకుండా ఆగిపోయేదా?

లేఖనములద్వారా "విశ్వాసముంచుట" అనునది మొదలగునప్పుడే సంపూర్ణముగా ఒక్కసారి మాత్రమే కనబరచు క్రియ అని మనకు తెలియుచున్నది (తద్ధర్మార్థక కాలపు క్రియారూపము) అయితే అది క్రైస్తవ జీవితమునందు కొనసాగించబడునదిగా గ్రీకు భాషలోని వర్తమానకాలపు రూపమై బహిర్గతపరచబడుచున్నది. ఇవ్వబడిన ఆజ్ఞలు వర్తమానకాలపు క్రియారూపములో ఉండి, కొనసాగింపబడవలసినవిగా లేక మరలా అన్వయింపజేయవలసినవిగా ఉద్దేశింపబడినవి. వర్తమాన క్రియారూపములగు ఉపయోగించునప్పుడు బైబిల్ చదువుచున్న పాఠకులకు మనము ఇ క్రింది పదములనుగాని పదబంధములను గాని అందజేయగలిగినట్లయితే అతడు లేక ఆమె బైబిల్ వాక్యభాగముల విషయములో భావర్థములను అధికముగా గ్రహింపజేయగలవారమౌతాము. ఆపదములు ఏవనగా: పునశ్చరణ అనగా ఒకసారి చేసిన దానిని తిరిగి మరల మరల చేయుట, నిలకడగా, కొనసాగించుచు, అలవాటుగా చేయుట, ఒక అలవాటు లేదా జీవన విధానములుగా, నిరాటంకముగా.

ఈ క్రింది వాక్యభాగములద్వారా గ్రీకు వర్తమానకాలపు క్రియా రూపము ఏవిధముగా వాటిని మార్పు చెందించుచున్నదో గమనించండి.

యోహాను 3:16 "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు (వర్తమాన కాల క్రియారూపము: విశ్వసించువాడు మరియు విశ్వాసమును కొనసాగించువాడు) ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడినవారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు (వర్తమానకాల క్రియారూపము: ప్రత్యేకింపబడినవారినిగానే కొనసాగించుచు ఒక్క అర్పణచేత సంపూర్ణులనుగా సదాకాలము చేసెను. న్యూ కింగ్ జేమ్స్ పాఠాంతరమునందు "పరిశుద్ధపరచబడుచు", నూతన అంతర్జాతీయ పాఠాంతరము (ఎన్ఐవి) నందు "పరిశుద్ధులుగా చేయబడుచు" అని చెప్పబడినది (హెబ్రీ 10:14).

దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన భీజము నిలుచును (వర్తమానకాల క్రియారూపము: దేవుని భీజము నిలుచును మరియు నిలుచుచు కొనసాగును) గనుక వాడు పాపము చేయడు (వర్తమాన కాల క్రియారూపము: అనగా పాపమును తన జీవన విధానముగా కలిగి, పశ్చాత్తాపము నొందని హృదయమును ప్రదర్శించుచు కొనసాగడు). వాడు దేవుని మూలముగా పుటినవాడు (వర్తమాన కాల క్రియారూపము: తన జీవన విధానములాగా లేక నిరంతరాయముగా) (1 యోహాను 3:9) గనుక పాపము చేయజాలడు.

కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది (వర్తమానకాల క్రియారూపము: అనగా మారుమనస్సుపొంది మరియు మారుమనస్సు పొందుటకును సందర్భానుగుణంగా అవసరతను బట్టి తరచుగా కొనసాగించుచు) సువార్తను నమ్ముడని (వర్తమానకాల క్రియారూపము: అనగా

నమ్మి మరియు నమ్మకమును కొనసాగించుచు) చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు గలిలయకు వచ్చెను (మార్కు 1:15).

నా మాటవిని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు (వర్తమానకాల క్రియారూపము: విశ్వాసముంచువాడు మరియు విశ్వాసమును కొనసాగించువాడు) నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సుపొందు (వర్తమానకాల క్రియారూపము: మారుమనస్సు పొంది మారుమనస్సు పొందుటకు కొనసాగించువాడు) (లూకా 15:7) ఒక్క పాపి విషయమై పరలోకముందు ఎక్కువ సంతోషము కలుగును.

ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని (వర్తమానకాల క్రియారూపము: మారుమనస్సు పొంది కొనసాగింపవలెనని) మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు (వర్తమానకాల క్రియారూపము: ఆజ్ఞాపించుచు, ఆజ్ఞను కొనసాగించుచున్నాడు) (అపోస్త 17:30).

విశ్వసించువాడే (వర్తమాన కాలక్రియారూపము: విశ్వసించి విశ్వాసముంచుటను కొనసాగించువాడు) నిత్యజీవము గలవాడు (యోహాను 6:47).

పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి (వర్తమాన కాల క్రియారూపము: విస్వాసముంచువానికి, విశ్వాసముంచుటకును కొనసాగించువానికి) వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది. (రోమా 4:5).

మొదట దమస్కులోని వారికిని, యెరూషలేములోని యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారుమనస్సు పొంది (వర్తమానకాల క్రియారూపము: మారుమనస్సునందు కొనసాగువారికి) దేవునితట్టు తిరిగి (వర్తమానకాల క్రియ క్రియారూపము: దేవుని తట్టు తిరుగుటను కొనసాగించువారు) మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని (వర్తమాన కాల క్రియారూపము: మారుమనస్సుకు తగిన క్రియలు లేక పనులను చేయుట కొనసాగించవలెనని) ప్రకటించుచుంటిని (అపోస్త 26:20).

ముగింపు: వర్తమాన కాల క్రియారూపము లేఖనములయందు వందలాది పర్యాయములు ఉపయోగింపబడినది. ఈ అంశమునకు సంబంధించిన ప్రతిలేఖనమును ఎత్తి చూపుట నా ఉద్దేశ్యము కాదు. విశ్వాసమును కాపాడుకొనుట అనునది కొనసాగింపబడవలసిన సత్యమైయుండి భిన్నమైన దృక్పథములనుండి వచ్చిన ఆర్మేనియనిజమ్ మరియు కాల్వినిజమ్ ల ద్వారా బోధింపబడినదైయున్నది.

కాల్వినిజమ్ అనునది నిత్యత్వపు సంరక్షణను విశ్వసించు ప్రజల సమూహమైయుండి, యధార్థపరులైన విశ్వాసులు తొట్రిల్లవచ్చు లేదా పడిపోవచ్చు అయినప్పటికినీ వారు క్రైస్తవ విశ్వాసమునండు భద్రపరచబడుతారు (1 కొరింథి 1:8) అని బోధించును. ఎవరైతే నిత్యత్వ సంరక్షణను విశ్వసిస్తారో వారు నిజమైన క్రైస్తవులు పాపము విషయములో మృతిని అనుభవించినందున ఇకమీదట అందులో కొనసాగరు అని కూడా నమ్ముతారు (రోమా 6:1–3). ఎవరైతే కొంతకాలము తరువాత క్రీస్తునుండి పూర్తిగా తొలగిపోతారో వారు తిరిగి జన్మించలేదని వారే తెలియజేస్తున్నారని అంటారు (1 యోహాను 2:19).

ఆర్మేనియన్ దేవశాస్త్రము యధార్థవంతులైన విశ్వాసులు క్రైస్తవ విశ్వాసమునుండి పడిపోయే అవకాశమున్నదని బోధిస్తుంది. ఎవరైతే పడిపోతారో వారు తమ రక్షణను కోల్పోయి నష్టపోతారని వారు సాధారణముగా నమ్మి బోధిస్తారు. వారి వ్యవస్థయందు క్రైస్తవులుగా పిలువబడువారు (నామకార్థక్రైస్తవులు) తిరుగుబాటు చేస్తూ పాపపు తలంపులతో జీవితము కొనసాగించుచు మారుమనస్సుకు తగిన ఫలము ఫలించనివారికి స్థానములు కల్పించదు.

అపోస్థలుడైన యోహాను "మనము పాపములేని వారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు" 1 యోహాను 1:8) అని చెప్పాడు. అయితే "దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు; (1 యోహాను3:9) అని

కూడా చెప్పాడు. ఇక్కడ ఒక విరుద్ధభావమున్నది. అయితే లేఖనమునందు పరస్పర వైరుధ్యము లేదు. క్రైస్తవులందరు పాపము చేస్తారు (1 యోహాను 1:8) అయితే క్రైస్తవులందరు లోబడుతారు కూడా (1 యోహాను 2:3). పాపము మరియు శరీరాశలు క్రైస్తవులలో ఇంకా ఉన్నాయి. అయితే పాపము వారి యజమాని కాజాలదు లేదా విశదమైన లక్షణముగా ఉండదు (1 యోహాను 3:9). నిజమైన మారుమనస్సు మరియు విశ్వాసమునకు మానసిక పరివర్తన, హృదయపరివర్తన, దిశాపరివర్తన అను వాటిలో, సంపూర్ణతను కలిగియుండకపోయినా అవసరమైయున్నాయి (అపోస్త 26:18; 1 యోహాను 1:8). "ఫలము" అనునది ఇంకనూ యథార్థత మరియు నిష్కలంకమునకు పరీక్షయైయున్నది. విశ్వాసమనునది స్థిరమైన అలౌకిక దోషారోపణయైయుండి నిజమైన విశ్వాసియొక్క ప్రవర్తనను మరియు క్రియలతో కూడిన ఫలితములపై ప్రభుత్వము చేయునదైయుండును. ఇది హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలోని 11 వ అధ్యాయమునుండి ఉదాహరణగా తీసుకొనబడి సంబంధిత క్రియలయందు ఫలితములను కలిగించునవి చూపబడినది. మరోవిధంగా చెప్పాలంటే మనము ఏమి విశ్వసిస్తామో అదే మన క్రియలరూపములో బయలుపడుతుంది. యాకోబు పత్రిక "అయితే ఒకడు –నీకు విశ్వాసమున్నది, నాకు క్రియలున్నవి: క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు కనుపరచుము, నేను నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనపరతునని చెపును" (యాకోబు 2:18) తెలుపుతున్నది.

అపోస్తలులు క్రియలగురించి వ్యతిరేకార్థముతో మాటలాడినప్పుడు వారు "ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను" ఎత్తి చూపు వారైయుండిరి. అనగా ఒకడు రక్షింపబడుటకు లేక రక్షణను సంపాదించుకొనుటకు చేయు పనులు.

లేఖనములు ఏవైతే సత్ క్రియలు లేదా విశ్వాసక్రియలు అని చెప్పుచున్నవో అవి రక్షణయొక్క ఫలములను గూర్చికూడా చెప్పుచున్నాయి. అవి విశ్వాసము మరియు మారుమనస్సునుండి కలిగిన ఫలములు (అపోస్త 26:20; మత్తయి 3:7–10; 1 థెస్స 1:3; యాకోబు 2:14–16) ఇవి రక్షణయొక్క ఋజువు కనబరచుచున్నాయి. మారుమనస్సు మరియు విశ్వాసముల మధ్యగల ఐక్యతను గూర్చి తెలుపబడినదేమనగా అవి రెండుకూడా ఒకే ఫలము లేదా ఋజువులను కలిగియున్నవి: సత్ క్రియలు. మనము సత్ క్రియలద్వారా రక్షింపబడలేదు అయితే మనము సత్ క్రియలకొరకు రక్షింపబడ్డాము. (ద్వారా మరియు కొరకుల మధ్యగల వ్యత్యాసమును గమనించుటకు ఎఫెసీ 2:8–10వ వచనములను పరిశీలించండి) క్రియలు విశ్వాసముయొక్క యథార్థతలకు పరీక్షయైయున్నది. మరియు కృప తుదకు ఒకని జీవితమందును మరియు క్రియలయందును మార్పు కలిగించనిదైయుండినయెడల అది నిజముగా దేవుని కృపగా ఎంచబడదు (తీతు 2:11–12). నిజమైన విశ్వాసులు వారి ఫలములద్వారా తెలిసికొనబడుదురని యేసు బోధించాడు (మత్తయి 25:34–40; యోహాను 13:35; మత్తయి 7:16–20; యోహాను 14:23; అపోస్త 26:20; మత్తయి 3:8; రోమా 2:6–11; యాకోబు 2:14–18; 1 యోహాను 3:10).

## శిష్యత్వపు ప్రశ్నలు

1. వర్తమానకాలమునకు సంబంధించిన ఆజ్ఞలలోఎప్పుడు నిలిచియుండాలి?
జ.

2. యోహాను 3:16 చదువుము. గ్రీకు భాషలో వర్తమానకాలమునకు వర్తించుఈ వచనము ఏమి చెప్పుచున్నది?
జ.

3. 1 యోహాను 3:9 చదువుము. దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు దీని అర్థం ఏమిటి?
జ.

4. లూకా 15:7 చదువుము. ఒక పాపి విషయం పరలోకంతో సంతోషం ఉండును, అది
జ.

5. అపోస్త 17:30 చదువుము. దేవుడు ప్రతిచోటా అందరికి ఏమి చేయవలెనని ఆజ్ఞాపించుచున్నాడు.
జ.

6. అపోస్త 26:20 చదువుము. ఈ వచనం ఏమి చెప్పుంది?
జ.

7. 1 యోహాను 2:3 చదువుము. ఆయనను ఎరిగియుండటం ఎలా తెలియపరచబడెను?
జ.

8. యాకోబు 2:18 చదువుము. క్రియలు లేకుండా నీ విశ్వాసమును కనపరుచుము. (చేయుటకు సాధ్యము కానిది) నేను నా క్రియలచేత నేను నా విశ్వాసము నీకు కనపరతును.
జ.

9. 1 థెస్స 1:3 చదువుము. క్రియలు విశ్వాసంనుండి బయలుదేరి ఏ విధముగా వివరింపబడుచున్నవి?
జ.

10. గలతీ 2:16, 21 చదువుము. ధర్మశాస్త్రం యొక్క క్రియలు రక్షణ పొందుకోవడానికి ప్రజలు చేసినా వారు రక్షణను లేదా _________ పొందలేరు (21వ.) అవి రక్షించలేవు? వాటికాశక్తి లేదు.
జ.

11. రోమా 2:7–10 చదువుము. ఈ వచనములు ఎట్టి ఫలం కలిగిన రెండు వర్గాల ప్రజలను సూచిస్తున్నాయి?
జ.

## ప్రశ్నలతో కూడిన లేఖనములు

యోహాను 3:16 – దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

1 యోహాను 3:9 – దేవునిమూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు.

లూకా 15:7 – అటువలే మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.

అపోస్త 17:30 – ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు.

అపోస్త 26:20 – మొదట దమస్కులోనివారికిని, యెరూషలేములోను యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారుమనస్సు పొంది, దేవునితట్టు తిరిగి మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని.

1 యోహాను 2:3 – మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము.

యాకోబు 2:18 – అయితే ఒకడు –నీకు విశ్వాసమున్నది, నాకు క్రియలున్నవి; క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు కనపరచుము, నేను నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనుపరతునని చెప్పును.

1 థెస్స 1:3 –విశ్వాసముతో కూడిన మీ పనిని, ప్రేమతో కూడిన మీ ప్రయాసమును మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవునియెదుట మానక జ్ఞాపకము చేసుకొనుచున్నాము.

గలతీ 2:16, 21 – (16) – మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసమువలననే గాని ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందని విశ్వాసమువలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచియున్నాము. ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా. (21) నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతి ధర్మశాస్త్రమువలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ ప్రయోజనమే.

రోమా 2:7–10 – (7) సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును. (8) అయితే భేదములు పుట్టించి, సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి (9) దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కార్యము చేయు ప్రతిమనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసుదేశస్థునికికూడ, శ్రమయు వేదనయు కలుగును. (10) సత్ క్రియ చేయు ప్రతివానికి, మొదట యూదునికి గ్రీసుదేశస్థునికికూడ, మహిమయు ఘనతయు సమాధానమును కలుగును.

## జవాబులు

1. వర్తమానకాలమునకు సంబంధించిన ఆజ్ఞలలోఎప్పుడు నిలిచియుండాలి?
జ.ఎల్లప్పుడును కొనసాగించాలి

2. యోహాను 3:16 చదువుము. గ్రీకు భాషలో వర్తమానకాలమునకు వర్తించుఈ వచనము ఏమి చెప్పుచున్నది?
జ. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచుప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. విశ్వాసముంచుట (విశ్వాసములో కొనసాగుట)

3. 1 యోహాను 3:9 చదువుము. దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు దీని అర్థం ఏమిటి?
జ.దేవుని మూలముగా పుట్టినవాడు మార్పు చెందని హృదయము కనుపరచుచు పాపములో నిలిచియుండడు లేక పాపము చేయడు.

4. లూకా 15:7 చదువుము. ఒక పాపి విషయం పరలోకంతో సంతోషం ఉండును, అది
జ. మారుమనస్సు పొంది మారుమనస్సులో కొనసాగుటవలన

5. అపోస్త 17:30 చదువుము. దేవుడు ప్రతిచోటా అందరికి ఏమి చేయవలెనని ఆజ్ఞాపించుచున్నాడు.
జ.మారుమనస్సు పొందవలెనని మారు మనస్సుతో ఎప్పటికి కొనసాగవలెనని

6. అపోస్త 26:20 చదువుము. ఈ వచనం ఏమి చెప్పుంది?
జ.మొదట దమస్కులోనివారికిని, యెరూషలేములోను యూదయదేశమంతటకు, తరువాత అన్యజనులకును, మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని.

7. 1 యోహాను 2:3 చదువుము. ఆయనను ఎరిగియుండటం ఎలా తెలియపరచబడెను?
జ.మనమాయన ఆజ్ఞలను గైకొనుట వలన

8. యాకోబు 2:18 చదువుము. క్రియలు లేకుండా నీ విశ్వాసమును కనపరుచుము. (చేయుటకు సాధ్యము కానిది) నేను నా క్రియలచేత నేను నా విశ్వాసము నీకు కనపరతును.
జ.క్రియలచేత, మనము చేయువాటిని బట్టి విశ్వాసము బయలుపడును

9. 1 థెస్స 1:3 చదువుము. క్రియలు విశ్వాసంనుండి బయలుదేరి ఏ విధముగా వివరింపబడుచున్నవి?
జ.విశ్వాసముయొక్క క్రియలు

10. గలతీ 2:16, 21 చదువుము. ధర్మశాస్త్రం యొక్క క్రియలు రక్షణ పొందుకోవడానికి ప్రజలు చేసినా వారు రక్షణను లేదా _________ పొందలేరు (21వ.) అవి రక్షించలేవు? వాటికాశక్తి లేదు.
జ.నీతి

11. రోమా 2:7–10 చదువుము. ఈ వచనములు ఎట్టి ఫలం కలిగిన రెండు వర్గాల ప్రజలను సూచిస్తున్నాయి?
జ.విశ్వాసులు అవిశ్వాసులు

# భాగము - 3

## పాఠము - 13

# రక్షణయొక్క ఫలము (భాగము-2)

డాన్ క్రో

ఈ లేఖనము గమనించండి: "దీనినిబట్టి దేవునిపిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు." (1 యోహాను 3:10). ఇది "మన–లను మనమీ ఈ విధంగా కాపాడుకోగలమని" చెప్పుట లేదు. "దీనిని బట్టి దేవుని పిల్లలెవరో మనకు తేటపడును" అని చెప్పుచున్నది (1 యోహాను 3:10).

యేసు ప్రభువు ఈ విధంగా చెప్పాడు "కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలిసికొందురు." (మత్తయి 7:20)

లేఖనములయందు రక్షణను గూర్చి దేవుడు రెండు విధములుగా సెలవిచ్చుచున్నాడు: (1) విశ్వాసముంచుట ద్వారా కృపచేత రక్షణ (ఎఫెసీ 2:8–9). (2) రక్షింపబడిన ప్రతివ్యక్తి చేయు సత్ క్రియలలెక్క చొప్పున (ఎఫెసీ 2:10). విశ్వాసియొక్క ఫలమును గూర్చి మాటలాడుటకు మనమెందుకు భయమునొందుచున్నాము? అలాంటి విషయము పట్ల బైబిల్ సిగ్గుపడి పోవడం లేదు. దేవుని రాజ్యమునందు దేవుని పరిపాలనలో మనము ఎవరమో మనకు ఈ విధంగా తేటపడును.

3. మనము ఆయన ఆజ్ఞలకు లోబడుటవలన మనము ఆయనను ఎరిగియున్నామని తెలిసికొనగలము.

4. "నేను ఆయనను ఎరుగుదును" అని ఆయన చెప్పుకొనువాడు ఆయన ఆజ్ఞలను నెరవేర్చక పోవుట వలన అబద్ధికుడు మరియు వానిలో సత్యముండదు.

5. ఆయన వాక్యమును ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ పరిపూర్ణమగును; దీనిని బట్టి మనము ఆయన యందు ఉన్నామని తెలియును (1 యోహాను 2:3–5).

ఆయన నీతిమంతుడని మీరు ఎరిగియున్నయెడల నీతిని జరిగించుప్రతివాడును ఆయన మూలమున పుట్టియున్నాడని యెరుగుదురు (1 యోహాను 2:29). (దేవునియొక్క మరియు క్రీస్తుయొక్క స్వభావము నీతియైయున్నదని మరియు నీతిని జరిగించు ప్రతివాడును ఆయన స్వభావమునందు పాలిభాగస్థులైయున్నారను ఋజువు చూపుచున్నాడు అని యోహాను చెప్పుచున్నరీతిగా ఆయన మూలమున జన్మించియున్నారను భావమును కల్పించుటలేదా?)

6. అయితే ఆయన మన పాపములను తీసివేయువాడుగా ప్రత్యక్షపరచబడెనని మీరు ఎరుగుదురు. మరియు ఆయనయందు ఏ పాపమును లేదు.

ఆయనయందు జీవించువాడెవడును పాపము చేయడు (గ్రీకు భాషయందు వర్తమానకాల క్రియారూపము; ఇది కొనసాగించబడెడు లేదా అలవాటు చొప్పున చేయు క్రియను సూచించుచున్నది. బైబిల్ ను చదువుచున్న పాఠకునకు పునశ్చరణ అనగా ఒకసారి చేసిన దానిని మరల చేయుట, కొనసాగించుట, నిరంతరాయముగా కొనసాగించుట, ఒక జీవనశైలిగా చేయుట మొదలగు పదములను మనము సమకూర్చినయెడల ఆ వాక్య భాగపు భావార్థములను అధికముగా గ్రహింపగలవానిగా చేయవచ్చును) పాపమునందు నిలిచియుండువాడెవడును ఆయన చూచినవాడు కాదు మరియు ఆయనను ఎరిగిన వాడు కాడు.

7. చిన్న పిల్లలారా, ఎవడును మిమ్మును త్రోవతప్పించకుండునట్లు చూచుకొనుడి. ఎవడైతే తాను నీతిమంతుడైయున్న విధముగా నీతి న్యాయములననుసరించి నడుచుకొనుచు (వర్తమానకాల క్రియారూపము: మరల మరల చేయుచు, తిరిగి ప్రారంభించుచు కొనసాగించువాడు).

8. పాపము చేయువాడెవడో (వర్తమానకాల క్రియారూపము: అలవాటుగా చేయుట లేక ఒక జీవనశైలిగా కొనసాగించుట ఎందుకనగా అదే వాని భావము గనుక) వాడు అపవాది సంబంధి, ఎందుకనగా అపవాది మొదటినుండి పాపము చేయుచుసేయున్నాడు. అపవాది క్రియలను లయపరచుటకొరకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.

9. దేవుని మూలముగా పుట్టిన వాడెవడును పాపమునందు నిలిచియుండడు (వర్తమానకాల క్రియారూపము: అనగా అతని జీవనశైలిలాగా, మారుమనస్సుపొందని హృదయమును కనబరచుచు) ఎందుకనగా దేవుని భీజము వానియందు నిలుచును; అతడు పాపమును చేయజాలడు (వర్తమానకాల క్రియారూపము: నిరంతరాయముగా), ఎందుకనగా వాడు దేవుని మూలముగా పుట్టినవాడు.

10 దీనిని బట్టి మనకు దేవుని పిల్లలెవరో మరియు అపవాది సంబంధులెవరో తేటపడును. న్యాయమైనదానిని చేయనివాడెవడో (వర్తమానకాల క్రియారూపము) వాడు దేవుని కుమారుడు కాడు; అటువలనే తన సహోదరుని ప్రేమింపనివాడు (వర్తమానకాల క్రియారూపము) ఆయన సంబంధికాడు (1 యోహాను 3:5–10). (దీనిని బట్టి దేవుని పిల్లలెవరో మరియు అపవాది సంబంధులెవరో మనకు తేటపడుచున్నది" అని యోహాను చెప్పుచున్నాడు. నీతిని మరియు ప్రేమను అనుసరించి ఎవరు నడుచుకొనరో వారియందు దేవుని స్వభావము లేదని కనబరచుకొనుచున్నారు. క్రొత్తగా జన్మించినట్లుగా తెలుపు ఋజువు ముఖ్యమైనది కాదా?).

మనము మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని మనమెరుగుదుము, ఎందుకనగా మనము మన సహోదరులను ప్రేమించుచున్నాము గనుక, తన సహోదరుని ప్రేమించని వాడెవడో వాడు మరణమునందు నిలిచియున్నాడు (1 యోహాను 3:14).

మనము దేవుని సంబంధులము; దేవుని ఎరిగినవాడు మనమాట వినును. (అపోస్తలులు) అయితే దేవుని సంబంధికానివాడు మనమాట వినడు. (అపోస్తలులు) ఇందువలన మనము సత్యస్వరూపియైన ఆత్మ (ఆత్మ), భ్రమపరచు ఆత్మ ఏదో తెలిసికొనుచున్నాము (1 యోహాను 4:6).

దేవుడు ప్రేమాస్వరూపి. ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు (1 యోహాను 4:8) (ప్రేమ దేవుని స్వభావమైయున్నది, విశ్వాసియొక్క గురుతు కూడా ప్రేమయే).

మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా (వర్తమాన కాల క్రియారూపము: మనము ఆయనను ప్రేమించుచుండుట వలన) దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని (వర్తమాన కాల క్రియారూపము: కొనసాగించుచుయుండిన యెడల) దాని వలననే యెరుగుదుము (1 యోహాను 5:2).

దేవుని మూలముగా పుట్టియున్న వాడెవడును పాపము చేయడని యెరుగుదుము. (వర్తమానకాల క్రియారూపము: జీవనశైలిలాగా, మారుమనస్సు నొందని హృదయమును కనబరచుచు) దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రము చేసికొనును (కింగ్ జేమ్స్ పాఠాంతరమునందు తనను తాను భద్రము చేసికొనును –వర్తమాన కాల క్రియారూపము: భద్రము చేసికొనుటకును కొనసాగించును) గనుక దుష్టుడు వాని ముట్టడు.

మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టుని యందునదనియు ఎరుగుదుము (1 యోహాను 5:18–19).

అపోస్తలుడైన యోహాను ఎందుకు ఈ విషయములన్నియు మనతో పంచుకొనియున్నాడు? "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను (1 యోహాను 5:13).

ముగింపు: నీతి, పరిశుద్ధత, ప్రేమ దేవుని ఆత్మ యొక్క ఫలములైయుండి క్రొత్తగా జన్మించియున్నారనుటకు గురుతులైయున్నవి. భక్తిహీనమైన జీవన విధానము కలిగియుండుట వలన మీకు మీరుగా ఆయనకు సంబంధించిన వారని విశ్వసించుట లేదు. మనస్సాక్షి ఖండించును మరియు దేవుని యెడల విశ్వాసము లేకుండును. మన పిలుపును, ఎన్నికను నిశ్చయము చేసికొనుమని అపోస్తలుడైన పేతురు మనకు బుద్ధి చెప్పుచున్నాడు (2 పేతురు 1:10) అనగా మనము నిజముగా మహిమకరమైన సువార్తకు సంబంధించిన వారమై ఆయనదైన జీవన శైలి ద్వారా ఆయనకు సంబంధించిన వారమైయున్నామని మన హృదయములకు భరోసా కల్పించుచున్నాడు. "మనము ఈ విధముగా రక్షింపబడ్డాము" అని చెప్పలేదు. "దీనిని బట్టి మనము ఏవిధముగా ఆయనకు సంబంధించిన వారమో తెలిసికొనగలమని" చెప్పుచున్నాము

## శిష్యత్వపు ప్రశ్నలు

1. అపోస్త 8:13,18–22 చదువుము. 1 యోహాను ఫలములను గురించి మాట్లాడియున్నది. నిజమైన విశ్వాసియొక్క గురుతు ఇవి అన్నియు హృదయమునుండి వచ్చు కార్యములు. ఒక విశ్వాసియొక్క హృదయము సరియైనదిగా లేకపోతే (సీమోను హృదయమువలె) వారు ఏమి చేయవలెను?
జ.

2. 2 పేతురు 1:5:11 చదువుము. ఒక వ్యక్తిని దేవుడు పిలిచి ఏర్పరచి ఉన్నాడనుటకు ఎటువంటి గుర్తు లేక చిహ్నాము కనిపించును?
జ.

3. మత్తయి 25:34–40 చదువుము. ఈ లేఖనముల ప్రకారము విశ్వాసియొక్క గుణములు ఏ విధముగా బయలుపడును?
జ.

4. యోహాను 13:35 చదువుము. యేసుక్రీస్తు శిష్యులని దేనివలన గుర్తింపబడుదురు?
జ.

5. మత్తయి 7:21–23 చదువుము. దేవుని రాజ్యములోనుండి ఈ వ్యక్తులు ఎందుకు దూరముగా పెళ్లియున్నారు?
జ.

6. యోహాను 14:23 చదువుము. ఒక వ్యక్తి యేసుక్రీస్తుని ప్రేమిస్తే వారేమి చేయుదురు?
జ.

7. అపోస్త 26:20 చదువుము. ఈ వచనమేమి చెప్పుచున్నది?
జ.

8. యాకోబు 2:17 చదువుము. ని విశ్వాసము మంచి క్రియలను చేయనిచో, లేక క్రియలవలన తెలియబడనిచో నీ విశ్వాసము ఏ రకమైనది?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

అపోస్త 8:13, 18–22 – (13) అప్పుడు సీమోనుకూడా నమ్మి బాప్తిస్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచక క్రియలను గొప్ప అద్భుతములను జరుగుట చూచి విభ్రాంతినొందెను. (18) అపోస్తలులు చేతులుంచుటవలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి (19) వారియెదుట ద్రవ్యము పెట్టి –నేనెవనిమీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను. (20) అందుకు పేతురు–నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరమును సంపాదించుకొందువని తలంచుకొనినందున నీ పెండి నీతోకూడా నశించును గాక. (21) నీ హృదయమ దేవునియెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. (22)

కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సునొంది ప్రభువును వేడుకొనుము; ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడును;

2 పేతురు 1:5–11 – (5) ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణ జాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, (6) జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, (7) భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు దయను అమర్చుకొనుడి (8) ఇవి మీరు కలిగి విస్తరించినయెడల అవి మనప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవజ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండా చేయును. (9) ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి, గ్రుడ్డివాడును దూరదృష్టి లేనివాడునగును. (10) అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. (11) మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తుయొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును.

మత్తయి 25:34–40 – (34) అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి–నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. (35) నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి; పరదేశినైయుంటిని నన్ను చేర్చుకొంటిరి; (36) దిగంబరినైయుంటిని, నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును (37) అందుకు నీతిమంతులు–ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? (38) ఎప్పుడు పరదేశివైయుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి? (39) ఎప్పుడు రోగివైయుండుయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. (40) అందుకు రాజు–మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును.

యోహాను 13:35 – మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.

మత్తయి 7:21–23 – (21) –ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. (22) ఆ దినమందు అనేకులు నను చూచి –ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. (23) అప్పుడు–నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును.

యోహాను 14:23 – యేసు–ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నామాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము.

అపోస్త 26:20 – మొదట దమస్కులోనివారికిని, యెరూషలేములోను యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారుమనస్సు పొంది, దేవునితట్టు తిరిగి మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని.

యాకోబు 2:17 – అలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగానుండి మృతమైనదగును.

## జవాబులు

1. అపోస్త 8:13,18–22 చదువుము. 1 యోహాను ఫలములను గురించి మాట్లాడియున్నది. నిజమైన విశ్వాసియొక్క గురుతు ఇవి అన్నియు హృదయమునుండి వచ్చు కార్యములు. ఒక విశ్వాసియొక్క హృదయము సరియైనదిగా లేకపోతే (సీమోను హృదయమువలె) వారు ఏమి చేయవలెను?
జ.మారుమనస్సు పొంది దేవుడు మీ హృదయ ఆలోచనలను క్షమించాలని ప్రార్థించండి

2. 2 పేతురు 1:5:11 చదువుము. ఒక వ్యక్తిని దేవుడు పిలిచి ఏర్పరచి ఉన్నాడనుటకు ఎటువంటి గుర్తు లేక చిహ్నము కనిపించును?
జ.ఆత్మ ఫలములను విశ్వాసముతో అమర్చుకొనును, క్రొత్త సృష్టియొక్క ఫలములను అమర్చుకొనును.

3. మత్తయి 25:34–40 చదువుము. ఈ లేఖనముల ప్రకారము విశ్వాసియొక్క గుణములు ఏ విధముగా బయలుప–డును?
జ.విశ్వాసమును బట్టి క్రియలు చేయుదురు. ఎలాగనిన ఆకలిగొనినవారికి భోజనము పెట్టుదురు, దప్పిగొనినవారికి దాహమునకు ఇచ్చుదురు, పరదేశులను చేర్చుకొందురు, దిగంబరులకు బట్టలిచ్చెదరు, రోగులను పరామర్శింతురు. చెరసాలలో ఉన్నవారియొద్దకు పెళ్లుదురు.

4. యోహాను 13:35 చదువుము. యేసుక్రీస్తు శిష్యులని దేనివలన గుర్తింపబడుదురు?
జ.ఒకరియెడల ఒకడు ప్రేమ గలవారుగా ఉండెదరు

5. మత్తయి 7:21–23 చదువుము. దేవుని రాజ్యములోనుండి ఈ వ్యక్తులు ఎందుకు దూరముగా పెళ్లియున్నారు?
జ.వీరు అక్రమము చేయువారు. అది వారి స్వభావము, వారి జీవిత విధానము. యేసుక్రీస్తు – నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అని చెప్పారు. వీరు మతసంబంధులు, మారు మనస్సు పొందనివారు, హృదయ ఆలోచనలలో మార్పు పొందనివారు. దేవునిపైపు తిరుగనివారు.

6. యోహాను 14:23 చదువుము. ఒక వ్యక్తి యేసుక్రీస్తుని ప్రేమిస్తే వారేమి చేయుదురు?
జ.అతని మాటను గైకొందురు, అనగా యేసుక్రీస్తు మాటను బట్టి నడుచుకొందురు.

7. అపోస్త 26:20 చదువుము. ఈ వచనమేమి చెప్పుచున్నది?
జ.మారుమనస్సునకు తగిన క్రియలు చేయవలెను అని చెప్పుచున్నది.

8. యాకోబు 2:17 చదువుము. ని విశ్వాసము మంచి క్రియలను చేయనిచో, లేక క్రియలవలన తెలియబడనిచో నీ విశ్వాసము ఏ రకమైనది?
జ.మృతమైన విశ్వాసము, రక్షించలేని విశ్వాసము

# భాగము – 3

## పాఠము – 14
# శిష్యత్వము కొరకు పిలుపు

ఆండ్రూ వోమక్

మనము శిషులుగా ఉంటూ ప్రజలను శిష్యులుగా ఎలా చేయాలనే అంశమును గురించి ఈ రోజు చర్చించుకోబోవుచున్నాము. ప్రజలను మతం మార్చుకునే వారిగా లేదా యేసు ప్రభువును కేవలం తమ ప్రభువుగా ఒప్పుకొని పాపక్షమాపణను పొందుకునేవారిగానో చేయమని ప్రభువు మనకు ఆజ్ఞాపించలేదు అయితే వారిని శిష్యులుగా చేయమని ఆజ్ఞాపించాడనే విషయాన్ని నేను మీకు గుర్తు చేయాలని ఆశిస్తున్నాను. మొదటి రెండు విషయములు ప్రాముఖ్యమైనవే, వాటిని నేను ఎంతమాత్రము తక్కువ చేయడం లేదు, అయితే అసలైన లక్ష్య సాధనకు నూతనముగా జన్మించుటకు అతీతముగా ఎదుగుదలకు వెళ్లవలసియున్నది. క్రైస్తవులు తాము శిష్యులైయుండి ఇతరులను శిష్యులుగా చేయుటయే వారి లక్ష్యమై యుండవలెను.

వెళ్లి శిష్యులుగా చేసి వారిని ఎదగనిచ్చి వారు ఫలించునట్లు చేయమని మనకు యేసుప్రభువు బోధించాడు. మన సంఘప్రపంచము నేడు దీనిని చేయడం లేదు. మతాధికారులు లేక సువార్తికులపై ఆ బాధ్యతను పెట్టుచున్నాము. ప్రపంచమంతటా ప్రయాణము చేసి పెద్ద పెద్ద సువార్త సభలను నిర్వహించే సువార్తికులను మనము కలిగియున్నాము. వారు వేలాదిమంది ప్రజలు ప్రభువు కొరకు తీర్మానములు చేసుకొనునట్లు పరిచర్య చేయుచున్నారు. వారిలో కొందరు నిజముగా తిరిగి జన్మించినవారు కాకపోయినప్పటికినీ వారు కేవలము భావోద్వేగములు అనుభవించువారుగా ఉన్నారు. నిజముగా తిరిగి జన్మించి ప్రభువుతో సంబంధమును కలిగియున్న ప్రజలు కూడా ఉన్నారనే నిశ్చయత నాకు ఉన్నది. ఏది ఎట్లున్నప్పటికినీ శిష్యులుగా మారాలని మరియు దానిలో కొనసాగాలని నొక్కి చెప్పుటలేదు. మరియు ప్రభువు ఆశించిన తీరు ఇదికాదు.

శిశువులను ప్రేమించు ఒక వ్యక్తితో నేను పోల్చుతాను. కేవలము ఒక శిశువు జన్మిస్తే చాలు అనుకొని దానిని గూర్చి ఉద్వేగ పడడము పూర్తిగా బాధ్యతారహితము. మీకొక బిడ్డ ఉన్నప్పుడు దానిని ఎలా పెంచాలి, ఎలా శిక్షణ నివ్వాలి అంటూ బాధ్యతలను గూర్చి తలపోయువారుగా ఉండాలి. మనము ప్రజలతో "తిరిగి జన్మించుట", యేసుప్రభువును ఒప్పుకొనుట ప్రాధాన్యమైన విషయము" అని చెప్పుతాము. అది జరిగిన వెంటనే మనము వారిని ఆప్యాయముగా వెన్నుతట్టి "ఇప్పుడు మీరు క్రైస్తవులు. దేవుని నమ్ముకోండి, బైబిల్ చదవండి, మరియు అన్ని విషయాలు ఇక చక్కబడుతాయి" అని చెప్పుతాము. ప్రభువు దానికెప్పుడు ప్రాధాన్యతనిచ్చి చెప్పలేదు.

ఈ కారణము వల్ల మనము ప్రభువు కొరకు హృదయానుభూతిపొందిన తీర్మానములు చేసికొనెడివారిని తయారు చేస్తున్నాము కాని అందులో ఎంతో మందిలో పరిపక్వత ఉండుటలేదు. వారు తమ విశ్వాసమును పునరుత్పత్తి చేసుకోలేనివారుగా ఉన్నారు, ఎందుకనగా వారికి సహాయపడుటకు తగిన సామాగ్రి లేదు. యేసు కొరకు నిజమైన సాక్షులుగా ఉండుటకు బదులుగా వారు వాస్తవముగా విరోధ సాక్షులుగా ఉంటున్నారు. మనము బయిటకు వెళ్లి ప్రజలను సమీపించి వారు సంపూర్ణ పరిపూర్ణతనొంది, ఎదిగిన శిష్యులుగా చేసి వారు తమ విశ్వాసమును వృద్ధి చేసికొని వారి విశ్వాసమును ఇతరులతో పంచుకొనే విధంగా చేయాలని ఆయన మనలను పురికొల్పుచున్నాడు.

నీవు ప్రతి ఆరు నెలలకు ఒకరిని ప్రభువు వద్దకు నడిపించి వారు శిష్యత్వమునందు లక్ష్యముంచబడినవారై పరిపక్వత పొందిన క్రైస్తవులుగా మారి తమ విశ్వాసమును పునరుత్పత్తి చేసుకోగలవారిగా చేస్తే ఆరు నెలల తరువాత ఇద్దరు క్రైస్తవులు ఉంటారు. అప్పుడు మీ ఇద్దరిలో ఒక్కొక్కరు ఒక వ్యక్తిని ప్రభువు నొద్దకు నడిపించితే మీ ఇద్దరు మరో ఇద్దరిని శిష్యత్వము నొందిన వారినిగా సిద్ధపరిస్తే ఆరునెలల తరువాత అనగా సంవత్సరం చివరలో నలుగురు క్రైస్తవులు ఉంటారు. ఒక భారీ సువార్త సభను నిర్వహించి ప్రభువువైపు వెయ్యిమందిని మరల్చిన ఒక

వ్యక్తితో ఇది పోల్చి చూచుటకు యోగ్యముగా అనిపించదు. చాలామంది, సరే, ఈ శిష్యత్వపు పద్దతి వలన మొదటి సంవత్సరములో నలుగురు మార్చబడ్డారు, అదే మరొక పద్ధతిలో వేయిమంది మార్చబడ్డారు, మనం ఆ రెండవ దానిని అనుసరిద్దాం" అని అంటారు. వెయ్యి మందిని ప్రభువువైపునకు త్రిప్పిన వ్యక్తి 35,000 మందిని ప్రభువు చెంతకు నడిపించినచో అది మంచిదే; దానిని ఎవరూ విమర్శించడం లేదు; అయితే అది ప్రపంచజనాభాతో పోల్చుకుంటే ఒక బకెట్ లోని ఒక నీటి చుక్కలా ఉంటుంది. ప్రాథమికంగా సంఘం అదే పద్ధతిలో పనిచేస్తుంది.

శిష్యత్వమును గూర్చి నొక్కి చెప్పాలంటే, ఒక వ్యక్తి ఆరు నెలల్లో ఒకరిని ప్రభువు నొద్దకు నడిపించి అలాగే మీగిలిన ఇద్దరుకూడా చేసినట్లయితే కేవలం పండ్రెండున్నర సంవత్సరముల కంటే కొద్ది కాలములో వారు ప్రపంచ జనాభా కన్నా అధిక జనాభాకు సువార్తను ప్రకటించగలరు. అంటే దాదాపు అయిదు వందల యాబైకోట్ల మందికి. కొంతమంది "అలా జరుగదు" అని భావిస్తారు. అయితే దానిని సంఖ్యామూలకంగా తేల్చి చూచుకోమని నేను సవాలు చేస్తున్నాను. నేను దానిని గుణించి చూశాను. మరియు కేవలం పండ్రెండున్నర సంవత్సరాల కొద్దిపాటి కాలంలో ఒక వ్యక్తి ప్రతి ఆరునెలలకొకవ్యక్తిని శిష్యుడుగా చేస్తూ వారు క్రీస్తు శరీరమునందు ఫలించువారుగా మార్చుతూపోతే, అయిదున్నర బిలియన్ మందికి ఈ పద్ధతిలో, పండ్రెండున్నర వేలమందికి మరొక పద్ధతిద్వారా సువార్త ప్రకటింపబడగలరు.

మీరు విజయమును, ఎదుగుదలను మీకు మీరుగా అనుభవించుస్థాయిలోనికి మిమ్మును మేము చేర్చగలిగితే మీరు బయిటకు వెళ్లి ప్రజలను ఫలవంతులుగా చేయవలెనన్న కోరిక మీలో ఉంటుంది. మీరు శిక్షణ పొందువారిగా కాక శిక్షణనిచ్చువారుగా ఉంటారు. ఇక్కడ ఒక వ్యక్తి కేవలం ఈ భావనపై పట్టు సాధించగలిగినట్లయితే, పరిణతి చెందిన స్థాయిలో ప్రభువును అనుసరించగలిగి, మరొకరిని శిష్యులుగా చేయడం ప్రారంభించినట్లయితే సుసాధ్యం కాగల కొన్ని విషయాలు ఉన్నాయి. మీరు కేవలం ఒక సంవత్సరమునకు ఒక్కరుగా మాత్రమే చేసినట్లయితే సంవత్సరాంతమునందు మీరు మరియు శిష్యుడుగా చేయబడిన ఆ వ్యక్తి –ఇద్దరవుతారు. రెండుసంవత్సరాల తరువాత నలుగురు అవుతారు. మీరు అదేవిధంగా దానిని కొనసాగించినట్లయితే 10 సంవత్సరములు పూర్తి అయ్యాక 1,024 మంది క్రీస్తు శరీరమునందు ఫలవంతమైన సభ్యులుగా శిష్యులుగా ఉంటారు. మీరు ఈ విధంగా నిజంగా ఒక్క వ్యక్తినే పొందుకొనే రీతిగా కొనసాగించినట్లయితే ఇరువది సంవత్సరములు ముగిసే సరికి పది లక్షలమంది ఉంటారు. అది చాలా అద్భుతం. ప్రభువు స్థాపించిన గుణకారాత్మక పద్ధతిలో విస్తృత పరచే విధానం ఇది. వెళ్లుచూ శిష్యులనుగా చేయడం, అయితే వెళ్లడం మతం మార్చుకొనేవారిగా చేయడం కాదు. రాజ్యమును ప్రజలయొద్దకు చేర్చి విస్తృతపరచు విధానములో ఇది శ్రేష్ఠమైనది. అభిలాషణీయమైనది, అయితే మన మానసిక స్థితి ద్వారా జరిగే వాటినే గమనిస్తూ హత్తుకొని యుంటుంది.

ఎంతమంది ప్రజలు భారీ సువార్త సభలకు హాజరయ్యేవారుగా, తీర్మానములు చేసుకోనేవారుగా, వెళ్లి తాము క్రైస్తవులమని ప్రకటించేవారిగా, ఇంకా కోపముతోను, దుష్టత్వముతోను మరియు అసూయతోను నిండినవారిగా ఉంటూ వ్యతిరేఖ సాక్షులుగా మారుచున్నారా? మనము గణాంకాలను లెక్కించినట్లయితే ఎంతమంది "నేను వెళ్లే చర్చిలోనున్న వేషధారి ఎంత మంచివాడో నేను అంతే మంచివాడిని, అది నాకు అక్కర్లేదు" అని భావించి, క్రైస్తవాన్ని ప్రకటిస్తున్న కారణముగా సత్యసువార్తకు దూరముగా తొలగిపోయిన వారు ఎందరో ఉన్నారు.

ముఖ్య సారాంశమేదనగా శిష్యత్వమనునది ప్రపంచ సువార్తీకరణకు దేవుడు ఏర్పరచిన విధానమైయున్నది. మీరు వాక్యమునందు కొనసాగక ఉన్నంతకాలము సత్యము మిమ్ము విడిపింప జాలదు (యోహాను 8:31–32) ఇదే దేవుడు తన సంపూర్ణతను అనుభవించవలెనని ప్రతి ఒకరిపట్ల ఆశకలిగియున్నాడు, అంతే కాదు అది ఆయన సువార్తీకరణకొరకు సిద్ధపరచిన విధానము కూడా అయియున్నది. చేయుట కొరకు ఒక మార్గమునందు వీలుకాదని ఎవరైతే తీర్మానించుకుంటారో వారు దాని స్థానములో పని జరిగించని మరియొక ప్రత్యామ్నాయ మార్గము ఎన్నుకున్నారు.

శిష్యత్వపు విలువను ప్రదర్శించి చూపగల వారిగా మీ హృదయముతో దేవుడు మాటలాడవలెనని నేడు మీ కొరకు ప్రార్థించుచున్నాను. మీరు వెళ్లి శిష్యులుగా ఉంటూ ఇతరులను శిష్యులుగా చేయుచు కొనసాగవలెనని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. యేసుక్రీస్తు ఎవరిని క్రైస్తవుడుగా ఉండుటకు పిలువబడలేదు, కాని తన శిష్యులుగా ఉండుటకు మాత్రమే పిలిచారు. మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలలో చూచినట్లయితే, ఒక కాగితము మీద, ప్రజలను తన శిష్యులుగా ఉండుటకు పిలుచుటను గురించితెలిపే, లేఖనములను మీరు ఎన్ని వ్రాయగలరో వ్రాయండి.
జ.

2. అపోస్తలుల కార్యములలో ప్రజలు "క్రైస్తవులు"గా వుండుటకు పిలువబడలేదు. కాని శిష్యులుగా ఉండుటకు పిలువబడిరి. అపోస్తలుల కార్యమంతటిలో ఎంతమంది ప్రజలు శిష్యులుగా పిలువబడిరో నీవు ఒక కాగితము మీద వ్రాయవచ్చును.
జ.

3. పరిశుద్ధ గ్రంథములో "శిష్యులు" అన్న మాట 273 సార్లు ఉపయోగించబడినది. పరిశుద్ధ గ్రంథమంతటిలో "క్రైస్తవులు" అనే మాట 3 సార్లు మాత్రమే ఉపయోగించబడినది. వీటిని నీవు ఒక కాగితము మీద వ్రాయుము.
జ.

4. మత్తయి 10:25 చదువుము. ఈ లేఖనము ప్రకారము శిష్యుడనగా అర్థము ఏమి?
జ.

5. లూకా 14:26 చదువుము. యేసు క్రీస్తు శిష్యుడనగా ఎట్టి షరతులేకుండా తన జీవితమంతయు యింకొకరికొరకు సమర్పించుకొనుట.
నిజము/నిజముకాదు
జ.

6. లూకా 14:33 చదువుము. కొన్ని విషయములలో మాత్రము యేసుక్రీస్తు శిష్యులుగాగాక, యేసుక్రీస్తుని మాత్రము అన్నిటికంటే ముందునిలిపి సమస్తమును విడచిపెట్టుట.
నిజము/నిజముకాదు
జ.

7. మత్తయి 19:29 చదువుము. యేసుక్రీస్తు నిమిత్తము ప్రతిఒక్కరు తన గృహములను, అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను, తండ్రిని, తల్లిని, పిల్లలను, భూములను విడచి పెట్టువాడుఉ. నూరు రెట్లు పొందును, ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును.
నిజము/నిజముకాదు
జ.

8. అపోస్త 14:22 చదువుము. శిష్యుడు ఎల్లప్పుడు విశ్వాసముతోనే జీవించాలి
నిజము/నిజముకాదు
జ.

9. హెబ్రీ 10:14 చదువుము. కొన్ని లేఖనములలో శిష్యత్వము తప్పక కలిగియుండాలని చెప్పబడియున్నది. కృపవలననేగాని క్రైస్తవుడుగా ఉండుటకు కృషిచేయనవసరములేదు. అయితే, శిష్యునిగా ఉండుటకు నిజమైన సమర్పణ, త్యాగము అవసరము. యేసుక్రీస్తు మనకు విడుదల అనుగ్రహించారనేది సత్యము. ఇది సత్యమైనందున దానిని మించి మననుండి ఏది కోరుట లేదు. అయితే క్రీస్తు యొక్క పిలుపు ఎల్లప్పుడు సంపూర్ణజీవితమును కోరుచున్నది. నిజము/ నిజముకాదు
జ.

10. అపోస్త 11:26 చదువుము. యేసుక్రీస్తు పిలుపు రెండు రకముల విశ్వాసులకు కాదు. శరీర సంబంధమైన క్రైస్తవులకు, శిష్యులుగా పిలువబడిన వారికి కాదు. శిష్యులు, క్రైస్తవులు నిజముగా ఒకే విధముగా వుండుటకు

పిలువబడిరి. నిజము/నిజముకాదు
జ.

11. మత్తయి 28:19 చదువుము. ఒక విశ్వాసిని యేసుక్రీస్తు నియమించి పంపుటకు కారణము?
ఎ. శిష్యులుగా చేయుట బి. అన్ని దేశములలో ప్రజలను మార్చుటకు
జ.

12. మత్తయి 28:20 చదువుము. యేసుక్రీస్తు ఆజ్ఞాపించినవి అన్ని నెరవేర్చుటకు విశ్వాసులు యితరులకు బోధించవలయును. నిజము/నిజముకాదు
జ.

13. యోహాను 1:12 చదువుము. యేసుక్రీస్తు ఈవులను ఇచ్చెను. (క్షమాపణ, నీతి మొదలగునవి) అయితే ఆయన లేకుండా ఈవులను వాడుకొనుటకొరకు కాదు. నిజము/నిజముకాదు
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

అపోస్త 11:26 – వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.

అపోస్త 26:28 – అందుకు అగ్రిప్ప–ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజూచుచున్నావే అని పౌలుతో చెప్పెను.

1 పేతురు 4:16 – ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను.

మత్తయి 10:25 – శిష్యుడు తన బోధకునివలెను దాసుడు తన యజమానునివలెను ఉండిన చాలును. ఇంటి యజమానునికి బయెల్జెబూలని వారు పేరుపెట్టి యుండినయెడల ఆయన యింటివారికి మరి నిశ్చయముగా ఆ పేరు పెట్టుదురు గదా.

లూకా 14:26 – ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు.

లూకా 14:33 – ఆ ప్రకారముగానే మీలో తనకు కలిగినదంతయు విడచిపెట్టనివాడు నా శిష్యుడు కానేరడు.

మత్తయి 19:29 – నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడచి పెట్టిన ప్రతివాడును నూరు రెట్లు పొందును; ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును

అపోస్త 14:22 – శిష్యుల మనస్సులను దృఢపరచి–విశ్వాసమునందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.

హెబ్రీ 10:14 – ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధపరచబడువారిని సధాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.

అపోస్త 11:26 –

మత్తయి 28:19 – కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు....

మత్తయి 28:20 – నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.

యోహాను 1:12 – తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

**జవాబులు**

1. యేసుక్రీస్తు ఎవరిని క్రైస్తవుడుగా ఉండుటకు పిలువబడలేదు, కాని తన శిష్యులుగా ఉండుటకు మాత్రమే పిలిచారు. మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలలో చూచినట్లుయితే, ఒక కాగితము మీద, ప్రజలను తన శిష్యులుగా ఉండుటకు పిలుచుటను గురించితెలిపే, లేఖనములను మీరు ఎన్ని వ్రాయగలరో వ్రాయండి.
జ.

2. అపోస్తలుల కార్యములలో ప్రజలు "క్రైస్తవులు"గా వుండుటకు పిలువబడలేదు. కాని శిష్యులుగా ఉండుటకు పిలువబడిరి. అపోస్తలుల కార్యమంతటిలో ఎంతమంది ప్రజలు శిష్యులుగా పిలువబడిరో నీవు ఒక కాగితము మీద వ్రాయవచ్చును.
జ.

3. పరిశుద్ధ గ్రంథములో "శిష్యులు" అన్న మాట 273 సార్లు ఉపయోగించబడినది. పరిశుద్ధ గ్రంథమంతటిలో "క్రైస్తవులు" అనే మాట 3 సార్లు మాత్రమే ఉపయోగించబడినది. వీటిని నీవు ఒక కాగితము మీద వ్రాయుము.
జ.అపోస్త 11:26; 26:28 మరియు 1 పేతురు 4:16

4. మత్తయి 10:25 చదువుము. ఈ లేఖనము ప్రకారము శిష్యుడనగా అర్థము ఏమి?
జ.శిష్యుడు తన బోధకునివలెను, తన యజమానునివలెను ఉండువాడు
5. లూకా 14:26 చదువుము. యేసు క్రీస్తు శిష్యుడనగా ఎట్టి షరతులేకుండా తన జీవితమంతయు యింకొకరికొరకు సమర్పించుకొనుట. నిజము/నిజముకాదు
జ.నిజము

6. లూకా 14:33 చదువుము. కొన్ని విషయములలో మాత్రము యేసుక్రీస్తు శిష్యులుగాగాక, యేసుక్రీస్తుని మాత్రము అన్నిటికంటే ముందునిలిపి సమస్తమును విడచిపెట్టుట.
నిజము/నిజముకాదు
జ.నిజముకాదు
7. మత్తయి 19:29 చదువుము. యేసుక్రీస్తు నిమిత్తము ప్రతిఒక్కరు తన గృహములను, అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను, తండ్రిని, తల్లిని, పిల్లలను, భూములను విడచి పెట్టువాడుఉ. నూరు రెట్లు పొందును, ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును. నిజము/నిజముకాదు
జ.నిజము

8. అపోస్త 14:22 చదువుము. శిష్యుడు ఎల్లప్పుడు విశ్వాసముతోనే జీవించాలి. నిజము/నిజముకాదు
జ.నిజము

9. హెబ్రీ 10:14 చదువుము. కొన్ని లేఖనములలో శిష్యత్వము తప్పక కలిగియుండాలని చెప్పబడియున్నది. కృపవలననేగాని క్రైస్తవుడుగా ఉండుటకు కృషిచేయనవసరములేదు. అయితే, శిష్యునిగా ఉండుటకు నిజమైన సమర్పణ, త్యాగము అవసరము. యేసుక్రీస్తు మనకు విడుదల అనుగ్రహించారనేది సత్యము. ఇది సత్యమైనందున దానిని మించి మననుండి ఏది కోరుట లేదు. అయితే క్రీస్తు యొక్క పిలుపు ఎల్లప్పుడు సంపూర్ణజీవితమును కోరుచున్నది. నిజము/ నిజముకాదు
జ.నిజము

10. అపోస్త 11:26 చదువుము. యేసుక్రీస్తు పిలుపు రెండు రకముల విశ్వాసులకు కాదు. శరీర సంబంధమైన క్రైస్తవులకు, శిష్యులుగా పిలువబడిన వారికి కాదు. శిష్యులు, క్రైస్తవులు నిజముగా ఒకే విధముగా వుండుటకు పిలువబడిరి. నిజము/నిజముకాదు
జ.నిజము

11. మత్తయి 28:19 చదువుము. ఒక విశ్వాసిని యేసుక్రీస్తు నియమించి పంపుటకు కారణము?
ఎ. శిష్యులుగా చేయుట బి. అన్ని దేశములలో ప్రజలను మార్చుటకు
జ.శిష్యులుగా చేయుటకు

12. మత్తయి 28:20 చదువుము. యేసుక్రీస్తు ఆజ్ఞాపించినవి అన్ని నెరవేర్చుటకు విశ్వాసులు యితరులకు బోధించవలయును. నిజము/నిజముకాదు
జ.నిజము

13. యోహాను 1:12 చదువుము. యేసుక్రీస్తు ఈవులను ఇచ్చెను. (క్షమాపణ, నీతి మొదలగునవి) అయితే ఆయన లేకుండా ఈవులను వాడుకొనుటకొరకు కాదు. నిజము/నిజముకాదు
జ.నిజము

# భాగము – 3

## పాఠము – 15

# మీ సాక్ష్యమును ఉపయోగించుకొనుట ఎట్లు?

డాన్ క్రో

నేను ఈ రోజు మీ వ్యక్తిగత సాక్ష్యమును ఉపయోగించుటను గురించి మాట్లాడాలని ఆశిస్తున్నాను. అపోస్త 5:42లో చెప్పబడిన దేమనగా "ప్రతిదినము దేవాలయములోను ఇంటింతను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి." ఎన్ ఏ యస్ బీ భాషాంతరమును గమనించండి. ఆదిమ క్రైస్తవ సంఘపు శిష్యులు ప్రతిదినము దేవాలయమునందు మరియు ఇంటింటను కూడుకొనుచు యేసుక్రీస్తును గురించి మానక బోధించుచు ప్రకటించెడివారు. చాలామంది ఇంటింట లేక గడప గడపకు చేరడమంటే అది అసహజమని, అసౌకర్యంగా ఉంటుందని భావిస్తారు. నిజంగా బయిటకు శిష్యత్వము కొరకు ద్వారములు తెరువబడుటయు మరియు ప్రజలు యేసుక్రీస్తు ప్రభువు వైపునకు త్రిప్పబడి మార్చబడుట వలన మేము నేర్చుకొనిన కొన్ని సంగతులను మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను.

దాదాపుగా అది మీకు చెప్పబడినంత కష్టముగా ఉండదు. మరొక విషయము నేను గమనించినది ఏమనగా మార్పునొందని వ్యక్తులతో మాటలాడుచున్నప్పుడు అపోస్తలుడైన పౌలు మూడు పర్యాయములు తన వ్యక్తిగత సాక్ష్యమును ఉపయోగించాడు. అపోస్త 9:22 మరియు 26 వ అధ్యాయములో ఆయన తన సాక్ష్యమును తన అనుభవమును మరియు తనకు సంభవించిన విషయములను అవిశ్వాసులతో మాటలాడుచుండగా చెప్పాడు. "ప్రార్థిస్తూ నడుచుట" అనునది యేసుక్రీస్తు ప్రభువును గురించి ఇతరులకు వర్తమానమును అందించుటకును వారిని సమీపించుటకును మనకున్న ఒక శ్రేష్ఠమైన విధానమైయున్నది. ఏదైనా ఒక ఇంటి ద్వారము వద్దకు వెళ్లి, తట్టి వారితో "మేము ఈ ప్రాంతము నందున్న ప్రజలకొరకు ప్రార్థించుటకొరకే ఉన్నాము. దేవుడు మన ప్రార్థనలను ఆలకిస్తాడని మరియు సమాధానాలు దయచేస్తాడనియు విశ్వసిస్తాము. మీ గృహమునందు మీ కుటుంబమునందు ఏవైనా సమస్యలు ఉంటే –ఆరోగ్యమునకు సంబంధించినవైనా లేక ఇతరములైనా ఉంటే –మేము మీ కొరకు ప్రార్థన చేయాలని ఇష్టపడుచున్నాము" అని చెప్పుతాము. కొన్నిసార్లు వారు కొద్దిగా అసౌకర్యముగా బావించి లేదా కలవరపాటుతో ఇబ్బందిపడి, "లేదు, ఇప్పుడు మాకొరకు ప్రార్థించవలసిన ప్రార్థనాంశములు ఏవి లేవు" అని చెప్పుతారు. అప్పుడు మేము వారికి మా వ్యక్తిగత సాక్ష్యమును చెప్పడం ప్రారంభిస్తాము.

మీకు పిల్లలున్నట్టు నేను గమనించాను. నాకు కూడా ముగ్గురు పిల్లలున్నారు. 1981 వ సంవత్సరము డిసెంబరు నెల 14 వతేదిన కవలలైన నా యిద్దరు కుమార్తెలు జన్మించారు. కవలలో రెండవది ఎలాంటి చలనము లేకుండా జన్మించింది అని చెప్పాను. వారు ఈ వార్త వినవలసివచ్చినందుకు ఎంతో బాధపడుతున్నాను క్షమించండి అంటారు. అప్పుడు నేను "మీరేమి చింతించకండి, ఏమి జరిగిందో నన్ను చెప్పనివ్వండి" అని చెప్పి జరిగిన కథ చెప్పడం ప్రారంభిస్తాను. రెండవ కవల అపసవ్యదిశలో పుట్టింది, అంటే ముందు కాళ్లు బయిటకొచ్చాయి. జనన సమయములో ఆక్సిజన్ ఆమెకు కొంతసేపటి వరకు అందలేదు. ఆమె ఈ చలనము లేకుండా జన్మించింది.

మంత్రసాని ఆమెను పైకి తీసుకొని చరచడం (వీలైనంతగట్టిగా ఆమెను కొట్టడం) ప్రారంభించి–ంది. ఒకవేళ ఆమె ఊపిరి తిత్తులలోనికి ద్రవం చేరిందేమోనని పరికరములతో బయిటకు పీల్చివేశారు. ఆమె చేయగలిగిందంతా చేసి చివరకు వదిలివేసింది. ఇతర తండ్రులలాగే నేను ఉన్నాను. నేను నా కుమార్తెను కోల్పోయాను –నేనేం చెయ్యాలి? ఈ సమయంలో తలుపువద్ద ఉన్న వారితో "మిమ్ములను ఒక విషయం అడగదలచుకున్నాను, మీరు ఎప్పుడైనా బైబిల్ ను అంతగా చదివారా?" అని అడుగుతాను. అందుకు వారినుండి "అవును, నేను కొద్దిగా చదివాను" అని లేక "లేదు, నిజంగా చదవలేదు" అని సమాధానము వస్తుంది. "నేను వారిని అడుగుటకు గల కారణమును వివరిస్తాను. ఎందుకనగా బైబిల్ నందు అపోస్త 10:38 వచనమునందు యేసు అందరికి మేలు చేసేవాడని, అపవాదిచేత

పీడింపబడిన వారిని స్వస్థపరచేవాడని దేవుడు ఆయనకు తోడుగా ఉండుటవల్లనే చేయగలిగాడని చెప్పాను. ఏం జరిగిందో నేను క్లుప్తంగా చెప్పబోవుచున్నాను. మీరు దానిని స్వీకరించండి లేదా వదిలిపేయండి మీకు ఎలా తోచితే అలా చేయండి. అయితే నా కుమార్తె చనిపోయింది. నేను కొద్దిరోజుల్లో ఆమెను సమాధి చేయాలి. నాలో నేను ఆలోచిస్తున్నాను "నేను ఆమెను ఎత్తుకోవాలి" నేను ఆమెను ఎత్తుకొనుటకు సమీపించినప్పుడు ఆమెపై దురాత్మ ప్రభావము ఉండినది, దానినే బైబిల్ అపవిత్రాత్మ అని చెప్పుచున్నది. అది నామీద దాడి చేసి నన్ను క్షణకాలం సేపు నిశ్చేష్టుడిగా చేసింది అది జరిగిన వెంటనే నేను, "యేసుక్రీస్తు నామమందు అపవిత్రాత్మా ఈ శిశువును వదిలి బయటకు రమ్మని నీకు ఆజ్ఞాపించుచున్నాను. మరియు ఈ బిడ్డలోనికి జీవము వచ్చును గాకని కూడా యేసు నామమందు ఆజ్ఞాపించుచున్నాను" అని అన్నాను. అప్పటిదాకా ఊపిరి పీల్చకుండా, ఉన్న ఆ చిన్న బిడ్డ ఒక్క శ్వాస తీసుకొని మళ్లీ ఊపిరి పీల్చకుండా బిగపట్టింది. అప్పుడు నేను మళ్లీ "ప్రభుపైన యేసుక్రీస్తు నామమందు అపవిత్రాత్మ, తక్షణమే నీవు ఈ బిడ్డను విడచి వెళ్లమని ఆజ్ఞాపించుచున్నాను. జీవము ఆమెలో ప్రవేశించును గాక అని ఆజ్ఞాపించుచున్నాను!" అని అన్నాను. ఈసారి ఆమె చాలా సార్లు ఊపిరి పీల్చుకున్నది. శ్వాస తీసుకోవడం కొనసాగించింది.

నేను మాట్లాడుతున్న వ్యక్తిని పేరుపెట్టి పిలిచి అతనితో మీకు తెలుసా? మూడు నిమిషముల వ్యవధి వరకు ఏ వ్యక్తి అయినా మెదడుకు ఆక్సిజన్ లేకుండా ఉంటే మెదడు దెబ్బతింటుంది. నా కుమార్తె అన్ని విధాలుగా పరిపూర్ణముగా ఉంది. మేము ఆమెకు లాటిన్ భాషలో "జీవము" అని అర్థమిచ్చు "విటా" అను పేరు పెట్టాము. ఎందుకనగా దేవుడు ఆమెకు ఏమి చేశాడో ఆ కథను వివరించి చెప్పాలనుకున్నాము. ఆమెలోనికి జీవము తిరిగివచ్చేలా ఆయన చేశాడు. ఆ క్షణమునుండి నేను బైబిల్ ను ఇంకా అధికంగా చదవసాగాను. మరియు నేను కనుగొన్నది ఇదే. నా కుమార్తె మీద అపవిత్రాత్మ ఏ విధముగా ఉన్నదో అలాగే చీకటిరాజ్యము, సాతాను రాజ్యము, వాని పరిపాలన మరియు దేవుని ప్రియకుమారుని యొక్క రాజ్యము కూడా ఉన్నది.

యేసు భూమిమీదకు వచ్చినప్పుడు, మారుమనస్సు మరియు ఆయనయందలి విశ్వాసములద్వారా పాపములకు క్షమాపణ పొందినవారుగా, వారిని తనను అనుసరించేవారుగా చేసికొని త్రిప్పుట వలన ప్రజలను అంధకార రాజ్యమునుండి బయటకు వచ్చి తన రాజ్యములోనికి పిలుచుకొనుట ప్రారంభించాడు. మీరు ఏమి విశ్వసిస్తారో నాకు తెలియదు. అయితే నేను మీకు నా జీవితమును, మా కుటుంబములోను జరిగిన దానిని గూర్చి కొంతచెప్పుతాను. నేను మీ గుమ్మమునొద్దకు వచ్చుటకు గల నిజమైన కారణమును మీకు చెప్పాలని ఆశిస్తున్నాను. యేసు మాతో మీరు వెళ్లి శిష్యులనుగా చేయుడి అని చెప్పాడు. చాలామంది ప్రజలు చాలా పని భారము కలిగి తీరిక లేనివారై చర్చిలకు వారుగా లేక చర్చిలకు వెళ్లుటకు ఇష్టపడనివారుగా ఉంటున్నారు. మీకేదైనా ప్రశ్న ఉంటే మీరు చెయ్యి ఎత్తి "పాస్టర్ గారూ (లేక యాజకుడుగారు) మీరు ఇందాక చెప్పినదాని అర్థమేమిటి? అని అడుగలేరు". ఇందువలననే మేము పది నిమిషములలో దేవుని వాక్యముయొక్క గాఢమైన బోధను తెలుపుటకు మీ గుమ్మములయొద్దకు వచ్చుచున్నాము. అప్పుడు మేము లేఖనములలోనికి వెళ్లి అందరికి ఏ మేరకు అర్థమైందో తెలిసికొని నిశ్చయతపొందుట కొరకు కొన్ని ప్రశ్నలు వేస్తాము. ఇది కేవలము పూర్వాపరములను విచారించెడి ఒక సంభాషణ మాత్రమే. మేము ప్రజలవద్ద బోధచేయడం లేదు లేదా బైబిల్ ఈ విధంగా చెప్పుచున్నదని మీకు చెప్పడం లేదు అయితే మీరు బైబిల్ చెప్పుచున్న విషయములను అర్థం చేసుకొని కనుగొనునట్లుగా కొన్ని ప్రశ్నలద్వారా మీకు సహాయపడుటకు ప్రయత్నించుచున్నాము.

"దానిపట్ల మీకు ఆశక్తి యున్నదా?" మీ వీలునుబట్టి మేమొక సమయమును నిర్ణయించుకొని ఇక్కడికి మీయింటికి వచ్చి మీతో కొంత చర్చించి తరువాత మీకు ఒక పాఠమును ఇస్తాము. మొట్టమొదటి పాఠము వలన మీరేమి పొందుకోలేకపోయినట్లయితే, అది మీకు సహాయపడకపోయినా, మిమ్మును ప్రేరేపించకపోయినా మరియు మిమ్మును నిర్మింపజాలకపోయినా, మీరు మా ముఖములను ఎప్పటికీ తిరిగిచూడబోరు. మేము మిమ్ములను ఏదైనా సంఘములోగాని లేదా సంస్థలో గాని చేర్చుటలేదు, లేదా ఆలాంటి వాటిని పోలినవేపైనను చేయమని మిమ్మును తొందరపెట్టుట మా ఉద్దేశ్యము కాదు. మేము మీ యొద్దకు వచ్చియున్నది కేవలం యేసుక్రీస్తు మీకు వ్యక్తిగతంగా ఏమి చేసాడో చెప్పుట కొరకు మరియు దేవుని వాక్యమును మీకు మీరుగా అర్థము చేసుకొనువారుగా సహాయం చేయుట కొరకు మాత్రమే. మనకు పరిపూర్ణముగా అర్థముకాని లేదా తెలియని సంగతులు అనేకములు బైబిల్ నందున్నాయి. అయితే మీరు ఒక చిన్నపాటి అధ్యయనం చేయుటకొరకే మేము వచ్చాము. మీరు ఆలాంటి ఆశక్తి కలిగియున్నారా? చాలామంది ప్రజలు "అవును, మేము ఆశక్తి కలిగియున్నాము" అని చెప్పుదురు. అందుకే మేము ఒక సమయమును నిర్ణయించుకొని వారి యిండ్లకు వెళ్లి ఈ శిష్యత్వపు పాఠాలను ప్రారంభించుచున్నాము. క్షణములో పదార్థాలను వేడి చేసినట్లు సువార్తీకరణ చేయుట కొరకు మేము ఉద్దేశింపబడలేదు. వారి ముంజేతులను మెలిపెట్టి, వారు ఏమి చేస్తున్నారో వారికి అర్థం కాకపోయినా కూడా ఒక చిన్న ప్రార్థన అని చెప్పేవారిలా చేయుట మా

ఉద్దేశ్యం కాదు. మేము శిష్యత్వపు పాఠాలను అనుసరించుచు సిలువ వేయబడిన క్రీస్తును అర్థము చేసికొనుటకును సహాయపడువారమైయున్నాము.

నేను ఒక పాష్టరుగారికి మా శిష్యత్వపు పాఠములను గురించి చెప్పాను. అందుకాయన, డాన్ గారు, మొదటి పాఠము పూర్తి అయ్యాక ఏమి జరుగును? అని అడిగాడు. మొదటి పాఠము తరువాత, ఒక వ్యక్తి యేసుక్రీస్తునకు ఎలా ప్రతిస్పందించాలో మరియు ఆయన అనుగ్రహించు క్షమాపణను, కనికరమును ఏవిధముగా పొందుకోవాలో ఏమి చేయాలనే విషయాలపై అవగాహన కలిగియుంటాడు. మేము అధికవత్తిడి చేయు అమ్మకపుదారులము కాము. అది మా లక్ష్యం కాదు. అయితే మొదటి పాఠము ద్వారా వారు హృదయపూర్వకముగా ఏమి చేయాలో అనే విషయము పట్ల వాస్తవ దృక్పథమునకు చేరుకుంటారు. "సరే, మరి 15 వ పాఠము అయ్యాక ఏమి జరుగుతుంది?" అని పాష్టరుగారు ప్రశ్నించారు. అందుకు నేను "15 వ పాఠము తరువాత ఏ వ్యక్తియైన మాతో నిలకడగా ఉండినట్లయితే, వారు మారుమనస్సుపొంది వారిపాపముల పట్ల పశ్చాత్తాపపడి నీటి బాప్తిస్మమును పొందుకొని తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుతారు. 15 వ పాఠము తరువాత అలా జరుగాలని కాదుగాని 6 వ పాఠము తరువాత నుండే అలాంటి విషయములు సంభవించాలని చూస్తుంటాము.

మత్తయి 28 నందు యేసు సర్వలోకమునకు వెళ్లి శిష్యులనుగా చేయుడి అని మరియు తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తిస్మమియ్యుడి అనియు ఆజ్ఞాపించాడు. శిష్యత్వపు మధ్యలో మేము అవిశ్వాసులను సిలువవేయబడిన యేసుక్రీస్తును గురించి అవగాహనకు తీసికొనివస్తాము. ఆ అవగాహనకు తీసుకొని వచ్చే ప్రక్రియలో భాగంగానే వారం తరువాత వారం వారితో ఒక సహవాసాన్ని ఏర్పరచుకుంటాము. ఒక స్నేహాన్ని కలిగియుంటాము.

వారు మమ్మును నమ్ముటకు, ప్రేమించుటకు ఆరంభిస్తారు. మేము దేవుని వాక్యమును వారికి అందిస్తాము. వారికి బోధించుటకు రాము. మేము లేఖనాలను చదువుచూ, వారిని చదివింపజేస్తూ వారు దేవుని వాక్యమునుండి తమంతట తామే సమాధానములను కనుక్కునేలా వారిని ప్రశ్నించుచూ వస్తాము. వారము తరువాత వారము మేము వారు బహిరంగముగా ఒప్పుకొనుటకు ఇష్టపడే స్థితికి రావడము మేము చూడగలము. ఎందుకనగా వారు ఆయనను అంగీకరించుట ఆయనను అనుసరించుట, మరియు ఆయనకు లోబడియుండుట అనగా ఏమిటో వారు తెలుసుకొన్నారు. సువార్తీకరణకు ఉద్దేశింపబడిన లక్ష్యసాధనలలో ఇది చాలా భిన్నమైనది.

మేము బయిటకు వెళ్లి నశించిన వారిని చేరుకొనుటకు అన్నిటిలోను ప్రధానమైనది వ్యక్తిగత సాక్ష్యమే మరియు మాలో ప్రతి ఒక్కరికి కూడా వ్యక్తిగత సాక్ష్యముంటుంది. ఎన్నోసార్లు మా కరపత్రములను మేమే వ్రాస్తాము. నేను "నా కుమార్తె మరణము" అని పిలువబడే కరపత్రాన్ని వ్రాసాను. దానిని ఎన్నో పర్యాయములు గుమ్మములయొద్ద వేశాను. ఇతరులు మా శిష్యత్వపు సువార్తీకరణ బృంధముగురించి కరపత్రములు వ్రాసారు. ఒకప్పుడు మద్యము మాదకద్రవ్యములకు లోబడియుండిన జోరోజ్ గారు వ్రాసిన "విడుదల పొందిన బానిస" అను కరపత్రిక ఈలాంటిదే. తన పదిహేనవ యేటనుండే మత్తు పదార్థములకు లొంగిపోయి యేసు ప్రభువు ద్వారా విమోచింపబడిన రాకీ ఫార్రీగారు "మత్తు పిశాచియొక్క మరణము" అను కరపత్రమును రచించారు. ఈ సాక్ష్యాలన్నిటిని మేము ప్రజల గుమ్మములయొద్ద వినిపిస్తాము.

కొంతమంది "నాకు శక్తివంతమైన సాక్ష్యములేదు. నా కుమార్తె మరణమునుండి ఎని–మిది నిమిషముల తరువాత లేపబడడము నేను చూడలేదు" అని అంటారు. చాలామంది ప్రజలకు అలాంటి సాక్ష్యాలు ఉండవని నేను తెలుసుకొన్నాను. మీరు అనేకమంది ప్రజలద్వారా తన బాల్యం నుండి పాపము, అసహ్యత మరియు భక్తిహీనతలనుండి తన జీవితమును దేవుని శక్తిచేత కాపాడబడేలా చేసికొంటున్న ఆండ్ర్యూ హోమాక్ గారి సాక్ష్యములాంటి సాక్ష్యము మీరు కలిగియుండవచ్చు. మనలో ప్రతిఒక్కరికీ ఒక సాక్ష్యమున్నది, అయితే మీ సాక్ష్యము తగినంత శక్తివంతమైనది కాదు అనిపించినట్లయితే నా సాక్ష్యమును ఉపయోగించుకోండి. మేము శిష్యత్వపు సువార్తీకరణ తరగతులను అరంభించిన క్రొత్తలో ప్రజలయొద్దకు మేము వెళ్లినప్పుడు జోరోజ్ గారు నా సాక్ష్యమును ఉపయోగించారు. కొంతకాలం తరువాత నా సాక్ష్యాన్ని నేనే చెప్పేదానికన్నా గొప్పగా ఆయనే వివరించేవారు. అప్పుడు నేను "అయ్యా జో గారు, అలాగే కొనసాగించిన వారితో నాకేమి జరిగిందో చెప్పండి" అని అనేవాడిని.

నశించిన వారిని సమీపించేప్రక్రియలో భాగముగా అపోస్తలుడైన పౌలు క్రొత్తనిబంధనలో తన వ్యక్తిగత సాక్ష్యాన్ని మూడు పర్యాయములు ఉపయోగించిన విధంగానే మీరు కూడా చేయవచ్చు. ఈరోజు అన్నివిధములైన మైక్రోసాఫ్ట్ వర్డ్ కానివ్వండి లేదా మరొకటి కానివ్వండి. మీ వ్యక్తిగత సాక్ష్యమును కరపత్రికద్వారా

సిద్ధపరచుట చాలా సులభమైన పని. అది నోటితో చెప్పుట కన్నా ఎక్కువ కార్యకారియైయున్నది. "ఇది బైబిల్ పుస్తకాలు అమ్మే దుకాణమునుండి నేను తీసుకొనివచ్చిన ఏదో ఒకటి కాదు. నాకు ఏదైతే సంభవించిందో అదే నేను మీతో పంచుకుంటున్నాను."

మీరు కూర్చొని –మీకు ఏమి సంభవించిందో –మీరు యేసుక్రీస్తు దగ్గరకు ఎలా వచ్చారో తెలియజేస్తు మీ వ్యక్తిగత సాక్ష్యమును వ్రాయాలని నేను ఆశిస్తున్నాను. మీరు ఎవరి గుమ్మముల ఎదుటనైనా దానిని చెప్పుచున్నట్లు మీ సాక్ష్యపు కరపత్రమును ఎవరికైనా ఇవ్వండి.

మీకు ఈ విషయమునకు సంబంధించి అధిక సమాచారము కావాలనుకుంటే లిలిలి.థఫనీ–లిబిఫజీఇబిబ.ఇనీఎఅను నా వెబ్ సైట్ ను సందర్శించి "మీ విశ్వాసమును పంచుకొనే చిట్కాలు" (ఖతిఎబ నీని గతజీఫతినిణ ళనీబీఫ ఖంబబితిఎనీనిళ) అనే సమాచారము కొరకు చూడండి. మీ వ్యక్తిగత సాక్ష్యమును, దానిని చెప్పుటకును సాధన చెయ్యండి. మరియు మీ విశ్వాసమును పంచుకునే చిట్కాలను అధ్యయనం చేయండి (ఖతిఎబ నీని గతజీఫతినిణ ళనీబీఫ ఖంబబితిఎనీనిళ) మీరు బయటకు వెళ్లి ఒకేసారి సర్వలోకమునకైనా, ఒక వ్యక్తికైనా సువార్త నందించుటలో దానిని చదువుట మాత్రమే కాదు, అధ్యయనం చేయవలసిన ప్రాముఖ్యత ఎంతైనా ఉంది. దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక.

## శిష్యత్వపు ప్రశ్నలు

1. మార్కు 10:15 చదువుము. సువార్తను ఎవరికి ప్రకటించవలెను?
జ.

2. మత్తయి 28:19,20 చదువుము. ఎవరు శిష్యుడుగా ఉండవలెను?
జ.

3. అపోస్త 8:5, 26, 16:13–15, 23; 20:20,21 – సువార్త యే స్థలములములలో ప్రకటించబడెను?
జ.

4. మార్కు 4:11,12 చదువుము. ఒక మనిషి నిజమైన మార్పు చెందకముందు అతను
ఎ. చూడవలెను బి. గ్రహించవలెను సి. వినవలెను డి. అర్థం చేసుకొనవలెను ఇ. అన్నియు

5. అపోస్త 28:23,24 చదువుము. అపోస్త ॥ పౌలు సాక్ష్యము చెప్పి సువార్తను ప్రకటించినప్పుడు ప్రజలను యేసుక్రీస్తును అంగీకరించుటకు ఒప్పింపజేయుటకు ఎంతసమయము పట్టెను?
జ.

6. అపోస్త 16:14 – ఒకవ్యక్తి వాస్తవముగా యేసువైపునకు తిరిగినప్పుడు ఏమి తెలుపవలెను?
జ.

7. అపోస్త 2:37 చదువుము. ఒక వ్యక్తి హృదయము తెరువబడినప్పుడు, దోషియని తెలుసుకున్నప్పుడు ఏమి జరుగును?
జ.

8. అపోస్త 16:31; 2:38 చదువుము. ఆ వ్యక్తి ఏమి చేయవలెను?
జ.

9. అపోస్త 2:42 మరియు యోహాను 8:31, 32 చదువుము. తరువాత ఆ వ్యక్తి ఏమిచేయవలెను?
జ.

10. రోమా 10:14,15 చదువుము. వ్యతిరేక దశలో (లేఖనముల ప్రకారము) ఒకవ్యక్తి యేసుక్రీస్తు దగ్గరకు ఏ విధముగా వచ్చును?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

మార్కు 16:15 – మరియు–మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

మత్తయి 28:19,20 – (19) కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు (20) నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.

అపోస్త 8:5, 26 – (5) అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకు వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. (28) ప్రభువు దూత–నీవు లేచి, దక్షిణముగా వెళ్లి, యెరూషలేమునుండి గాజాకు పోవు అరణ్య మార్గమును కలిసికొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్లెను.

అపోస్త 16:13–15, 23 – (13) విశ్రాంతి దినమున గవిని దాటి నదీతీరమున ప్రార్థన జరుగుననుకొని అక్కడికి వచ్చి కూర్చుండి, కూడివచ్చిన స్త్రీలతో మాటలాడుచుంటిమి (14) అప్పుడు లూదియయను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైరా పట్టణస్తురాలు. ప్రభువు ఆమె హృదయము తెరిచెను గనుక పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను. (15) అమెయు ఆమె ఇంటివారును బాప్తీస్మము పొందినప్పుడు, ఆమె –నేను ప్రభువునందు విశ్వాసముగలదాననని మీరు యెంచితే, నా యింటికి వచ్చియుండుడని వేడుకొని మమ్మును బలవంతము చేసెను. (23) వారు చాలా దెబ్బలు కొట్టి వారిని చెరసాలలో వేసి భద్రముగా కనిపెట్టవలెనని చెరసాలనాయకుని కాజ్ఞాపించిరి.

అపోస్త 20:20,21 – (20) మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించుచు, దేవునియెదుట మారుమనస్సుపొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచవలెనని, యూదులకును గ్రీసుదేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చుచుంటినో యిదంతయు మీకు తెలియును.

మార్కు 4:11,12 – (11) అందుకాయన –దేవునిరాజ్యమర్మము (తెలిసికొనుట) మీకు అనుగ్రహింపబడియున్నది గాని (12) వెలుపట నుండువారు ఒకవేళ దేవునివైపు తిరిగి పాపక్షమాపణ పొందుదురని, వారు చూచుటకైతే చూచియు కనుగొనకను, వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుటకును అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్నవని వారితో చెప్పెను.

అపోస్త 28:23,24 – (23) అతనికి ఒకదినము నియమించి, అతని బసలోనికి అతనియొద్దకు అనేకులు వచ్చిరి. ఉదయమునుండి సాయంకాలమువరకు అతడు దేవునిరాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములో నుండియు ప్రవక్తలులోనుండియు సంగతులెత్తి యేసునుగూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను. (24) అతడు చెప్పిన సంగతులు కొందరు నమ్మిరి, కొందరు నమ్మకపోయిరి.

అపోస్త 16:14 –

అపోస్త 2:37 – వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని–సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపోస్తలులను అడుగగ

అపోస్త 16:31 – అందుకు వారు–ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి

అపోస్త 2:38 – పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

అపోస్త 2:42 – వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగకయుండిరి.

యోహాను 8:31,32 – (31) కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో –మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; (32) అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా

రోమా 10:14,15 (14) వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? (15) ప్రకటించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై –ఉత్తమమైనవాటినిగూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబ–డియున్నది

## జవాబులు

1. మార్కు 10:15 చదువుము. సువార్తను ఎవరికి ప్రకటించవలెను?
జ.సర్వలోకమునకు, సర్వసృష్టికి

2. మత్తయి 28:19,20 చదువుము. ఎవరు శిష్యుడుగా ఉండవలెను?
జ.సమస్త జనులు

3. అపోస్త 8:5, 26, 16:13–15, 23; 20:20,21 – సువార్త యే స్థలములములలో ప్రకటించబడెను?
జ.పట్టణములలో, అరణ్యములలో, నదీతీరములో, చెరసాలలో, బహిరంగముగా, ప్రతిగృహములో

4. మార్కు 4:11,12 చదువుము. ఒక మనిషి నిజమైన మార్పు చెందకముందు అతను
ఎ. చూడవలెను బి. గ్రహించవలెను సి. వినవలెను డి. అర్థం చేసుకొనవలెను ఇ. అన్నియు
జ.ఇ. అన్నియు చేయవలెను

5. అపోస్త 28:23,24 చదువుము. అపోస్త ॥ పౌలు సాక్ష్యము చెప్పి సువార్తను ప్రకటించినప్పుడు ప్రజలను యేసుక్రీస్తును అంగీకరించుటకు ఒప్పింపజేయుటకు ఎంతసమయము పట్టెను?
జ.ఉదయమునుండి సాయంకాలము వరకు సుమారు 6–8 గంటలు

6. అపోస్త 16:14 – ఒకవ్యక్తి వాస్తవముగా యేసుపైపునకు తిరిగినప్పుడు ఏమి తెలుపవలెను?
జ.హృదయము, ఒక మనిషియొక్క శరీరములో ఉన్న అంతర్భాగము

7. అపోస్త 2:37 చదువుము. ఒక వ్యక్తి హృదయము తెరువబడినప్పుడు, దోషియని తెలుసుకున్నప్పుడు ఏమి జరుగును?
జ.వారు సరిగా గ్రహించిన యెడల "నేను ఏమి చేయవలెను" అని అడుగుదురు.

8. అపోస్త 16:31; 2:38 చదువుము. ఆ వ్యక్తి ఏమి చేయవలెను?
జ.మారుమనస్సుపొంది, యేసుక్రీస్తును విశ్వసించి, బాప్తిస్మము పొందవలెను.

9. అపోస్త 2:42 మరియు యోహాను 8:31, 32 చదువుము. తరువాత ఆ వ్యక్తి ఏమిచేయవలెను?
జ.వాక్యమును చదివి దానిని గ్రహించి దానిప్రకారము జీవించవలెను.

10. రోమా 10:14,15 చదువుము. వ్యతిరేక దశలో (లేఖనముల ప్రకారము) ఒకవ్యక్తి యేసుక్రీస్తు దగ్గరకు ఏ విధముగా వచ్చును?
జ.ఒకరు పంపబడినప్పుడు ఇతరులకు సువార్త ప్రకటింపబడును, బోధింపబడును. ఎందుకనగా వారు క్రీస్తు సువార్తను విని విశ్వసించి యేసు నామమును బట్టి రక్షణ కొరకు ప్రార్థింపవలెను.

# భాగము – 3

## పాఠము – 16

# శిష్యత్వముకొరకు అందరి వరములను ఉపయోగించుట

**డాన్ క్రో**

ఈ రోజు నేను శిష్యత్వము కొరకు ప్రతిఒక్కరి వరములను ఉపయోగించుకొనుట అను అంశమును గురించి మాట–లాడవలెనని ఆశించుచున్నాను. అవి ఉపయోగపడగలవు. మేము చాలా నెలలనుండి ఈ శిష్యత్వపు కార్యక్రమమునందు గొప్పవిజయముతో కొనసాగించుచు పనిచేయుచున్నాము, ప్రజల జీవితాలు మార్చబడి తిరిగి జన్మించుట, పరిశుద్ధాత్మ బాప్తీస్మము, నీటి బాప్తిస్మము పొందుకొనుట చూచుచున్నాము. ఒక రోజు నా స్నేహితునితో మాటలాడుతూ "బీట–లనుండి జారిపోవడం వల్ల మనము దేనినో కోల్పోవుచున్నాము" అని అన్నాను. "ప్రతీ విషయము చాలా గొప్పగా పనిచేస్తుందని నేననుకుంటున్నాను, మరి నీవు చెప్పేదేమిటి?" అని అడిగాను.

ప్రజలు వచ్చి కూర్చొని, పాష్టరుగారు బోధించునది విని ఇంటికి వెళ్లిపోవుచూ, నాలుగు గోడల–లోనున్న సంఘమును బాహ్యసంఘముగా అనగా సంఘమందిరమును దాటి వెళ్లే సంఘముగా ఎలా రూపొందించాలి అనే అంశమును పంచుకొనబోవుచున్నాను.

ఇవి వాస్తవ గణాంకములు: 95 శాతము క్రైస్తవులు ఎవరినీ, ఎప్పుడూ ప్రభువు యొద్దకు నడిపించలేదు. మరియు 90 శాతము సువార్తీకరణ క్రైస్తవులను ఉద్దేశించిన దిశలో ఉన్నది. సంఘమందిరమే ప్రపంచములో అత్యధిక సువార్తీకరణ ప్రాంతము మనము సండేస్కూళ్లలోను మరియు ఆలయ ప్రాంగణమును మాత్రమే సువారీకరించుచున్నాము. మనము ఆ మందిర భవనాన్ని సువార్తీకరించే విధానం చూసి, సంఘమునకు మార్పు అవసరమైయున్నదని మీరు అనుకొనవచ్చును.

మూడవ శతాబ్దమునందు కాన్ స్టన్ టన్ చక్రవర్తి ఏలుబడిలో సంఘమందిరాలు ఉనికిలోనికి వచ్చాయి. ఆ సమయమందే నశించుచున్నవారిని సమీపించువిషయములో సంఘము చర్చి మందిరపు గోడలమధ్య దాగుకుంటూ వచ్చింది. మనము ఆ గోడలకు వెలుపల సుదూరముగా వెళ్లి లోపలి సంఘము బయిటి సంఘముగా మార్చబడుటను గురించి చర్చించాలని ఆశిస్తున్నాము. సంఖ్యాపరంగా 0.5 శాతము ప్రణాలికలు మాత్రమే సంఘముయొక్క నాలుగుగోడల వెలుపలికి వెళ్లగలుగుచున్నవి. నశించిన వారికొరకు ప్రణాలికను కలిగి వారిని సమీపించే అతిపెద్ద మతశాఖ నేడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఏది లేదు. సంఘమందిరమునకు వెలుపలనున్న ప్రజలను సమీపించి వారిని శిష్యత్వములోనికి నడిపించుట అనేది క్రైస్తవ్యములో ఒక భాగమై పునఃశోధన చేయబడవలసినదైయున్నది.

సంస్కరణద్వారా మార్టిన్ లూథర్ విశ్వాసమువలన నీతియను ప్రత్యక్షతను సంఘముయొక్క ధ్యానమునకు తెచ్చెను. 1800 సం ॥ లో జాన్ వెస్లీ ద్వారా సామాన్యజనమునకు సువార్తీకరణ వచ్చెను. అపోస్తలుల కాలమునుండి వ్యక్తిగత శిష్యత్వము మరియు సువార్తీకరణము కనుగొనబడలేదని తెలియుచున్నది. "అది ఎలా జరిగిందో నాకు తెలియదు" అని మీరు అనవచ్చును. ఈ ప్రణాలిక ద్వారా అది ఎలా చేయాలో మరియు అది అతిసులభమని మీకు చూపించబోవుచున్నాము. క్రొత్తవ్యక్తులను వారి ఇంటిగుమ్మమువద్ద కలుసుకొని వారితో మీ సాక్ష్యము చెప్పుట ఎంత సులభమో మేము మీకు చూపించబోవుచున్నాము. ఇది మంచివార్త దీనిపైన నేను కేంద్రీకరించబోవుచున్నాను.

ఇతరులు మీ చేత చేయించాలనుకొన్నవి గాక మీరు వాస్తవముగా చెయ్యాలని కోరుకొన్నదానిసే చేయుట మీకు ఇష్టమేనా? ఇప్పుడు దానిని గూర్చి మాట్లాడుచున్నాము. నేను శిష్యత్వపు సువార్తీకరణను గూర్చి

ఇతరులతో "చూడండి మేము ఈ విధంగా చేసి అనేకుల జీవితమును తాకుచున్నాము, వారు రక్షణ పొందుచున్నారు. తిరిగి జన్మించుచున్నారు, నీటి బాప్తిస్మము మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము కూడా పొందుచున్నారు" అని చెప్పినప్పుడు వారు "అది గొప్ప విషయము" అంటారు. తరువాత నేను వారితో "మీలో ఎందరు నాతోకూడా రావాలనుకొనుచున్నారు?" అని అనగానే రెండువందలలోనుండి ముగ్గురు మాత్రమే ఒప్పుకొనవచ్చును, మిగిలినవారు అయితే భయపడవచ్చు లేక అది ఎలా చెయ్యాలో ఎరుగగపోవచ్చును. అయితే నేను "అదంత మరచిపోండి, దానినిగూర్చి బాధపడకండి; మీరు భయపడే అవసరమే లేదు. మీ కొరకు శిష్యత్వపు పాఠములు సిద్ధపరుస్తాము. మీలో ఎందరు బోధించగలరు?" అని అడిగినచో ఇప్పుడు ఎక్కువమంది పది లేక పండ్రెండుగురు "నేను బోధిస్తాను" అని చెప్పవచ్చును, సంఖ్య అంతకు మించదు.

ఇప్పుడు మేము చేయవలసినదేమంటే క్రీస్తు శరీరము (సంఘము) లోని ప్రతివరమును నశించిన వారిని చేరుటకును, వారిని ప్రేమించి వారిని శిష్యులుగా చేయుటకు ఎలా వాడబడగలదో మీకు చూపించెదము. దానికొరకు క్రీస్తు శరీరముయొక్క స్థానిక సంఘములో లభించే ప్రతివరము అవసరమైయున్నది. వీరిలో కొందరు "నేను పరిశుద్ధాత్మ బాప్తిస్మము, స్వస్థత ఇతరమైన వాటికొరకు ప్రార్థిస్తాను" అని చెప్పవచ్చును. కొన్నిసార్లు మేము అలాంటివాటిని పరిచర్యకొరకు వాడుకొందుము. "కొందరు నేను దాని చెయ్యలేను" అనవచ్చును. మీరు పిండివంటలు చేయగలరా? ఒక ఉత్తరము ఎవరికైన వ్రాయగలరా? ఫోన్ చేయగలరా? ప్రహరికి రంగుపేయగలరా? మేము పరిచర్య చేస్తున్న తల్లి బయటి పనులు చూచుకొనుసమయములో వారి పిల్లలను చూచుకొనగలరా? ఇంకా ఆచరణలో పె–ట్టగలిగే పనులేమైనా చేయగలరా? విజ్ఞాపన ప్రార్థన చేయగలరా? మీలో కొందరు విజ్ఞాపన ప్రార్థన చేయుటకు పిలుపు కలిగియున్నారు. మేము ఎవరికైతే పరిచర్యచేయుచున్నామో వారి వివరములు మీకు ఇస్తాము, మీరు ఒంటరిగా లేక బృంధములో ప్రార్థన విజ్ఞాపన చేయవచ్చును, శిష్యత్వపు సువార్తీకరణ (ప్రతివారము బయటకు వెళ్లే) బృంధములకొరకు ప్రార్థించవచ్చును.

ఇతరులను శిష్యులుగా చేయుటకు అందరికొరకు, ప్రతిఒక్కరికొరకు అవకాశము కలదు. ప్రతివరముకూడా వాడబడుటకొరకు మేము ఒక ప్రణాలిక కలిగియున్నాము. పరిచర్య చేయగలిగిన స్థాయి బోధకులకు వారికి సహాయము చేయువారికి తర్ఫీదు ఇచ్చుచున్నాము. సహాయార్థమైన పరిచర్యలోనుండి వంట చేయుటకు, భోజనము వడ్డించుటకు అన్ని సవ్యముగా జరుగుచున్నది లేనిది చూచుకొనుటకు ఇద్దరిని వారిపెంట పంపుచుందుము. పరిచారకులకొరకు మా అందరికొరకు ప్రార్థించువారిని కూడా కలిగియున్నాము.

మేము ఏమి చూచుచున్నామో మీరెరుగుదురా? వారికి పరిచర్య అందించుట ద్వారా దేవునిప్రేమ వారికి చూపుటద్వారా దేవుడు అనేకుల జీవితములు మార్చివేయుట మేము చూచుచున్నాము. ఈ పరిచర్య ఎవరు చేయుచున్నారో మీరెరుగుదురా? చేయవలసినవారే చేయుచున్నారు – ప్రజలు, ఎఫెసీ 4:13 "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తీకులనుగాను, కొందరిని కాపరులనుగాను, కొందరిని సువార్తీకులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను" అని తెలుపుచున్నది. ఎదురుగా నిలిచే "పాష్టర్" అని పిలువబడే వ్యక్తి మాత్రమే కాదు, సంఘమంతయు పరిచర్య చేయుచున్నది. పాష్టర్ అందరిని సన్నద్ధులుగా ఉపదేశముద్వారా సేవకొరకు సిద్ధపరచిన తరువాత వారు వెళ్లి పరిచర్య చేయుదురు, అదే నిజమైన కార్యసిద్ధి.

ఒక ఉదాహరణ చెప్పనివ్వండి, మనము వేరొక దేశముపై యుద్ధము ప్రకటించిన తరువాత మన ప్రెసిడెంట్ "యుద్ధములో జననష్టము అధికముగా కలుగును గనుక మన సైన్యమంతటిని యుద్ధమునకు పంపకూడదని, కేవలము ఉన్నతాధికారులను మాత్రమే యుద్ధము చేయుటకు పంపుటకు నిర్ణయము చేసుకున్నాను" అని చెప్పితే ప్రపంచమంతా మనలను చూచి నవ్వుదురు. ఎందుకనగా మనము ఐదు రకముల పరిచర్యకొరకు నియమింపబడిన వారినే సమస్తము చేయుటకు పంపుచున్నాము. మనము వారికి డబ్బు ఇచ్చుచున్నాము – వారినే చెయ్యనివ్వండి అని భావిస్తాము. మనము సైన్యమును సిద్ధపరచుటలో విఫలమైయున్నాము. దేవుడు సైన్యమును సిద్ధపరచుచున్నాడు, మీరు కలిగియున్న ప్రతివరము శిష్యత్వపు సువార్తీకరణలో వాడబడే తరుణమున్నది.

సైన్యమును సిద్ధపరచుటలో మేము మీకు సహాయపడగలము, వారిని శిష్యులుగా సిద్ధము చేయుటకొరకైన బలమైన పరికరములు కేవలము ఈ పట్టణములో మాత్రమే కాదు, ప్రపంచమంతటికొరకు కలిగియున్నాము. మేము పెంపొందించిన పరికరములద్వారా, శిష్యత్వపు పాఠములద్వారా మరియు దేవుడు మాకిచ్చిన ప్రణాలికలన్నిటిద్వారా మీరు ఈ పని చేయవచ్చును.

నశించిపోయిన వారికి, క్రొత్తవిశ్వాసులకు పరిచర్య చేయుటకు మీరందరు మీరు కలిగియున్న వరములను వాడుకొనుటకు వచ్చియుండగా, సర్వలోకమునకు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుమని యేసు ఆజ్ఞను నెరవేర్చుచుండగా దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!

## శిష్యత్వపు ప్రశ్నలు

1. ఈ దిగువ ఇవ్వబడిన క్లుప్త కార్యములు – సువార్తను ప్రకటించుటకు శిష్యులనుగా చేయుటకు, తప్పిపోయిన వారిని దర్శించుటకు, బృంధములను సిద్ధపరచు విధానము క్లుప్తముగా దిగువను చూపింపబడియున్నది. మీ సంఘముకూడా పాలుపొందవచ్చును. మీరు కలిగియున్న వరములను వినియోగించి మొదలుపెట్టిన కార్యమును కొనసాగించినచో త్వరలో ఒక వ్యక్తిని రాజ్యములోనికి తీసుకొని రాగలరు. మరియు వారిని అనుభవ యోగ్యులుగా చేయగలరు. దిగువన ఉన్న ప్రశ్నోత్తరములను మీ సంఘ సభ్యులకు ఇచ్చి బృంధములను సిద్ధపరచవచ్చును.
1)గృహములను దర్శించి నూతన వ్యక్తులతో సంప్రదించుట
2)శిష్యత్వపు పాఠములను బోధించుట
3)విజ్ఞాపన ప్రార్థన : ప్రార్థనలో తప్పిపోయిన వారికొరకు మరియు సువార్తను చాటు బృంధములకొరకును ప్రార్థించుట
4)అవసరతలో ఉన్న కుటుంబములకు, ఆహారము, ఇతర వస్తువులను ఇచ్చుట
5)ఫోన్ ద్వారా, దర్శించుట ద్వారా ఇతరులను సంప్రదించుట
6)దయచూపించు సువార్త: ఇతరులకు ఆహారము సిద్ధపరచుట, ఉత్తరము వ్రాయుట, మీకు సాధ్యమైన విధానములో వారికి సహాయపడుట
7)ఒంటరి తల్లులకు వారి పిల్లలకు సహాయపడే పనులు చేయుట
8)సంఘమునకు ప్రయాణ సౌకర్యములు మొదలగునవి ఇచ్చుట
9)ఇతరమైనవి: నేను ఇది చేయగోరుచున్నాను.
జ.

2. ఈ దిగువ ఇవ్వబడిన ఉదాహరణములలో శిష్యత్వ పాఠములు ముగించిన తరువాత శిష్యత్వ శిక్షణ ఏ విధముగా బోధించాలి. దీని మూలముగా, బోధకుడుగాకాని, అధికారముగలవారుగాని ఎన్ని పాఠములు బోధించిరి, దానివలన వచ్చిన ఫలితమును చూపించుటకు వినియోగించే పత్రము.
శిష్యత్వమును వెంబడించునప్పుడు దానివలన వచ్చు ఫలితము చూపు పత్రము.
1)సంప్రదించిన తేది/పాఠము
2)పాఠములు బోధించిన వ్యక్తులు
3)దర్శించిన వ్యక్తి పేరు
4)పాఠముల వృత్తాంతము బోధనచేయబడిన ప్రాంతము/స్థలము
5)పాఠముయొక్క అంశము
ఈ సువార్త విధ్యా కార్యము ఏ విధముగా సాగుచున్నది?
జ: ______________________________________________________________
______________________________________________________________
______________________________________________________________
______________________________________________________________
______________________________________________________________

3. యాకోబు 1ః22 చదువుము. మనము దేవుని వాక్యము వినువారము మాత్రముగా ఉండి, దానిని అభ్యాసము చేయకవుంటే మనము ఏమి చేయువారముగా ఉందుము?
జ.

4. మత్తయి 7ః24–27 చదువుము. మనము జ్ఞానిగా మార్చబడాలంటే – యేసును గూర్చి వినువారము మాత్రమేగాక, మనము ఏమి చేయాలి?
జ.

5. ఎఫెసీ 4:11,12 చదువుము. దేవుని వాక్యమును బోధించుటకు ప్రతిచోటుకు ఎవరు వెళ్లిరి?
జ.

7. అపోస్త 8:1–4 చదువుము. దేవుని వాక్యమును ప్రకటించుటకు ఎవరు వెళ్లలేదు?
జ.

8. అపోస్త 11:9–22 చదువుము. ఆదికాలము నాటి క్రొత్త నిబంధన సంఘములోని, విశ్వాసులు దేవుని సేవ చేసారు. దాని తరువాత అపోస్తలులయొక్క ఉపదేశము చేతను నాయకత్వముచేతను కొనసాగినది. ఈ దినము మన సంఘములో నాయకులు కొనసాగించుచుండగా విశ్వాసులు అనుసరించుచున్నారు. అపోస్త 11:19–22 లేఖనములు ఏ విధముగా ఋజువు చేయుచున్నది?
జ.

9. 1 కొరింథి 12:14–18 చదువుము. క్రీస్తుయొక్క శరీరములోని ప్రతిఅవయవము అవసరము. మనతో మనమే సరిపోల్చుకొనకూడదు. మారుగా క్రీస్తుకు పూర్తిగా సమర్పించుకొనుట అనునది ప్రతికార్యము చేయాలని కాదుగాని, ఏదైతే నీవు చేయాలని దేవుడు నియమించియున్నారో అదే చేయాలి. ఈ పాఠములద్వారా నీవు పొందిన సమాచారమును బట్టి నీవేమి చేయుదువు?
జ.

## ప్రశ్నలతో ఉపయోగింపబడిన లేఖనములు

యాకోబు 1:22 – మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునైయుండుడి.

మత్తయి 7:24–27 – (24) కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయుప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. (25) వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు.

(26) మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుక మీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును (27) వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను; దాని పాటు గొప్పదని చెప్పెను.

ఎఫెసీ 4:13 – పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను

అపోస్త 8:1,4 – (1) ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, అపోస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి. (4) కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి.

అపోస్త 11:19–22 – (19) స్తెఫను విషయములో కలిగిన శ్రమను బట్టి చెదరిపోయినవారు యూదులకు తప్ప మరి ఎవనికిని వాక్యము బోధింపక, ఫేనికే, కుప్ర, అంతియొకయ ప్రదేశములవరకు సంచరించిరి. (20) కుప్రీయులు కొందరును కురేనీయులు కొందరును వారిలో ఉండిరి. వీరు అంతియొకయకు వచ్చి గ్రీసు దేశపువారితో మాట–లాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి; (21) ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక

నమ్మిన వారనేకులు ప్రభువుతట్టు తిరిగిరి. (22) వారిని గూర్చిన సమాచారము యెరూషలేములోనున్న సంఘపువారు విని బర్నబాను అంతియొకయవరకు పంపిరి

1 కొరింథి 12:14–18 – (14) శరీరమొక్కటే అవయవముగా ఉండక అనేకమైన అవయవములుగా ఉన్నది (15) –నేను చెయ్యి కాను గనుక శరీరములోని దాననని పాదము చెప్పినంతమాత్రమున శరీరము లోనిది కాక పోలేదు. (16) మరియు – నేను కన్ను కాను గనుక శరీరములోనిదానను కానని చెవి చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. (17) శరీరమంతయు కన్నయితే వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ? (18) అయితే దేవుడు అవయవములలో ప్రతిదానిని దాని చిత్తప్రకారము శరీరములో నుంచెను.

## జవాబులు

1. ఈ దిగువ ఇవ్వబడిన క్లుప్త కార్యములు – సువార్తను ప్రకటించుటకు శిష్యులనుగా చేయుటకు, తప్పిపోయిన వారిని దర్శించుటకు, బృంధములను సిద్ధపరచు విధానము క్లుప్తముగా దిగువను చూపింపబడియున్నది. మీ సంఘముకూడా పాలుపొందవచ్చును. మీరు కలిగియున్న వరములను వినియోగించి మొదలుపెట్టిన కార్యమును కొనసాగించినచో త్వరలో ఒక వ్యక్తిని రాజ్యములోనికి తీసుకొని రాగలరు. మరియు వారిని అనుభవ యోగ్యులుగా చేయగలరు. దిగువన ఉన్న ప్రశ్నోత్తరములను మీ సంఘ సభ్యులకు ఇచ్చి బృంధములను సిద్ధపరచవచ్చును.
1)గృహములను దర్శించి నూతన వ్యక్తులతో సంప్రదించుట
2)శిష్యత్వపు పాఠములను బోధించుట
3)విజ్ఞాపన ప్రార్థన : ప్రార్థనలో తప్పిపోయిన వారికొరకు మరియు సువార్తను చాటు బృంధములకొరకును ప్రార్థించుట
4)అవసరతలో ఉన్న కుటుంబములకు, ఆహారము, ఇతర వస్తువులను ఇచ్చుట
5)పోన్ ద్వారా, దర్శించుట ద్వారా ఇతరులను సంప్రదించుట
6)దయచూపించు సువార్త: ఇతరులకు ఆహారము సిద్ధపరచుట, ఉత్తరము వ్రాయుట, మీకు సాధ్యమైన విధానములో వారికి సహాయపడుట
7)ఒంటరి తల్లులకు వారి పిల్లలకు సహాయపడే పనులు చేయుట
8)సంఘమునకు ప్రయాణ సౌకర్యములు మొదలగునవి ఇచ్చుట
9)ఇతరమైనవి: నేను ఇది చేయగోరుచున్నాను.
జ.

2. ఈ దిగువ ఇవ్వబడిన ఉదాహరణములలో శిష్యత్వ పాఠములు ముగించిన తరువాత శిష్యత్వ శిక్షణ ఏ విధముగా బోధించాలి. దీని మూలముగా, బోధకుడుగాకాని, అధికారముగలవారుగాని ఎన్ని పాఠములు బోధించిరి, దానివలన వచ్చిన ఫలితమును చూపించుటకు వినియోగించే పత్రము.
శిష్యత్వమును పెంబడించునప్పుడు దానివలన వచ్చు ఫలితము చూపు పత్రము.
1)సంప్రదించిన తేది/పాఠము
2)పాఠములు బోధించిన వ్యక్తులు
3)దర్శించిన వ్యక్తి పేరు
4)పాఠముల వృత్తాంతము బోధనచేయబడిన ప్రాంతము/స్థలము
5)పాఠముయొక్క అంశము
ఈ సువార్త విధ్యా కార్యము ఏ విధముగా సాగుచున్నది?
జ: ––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––
––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––
––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––
––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––––

3. యాకోబు 1:22 చదువుము. మనము దేవుని వాక్యము వినువారము మాత్రముగా ఉండి, దానిని అభ్యాసము చేయకవుంటే మనము ఏమి చేయువారముగా ఉందుము?
జ.మనలను మనమే మోసపుచ్చుకుందుము

4. మత్తయి 7:24–27 చదువుము. మనము జ్ఞానిగా మార్చబడాలంటే – యేసును గూర్చి వినువారము మాత్రమేగాక, మనము ఏమి చేయాలి?
జ.వాటిచొప్పున చేయవలెను

5. ఎఫెసీ 4:11,12 చదువుము. సేవ పని ఎవరు చేయాలి?
జ.పరిశుద్ధులు సువార్తికులు, బోధకులు మాత్రమేకాదు ప్రతిఒక్కరు సేవచేయవలెను

6. అపోస్త 8:1–4 చదువుము. దేవుని వాక్యమును బోధించుటకు ప్రతిచోటుకు ఎవరు వెళ్లిరి?
జ.దేశములయందంతటా చెదిరిపోయిన విశ్వాసులు

7. అపోస్త 8:1–4 చదువుము. దేవుని వాక్యమును ప్రకటించుటకు ఎవరు వెళ్లలేదు?
జ.అపోస్తలులు దీనిని బట్టి మనము చూచునది ఏమనగా క్రొత్తనిబంధన సంఘము సువార్త ప్రకటించుటలో మరియు శిష్యత్వపు పని చేయుటలో బాధ్యత కలిగియుండిరి.


8. అపోస్త 11:9–22 చదువుము. ఆదికాలము నాటి క్రొత్త నిబంధన సంఘములోని, విశ్వాసులు దేవుని సేవ చేసారు. దాని తరువాత అపోస్తలులయొక్క ఉపదేశము చేతను నాయకత్వముచేతను కొనసాగినది. ఈ దినము మన సంఘములో నాయకులు కొనసాగించుచుండగా విశ్వాసులు అనుసరించుచున్నారు. అపోస్త 11:19–22 లేఖనములు ఏ విధముగా ఋజువు చేయుచున్నది?
జ.క్రొత్తగా రక్షణ పొందిన వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో ఉన్న సంఘపువారు విని బర్నబాను వారి సహాయము కొరకు పంపించిరి.

9. 1 కొరింథి 12:14–18 చదువుము. క్రీస్తుయొక్క శరీరములోని ప్రతిఅవయవము అవసరము. మనతో మనమే సరిపోల్చుకొనకూడదు. మారుగా క్రీస్తుకు పూర్తిగా సమర్పించుకొనుట అనునది ప్రతికార్యము చేయాలని కాదుగాని, ఏదైతే నీవు చేయాలని దేవుడు నియమించియున్నారో అదే చేయాలి. ఈ పాఠములద్వారా నీవు పొందిన సమాచారమును బట్టి నీవేమి చేయుదువు?
జ.దేవుడిచ్చు వరములను ఉపయోగించి బయటకు వెళ్లి ఇతరులకు సహాయపడెదను.

# Charis Bible Colleges

**And the things that thou hast heard of me among many witnesses, the same commit thou to faithful men, who shall be able to teach others also. 2 Tim 2:2**

The Lord led Andrew to start **Charis Bible College (CBC)** to equip the saints for the work of ministry with a profound message emphasizing **God's Unconditional Love and the balance of Grace and Faith**. CBC equips the students giving them rich teaching of God's Word as well as practical hands-on ministry experience.




**CBC is not just another bible college, it's a school for life!** It is for people from all walks of life whether you are a preacher, businessman, mum, dad or grandparent.

There are three course options to match your own schedule: **Full Time, Part Time and Correspondence**. In Full Time, you can fully immerse yourself in the Word for 8 months in a grace-filled family atmosphere, or join Part Time on weekends, or study the CBC material at home through Correspondence!

**We invite you to take the step of faith and join our CBC family !**

Contact us for further information:

**Chennai:** 72-D, Nandhini Mahal, First Floor, Velachery Main Road
Velachery, Chennai • 600 042, INDIA. Ph: (044)-4202 1820

**Hyderabad:** 42-343/1/188, Near Flora Hotel, Maruthi Nagar
A S Rao Nagar, Hyderabad 500 040, INDIA. Ph: (040)- 40280718

**Mumbai:** Bethel, Plot No 305/E, Mith Chowky, Near Girdhar Park
Malad (W), Mumbai 400 064, INDIA. Ph: (022)-60601820

info@charisbiblecollegeindia.org www. charisbiblecollegeindia.org